

## తాతా శ్రీనివాసరావు

**జననం – 1939**

**మరణం – 1997**

కీర్తి శేషులైన తాతా శ్రీనివాసరావు గారు దుర్గాపూరు (పశ్చిమ బెంగాల్) లో స్టీలు ప్లాంట్‌లో ప్రభుత్వోద్యోగిగా పనిచేసారు. సుమారు ముప్ఫైఐదు సంవత్సరములు పశ్చిమ బెంగాల్‌లో ఉండుట వలన, భాషయందు అభిలాష వల్ల బెంగాలీలో చదువుట వ్రాయుట అభ్యసించారు. ఈ బెంగాలీ మహాభారత చరితావళిని చదివి బాగున్నదని అనిపించి తెలుగులోకి అనువదించారు. మా శ్రీవారు తాతా శ్రీనివాసరావు గారు దుర్గాపూరు స్టీలు ప్లాంటులో చిరుద్యోగి. ఆయన స్వర్గస్తులై 15 సం॥రములు అయిన తరువాత పిల్లలకి ఎలాగైనా ఈ చరితావళిని పుస్తకరూపంలో అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రచురణ చేయటం జరిగినది.

ఈ మహాభారత చరితావళిని తెలుగులోకి అనువదించి సుమారు 25 సంవత్సరములు గడిచినవి. ఆయన ఏ రోజూ అచ్చువేయించాలని అనుకోలేదు. నా కుమార్తెలు తాతా పద్మరాజేశ్వరి, తాతా భవాని, మరియు మా అల్లుడు చి॥ సౌగత్ పట్టు పట్టి ప్రచురణ చేయించడానికి సన్నద్ధులయ్యారు. ఆ భగవంతుని దయవల్ల ప్రచురణ జరిగింది..

తాతా కామేశ్వరి

మహాభారత చరితావళి

# మహాభారత చరితావళి



రచయిత : సుఖమయ బట్టాచార్య శాస్త్రి సప్తతీర్థ

అనువాదం : తాతా శ్రీనివాసరావు

ఓం గణేషాయనమ:

# మహాభారత చరితావళి



రచయిత : సుఖమయ బట్టాచార్య శాస్త్రి సప్తతీర్థ

అనువాదం : తాతా శ్రీనివాసరావు

# మహాభారత చరితావళి

రచయిత : సుఖమయ బట్టాచార్య శాస్త్రి సప్తతీర్థ

అనువాదం : తాతా శ్రీనివాసరావు

గ్రంథ ముద్రణ :

శ్రీ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500 072.

ఫోన్ నెం. 9391136655

ముద్రణ : 2013

© కాపీరైట్

ప్రకాశకులు : తాతా కామేశ్వరి

**Address:**

Flat no. J-102, Aparna Sarovar,

Nallagandla, Kanchagachibowli,

Serilingampally Mandal,

Dist: Ranga Reddy,

Hyderabad - 500 019

Phone no: 040-40040581/9959974598

email: tata_bhavani@rediffmail.com

# విషయసూచిక


| | |
|---|---|
| 1. శంతనుడు | 04. |
| 2. వేదవ్యాసుడు | 05. |
| 3. చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడు | 07 |
| 4. దేవవ్రతుడు (భీష్ముడు) | 08 |
| 5. ధృతరాష్ట్రుడు | 30 |
| 6. పాండురాజు | 46 |
| 7. విదురుడు | 47 |
| 8. దుర్యోధనుడు (సుయోధనుడు) | 65 |
| 9. ధుఃశ్శాసనుడు | 85 |
| 10. వికర్ణుడు | 86 |
| 11. ధృతరాష్ట్రుడు, గాంధారియొక్క నూర్గురు కుమారులు ఒక కుమార్తె | 87 |
| 12. యుయుత్సుడు | 88 |
| 13 వసుషేణుడు (కర్ణుడు) | 89 |
| 14 నకులుడు | 111 |
| 15. సహదేవుడు | 114 |
| 16. యుధిష్టిరుడు | 118 |
| 17. భీమసేనుడు | 148 |
| 18. అర్జునుడు | 173 |
| 19.అభిమన్యుడు | 204 |

| | |
|---|---|
| 20. ఘటోత్కచుడు | 207 |
| 21. పరీక్షితుడు | 209 |
| 22. జనమేజయుడు | 212 |
| 23. జయద్రధుడు | 216 |
| 24. ద్రోణాచార్యుడు | 220 |
| 25. కృపాచార్యుడు | 245 |
| 26. అశ్వత్థామ | 251 |
| 27. సంజయుడు | 261 |
| 28. శకుని | 271 |
| 29. శల్యుడు | 279 |
| 30. యజ్ఞసేనుడు (ద్రుపదుడు) | 286 |
| 31. శిఖండి | 290 |
| 32. ద్రుష్టద్యుమ్నుడు | 294 |
| 33. విరాటడు | 299 |
| 34.విరాటుని కుమారులు | 301 |
| 35. బలరాముడు | 302 |
| 36. సాత్యకి (యయుధానుడు) | 306 |
| 37. కృతవర్మ | 309 |
| 38. గంగాదేవి | 311 |
| 39. సత్యవతి (మత్య గంధి, కాళి, గందకాళి, గంధపతి, యోజనగంది.) | 314 |

40. కృష్ణుడు 316

41. అంబిక, అంబాలిక 353

42. గాంధారి 356

43. పృథ (కుంతి) 371

44. మాద్రి 389

45. దేవిక 392

46. కృష్ణ (ద్రౌపది) 392

47. సుభద్ర 419

48. ఇతర పాండవ, కౌరవుల భార్యలు 421

49. ఉత్తర 426

50. సుదేష్ణ 428

శ్రీ గణేశాయనమ:

## 1. శంతనుడు

శంతనుని తండ్రి ప్రతీపుడు. తల్లి సునంద, శంతనుని జ్యేష్ఠ సహోదరుడు దేవాపి, తమ్ముడు వాహ్లీకుడు. దేవాపి చిన్నతనముననే సన్యాసము స్వీకరించినందున శంతనుడు తండ్రి తరువాత సింహాసనము అధిరోహించెను. శంతనుడు తాకిన మరల యవ్వనము తిరిగి పొందెడి వారట. అందులకే అతనికి శంతనుడని పేరు పెట్టిరి. ఇక్ష్వాకు వంశస్థుడైన మహాభిషుడు శంతనునిగా జన్మించెను..

శంతనుడు అందమయినవాడు. బలశాలి. రాజుచిహ్నములు అతని ముఖమందు శోభిల్లుచుండెను. అతడు ధర్మాత్ముడు. సత్యవాది. వేటయందు ఆసక్తికలవాడు. ఒకనాడు గంగాతీరమున వేటాడుచున్న శంతనుడు, సర్వాభరణ భూషితమైన ఒక స్త్రీని గాంచి ప్రేమించి వివాహమాడగోరెను. ఆ సుందరి యే గంగాదేవి. శంతనుడు తన ఉద్దేశము తెలియజేయగా ఆమె నేను చేయుపనులకు అడ్డుపడనని మాట ఇచ్చిన వివాహోమా డెదననెను. శంతనుడు అంగీకరించి ఆమెను గాంధర్వ విధిని వివాహమాడెను.

పూర్వము వశిష్టమహాముని శాపము వలన, అష్టవసువులు భూలోకమందు జన్మింపవలసి వచ్చినది. వారు గంగాదేవి గర్భమున జననమంద, ఆమె ఏడుగురు కుమారులను పుట్టగానే గంగలో పారవైచెను. ఎనిమిదవసారి ఆమెను శంతనుడు ఆపగా ఆమె తన మాటతప్పినందులకు శంతనుని విడచిపోయెను. ఆ కుమారుడే దేవవ్రతుడని పిలవబడెను. కొన్ని సంవత్సరములు గడచినపిదప అన్ని విద్యలు నేర్చుకొనిన, యువకుడైన కుమారుని గంగాదేవి శంతనునకు సమర్పించెను. శంతునుడాతనిని యువరాజును చేసేను. ఇట్లు నాల్గు సంవత్సరములు గడచినవి.

ఒకనాడు మృగయాసక్తుడైన శంతనుడు యమునాతీరమున సుగంధభరితమైన వాయువుచే ఆకర్షితుడై వెదుకుతూ, నదియందు పడవ నడపు కన్య శరీరము నుండి వెలువడినదిగా గ్రహించెను. ఆమె దాశరాజు కమార్తె సత్యవతి, ఆమె రూపలావణ్యములకు ముగ్ధుడై రాజు దాశరాజుని చేరి తానా కన్యను వివాహమాడ ఇచ్చను తెలుప, అతడు తన కుమార్తెకు జన్మించిన పుత్రుని సింహాసమునకు ఉత్తరాధికారిని చేసిన వివాహమునకు ఒడబడుదునని తెల్పెను. శంతనుడు మారుపలకక హస్తినాపురమునకు మరలెను. కాని సత్యవతిని మరువ లేక దినదినము కృషించుచుండెను. దేవవ్రతుడు తండ్రి మనో వ్యాకులతకు కారణము అడిగి లజ్జచే తగిన ఉత్తరమియ్యలేని తండ్రిని, వదలి, మంత్రుల వలన సంగతి అంతయు తెలుసుకొనెను.

శంతనుడు కుమారుని పిలచి, వత్సా! మా వంశమునకు నీ వొక్కడవేయున్నావు. యుద్ధమున నీవు వీరస్వర్గమలంకరించిన మాకిక గతియేమి? ఒక్కకుమారుడన్నను నేను అసపత్యునితో సమానమేకదా? అందులకే నేనిట్లు చింతించుచున్నాను. అనితన అభిప్రాయము నర్మగర్భముగా పలికెను. ప్రతిభాశాలియగు దేవవ్రతుడు తండ్రి భావమును అర్థము చేసికొని, వయోవృద్ధులగు మంత్రులు తోడు రాగా దాశరాజును చేరి తనకు రాజ్యసింహాసము అక్కర లేదనియు, తాను జీవితాంతము బ్రహ్మచర్యము అవలంబించి యుందుననియు శపథము చేసెను. దాశరాజు అనుమతి పొంది, సత్యవతిని హస్తినానగరమునకు తెచ్చి తండ్రికి సమర్పించి, వివాహముగావించెను. శంతనుడు మిక్కిలి సంతోషించి దేవవ్రతునకు స్వేచ్ఛామరణము కలుగవరమిచ్చెను.

సత్యవతి గర్భమున చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడు అను ఇద్దరు కుమారులు జన్మించిరి. ముప్పది ఆరు సంవత్సరములు రాజ్యము చేసి శంతనుడు పరలోక గతుడయ్యెను.

శంతనుని రాజ్యకాలమున విచిత్ర సంఘటనలు యేమియు జరుగలేదు. గంగాదేవి ఏడుగురు కుమారులను గంగానదిలో పారవేయచుండ తూష్ణీంభావము వహించి వారింపకుండట శంతనుని విమూఢతకు, గంగాదేవియందలి ప్రేమయో, కాదో, ఆలోచింపతగ్గ విషయము

## 2. వేదవ్యాసుడు (కృష్ణద్వైపాయనుడు)

సంస్కృతమున మహాభారతమును రచించిన కవి వేదవ్యాసుడు. అతనినే కృష్ణద్వైపాయనుడని అందురు. వ్యాసుని ప్రపితామహాడు మహర్షి వశిష్ఠుడు, మరియు మహర్షి శక్త్రి అతని పితామహుడు తండ్రి పరాశరుడు. దాశరాజు పెంపుడు కుమార్తె యగు మత్స్యగంధి, లేక సత్యవతి ఆతని తల్లి.

మత్స్యరూపమున ఉన్న అద్రిక అను అప్సరస గర్భమున మత్స్యగంధి జన్మించినది. ఆమె ఛేదిరాజగు ఉపరిచరవసువు ఔరసపుత్రికగ జన్మించినది మొదలు కన్య శరీరమున చేపలవాసన యుండుటచే మత్యగంధి అని పేరిడిరి. ఉపరిచరవసునామెను బెస్తరాజునకు దానము చేసెను. ఆమెనే సత్యవతి. యోజనగంధి అని పిలిచెదరు.

తండ్రి ఆజ్ఞపై సత్యవతి యమునానదిలో పడవనడిపెడిది. ఒక దినమున తీర్థయాత్రలు చేయుచూ మహర్షి పరాశరుడు ఆమెనుగాంచి, రూపలావణ్యములకు ముగ్ధుడై తన కోరిక తెలుప, జనసంచారము జరుగుచున్నదని సత్యవతి తెలిపెను. వెంటనే

పరాశరుడు, తపోమహిమచే  ఆ స్థలమంతయు పొగముంచుచే అంధకారము గావించెను. సిగ్గుతో ఆ బాలిక  మహాత్మా నేను కన్యను తండ్రి అధీనమునయున్నదానను. కన్యాత్వము కోల్పోయి ఎట్ల గృహమునకు మరలి జీవింపగలను. నా అవస్థను బాగుగా ఆలోచించి ఉచితరీతిని ప్రవర్తింపుడు  అని పలికిన మహర్షి సంతోషించి  నాకోర్కెతీర్చుము నీ కన్యాత్వమునకు కళంకము రాదు. నీ కోర్కెతీరవరమడుగుము  అని తెల్పెను. సత్యవతి తన శరీరమునుండి సుగంధ యుక్త పరిమళము లీన వరమడుగగా ముని అనుగ్రహించెను. నాటినుండి ఆమె యోజనగంధి అయ్యెను.

యోజనగంధి మునికోరిక తీర్ప, యమునాద్వీపమున ఆమె చక్కని కుమారుని పొందెను. ఆతనినే  వేదవ్యాసుడనియు, కృష్ణద్వైపాయనుడనియు, బాదరాయణుడుగా పిలచెదరు. వ్యాసుడు సత్యనిష్టకలవాడు. ఆసాధారణ ప్రతిభాశాలి.  పూర్వజన్మజ్ఞానము కలవాడు. కావుననే తన జనన వృత్తాంతము ప్రకటింపగలిగెను. జననమందిన కొద్ది సమయము తరువాత అతడు తల్లి అనుమతి పొంది తలచుకొనగనే దర్శనమిత్తునని తెలిపి, తపస్సు చేసుకొన నెడలిపోయెను.

వ్యాసుని దేహము కృష్ణవర్ణము. అందులకాతనిని కృష్ణద్వైపాయనుడందురు. తపోబలమున వేదములను నాల్గు భాగములుగా విభజించెను. కావున వేదవ్యాసుడను పేరుగలిగెను. యమునాద్వీపమున జన్మించుటచే ద్వైపాయనుడయ్యెను. బదరికాశ్రమమున తపస్సు చేయుటచే బాదరాయణుడను పేరు కల్గెను.

ఈతని కుమారుడు శుకదేవుడు, బాదరాయణుడు, బదరికాశ్రమమున సుమంతుడు, జైమిని, పైలుడు, శుకదేవుడు, వైశంపాయులకు నాలుగు వేదములు, మహాభారతము నేర్పెను.

శ్లో॥ వేదానధ్యా ప యామస మహాభారత పంచమాన్
సుమంతం, జైమినిమ్, పైలమ్, శుకదేవం స్వమాత్మజమ్
ప్రభూర్వరి ప్వో వరదో వైశంపాయన మేవచ !

వ్యాసుని ప్రజ్ఞ, మనోధైర్యము, ప్రతిభ అనన్య సాధారణమైనవి. వేదములు, పురాణములు తెలియపరచెను. మహాభారతము రచించెను. తల్లియగు సత్యవతి ఆనతిపై విచిత్ర వీర్యుని భార్యలగు అంబిక, అంబాలిక, మరియు ఒక దాసికి ధృతరాష్ట్రుడు, పాండురాజు, విదురుడు అను కుమారులను ప్రసాదించెను.

ఇతను నల్లని శరీరముకలవాడు. కపిలవర్ణజటాజూటము, సముజ్వల

నేత్రద్వయము, పెద్దగడ్డము చూసిన అంబిక కన్నులు మూసుకొని యున్నందున ధృతరాష్ట్రుడు పుట్టుగుడ్డివాడయ్యెను. అంబాలిక భయముచే పారిపోవుటచే ఆమెకుమారునకు పాండుత్వము ప్రాప్తించెను.

వ్యాసమహర్షి సిద్ధుడగుటచే ఆతనియందు అలౌకిక శక్తులు కలవు. అందువలననే తల్లి తలంచుకొనినంత మాత్రన ఆమెకు కన్పడెను.

దుర్యోధన ధర్మరాజాదులీతని పౌత్రులు, వారి ఆపదలు, కష్టములు, చెడునడతలు కనిపెట్టి తగిన ఉపదేశములు చేసెడివాడు. కౌరవ పాండవుల మధ్య యుద్ధమును ఆపుటకు ధృతరాష్ట్రునకు అనేక ఉపదేశములు చేసెను. కాని అతని ఉపదేశములన్నియు వ్యర్థమైనవి.

సంజయునకు దివ్యదృష్టినిచ్చుట, పుత్రశోకాతురులైన ధృతరాష్ట్రునకు గాంధారికి ధు:ఖోపశమనము చేయుట, శోకగ్రస్తుడు, విరాగియైన ధర్మరాజునకు గృహస్థాశ్రమము యొక్క ఘనత తెలుపుట, శాంతికై, ప్రాయశ్చిత్తమునకై ఆశ్వమేధయజ్ఞము చేయు ప్రేరేపించుట వ్యాసుని చరిత్రలోని ప్రాముఖ్యత వహించిన సంఘటనలు.

ధర్మరాజాదులకు మృతులను చూపుట వలన ఇతడు జీవన్ముక్తపురుషుడని తెలియుచున్నది.

వేద వ్యాసుడు మొదటినుండియు శాంతి స్వభావుడు అతని చరిత్రలో ఎచ్చటా ఉగ్రరూపము కనిపించదు. ఇతడు తపశ్శాలియే కాక గ్రంధకర్త యైన మహాపురుషుడు.

## 3. చిత్రాంగదుడు - విచిత్రవీర్యుడు

సత్యవతి, శంతనుల కుమారులు చిత్రాంగదడు విచిత్ర వీర్యుడు, శంతనుడు పరలోక గతుడైన పిమ్మట భీష్ముడు తల్లి ఆనతిపై జ్యేష్టుడైన చిత్రాంగదుని సింహాసనారూఢుని చేసెను. చిత్రాంగదుడు బలదర్పమున ఎదుటి వారిని లక్ష్యపెట్టక అహంకారముతో ప్రవర్తింపు చుండ చిత్రాగండదుడను గంధర్వుడీతనని యుద్ధమునకు పిలచెను. అందు శంతనందనుడు వీర స్వర్గము పొందెను. బాలుడైన విచిత్రవీర్యుని, భీష్ముదుని రాజుగా చేసి, యుక్తవయస్సు రాగా కాశీరాజు కుమార్తెలైన అంబిక, అంబాలికలతో వివాహము కావించెను. విచిత్ర వీర్యుడు అతికాముకుడై క్షయరోగముతో అల్పవయసులోనే కాలధర్మము చెందెను. వేదవ్యాసుని వలన విచిత్ర వీర్యుని భార్యలైన అంబిక, అంబాలికలకు ధృతరాష్ట్రుడు, పాండురాజు జన్మించిరి.

## 4. దేవవ్రతుడు (భీష్ముడు)

భారతమున దేవవ్రతుని చరిత్రముఖ్యమైనది. ఒకానొక సమయమున పశువులు వశిష్టుని హోమధేనువును అపహరించినందున, శాపగ్రస్తులై భూలోకమున జన్మించిరి. వారిలో నిద్యుడను పశువే దేవవ్రతడు ఈతని తల్లి గంగాదేవి, తండ్రి శంతన మహారాజు తల్లి పాలనలో ఇతడు వశిష్టుని వద్ద వేదములను, పరశురాముని వద్ద ధనుర్వేదము అభ్యసించెను.

సర్వ విద్యాకుశలుడైన కుమారుని, గంగాదేవి, శంతనునకు సమర్పించి ఇతడు శుక్ర బృహస్పతుల వలె శాస్త్రాధ్యయనము చేసినటువంటి వాడు. ఇతని గురువులు వశిష్ట పరశురాములు అని విన్నవించినది.

ఈ పరిచయమువలన దేవవ్రతడు వేదజ్ఞు. సర్వశాస్త్రకోవిదుడు, రాజనీతిజ్ఞుడు, బలరూపములు గల పురుషుడని తెలియచున్నది. శంతనుడు కుమారుని యువరాజుని చేయ అతడు రాజకార్యములను చూచుచూ, మంత్రులను పరామర్శించుచూ, ప్రజలసుఖధు:ఖములను విచారించుచూ అందరి మనస్సులను చూరగొనె. ఇటుల నాల్గుసంవత్సరములు గడచిన పిమ్మట శంతనుడు యమునానదీ తీరమున దివ్యసౌరభము వలన ఆకర్షించబడి, వెదకుచూ, దాశరాజకన్యను చూచి, మోహించి ఆమెను పాణిగ్రహింప – దాశరాజును కోర అతడు తన కుమార్తె సంతానమే రాజ్యము పొందవలెననిన, అంగీకరింపక హస్తినానగరమునకు వికలమనస్కుడై తిరిగి వచ్చెను. దేవవ్రతుడు మంత్రులవలన తండ్రి విచారమునకు కారణము తెలిసికొని, వివేకవంతుడగుట వలన తండ్రి వాక్యములను అర్థము చేసుకొనెను. పెరిగిన కొడుకు ఉండగా పెద్ద వయస్సుతో నున్న తండ్రి కోరికను దేవవ్రతుడు న్యూనతగా మాట్లాడుట సమంజసమైనదిగా నే తలంచి మంత్రులతూ దాశరాజును చేరి, తన తండ్రి వివాహ మాడగలందులకు సత్యవతిని కోరెను.

పితృభక్తి పరాయణడగు గాంగేయుడు దాశరాజుతో మీరు కోరిన విధముగా ఈ కన్యాగర్భసంజాతుడు రాజగును అని ప్రతిజ్ఞ చేస్తాడు.

శ్లో॥ ఏవమేతత్ కరిష్యామి యధాత్వ మనుభాషసే
జోహస్యా: జనిష్యాతె పుత్ర: సనో రాజు భవిష్యతి

ఈ ప్రతిజ్ఞతో పాటు దేవవ్రతుడు నైన జాతో ననాజాత ఈ దృశ: వక్తుముత్సహేత్

అనగా ఈ విధముగా ఇంతకు క్రితము ఎవరూ ప్రతిజ్ఞ చేయలేదు. భవిష్యత్తులో చేయలేరు. అని అంటారు. ఈ ప్రకటన అహంకారసూచకము. చాల మంది ఇది

వైశంపాయనుని మాటలనియు ప్రమాదవశమున భీష్ముని మాటలయందు కలసినదనియు అనెదరు.

దేవవ్రతుని ప్రతిజ్ఞ విని దాశరాజు నిమీరు యెవ్వరూ చేయ లేని పని చేసారు. మీరు పెళ్లి పెద్దగా వచ్చారు. కన్యాపక్షమై కన్యాదానము మీరే చేయండి. మీరు చేసిన ప్రతిజ్ఞ వలన మిమ్ము నమ్మగలను. కాని మీకు కలుగబోవు సంతతిని ఎట్లా నమ్మగలను?ు అని అనగా దేవవ్రతుడు అందరి సమక్షంలోను గంభీర స్వరముతో ఇంతకు క్రితమే నేను రాజ్యాధికారము వదలితిని. మరల ప్రతిజ్ఞ చేయుచున్నాను.

శ్లో॥ అద్యప్రభృతిమే దాశ బ్రహ్మచర్యా: భవిష్యతి
అపుత్రస్యాసిమే లోకా భవిష్యాస్త్య క్షయాదిని

ఓయీ! దాశరాజా నేటి నుండి నేను బ్రహ్మచర్యవ్రతమును గ్రహించుచుంటిని. నేను అపుత్రకుడనైనను నాకు అక్షయ స్వర్గ ప్రాప్తికలుగును.

అశ్చర్య పడడమైన దేవవ్రతుని త్యాగము గని దాశరాజు సత్యవతీ శంతనుల వివాహమునకు నమ్మతింప దేవతలు, దేవవ్రతుని శిరముపై పూలవాన కురిపించి భీషణమైన ప్రతినపూనినందున భీష్ముడని పిలచి గౌరవించిరి భీష్ముడు సత్యవతితో అమ్మా రథము నధిరోహింపుడు. గృహమునకేగెదము అని ఆమెతో హస్తినాపురమునకు వచ్చి తండ్రికి ఆమెను సమర్పింపగా, శంతనుడు అతని అసాధారణమైన ఆత్మత్యాగమునకు సంతసించి, స్వేచ్ఛామరణము కలుగవరమిచ్చెను. తండ్రిని తృప్తిపరచుటకై దేవవ్రతుని ఆత్మత్యాగము అతులనీయమైనది. దీనితో ఆతని చరిత్ర మహనీయతను పొందెను.

శాస్త్రములపై ఇతని విశ్వాసము అపారము. తండ్రి చనిపోయిన పిమ్మట గంగాద్వారమున (హరిద్వారం) శ్రాద్ధకర్మలు చేయుచుండ తండ్రి హస్తములు పిండముల కొరకు రాగా భీష్ముడు శాస్త్రసమ్మతముగా వాటిని దర్భలపైన నుంచెను. తండ్రి చేతులలో పెట్టలేదు. అతని శాస్త్ర మర్యాదకు పితృ దేవతులు హర్షిస్తారు.

తదుపరి భీష్ముడు తమ్ముడగు చిత్రాంగదుని రాజుని చేయగా, అతడు, మూడు సంవత్సరములు రాజ్యము చేసి, గంధర్వనితో యుద్ధమున మృతి చెందగా, రెండవ తమ్ముడూ, పిన్నవాడయిన విచిత్రవీర్యుని రాజ్యభిషిక్తుని చేసి, సత్యవతి కోరికపై రాజ్యము చేసెను. విచిత్ర వీర్యునకు విద్యాబుద్ధులు నేర్పెను.

విచిత్రవీర్యుడు యుక్తవయస్కుడుకాగా, అతనికి వివాహము చేయనిశ్చయించి, కాశీరాజు కుమార్తెలు స్వయంవరము తెలుసు కొని, తల్లి అనుమతితో స్వయంవర

మంటపము చేరి, వారిని ముగ్గురిని తన రథముపై విడి, రాజసమూహాన్ని యుద్ధానికి ఆహ్వానిస్తారు. (ఆనాటికి భీష్ముడు యువకుడు కాదు) కోలాహలంగా రాజులతని చుట్టిముట్టి. ఓడి తలలు వాల్చి తమతమ రాజ్యాలకు వెళ్ళిపోయారు. దారిలో సాళ్వరాజు భీష్ముని ఎదురించి ఓడిపోతాడు.

మహావీరుడైన భీష్ముడు హస్తినానగరానికి వచ్చి తమ్ముని వివాహ ప్రయత్నములు చేయుచుండ, కాశీరాజు పెద్ద కూతురు అంబ సిగ్గుపడతూ, నేనింతకు ముందే నేను సాళ్వరాజును పతిగా వరించి యుంటిని. ఇక మీ ఇష్టమని అని పలుకగా భీష్ముడు పండితులను పిలచి, చర్చించి ఆమె కోరిన విధముగా చేసెను.

(ఈమె తదుపరి శిఖండిగా పుట్టి భీష్ముని మృతికి కారణభూతరాలవుతుంది.) మిగిలిన ఇద్దరు కన్యలగు అంబిక, అంబాలికలతో విచిత్రవీర్యుని వివాహము జరిగెను. విచిత్రవీర్యుడు స్త్రీలోలుడు. ఆరోగ్యము చెడి కొద్దికాలములో చనిపోతాడు. భీష్ముడు నైష్ఠిక బ్రహ్మచారి. అప్పటికి కురువంశమునకు సంతతిలేదు. వంశలోపమై నపుడు కులవధువు వలన సంతతి పొందవచ్చునను శాస్త్రోక్త ప్రకారము సత్యవతి భీష్మునితో నీవు బాస యౌవ్వన సంపన్నులగు తమ్ముని భార్యలను కలసి వంశము రక్షింపుము. రాజ్యము పరిగ్రహించి పితృపురుషులను తృప్తిపరచుము. అని కోరెను. మంత్రులు కూడా భీష్ముని సింహాసనము ఆధిరోహించుమని వేడుకొనిరి. అసాధారణమైన సత్యనిష్ఠను ప్రకటించుచూ భీష్ముడు ఇట్లునెను. :

శ్లో॥ పరిత్యదేయం త్రైలోక్యం రాజ్యం దేవేషు నాపున:
యద్యాస్యధికిమేతాభ్యం సతుసత్యం కధంచన
త్యజేచ్ఛ పృధినీ గంధ మాసశ్చ రసమాత్మన:
సత్యహం సత్యముత్ స్రష్ఠం వ్యవసేయం కధంచన

నేను మూడులోకములనైనా, ఇంద్రత్వమునైనా, సర్వస్వమునైనా త్యజించగలను కాని సత్యమున విడువలేను. పృదినిగతులను, జలమురసమును, జ్యోతి రూపమును వాయువు స్పర్శగుణమును, సూర్యుడు వెలుగును. తోకచుక్క వేడిని, ఆకాశము శబ్ధమును, చంద్రుడు హిమకిరణములను, ఇంద్రుడు విక్రమమును, ధర్మరాజు ధర్మమును, వదలవచ్చు నేమోగాని నేను మాత్రము సత్యమును వీడను.

సత్యవతి భీష్ముని వాక్యములు విని ఆనందించినా, పదే పదేవేడుగా దేవవ్రతుడు శాస్త్రములలో పేర్కొనినట్లు గుణవంతుడైన బ్రాహ్మణుని నియమింపకోర, సత్యవతి తన ప్రథమ పుత్రుడైన కృష్ణద్వైపాయనుని పేరు ఉల్లేఖించినది2. భీష్ముడు ఆనందముగా

అంగీరించెను. ధృతరాష్ట్రుడు, పాండురాజు, విదురుడు, జననమొందిన పిదప వారి జాత కర్మాది విధులు నిర్వర్తించి విద్యాబుద్దులు గరపి, వారిని భీష్ముడు పెద్దచేస్తాడు. అంతకాలము తానె దక్షత వహించి రాజ్యము పాలించెను. అతని రాజ్యము దర్మచక్ర పరినెష్టతమై ఉండెడిది.

శ్లో॥ సదేశ: పరరాష్ట్రాణి విమృజ్యాభి ప్రవర్తిత:
భీష్మేన విహితం రాష్ట్రే ధర్మ చక్ర మవర్తిత: ఆది 109/14

శాంతిని కోరి యెందరో యితర దేశప్రజలు హస్తినానగరమునకు వచ్చి స్థిరపడిరి. కురురాష్ట్రం భీష్ముని ధర్మచక్ర ప్రవర్తితమైనది. (ధర్మచక్రం అశోకుని ఆవిష్కృతి కాదు. మహాభారతంలోనే మొదట ఈ పదం ప్రయోగించబడినది)

ధృతరాష్ట్రుని వివాహము, పాండురాజును సింహాసనాధీశుని చేయుట అతని మరణానంతరము అతని ఐదుగురు కుమారులు విధ్యాభ్యాసము, నూర్గురు కౌరవుల విద్యాభ్యాసము భీష్ముడే నిర్వర్తించెను. భీష్ముడు రాజకుమారుల విద్యాభ్యాసమునకు ద్రోణాచార్యుని హస్తినానగరమున ఉండమని కోరుతాడు. భీష్ముడు దరిద్రుడైన బ్రాహ్మణుని యే విధంగా గౌరవిస్తున్నాడో చూడండి.

శ్లో॥ కురుణామస్తి యత్‌విత్తం రాజ్యవేదం స్వరాష్ట్రకం
త్యమేవ పరమో రాజా సర్వేచ కురవస్తర
జచ్ఛతే ప్రార్థితం బ్రహ్మన్ కృతం తదితి చిల్యతామ్
దిష్ట్యా ప్రాప్తోహసి విప్రషి మహాన్మోహనుగ్రహా: కృత: ఆది 131/78,

కౌరవగుణముల విత్తమురాష్ట్రము అన్నీ , నీ అధీనమే మీరే ఈ రాజ్యమునకు రాజు. కౌరవులను అనుగతులు మీ కోరికలన్నియు తీరుతాయి. మా సౌభాగ్యవశమున మీరిచ్చుటకు వచ్చితిరి. ఆచార్యునకు యెంతో ధనము నివాసమునకు పెద్ద భవనము ఇచ్చి మనుషులను అతని అధీనంలో ఉంచుతాడు. దృతరాష్ట్ర, దుర్యోధనుల దురాలోచన వల్ల కౌరవ పాండవుల మధ్య స్పర్ధలు చెలరేగుతాయి. పాండవుల వినాశనమునకు కౌరవులు చేసిన లక్కగృహాది ఉపాయములన్నియు వ్యర్ధమవుతాయి. అదికాక పాండవులు ద్రౌపదిని పొంది పాంచాలరాజు ఆత్మీయులయ్యెరు. పాండవుల హితకాంక్షులు ఎక్కువయినా పాండవులు హస్తినాపురమునకు వచ్చి తమ రాజ్యభారాన్ని కోరుతారు. కర్ణుడు పాండవులతో యుద్ధము చేయు సలహా ఇస్తున్నపుడు ధృతరాష్ట్రుడు ఆలోచన చెప్పవలసినదిగా భీష్ముని కోరగా కౌరవులకు పాండవులతో వివాదము మంచిదికాదు. నాకు కౌరవులు పాండవులు సమానులు. వారి మధ్య తగువులు నాకెంత మాత్రము ఇష్టం లేదు. పాండవులతో సంధి

చేసుకొని, వారికి అర్థరాజ్యము ఇచ్చుట ఉచితము అని భీష్ముడు తెలియపరచెను.

భీష్ముడు దుర్యోధనునితో, ధుర్యోధనా! నీవు రాజ్యాన్ని తండ్రి ఆస్తిగా తలచి వాళ్ళు తగని వాళ్ళని అంటే నీవు మాత్రము యేవిధముగా అధికారికి కాగలవు! నీ కన్నా ముందే వారలు రాజ్యాధికారము పొందిఉన్నారు. అందువలన వివాదములు పెంచక వారికి అర్థరాజ్యము ఇయ్యి. దీని వలన అందరికి శుభము జరుగతుంది. నా మాటలు పెడచెవిని పెడితే ఎవ్వరికీ మంచిజరగదు. ముఖ్యముగా నీవు లోకాపవాదము పొందుతావు. నీ కీర్తిని రక్షించుకో కీర్తిని కోల్పోయిన వాని జీవితము వ్యర్థము. ధర్మము ననుసరించి నీపితృపురుషల గౌరవాన్ని పెంపొందించు మన భాగ్యవశముననే పాండవులు పాపాత్ముడైన పురోచనుని బారినుండి తప్పించుకొని బ్రతికి బయట పడగలిగేరు. కుంతీ పుత్రులు దగ్ధమయ్యేరన్న మాట విన్నప్పటి నుండి సిగ్గుతో నేను తలఎత్తుకోలేక పోతున్నాను. ఫరోచనునికన్నా నిన్ను లోకులు అధికముగా నిందిస్తున్నారు. పాండవులు జీవితులై ఉండబట్టే నీకళంకము క్షీణించినది. పాండవులున్నంత వరకు మీ రాజ్యమును ఇంద్రుడైనా తేరి చూడలేడు. అందరి క్షేమము తలచి యైను నా మాటలు వినుము. పాండవులకు అర్థరాజ్యమిమ్ము అని హితబోధ చేసేను.

ఇందు భీష్ముని అతునీయమైన సత్యవాదిత్యము విదిత మవుతుంది. భీష్మద్రోణ, విదురుల హిత బోధన ఫలించింది. భయము వల్ల నైతేనేమి, మరోకారణమైతేనేమి, దృతరాష్ట్రుడు పాండవులకు సగము రాజ్యము పంచి ఇస్తాడు. ఇంద్రప్రస్థమును రాజధానిగా చేసుకొని పాండవులు శ్రీకృష్ణుని సలహాతో రాజసూయయాగాన్ని తలపెట్టి, జరగవలసిన క్రియలు సరిగ్గా జరిగాయో లేదో చూసే భారాన్ని భీష్మద్రోణులకు అప్పగిస్తారు. భీష్ముడు ఆచారవ్యవహారములు చక్కగా తెలిసిన అభిజ్ఞుడు కాబట్టి, ధర్మరాజు అతనిని ఈ పనికి నియోగించాడు. యజ్ఞారంభములో భీష్ముడు ధర్మరాజును పిలచి నాయనా! పిలిచిన రాజులు నందరిని యోగ్యమైన విధముగా సత్కరించు. ఆచార్యులు, ఋత్విక్కులు, బంధువులు, స్నేహితులు,పిత్రులు నృపతులు, వీరు అర్ఘ్యప్రదానమునకు తగినవారు. వచ్చినరాజుల నందరిని పిలిచి, రాజ్యశ్రేష్ఠునకు ముందుగా పూజ చెయ్యి ఈ మాటలు భీష్ముని వ్యవహార జ్ఞానము, లౌకికత, శాస్త్రజ్ఞానము తేటపరుస్తాయి. ధర్మరాజు అందరిలో యెవరు పూజార్హులు అని ప్రశ్నించగా భీష్ముడు

శ్లో॥ వారేష్షయ మన్యతే కృష్ణ 2మర్హణీయ తమంభువి (సభా 36/27)

భువిలో విష్ణుకుల సుభూతుడైన కృష్ణుడే పూజ్యతముడని వక్కాణిస్తాడు.

కృష్ణుని గుణగణాలు వర్ణిస్తాడు. తాతనిర్ణయించిన విధముగా ధర్మరాజు, కృష్ణునకు అర్ఘ్యప్రదానము చేయగా, అతడు శాస్త్రోక్తముగా రాజులందరి ముందు గ్రహిస్తాడు. ఛేది రాజగు శిశుపాలుడు ధర్మరాజును తిరస్కరిస్తూ తన అనుయాయులతో సభనుండి వెడలిపోతాడు. ధర్మరాజు చేసిన విన్నపములు వినడు. భీష్ముడు కృష్ణుని మహిమలు తెలుపుతూ శిశుపాలునకు నచ్చకపోతే ఇష్టమువచ్చిన విధముగా అతడు తన అభిమతాన్ని తెలుప వచ్చునని అంటాడు. సహదేవుడు శిశుపాలుని చర్యలకు గర్హించి, ఇతర రాజులను పూజిస్తాడు. శిశుపాలుడు శాంతించక యజ్ఞాన్ని పాడుచేయ సకల్పించచూచి, ధర్మరాజు తాతను చేరి ఆటంకములు రాకుండా చూడవలసినదని కోరెను. శిశుపాలుని పట్ల విరక్తి ప్రకటిస్తూ భీష్ముడు నీవు భయపడవద్దు. కుక్క ఎక్కడైనా సింహమును చంపగలదా? ఈ శిశుపాలునకు, అతని బంధువులకు శ్రీకృష్ణుని చేతిలో చావురానున్నది అందులకే ఈ విధముగా ప్రవర్తిస్తున్నారు. అని ధైర్యము చెప్పగా, ఆ మాటలు విని శిశుపాలుడు, భీష్ముని, కృష్ణుని, ఎన్నో దుర్భాషలాడగా, ఉగ్రుడైన భీముని వారిస్తూ, భీష్ముడు శిశుపాలుని జన్మ వృత్తాంతము వివరించి, కృష్ణునిచేత ఇతడు వధింపబడతాడని తెల్పి శిశుపాలునితో నీవు గోవిందుని పూజించుము. అతడు ఇచ్చటనే ఉన్నాడు. నీకు చావు మీద కోరకపుడితే చక్రగదాధారిని యుద్ధమునకు పిలువు అని అనగా శిశుపాలుడు నిజముగానే కృష్ణుని యుద్ధమునకు ఆహ్వానించి చక్రహతుడవుతాడు. ఈ విధముగా భీష్ముని భవిష్యవాణినిజమైంది.రాజసూయ యాగములో మనకు భీష్ముడు గుణమతులను పూజించుట, భగవద్వేషులను క్షమించక పోవుట అవగతమవుతాయి. అతని సహిష్ణుత బుద్ధిబలముల వలననే రాజసూయయాగము నిర్విఘ్నముగా జరిగింది. జరుగనున్నది. అతనికి తెలుసును కావుననే ధర్మరాజునకు ధైర్యవచనము చెప్పగలిగారు.

శ్లో॥ మాచైస్థ్వర కురశార్ధూలా స్యాసింహం హస్తమర్హితి
శివ: పలధ: సునీతో హత్ర మయాపూర్వతరువృత్ణ

ఓ కురుశ్రేష్ఠా నీవు భయపడవలదు. సింహాన్ని కుక్కచంపగలదా? శుభప్రదమైన పద్ధతి ముందే నిర్ణయమైయున్నది.

యోగియైన భీష్ముని కృష్ణ భక్తి అతని చరిత్రను ప్రకాశింప చేసింది. కృష్ణుని ఈశ్వరత్వాన్ని అతడు ముందే తెలుసుకున్నాడు.

శకుని కపట జూదం ఆడేసమయంలో భీష్ముడు కూడా అక్కడే ఉన్నాడు. జూదంలో ధర్మరాజు ద్రౌపదిని కూడా ఓడిపోయిన తరువాత దుర్యోధనుని ఆవేశంతో దుశ్శాశనుడు ద్రౌపది వలువలు విప్పసమకూడినపుడు ఆమె భీష్మద్రోణ విదురాది

గురుజనులను నిజముగా నేను  కౌరవుల దాసీని, అయినానా? అని ప్రశ్నిస్తూ ఈ అధర్మాన్ని పాలిస్తూ ఉండగా భీష్ముడిలాగ అన్నాడు. ఓ సౌభాగ్యవతి ధర్మతత్వము సూక్ష్మమైనది. అందువలనే నీ ప్రశ్నకు జవాబు ఇవ్వలేక పోతున్నాను. తనేడాసత్యలో ఉంటున్నవ్యక్తి ఇతరుల సొమ్ము ఒడ్డడానికి  అర్హుడుకాదు. కాని భార్యపై భర్త అధికారము అన్ని స్థితులలోను ఉన్నది ధర్మరాజు తనే ఓడిపోయినట్లు ఒప్పుకుంటున్నాడు. ఈ కారణము వలననే  నేను నీ ప్రశ్నకు జవాబునివ్వలేను..

నిజమాలోచిస్తే ద్రౌపది ఓడిపోబడింది. కాని ఈ అప్రియసత్యం చెప్పడానికి ఇష్టములేకనే భీష్ముడు ఎటూ చెప్పలేదు. దీనివల్ల అతడు సత్యము తప్పక పోయిన అతని చరిత్రకు మచ్చయే.

శకుని దొంగజూదం, కర్ణదుర్యోధనుల అప్రాచ్యభాషణ, కులవధువుపై అత్యాచారము మొదలైన సంఘటనలు జరుగుతండగా అతడచ్చట తాళుట ఉచితామేనా? అనే ప్రశ్న  ఆలోచించదగినిది. కోరిన అతడు సభస్థలిని కదిలి వెడలిపోగలిగేవాడు. సర్వసంగపరిత్యాగి, జనేంద్రియుడు అయినవ్యక్తి  దుర్యోధనుని అన్నం తింటున్నానని, పిడికెడు మెతుకుల కోసం ఇటువంటి అన్యాయాన్ని యెందుకు సహించేడో అర్థం కాదు.

పిదప అమంగళ చిహ్నాములు చూసి సభవదిలాడు. ఆ సమయంలో కర్ణదుర్యోధనాదులకు సమయోచిత మైన ఉపదేశము చేయవలసినది కాని అతడేమియు చేయలేదు. సామాన్య ప్రేక్షకుని వలె అన్యాయానికి ఆశ్రయ మిచ్చేడు.

పాండవులు ద్వైతవనంలో ఉన్న సమయంలో దుర్యోధనుడు ఘోషయాత్ర చేసి తమవైభవాన్ని పాండవులకు చూపి అసూయగ్రస్తులను చేయదలచేడు కాని జరిగింది మాత్రం వ్యతిరేకమే. గందర్వులవల్ల బంధింపబడి, ఆపాండవుల సహాయంతోనే విడుదల పొందేడు. వారు హస్తినానగరానికి తరిగి వచ్చిన పిమ్మట భీష్ముడు దుర్యోధనునితో ఈ విధముగా మీరు పాండవుల వద్ద దర్పము ప్రదర్శించ వద్దని ముందే చెప్పేను. నా మాట విన్నావుకాదు. పాండవులు మంచి  వాళ్ళు కాబట్టి మిమ్ములను విడిపెంచేరు. నీకు సిగ్గు వేయడం లేదా? పాండవులశక్తిసామర్థ్యాలు, చూసేవుకదా? కర్ణశకునాదులపై  ఇక అధారపడి ఉండకు. ఇప్పటికైనా నా మాటలు విని పాండవులతో సంధి చేసుకో  నీ వంశానికి  క్షేమం కలుగుతుంది.

భీష్ముని ఉపదేశం అరణ్యరోధననే అయింది. దుర్యోధనుడు అట్టహాసు చేసి అతనిని తృణీకరించి  వెడలి పోతాడు. ధుర్యోధనుని ఔన్నత్యం, అశిష్టవ్యవహారాలతో భీష్ముడు సిగ్గు పడుతూ వికలమనస్కుడై తన గృహానికి వెడలి పోతాడు.

భీష్ముడు ఎల్లపుడూ కురువంశ క్షేమం కోరుతుండేవాడు. కురువంశం ధుర్యోధనుని ఈర్ష్యతోనే నశిస్తుందని తెలుసుకున్నాడు.

పాండవుల అరణ్య వాసకాలం పూర్తి కానున్నది. సంవత్సరపు అజ్ఞాత వాసకాలంతో వారు గుర్తింప బడితే పాండవులు మరల పంద్రెండు సంవత్సరములు అరణ్యవాసం చేయాలి. అందుకు దుర్యోధనుడు నాల్గు వైపుల తన గుప్తచరులను పంపుతాడు. వారు ఎంతవెదకినా పాండవుల జాడను తెలుసుకోలేక పోతారు. పాండవులు క్రూరమృగముల వాతబడి చనిపోయి ఉంటారని దుశ్శాసనాదులు అనుకుంటారు. ఈ విషయాలన్ని దుర్యోధనుడు నమ్మలేక పోతాడు. అతడు భీష్మద్రోణ విదురులను కర్తవ్యమేమిటిని అడుగగా భీష్ముడు “పాండవులు సర్వ శుభలక్షణులు, సాధువ్రతులు విద్వాంసులు బుద్ధిమంతులు, క్షాత్రధర్మపరులు సత్యవ్రతులు కృష్ణభక్తులు, వీరులు మహాత్ములు. వారికి యెటువంటి అమంగళము జరుగదు. వారి ధర్మము, వీరత్వము వారిని రక్షిస్తూ ఉంటాయి. వాళ్ళు తమ ప్రతిజ్ఞా సమయం పూర్తి చేయుచున్నారు. వారు నాశనము కాలేదని నేను రూఢిగా చెప్పగలను. ధర్మరాజు యే రాజ్యములో మెల్లవేళలా శుభములు జరుగుతూ ఉంటాయి. పాండవులు యెక్కడనో మారువేషములతో నివసిస్తున్నారు. సామన్యమైన చారులు వారిని ఎంత మాత్రము గుర్తించలేరు.” అని అంటాడు.

విజ్ఞులైన భీష్ముని మాటలే నిజమని తరువాత నిర్ధారణ అయ్యింది.

విరాట రాజుయొక్క అరవైవేల గోవులను దుర్యోధనుడు తీసుకొని పోతున్నప్పుడు వానితో భీష్మ,. ద్రోణ ప్రముఖులందరూ ఉన్నారు. గోపాలకుల వార్తలందుకొని ఉత్తరునితో పేడిరూపంతో నున్న అర్జునుడు రాగా, భీష్మద్రోణులు వెంటనే అర్జునుని గుర్తించారు. గాండీవం ధ్వని, దేవదత్త శంఖారావము విని ద్రోణుడు పరాజయాన్ని చవిచూడా లేమో అని శంకించగా అభిమానధనుడైన కర్ణుడు మండిపడతాడు. ద్రోణ, అశ్వత్థామ, కర్ణుల మధ్య జరిగిన వాదాన్ని శాంత గంభీరుడైన భీష్ముడు ఆపుతాడు.

అజ్ఞాత వాసకాలం పూర్తికాకుండానే అర్జునుడు బయల్పడినాడని, అందువలన పాండవులు మరల పన్నెండేళ్లు అరణ్యవాసం చెయ్యవలసి ఉంటుందని తలస్తూ దుర్యోధనుడు కాలనిర్ణయము చేయమని గురుజనులను కోరగా, భీష్ముడు లెక్కలు కట్టి అయిదు మల మాసములతో పదమూడు సంవత్సరముల అరణ్య అజ్ఞాతవాస కాలము గడచి పంద్రెండు రోజులు గడిచేయని అంటాడు. భీష్ముడు చాంద్రమాసములలో లెక్కించేడు. దుర్యోధనుడు సౌరమాస కాలం ప్రకారం రాగల విజయదశమి వరకు అజ్ఞాతవాస కాలంగా లెక్కపెడతాడు. విరాట్ రాజు గోహరణ, అర్జునుని రాక గ్రీష్మకాలంలో జరిగింది.

భీష్ముని గణనే సరియైనదని వేరే చెప్పనవసరములేదు. అట్టి గణితజ్ఞుడతడు. అర్జునునితో యుద్ధమందు అందరూ ఓడింప బడ్డారు. భీష్ముడు కూడా ఓడిపోయాడు. మూర్ఛ చెందిన భీష్ముని రథాన్ని సారథి రణరంగాన్నుంచి దూరంగా తీసుకొని పోతాడు. తెలివిరాగా మరల యుద్ధరంగానికి వస్తాడు.

అర్జునుని సమ్మోహనాస్త్రంతో భీష్ముడు తప్ప అందరూ మూర్ఛిలుతారు. ఈ అస్త్ర ప్రతీహతి భీష్మునకు తెలుసు. దుర్యోధనునికి తెలివి వచ్చేసరికి అర్జునుడు వ్యూహం నుంచి నిష్క్రమించేడు. కాని దుర్యోధనుడు తెలియక భీష్మునితో మీరు అర్జునుని వదలక బంధించండని అనేసరికి భీష్ముడు నవ్వుతూ, "ఇంతసేపూ నీ వీరత్వం యేమయ్యింది? అర్జునుడు ధర్మపరాయణుడు కాబట్టి మనప్రాణాలు దక్కేయి. ఇంక ఎక్కువగా సాహసం చూపించి లాభం లేదు. అర్జునుడు విరాట రాజు గోవులను తరలించుకొని పోయేడు. ఇక హస్తినానగరానికి పరుగు తీయడమే మన కర్తవ్యం" అని అంటారు. ఈ ప్రకరణములో భీష్ముని తిక్త వాస్యవ్యంగ్యములు పరిస్ఫుట మౌతాయి. ఈ సంఘటనలో అతని చరిత్రలో మరియొక ఘనత ప్రకటితమౌతుంది. పరాజయము పొందేమనే విచారము లేదు. పరాజయాన్ని పొందిన మరుక్షణంలోనే అతడు ధుర్యోధనుని సహాస్యంగా, పరిహాసపూర్వకంగా జవాబు ఇస్తాడు. అర్జునుని శౌర్యాన్ని పొగుడుతాడు. కాని శాంతప్రకృతి స్వభావుడు, వీరుడు, న్యాయపరాయణుడైన భీష్ముడు గోవులను అపహరించడమనే చెడ్డపనికి సహాయపడుట అనుచితముగా కన్పిస్తున్నది.

విరాటరాజు కుమార్తె ఉత్తరతో అభిమన్యుని వివాహం జరుగుతుంది. పాండవులు ఉపప్లావ్యంలో నివసిస్తూ ఉండగా కృష్ణుడు కూడా వారితో ఉంటాడు. వివాదము లేకుండా పాండవులు అర్ధరాజ్యం తిరిగి ఇవ్వమని అడుగుటకు ద్రుపదపురోహితుడు హస్తినానగరానికి వస్తాడు. కురుసభలో అతని సంధిప్రస్థావన సరసముగా ఉండక భాషాకాఠిన్యముతో నిండిఉంటుంది. దానికి భీష్ముడు మీరు బ్రాహ్మణులు కావడం వల్లనేమో కటువుగాను తీక్షణంగాను పలికేరు. అని అంటాడు.

కర్ణుడు సంధిని తిరస్కరిస్తూ, పాండవులను నిందించి, తనబలాలను పొగుడు కొనుచుండగా భీష్ముడు కర్ణా నిన్ను నేవే పొగుడు కొనుట రాణించదు. గోగ్రహణ సమయంలో అర్జునుడొక్కడే పనులను జయించేడన్న సంగతి మరచి పోకు. బ్రాహ్మణుని మాటలు వినక పోతే త్వరలోనే అర్జునుని బాణాలతో మనము మట్టి కరవ వలసి వస్తుంది. అని వచించెను. ఏమి ఫలితం కలుగలేదు. ధర్మరాజు సంధిప్రస్థావన దుర్యోధనుడు తిరిస్కరిస్తాడు. ధృతరాష్ట్రుని కోరికపై విదురుడు కృష్ణార్జునులను యెవ్వరూ జయించలేరని,

వారు క్రిందటి జన్మలో నరనారాయణులని, అంత:కలహాలవల్ల హాని జరుగుతుందని విన్నవించెను. కర్ణుడు మరల వీరాలాపము లాడుచుండ భీష్ముడు ధృతరాష్ట్రునితో కర్ణుడు తాను పాండవులను వధిస్తానని పదేపదే అంటున్నాడు. కాని అతడు వారి కాలిగోటికి కూడా సరితూగడు. నీకుమారుని చెడునడతలన్నిటికీ ఈ సూత పుత్రుడే కారకుడు. పాండవుల శక్తి ముందు దుర్యోధనాదులు సరితూగరని ఘోషయాత్ర, గోగ్రహణములతో తేలిపోయింది. నీవు జాగ్రత్తపడు. వీరి ప్రతాపములు విని యద్ధం మాత్రం కోరకు అని బోధిస్తాడు.

కర్ణుని భుజమును నమ్మి సై కొడుతు ధృతరాష్ఠుడు దుర్యోధనుడు ఉన్నారని భీష్ముడు అర్ధము చేసుకున్నాడు కాబట్టి కర్ణుని వారించ ప్రయత్నించేడు.

ఇరువైపుల యుద్ధ సన్నాహాలు పూర్తి అయ్యాయి. చివరి సారిగా కృష్ణుడు రాయబారిగా ఉపప్లావ్యం నుంచి హస్తినానగరానికి వస్తాడు. అర్ధలోభం చూసి కృష్ణుని తనవైపు త్రిప్పుకోవాలని మందమతి ధృతరాష్ట్రుడు ప్రయత్నిస్తాడు. తండ్రిని మించిన కొడుకు దుర్యోధనుడు కృష్ణుని బంధింప సమకడతాడు. భీష్ముడీ సమయంలో ఉచితమైన సలహా చెప్తాడు. ధృతరాష్ట్రా! నీకొడుకు మతి చలించింది. నీవు హితుల మాట వినక ఈ పాపాత్మునినే అనుసరిస్తున్నావు. దురాత్ముడైన దుర్యోధనుడు కృష్ణుని అవమానిస్తే మీరంతా క్షణ మాత్రంలో నశించిపోవడం తథ్యం. ఈ పాపాపు మాటలు నేను ఇక వినలేను. అని పలికి క్రోధము, క్షోభతో సభని వదలి వెడలి పోతాడు.

కృష్ణుని అవమానిస్తే నాటి శిశుపాలనవధ వంటి సంఘటన జరుగు తుందని భావించి దుర్యోధనుని మొండితనానికి కలిగే ఫలితాన్ని మాత్రమే చెప్పి నిష్క్రమించేడు.

కృష్ణుని బోధనలన్నీ చెవిటి వానియందు శంఖం ఊదడమే అవుతుంది. గర్వోన్నతుడైన దుర్యోధనుడు యెవరి మాటలను లెక్కించడు. కృష్ణుడు చివరిగా భీషణ యుద్ధ పరిణామాలను స్పష్టపరిచేసరికి పుత్రస్నేహాతురుడైన ధృతరాష్ట్రుడు భయపడి కుమారుని సరియైన దారికి తీసుకొని రావడానికి గాంధారిని సభకు పిలస్తాడు. గాంధారి భర్తని కూడా మందలిస్తూ, కుమారుని సంధికి ఒప్పుకోమని, యుద్ధము మంచిది కాదని యన్నో విధముల బోధిస్తుంది. భయపిస్తుంది. అన్నీ దండుగే అయ్యేయి. రాయభారం విఫలంకాగా ఉపప్లావ్యమునకు తిరిగి వెళ్లిపోతూ కృష్ణుడు విదురుని గృహములో పినతల్లి కుంతిని కలసుకొని అన్ని సంగతులు విశదీకరిస్తాడు. కుంతీదేవి అతనితో క్షాత్ర ధర్మవ్రతురాలైన విధుల చరిత్ర వినిపించి పాండవులతో ఈ కథ చెప్పి తమ దుర్గతిని మరచిపోవద్దని చెప్పకుంటుంది.

కుంతీ దేవి మాటలను తెలుసుకొని, భీమార్జునుల ప్రతినలు జ్ఞాపకమునకు రాగా, యెటువంటి పరిణామం రానున్నదో తెలుసుకొన్న భీష్మద్రోణులు, దుర్యోధనుని మనస్సు మార్చుటకు ప్రయత్నిస్తూ, భీష్ముడు, దుర్యోధనా! కుంతి కృష్ణునితో అన్న మాటలు విన్నావు కదా! పాండవులు తల్లి మాట జవదాటరు. రాజ్యము తిరిగిపొందేవరకు వాళ్ళు శాంతించరు. ధర్మబద్ధులై ఉన్నారు కాబట్టి వారు ద్రౌపదికి చేసిన అవమానానికి ఓర్చుకొని ఉన్నారు. శస్త్రవిద్యాపారంగతుడైన అర్జునుడు, కృతనిశ్చయుడైన వృకోదరుడు, బలవీర్యములు గల నకులసహదేవులు, అర్జునుని గాండీవము, అక్షయ తూణీర యుగము, కపిధ్వజము, ముఖ్యముగా వాసుదేవుడు ఎవరిపక్షమై ఉన్నాడో, ఆ ధర్మరాజు, ఈ అన్యాయాన్ని యెంతమాత్రం క్షమించడు. విరాటనగరంలో అర్జునుడొక్కడే మనలను ఓడించేడు. అదినీవు ప్రత్యక్షంగా చూసేవు. నివాత కవచ రాక్షసలు యెవరి వల్ల దహింపబడ్డారో, యెవరి బాహువుల వల్ల నీవు బంధముక్తుడవై నావో ఆ పాండవుల శక్తి సామర్థ్యములు వేరే చెప్పనవసరము లేదు. అన్నదమ్ములందరూ తోడు రాగా, నీవు పాండవులతో సంధి చేసుకో. మృత్యుముఖం నుంచి ఈ పృధివిని రక్షించు. ధర్మరాజు నీ అగ్రజుడు. ధర్మశీలుడు, వాత్సల్యపరాయణుడు పాపచింతలను నీ మనస్సునుండి తొలిగించి అతనితో కలియడమే నీకు శ్రేయోదాయకము. నీకు క్షేమం తప్పక కలుగుతుంది. ధాతృగణంతో సమస్త రాజ్యాన్ని పాలించు యుద్ధము చేయడానికి వచ్చిన రాజులందరూ పరస్పరం ఆలింగనము చేసుకొనగా ఇండ్లకు మరలి పోనీ, మేము నీ మంచి కోరు వారలం. యుద్ధము అవసరము లేదు. యుద్ధమే జరిగితే క్షత్రయ వంశమే నశించి పోతుంది.ఆ విధముగా దుశ్శకునాలు కనిపిస్తున్నాయి. మా మాటలే వినకపోతే పార్థుని శరాఘాతములతో నశించిన సైన్యాన్ని దర్శిస్తావు. భీమార్జునుల ప్రచండ ప్రతాపం చవిచూచిన నాడు నా మాటలు నీకు తలపుకు వస్తాయి. అని భీష్ముడు వచిస్తాడు. భీష్ముని ఉపదేశంలోని యుక్తి, తర్కాలు మదాంధుడైన దుర్యోధనుని కండ్లు విప్పలేకపోతాయి.

శ్రీ కృష్ణుడు ఉపప్లావ్య నగరానికి తిరిగివచ్చి పాండవులకు కౌరవ సభలో జరిగినదంతా వినిపిస్తాడు. కృష్ణుని శాంతి ప్రస్థావన విని దుర్యోధనుడు వికారంగా నవ్వడంచూసి, భీష్ముడన్నమాటలు చెపుతాడు.

శ్లో॥ ప్రతిజ్ఞాం దుష్కరాం కృత్యాపితుర్భ కులస్యన
అరాజా చోర్ధ్య రేతాశ్చ యధా సువిదితం తన
ప్రతీతోనివాసా మోష ప్రతిజ్ఞానును పాలయన్ (ఉ 147/20)

కుల శ్రేయస్సు కొరకు తండ్రి కోరిక తీర్చుటకై నేను దుష్కరమైన ప్రతిజ్ఞ

చేసాను. ఆ ప్రతిజ్ఞా బద్ధుడనై రాజ్యత్వాన్ని వదలి ఊర్థ్వ రేతస్కుడనై ఉన్నాను. ఆ ఆనందంతోనే కాలం గడుపుతున్నాను.

రాజ్యము దొరకలేదన్న దు:ఖము అతని కేనాడు లేదని, విధివశాత్తు మళ్ళీ మళ్ళీ అతడు రాజ్యభారాన్ని వహించ వలసివచ్చిందని, సింహాసనము అతనిని యేనాడు ఆకర్షించలేదని మనకు విదిత మౌతుంది. ప్రతిజ్ఞను నిలుపుకున్నానన్న ఆనందము అతనిని ఐహికసుఖాల నుంచి అనాశక్తుడిని చేస్తున్నది. కురురాజ్యంలో అతడొక ఉత్తముడైన సేవకుడు మాత్రమే.

ఆచార్య ద్రోణుని మాటల బట్టి, పాండురాజు భార్య లతో అడవులలో తిరుగుతున్న సమయంలో రాజ్యభారం భీష్ముడే వహించినట్లు తెలుస్తున్నది.

భీష్మద్రోణాది వీరుల భుజబలము అండగా తోడుకొని దుర్యోధనుడు సంధికి ఒప్పకోడం లేదని గ్రహించి కృష్ణుడు ధర్మరాజుతో ఓ శత్రుభయంకరుడా! దృతరాష్ట్రుని కుమారులు బంధువులను, సైన్యాలను సమకూరుస్తున్నారు. భీష్మద్రోణాది వీరులపై ఆధారపడి వారు తామెంతో బలవంతులమని అనుకుంటున్నారు.

కృష్ణుని ఈ పలుకులు నిజమని ధృతరాష్ట్ర దుర్యోదనుల సంవాదమలో దుర్యోధనుని ముఖత: వ్యక్తమవుతుంది. తండ్రికి ధైర్యం చెప్పడానికి దుర్యోధనుడు

శ్లో॥ పూరైకెనహి భీష్మిన నిజతా:సర్వపార్థివా:
సభీష్మ: సుసమర్ధోవా యమస్మాభి: సహితోరణే
పరాన్ విజేతం తస్మాత్ వ్యేతం భీర్భరతర్షభ (ఉ55/20-22)

కాశీరాజపుత్రికల స్వవయంవర సభలో భీష్ముడు యేకాకిగా అందరు రాజులను జయించేడు అతడు మన పక్షం యుద్ధం చేస్తున్నాడు. నీవు భయపడవలదు. అతడు బ్రహ్మర్షి వంటివాడు. దేవతలను కూడా ఎదిరించి ఆపగలడు ముఖ్యముగా అతడు ఇచ్ఛామృతుడు అతనిని ఎవరు చంపగలరు? ఇటువంటి వీరుడు సహాయకుడై చెంతనిల్చి ఉండగా మనకు భయమా? అని అంటాడు. దూరదృష్టి కలిగిన గాంధారి దుర్యోధనునితో

శ్లో॥ యచ్ఛత్యం మన్యసే మూఢ భీష్మ ద్రోణ కృపా దయ:
యోత్స్యాస్తే సర్వశక్త్యైతి నైత దద్యోస పద్యతె (ఉ 129/)

మూఢుడా! భీష్మద్రోణ కృపాచార్యాది ప్రముఖవీర సర్వశక్తులను వినియోగించి నీ పక్షం యుద్ధంచేస్తారని తలస్తున్నావేమో? అది యేనాటికీ జరగదు. వారి దృష్టిలో

మీరు, పాండవులు సమానులే! కాని పాండవులు ధర్మపరాయణులు, భీష్మాదులు ఆత్మహత్యయైనా చేసుకుంటారు గాని సిగ్గుపడుతూ ధర్మరాజు మొహం చూడరు.

దుర్యోధనుని మనోబలానికి కారణం తెలుసుకాబట్టి విదురుడు తండ్రి వంటి భీష్మునితో ఒకనాడు నశించుపోవుచున్న కురువంశాన్ని నీనే పునరుద్ధరించావు, నేను పదేపదే చెప్పినా లోభియైన దుర్యోధనుని మీరు అడ్డగించడం లేదు. మీరు జీవించి ఉండగా కులనాశకుడైన వీడెవ్వడు. ఈ ఆచార్యుడు కృతజ్ఞత లేనివాడు. దుర్యోధనుని వలననే కురువంశం నశించుచున్నది.

ఓ మహారాజా! ఈ కులాన్ని రక్షించు మేము నీవు గీచిన బొమ్మలము మాత్రమే. నీవే అన్నీచేస్తున్నావు. రాజా ! నీచే రక్షించబడిన కులము, నీ ఉపేక్ష వలన నష్టపడకుండా చూడు. నేడు ఈ దుర్దినాన నీబుద్ధి సన్నగిల్లింది. పద నీవు ధృతరాష్ట్రుడు అడవులకు పోదాం. అలా కాదంటవా?

దురాత్ముడైన ఈ దుర్యోధనుని బంధించి పాండవుల సహాయంతో రాజ్యశాసనము చేయ్యి. ఓరాజ శార్దూలా! ప్రసన్నడవు కమ్ము. స్వపక్షయము కులక్షయము నివారించు అని అంటాడు.

విదురని ఈ దీనాలాపాలు వింటే భీష్ముడు దుర్యోధనుని వద్దనుంచి పాండవులకు రాజ్యభాగాన్ని బలవంతంగా ఇప్పించగలడనిపిస్తుంది.

అంతవరకు అవసరము లేదు. అన్యాయపక్షము వహించి నేను యుద్ధము చేతునని అతడు సుయోధనుని సులభంగా భయపెట్టగలిగి ఉండేవాడు. దుర్యోధనుడు అతని భుజబలము మీదనే ముఖ్యముగా ఆధారపడి ఉన్నాడన్న సంగతి అతడు తెలుసుకో లేనటువంటిది కాదు.

శ్లో॥ నచ భీష్మో నచద్రోణయుక్తం తత్రాహతుర్యచ:
సర్వేత మనవర్తంతో బలతే విదుర మచ్యుత (ఉ 153/11)

భీష్ముడు ద్రోణుడు అతనికి హితవచనములు చెప్పారు. నిజమే కాని ఎంతవరకూ చెప్పాలో అంతవరకూ చెప్పలేదు. విదురుడొక్కడూ తప్ప మిగిలిన వారు దుర్యోధనుని మాటలనే అనుసరించేరు. భీష్మద్రోణులు పరోక్షంగా సమర్థించేరన్నది కృష్ణుని భావన. అందులకే భీష్ముని వాక్యాలను కృష్ణుడు అయుక్త అని అనగలిగేడు.

యుద్ధసన్నాహాలు జరుగుతున్నాయి. దుర్యోధనుని పక్షం పదకొండు అక్షోహిణీల సైన్యం సమకూడింది. దుర్యోధనుడు రాజస్యబృందంతో భీష్ముని వద్దకు వచ్చి

సర్వసేనాధిపత్యం గ్రహించమని కోరగా అతడు ఓ రాజా! నేను పాండవులకు వారి శ్రేయస్సు విషయమై తగిన సలహాలను ఇద్దామనీ, నీపక్షం యుద్ధం చేద్దామని నిశ్చయించేను. అర్జునుడు తప్ప మరియెవ్వరూ నా జోడు వీరుడు లేడు. అతడు కూడా యుద్ధంలో నన్ను జయించ లేడు. క్షణ మాత్రంలో నేను ఈ జగత్తును మనుష్య శూన్యం చేయగలను. కాని పాండుపుత్రులను చంపడానికి నా మనస్సు అంగీకరించదు. నేను ప్రతిరోజు పదివేల సైన్యాన్ని చంపుతాను. మరొకమాట కర్ణుడైన యుద్ధం చెయ్యాలి, లేదా, నేనైనా యుద్ధం చెయ్యాలి. అతడు ఉండగా నేను యుద్ధం చెయ్యను. ఈ సూతపుత్రుడు రణాంగణంలో నన్నెల్లప్పుడూ వ్యతిరేకిస్తూ ఉంటాడు అని అంటాడు.

కర్ణుడు కూడా భీష్ముడు బ్రతికి ఉండగా యుద్ధంచెయ్యనని శపథం చేస్తాడు. దుర్యోధనుని స్తుతి వాక్యాలకి భీష్ముడు శపథం చేస్తాడు. దుర్యోధనుని స్తుతివాక్యాలకి భీష్ముడు త్వరితంగా కరిగిపోయేడు. అన్యాయానికి విరుద్ధంగా ధృడచిత్తుడై ఎదురునిలిచే తేజస్సు చూపలేకపోయేడు. దుర్యోధనునికి ధైర్యం చెప్పడానికి రోజుకి పదివేలసైన్యం చంపుతానని తన గొప్పతాను చెప్పకుంటాడు. ఆత్మ స్తుతి దుర్బలుల లక్షణం.

శ్లో॥ సైన్యాపత్యమను ప్రాప్య భీష్మ: శన్తినరో నృప:
దుర్యోధనమునా చేదం వచనం హర్షయన్నిక (ఉ 164 /6)

దుర్యోధనుని లోభత్వమే యుద్ధానికి కారణమని తెలిసి కూడా, ఎందులకతడు అధర్మ యుద్ధానికి ఒప్పుకున్నాడన్నదే అర్థం కాని రహస్యం.

దుర్యోధనుని పలుకులను రాజాజ్ఞగా శిరసావహించాడు. పొట్టకోసం అతని ఆధిపత్యాన్ని స్వీకరించవలసిన ప్రయోజనం కనిపించదు. నిష్కపటి కనుక పాండవుల శుభం కోరుతున్నానని స్పష్టంగా చెప్పినా అతని కర్తవ్యపరాయణత్వం తెలిసినవాడు కాబట్టి దుర్యోధనుడు సర్వసేనాధిపత్యం వహించమని అడిగేడు. ఇంకెవరినీ కూడా దుర్యోధనుడు ఈ విధంగా నమ్మలేదు.

ఉభయపక్షములలో యెటువంటి యోధులన్నది కూడా అతడే నిర్ధారణ చేస్తాడు.

సైన్యాధిపత్యం వహించిన వెంటనే భీష్ముడు తన రెండు ప్రతిజ్ఞలను దుర్యోధనునికి తెలియచేస్తాడు. శిఖండిని వధించనన్నది మొదటిది. ఎందులకనగా అతడు మొదట స్త్రీగా జన్మించి పిదప నపుంసత్వాన్ని పొందేడు. భీష్ముడు స్త్రీతో గాని, స్త్రీగా నున్న వానితో గాని యుద్ధముచేయడు. రెండవది పాండవులలో యెవరినీ వధించనన్నది ఆఖరివరకూ అతడు తన మాటను నిలబెట్టుకున్నాడు.

యుద్ధక్షేత్రములో ఇరుపక్షాల వారు తర్లి నిలబడ్డారు. అప్పటికి భీష్ముడు శతవర్షములు పూర్తికానున్న వృద్ధుడు. అతని తెల్లని కవచము, ధోవతి కట్టుకొని ఉన్నాడు. రథాశ్వములు కూడా తెల్లనివే, బంగారపు రంగు జండాలో అయిదు నక్షత్రములు తాటిచెట్టు, వెనుక సూర్యుడు. యుద్ధక్షేత్రములో భీష్మసేనాని తెల్లని మేఘముల మధ్య సూర్యునివలె ప్రకాశిస్తున్నాడు.

శ్లో॥ శ్వేతాభ్ర ఇవతీ ష్టాంశు దదృశ: కురుపారదనా: ( భీ 16/23)

ప్రతిరోజూ తెల్లవారురఝామున అతడు శుచియైపాండవుల విజయాన్ని కాంక్షించేవాడు జయోస్తు పాండుపుత్రాణాం (భీ 17/6) అని ఉచ్ఛరించేసాడు. ఒకరి విజయాన్ని కాంక్షిస్తూ మరొకరి పక్షం యుద్ధం చేయడం అతని ధర్మకాంక్షను తెలియజేస్తుంది.

యుద్ధం ప్రారంభించే సమయంలో ధర్మరాజు పాదచారియై ముందుకు వచ్చి తొలుత భీష్మునికి నమస్కరించి ఆశీర్వదించమని కోరుతాడు. పితామహాడు, ధర్మజా! నీవు ఆశీర్వచనములు పొందుటకు రాని పక్షంలో తప్పక నిన్ను శపించేవాడిని. నీ ప్రవర్తనకి నేనేంతో ఆనందించెను. ఈ యుద్ధంలో  నీకు జయం కలగాలని ఆశీర్వదిస్తున్నాను. నీకేమైనా కోరికలు ఉంటే  కోరుకో, నీకు వరము ఇస్తున్నాను. అనిఅంటాడు. తర్వాత యుద్ధాన్ని ఆపమని వరం కోరుతాడేమోనని అనుమానముతో మళ్లీ ఇలాగ అన్నాడు.

శ్లో॥ అర్థస్వపురుషో దాసో దాసస్త్వర్థో న కస్యనిత్
ఇతిసత్యం  మహారాజ భద్యోవాస్త్వర్థేన కౌరవై
అతస్త్వాం క్లీబవత్ వాక్యం బ్రవీమి కురునందన
భూతోహస్వార్థన కౌరవ్య యుద్ధాదన్యం కిమిచ్ఛసి (భీ 43/ 41, 42)

మహారాజా! మనుష్యుడు ధనానికి దాసుడు ధనము మాత్రము ఎవరికి దాసికాదు. ఇది సత్యం. అర్థముచే కౌరవులతో నేను బంధింపబడి యున్నాను.  నామాటలు పిసినారి మాటలలాగ ఉన్నాయి. నీవు యుద్ధవిషయమున తక్క మరేమైనా కోరుకో.

పొట్టకూటికై దాస్యవృత్తి వహించేనన్న అతని ఈ మాటలు మనకు చాల వేదన కలగచేస్తాయి.

ధర్మరాజు ఓ! మహానుభావా! మీరు కౌరవుల పక్షం వహించే యుద్ధం చేయండి కాని మాకు సమయోచిత ఉపదేశం మాత్రం చేస్తూ ఉండండి. మా హితాన్ని కాంక్షించండి. అని ప్రార్థించగా, భీష్ముడు రాజా నేను మీకు యే విధంగా సహాయం చేయగలను వివరంగా చెప్పు. అనగా ధర్మరాజు మెల్లమెల్లగా అసలు విషయాన్ని బయట పెడతాడు. యే విధంగా

మిమ్ములను మేము చంపగలమో చెప్పవలసినది.

భీష్ముడు చిరునవ్వుతో నా మృత్యుకాలం ఇంకా రాలేదు. నీవు మరల రా అని అతనిని త్రిప్పిపంపుతాడు ఈ సంభాషణవలన భీష్ముడు మృత్యు విషయాన్ని జయించేడని, సత్యసంధుడని తెలుస్తుంది. ధర్మరాజుకు కూడా  ఇది బాగా తెలుసు. లేకపోతే ఈ విధంగా తాతని ప్రార్థించేవాడుకాదు.

యుద్ధం ఆరంభమయ్యింది. భీష్ముడు ప్రచండ విక్రమంతో పాండవుల సైన్యాలను దునమాడుతున్నాడు. మూడవరోజునాడు, ఎవ్వరూ భీష్ముని యెదురించలేక పోతున్నారు. అర్జునుడు కూడా తాత ధాటికి ఆగలేక పోతున్నాడు. అస్త్రము ధరించినన్న తన మాటను మరచిపోయె ఉన్నట్లుగా కృష్ణుడు చలించిపోయి. రథం దిగి చక్రధారియై భీష్ముని ఎదురు వెళ్ళగా భీష్ముడు ఆనందముగా అతనిని స్తుతించడం మొదలు పెట్టేడు. అర్జునుడు యెంతో కష్టముతో కృష్ణుని వారించగలిగేడు. తొమ్మిదవ రోజు కూడా ఇదే విధంగా జరిగింది. సంఘటనల  వివరణ ఇంచుమించు సమానంగా ఉంది. మూడొంతుల తొమ్మిదవ రోజు నాడే కృష్ణుడు తన ఓర్పు కోల్పోయి ఉంటాడు. మూడవ రోజు సంఘటన వ్రాయసగాని పునరుక్తి అయి ఉండవచ్చు.

ఈ సమయంలో అతని కృష్ణస్తుతి అతని భక్తి భావాన్ని తెలుపుతు భాగవతంలో భక్తుని కోరిక తీరక్చడానికి భగవానుడు యే విధంగా వ్యాకులపడతాడో వివరించబడింది.

కృష్ణుడు కురక్షేత్రయుద్ధంలో  అస్త్రము ధరించనని ప్రతిజ్ఞచేసేడు. యే విధంగా నైనా కృష్ణుని చేత అస్త్రము ధరింపచేయాలన్నదే భీష్ముని వాంఛ. భక్తుని వాంఛ. తీర్చడానికి భగవంతుడు తన ప్రతిజ్ఞాభంగం చేయవలసి వచ్చింది. భారతములో అనేక సమయాలలో భీష్ముని భగవద్భక్తి  ప్రకటితమవుతుంది.

ఎనమిదవ రోజు యుద్ధం తరువాత దుర్యోధనుడు భీష్ముని శిబిరానికి వచ్చి యే విధంగానైనా పాండవనాశనం  చెయ్యమని తాతని కోరుతూ, ఆఖరిగా  ఓ రాజా! పాండవుల మన ప్రీతితోను, నాయందు ద్వేషముతోను, మీరు వారలను రక్షింప దలచిన, కర్ణుని యుద్ధం చెయ్యనియ్యండి అతడు  పాండవులను జయించగలడు.

ఈటెల వంటి మాటలతో దుర్యోధనుడు తాతా చాల బాధపడి , పరాధీనతను, దానివలన కలిగే మనస్తాపంతోను, చింతించుచూ, అర్జునునితో యే విధంగా యుద్ధం చేసేది అని చాలసేపు మధన పడతాడు.

వివిధ ప్రసంగములలో భీష్ముడు తాను దుర్యోధనుడు అర్థదాసునిగా చెప్పుకున్నాడు. సర్వసంగపరిత్యాగి, యోగ పురుషుడు అయిన అతని మనస్సులోని

భావాలను మనం చిత్రకల్పన చేసుకుంటే, అతని కరుణామయమైన రూపము మన మనోఫలకంపై కనిపిస్తుంది. అతని ఆ దుర్బలక్ష్యానికి కారణమేమిటో అవగతం కావడం లేదు.

తొమ్మిదవ రోజు భీష్ముని పరాక్రమాన్ని చూసి పాండవులు విచారముతో చాలా ముగ్దులవుతారు. ఆ రోజు యుద్ధము ఆపిన తరువాత పాండవులు సబాంధవముగా ఆలోచనలు చేస్తారు. భీష్ముని అనన్య విక్రమానికి చలించిన ధర్మరాజు కృష్ణుని సంభోదించి కృష్ణా! అడవులకు పోయి ఉండడమే మాకు ఉచితమని, క్షేమకరమని అనిపిస్తోంది. భీష్మపరాక్రమము పరికించిన పిమ్మట అతనితో యుద్ధము చేయుటకు ఇచ్ఛ కలుగుట లేదు. అని విచారంగా అంటాడు.

ఇంతకు క్రితము భీష్ముడు చెప్పిన విధముగా ధర్మరాజు తమ్ములతోను, కృష్ణునితోను భీష్ముని శిబరానికి వెళ్లాడు భీష్ముడు వారిని సాదరంగా ఆహ్వానించి, మీకు ఆనందాన్ని చేకూర్చే పని ఏదైనా చేస్తాను. అది యెంతకఠినమైనదైనా వెనకాడను. సందేహించకుండా అడగండి అని పలుకగా, యుధిష్టిరుడు, వినయముగా, కుశల ప్రశ్నానంతరమూ ఇలాగ అన్నాడు.

శ్లో ॥ భవాన్‌హినో వధ్యోపాయం బ్రవీతు స్వయమాత్మన:
భవన్తం సమరేవీర విషహేమ కథం నయమ్ (భీ 107/65)

మీరు మీ వధోపాయాన్ని మాకు చెప్పవలసినది. ఓ మహావీరా యుద్ధరంగంలో మీ వీరత్వాన్ని యే విధంగా మేము భరించగలము?

ఈ ప్రశ్నకి యెంతమాత్రం విచారించకుండా భీష్ముడు తనవధోపాయాన్ని చిరునవ్వుతో ధర్మరాజుకు చెప్పాడు

శ్లో॥ అర్జున: సమరేశూర: పురస్కృత్యశిఖండినమ్
మామిన విశిఖై స్త్రీ క్ష్ణే రభిద్రవతు దంశిత:
మాంపాతయతువీభం శూరెవం తే విజయధ్రునం

అర్జునుడు శిఖండిని చాటు చేసుకొనిన నన్ను వాడియైన బాణములతో గాయపరచగలడు. శిఖండి ఇంతుకు ముందు స్త్రీగా జీవించేడు. అతనితో నేను ఎదురునిలచి పోరాడను. ఈ ఉపాయంతో నన్ను కూలదోసిన మీకు తప్పక విజయం కలుగుతుంది.

ఆత్మత్యాగి మృత్యుంజయుడు అయిన భీష్ముడు ఈ సంభాషణలో మనకు కనబడుతాడు. దీనితోసరి తూగగల సంఘటన మహర్షి దధీచి ఆత్మత్యాగము మాత్రమే

పదవ దినమున అర్జునుడు శిఖండిని ముందు నుంచుకొని రణరంగానికి వచ్చేడు. సూర్యుడు అస్తమించడానికి కొద్దికాలం ముందు అతడు భీష్మునికి యెదురు వెళ్తాడు. భీష్ముడు కూడా మహాశౌర్యంతో ఎదిరిస్తాడు. కాని శిఖండి అర్జునుని ముందు ఉండడం వల్ల అతని శౌర్యం శిథిల మవుతుంది. అతని శరీరంలో గుచ్చుకుంటున్న బాణలు శిఖండివికావని అర్జునునివి అని పోల్చుకుంటాడు. అపుడు వెంట ఉన్న దుశ్శాశనునితో
శ్లో॥ అర్జునన్య ఇమేబాణా నేమో బాణా శిఖండిన:
కృన్తంతి మమగాత్రాణి మాఘమాసం జఠరస్త సెగవా ఇన

మాఘమా (ఎంద్రకాయ) జఠరస్త సెగవా (పిల్ల) తల్లిస్పష్టభాగము చీల్చుకొని వచ్చినట్టు ఈ బాణములు నన్ను గాయపరుస్తున్నాయి. ఇవి అర్జునుని బాణములే. శిఖండివి కావు.

అతి వేగవంతము లయిన అర్జునుని బాణాలు భీష్ముని శరీరంలో బెత్తెడు ఖాళీజాగా కూడా లేకుండా సాగిపోయేయి. పదవదినము సూర్యుడు అస్తమిస్తూ ఉండగా భీష్ముడు రథము మీదనుంచి క్రిందకు పడిపోయాడు. బాణములు గుచ్చుకొనియున్న అతని శరీరము భూమిని తాకలేదు. అంపశయ్యపైనే ఉండి పోయడు.

శ్లో॥ ధరణీం నసస్పర్శ శరీశయ్యో: సమాస్పృత: (భీ 118/81)

ఆకాశము నుండి ఋషుల దైవవాణి విని అతడు దక్షిణాయనంలో ప్రాణములు విడువడు. మహోప నిషధ ద్ర్యైష్ణవ యోగ మాస్థాయ వీర్యనాన్

శ్లో. జపన్ శాన్తనరో ధీమాన్ కాలకాఙ్క్షిస్థితోభవం (భీ 118/122)

వీరుడైన శంతననందనుడు యోగబలంతో ఇష్టమంత్రము జపము చేసుకంటూ అంత్యకాలానికి (ఉత్తరాయణం) నిరీక్షస్తూ ఉన్నాడు.
ఇచ్చట భీష్మచరిత్రలో రెండు సందేహాలు కలుగతాయి.

1. కౌరవ సైన్యానికి సైన్యాధిపతిగా ఉంటూ వారి ఎదుటి పక్షంవారికి జయము చేకూరే ఉపదేశం చెయ్యటం ఉచితమైనదా? కాదా?
2. స్వముఖమున తనవధోపాయాన్ని చెప్పుట ధర్మపరమైనదా? కాదా?
నిజామాలోచిస్తే ఈ పనులవల్ల అతని కీర్తి ఎక్కువ అయినదని మనకు అవగతం అవుతుంది.

3.. సేనాధిపత్యం తీసుకంటున్నప్పడే అతడు దుర్యోధనునితో యధాశక్తి కౌరవుల పక్షం

యుద్ధం చేస్తా ననడమే కాక పాండవులకు తగిన సలహాలిస్తానని, శిఖండిని చంపనని అన్నాడు. దుర్యోధనుడు వీటికి ఒప్పుకున్న తర్వాతనే అతడు సేనాధిపత్యం స్వీకరించేడు.

ధర్మరాజుప్రశ్నలకు వారికి హితమైనవి అన్నీ చెప్పేడు. తనను కూల్చే ఉపాయం వారికి చెప్పడం అతడు హితవచనంగా భావించేడు. అనవద్య విక్రమం, సత్యపరాయణత లేనివారెవరైనా ఇటువంటి ఆలోచన తెల్పగలరా?

ధుర్యోధనుడు, ధర్మరాజు ఇద్దరూ కూడా, అతడు ధార్మికుడని, సత్యసంధుడని, మహావీరుడని మనోవాక్కుల నమ్మి యున్నారు. అట్లుకానిచో ఎదుటివారి జయాన్ని కోరుతున్న శతవృద్ధుని సేనాధిపతిగా ఉండమని దుర్యోధనుడు కోరేవాడు కాదు. ధర్మరాజుకూడా శత్రుసేనాధిపతిని అతని వధోపాయాన్ని చెప్పమనే సాహసం చేసేవాడు కాదు. ఇది వశిష్టనిధయజ్ఞంలో వశిష్టుని పౌరోహిత్య స్వీకారతుల్యం.

తనను వధించే ఉపాయం చెప్పడం ధర్మసంగతమా? అన్నప్రశ్న అతని వంటి ఇచ్ఛామృతుని విషయంలో చెప్పడం కష్టం. చావు అంటే భయపడే మనలాంటి వారి చర్చకు ఈ విషయం అతీతమైనది. ప్రసంగక్రమంలో శిఖండి విషయాన్ని కూడా కొంత చర్చించడం మంచిది.

కొంతమంది ప్రఖ్యాత సమాలోచకులు శిఖండికి సంబంధించిన అన్ని సంగతులు నిగూడమైనవిగా సిద్ధాంతీకరించేరు. కాని మనము దానిని ఒప్పుకోలేము.

మహాభారత అనుక్రమణికలోనే శిఖండి విషయం ఉల్లేఖించ బడినది. భీష్మాదుల ముఖత: వివరములు పదేపదే వ్యక్తమయ్యేయి.

భీష్ముని శరీరత్యాగములో శిఖండికథ స్వీకరించక తప్పదు. అర్జునుడు, భీష్ముని చంపగల శక్తిమంతుడన్నది నిజమే. విరాటనగరంలో గోగ్రహణ సమయంలో అవి స్పష్టమయినవి. పితామహుని చంపుతానని అర్జునుడు ఉపప్లావ్యంలో ప్రతిజ్ఞచేసేడు కాని రణక్షేత్రంలో భీష్ముని యెదుట నిలువగానే గాండీవం చెయ్యజారిపోతున్నట్లు అనిపించేది అతనికి అర్జునుడు కృష్ణునితో

శ్లో॥ క్రీడతాహి మయా బాహ్వా వాసుదేవమహా మన:
పాంశురుషిత గాత్రేణ మహాత్యాకలుషీకృత:

వాసుదేవా, చిన్నతనంలో ఆటలాడుతూ ధూళితో నిండిన బట్టలతో ఈ మహాత్ముని ఒడిలో కూర్చొని అతని వస్త్రాలను కూడా మలినపరిచేవాడిని, శైశవంలో అతని తొడ మీద కూర్చొని నాన్నా అని పిలిస్తే ఈ మహానుభావుడు నవ్వుతూ మీ నాన్నకు నాన్ననిరా,

అని అనేవాడు. అటువంటి ఈ దేవతల్యుని యే విధంగా నేను చంపగలను.

కృష్ణుడు పదేపదే కర్తవ్యాన్ని భోదిస్తూ అర్జునుని ఉత్సాహం నశించిపోకుండా చూసేడు. భీష్ముడు ఇప్పుడు నీ విరోధి అందువలన యుద్ధములో అతనిని చంపుట ఎంత మాత్రం అన్యాయంకాదు. అని భోధిస్తాడు. అందువలననే శిఖండిని ముందునించి భీష్ముని తేజోహుని చెయ్యడమయినది. ఆ విషయము ప్రక్షిప్తమై ఉన్నది అంటే ఎన్నో సంగతులు అసంగతమవుతాయి.

కురుపాండవులు శరశయ్యపై నున్న పితమహుని వద్దకు వస్తారు. పితామహుడు ఉపాదానము (తలగడ) కోరగా, దుర్యోధనాదులు మెత్తటి తలగడా తీసుకొని రాగా, అది శరశయ్యపైనున్న వానికి పనికి రాదని అర్జునుని దెస చూస్తాడు. అర్జునుడు మూడుబాణములతో ఉపాదానము చేసి తాత శిరస్సు క్రింద పెడతాడు. భీష్ముడు ఎంతో ఆనందిస్తాడు. దుర్యోధనుడు బాణములను తీయుటకు వైద్యులను రప్పింపగా భీష్ముడు అసమ్మతిని తెలియచేస్తూ వారికి బహుమతులిచ్చి పంపమంటాడు. తదుపరి ఇరుపక్షాల వారు తమ తమ శిబిరాలకు వెళ్ళిపోతారు. మరునాడుదయము మరల అందరూ పితామహుని వద్దకు వస్తారు. భీష్ముడు త్రాగుటకు నీళ్ళుఅడుగగా రాజన్యులు చల్లని నీటిని తీసుకొనివస్తారు. భీష్ముడు శనుష్యోచితమైన నీటినే తిరస్కరించి అర్జునుని కోరగా అతడు భీష్ముని కుడివైపున శరముతో పాతాళ గంగను ఛేదిస్తాడు. పాతాళము నుండి వచ్చిన నీటి ధారతో దాహము తీర్చుకొని పితామహుడు తృప్తిని పొ,ందుతాడు. అందరి యెదుట అర్జునుని పొగిడి మళ్ళీ మళ్లీ దుర్యోధనుని సంధి చేసుకొమ్మని కోరుతాడు.

శ్లో॥ యుద్ధం మాదంత మే వస్తుతాత సంశామా పాండవై:

వత్సా ! నమృతితో యా యుద్ధము సమాప్తము కానీ పాండవులతో సంధి చేసుకో అని అంటాడు. పితామహుని మాటలు దుర్యోధనునకు నచ్చలేదు.

యోధులందరూ వెడలి పోయిన తర్వాత కర్ణుడు వచ్చి పితామహునకు నమస్కారము చేసి కురుశ్రేష్ఠా మీ కంటినలుసు, ద్వేషపాత్రుడు అయిన రాధేయుడను నమస్కరిస్తున్నాను. అంటాడు. పితామహుడు రక్షకులను దూరముగా పంపి ఒకచేతితోనే కర్ణుని ఆలింగనము చేసికొని రా నాయనా! నువ్వు నా ప్రత్యర్థివి నీవురాకపోయిన నీకమంగళము జరిగేది. వత్సా! నీవు రాధేయుడవు కాదు. కుంతీ పుత్రుడవు అతిరధ సూతుని కుమారుడవు కాదు. సూర్యతనయుడవు. నాకు ఈ సంగతి నారద, వ్యాసమహర్షులవల్ల తెలిసినది. నాయనా! నీమీద నిజముగా ద్వేషము లేదు. నీ క్షేమం

కోరేవాడిని. కాబట్టి, నీతోకఠినమైన మాటలు అనేవాడిని. నీవకారణముగా పాండవులతో వైరం పెట్టుకున్నావు. నీజన్మ ధర్మసంగతముగా జరుగలేదు. అందులకే నీ బుద్ధి వక్రించింది. నీచుని ఆశ్రమంలో ఉండడంవల్ల, నీవు గుణవంతులను కూడా నిందిస్తూ ద్వేషిస్తూ వుంటావు. అందువలననే కురుసభలో నీతో ఎన్నో నిష్ఠురమైన మాటలు అన్నాను. నీ బహుళ పరాక్రమము, బ్రాహ్మణభక్తి, ధాతృత్వము, శౌర్యము మొదలయినవి నాకు తెలియనవి కావు. కులవధమువలననే నిన్ను తృణీకరించేవాడిని. సత్యపరిపాలనలోను, తేజస్సులోను, బలములోను, నీవు దేవతలతో సమానమైన వాడివి. యుద్ధములో నీవు మనుష్యాతీతుడవు.

నీమీద నాకు అప్పడపుడు కలిసే విరక్తి కూడా నేటితో పూర్తిగా తొలగిపోయింది. పాండవులు నీ సోదరులు నీవు వారితో సంధి చేసుకుంటే నేనెంతో ఆనందిస్తాను. ఓ ఆదిత్యనందనా! నా దేహం తరితో యుద్ధాతంజరగేటట్లు చూడు అని అంటాడు.

కర్ణుడు తనకు పై సంగతులు తెలుసునని, దుర్యోధనుని విడువలేనని తెల్పి, తుదకు తన పప్పులు  క్షమించమని  ప్రార్థించి, భీష్ముని ఆశీర్వాదము తీసుకొని కన్నీళ్ళతో శలువు తీసుకుంటాడు.

భీష్ముని స్పష్టవాదన, మనసాసంధి పై ఇచ్ఛ , కర్ణుని తో చేసిన సంభాషణవల్ల తెలుస్తుంది.

మరియొక ఎనిమిది రోజుల యుద్ధం తర్వాత కురుక్షేత్రయుద్ధం పూర్తి అయ్యింది. ధర్మరాజు రాజ్యము పొంది హస్తినానగరము ప్రవేశిస్తాడు. అతని రాజ్యాభిషేకము జరిగింది. విదురాదులను అతడు తగిన రాజ కార్యములలో నియోగిస్తాడు. పరలోకవాసులైన వీరులకు శ్రాద్ధకర్మాదులు చేసి, ధర్మరాజు ఋణ విముక్తుడవుతాడు. శ్రీ కృష్ణుని సమీపమునకు రాగా కృష్ణుడు ధ్యానములో ఉండుటగమనిస్తాడు. తదుపరి కారణమడుగగా వాసుదేవుడు

శ్లో॥ శరతల్ప గతోభీష్మ: శ్యామనిన హుతాశన:
మాం ధ్యాతి పురుష వ్యాఘ్రస్తతోమే తత్‌గతంమన:

అరిపోతున్న అగ్ని లాగ శరశయ్య పైనున్న పురుషపుంగవుడు, భీష్ముడు, నన్ను తలచుకుంటున్నాడు. అందువలన నా మనస్సు కూడా అతనినే తలస్తున్నాది. ధర్మజా! అతడు చనిపోయిన పిదప భూమి  అమావాశ్యనాటి రాత్రి వలే అంధకారమవుతుంది. మహాజ్ఞానరాశి మాయమౌతుంది. అందువలన నీవు అతని వద్దకు వెళ్లి రాజ్యధర్మము, మోక్షధర్మము మొదలైన విషయములలో నీకున్న అనుమానలన్నీ తీర్చుకో  అని తన ధ్యానకారణాన్ని చెప్తాడు. ధర్మరాజుకు కూడా, పితామహుడు అగాధ జ్ఞాన సంపన్నుడని తెలుసు.

వ్యాస, నారద, జైమిని మొదలయిన మునులు పరివేష్ఠింప యుండగా, భగవంతుని ధ్యానించు కుంటున్న భీష్మునివద్దకు ధర్మరాజు, కృష్ణాదులతో వెళ్తాడు. భీష్ముడు పతనమై 28 రోజులు గడిచేయి. 29వ రోజున ధర్మరాజు అతని వద్దకు వచ్చేడు. భీష్ముడు వారిని సాదరంగా ఆహ్వానిస్తాడు. కృష్ణుడు ధర్మరాజు మనోభావాన్ని అతనితో చెప్తాడు. కృష్ణుని వల్ల అతని దేహబాధ ఉపశమిస్తుంది. జ్ఞాన నేత్రం ఉదితమవుతుంది. మరునాడు కృష్ణుడు మొదలైన వారందరూ భీష్ముని వద్దకు వస్తారు. కృష్ణుడు తనే ధర్మరాజుకు అన్నీ చెప్పగలిగినా భీష్ముని కోరుతూ ఇలాగంటాడు.

శ్లో॥ భవాన్‌హి వయసావృద్ధా: శృతాచారదమాన్విత:
కుశలో రాజధర్మాతాం సర్వేషామపరాశ్చజ

నీవు వయోవృద్ధుడవు శాస్త్రజ్ఞానము కలిగిన వాడవు. ఆచారపరుడవు. సంయుడవు. నీవు రాజు ధర్మంలోను తదితర విషయములలోను నిధివి. న్యాయనిష్ఠుడవైన పవిత్ర పురుషుడవు

శ్రీకృష్ణుని ఉద్దేశంలో భీష్ముడి సర్వశ్రేష్ఠుడైన జ్ఞాని. అన్ని ఉపదేశములు చేయడానికి తగిన అచార్యుడు శాంతి, అనుశాసనిక పర్వములలో భీష్ముని వలన చెప్పబడిన తత్వోపదేశ, ఉపాఖ్యానములు అతులనీయమైనవి. శ్రీ కృష్ణుని మాటలు అతిశయోక్తికాదు. 58 రోజుఅ శరశయ్య మీద ఉన్న తరువాత మాఘ శుక్ల అష్టమి నాడు ఇచ్ఛామృతుడు, మహాజ్ఞాని , నైష్టికబ్రహ్మచారి అయిన భీష్ముడు, యోగమార్గమున దేహాన్ని త్యజించాడు. ఆఖరిగా

శ్లో॥ యతోధర్మస్తతోజయ:
ధర్మము యొక్కడ ఉందో జయము కూడా అక్కడనే ఉంది. అందరితో

శ్లో॥ సత్యఘ జతితవ్యం వహసత్యంహి పరమ బలమ్
మీరు సత్యమునే అనుసరించండి. సత్యమే పరమబలము

భీష్ముని వంటి న్యాయపరుడు, స్వార్థత్యాగి, పితృభక్తి, కలిగిన వ్యక్తులు ఎంతో తక్కువ. రాజాధి రాజుకు యేకైక పుత్రుడైన భీష్ముడు జీవితమంతా నిస్వార్థ సేవ చేస్తూ గడిపేడు. ఎవరైనా కఠినమైన ప్రతిజ్ఞ చేస్తే భీష్మప్రతిజ్ఞ అని సంభ్రమముగా అతనిని తలుస్తాము.

హిందువులు నిత్య తర్పణములలో చిరకుమారుడైన యోగిపుంగవుని స్మరిస్తారు.

శ్లో॥ వైయాఘ్ర పద్యగోత్రాయ సాంకృతి ప్రవరాయచ
అపుత్రాయ దదా మ్యేతత్ సలిలం భీష్మవర్మణీ
భీష్మ: శాన్తన రోవీర: సత్యవాదీ జితేంద్రియ:
అఖిదర్చి ర్వాప్నోతు పుత్ర పౌత్రోచితాంక్రియామ్

సాంకృత ప్రవరుడు వైయాఘ్రగోత్రుడు, అపుత్రకుడు అయిన భీష్మవర్మను నేను ఈజలముతో పరితృప్తుడను చేస్తున్నాను. శంతన నందనుడు, సత్యవాది, జితేంద్రియుడు, ధీరుడు అయిన భీష్ముడు ఈ నీటిని ఫుత్ర పౌత్రులక్రియ వలె ఫలము పొందుగాక.

ఇది భీష్మతర్మణము. హిందువుల శ్రేష్టనీయపూజ. మాఘశుక్ల అష్టమి నాడు అతడు మృతిచెందేడు. దీనిని భీష్మాష్టమిగా హిందువులు స్మరిస్తారు.

## 5. ధృతరాష్టుడు

అరిష్టాదేవి కుమారుడు హంసుడను గంధర్వుడు, విచిత్ర వీర్యుని పెద్దభార్య అంబికకు, వేదవ్యాసుని వలన, ధృతరాష్ట్రుడై జననమొందెను. వ్యాసుని వికృత రూపమునకు భయపడి అంబిక కన్నులు మూసికొనినందున, మాతృ దోషమున, ధృతరాష్ట్రుడు పుట్టుగుడ్డివాడయ్యెను. భీష్మడతనిని పెంచి వేదము, ధనుర్వేదము, గదాయుద్ధము మొదలయిన విద్యలన్నియు నేర్పించెను.

ప్రాప్తవయస్కుడైన పిమ్మట గాంధారరాజు పుత్రికయైన గాంధారితో ఇతని వివాహము జరిగెను. గాంధారికి నూర్గురు కొడుకులు, ఒక కుమార్తె జన్మించిరి.

ధృతరాష్ట్రునకు వైశ్యజాతీయురాలైన దాసివలన యయుత్సుడను కమారుడు కలిగెను.

జన్మాంధుడగుటచే ధృతరాష్ట్రుడు రాజుకాజాలక పోయెను. పినతల్లి కుమారుడైన పాండురాజు రాజయ్యెను. ఇందులకు దృతరాష్ట్రుడు క్షోభతో కుమిలేవాడు.

దుర్యోధనుడు జన్మించిగానే ఇతడు,భీష్మ, విదురాదులను పిలచి, ధర్మరాజు కన్నా చిన్నవాడైన తన కుమారుడు రాజ్యర్హుడగునా? అని ప్రశ్నించెను. అతని మాటలు పూర్తికాకుండానే అనేక దుశ్శకునములు కనిపించెను. విదురాదులు యేక వాక్యముగా ఇట్లనిరి.

శ్లో॥ వ్యక్తం కులాంత కరణో భవితైష సుతంతన
తస్యశాంతి: పరిత్యాగే గుప్తావసనమో మహాన్ (ఆది 115/ 36)

శాంతిని కోరెదనని నీ ఈ కుమారుని పరిత్యజించుము . కాపాడిన నిశ్చయముగా

వంశారిష్టము కలుగును. ఇతడు కుల క్షయకారకుడు.

శ్లో॥ సతధా ఏదురేనోక్త స్తైశ్చ సర్వేద్విజోత్తమైసి
నచకారతధా రాజా పుత్రిస్నేనాసము ద్వితై: ఆది 115/39..........

విదురుడు, బ్రాహ్మణులు ఇట్లన్నను, పుత్రునిపై త్యజింప లేదు

పాండురాజునిన ఇతనికి అభిమానము. పాండురాజు భార్యలతో అడవులకు వెడలుచున్నవార్త తెలుసుకొని ధృతరాష్ట్రుడు ఆందోళనతో బాధ పడ్డాడు.

శ్లో॥ దృతరాష్ట్రో నరశ్రేష్ట: పాండుమే నాన్యశోచత:
నశయ్యాసన భోగేషు రతిం నిందతి కర్హిచిత్
ధాతృశోక సమానిషై స్తమేవాతం విచింతయన్. (ఆది 119/45, 46)

భాతృశోకమున అతని గురించే ఆలోచిస్తూ, దృతరాష్ట్రుడు, నిద్ర, ఆహారము, భోగవస్తువులందు ఆశక్తి నశించి విరక్తుడై యుండెను.

పాండురాజు మృతికి చాల దు:ఖించి అతని అంత్యక్రియలు యధావిధిగా ఆచరింప జేసేడు.

శ్లో॥ స్థాపితోదృతరాష్ట్రన పాండుపుత్రో యుధిష్టర: (ఆది 139/1)

కొద్ది సమయములోనే పాండవులు తమ శౌర్య, ధైర్య, బలములతో అందరి మనుషులను చూరగొనిరి. ముఖ్యముగా భీముని దైహికబలము, అర్జునుని కౌశల ఖ్యాతి నాల్గు దిక్కులా వ్యాపించెను. వారు నానాదేశములను జయించి తమ దేశగౌరవము పెంపు చేసిరి. కారణము లేకపోయినా ధృతరాష్ట్రుడు ఈర్ష్యతో, నిద్రాశూన్యడై బాధపడసాగెను.

శ్లో॥ తతో బలమతి ఖ్యాతం విజాయ దృఢధన్వినామ్
దూషిత: సహసాభాదో దృతరాష్ట్రాస్య పాండుఘ,
సచింతాపరమోరాజా ననిద్రానులభన్నిశి (ఆది 139/27)

మంత్రియైన కణికుడను కూటనీతి పారంగతుడై బ్రాహ్మయితిపిలిపించి తన మనస్సులోని భావములను తెలిపి, పాండవులతో యెట్లు వ్యవహరించవలెనని అడిగిన అతడు దమన నీతితో సలహా ఇచ్చి ఆఖరుగా.

శ్లో॥ భాత్యస్య బలినో యస్మాత్ పాండుపుత్రానరాధిపా
బ్రలీమి తస్మాద్ విస్పష్టం యత్ కర్తవ్య మరాదమా

సపుత:శృణుతత్ రాజన్ శృత్యాచభయయత్నానాన్
యధా భయంన పాండుభ్యస్తధా కురునరాధిప,
పాశ్చాత్తాపో యధాన స్యాత్యధా నితీర్విదీయకమ్ (140/ 42)

ఓ రాజా! నీ తమ్ముని కుమారులు బలవంతులు నీ కర్తవ్యమేమిటో స్పష్టముగా తెలయ జేసేను. పాండవులవలన భయము కలుగకుండాను, కాలముదాటి పోయిన తర్వాత పశ్చాతపము చెందకుండాను తగిన విధముగా ప్రవర్తింపుడు పుత్తయుక్తుడవై నా మాటలు విని కర్తవ్య పరాయణడవు కమ్ము.

సుదీర్ఘమై కణికుని భాషణలోని సారంశము పాండవులు మిత్రులు కారు. సమయం రాగానే వారు పరమ శత్రువులై సమస్త రాజ్యాన్ని వాళ్ళే హరిస్తారు. అందులకు వెంటనే తగిన చర్యలు తీసుకొనుట ఉత్తమము.

ధృతరాష్ట్రుడు ఈర్ష్య వలన జన్మించిన అశాంతిని విదురునకుగాని గాంధారికి గాని చెప్పిన కురుక్షేత్ర యుద్ధము జరిగేది కాదు. నాడు ధృతరాష్ట్రునిలో జన్మించిన ఈర్ష్య అనే నిప్పురవ్వ, తరువాత భీషణ దావానలమై సర్వము దగ్ధము చేసింది. అతడు కూడా ఆ అగ్నిలోనే జీవితాంతం బాధపడ్డాడు. దుర్యోధన, దుశ్శాసనుల అనిష్ట వ్వవహారములకు, దుష్కర్మలకు ఇతడే ప్రత్యక్షముగానో పరోక్షముగానో కారుకుడయ్యేడు.

కణికుని ఉపదేశం ప్రకారం ధృతరాష్ట్రుడు , ధుర్యోదనుడు, దుశ్శాసనుడు, కర్ణుడు, శకుని మొదలైన వారితో రహస్య సంభాషణలు జరుపగా, అందరూ, సమాతృకముగా పాండవులను హత్యచేయ నిశ్చయించి లక్కా గృహనిర్మాణమునకు వుద్యుక్తులయ్యేరు.

ఆకార ఇంగితముల వలన దుష్టుల అభిప్రాయము తెలుసుకున్న విదురుడు కుంతితో

శ్లో॥ వేషజాత: కులశ్యాస్య కీర్తివంశ ప్రణాన:
ధృతరాష్ట్ర: పరీతాత్మా ధర్మం త్యాజతి శాశ్వతమ్ (ఆది 141/6)

వంశ ప్రతిష్టను, వంశాన్ని నాశనముచెయ్యడానికి ధృతరాష్ట్రుడు జన్మంచేడు విపరీత బుద్ధితో శాశ్వతముగా ధర్మమును వదలుచున్నాడు.

స్వల్పభాషి, వివేకవంతుడైన విదురుడు అప్పుడే ధృతరాష్ట్రునిజస్వరూపాన్ని పోల్చుకున్నాడు.

ధృతరాష్ట్రుని వివేకము, సద్బుద్ధి, యెల్లవేళాల దుర్బుద్ధిన అణిచివేయబడుచుండెడివి లక్షాగృహ విషయమై

శ్లో॥ కణికశ్చచ వాక్యాని తానిశృత్వాన సర్వస:
శ్లో॥ ధృతరాష్ట్రా ద్విధా చిత్త: శోకార్త సమసత్వత ఆది 142/ 2.

కణికుని మాటలు విని ధృతరాష్ట్రుడు మనస్సు రెండు వైపులా లాగుచుండగా విచారమగ్నుడయ్యేడు.

పాండవులను చంపించుటకు అతని వివేకము అంగీకరించలేదు. కాని దుర్యోధనుడు పాండవులు (బతికియున్న) తమకు ముప్పు తప్పదని తెలివైన అతని వివేకము నశించిపోయింది. అతడు దుర్యోధనునితో ఇలాగ అంటాడు.

శ్లో॥ దుర్యోధన మమాస్యోతద్ధం సంపరివర్తత్
అభిప్రయశ్య సాపత్వానైనంతు వివృణోమ్యహం
నచభీష్మా నచద్రోణోనచ ఖత్తా నగౌతమ:
వివాస్యమానాన్ కౌంతియా నుశ్యంతి కర్హిచిత్ (ఆది 12/ 16)

దుర్యోధనా! నా అభిప్రాయం కూడా అదే కాని పాపపు తలపుని ఉచ్చరింప వెనుకాడు తున్నాను. భీష్మద్రోణ, విదురాదులు పాండవులను హస్తినానగరము నుండి బయటకు పంపుటకు అంగీకరింపరు.

దుర్యోధనుడు తియ్యటిమాటలతో తండ్రిని ఒప్పించెను. దృతరాష్ట్రుడు పాండవులు తల్లితో వారణాసియందు నివసింపుడని వారిని పంపెను. కౌరవుల దురాలోచన గ్రహించిన విదురుడు హోణ భాషలో ధర్మరాజును జాగ్రత్తగా ఉండుమని హెచ్చరించెను. పాండవులు హస్తినానగరము వీడుసమయమున పట్టణమందలి నిర్భీకులు, తేజోసంపన్నులు అయిన బ్రహ్మణులు ధృతరాష్ట్రుని స్పష్టమైన భాషలో నిందించిరి.

శ్లో॥ తత్రకేచిత్ బృవంతి స్మ బ్రాహ్మణా నిర్భయాంస్తదా
వీనాన్ దృష్ట్వా పాండుసంతాన తీవ ధృపద: ఖతా:
విషమం పశ్యతే రాజా సర్వధా స సుమందధీ :
కౌరవ్యో ధృతరాష్ట్రస్తు నచధర్మహ ప్రపశ్యతి: ఆది 145/6,7

దు:ఖముతో దీనవదనులై ఉన్న పాండవులను చూసి విచారముతో బ్రాహ్మణులు ఇట్లనిరి మందబుద్ధియైన ధృతరాష్ట్ర మహారాజు పాండవులను విష దృష్టితో చూస్తున్నాడు.

అతడు ధర్మచ్యుతుడైనాడు.

ఈ ప్రసంగమున బ్రాహ్మణులు, ఊరక మిన్న కున్నందులకు భీష్ముడు కూడా పాపభాగమునకు అర్హుడనిరి.

విదురుని సహాయముతో పాండవులు లక్కఇంటినుండి తప్పించుకొనుగా, అయిదుగురు కొడుకులతో నిషారు, దుర్మార్గుడైన పులోచనుడు మంటలలో దగ్ధమయ్యేరు. వారణాసి ప్రజలు పాండవులే చనిపోయిరని తలచి దుర్మార్గుడైన ధృతరాష్ట్రునకు నీవలన పాండవులు దగ్ధమయ్యేరు. నీకోరిక ఫలించింది. అని కబురు పంపేరు.

శ్లో॥ లీనయం ధృతరాష్ట్రశ్యు ప్రేషయమో దురాత్మన:
సంవృత్తస్తే పర: కామ: పాండవానాం దగ్ధవానసి ఆది 150/6

సాధారణ ప్రజలు కూడా ధృతరాష్ట్రుడు దురాత్ముడని యే తలంచుయుండిరి. ఈ విషయము తెలియగానే ధృతరాష్ట్రుడు విలలాప సు ధు: ఖితా: ! ఆది 150/10

అత్యంత ధు:ఖముతో విలపించెను ఈ దు:ఖాభినయనము కూడా బాగానే చేసేడు. బంధువర్గముతో బోలెడు సొమ్ము ఖర్చు పెట్టి కుంతికి, పాండవులకు శ్రాద్ధాది క్రియలు జరిపించేడు.

భీముడు హిడంబిను వివాహము చేసుకొనుట, హిడింబాసు వధ, బకాసుర వధ మొదలైన సంఘటనల తరువాత అర్జునుడు లక్ష్యభేదము చేసి ద్రౌపదిని గెల్చుకొనిన వార్తను తెలుసుకొని విదురుడు ధృతరాష్ట్రునితో కురువంశము సమృద్ధి చెందినది. అనిపలికెను. దుర్యోధను ద్రౌపదిని పొరపాటున ధృతరాష్ట్ర పుత్రవధువునకు అమూల్యాభరణములు, వస్త్రములు పంపమని, దంపతులైన దుర్యోధనుని, పాంచాలిని తన వద్దకు రమ్మని ఆనందముగా పల్కి, తనతప్పు తెలుసుకొనినపిదప, విదురునకు తనమనోభిప్రాయము తెలియకుండాఉండేటట్లు పాండవులపై ప్రీతి వాక్యాములు పలికెను.

విదురుడు వెళ్లిపోయిన తరువాత దుర్యోధనాదులు తండ్రి వద్దకు వచ్చి మీరు శత్రువుల ఔన్యత్యమును పొగుడుతున్నారెందుకు? వారిని నాశనము చేయటయే కదా మన ఉద్దేశము అనగా ఈర్ష్యతో ధృతరాష్ట్రుడు

మీ ఉద్దేశ్యమే నా ఉద్దేశ్యము కూడా. విదురుని వద్ద మాత్రము నా మనోభావములను ప్రకటించలేను కదా అని అంటాడు.

ధృతరాష్ట్రుడు ఎన్ని విధముల ప్రయత్నించినా తన దురుద్దేశము విదురుని

వద్ద దాచలేక పోయాడు. అతడు సులభముగానే అన్నీ పోల్చుకుంటాడు.

ద్రుపదుడు పాండవులకు మామగారయ్యేడు. అతడు తప్పక పాండవులకు సహాయపడతాడు. అదేకాక పాండవులు బుద్ధిలోను, శౌర్య వీర్యాదులలోను కౌరవులను మించినవారని ధృతరాష్ట్రునకు తెలుసు. దుర్యోధనుడు, కర్ణుడు మొదలైన వారు పాండవులన నాశనము చేయ దురలోచనలు చేయుచున్నపుడు ధృతరాష్ట్రుడు కూడా అక్కడనే ఉన్నాడు. కాని వారి బలముపై నమ్మకము చాలక, పాండవులచే వారు నశింపకుండా ఉండేటట్లు భీష్మవిదురులు చెప్పినట్లుగానే విదురుని పాండవులను హస్తినానగరమునకు తీసుకొని రమ్మని పాంచాల దేశానికి పంపేడు. వారికి సగము రాజ్యము పంచి ఇవ్వగా వారు అడవులను నరకి ఖాండవ ప్రస్థమున (ఇంద్ర ప్రస్థమున) సుఖముగా రాజ్యము చేయసాగేరు.

పాండవులను దూరముగా ఉంచినా అతనికి శాంతిలేదు. వారు దిగ్విజయము చేసి రాజసూయ యాగాన్ని చేసేరు. ధృతరాష్ట్రుడు, దుర్యోధనుడు మొదలైనవారందరూ ఆ యజ్ఞాన్ని చూసేరు. దుర్యోధనుడు, ధుశ్శాసనుడు యజ్ఞ కార్యములో పాల్గొన్నారుకూడా పాండవుల సిరిని చూసి దుర్యోధనుడు ఈర్ష్యతో ఆరోగ్యము నశించి క్రుంగి పోతుంటే శకుని ఆసంగతి ధృతరాష్ట్రునకు తెలయజేస్తాడు. జూదమాడి పాండవుల సంపత్తిని హరించమని సలహా ఇస్తాడు. ధృతరాష్ట్రుడు విదురుని సలహా తీసుకుంటాననంటే, దుర్యోధనుడు, అతడు పాండవ పక్షపాతియని, జరగనివ్వడని, ఇక తనకు మరణమే శరణ్యమని విలపిస్తాడు. అతని వివేకము, ధర్మబుద్ధి, దీనివలన చెడుపు జరుగుతుందని చెప్తున్నా, కుమారుని పై గల ప్రేమతో అతడు దుర్యోధనుని మాటలకు అంగీకరిస్తాడు.

అస్తిరమతుడైన ఈతడు ధర్మబుద్ధితో మధ్య మధ్య కుమారులకు తగిన ఉ పదేశమిస్తాడు.

శ్లో॥ అనార్యచరణం తాత పరశ్వస్పృహణం భృశం (సభ 54/6)
వత్సా! ఇతరుల ధనమును అనార్యులే అభిలషిస్తారు.

కాని ధృతరాష్ట్రుని మానసిక ఔదార్యము స్థాయిగా ఉండలేదు అతడి వివేకమనెడి జ్యోతి నీచత్వమనెడిమేఘములతో కప్పబడియుండెవి. ధుర్యోధనుడు తన తియ్యటి మాటలతో అతనిని మోహితుని చేసేవాడు. కీలుబొమ్మలాగ దుర్యోధనుడు చెప్పినట్లు ఆడేవాడు. విదురాదుల సమక్షమున మర్యాద కాపాడుకోడానికి మనము విదిచేత నడిపింపబడుతున్నామని తప్పుకునేవాడు . క్లిష్ట పరిస్థితులు రాగానే అతడు

శ్లో॥ ధాత్రాయ ధిష్ణశ్య వశే కి వేదం
సర్వం జగచ్ఛేష్టతి స స్వతంత్రం (సభా 57/4)

మనము క్రిందటి జన్మలో చేసుకొన్న కర్మననుసరించి విధాత సుఖదు:ఖములను నిర్ణయిస్తున్నాడు. ప్రపంచమున అందరూ తమ తమ అదృష్టప్రకారము నడచుచున్నారు. ఎవ్వరూ స్వాధీనులు కారు.

ఇలాగ అని కొంత మనస్సాంతిని వృధుడు పొందేవాడు తన అసాధుప్రవర్తనను విధిమీద త్రోసి నిష్కృతి పొందాలని ప్రయత్నించేవాడు. స్నేహాసక్తుడై చంచలమైన మనస్సుని మాత్రం ఆకట్టుకోలేక పోయేవాడు.

మంచిమార్గముగా నైనా సరే, చెడ్డ మార్గమైనాసరే తనకుమారులు పాండవులకన్నా సంపన్నులై ఉండాలనేదే అతని కోరిక, జూదములో ధర్మరాజు ధనసంపత్తిని, రాజ్యము, తుదకు తమను తాము, ఆఖరికి ద్రౌపదిని కూడా ఫణముగా పెట్టి ఓడిపోతాడు. ధృతరాష్ట్రుడు ఇంతసేపటి వరకు కుమారుల విజయాన్ని బయటకు ప్రకటించక పోయినా, ద్రౌపదిని ఒడ్డేసరికి మరి ఆనందాన్ని దాచుకోలేక పోయేడు.

శ్లో॥ ధృతరాష్ట్రాస్తు సంప్రహృష్ట: పర్యాపృచ్ఛత్ పున: పున:
కింజితం కింజితమితి హ్యాకారం నాభ్యరక్షత సభా 54/43

మనస్సులోని హర్షము దాచుకొనలేక ధృతరాష్ట్రుడు మా కుమారు లేమి గెల్చుకున్నారు. అని మళ్ళీ మళ్ళీ ప్రశ్నించేడు.

భీముడు దుశ్వాసనుని రక్తము త్రాగుదునని, దుర్యోధనుని తొడ భగ్నము చేయుదునని ప్రతిజ్ఞ చేసిన తరువాత నాల్గువైపులా దురి మత్తములు కనిపించెను. దారుణమైన అమంగళము జరుగునని శంకలో భీష్మ, ద్రోణ, కృపాచార్యులు, సభను వీడిరి. విదురుడు గాంధారి భీషణ పరిణామము భోదపరచగా ధృతరాష్ట్రుడు కుమారులకు ఎట్టి విపత్తువచ్చునో అని భయపడి ద్రౌపదికి వరము లిచ్చి ధర్మరాజుని మధుర వచనములతో సంతుష్టుని చేయప్రయత్నించేడు.

స్వార్థపరుడైన దుర్యోధనుడు, తండ్రికి బృహస్పతి నీతి శాస్త్రవాక్యములు వినిపించగా, కుమారుని మాటలకు చలించి, పాండవులకు అపకారము చేయ సమకట్టి వారిని మరల జూదానికి పిలిపించేడు.

శ్లో॥ అకామానాంచ సర్వేషం సుహృదామర్థ దర్శినామ్
అకరో పాండవాహ్వానం ధృతరాష్ట్రం సుతప్రియ: సభా 74/27

పుత్ర స్నేహాతురుడైన ధృతరాష్ట్రడు సహృజ్జనుల మంచిమాటను వినక పాండవులను మరల ద్యూతకుట్రకై ఆహ్వానించెను.

దూరదర్శిని యైన గాంధారి ధర్మపధమున చరించుమని అతనికి యెన్నో వినతులు చేసి తుదకు

శ్లో॥ తస్మాదయ మద్వచనాత్ త్యజ్యత: కులపాంశన: సభా 75/8

సకల అనర్థములకు కులాధముడైన దుర్యోధనుడే కారణము మహారాజా! నా మాటలు విని ఈ దురాత్ముని పరిత్యజించుము.

గాంధారి మాటలను అతడు వినలేదు. జూదమున ఓడి పాండవులు వనవాసమునకు వెడలిన పిమ్మట ధృతరాష్ట్రుడు వివేకము జాగృతము కాగా అశాంతితో బాధపడెను.

శ్లో॥ రాజాచ ధృతరాష్ట్రాస్తు పుత్రానానునమంతదా
ధ్యాయాన్ను ద్విగ్న హదయా నశాంతి మది జగ్మినాన్; సభా 71/84

ధృతరాష్ట్ర మహారాజుకుమారుల దుర్నీతిని తలంచుకొని ఆందోళనతో, ఆశాంతితో, కాలము గడప సాగెను.

వృద్ధుని ఈ చింత ధర్మబుద్ధివలన కాదు. వృద్ధులైన భీమార్జునుల వల్ల కుమారులకు ఎట్టి అపకారము జరుగునో అన్న శంశయను చంచల చిత్తుమైన ఆతని విచారమునకు కారణము. ఈ అనుమానము పాండవులు సహించరనీ, ప్రతీకారము తీసుకంటారని తెలుసు. కాబట్టీ భీతుడై విదురుని వలన శాంతిని పొంద పిలిపించెను.. కాని అతని స్వార్థత్యాగ పూరిత మైన ఉపదేశము విని సహించ లేక పాండవ పక్షపాతినని అతనిని తిరస్కరించి పంపివేసేడు. అంతకు క్రితమే ఆసంతుష్టుడై ఉన్న విదురుడు అతని తిరస్కారవాక్యములతో విరక్తి చెంది కామ్యకవనమున పాండవులను చేరెను. తన ఆచరణమునకు సిగ్గు పడటయేకాక, విదురుని సదుపదేశములతో పాండవులు ఉన్నతిచేందెదరని సంసయించి సంజయుని పంపి విదురుని హస్తినానగరము రప్పించెను. పాండవులను అడవులకు పంపినా అతనికి శాంతిలేదు. వారచట తపస్సు చేసి శక్తిని పెంపొందించు కొనుచున్నారని విని పుత్రులకు అమంగళము జరుగునని విలపించె. ఇట్లు పాండవుల అరణ్య, అజ్ఞావాస కాలము పదమూడు సంవత్సరరములు అతడు

అశాంతితోనె గడిపేడు. అజ్ఞాతవాసకాలం పూర్తియైన పిమ్మట పాండవులు ద్రుపద పురోహితుని కౌరవ సభ తమ రాజ్యభాగమిమ్మని దూతగా పంపేరు.

పాండవుల విక్రమము విని, ఆందోళనతో ధృతరాష్ట్రుడు కాలం వారిని ఆపడానికి సంజుయుని ఉపప్లావ్యమునకు తిరిగి మాటలు చెప్పిపంపించేరు. సంజయుడు తిరిగివచ్చి ధృతరాష్ట్రా ద్యూతక్రీడ మొదలైన కౌరవులు అన్యాయములు చెప్పి వెళ్లిపోయేడు. నాడు అతడు సభలో ధర్మరాజు ఉద్దేశ్యాన్ని తెలియజేస్తాడు. దానితో ధృతరాష్ట్రుడు విదురుని పిలిచి నీతుల మాట్లాడడముతో మనస్సు స్తిమిత పడక నిద్రాహీనుడై రాత్రి గడపి మరునాడు సభలో సంజయుడు పాండవుల యొక్క వినీతములు తరువాత ఉగ్రమైన మాటలు చెప్పగా భీతిల్లినా, ధృతరాష్ట్రుడు, భీష్మ విదురాదులు స్వార్థమును వదలి ప్రవర్తింపమనిన మాటలు మాత్రము వినడు. కుమారులు అన్యాయంగా ఆర్జించిన సొమ్ము పోకుండాను, యుద్ధము జరిగి వారికి కష్టము కలుగుకుండాను ఉండాలన్నదే అతని వాంఛ. ధృతరాష్ట్రునకు అర్జునుడన్నను ముఖ్యముగా భీమడంటే భయమెక్కువ. అందులో అతడు

శ్లో॥ భీమసేనాద్విమే భూయో భయం సంజాయితే మహత్
కృద్ధాదమహర్షణాత్తాత వ్యాఘ్రా దిన మహారువో ఉ 51/2

కోపముతో ఉన్న పులిని చూసి లేడి యేవిధముగా భయపడునో, క్రోధాన్వితుడైన భీమనకట్లు నేను భయపడతాను.

కురు పాండవులకు యుద్ధమే జరిగితే కౌరవులు తప్పక ఓడిపోతారను చింతతో, భీతితో అసహాయుడై సంజయునితో ఇలాగ అంటాడు.

శ్లో॥ కిన్ను కుర్వా: కథం కుర్వా: క్వన్నూ గచ్ఛామి సంజయ
యేతే నశ్యంతి కౌరవో మందా:కాలవశ: గత: ఉ 51/59

సంజయా! యేమి చేసేది? యెకడికివెళ్లేది. యే ఉపాయాములాలోచించేది? మందభాగ్యులైన కౌరవులు కాలగ్రాసులై నశింప నున్నారు. సంజయుడు స్పష్టముగా మాట్లాడేడు వాడు. అప్రియ సత్యములు చెప్పడానికి జంకక, పుండుమీద కారం జల్లినట్లు, మహారాజు జూదక్రీడా సమయములో మీరు కుమారుల విజయానికి చంటిపిల్లవాడిలాగ ఆనందము ప్రకటించేరు. పుత్రులు యెన్నో విధముల పాండవులను అవమాన పరిచినా ఉపేక్షవహించేరు. మీ దుర్నీతివలననే ఈ పరిస్థితులు వచ్చేయి. ఇంకా సమయం దాటిపోలేదు. కుమారులను దారిలోకి తీసుకొని రండి. అని కుండ బద్దలు కొట్టినట్లుగా వృద్ధుడికి చెప్పెను. వెంటనే దుర్యోధనుడు అహంకారపూరిత వచనములు విని ఊరట

చెందుసరికి మరల సంజయుడు పాండవుల బలవీర్యములు తెలుపుసరికి క్రుంగిపోతాడు. అస్థిరచిత్తుడైన ఈ వృద్ధునిగని అతని శోచనీయమైన దశకు జాలివేస్తుంది.

పాండవులు తన శతపుత్రులను యెక్కడ నాశనము చేస్తారో అని భయపడుతూ, దుర్యోధనుని దంభములు విని, నిజముగానే తన కుమారులు పాండవులను జయించగలరని కొద్దిపాటి ఆశాకిరణములు చూస్తూ, సందేహము తీరక సంజయుని ఇరువైపుల వీరుల శక్తి సామర్థ్యములు తెలియజేయమని, విని, మరల సందిగ్ధావస్థలో పడతాడు. పుత్రస్నేహాంధుడై అంధరాజు యొక్క అసహాయ అవస్థ నిజముగా శోచనీయమైనది.

పాండవుల దూతయై కృష్ణుడు హస్తినానగరమునకు రాగా ధృతరాష్ట్రుడు అర్థలోభమున కృష్ణుని తన పక్షమునకు త్రిప్పుకొని అర్జునుని నుంచి విడదీయాలని ప్రయత్నిస్తాడు. తీక్ష్ణబుద్ధి యైన విదురుడు కృష్ణునకు జరిగే ఆహ్వాన ఆర్భాటములు చూడగానే పరిస్థితి అర్థము చేసుకొని కృష్ణునకు తెలియజేస్తాడు.

కౌరవసభలో కృష్ణుని యుక్తియుక్తములైన మాటవిని అందరూ సరియైనవని అంగీకరిస్తారు. కృష్ణుని ముఖమున మరల భీమార్జునుల వీరత్వము విని భయముతో ధృతరాష్ట్రుడు కృష్ణుని మాటలు వినమని దుర్యోధనునికి యెన్నో భోదిస్తాడు. అభిమానధనుడైన దుర్యోధనుడు యెవ్వరి మాటా వినడు. కృష్ణుడు యుద్ధము వలన జరిగే ఘోరపరిణామాలను ధృతరాష్ట్రునకు తెలియజెప్పగా, అసహాయుడైన వృద్ధుడు గాంధారిని పిలిపిస్తాడు. ఆమె ముందు అతనినే కోపపడుతుంది.

శ్లో॥ త్యహ్యేవాత్ర భృశం గర్హ్యో ధృతరాష్ట్ర సుతప్రియ:
యోజానన్ పాప తామశ్య తత్ ప్రజ్ఞానునర్తసే ఉ 129 /11

రాజా! ఈ పరిస్థితులకు నీవే కారణం. నీవు యెల్లవేళల కుమారులు చెప్పినట్లు పాపమార్గమున చరించేవు.

శాంతిని, సంధిని చేకూర్చు ప్రయత్నము వ్యర్థమయ్యింది. కృష్ణుడు సభను వదలునపుడు వృద్ధుడు తన మంచితన్నాని చెప్పుకుంటూ జనార్ధనా! నేను సంధి చేద్దామని యెన్ని విధముల ప్రయత్నం చేసేనో చూసినావు కదా? నన్ను అన్యథా భావించకుము. పుత్రలపై నాకున్న అధికారము విదితమైంది, యెవ్వరూ నామాట వినడం లేదు.

కృష్ణుని దూరదృష్టి తెలియకనే అతడిట్లు తన నిర్దోషిత్వాన్ని నిరూపింప ప్రయత్నం చేసేడు.

ధృతరాష్ట్రుడు చతురుడని మనం అనుకోలేం అతని దుర్బుద్ధులు అందరూ సులభంగానే పోల్చుకునేవారు.

యుద్ధసన్నాహాలు జరుగుతున్నాయి. ఇరువైపుల వారు సైన్యాలు కూర్పుగొన సాగేరు. ఆ సమయమున మహర్షి కృష్ణ ద్వైపాయనుడు వచ్చి ధృతరాష్ట్రునితో

శ్లో॥ ధర్మం దేశయ పంథానమ్ సమర్థోవ్యాసి వారణే ! భీ 3/53

రాజా! నీవు ఈ యుద్ధాన్ని నివారింపగలవు నీకుమారులకు ధర్మపథమును చూపుము. వ్యాసుడు ధృతరాష్ట్రుని తండ్రి అతనితో కపటముగా ఏమి మాట్లాడకు అతని వివేకము అడ్డువచ్చింది. అందువలన సరళముగా తన స్వార్థపరత్వాన్ని ఒప్పుకుంటూ

శ్లో॥ స్వార్థహె సంమావ్యాతి తాత లోక: భీ 3/60
తండ్రీ ! ఎల్లరూ స్వార్థముతోనే కదా మోహితుడై ఉన్నారు.

అంతవ్యాసుడు, మీరే యుద్ధములో గెలుస్తారని నమ్మకం ఏమిటి? అదేకాక గెలిచినా నశించిన దానితో సమానమేకదా! అని భోదిస్తాడు.

వ్యాసుని ఉపదేశములు ఫలవంతము కాలేదు. ధృతరాష్ట్రుడు కుమారునే సమర్థంచేడు. వ్యాసుని అనుగ్రహము వల్లను అంతా యధాతధముగా చెప్పడానికి సంజయునకు దివ్యజ్ఞానము కలుగుతుంది.

యుద్ధము ఆరంభమయింది. తనుపక్షమున జరుగు అపజయములు, వృతులు విని వృద్ధుడు హాహా కారములు చేస్తుంటే సంజయుడు, బల్లెము పోట్ల లాంటి మాటలంటాడు.

శ్లో॥ తృణె రాజన్ స్థిరో భూత్యా తసైవాసనమో మహాన్ భీ 62/7
రాజా! స్థిర చిత్తముతో నీ దుర్నతి యొక్క ఫలమును వినుము.

వృద్ధుడు తమ పక్షపువీరులు ఒక్కొక్కరు చనిపోయిన వార్తలు వింటూ శోకముతో సంజయునితో ఇలాగంటాడు. :-

శ్లో॥ కెన వధ్యా మహాత్మాన: పాండుపుత్రా మహా బలా:
కెన దత్త వరాస్తాత కింనా జ్ఞానం విదంతితె॥ భీ 65/5

మహా వీరునైన పాండవులెందుకు నిహతులు కావడంలేదు? వారికి ఎవ్వరు వరాలిచ్చేరు? వారికి యే విద్యలు తెలుసు? వత్సా! సంజయా! నాకీ విషయములు

చెప్పగలవా?

తరువాత మళ్లీ మళ్లీ తెలిసిన అపజయవార్తలు విని మూర్ఛపోయేవాడు. తన వల్లనే అనర్థము జరిగినదని విలపించేవాడు. క్రమముగా అతని బంధువులు, బాంధవ్యులు, మిత్రులూ, నూర్గురు కుమారులు మృత్యముఖమున పడిరి అయినా అతని పాండవులపై విద్వేషము తగ్గలేదు.

రాజ్యమును, బంధవులను, కుమారులను కోల్పోయినా అభాగ్యడైన వృద్ధరాజు వద్దకు వ్యాసుడు, శ్రీకృష్ణుడు, విదురుడు, సంజయుడు వచ్చి ఎన్నో విధముల ఓదార్చడానికి ప్రయత్నములు చేస్తారు వారి వచనములతో కొంత ఊరట పొందినా పాండవులపై ద్వేషము తగ్గలేదు. గాంధారి, కుంతి మొదలైన బంధువులతో అతడు కురక్షేత్రమహాస్మసానికి వెళ్తాడు. ధర్మరాజు పెద్దనాన్నను నమస్కరించగా అతడు భీముని స్నేహాలింగనంచేసుకొన ఇచ్ఛప్రకటిస్తాడు. అతని దురాలోచనను తెలుసుకున్న కృష్ణుడు భీముని ప్రక్కకు తప్పించి దుర్యోధనునని గదాయుద్ధముకై ప్రతిపక్షముగా చేయించిన లోహభీమమూర్తిని ధృతరాష్ట్రుని ముందు ఉంచుతాడు. శోకాతురుడైన అంధంబి తీవ్ర బాహుబంధముతో లోహప్రతిమ ముక్కలైంది. వృద్ధుని వక్షస్థలమున, రక్తము కారింది. దానితో కొంత కోపము తగ్గి హా భీమా అని విలపించేడు. వాసుదేవుడు నిజము తెలియజేసి మందలించేడు

శ్లో॥ ఆత్మాపరాధా ఆపన్నస్తత్ కిం భీమం జ స్థాంశశి స్త్రీ॥13/9

మీరు నిజదుష్కర్మల ఫలమనుభవించుచున్నారు. భీముని పై క్రోధము వహించి లాభమేమిటి?

కృష్ణుని మందలింపుతో అతడు తనదుష్కర్యలను కెనుకాడక స్వీకరించెడు.

సింహాసనా రూఢుడైన ధర్మరాజు పెత్తండ్రిని త్రుటిలే కుండా గౌరవంగా చూసుకుంటన్నా వృద్ధుడు తన కుకర్మలకతగేకుని పోతుండేవాడు.

శ్లో॥ అశ్వత్వా హితకనుస్య విదురస్య యహత్మనా;
వాక్యాది సుమహర్తాని పరితస్యామి దుర్మతి: అర్య 1/11

హితకాంక్షిమైన మహానుభావుడు విదురుని మాటలను వినక పోవడం వలననే నేడిట్లు విచారించుచున్నాను.

భీముడు మాత్రం పెద్దనాన్న పూర్వచర్యలను మరచిపోలేదు. ఇతరులు చూడకుండా మధ్యమధ్య యెత్తి పొడపు మాటలనేవాడు. దుర్యోధనాది శతభ్రాతలను తనే చంపేనని పొగుడుకుంటుండేవాడు. ఇట్లు అతడు ధర్మరాజు సేవలు పొందుతూ పదిహేను

సంవత్సరాలు గడిపెదు. భీముని హేళనతో అతని శరీరము జర్జరితమైనది, కాని అ వృద్ధుడు యెవరికీ ఈ సంగతి చెప్పేవాడుకాదు.

ఇది అతడు సహించలేక నిర్విదముతో ఉండెను.

శ్లో॥ తత: పంచదనె పక్షి సమతీతె నరాధిష్ఠు
రాజానిర్వేదమాసిదె భీమ వాక్బాణాపీడిత: అశ్ర 3/12

ఒకనాడు బంధువులనందరినీ పిలిచి తడిపెట్టిన కండ్లతో ఇట్లనెను.

శో॥ విదితం భవతా వేదం యధావృత్తం కురక్షయ:
మమాపరాధాత్ సర్వమను జ్ఞాతంచ కౌరవై: (మొదలైనవి ) ఆశ్ర 3/17-25

కురువంశం ఏ విధంగా క్షీణించిందో మీ అందరికీ తెలుసు. నా అపరాధములవలననే ఇట్లు జరిగినది. నా దోషమువలననే కౌరవులు చెడ్డపనులు చేసేరు. పుత్రస్నేహమున దుష్టమతినై దుర్యోధనుని కౌరవులకు అధిపతిని చేసేను. భీష్మ, ద్రోణ, విదురాదులు హితవచనములు వినక పాండవులను వారిపై తృక సంపతి, నుంచి వచించేను. నిజ దుష్కర్మల ఫలితము అనుభవించుచూ ప్రాయశ్చిత్తము చేసుకొనుచున్నాను. కొన్ని దినములనుండి నేను అవలంభించిన కఠోరవ్రతము గాంధారికి తెలుసు.

దయ కలిగించు ధృతరాష్ట్రుని వచనములువిని ధర్మరాజు తనను తాను నిందించు కొనుచూ రాజ్యత్యాగము చేయగోరెను.

ధృతరాష్ట్రుడు అతనిని ఓదార్చి తన సంకల్పము తెలియజేసెను. తనస్యేమే మనస్తాత వర్తతే కురునందన.

శ్లో॥ ఉచితంచ కులెహాస్మాక అరణ్య గమనం ప్రభో॥
చిరమస్మూషిత: పుత్ర చిరం సుస్పృషిత స్త్వయా॥
వృద్ధం మామప్యను జ్ఞాతు మర్హసి త్వం నరాధిప॥ ఆశ్ర 3/66,6

వత్సా? వార్ధక్యమున మన వంశధర్మము ప్రకారము వానప్రస్థాశ్రమము స్వీకరించి అడవులలో తపస్సు చేసుకుంటూ ఉండాలని రాజా! అరణ్యయాత్ర చేయుటకు ఆ వృద్ధునకు అనుమతి ఇమ్ము.

చిరప్రస్థాశ్రమము స్వీకరించి అడవులలో తపస్సు చేసుకుంటూ ఉండాలని ఉన్నది. చాలా కాలం నీసేవాశుశ్రూషలు పొందుతూ ఉన్నాను. రాజా! అరణ్యయాత్ర చేయుటకు ఈ వృద్ధునకు అనుమతి ఇమ్ము.

మరి మట్లాడకిక మునపటిలాగ శక్తిలేని వృద్ధుడు గాంధారి ఊత ఇస్తూ ఉండగా మూర్ఛపోయిన వానివలె కూర్చుండిపోయేడు. ధర్మరాజుసైక్యో చారములు చేయగా సృహకలిగి, సస్నేహముగా అతనిని ఆశీర్వదించేడు.

ధర్మరాజు అనుజ్ఞ ఇచ్చేదాకా ఆహారం తీసుకొనని భీష్మించుకొని కూర్చున్నసమయంలో వ్యాసమహర్షి వచ్చి, ధర్మరాజుతో, అతనిని అపవద్దని చెప్పిన పిమ్మట, ధర్మరాజు అడ్డుపలకక ఒప్పుకున్న తరువాత భోజనంజేసి, అనేకమైన రాజధర్మాలు తన అనుభవంలోనివి బోధపరుస్తాడు. ప్రజలను ఆహ్వానించి తన కుమారుడైన దుర్యోధనుడు చేసిన పనులకు క్షమాపన తెలుపుతూ ఆఖరున ఇలాగన్నాడు.

శ్లో॥ వృద్ధోహం హతపుత్రోహం దు:ఖతోహం నరాధిప:
పూర్వరాజ్యంచ పుత్రోహమితి కృత్యాను జానధ:
ఇయంచ కృపణా వృద్ధా హతపుత్రా తపస్విని
గాంధారి పుత్ర శోకార్తాయ షాలన యాచతిలై మసూ ॥ ఆశం 9/8,9

ఇతడు వృద్ధుడు, కుమారులను పోగొట్టుకొని దు:ఖముతో ఉన్నవాడు, రాజవంశీయుడని మీరు నాకు (వనగమనమునకు) అనుమతి ఇవ్వండి. వృద్ధురాలు, హతపుత్ర, కృపాపాత్రి, నిర్దోషురాలు, పుత్రశోకార్త అయిన గాంధారి కూడా మీ వద్ద అనుజ్ఞకోరుచున్నది.గాంధారీ, ధృతరాష్ట్రుల కరుణామయ మైన వాక్కులతో అందరూ కంటతడి పెట్టుకున్నారు.

శ్లో॥ రురుధ: శోక సంతాపా మూహర్తం పత్ృమాతృవత్॥ ఆశ్ర॥ 10/7
తల్లి తండ్రులను పోగుట్టుకున్న సంతానము వలె విలపించెరు.

ప్రజలప్రతినిధి వలె బ్రాహ్మణుడొకడు దుర్యోధనుని పాలనలోని అనేకమైన మంచి పనులను వర్ణిస్తాడు. తదనంతరము ధృతరాష్ట్రుడు, ధర్మరాజు వద్ద భూరిధనము గ్రహించి, పితృదేవులకు, బంధువులకు, పుత్రులకు శ్రాద్ధక్రియలు చేసి గాంధారిది, తనది ఊర్ధ్వలోక క్రియలు నెరవేర్చుతాడు.

శ్లో॥ యెనం సపుత్ర పౌత్రాణం పితృణా మాత్మనస్తధా!
గాంధార్యాశ్చ మహారాజప్రదదా ఔర్ఛ దేహికమం ॥ ఆశ్ర॥ 14/1

(శాస్త్రములలో ఆత్మపిండోదకాలకి కూడా విధులున్నాయి)

కార్తీక పూర్ణిమనాడు బ్రాహ్మణులుచే యజ్ఞము కావించి వల్కలాజీనములు ధరించి గాంధారితో బయలు దేరేడు. కుంతి కొడుకులు, కోడండ్ర వినతులుకు లొంగక గాంధారితో అరణ్య యాత్ర బయలు దేరుతుంది. విదురడు, సంజయుడు సన్యాసము స్వీకరించి వారిని అనుసరిస్తారు. హస్తినానగరమును వర్థమాన నడిద్వారము నుండి ముందుగా కుంతి, ఆమె భుజమును ఆసరగా బద్ధనేత్రగాంధారి, ఆమె భుజముపై చేయినుంచి అంధుడైన ధృతరాష్ట్రుడు నగరమను వదలి అరణ్యములకు ప్రయాణమయ్యేరు. నిజముగా ఆ దృశ్యము అందరి కంటతడి పెట్టిస్తుంది.

మొదటిరాత్రి భాగీరథీతీరమున కుశశయ్యపై గడపి మరునాడు కురక్షేత్రమున శతయావుడను రాజర్షి ఆశ్రమము చేరి, అక్కడ కొంతకాలం గడపుతారు. ధర్మరాజులు అచ్చటకు వారిని చూచుటకు వచ్చి వారి కఠినవ్రతములను చూచి చాలా విచారిస్తాడు. ఆ సమయముననే విదురుడు యోగమార్గమున దేహత్యాగము చేస్తాడు.

తపస్సు తో ధృతరాష్ట్రుని మనస్సు శుద్ధి పొందినదో లేదో అని వ్యాసమహర్షి వచ్చి ప్రశ్నింప అతడు

శ్లో॥ దూయతె యే మనోనిత్యం స్మరత: పుత్రపౌత్రినా:
అపాసా: పాండవాయేన నికృతా: పాపబుద్ధినా:
అసాసా: పాండవా యేన నికృతా: పాపబుద్ధినా ॥ ఆశ్ర 24/39

భగవాన్! నా మనస్సులో శాంతిలేదు. పాపపు చింతలతో పుత్రస్నేహమున పుణ్యాత్ములైన పాండవులను కష్టపెట్టితిని. నాదుర్బుద్ధి వలననే లోకక్షయము కలిగినది. యుద్ధమున మరణించిన వారు పరలోకమున యెట్లున్నారోయని వ్యాకుల పడుతూ వుంటాను. నాపాపకర్మలు తలపుకు రాగా అశాంతితో ధగ్ధుడనగుచున్నాను. పతివ్రత గాంధారికూడా మామగారితో ఇలాగన్నాది.

శ్లో॥ పుత్రశోక సమానిష్ట నిశ్వసన్ హ్యేష భూమిప:
నశెతె వసతీ: సర్వా ధృతరాష్ట్రా మహామునే॥ ఆశ్ర 29/39

మహామునీ! ధృతరాష్ట్రమహరాజు పుత్రశోకమున నిహ్యాలుడై దీర్ఘవిశ్వాసములు విడచుచూ యెల్లవేళల శోకించుచుండును. అతడు నిద్రకు దూర మయ్యేడు. (పదహారు సంవత్సరములు గడచి పోయేయి. అతని తీవ్రపుత్రశోకము తగ్గలేదు.)

వారి మనస్సులను తెలుసుకొనిన వేదవ్యాసుడు అలౌకిక ప్రభావమున యుద్ధమున చనిపోయిన వీరులనందరిని ఒకే రాత్రి వారికి చూపుతాడు. ధృతరాష్ట్రుడు, గాంధారి,

కుంతి మొదలైన వారందరూ హతుల ఉత్తమగతులు చూచి శోకముక్తులగతారు.

శ్లో॥ ధృతరాష్ట్రాస్తు తాన్ సర్వాన్ పశ్యాన్ దివ్యోని చక్షుషా
యముడే భారత శ్రేష్ట ప్రసాదాత్తస్యవైమునై:॥ ఆశ్ర 32/2

నెల దినములైన తరువాత ధృతరాష్ట్ర, గాంధారి కుంతి ధర్మరాజాదులను ఆశీర్వదించి హస్తినానగరమునకు తరిగి పంపుతారు.

యుధిష్టరాదులు తిరిగివచ్చి రెండు సంవత్సరములైనవి. ఒకనాడు తీర్థయాత్రలు చేసికొనుచూ నారదమహర్షి హస్తినానగరమునకు వస్తాడు. ధర్మరాజు, ధృతరాష్ట్రాదుల సంవాదమడుగగా దేవర్షి మహారాజా! మీరు వచ్చిన పిమ్మట ధృతరాష్ట్రుడు, గాంధారి, కుంతి, సంజయుడు గీతయూపుని ఆశ్రమము వదలి హరిద్వారమునకు వెళ్లేరు. అచ్చట అరణ్యమున కఠోరమైన తపస్సులో మనస్సు విప్పేరు. హటాత్తుగా అచ్చట కార్చిచ్చు రగులు కొనగా దేహత్యాగము చేయ నిశ్చయించుకొని ధృతరాష్ట్రుడు సంజయుని దూరముగా పంపుతూ.

శ్లో॥ సనైషమృత్యు అనిష్టోన ని: సృతానామ్ గృహాత్ స్వయమ్ ఆశ్ర 37.

స్వయముగా గృహమును వదలిన మాకు ఇట్టి మృత్యువు పాపకారణముకాదు. అని ధృతరాష్ట్రుడు

శ్లో॥ ప్రాఙ్ముఖ: సహగాంధార్యా కుంత్యా చోపాఛిసత్తదాం ఆశ్ర 37/ 29

గాంధారి, కుంతితో తూర్పు దిక్కుగా యోగాశనమున కూర్చుండెను. మనీషి, మునపుత్రుడు, యోగయుక్తుడై.

శ్లో॥ సన్నియయేంద్రి యగ్రాను మాగీత్ కాష్టోసమస్తధా। ఆశ్ర 37/31

ఇంద్రియములన్నిటిని బంధించి కర్రవలె నిశ్చలుడైయుండెను. గాంధారి, కుంతికూడా యోగమనలంబించిరి. దావాగ్ని ధృతరాష్ట్రుని, గాంధారిని, కుంతిని భస్మము చేసెను. సంజయుడు కార్చిచ్చునుంచి తప్పించుకొని గంగాతీరమున మునులతో చెప్పుచుండగా నేనుకూడా విన్నాను. తరువాత సంజయుడు తపస్సు చేసుకొనుటకై హిమాలయములకు ప్రయాణము చేసేను. నేను ధృతరాష్ట్రుడు, గాంధారి, కుంతి, యొక్క భీష్మభూత కళేబరములను చూచితిని అని నారదుడు తెలియ జేస్తాడు.

జీవితమున యేమి చేసినా యోగి కోరుకొను విధముగా దేహము వదలిన

ధృతరాష్ట్రుడని ఋజువుచేయుచున్నది. శేషజీవితమును కఠోరమైన తపస్సుతో గడపి అజ్ఞానము వీడి అతడు పరమ పదమును చేరేను.

ధర్మము, ఈర్ష్యవీటి ద్వంద్వయుద్ధముతో అతడు దీర్ఘకాలము జీవితము అశాంతితో గడిపెడు గాంధారి వంటి పతివ్రతను భార్యగా పొందినా అతని గార్హస్త్యజీవితము సుఖముగా జరుగలేదు. కుపుత్రులతో దుర్బలచిత్తుడైన తండ్రికి ఎన్నడూ శాంతి లభింపదు. జీవితములోని ఆఖరి రెండు సంవత్సరములే అతడు నిజమైన ఆనందముతో గడిపేడు.

## 6. పాండు రాజు

విచిత్ర వీరుని రెండవ భార్య అంబాలికకు, కృష్ణద్వైపాయనుని వలన పాండురాజు జన్మించెను. ఇతడు విచిత్ర వీర్యుని క్షేత్రజ పుత్రుడు. మహర్షిని చూసి అంబాలిక భయంతో పాలిపోవుటచే కుమారుడు పాండు వర్ణముతో జన్మించెను.

భీష్ముడే ఇతనిని పెంచి పెద్దవానిని చేసేను. వేదము, ధనుర్వేదము, గదాయుద్ధము, అశ్వయుద్ధము, నీతిశాస్త్రము, మొదలైన వానినితడు అభ్యసించేడు. ధనుర్వేదమున ఇతడు పేరుపొందెను. యుక్తవయస్కుడై కురుసింహాసనము అధిరోహించెను.

యదువంశస్థుడైన శూరసేనుని కుమార్తె పృధను కుంతిభోజుడు పెంచుకొని పెద్ద దానిని చేస్తాడు. ఆమెయే కుంతి అని పిలవబడెను. అసమాన సౌందర్యవతియైన కుంతి స్వయంవర మంటపమున వీరుడు, అందగాడైన పాండురాజుమెడలో వరమాల వేసెను. భీష్ముడు పాండురాజునకు మరియొక వివాహము గావించెను. ఆమె మద్రరాజు శల్యుని చెల్లెలు మాద్రి.

పెళ్లిచేసుకొన్న నెల రోజులనాడే పాండురాజు దిగ్విజయ యాత్రకు బయలుదేరేడు. దసార్న, మగధ, మధిల, కాశీ, పుండ్ర దేశములను జయించి తనవశము చేసుకున్నాడు.

అతడు పెద్దలను భక్తిశ్రద్ధలతో గౌరవించేవాడు. తాను రాజ్యములను జయించి తీసుకొని వచ్చిన ధనరాసులను భీష్మ, విదుర, ధృతరాష్ట్రాదులకు సమర్పిస్తాడు.

కొద్దికాలము తరువాత అతడు ఇరువురు భార్యలతో హిమాలయసానుదేశ అరణ్యములకు వెళ్తాడు.

ఈ విధముగా అతడు రాజ్యమువదలి అరణ్యవాసము చేయడానికి కారణము తెలియదు. మృగములను వేటాడుచూ అరణ్యములలో గడిపేవాడు. దీనిని మృగయాసక్తి

తప్ప మరేమి అనలేము. యెందుకనగా అతనికి కావలసిన భోగ్యవస్తువులను ధృతరాష్ట్రుడు అడవులలోని వారివద్దకు పంపేవాడు. విషయముల నుంచి విరక్తుడై అడవులకు వెళ్లినట్లు అనుకోడానికి అవకాశం లేదు.

ఒకనాడు పాండురాజు వేటాడుచూ మృగరూపమున ఉన్న కిందమముని దంపతులపై బాణములు వేసి చంపుతాడు. శోచనీయమైన మృతి కలిగేటట్లు ముని శపిస్తాడు.

పాండురాజు తనుచేసిన దుష్కర్మకు విచారించి, తపస్సు చేసి పాప ప్రక్షాళనను చేయ నిశ్చయించుకుంటాడు. రాజలాంచనములన్నియు దూతలతో హస్తినానగరమునకు పంపి తపస్సు చేసుకొనుటకు భార్యలతో శతశృంగ పర్వత ప్రాంతమునకు వెళ్ళిపోతాడు.

శతశృంగవాసులైన మునులతో కాలము గడపుచూ, పితృఋణము తీర్చుకొనుటకు, పుత్రముఖము నిరీక్షించుటకు, కోరిక కలిగిన, మునిశాపమున తాను పుత్రోత్పత్తికి అసమర్థుడు కాన, కుంతిని క్షేత్రజపుత్రుని కొరకై వేడుకుంటాడు. అతనికోరిక ప్రకారము కుంతికి ధర్మరాజాది ముగ్గురు కుమారులు, మాద్రికి ఇద్దరు కుమారులు కలిగేరు.

ఐదుగురు క్షేత్రజ పుత్రులను పొంది పాండురాజుఆనందముగా దినములు గడుపసాగెను. ఒకనాడు కామార్తుడై, మాద్రి హితవచనములు వినక, ప్రాణములు పోగొట్టుకున్నాడు.

దిగ్విజయ యాత్రతప్ప అతని జీవితములో పెర్కొనదగిన సంఘటనలు లేవు. అతడు స్వభావిక మైన ఆరోగ్యము లేని వాడని అనుకోవడంలో తప్పు లేదు. క్షేత్రజపుత్రులను పొందుట,దేహాంతరము పొందుట, కేవలము కిందమముని శాపమేనా? లేక ఇంకమైన కారణములున్నవా అన్నది నిర్ణయించుట కష్టకరము.

## 7. విదురుడు

మహాభారతములో ఉత్తమమైన చరిత్రలుగా వ్యాసమహర్షి పెర్కొనిన వాటిలో విదురుని చరిత్ర ఒకటి.

శ్లో॥ విస్తరం కురవంశస్య గాంధార్యధర్మశీలతామ్<br>
ఖత్తు: ప్రాజ్ఞా ధృతి: కుత్యా: సామ్యక్ ద్వైపాయనోబ్రవత్ ॥ ఆది 1/99

గాంధారి ధర్మశీలత, ఖత్తా విదురుని ప్రాజ్ఞత్వము, కుంతిధైర్యము మహాభారతమున సమగ్రముగా వర్ణించబడినది.

అణి మాండవ్య ఋషి శాపమున  ధర్ముడు, విదురుడై జన్మించెను. సత్యవతి ఆనతిపై వ్యాస మహర్షి వలన, మాతృదోషమున అంబికకు అంధుడైన ధృతరాష్ట్రుడు, జన్మించెను. అత్తగారు అంబిక పుత్రునికై మునిని చెరుమనిన, అతని ఉగ్రరూపమునకు భయపడి తన దాసిని అలంకరించి ముని వద్దకు పంపెను. మహర్షివలన ఆ దాసికి పుట్టిన కుమారుడే విదురుడు. వ్యాసుని ఆశీర్వాదముతో ఆ దాసత్వము నశిస్తుంది. విదురుడు కూడా విచిత్రవీర్యుని క్షేత్రజసంతానముగానే యెంచ బడతాడు. గర్భవతియైన దాసితో వ్యాసుడిట్లనెను.

శ్లో॥ అయంచతే శుభే గర్భ: శ్రేయానుదర వరాగత:
ధర్మాత్మా భవితా లోకే సర్వ బుద్ధి మత: వరం॥ ఆది 106/27

కళ్యాణీ! నీ గర్భస్థుడైయున్న కుమారుడు, ప్రపంచములో అందరి కన్నా బుద్ధిమంతుడు, ధర్మాత్ముడు అగును.

మహర్షి వాక్యములు అక్షరాలా నిజమయ్యేయి. జననమొందిన వెంటనే ఆశీర్వచనములు అతడు పొందుతాడు. విదురుని పరిచయం చేస్తూ మహర్షి ధర్మార్థకుశలుడు, ధీమంతుడు, మేధావి, మహామతి, సూక్ష్మగ్రాహి, స్థిరమతి అని వర్ణిస్తాడు. ఆ కాలములో విదురుని వంటి న్యాయ, ధర్మపరాయణుడు మరియొకడు లేడు. అతను యెన్నడూ  అధర్మాచరణము చేయలేదు.

శ్లో॥ త్రిషు లోక్షు నత్వాంసీత్ కశ్చిత్ విదుర సన్నిత:
ధర్మనిత్యస్తథా రాజన్ ధర్మేచ పరమం గత: ॥ ఆది 109/ 22

భీష్ముడు, విదురుని, కుమారునివలె పెంచి విద్యాబుద్ధులు నేర్పిస్తాడు. విదురుడు ధనుర్వేదము, గజశిక్షణ, నీతి శాస్త్రము, ఇతిహాసపురాణాదులు అభ్యసిస్తాడు.

"పారశర (శుద్రజననికి బ్రాహ్మణుని వలన పుట్టిన సంతానము ) దని ఇతడు రాజ్యాధికారము పొందలేదు.  "పారశర"  అర్థముగా భారతములో అతనిని "ఖత్తా!" అని సంభోదిస్తారు.

ధృతరాష్ట్ర, పాండురాజుల వివాహనంతరము భీష్ముడు దేవకుని కన్యతో విదురుని వివాహము కానిస్తాడు. అతడు పుణ్యచరిత్రలైన కుమారులను పొందేడు.

మహాభారతచరిత్రకారుడు ఆ కుమారుల చరిత్ర భారతములో ఉల్లేఖించలేదు.

విదురుడు ధనుర్వేదము నేర్చుకున్నాడు. యెన్నడూ వాటిని ప్రయోగించలేదు.

ధృతరాష్ట్రుని మంత్రిగా అతడు పరిచితుడు. ధుర్యోధనుడు, జన్మించిన వెంటనే కన్పించిన దుశ్శకునములు చూచి విదురుడు, ఈతనివలన కులము నాశనము చెందునని తెలుసుకొని ధృతరాష్ట్రునితో

త్యజేదెకం కులస్యార్ధే గ్రామస్యార్థే కులంత్యజేత్
గ్రామం జనసదస్యార్థే గ్రామస్యార్థే కులంత్యజేత్,
గ్రామం జనసదస్యార్ధే ఆత్మార్థే పృథినీం త్యజేత్॥ ఆది 115/38

అవసరమైన కులముకొరకు వ్యక్తిని, గ్రామము కొరకు కులము, ప్రజలకొరకు గ్రామము, ఆత్మరక్షణకై ప్రపంచము (దేశము) పరిత్యజింవలెను.

ధృతరాష్ట్రుడతని హితవచనములు విననెదని చెప్పనవసరము లేదు. కురవంశపు మంచి పనులన్నిటిలోను భీష్మునివలె ఇతడు ముందుగా ఉండేవాడు.

వైధవ్యము పొందిన రాణికుంతి యెల్లవేళల ఇతడే తమహితచింతకుడని సలహా అడిగేది. దుష్టుడైన దుర్యోధనాదులు భీమునకు విషము పెట్టి, తాళ్ళతోకట్టి, గంగానదిలో పారవైచిరి. ఇది వినాయక గృహమునకు ధర్మరాజాదులు మరలిన పిమ్మట కుంతి విదురునితో భీముడు తిరిగి రాలేదని, దురాత్ములైన దుర్యోధనాదులు యేమైనా కీడు చేసినారేమోనని తనభయము తెలుపగా, విదురుడు

శ్లో॥ నైనం వదశ్య కాళ్యాణీ, శీష సంరక్షణమ్ కురు
ప్రత్యాదిష్టేహి దుష్టాత్మా శేషేహసి ప్రహరెత్తరా మొ॥ ఆది 129/17,18

కళ్యాణీ! ఇలాగ దుర్యోధనుడే కారణమని బయటకు అనిన మిగిలిన కుమారులను కాపాడుకో. లేకపోయిన ఆ దురాత్ముడు మిగిలినవారికి కూడా చెడుపు తలపెట్టును. భీముడు తప్పక తిరగి వస్తాడు నీ కుమారులు దీర్ఘాయువులని వ్యాసమహర్షి తెల్పియున్నాడు.

కుంతి తన దు:ఖమును విదురునకు తప్ప మరియవరికీచెప్పలేదు. అతడు కూడా సరియైన హితమును తెల్పినాడు. అతడనట్లే యెనమిదవ దినమున భీముడు సామరసము త్రాగి శక్తిని పెంపొందించుకొని నాగలోకము నుండి తిరిగి వస్తాడు.

ధృతరాష్ట్రుని మంత్రియైనను పక్షపాతము లేనివాడు. కావుననే పాండవుల క్షేమమునకై వారణాసికి వెడలుచున్న సమయమున ధర్మరాజుతో ఇతరులు పోల్చలేని భాషలో అగ్నినుండి జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తాడు. తరువాత అతడే ఖనకుని

పాండవులకు వద్దకు పంపగా, అతడు సొరంగము త్రవ్వి రహస్యముగా పారిపోవుటకు మార్గమేర్పాటు చేస్తాడు.

సుమంత్రణ, స్పష్ట భాషణ ఇతని చరిత్రలోని మహోనీయమైన గుణములు. ధృతరాష్ట్రుడు, దుర్యోధనుల అసాధుప్రవర్తనను ఇతడెన్నడూ ఆమోదించలేదు. వారు యేమిటను కుంటారో అని శంకోచింపక, ఉచితమైన ఉపదేశములను చేసేవాడు. ధృతరాష్ట్రుడు ముఖ్యమైన పనులకు ఇతనినే వియోగించేవాడు. ద్రుపదపురి నుంచి, పాండవులను, కుంతిని, ద్రౌపదిని హస్తినా నగరము తీసుకొని వచ్చుటకు ధృతరాష్ట్రుడు విదురునే పంపుతాడు. ధృతరాష్ట్రుని ఆదేశముతో పాండవులు అర్థరాజ్యము పొంది ఇంద్రప్రస్థము రాజధానిగా చేసుకొని రాజ్యము చేస్తారు. ధర్మరాజు రాజసూయ యాగము చేయునపుడు అగాధసంపత్తి యొక్క వ్యయభారము చూచుటకు విదురుని నియోగిస్తాడు. స్వార్థపరుడైన ధృతరాష్ట్రుడు విదురుని ప్రజ్ఞా విశేషములను నమ్మికు ద్యూతక్రీడా సమయమున కుమారునితో ఇట్లనెను.

శ్లో॥ అలం ద్యూతీన గాంధారె విదురెన ప్రశంసతి
నర్యుసౌ సుమహాబుద్ధి రహితంనో వదిష్యతి: సభా 50/9

గాంధారీ తనయా! జూదము నుంచి విరమించుటయే మేలు విదురుడు దీనికి సమ్మతించడు. విదురుడు,బుద్ధిమంతుడు, అతడు అహితకార్యము మనకెన్నడూ చెప్పడు. బృహస్పతి ఇంద్రునకు చెప్పిన రాజధర్మము, నీతిశాస్త్రము విదురునకు సంపూర్ణముగా తెలుసు. విదురుడు, దేవగురవైన బృహస్పతి, అసురగురుడైన శుక్రని కన్నను బుద్ధి కలవాడని, వ్యాసమహర్షి వచించెను.

శ్లో॥ బృహస్పతిర్యా దేవేషు శుక్రో వాప్యసు రేషుచ
నతథా బుద్ధిసంపన్నో యథాసపురుషర్షభ:॥ ఆశ్ర 28/13

దుర్యోధనునికి విదురడన్న భక్తి లేకపోయినా భయం మాత్రం ఉండేది. విదురడన్న ఓర్వలేక పోవడం అతని హితవచనములు తను దురుద్దేశాలకి తగినవి కాక పోవడమే. రాజైన దుర్యోధనుని కోపపడుతూ సుమందబుద్ధి అనడానికి కూడా వెనకాడు వాడు కాదు. కుండబద్దలు కొట్టినట్లు నిజం పలికేవాడు .

శో॥ అత:ప్రియం చేదనుకాంక్షసేత్యం
సర్వేయ కార్యేషు హితాహితేషు
స్త్రీయంచ రాజాన్ జడ పంగు కాంశ్చ
సంస్పృచ్ఛత్యం తాదృశాం శ్చేవ సర్వాన్ సభా 64/15

నేను వందిమాగధులవలె పొగుడుతూ ఉండలేను. నీవు చెప్పినట్లు వినేటటువంటి మంత్రికావలిస్తే, స్త్రీలనో, జడుదు, వికలాంగులైనా వారినో మంత్రిగా ఉంచుకో. అదికాక

శ్లో॥ లభ్యతే ఖలుసాసీయాన్ నర: సుప్రియ నాగిహ
అప్రియస్యహి పథ్యస్యా వక్తాశ్రోతా చదుర్లభ: ॥ సభా ॥ 64/16

ప్రియవచనములు పలికే చెడ్డవారు కోకొల్లలుగా దొరుకుతారు, కాని అప్రియ సత్యములు చెప్పే హితులైన వక్తలు, శ్రోతలు దొరుకుట దుర్లభము.

దూర దృష్టి కలవాడు కావుననే ద్యూతక్రీడా పరిణామము మహాయుద్ధమని ముందే హెచ్చరిస్తాడు.

శకుని అసాధుప్రవర్తన వల్ల, ప్రేరేపింపబడిన ధర్మరాజు, ద్రౌపదిని పందెముగా ఒడ్డగా సభలోని వృద్ధులు ధిక్కారవాక్యములు పల్కిరి. భీష్మద్రోణులు చెమటతో ఉక్కిరి బిక్కిరయ్యేరు. మరి కొందరు కంటతడిపెట్టేరు. ఆ సమయమున

శ్లో॥ శిరో గృహీత్యా నిదురో గతసత్య ఇవాభవత్
ఆస్తో ధ్యాయన్న ధరో వక్రో విశ్వసన్వినపన్నగ: ॥ సభా ॥65/42

విదురుడు అధోముఖుడై చేతులు తలపైనిడి అచేతనునివలె నున్ననూ పన్నగము వలె దీర్ఘ విశ్వాసములు విడచుచుండెను.

ఈమారు కూడా ధర్మరాజు పందెములో ఓడిపోయెడు. దుష్ట దుర్యోధనుడు సభకు పాంచాలిని తీసుకొని రమ్మని విదురుని అహ్వానింప అతడు ఓరీ ! మందబుద్ధీ! నీకు చెడిపోయేకాలం వచ్చింది. అందులకే సామాన్యమైన జంతువు వంటి నీవు పులులవంటి పాండవులను రెచ్చగొడుతున్నావు. నీ తలపై కోపించి పడగలెత్తికొని ఉన్నపాములున్నవని తెలుసుకో! వారికి కోపము తెప్పించి నీ మృత్యువును నీవె ఆహ్వానించుచున్నావు.

శ్లొ॥ అశీనిషాస్తే శిరసి పూర్ణ కోపా మహానిషా:
మాకోపిష్టా: సుమందాత్మన్ మాగమత్యం యమక్షయమ్ ॥ సభా॥ 66/12

మూఢుడైన దుర్యోధనుడు నా హితనవచనమలు లక్ష్యపెట్టుట లేదు. కురుకులము నశించుట తధ్యము.

తదుపరి అతడు "ధర్మరాజు" ఇంతకు క్రితమే తనను తాను పందెముగా ఒగ్గిఓడి పోయెను. పరాధీనుడైనాడు. ద్రౌపదిని ఒడ్డుటకు అతనికి అధికారములేదు. కావున ద్రౌపది

దాసికాదు. అని అంటాడు.

అహంకారియైన దుర్యోధనుడు అతనిని లక్ష్యపెట్టక ధిక్కరా ప్రతీహారిని ముందు పాంచాలి వద్దకు పంపి అతడు తిరిగి వచ్చి ఆమె ప్రశ్న తెలిపి మరల వెడలుటకు భయపడుచుండగా దుశ్శాసనుడు అన్న అనుమతితో యేక వస్త్ర, రజస్వలయైన, ద్రౌపదిని సభకు జుత్తుపట్టుకొని ఈడ్చుకొని వస్తాడు.

నుదుట చమటపట్టి భీష్మద్రోణులు, అశ్రువదనములతో సభ్యులు మాట్లాడక చిత్రప్రతి మలై ఉంటారు. ద్రౌపది ప్రశ్నలుకు, తిరస్కార వాక్యములకు ఓర్పు కోల్పోయిన వికర్ణుడు నా ఉద్దేశ్యములో తనే పరాధీనుడైన ధర్మరాజునకు, ద్రౌపదిని పందెముగా కాయ అధికారము లేదు. అనిన, కర్ణుడతనిని గద్దించి నోరుమూయిస్తాడు. అంత విదురుడు, చేతులెత్తి, సభను శాంతపరచి ఇట్లనెను.

శ్లో॥ వికర్ణన యధాప్రజ్ఞముక్తకి ప్రశ్నోనరాధిపా:
భవంతోహపి హితాం ప్రశ్నం విప్రవంతయధామతి ॥ సభా॥ 68/

ద్రౌపది ప్రశ్నకు జావాబు ఇవ్వక ఊదుకొనియుండుట సభకే అవమానము. సభాధర్మము క్షీణించును. కాన తగిన ఉత్తరము ఇచ్చుట సముచితము

ఆసమయమున అతడు సుధన్య, ప్రహ్లాదులు, ఉపాఖ్యానము వినిపిస్తాడు. ద్రౌపదికి కలిగిన అవమానానికి విదురుడు చలించినట్లు మరియెవ్వరూ గ్రహ్యము చేయలేదు. వారందరూ మూగ సాక్షులై ఉన్నారు.

భీముడు దుర్యోధనుని ఊరుభంగము చేయుదునని ప్రతిజ్ఞ చేసినతరువాత విదురుడు కౌరవులను హెచ్చరించుచూ, జూదమువలన కురువంశమే సమూలముగా నశింపనున్నది. అన్ననూ వారు తమ ప్రవర్తనను మానలేదు. కుంతికూడా ఈ విషయాన్ని తర్వాత ఆటంకిస్తుంది.

మరల కౌరవులు పాండవులను జూదమునకు పిలువ తలంచుచుండ విదురుడు ప్రతిఘటిస్తాడు. కాని లాభంలేక పోతుంది

పాండవులు అరణ్యావాసమునకు వెడలు సమయమున విదురుడు ధర్మరాజును చేరి, కుంతిని తన గృహము ఉంచ అనుమతి కోరిన అతడు ఆనందముగా అంగీరించెను. విదురుడు వారికి తగిన ఉపదేశము బహిరంగముగా చేయుటకు వెనుకాడడు. ముందుగా అతడు.

శ్లో॥ యుదిష్టిర విజ్ఞానీహి మమెదు భరతర్షభ
నాధర్మేణజితం కశ్చిన్ వ్యథతే వైపరాజమె ॥ సభా ॥ 78/9

నాయనా ! ధర్మరాజా! ధర్మవిగర్వితి కార్యమువలన ఓడిపోయినను విచారించుట తగదు.

ఆగదు దోమస్తు భద్రం వో ద్రష్టాస్మి పుత్రరాగతాన్ ॥ సభా 78/2

మీకు శుభము కలుగుతుంది. త్వరలోనే మీరు మీ భోగభాగ్యములను తిరిగి పొంది యుండట చూచేదను. పాండవులపై విదురునకు గల మమతాను రాగములు ఈ సమయమున తెలుస్తాయి.

అరణ్యమునకు వెడలుచున్న ధర్మరాజును ఆశీర్వదిస్తూ విదురుడు భూమేక్ష మాచ తేజశ్చ సమగ్రం సూర్యమండలము వలన తేజస్సు, వాయువు వలన బలము, భూతసమూహమువలన సంపదను పొందదువుగాక

పాండవులు వనములకేగిన పిమ్మట, బెంగ, భయములతో, ధృతరాష్ట్రుడు, విదురుని పిలిచి, అడవుల కేగునపుడు పాండవులెట్లుండిరని అడిగిన అతడు అంతయూ వర్ణించి చెప్పెను. యుధిష్టిరుడు ముఖముపై బట్టతో కప్పుకొనెను. భీముడు తన బాహు యుగళమున పదేపదే చూచుకొనుచుండెను. అర్జునుడు ఇసుక నిటునటు చేతోచల్లుచూ వెడలెను. ఆ లేపనము ముఖముతో సహదేవుడు, దూళిరాసుకున్న శరీరముతో నకులుడు, విరబోసిన జడముఖమును కప్పుకొని ద్రౌపది, రుద్ర,యముల సామగానము చేయుచూ ధౌమ్యుడు వెడలిరి.

పాండవుల ఇట్టి చేష్టలకు కారణమేమని ధృతరాష్టుడు ప్రశ్నించగా అన్యాయముగా తనను ఓడించనందున, కోపముతో ఉన్న తన దృష్టి యెవరిపైనైనా నిలచిన వారికి అమంగళము జరుగునని ధర్మరాజు ముఖమును కప్పికొనెనని విదురుడు ఉత్సాహముతో చెప్పెను. ధర్మరాజు ధర్మబుద్ధిని పొగిడెడు. భీమాది ఇతరులు చేష్టలు భవిష్యత్తులో కురవంశమును నాశనము చేయ సంకల్పములని ధృతరాష్ట్రుని హెచ్చరించెను.

ధర్మరాజాదులు అడవులకు వెడలుచున్న దరి,భూకంపము, మేఘము లేకుండా ఉరుములు, మెరుపులు, మొదలైన అశుభసూచనలు జరిగినట్లు తెరుసుకొని ధృతరాష్ట్రుడు సంజయుని తో ద్యూతక్రీడా సమయమున విదురుని మాటలు తలపుకురాగా వాటిని చెప్తాడు.

శ్లో॥ యెత దంతాస్తు ధరతా యద్వ: సభాంగతా సభా 81/26

ద్రౌపదిని సభకు తీసుకొనివచ్చి అవమానించుటచే భరత కులమే నశించును. భీముడు, యాదవులు, పాంచాలగణము ప్రతీకారము తీసుకొనక మానరు.

పాండవులను కపటజూదమున ఓడించుటచే ప్రజలలో విద్రోహచర్యలు తెలుసుకొని తమ సింహాసనమునే కోల్పోవలసివచ్చునని, ధృతరాష్ట్రుడు విదురుని పిలచి, నీవు శుక్రాచార్యునివలె సూక్ష్మబుద్ధివి, ప్రాజ్ఞుడవు, నేను ఈ సమయమున యేమిచేయననెను. అని ప్రశ్నంచిన, విదురుడు మహారాజా ! ధర్మ,అర్థకామముల నెరిగి త్రివర్గములలో ధర్మమే ముఖ్యమైనది. రాజ్యమునకు అదేమూలము నీవు ధర్మనిష్టుడవై, నీకుమారులను, పాండవులను రక్షింపుము. ద్యూతసభలో శకుని మొదలైన పాపాత్ములు ధర్మమునే నాశనము చేసిరి. పాండవులను తిరిగి పిలిపించి వారికి అర్థరాజ్యము తిరిగి ఇచ్చుటయే నీవు చేసిన పాపకర్మకు నిష్కృతి నీకున్న దానితో తృప్తిపడు. పరుల సొమ్ముకు ఆశపడకు. శకుని మొదలైన పాపాపత్ములను అవమానించి పంపివేయుము. పాండవులను వెంటనే రప్పించు. అట్లు శ్రీఘ్రముగా చేయకపోయిన

శ్లో॥ ధృవం కురూణాం భవితా వినాశ: వన 4/9

తరువాత విదురుడు పాండవుల గుణములను వర్ణించి మహారాజా! దుర్యోధనుడు నీ మాట వినకపోయిన అతనిని పరిత్యజించుము. ఈ కార్యమును చేయమనవి చాలా కాలము క్రితమే చెప్పితిని కాని నీవు నా మాటను వినలేదు. ఇప్పటికైనా నా మాటలను వినక పోయిన తరువాత పాశ్చాత్తాప పడవలసి వస్తుంది. ధర్మరాజుని సింహాసనారుడని చేయుము. అతడు రాజైన అందరూ నీకు వశకర్తుడై ఉంటారు. దుశ్శాసనుడు సభామధ్యమున ద్రౌపదిని క్షమించమని ప్రార్థించినట్లు చేసిన అందరూ శుభము జరుగును. అని చెప్తాడు.

విదురుని వచనములకు కోపించి, ధృతరాష్ట్రుడు నీవు మా మేలు కోరి చెప్పుటలేదు. నీవు మా హితకాంక్షివి కాదు. కుటిలనీతి పరాయణుడవు. నీవు తెలివైన వాడవని నేనిచ్చు గౌరవమును వమ్ముచేసితివి. ఇష్టమైన ఉండుము లేదా? నీవు ఇచ్చువచ్చిన స్థలమున కేగుము. అని ఆసనము వదిలి అంతపురమునకు కోపముగా వెడలి పోయెను. అతని ఔద్ధత్యము చూచి విదురుడు

నెదమస్తీ తి వ న 4/22

ఇక కురకులమును రక్షించుట అసాధ్యము. తప్పక నాశనము పొందును. అని తలపోస్తాడు.

విదురుడు  కామ్యకవనమున పాండవులను కలుసుకొని ధృతరాష్ట్రుని అభిప్రాయము అంతా వారికి తెలియజేస్తాడు.

విదురుడు పాండవులతో కూడియున్న వారి ప్రాభల్యము అధికమగునని కించపడి ధృతరాష్ట్రుడు సంజయుని పంపి అతనిని రప్పిస్తాడు. ధృతరాష్ట్రుని ప్రీతి వచనములకు విదురుని కోపము తగ్గుతుంది కాని మరి పాండవ వనవాసకాల సమయంలో యెటువంటి సలహాలను ఇవ్వడు. ఉత్తర గోగ్రహణసమయమున సభలో విదురుడు  లేడు. ఇతరులు దుర్యోధనుని రెచ్చగొట్టి ఆక్రమణకు సంసిద్ధుని చేస్తారు. భీష్మ, ద్రోణులు కూడా ఆకార్యమున కు సహాయ పడ సిద్ధపడతారు.. ప్రభువు అన్నము తింటున్నామని వారే దుష్కర్మలకు తలపడిన తన మాటలు వినువారు ఉండరని అతడు  తరువాత కూడా యెటువంటి సలహాను ఇవ్వడు.

గోహరణపర్వమున అశ్వత్థామ, కౌరవ శిబిరమున, కర్ణుని నిందిస్తూ

శ్లో॥ తత్రకిం విదురోరాప్రదీత్ ని 5/13

"సభలో ద్రౌపదిని అవమానించు సమయమున నీవు మాయెక్క ధర్మం మూలచ్ఛేదము చేసితివి నాడు విదురుడు అన్నమాటలు జ్ఞప్తికి చేసుకో అని హెచ్చరిస్తాడు. పాండవులు అరణ్య అజ్ఞాతా వాస కాలసంత్సరము, అభిమన్యుని వివాహానంతరము, కృష్ణాది హితుల వాక్యానుసారాము ద్రుపద పురోహితుడు, ఉపప్లావ్యం నుండి హస్తినానగరమునకు రాయభారానికి వస్తాడు. భీష్మద్రోణ విదురాదులు సమక్షమున పాండవుల అర్ధరాజ్యము ఇమ్మని అడుగుతాడు. దానికై ధృతరాష్ట్రుడు సంజయుని పాండవులవద్దకు పంపుతాడు. రాజ్యము ఇవ్వను. యుద్ధము మాత్రం చేయకండి. అన్నదే అతని సందేశ సారాంశము. ధర్మరాజు ఐదుగ్రామాలని ఇవ్వమని అడగమంటాడు. పెద్దల కుశల వార్తలను అడుగుతూ ధర్మరాజు

శ్లో॥ సమేవ ధక్త: సగురు: సభర్తా
సవై పితాస చ మాతా  సృహోచ
అగాధ బుద్ధి విదురో దీర్ఘ దర్శీ
సనో మంత్రీ కుశలం తస్య పుచ్ఛే: ఉ 30/31

మహామతిమైన విదురుని క్షేమమడిగి, అతనితో తాము యుద్ధము చేయ తలంచుట లేదనిమో,, ధృతరాష్ట్రునకు తగిన బోధచేయవలసినదనియూ, శాంతి ప్రతిష్టకై ప్రయత్నము చేతుననియు, చెప్పమని, అంటాడు.

శ్లో॥ తద్దైన విదురం బ్రూయాం కురూ నాం మంత్రధారియ్
అ యుద్ధం సేమ్య భాష్యస్యహిత కామో యుదిష్టరే ఉ 31/11

సంజయుడు తిరగి వచ్చి అన్ని సంగతులు ధృతరాష్ట్రునకు వివరంగా చెప్తూ పాండవుల బలవీర్యాదులను కూడా పెర్కోంటాడు. ధృతరాష్ట్రుని లోభము. కపట వ్యవహారములను తిరస్కరిస్తాడు. రాజ్యార్ధము ఇవ్వక పోయిన యుద్ధము తప్పదని ధృతరాష్ట్రుడు గ్రహించినా లోభాన్ని మాత్రం త్యజించలేక పోతాడు. అతడు రాజ్యలోభమున స్వార్థాంధుడు, యుద్ధ భయ శంకితుడై, సంజయుని వాక్యముకలకు అవమానితుడై దుశ్చింతతో నిద్రను కోల్పోతాడు. ఉద్యోగపర్వమున ఈ భాగాన్ని ప్రజాగరపర్వము అంటారు. వ్యాకుల చిత్తుడైన ధృతరాష్ట్రుడు మహా ప్రాజ్ఞుడైన విదురుని పిలిపించి హిత వచనములు విన గోరగా, విదురుడు అతనికి చెప్పిన నీతికై విదురనీతి యని జగత్తు సిద్ధిగాంచింది. నీతి శాస్త్రానికి అపూర్వసంపద, జీవితములో అన్ని అవస్థలలోను పనికి వచ్చేటటువంటిది. తదుపరి నీతి శాస్త్రజ్ఞులు ఇతనికి యెంతయో ఋణపడి ఉన్నారో ఈ గ్రంధాన్ని చదువుతే అర్థమవుతుంది. చాణుక్యనీతి, హితోపదేశము, పంచతంత్రాది గ్రంధములన్నియు విదురుని నీతిలో వక్కాణిస్తున్నాయి. అర్థపూర్వమైన అతని ప్రతి వాక్కు, స్వభావ సిద్ధమైన అతని మితభాషిత్వాన్ని ఋజువు చేస్తాయి. అలంకార వర్జితమైన స్పష్టవచనములు పాఠకుల మనస్సును చూరగొంటాయి.

తల్లి శూద్రురాలగుటచే అతడు యెవరికీ అధ్యాత్మబోధన చేయడు. ధృతరాష్ట్రునితో

శ్లో॥ శూద్ర యోనానహం జాతో నతీహక్యుద్ వక్తుముత్సహే ఉ 44/1

నేను శూద్రజనని గర్భజాతుడను. అందువలన నీతి శాస్త్రమును తప్ప అధ్యాత్మ శాస్త్రమును ఉపదేశము చేయ దలచను అని అంటారు.

అతడు ధృతరాష్ట్రునితో అధ్యాత్మ బోధనలను వినదలచే ప్రాజ్ఞుడైన సనత్కుమార ఋషిని స్వరించమని అంటాడు.

అధ్యాత్మిక జ్ఞాన సంపన్నుడయ్యు, వర్ణాశ్రమ ధర్మముల యందు శ్రద్ధగల వాడగుటచే వాటిని దాటకయుండుట కూడా అతనిపై శ్రద్ధను పెంపుచేయును.

సనత్కమారుడు బ్రహ్మలోక వాసి. తానా సుర్య లోకానికి అతని వలన యెట్లు ఉపదేశము పొందుదునని ధృతరాష్ట్రుడు ప్రశ్నించగా విదురుడు ఋషిని ధ్యానించగానే అతడు అచట ఆవిర్భవిస్తాడు.

సనత్కకుమారుడు యెన్నో అధ్యాత్మక కథలు వినిపించి ధృతరాష్ట్రునకు ఊరట చేకూరుస్తాడు.

మరునాడు సభలో సంజయుడు ముందుగా ధర్మరాజు కుశల ప్రశ్నలు తెలిపి, పాండవులశక్తి సామర్థ్యములు వినిపించి సంధి చేసికొనక పోయిన వారు యుద్ధము చేయక మానరని, దానివలన జరిగే ఘోర పరిణామాలను కూడా తెలియపరుస్తాడు.

విదురుడు విరాటనగరమున అర్జునుని వీరత్వము తెలిపి కుటిలత్వము వీడుమని ధృతరాష్ట్రునకు హితము చెప్తాడు.

అతడు కూడా దుర్యోధనుని యెన్నో విధముల బోధపరుస్తాడు. కాని లాభం మాత్రం శూన్యం.

యుద్ధము చేయక,సూదిమొన మోసినంత జాగా కూడా ఇవ్వనంటాడు దుర్యోధనుడు, అంత విదురుడు, ధృతరాష్ట్రునితో రాజా! నీ కుమారులు పున్నమినాటి చంద్రుని చూస్తున్నామనుకుంటున్నారు. కాని అది తృణాచ్ఛన్న కూపమున వ్రేలాడుచున్నదని మాత్రం తెలిసికొనలేపోతున్నారు. అని అంటారు.

కురుపాండవుల సంధికై వచ్చిన కృష్ణుని ధనముతో అతనిని పాండవులనుంచి వేరుచేయదలంచి పెద్దపెట్టున ఆహ్వానమునకు యేర్పాట్లు చేయుచుండ విదురుడు రాజా! నీవు అర్థలోభము చూసి అతనిని వశపరచుకొనలేవు. అతని ఉద్దేశ్యము సఫలమయ్యేటట్లు ప్రవర్తించిన నిన్ను అతడు మన్నిస్తాడు. ఈ అట్టహాసములవలన యెట్టి లాభము కలుగదు. అని నొక్కి వక్కాణిస్తాడు.స్వార్థత్యాగము అన్న మాట వినగానే తడబడిపోతారు. పాపం ధృతరాష్ట్రుడు విదురుని మాటలను అతడు ఉపేక్షిస్తాడు.

శ్రీకృష్ణుడు, హస్తినానగరమున, కురసభలో కుశల ప్రశ్నానంతరమూ విదురుని ఆతిధ్యాన్ని స్వీకరిస్తాడు. పరమభక్తుడైన విదురుడు భక్తి పూర్వకముగా కృష్ణునితో ఇలా అంటాడు.

శ్లో॥ యామె ప్రీతి: పుష్కరక్ష తద్దర్శన సముద్ధవా
సా కిమభ్యాయ తె తుభ్యమంతరాత్మాసి దేహినాకు ఉ 89/24

ఓపద్మపలాశలోచనా! నీ దర్శన భాగ్యము పొందిన ఆనందమును యే విధముగా వర్ణించగలను. దేహిగణముల అంత రాత్మలైన నీకు తెలియనిదేమున్నది.
కుంతీదేవి కూడా కృష్ణుని వద్ద విదురుని యెంతగానో పొగుడుతుంది.

శ్లో॥ తస్యాం శంసది సర్వేషాం క్షత్తారం పూజయా మ్య హమ్
వృత్తేనహి భవత్యార్యోన ధవేన నవిద్యయా॥

తస్య కృష్ణ మహాబుద్ధి గంభీరస్య మహాత్మన:
క్షత్తూ :శీల మలంకారో లోకాన్ విష్టభ్య తిష్ఠతి ॥ ఉ 90/53,54.

ఆ ద్యుత క్రీడాసభలో ఉన్న వ్యక్తులందరిలోను నేను విదురునే ప్రశంసిచెదను. ధనము విద్యల వల్ల ఆర్యత్వము లబింపదు. మనిషి ప్రవర్తన వల్లనే అది లభిస్తుంది. గంభీరుడు మహాబుద్ధియైన అతని చరిత్ర అలంకార ప్రాయము. మూడు లోకములలోను పూజింప తగినది.

విదురుడు బహు విధములైన బక్ష్యభోజ్యముతో కృష్ణుని తృప్తిపరచుట అతడు సమృద్ధి కలిగినవాడని తెలియజేస్తుంది.

రాత్రి భోజనాదులు పూర్తియై విశ్రమించియుండ విదురుడు కృష్ణా నీవు సంధి నిమిత్తమై హస్తినానగరమునకు వచ్చుట తెలివైన పనికాదు. దుర్యోధనుడు పాపాత్ముడు, లోభి ఇతడు పాండవులకు రాజ్యము పంచిఇవ్వడు. నీ చేష్టలు వ్యర్థమవుతాయి. నీ హితవచనములు వినకపోవుటయే కాక అవమానించవచ్చు కూడా. కురుసభ దుశ్చరిత్రులతో నిండియున్నది. వారిమధ్య నీవు ప్రవేశించుట తగదని నేను అనుకొనుచున్నాను. నీ పౌరుషము ప్రభావము, ప్రజ్ఞ తెలిసినవాడను. హితుడను కావుననే నీతో ఈ సంగతులన్నియూ చెప్పుచున్నాను. అనగా కృష్టుడు, విదురా! ప్రాజ్ఞుడైన వ్యక్తి చెప్పవలసిన విధముగాను, పుత్రుని హితార్థము తల్లి తండ్రులు చెప్పు విధముగాను పలికితివి. నేడు నేను కురుపాండవుల సంధికి రాకపోయిన లోకులు నన్ను నిందింతురు. అందువలననే నేను వచ్చితిని. అధములైన కౌరవులు నన్నేమియూ చేయలేరు. నీవు వ్యాకులపడుకుము. అని ధైర్యము చెప్తాడు. ఇట్టి వాక్యములతో వారు రాత్రి గడిపేరు.

మరునాడు కృష్ణుడు మంగళవాద్యములతో మేల్కోని, దుర్యోధనుడు శకుని సభకు తోడ్కొని పోవుటకు రాగా, ప్రాత: కృత్యములు తీర్చుకొని, వృష్టివంశపు వీరులు రక్షింపుచుండచారవుపరివృత్తుడై విదురునితో రథము నెక్కి బయలు దేరుతాడు. మహాసమాలోహాముతో రథము సభాద్వారమును శిరసాత్యకి కీలందుకొని కృష్ణుడు రథము దిగి విదురునితో సభప్రవేశిస్తాడు.

శ్లో॥ పాణౌ గృహీత్వా విదురం సత్యకించ మహాశ: ఉ॥ 94/33

ఆ సభలో సర్వతో భద్ర యను స్వర్ణనిర్మిత సింహాసనమును కృష్ణునకు సిద్ధపరుస్తారు. కృష్ణుని సమీపమున మణి పీఠముపై శుక్ల వర్ణచర్మాసనముపై విదురుడు కూర్చుంటాడు.

కృష్ణుడు, ధృతరాష్ట్రుని సంభోదించి, జలదగంభీర స్వరమున రాజ్యమును పంచి ఇవ్వమని, లేనిచో యుద్ధము తప్పదని చెప్పుచూ పాండవుల ప్రతాపము వర్ణించి, యుద్ధ పరిణామము వివరించగా భీష్మ విదురాదులతని మాటలను సమర్థిస్తారు. ధృతరాష్ట్రుడు కుమారుని రణ విరతుని చేయ ప్రయత్నించి విఫలడవుతాడు. దుర్యోధనుడు ధృడసంకల్పుడై వారి మాటను తిరస్కరించి "సూచాగ్రమేదిని" నిచ్చుటకు కూడా తిరస్కరిస్తాడు.

అంత విదురుడాతనితో దుర్యోధనా! నేను నీ గురించి విచారించుటలేదు. వృద్ధులైన నీ తల్లి తండ్రులు, పుత్రులు, పౌత్రులు, బంధవులు పొందే కష్టానికే దు:ఖించుచున్నాను. అని తిరస్కార పూర్వకముగా అంటాడు.

తరువాత కృష్ణుడు, పాండవుల యెడల దుర్యోధనాదులు ఒనర్చిన దుష్ట కార్యములను వివరింపగా, దుర్యోధనుడు కోపముతో తన అనగతులు వెంటరాగా సభవీడిపోతారు.

దుర్యోధనుని అశిష్ట వ్యవహారమునకు కృష్ణుడు కోపించి, దుర్యోధనుని రాజ్యచ్యుతుని చేయమని ధృతరాష్ట్రుని తో అంటాడు. ఉపాయము కానక ధృతరాష్ట్రుడు విదురుని పంపి గాంధారిని సభకు పిలవనంపతాడు. ఆమె ముందుగా భర్త అధర్మాచరణకు కోపపడి, కుమారుని పిలచి సంధికి ఒప్పుకొనమని నచ్చచెప్పడానికి ప్రయత్నించి, విఫలురాలవుతుంది.

దుర్యోధనుడు మరల సభను వీడి, శకుని, కర్ణుడు, దుశ్శాసనులతో, కృష్ణుని బంధింప, ప్రయత్నములు చేయుచుండ, వారిచెడుతలంపు గ్రహించిన సాత్యకి యాదవ వీరులను అప్రమత్తులై ఉండడని హెచ్చరిస్తాడు. ఈ దుస్సాహసిక చర్యను. తెలుసుకొనిన విదురుడు ధృతరాష్ట్రుని తో, కుమారులను హెచ్చరించమని లేకపోయిన వారు అమాత్యసహితముగా మంటలో పడిన శలభములవలె మాడి చత్తురని అంటాడు.

శ్లో॥ఇనుం పురుష శార్దూల మప్రధృష్యం దురాసదమ్
అసాధ్యనభ విష్యంతి పతంగా ఇవపానకమ్ ఉ 130/ 20

విదురుని వాక్యానంతరము, కృష్ణుడు దుర్యోధనునితో మూఢుడా ఒంటిరిగా ఉన్నానిని నన్ను బంధించు నీ కోర్కె తీరునది కాదు. అని భయంకరముగా గర్జించుచూ తనవిశ్వరూపము చూప, సభలోనున్న రాజులందరూ భయముతో కన్నులు మూసుకొనిరి. కృష్ణుని విశ్వరూపమును, భీష్మ,ద్రోణ, మునులు ఆఖరికి ధృతరాష్ట్రుడు కూడా తాత్కాలికముగా వాసుదేవుని వలన పొందిన దృష్టితో, చూస్తారు. విశ్వరూపమును

వుపసంహరించుకొని కృష్ణుడు, జరిగిన దంతయు కుంతికి తెలియజేయుటకు విదురుని గృహమునకు వస్తాడు.

కృష్ణుడు ఉపప్లావ్యనగరానికి మరలి, జరిగినదంతయూ చెప్పుచుండగా, ధర్మరాజు, చిన్నాన్నయైనా విదురుడు, పుత్రశోకార్తుడై యేమియన్నాడని ప్రశ్నిస్తాడు. ఈ ప్రశ్న ధర్మరాజునకు విదురునకు పై గల భక్తి శ్రద్ధలను ఋజువు పరుస్తాయి.

కృష్ణుని మాటల బట్టి, గాంధారి. ధృతరాష్ట్రుని, విదురుని ఇద్దరినీ, హస్తనానగర నృపతులుగా తలంచెడిదని తెలుస్తుంది.

విదురుడు అర్ధనీతియందు కూడా కుశలుడని, పాండురాజు సన్యాసియై భార్యలతో అడవులకేగ, ధృతరాష్ట్రుడు రాజౌతాడు. అతనికి మంత్రిగా విదురుడు సహాయపడుతూ, కోశాగార విషయములను, పనివారల మంచి చెడ్డలను చూసేవాడు. నిజం చెప్పాలంటే రాజ్యభారము అతని భుజస్కంధముల మీదే ఉండేది.

దుర్యోధనుని పాపపు పనులను సహించలేక విదురుడు ఒకనాడు పితృతుల్యుడైన భీష్మునితో సభలో ఇలాగంటాడు.

శ్లో॥ కోహం దుర్యోధనో నామ కులేహమ్మిన్ కులపాంసన:
యశ్య లోభాభి భూతస్య మతిం సమనవర్తసే ॥ ఉ॥ 148/19

కులమునకు కళంకముతెచ్చె దుర్యోధనుడు ఇష్టానుసారము ప్రవర్తించుటకెవ్వడు? (నశించ బోవుచున్న ఈ కులమును నీవె రక్షించి పెంపు చేసితివి) లోభియైన ఈ దురాత్ముని మాటలను నీవెందులకు అనుసరించుచుంటివి.

విదురుడు, భీష్ముని స్నేహముతోను, లాలానతోను పెద్దవాడయ్యేడు. అతనిని తండ్రివలనే ప్రేమించేవాడు. సభలో అతని అధీనుడై అనుగామిగా ఉండేవాడు. అందువలనే దుర్యోధనుని రాజ్య లోభమును చూచి క్షోభతో, భీష్ముని ఉద్దేశించి

శ్లో॥ మాచైన ధృతరాష్ట్రాంచ పూర్వమేవ మహాత్యతే
చిత్రకార ఇవాలేఖ్యం కృత్య స్థాపిత వాససి ॥ ఉ 148/22

నేను, ధృతరాష్ట్రుడు నీవు గీచిన బొమ్మలవలె, నీ మాటను దాటువారము కాము. అటువంటి సామర్థ్యమే మాకు లేదు.

శ్లో॥ అద తే హ్యా మతిర్నష్టా వినాశే ప్రత్యుపస్థితే
వనం గచ్ఛ సాద్వం ధృతరాష్ట్రేన చైనన ॥ ఉ 148/ 22

భరతవంశము నశించుకాలము దాపరించినట్టుగా ఉన్నది. నీకు బుద్ధిలోపమే కలిగిన, పద, నీవునేను, ధృతరాష్ట్రుడు  అడవులకు పోదాం. అదే అన్ని విధముల శ్రేయస్కరమనిపించుచున్నది.

పై వచనము భరత వంశముపై అతని ప్రగాఢప్రేమ, భీష్మునియందలి యభిమానము మనకు స్పష్టమగుతాయి.

రాయభారము విఫలముకాగా కృష్ణుడు ఉపప్లావ్యమునుక తిరిగి వస్తాడు. కుశాగ్ర బుద్ధియైన ఆతడు ప్రసంగనమున ధర్మరాజుతో

నచ భీష్మో నచద్రోణో తత్రాహతుర్య చ:
సర్వేత మనువర్తంతె ఖత్తె విదుర ముచ్యతే ॥ ఉ 153/ 11

భీష్మ, ద్రోణులెవ్వరూ సభలో మాట్లాడినది, ఉచిత రీతిని అన్నట్లుగా నాకు తోచలేదు . విదురుడు తప్పమిగిలిన వారందరూ దుర్యోధనుని వాక్యానుసారము నడుచువారే.

ఇది విదురుని న్యాయపరాయణత తెలియజేస్తుంది. అతడు అన్యాయముగా ప్రవర్తింపడు. ఇతరుల అన్యాయాచరణను సమర్థించడు. భట్రాజులవలె పొగడుట అతనికి చేతగానిపని కురుక్షేత్రమహా యుద్ధమున అతడు యెవ్వరి పక్షమునను చేరలేదు. నిర్లిప్తుడై అన్నీ విన్నాడు. భీష్మ, ద్రోణ, కర్ణ, శల్య, సౌప్తిక పర్వములలో మనము విదురుని మాటలను అందులకే వినము.

యుద్ధం పూర్తి అయ్యింది. నూర్గురు కుమారులు కోల్పోయి గోకతురుడై యున్న ధృతరాష్ట్రుని అతడు యెన్నో విధములగా ఓదారుస్తాడు. యోగివలె, గీతా ఉపదేశము వలె, ఒక అనిత్యమైన సంసారమును వర్ణిస్తూ, మరియొకప్పుడు అనుల్లంఘనీయమైన విధిని పెర్కొనుచూ శాంతిని చేకూర్చ ప్రయత్నిస్తాడు. తన మాటలను  వెన్న తినిపించినట్లుగా అంటడే కాని, ధృతరాష్ట్రుని యెడల  యెట్టి కఠినమైన మాటలను అనడు. దేవదుర్లభమైన ఇట్టి చరిత్ర కలవాడు గావుననే అందరూ అతని యెడల శ్రద్ధాభక్తులు కలిగి యుండేవారు. ధృతరాష్ట్రుని అనుమతితో, అతడు గాంధారి మరియు కౌరవస్త్రీలను వెంటనిడుకొని కురక్షేత్రమహస్మసానానికి వస్తాడు. ఆ భయానక దృశ్యమును చూచి అతని హృదయము విషాదముతో తల్లిడిల్లినా, బహిర్గతము కానివ్వడు.

పుత్రశోకమును ధృతరాష్ట్రుడు నేలమీదపడి బిగ్గరగా రోదిస్తూ ఉంటాడు. ఈ సంఘటన స్త్రీపర్వంలో ద్వితీయాధ్యాయమున వర్ణించబడినది. విదురుడు ఆ సమయము అమృతో ప సమానమైన మాటలతో ధృతరాష్ట్రుని ఓదారుస్తాడు. ఆ వాక్యామృతములు చిరకాలము శోకాతురువైన మానవాళికి శాంతిని చేకూరుస్తూ ఉంటాయి. అందులోని కొన్ని వాక్యములను క్రింద ఉదహరించడమైనది.

శ్లో॥ ఉత్తి ష్టరాజన్ కింశెషెధారయాత్మానమాత్మనా
వేషనై సర్వ సత్యానామ్ లోకేశ్వర పరాగతి:
సర్వేక్షయాంతా నిచయా: పననాస్థా: సముద్ర్భయా:
సంయోగా విప్రయోగాంతా మనణాతంచ జీవితమ్
అదర్శనాదా పతితా: త్వం తత్రకా పరిదేవనా
క్షత్రియాంతె మహాత్మాన: శూరా: సమితి శోభ నా:
అశిషం పరమం ప్రాప్తా ననోచ్యా సర్వయేనహి॥
మాతాపితృ సహప్రాణి పుత్రదార శతానిచ
సంసారేషను భూతాని కస్యతే కశ్యనా నయమ్
భేషజ్యమేత ధు: ఖస్య యతే తన్నాను వింతయేల్
చింత్యమానం హిన వ్యేతి భూయశ్చాపి ప్రభంతతె॥

రాజా !నీవిట్లు ధైర్యమును కోల్పోయి నేలపై కూర్చుంటివేల? లెమ్ము, ధైర్యము వహింపుము. మహారాజా మృత్యువే ప్రాణుల ఆఖరి పరిణతి. క్షీణించుటయే సహజము పతనమే ఉద్ధానమునకు పరిసమాప్తి. వియోగమునకు నాంది కలియిక అని తెలుసుకొనుము. జననమొందిన ప్రతిప్రాణి మృత్యువుతో చరిత్రమను ముగించును. నావారనుకొను చున్నవారిని జననమునకు ముందు నీవు చూడలేదు. అటులనే మృత్యువు అనంతరము వారిని చూడలేక పోవుట కూడా సహజమేకదా? ఇంతకు క్రితమువారు నీకేమియు కారు. ఇపుడు కూడా నీవు వారికేమియు కావు. దానికి విచారించనేల? ఆ మహాత్ములు వీరులైన ...యుద్ధమందు వీరమరణము పొందుతు వారికి ఆశీర్వాదము వంటిది. వారి మృతికి విచారించుట ఉచితము కాదు. జన్మజన్మాంతరములలో వేలకొలది తండ్రులు, తల్లులు, భార్యలు, పుత్రులు, కుమార్తెలతో సంబంధము కలుగుచున్నది. వారితో మనకు గాని మనతో వారికి గాని స్థిరమైన సంబంధ మెక్కడ? ధు:ఖకారణమును తలంచక పోవుటయే దు:ఖనివారణకు ఉపాయము. విచారించుచూ ఉన్న ధు:ఖము వృద్ధి పొందునే కాని తరుగదు.

విదురుని వాక్యామృతములతో ధృతరాష్ట్రుడు ఊరట చెందుతాడు. ధృతరాష్ట్రుని పలు విధములైన ప్రశ్నలకు విదురుడు ఉచితమైన ఉపదేశములను చేసి అతనికి శాంతి చేకూరుస్తాడు.

సంధికి ఇచ్చగింపని దుర్యోధనునితో విదురుడు తీవ్రముగాను, నర్మగర్భితముగాను పలికి భవిష్యత్వాణిని యెందరో వీరులు తమ మృత్యసమయములో జ్ఞప్తికి తెచ్చుకుంటారు.

ఉలూకుని మృతితో శకుని అతని మాటలను తలపోస్తాడు. ద్వైపాయవ్రాదమున భీతుడై ఆశ్రమము చేసుకొని యున్న దుర్యోధనుడు

శ్లో॥ సస్మార వచనం క్షత్తు ధర్మశీలస్య ధీమత: శల్య 29/26

ధర్మశీలుడు, ధీమంతుడు యైన విదురని హితవచనములు స్మరణకు తెచ్చుకుంటారు.

శోకసంతపుడైన ధృతరాష్ట్రుడు – నేను దుర్మతిని. నాడు మహత్ముడైన విదురుని మాటలను వినక నేడు శోకాగ్నిలో దగ్ధమగు చున్నాను. పాపాత్ముడైన దుర్యోధనుని పరిత్యజించుమని అతడు యెన్నో విధములుగా చెప్పినాడు. జూదమానవుని పరిపరి విధముల హితము పల్కిన ఆతని మాటలను వినక దుర్మతియైన దుర్యోధనుని అనుసరించి నేడు దాని ఫలితము అనుభవించుచున్నాను. అని అంటాడు.

విదురుని మృదువచనములు సాటిలేనివి. కురక్షేత్రయుద్ధానంతరము విదురుని సహాయముతోనే ధృతరాష్ట్రుడు, పాండవుల రాజ్యమందు హస్తినాపురమున నివసించగలుగుతాడు.

కోల్పోయిన రాజ్యము తిరిగి పొందిన ధర్మరాజు సింహాసనమును అదిరోహించిన పిమ్మట, విదురుని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు. విదురుని, ధనవిషయమైన విషయములను చూచుటకు, ఇంద్రప్రస్థమున జరిగిన రాజసూయ యజ్ఞసమయమున నియమించుటకు మనము సభాపర్వమున చూస్తాము.

హస్తినానగరమున, ధర్మరాజు రాజ్యం చేస్తూ పదిహేను సంవత్సరములు గడచిపోయినవి. ఇతరులు గమనించకుండా ఉన్న సమయములను భీమసేనుడు ధృతరాష్ట్రునివద్ద తాను అతని నూర్గురు కుమారులును యే విధముగా చంపినది వర్ణిస్తూ, కుక్కలాగ పడి ఉన్నావని వెక్కిరిస్తూ, బాణముల వంటి మాటలతో వ్యధను పరుస్తాడు.

ధృతరాష్ట్రుడు తన విచారమును విదురునకు తెలియజేసి అతని సలహాప్రకారము, అందిరివద్ద శలువు తీసుకొని వానప్రస్థమునకు బయలుదేరుతాడు. గాంధారి, కుంతి, విదురుడు సంజయుడు అతనిని అనుసరిస్తారు. వారు కార్తీక పూర్ణిమనాడు ప్రయాణవువుతారు.

భాగీరథిని దాటివారు కురుక్షేత్రమున శతయూవుడను రాజర్షి ఆశ్రమమున నివసించుచుండిరి. వల్కలాజినములు ధరించి విదురడు, ధృతారాష్ట్రాదుల సేవలు చేయుచూ, తపస్సు చేయుచూ కాలము గడపసాగెను. వానితో ఆతని శరీరము క్రమముగా కృశించసాగెను. కొంతకాలము తరువాత పాండవులు పరివారముతో ధృతరాష్ట్రుని ఆశ్రమమునకు వచ్చిరి. అచ్చట విదురుని కానక వారు అతని కుశలమును ప్రశ్నింప దృతరాష్ట్రుడు

శ్లో॥ కుశలీ విదుర: పుత్ర తపోఘోరం సమాశ్రిత:
వాయుభక్షో నిరాహర: కృశోధనుని సంతత:॥ ఆశ్ర 26/17

పుత్రా! విదురుడు క్షేమముగానే ఉన్నాడు. ఆహారమును మాని, వాయువును, మాత్రమే భక్షించుచూ అతడు ఘోరమైన తపస్సు చేయు చుండటవలన కృశించి అస్థిచర్మాన నిష్ఠుడై ఉన్నాడు.
ధర్మరాజు వెదుకుచూ గంభీరమైన అరణ్యమున అతనిని చూస్తాడు. ఆసమయమున విదురుడు.

శ్లో॥ దిగ్వాశా మలదిగ్ధాంధో వనరేలూ సమాక్షిత: ఆశ్ర 26/18

నగ్నముగాను, అడవిలోని ధూళి ధూపముతో నిండిన మలిన దేహమున వుండేను.

అతడు ఒక్కొక్కపుడు కనిపించుచుండెను. మరుక్షణమే మాయమగుచుండెను. మహానుభావా! నేను నీకు అత్యంత ప్రియపాత్రుడను. ధర్మరాజును అని యుదిష్టిరుడు అతనిని చేరసాగెను. వృక్షమూలములను ఆనుకొని యున్న విదురుడు తన దృష్టిని ధర్మరాజుని దృష్టితో చేర్చి యోగబలమున శరీరము వదలి అతనిలో చేరెను. విప్పినకన్నులతో మృతుడైయున్న విదురని చూస్తాడు, పాండవజ్యేష్టుడు శక్తి వృద్ధి పొందినట్లు అనభూతి పొందుతాడు.

ధర్మరాజు, విదురుని శరీరమునకు అగ్నిసంస్కారము చేయబోవగా ఆకాశవాణి

శ్లో॥ భోభో రాజన్న దగ్ధవ్య మెతద్ విదుర సంజ్ఞకమ్
యతిధర్మను నా స్నో హసౌ నైష శోచ్య: పరంతప ఆ గ్ర 26/32, 33

రాజా! విదురుని శరీరమును అగ్నిలో దగ్ధము చేయకుము. విదురుడు యతి ధర్మమును గ్రహించిన వాడు. యతుల శరీరమమును దగ్ధము చేయరాదు. యతీశ్వరుడైన ఆతనికై శోకము పొందుట ఉచితము కాదు. అని పలుకుతుంది.

ఆశ్రమమునకు తిరిగి వచ్చి ధర్మరాజు అందరికి జరిగిన దంతయూ తెలియజేస్తాడు. ఆ సంఘటన విని ధృతరాష్ట్రాధి ప్రముఖులు విస్మితులగుతారు.

మహామతియైన విదురుని ఇట్టి నిర్యాణమును గూడార్థము కలదు. యుధిష్టురుడు ధర్ముని పుత్రుడను ఖ్యాతి కలదు. విదురుడు కూడా ధర్ముని అంశమువలనే జన్మించెను. అందువలననే ధర్మము ధర్మలోనే నీలమైనట్లున్నది.

విదురుని మంచి మాటలు వినక పోవుట వలననే కౌరవులు స్వకృతపాప ఫలమును అనుభవించిరి. ఈతని చరిత్రలో స్వల్పమైనదైనను మచ్చ అన్నదిలేదు. అతడు కలుషరహితుడు. ఈ ధర్మపరాయణుడు శతవర్షములు జీవించెను.

అతని అమృతో సమానమైన వాణి మానవసమాజమునకు అవినశ్వరమైన సంపదయై అలరారు చున్నవి.

## 8. దుర్యోధనుడు (సుయోధనుడు):

ధుర్యోధనుడు కలి అంశతో జన్మించెను మహాభారత కారుడు ముందు గానే దుర్యోధనుని దుర్బుద్ధి, దురాచారుడు, కురుమాంశ కీర్తినాశకుడుని అని వర్ణిస్తాడు. అతని వలననే భారత దేశపు యెన్నో ప్రసిద్ధి చెందిన వంశములు లుప్తమయ్యేయి. అతని మిగిలిన తమ్ములు రాక్షసమున జన్మించేరు. దుర్యోధనుని మరియొక పేరు సుయోధనుడు. దుర్యోధనుడను అప్రియనామము ఉచ్చరించుటకు ఇష్టపడని ధర్మరాజు అతనిని సుయోధనుడని సంభోధించే వాడని ప్రవాదము . కాని మహాభారతమున ఇట్టి ప్రసంగము నెచ్చుటా కానము.

వయస్సులో దుర్యోధనుడు, యుధిష్టిరునికన్నా చిన్నవాడు. భీమునకి సమవయస్కుడు. అతని జన్మవృత్తాంతము విచిత్రము, అద్భుతము. దుర్యోధనాది శతభ్రాతలు తల్లిగర్భము నందు రెండు సంవత్సరములు గడపిన పిమ్మట, మాంసపిండము నుండి నూర్గురూ జన్మించేరు. ఈ వృత్తాంతమును నమ్మశక్యముకానిది.

పుట్టగానే దుర్యోధనుడు గార్ధభము వలె కేక వేసేడు. నక్కలు మొదలైన నీచ జంతువులు వికట నాదములతో దిక్కులు నిండేయి. యెన్నో దుశ్శకునాలు కనిపించేయి.

వాటిని చూచి అచట నున్న బ్రాహ్మణులూ, విదురుడూ, ఈ కుమారుని పరిత్యజించుమని ధృతరాష్ట్రునకు సలహా ఇస్తారు. పుత్రప్రేమ వలన దృతరాష్ట్రుడు అందులకు ఒప్పుకొనడు. ధుర్యోధనుడు క్రమముగా శైశవముగడచి బాల్యమున ప్రవేశిస్తాడు. బాల్యావస్థ నుండే అతి బలశాలియైన భీముడనిన ఈర్ష్యతో క్రీడలన్నిటియందు భీముడు మిన్నగా ఉండుట సహించలేదు. తేజస్వి ఇతరుల తేజస్సును ఓర్చుకొనక పోవుట లోక సహజమే కదా? చిన్నతనము నుంచి ఈర్ష్యచే అతడు కావించిన నీచకార్యములు అన్నియు అతని నీచాశయములకు ప్రమాణములు భీముని చంపుటకై విషము పెట్టించేడు. నిద్రించుచున్న ఆతనిని లతలతో బంధించి గంగలో పార వేయించెను. కాని దైవబలమున భీమునికి యెట్టి అపాయమును కలుగలేదు.

కిశోర, యవ్వనారంభ వస్త అధికసమయము పాండవులను నాశనము చేయ తలంపులు, కార్యములతోనే గడిచి పోయింది. ఇతడుకూడా వేదాది శాస్త్రములను అధ్యయనము చేసేడు.

భీమ, దుర్యోధను లిద్దరూ బలరాముని వద్ద గదావిద్యనేర్చుకున్నారు. దుర్యోధనుడు అచార్య, ద్రోణ కృపుల వద్ద ధనుర్విద్య నేర్చుకున్నాడు. దుర్యోధనుని శరీరబలము భీముని కన్నా తక్కువైనా గదాయుద్ధము యందు ఇతడు యెక్కువ నిపుణత కలిగినవాడు. భీమ దుర్యోధనులు అంతిమగదాయుద్ధమునకు ముందు కృష్ణుడు, ధర్మరాజు ఇలా గంటారు.

శ్లో॥ బలీ భీమ: సమర్ధశ్చ కృతీరాజా సుయేధన:
బాలనాన్‌నా కృతీ వేతి కృతీరాజన్ విశిష్య కి — శల్య 33/8

శ్లో॥ సహిసశ్యామి తులోకే జేహద్య దుర్యోధనం రణే
గదా హస్తే విజేతుం వైశక్త: శ్యాదమరోహసి హి — శల్య 33/11
సత్యం భీమో న నకుల: సహదేవోహత ఫాల్గుణ:
జీతుం న్యాయెన శక్తో వైకృతీ రాజా సుయోధన: — శల్య 33/12.

భీముడు బలము కలిగిన వాడు, సమర్ధుడు, సుయోధనుడు కృతి అనగా కౌశలజ్ఞుడు. బలవంతుడు, కౌలజ్ఞులలో కౌశల్యము కలిగిన వాడే శ్రేష్టుడు. నేడు గదా హస్తుడైన దుర్యోధనుని గెల్వగలిగిన వారెవ్వరూ కనబడుటలేదు. దేవతలైనను అతనిని నేడు గెల్వజాలరు. నీవు, భీముడు, నకులుడు, సహదేవుడు, అర్జునుడు, యెవ్వరూ అతనిని న్యాయ మార్గమున జయించలేరు.

కృష్ణుని ఈ మాటల వలన దుర్యోధనుని అసామాన్యమైన గధాయుద్ధమందలి నేర్పరితనము మనకు తెలుస్తుంది.

కిశోర వయస్కులైన రాజకుమారల యుద్ధ కౌశలము చూడ యేర్పాటుచేయబడిన రంగస్థలమునకు కర్ణుడు కూడా వస్తాడు. అర్జునునితో యుద్ధము చేసి తన నైపుణ్యత చూపటయే అతని కోరిక. రాజకుమారులు, రాజులు రాజపుత్రులకు తప్ప ఇతరులకు యుద్ధము చేయగూడదన్న నియమము విని కర్ణుడు సిగ్గుతో తలవంచుకుంటాడు. వెంటనే దుర్యోధనుడు అతనిని అంగరాజ్యమునకు రాజుగా అభిషిక్తుని చేస్తాడు. ఇటువంటి ముఖ్యవిషయమును విదురుని, తండ్రిని కూడా అడగకుండా, ఆలోచించకుండా చేస్తాడు. ఈ కార్యమందు అతని మొండి పట్టుదలేకాక దూరదృష్టి కూడా విశదమవుతుంది. వీరులను పోల్చుకొని తన వారిని చేసుకోనే నేర్పు అతనికి చిన్నతనమందే ఉంది. కర్ణునితోటి స్నేహము, అతని శక్తి సామర్థ్యములను హెచ్చు అయ్యేయి.

భీముడు పరిహాసముగా కర్ణుని సూతపుత్రుడని పిలువగా దుర్యోధనుడు వెంటనే భీమా నీ పలుకులు ఉచితములు కావు. రాజులకు శ్రేష్టసంపద బలము వీరులయొక్కయు నదియొక్కయు ఉత్పత్తి స్థానములు తెలుసుకొనుట కష్టమని తెలిసి కొమ్ము. నీటి నుంచే అగ్ని జన్నిస్తోంది. దధీచి వెన్నెముకకు వజ్రము నిర్మితమైంది. విశ్వామిత్రాదులు తపస్సుతో బ్రహ్మత్వము పొందేరన్నది. నీకు తెలయని విషయము కాదు. ఆచార్యద్రోణుడు. కలశమునుండి ఉద్భవించెడి శరస్తంభము నుండి కృపాచార్యుడు జన్మించేడు. మీ జన్మవృత్తాంతము కూడా నాకు తెలుసు. సహజకవచ కుండములతో సర్వలక్షణసంపన్నుడు, ఆదిత్యసమానుడు యైన ఈ నరవ్యాఘ్రము యెన్నటికి నీచ కులోత్సన్నుడు కాదు.

తరుణవయుస్కుడైన దుర్యోధనుని ఈ మాటలు అతని వ్యక్తిత్యమును, శాస్త్రజ్ఞానము విశదపరుస్తాయి.

పాండవుల జన్మవృత్తాంతరహస్యము తెలుసుకొనిన దుర్యోధనుడు వారిని కురుశంశీయులుగా యెన్నక, హేయముగా చూసినట్లు అతని మాటలలో లీలగా యెత్తి పొడుపు కనిపిస్తుంది.

కర్ణునితో దుర్యోధనుని మైత్రి పరిణామమే కురక్షేత్ర మహాయుద్ధము. అభిమానధనుడు, పౌరషవంతుడు అయిన దుర్యోధనుని వ్యక్తిత్వములో పాండవ ద్వేషము అనేది ఒక్కటే పెద్ద కళంకము. పాండవులకు యే విధంగా కీడు చేద్దాము. భీముని యే విధంగా చంపుదాము అన్న తలంపుతో నే అతని బుద్ది వక్రించి లక్ష్యాగృహనిర్మాణము

పురోచనుని ప్రేరేపించి దానిని దహనము చేయుటకై మొదలైన కార్యాలు అన్ని చేయింపిస్తాడు.

దుర్యోధనుడు, కళింగరాజు చిత్రంగదుని కుమార్తెను స్యయవర మంటపం నుంచి బలపూర్వముగా యెత్తుకొనివచ్చి వివాహము చేసుకుంటాడు. ఇందు కర్ణుడతనికి సహాయపడతాడు.

ధర్మరాజు తాను చేసిన రాజసూయ యజ్ఞమందు దుర్యోధనుకి రాజులు యిచ్చిన కానుకలు గ్రహించి రక్షింపు కార్యము అప్పగిస్తాడు. దుర్యోధనుడు తన కార్యమును దక్షత నెరవేర్చినా యధిష్టిరుని వైభవము చూచి అసూయత నిద్రాహారములు కోల్పోతాడు. వారకి యే విధముగా కీడు చేద్దామా అని తలస్తూ మామయైన శకునితో ఇలాగంటాడు.

శ్లో॥ వహ్ని మెవ ప్రవేష్యామి ధక్షయిష్యామి నా విషమ్
అసోవాహి ప్రవేష్యామి నహి శష్యామి జీవితమ్ సభా 47/31

నేను అగ్ని లోదూకియో, విషము తినో,నీటిలోపడో శరీరము త్యజిస్తాను. కాని శత్రువుల ఔన్యత్యము చూచుచూ జీవించలేను.

అతని ఈ మాటలు అతని చరిత్రలోని లోనము నిష్పష్టముగా తెల్లపరుస్తాయి. సభాపర్వమున దుర్యోధనుని, మాటలు పరస్త్రీ వాంఛను సృష్టంగా తెలియజేస్తాయి. అతడు తీరైన మాటలు, పలుకులు తెలిసిన వాడు కాదు. ఈ ర్ష్య, మొండితనము అతని యొక్క మంచి గుణాలను కన్పిస్తాయి. అతని వంటి ప్రజారంజకుడు, మంచి అనుయాయులను కూర్చుకొన గలిగినవాడు. అయిన రాజులు చాలతక్కువ. ధృతరాష్ట్రుడు జన్మాంధుడుగుట వలన పాండురాజు అనంతరము దుర్యోధనుడు సింహాసనము అధిష్టించెను.

స్నేహాతురుడైన తండ్రి వివేకాన్ని సన్నోహితిని చేసి కప్పి ఉంచేడు. మధ్య మధ్య తండ్రి లోపలికి కఠోరమైన మాటలు, శిష్టాచార విరుద్ధమైనవి.

ధృతరాష్ట్రుడు ముందుగా మంచి మాటలతో కుమారుని పాండవ విద్వేషము దూరము చేయ ప్రయత్నము చేసేడు.

ఇంద్రప్రస్థమున రాజసూయ యాగమున పాండవుల ఐశ్యర్యము గాంచి, దుర్యోధనుడు. తండ్రితో వారి సంపత్తిని వర్ణించి ఆఖరుగా.

శ్లో॥ యేతు దృష్వా శ్రియం పార్ధే హరిశ్చంద్రోయధా విభో!
కథం ను జీవితుం శ్రేయో మమ సశ్యాసి భారత॥ మొదలైనవి సభా॥53/24,26,

హరిశ్చంద్రునివలె పాండవతనయులు ఐశ్వర్య సంపన్నులై ఉండుట చూచుచూ బ్రతికి లాభమేమి? ధాత అంధుడై ఈ ద్వాపరయుగమున చేయరాని పనులు చేయుచున్నాడు. హీనులు ధనమత్తులగుచుండ, శ్రేష్ఠమైన వ్యక్తులు శ్రీహీనులగుచున్నారు.

కుమారునకు ఊరట కలిగించుచూ ధృతరాష్ట్రుడు, నాయనా! నీవు నా పెద్దకుమారుడవు. పాండవులను చూచి ఈర్ష్యపడవలదు. ధర్మరాజునకు నీవనిన అసూయలేదు. అతడు నీ మిత్రుడు. నీవు అతనితో సమానమైన భోగములను అనుభవించు చున్నావు. ఇతరుల ధనము ఆశించినవాడు అనార్యునిగా యెంచబడతాడు. నీవు మిత్ర ద్రోహివి కాకు అనిన దుర్యోధనుడు కోపముతో తండ్రి అన్న గౌరవము కూడా చూపకుండా ఇలా అంటాడు.

శ్లో॥ యశ్య నాస్తి నిజప్రజ్ఞా కేవలంతు బహుశ్రుత:
నస జానాతి శాస్త్రం దర్వీ సూపరసానిన॥
న సంతీయె ధాత్రరాష్ట్రా జేయం త్యమనూ శానితా!
ప్రతిపన్నాన్ స్వకార్యేషు సన్మోహయసి నో భృశం
శత్రుశ్చైవ హి మిత్రంచ సవెఖ్యం నచ మాతృక
యో నై సంతాపయితి య శ శతృ: ప్రాచ్యతె నృప
నాస్తి వైజ్ఞా జ్ఞాతిత: శతృ: పురుషశ్యు విశాస్పతె
యేన సాధారరీ వృత్తి ; స శతృగ్నేతరో జన:
నప్రాస్య పాండవైశర్యాం శంశయోమే భవిష్యతి!
అవా స్యా నా శ్రియ: తాం హి నిష్యోవా నిహతో యుది॥ సభా! 55 క॥అ॥

మనంతినే పదార్థాలలో గరిటఉన్నా వాటి రుచి దానికి యెలాగ తెలియదో! శాస్త్రజ్ఞుడైనను ప్రజ్ఞావిహీనుడు శాస్త్రముల మర్మము తెలిసికోలేడు. నీవు ఉపదేశము ఇచ్చుచున్న ధాత్రరాష్ట్రులు జీవించు ఉపాయము లేదు. మేము ఉపయుక్తులమైనను నీ చెడ్డపనుల వల్ల పతనోన్ముఖుల మగుచున్నాము. శత్రు మిత్రుల బేధము అత్యంత సూక్ష్మమైనది. నీకు మంచి జరుగ నివ్వనివాడు యెన్నడైననూ వాడు నీ శత్రువే! రాజా! జ్ఞాతుల కన్నా పెద్ద శత్రువులు ఇంకెవ్వరుంటారు? ఇదే వృత్తిలో వున్నవారు శత్రువులగుదురు. ఇతరులు అట్లగు అవకాశము లేదు. పాండవుల ఐశ్వర్యము నా హస్తగతము కావించుకొన లేక పోయిన బ్రతుకుదునన్న ఆశ లేదు. వారి సంపదను బలాత్కారముగా స్వాధీనము చేసుకొనెదను. లేదా, రణ భూమిలో చిర నిద్రపోయెదను.

ఈ మాటలు, దుర్యోధనుని నీచ ప్రవృత్తిని, బుద్ధిని తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా

తండ్రిని గరిటతో పోల్చడం గర్హిత కార్యమని అనడంలో తప్పులేదు.

దుర్యోధునుడు యెవ్వరి హిత బోధనలను వినేవాడు కాదు. భీష్మ, విదుర, ద్రోణాచార్యాది వ్యక్తుల మాటలను కూడా తృణప్రాయంగా త్రోసిపుచ్చేవాడు. ఒకనాడు విదురుడు హితవచనములు విని క్రోదముతో, అనరాని మాటలతో అతనిని అవమానించి, ఒంటి మంట తీర్చుకుంటాడు.

జూదములో ధర్మరాజు ద్రౌపదిని ఒడ్డి ఓడి పోతాడు. మదమత్తుడైన దుర్యోధనుడు, ఆమెను సభకు తీసుకొని రమ్మని విదురుని ముందుగా ఆదేశిస్తాడు. విదురుడు అతనిని ధిక్కరించి కఠినమైన మాటలు పలికిన పిదప ప్రతీకమిని పంపుతాడు. దుర్యోధనుడు ద్రౌపది మాటలు వినిన ప్రతీకామి రెండవ మారు వెళ్లడానికి ఇష్టపడడు. ఆఖరికి తమ్ముడైన దుశ్శాసనుని మీదనే ఈ భారం ఉంచుతాడు. రారాజు, దుశ్శాసనుడు బహునీచముగా ద్రౌపదిని సభాస్థలమునకు ఈడ్చుకొని రాగా, దుర్యోధనుడు ఆనందముతో, నవ్వుతూ ఆమెకు తన యెడమతొడ చూపుచూ, కూర్చొనమని సైగ చేస్తాడు. అతని ఈ ప్రవర్తన రాజోచితమైనదికాదు. అతని ఆచరణకు సభికులు సిగ్గుతో తలవంచు కుంటారు. అనంతరము, భీతి చెందిన ధృతరాష్ట్రుడు, ద్రౌపదికి వరము నిచ్చి పాండవులను ఇంద్రప్రస్థమునకు పంపించి వేసేడు. రెండవ మారు ద్యూతక్రీడకు దుర్యోధనుడు మరల కబురు పంపుతాడు. దుర్బలచిత్తుడు, దుర్బుద్ధి సంపన్నుడైన ధృతరాష్ట్రుడు దీనికి ఆమోదము తెలియచేస్తాడు. రెండవ మారు జూదములో ఓడి పాండవులు సభకు వీడు సమయము, దుర్యోధనుడు భీముని అనుసరిస్తూ అడుగు వేస్తాడు. ఇది బొత్తిగా చంటిపిల్లవాడి ప్రవర్తన లాంటిది. మైత్రియమహర్షి హితోపదేశము చేయుచూ పాండవుల వీర పరాక్రమములు తెలియజేయ చూప దుర్యోధనుడు తోడలు చరుచగా కోపించిన ముని యుద్ధమున భీముడు నీ తొడలను తప్పకుండా భగ్నము చేయునని శపిస్తాడు.

అరణ్యమున ఉన్న పాండవులు దు:ఖము పెంచుటకై దుర్యోధనుడు, అత:పుర స్త్రీలతో కూడా ఘోష యాత్రకు వెళ్తాడు. వాని గర్వానికి తగిన ప్రతిఫలం వెంటనే లభించింది. దుర్యోధనుని అహంకారాన్ని, గంధర్వరాజు చిత్రసేనుడు ఓర్చుకొనలేకపోతాడు. ఇరుపక్షముల వారు యుద్ధమునకు తలపడతారు. సపత్నీకులై కౌరవులు గంధర్వబందీలవుతారు. పారిపోయిన కొలది సైనికుల వల్ల ఈ వార్త తెలుసుకొని కౌరవులను బంధవిముక్తులను చేస్తారు. అభిమానధనుడైన దుర్యోధనుడు పాండవులవల్ల రక్షింప బడ్డాడన్న లజ్జ, ధు:ఖములతో ప్రాణత్యాగము చేయ సంకల్పిస్తాడు.

ముహోర్త కాలము అతని వివేకము, బుద్ధి, తలయెగా, తన నిజస్వరూపాన్ని గుర్తించి కర్ణునితో ఇలా గంటాడు.

శ్లో॥ దుర్వినీతా: శ్రియం ప్రాస్య విద్యామైశ్వర్య మేవచ
తిష్టంతి నచిరం భద్రే యధాహం మదగర్వితా॥ వన 240

దుర్వినీతుడైన వ్యక్తి శ్రీ, విద్య, ఐశర్యములను పొంద యెక్కువకాలము సత్పధమున నడనుజాలడు. మదోన్మత్తుడనైన నేనే దీనికి తార్కాణము.

నీచాశయుడయ్యును అతని అత:కరణము నుండి వివేకము, బుద్ధి, పూర్తిగా శకుని, కర్ణుడు, ధు:శ్శాసనుడు మొదలైన బందుమిత్రుస్వాంతనా వాక్యముల వల్ల ఆత్మహత్య విరమించుకుంటాడు. నగరము తిరిగి ప్రవేశించు సమయమున భీష్ముడు బుద్దులు చెప్తూ, ఘోష యాత్రకు వెడలి పాండవుల శౌర్యము కర్ణాది నీ సహచరుల కాపురుషత్వం తెలుసుకున్నావుకదా? ఇంకా సమయం మించి పోలేదు. వారితో సంధిచేసుకో అని, అంటే దుర్యోదునుడ తృణీకరిస్త అట్టహాసం చేసి, శకునితో ఆ జాగాను వదిలి వెళ్ళిపోతాడు. క్షోభతో నున్న దుర్యోధనుడు ఆనందము కలుగచేయుటకు కర్ణుడు దిగ్విజయయాత్ర చేసి విశేషమైన ధన, కనక, వస్తువాహనములతో హస్తినాపురమునకు తిరిగి వస్తే, ఆడంబరం ప్రకిటించడానికి దుర్యోధనుడు రాజసూయ యాగాన్ని చేయడానికి సిద్దపడతాడు కాని వంశమున రాజసూయ యజ్ఞము చేసిన ధర్మరాజు బ్రతికి ఉండగా ఆ యాగము చేసే హక్కు లేదంటారు. పురోహితులు. అందుకు దుర్యోధనుడు వైష్ణవ యజ్ఞం చేస్తాడు. తన అభ్యుదయాన్ని పాండవులకు తెలియజేయడానికి, దూతని పంపి ఆహ్వానిస్తాడు. దూత పాండవులతో ఇలా గంటాడు.

శ్లో॥ ఆ ముత్రయామి భో రాజా ధాత్రరాష్ట్రో జనేశ్వర:
మనోహాభిలాషితం రాజ్యస్తం క్రతూం ద్రష్టు మరూత : వనం 255/11

ఈ నిష్టురమైన పరిహాసమునకు ధర్మరాజు యెట్టి కటాక్తులను పలుకలేదు కాని భీముడు మాత్రం కోధాన్వితుడవుతాడు.

ఒకప్పుడు దూర్వాస మహర్షి శిష్యులతో హస్తినానగరానికి వస్తాడు. దుర్యోధనుడు మొదలైన కౌరవులు సేవాశుశ్రూలతో అతనిని తృప్తిపరుస్తారు. ప్రసన్నుడైన ముని వరము కోరుకొమ్మనగా, అంతకు క్రితమే కర్ణాదులతో చర్చించి స్థిరపరచిన వరమే కోరుకుంటాడు. సుయోధనుడు దూర్వాసునితో బ్రాహ్మణోత్తమా ! మీరు ఇచ్చుటకు వచ్చి మమ్ము కృతార్థులను చేసినట్లుగా మా వంశస్థుడు, అగ్రజుడు అయిన ధర్మరాజు వద్దకు చని ఆతని ఆతిధ్యము

స్వీకరించుడు. పాండవులు, ద్రౌపదుల ఆహారాంతన శిష్యులతో అతని వద్దకు అతిధిగా జనిన మాకు వరమిచ్చినట్లుగా భావింతుము. అని దూర్వాసుడు అంగీకరించగానే తనకార్యము సఫలత చెందినదని ఆనందిస్తాడు. దుర్యోధనుడు యెటూకాని వేళ వారికి తగిన విధంగా ఆతిధ్యము ద్రౌపది చేయలేదని, తప్పక పాండవులు ముని ఆగ్రహానికి గురియై అధికమైన కష్టములు అనుభవిస్తారని తలుస్తాడు అందుకే ఇలాంటి వరం కోరుకున్నాడు. యే విధంగా పాండవులకు అపకారం చేద్దామా అన్న తలంపుతోనే ఉండే వాడు. యేదో ఒక విధముగా పాండవులకు దు:ఖం కలుగచేయడమన్నదే అతని ఒకే ఒక లక్ష్యం.

సుదీర్ఘమైన పన్నెండు సవత్సరాలు అరణ్యావాసం పూర్తిచేసి పాండవులు మత్స్య దేశపు విరాటరాజువద్ద అజ్ఞాత వాసం చేస్తున్నారు. రాజుగారి బావమరది కీచకుడు భీముని వల్ల వధింపబడ్డాడు. ఆ సమయమున దుర్యోధనుడు భీష్మాది యోధులతో విరాటరాజు గోవులను హరించుటకు వస్తాడు.

దుర్యోధనుని రథము హేమమయమై మణి మాణిక్యఖచితమై యుండెను. రథము జండాలో యేనుగు గుర్తు కలదు. పేడివాని వేషమున ఉన్న అర్జునుని తో జరిగిన యుద్ధములో అతడు శోచనీయమైన పరాజయము పొందుతాడు. యుద్ధరంగంనుంచి పారిపోయి ఆత్మరక్షణ చేసుకోవలసివస్తుంది.

శ్రీ కృష్ణుని కుమారుడైన సాంబునితో, దుర్యోధనుని కుమార్తె లక్షణ వివాహమైనందున, కృష్ణుడు, ధుర్యోధనుడు వియ్యంకులు, పాండవులు, కౌరవులు యుద్ధ సన్నాహములు చేయసాగిరి ఒకనాడు దుర్యోధనుడు ద్వారకానగరమున కృష్ణుని వద్దకు వస్తాడు. కృష్ణుని వలన నారాయణీ సైన్యము పొంది అనందిస్తాడు. అర్జునుడు ముందుగానే కృష్ణుని తన రథసారధిగా కోరుకున్నాడు. అతడు కృష్ణుని సేనను కోరలేదు. దుర్యోధనుడు కృష్ణార్జునుల దూరదృష్టిని పోల్చుకొ లేక పోయెడు. అందువలన వారి వలె తీక్ష్ణ బుద్ధి సంపన్నుడు కాదని తెలుస్తుంది.

కూటనీతిలో దుర్యోధనుడు కూడా అభిజ్ఞుడని శల్యుని తన పక్షం తిప్పుకొనడంలో కనిపిస్తుంది. నకుల సహదేవులు మద్రదేశపు రాజైన శల్యునకు మేనల్లుళ్లు. శల్యుడు పాండవులకు సహాయపడుటకు పెద్ద సైన్యముతో బయలు దేరేడు. ఈ సంగతి తెలుసు కొన్న దుర్యోధనుడు అతని సైన్యానికి చేకూర్చిన సదుపాయములకు సరళ స్వభావుడైన శల్యుడు, ఆత్మీయతకన్నా, కృతజ్ఞకు యెక్కువ స్థానమిచ్చి దుర్యోదనుని పక్షం చేరిపోయేడు.

ధర్మరాజు యొక్క త్యాగము, మహోనత్వములను దుర్యోధనుడు దుర్బలత్వముగా పరిగణిస్తాడు. ఈ విషయము కూడా అతని చరిత్రలో దూరదృష్టి లోపాన్ని సూచిస్తుంది. యుదిష్టిరుడు తమకు ఐదు గ్రామములు చాలునని తెలియజేయగా, దుర్యోధనుడు తండ్రితో ఇలా గంటాడు.

శ్లో॥ యధిష్టర: పురం హిత్వా పంచగ్రామన్ స యాచతి!
భీతోహి మానుకాత్ సైన్యాత్ ప్రభావచ్చైవ మే విభో ॥ ఉ ॥ 55/ 30

యుధిష్టిరుడు ఇంద్రప్రస్థము కాక ఐదు గ్రామములు మాత్రమే యాచించుచున్నాడు. నాయొక్కయూ, నాసైన్యము యొక్యయూ ప్రభావమునకు భయపడియే అతడిట్లు చేయుచున్నాడు.

అదీకాక అహంకారియైన రారాజు తన బల వీర్యములను తండ్రివద్ద వర్ణించియూ తండ్రికి ధైర్యము చేకూర్చ లేక పోతాడు.

దుర్యోధనుడు మితిమీరిన ఆత్మవిశ్వాసమతో తాను మంచిదను కున్న విషయాన్ని యెంత మాత్రం వదిలేవాడు కాదు. తాము సర్వనాశనము చెందిన పరిస్థితులలో కూడా పట్టుదల సడలించే వాడు కాదు. శ్రీకృష్ణునితో భీముడు, దుర్యోధనుని విషయమై ఇలాగంటాడు.

శ్లో॥ ప్రామితాపి నభజ్యేతా నైన జహ్యాత్ స్వకం దుతమ్ ॥ ఉ॥ 74/5

దుర్యోధనుడు ప్రాణాలైన వదులుటకు సిద్దపడతాడు కాని పరాభవాన్ని వప్పుకోడు, స్వమతాన్ని పరిత్యజించదు.

ఇటువంటి పట్టుదల వల్ల సాధారణముగా మంచి జరగదు కాని తేజోవంతమైన వ్యక్తులలో ఈ గుణము అధికంగా కనిపిస్తుంది.

పాండవుల దెసనుండి కృష్ణుడు రాయభారానికి రాగా అతనిని బంధించడానికి ప్రయత్నం చేస్తాడు. దుర్యోధనుడు ఆ దినములలో కృష్ణుని వంటి శౌర్య వీర్యములు కలవారు వేరొకరు లేరని తెలిసినప్పటికి ఈ పని చేయ సంకల్పించుట దుస్సాహము తప్ప వేరొకటి కాదు.

శ్రీ కృష్ణుడు స్పష్టముగా దుర్యోధనునితో అతని చరిత్రలోని ముఖ్యమైన లోపాన్ని యెత్తి చూపిస్తాడు.

శ్లో॥ అకస్మత్ ద్వేష్టి వై రాజన్ జన్మ ప్రభుతి పాండవాన్ ఉ॥ 91/26

రాజా ! పుట్టిన దగ్గరనుంచి అకారణంగా పాండవుల యెడ ద్వేషము పెంపొదించుకొని యున్నావు

మహామతియైన విదురుడు మిత భాషి, సత్యవాది. అతడు కృష్ణునితో దుర్యోధనుని చరిత్రవిషయమై తెలిపిన మాటలు అత్యుక్తులని మనం యెంత మాత్రం అనుకోలేము. విదురుడు ఇలాగంటాడు. కేశవా నీవు పాండవుల దూతగా వచ్చి మంచిపని చేయ లేదు. దుర్యోధనుడు నీ మాటలు వింటాడా?

ఆతడు ధర్మార్థచ్యుతుడు, మందమతి, గర్విష్టి, పరులు సన్మానితులగుట ఓర్చుకోలేడు. తన ఉన్నతిని మాత్రమే కోరుకుంటాడు. వృద్ధులయెడ గౌరవము చూపడు. ధర్మశాస్త్ర విద్వేషి మూఢుడు. దురాత్ముడు. కామాంధుడు మిత్రద్రోహి, అకృతజ్ఞుడు మిథ్యాప్రియుండు అతని చరిత్రలో దోషముల అంతము లేదు. ఇటువంటి పాపాత్ముడు నీ శ్రేయో వచనములు వినునా? అని అంటాడు.

విదురుని మాటలే నిజమని తేలేయి. యుక్తిపూర్ణమై కృష్ణుని వచనములకు తగిన ప్రత్యుతతమీయక అహంకార పూరితముగా జవాబు ఇస్తాడు. ఆఖరుగా

శ్లో॥ యావద్ధి తీష్ణయా సూచా విద్యేదగ్రేణ కేశవా!
తానదప్యపరి త్యా జ్యాంభూ మెర్ల: పాండనాన్ ప్రతి : ఉ॥ 127/25

"కేశవా! వాడియైన సూదిమొన మోప గలిగిన భూమిని కూడా పాండవులకు ఇచ్చుటకు సిద్ధముగా లేము"

ఈ మాటలలో లోభము, దంభమే కాక పౌరుషపూర్యమైన ఆస్థాలనము కూడా ధ్వనిస్తున్నది. దుర్యోధనుడు అభిమానధనుడని, ఉగ్రపౌరుషము, వ్యక్తిత్వము కలవాడని అతని పరమశత్రువైన భీముడు కూడా అంగీకరించేడు.

దుర్యోధనుని సమాజిక నిష్టాచారతా అభావము కూడా పలుస్థానముల స్పష్టముగా తెలుస్తుంది. భీష్మ,ద్రోణ విదుర, ధృతరాష్ర, కృష్ణాదుల మాటలు గ్రాహ్యారము చేయక స్నేహితులతో సభని వీడి వెడలి పోతాడు. తరువాత ముందు చూపుగల గాంధారి పాండవులతో సంధిచేసుకొనమని చెప్పిన హితవచనముల యెడ కూడా ధ్యానముంచుట మరల క్రిందటి మాటులాగే సభను వదలి వెళ్లిపోతాడు.

విఫల మనోరథుడై కృష్ణుడు తిరిగి వెళ్లి పోయిన తరువాత దుర్యోధనుడు, శకుని కుమారుడైన ఉలూకుని పాండవుల వద్దకు పంపుతాడు. ఉలూకుడు కౌరవుల మాటగా కటూక్తులాడి పాండవులను, కృష్ణుని ఉత్తేజితులను చేస్తాడు. పాండవులను అగౌరవ

పరచడమే ఉద్దేశ్యముగా, శిష్య వ్యవహార శూన్యతను తెలియజేస్తాయి ఈ మాటలు.

దుర్యోధనుని కోరిక ప్రకారము కురక్షేత్ర యుద్ధము ఆరంభమైనది. ప్రతి దినము యుద్ధరంగమునకు వెడులుటకు ముందు దుర్యోధనుడు తల్లి పాదములకు నమస్కరించి, విజయడవు కమ్మని ఆశీర్వదించ మనేవాడు. కాని గాంధారి అట్ల ఆశీర్వదించెది కాదు. ప్రతి దినము యధోధర్మస్తతో జయ అని అనేది (శల్య 63/30, స్త్రీ 14/8, 17/5,6) యెనిమిది దినములలో పాండవులకన్న కౌరవులకే యెక్కువ హాని జరిగింది. శంయమము లేని దుర్యోధనుడు, భీష్మ, ద్రోణులు, పాండవులపై అభిమానముతో పూర్తి మనస్సుతో యుద్ధము చేయుట లేదని భావించి, గర్వితుడైన కర్ణుని సలహాప్రకారము, తాతయైన భీష్మునివద్దకు చని ఇలా గంటాడు.

రాజా ! పాండవులపై ప్రేమతోనో, నాపై ద్వేషముతోనో, లేక మందభాగ్యము వలననో మీరు పాండవులపై దయ చూపుచున్న, ప్రబల పరాక్రమశాలియైన కర్ణుడు యుద్ధము చేయుటకు అనుజ్ఞ నిండు. వృకోదరుని సహితముగా కుంతీపుత్రులను నాశనము చేయును.

దుర్యోధనుని ఈ మాటలు ములుకుల వలె నాట భీష్ముడు తనని అవమానించనట్లుగా భావిస్తాడు. ఇటువంటి మాటలతో తాతను ఉత్తేజితుని చేసినా అతని ధృష్టిత్వానికి ఇవి పరిచయాలు.

యెల్ల సమయముల తెలివైన వాని వలె ప్రవర్తించక పోయినా, కూటనీతిలో మాత్రం ప్రావీణ్యం చూపిస్తూ ఉంటాడు. ఆచార్యునితో ధర్మరాజును బంధించి ఇవ్వమంటాడు. ఆచార్యుని మరల జూదమాడి, బహువత్సరములు అరణ్యములకు పాండవులను పంప వచ్చునని అతని ఊహ, ధర్మరాజునకు అర్జునుని అండలేకుండా చేసిన తప్పక ఆ పని చేస్తానంటాడు. ద్రోణుడు. ద్రోణుని ప్రతిజ్ఞలోని షరతుని తల పోయడు. మందమతియైన దుర్యోధనుడు. ద్రోణుని ప్రతిజ్ఞను ధృడపరచుటకై సైన్యములో ఈ మాట ప్రచారం చేస్తాడు. ఆ ప్రచార కర్త తెలుసుకొని అర్జునుడు ధర్మరాజునకు రక్షకుడిగా ఉంటాడు. అతడి ప్రచారకార్యం అతనికే కీడు చేసింది. అతడిఉపాయం వ్యర్థమైంది.

దుర్యోధనుడు వీరుడు అన్న విషయంలో యెటువంటి సందేహం లేదు. కాని అర్జునుని గాండీవము నుండి వెలువడిన బాణమును ఓర్చుకొని యెక్కువ సమయం ఉండేశక్తి అతనికి లేదు.

అభిమానంతో యెవ్వరినీ లక్ష్యపెట్టని దుర్యోధనుడు జయద్రధ వధ సమయమున

అర్జునుని ప్రరాక్రమముగావించి విస్మితుడవుతాడు. ద్రోణ,కర్ణ, కృష్ణ, అశ్వత్థామాది వీరులెవ్వరూ అర్జునునికి సరిరారు అని అనక తప్పదు. యే వీరుని భుజబలముచూసుకొని నాడు కృష్ణునితో సంధికి ఒప్పుకోనని అన్నాడో, ఆ కర్ణుడు కూడా అర్జునుని సమకక్షి కాడని ఒప్పుకుంటాడు.

దుర్యోధనుని ఈ అనుతాపము అతని యెడల జాలి కలుగడమే కాకుండా, యెందులకు ఇతడు ఈ సత్యాన్ని సమయముండగా గుర్తించలేకపోయెడని అని పిస్తుంది. ఆ అనుశోచనలో కూడా దుర్యోధనుడు ద్రోణాచార్యుని యెత్తి పొడవడం మానడు.

శ్లో॥ భవానపేక్షాం కూరు తే శిష్యాత్యానుర్జునస్యహి (దో 148/31.

అర్జునుడు మీ శిష్యుడు. అందువలననే మీరు సర్వశక్తిని ప్రయోగించి యుద్ధము చేయుట లేదు.

తన అసహయతను కప్పి పుచ్చుకోడాని ఇతరులను నింధించడం అతని సహజ గుణంగా కనిపిస్తుంది.

ద్రోణాచార్యులు పాండవుల పై పక్షపాతము చూపుచున్నాడని దుర్యోధనుడు నమ్ముతాడు. ఈ విషయమై భీష్ముని కూడా అనుమానిస్తాడు. తన చేతకాని తనాన్ని గుర్తించ ఇతరులను నిందంచడం దుర్బల లక్షణం. దుర్యోధనునిలో ఈ లక్షణము పదేపదే కనిపిస్తుంది. అతని మాటలు సంయము హీనముగాను. గౌరవలోపుముగాను వుంటాయి. ఒకనాడు దుర్యోధనుడు ఓర్పుకోల్పోయి అర్జునునితో తలపడ పోగా, అశ్వత్థామ అతనిని వెళ్ళకుండా వారించగా, దుర్యోధనుడు అతనితో “ద్విజోత్తమా! నీవుకూడా నీతండ్రి గారి వలె పాండవ పక్షపాతము చూపుచున్నావు. నా దుర్భాగ్యము వలననో, ధర్మరాజుపై ప్రేమవలననో, ద్రౌపదికి మేలు చేకూర్చుటకో మీరు యుద్ధము చేయుటలో శిధిలత చూపుచున్నారు. అదే నాకు అర్థమగుట లేదు”. అనిఅంటాడు. ఆఖరిగా అన్న మాటలు నిర్ధారణ లేని వంశీయ వాక్యములని తెలియజేస్తున్నాయి. అశ్వత్థామ, భీష్మ, ద్రోణుల వల్ల బాధ పడి ఊరుకోలేదు. కఠినమైన మాటలతోనే ప్రత్యుత్త రమిస్తాడు.

శ్లో॥ త్వంతు లుఖతమో రాజన్ నికృతజ్ఞశ్చ కౌరవ।
అన్యానపి సన: క్షుద్ర శంకరే పాపాత్మా పాపభావిత॥ ద్రో॥ 158/9,

రాజన్! నీవు అత్యంత లోభివి, ప్రపంచకుడవు అన్ని విషయములలోను అనుమానము పడుచుందువు నీవు అహంకారివి. అందువలననే మా వంటి వారిని కూడా

అనుమానించుచుందువు. నీవు నీచాశయుడవు, కుత్సితుడవు, పాపాత్ముడవు, పాపచింతకుడవు, అందువలననే ఇతరులను అనుమానించుచున్నావు. అని తిరస్కరిస్తాడు.

అశ్వత్థాల మాటలలో దుర్యోధనుని నిజస్వరూపం కనిపిస్తుంది. నిజముగా రాజు అటువంటి వాడైనను ఇతురులెవ్వరూ, ఆశ్రీత భాహపన్నుడై, ఇట్లు కఠినముగా చెప్పుటకు సాహసించ లేదు.

ఆచార్యద్రోణుని మృతి అనంతరము, ఆ రోజు రాత్రి కౌరవశిబరమున, దుర్యోధన, కర్ణ, దుశ్శాసన, శకునులకు దుశ్చింతతో నిద్ర పట్ట లేదు.

శ్లో॥ యత్తె ద్యుతపరిక్లిష్టా: కృష్ణా చానియతా సభామ్!
తం స్మరంతె హన్యతస్యంత భృశముద్విగ్న చేతశ: కర్ణ 1/7

కపటద్యువక్రోతతో పాండవులకు కలిగించిన క్లేశము, ద్రౌపదిని సభకు ఈడ్చుకొని వచ్చి లాంఛనము కావించిన సంఘటన మొదలైనవి, జ్ఞాపకము నకు వచ్చుచుండ వారు అనుతాపము తో భవిష్యత్తు విషమమై ఉద్విగ్నులు కాసాగిరి.

పర ముహుర్తములోనే వారి వివేకము, బుద్ధి మాయమయ్యేయి. దుర్యోధనుని వివేకము, ధంబము అహంకారముతో కప్పబడ్డాయి.

దుశ్శాసుని వధానంతరము, ఆచార్య పుత్రుడు అశ్వత్థామ, సంధిచేసుకొమ్మని దుర్యోధనునికి బోధిస్తాడు. కాని కర్ణుని భుజబలమున నమ్ముకొని అతని మాటలను లక్ష్యపెట్టడు, దుర్యోధనుడు.

కర్ణుని మృతి తరువాత మరల తన దుష్కృత్యములను, పదేపదే స్మరించు కొనుచూ దీర్ఘ విశ్వాసములను విడుస్తాడు. ఆచార్య కృపుడు మరల దుర్యోధనునితో సంధి చేసుకొమ్మని, ఆఖరుగా, మహారాజా! ధృతరాష్ట్రుని, కృష్ణుని పంపి సంధి ప్రస్థావన చేసిన పాండవులు తప్పక అంగీకరింతురు. అని మరల ఇలాగంటాడు.

శ్లో॥ నత్యాం బ్రవీమి కార్పత్సన్న ప్రా పరిరక్షనాత్!
పథ్యాం రాజన్ బ్రవేమి త్వాం తత్ పరాసూ: స్మరిష్యసి శల్య ॥ 4/50

భయమతోగాని, నిజప్రాణములు రక్షించు కొనుటకు గానీ నేనీ మాటలు పలుకట లేదు. రాజా నీఒక్క మేలు చేకూరు మాటలనే చెప్పుచున్నాను. (నాయీ మాటలు వినక పోయిన) మృత్యువు ఆసన్నమైనపుడు నా మాటలు జ్ఞాపకానికి వస్తాయి.

తదనంతరము, కృపుడు శోకముతో మూర్ఛితుడయ్యెను. కొంతసేపు నిశ్శబ్దముగా కూర్చొని, చింతంచి ఆచార్యునితో దుర్యోధనుడిలాగ అంటాడు.

మీరు నా శుభము కొరకు ప్రాణములను కూడా త్యజించుటకు సిద్ధముగా ఉన్నారు. మీరు మా గురవులు మా శ్రేయస్సు కోరువారు. రోగముతో ఉన్న వాడికి ఔషదములు రుచించని విధముగా పొడుపు మాటలను పాలింపలేకున్నాను. మిమెచ్ఛాపూర్వకముగా ధర్మరాజును రాజ్యచ్యుతిని చేసితిమి. అతడు మన మాటలను యెలాగున నమ్మగలడు. సంధికై కృష్ణుడు హస్తినా నగరమునకు వచ్చినపుడు దూత అనిగూడా ఆలోచించకుండా అవమానించేము. అతడు మాత్రం మన మాటలను యెలాగ నమ్ముతాడు. కృష్ణుడు, అర్జునుడు ఒకే ప్రాణమని విన్నాను. నేడు ప్రత్యక్షముగా చూచుచున్నాను. ద్రౌపదికి చేసిన అవమానానికి ప్రతీకారము తీసుకోకుండా వాళ్లెందుకు ఊరుకుంటారు? మనము అన్యాయముగా అభిమన్యుని చంపేము. దానికి కృష్ణుడు అర్జునుడు యెలాగ మరిచిపోతారు? భీముడు ఉగ్రమైన ప్రతిజ్ఞ (ఊరుభంగము) చేసేడు. అతడు విరగి పోతాడేమో గాని, వంగడు! అదేకాక రాజాధి రాజునైన నేను ధర్మరాజు అనుగతుడ నెట్లగుదను. క్షత్రియునగు యుద్ధరంగమే మృత్యువు స్థానము. ఇంటిలో పట్టుపానుపు కాదు. గురువులు, ఆత్మీయులు, బంధువులు, బాంధవులు యెందరో నాగురించి యుద్ధరంగమున ప్రాణములు వదలేరు. ఈనాడు స్వప్రాణరక్షణార్థము సంధిచేసుకొని లోకులచే, ఛీ అని అనిపించుకోవలెను. యుద్ధక్షేత్రమున మృతి చెందుటయే మేలని నేను అనుకొనుచున్నాను.

ఈ మాసంలో దుర్యోధనుడు తన దుష్కృత్యములను జ్ఞాపకము చేసుకుంటాడు. సంధి చేసుకోక పోవడానికి కారణాలన్నీ, ఆత్మసన్మానము గురించే అన్నది స్పష్టమవుతున్నది ఆ మటలలో అనుసోచన మాత్రమే కాకుండా, ధంభము కూడా ఉంది. అభిమానధనుడైన దుర్యోధనుడు అపుడు కూడా తలవంచుటకు అంగీకరించ లేదు.

మనుష్యుని ఆశకు అంతులేదు. శల్యుడు పాండవులను జయిస్తాడని ఆశపడుతాడు దుర్యోధనుడు.

సంజయుడు ధృతరాష్ట్రునితో ఇలాగంటాడు.

శ్లో॥ ఆనా బలవతీ రాజన్ పుత్రాణాం తేహభవ త్తధా!
వావే ప్రాణిచే భీష్మిచ నూతఫత్రచపా తిత్
శల్యా: పార్థాన్ రణీసర్వాన్ నిహనిష్యతి మారిష ॥ శల్యం

ద్రోణుడు, భీష్ముడు, కర్ణుడు, మొదలైన వీర పురుషులు నిహతులయ్యేరు. కాని శల్యుడు, పార్థవాదులను చంపగలనని దుర్యోధనుడు బలమైన ఆశను పెంపొందించుకొనియున్న

ఆ ఆశతోనే శల్యుని సర్వసేనాధిపతిగా యెన్నుకుంటు మద్రరాజు, శల్యుడు యుద్ధములో ధర్మరాజు చేతులలో మరణిస్తారు. దుర్మక్షణుడు, దుష్టధర్ముడు మొదలైన తమ్ములందరూ ఒక్కొక్కరు భీముని చేతులలో మరణిస్తారు. ఉలూకుడు, శకుని, యెవ్వరూ ఇహలోకములో ఇకలేరు. నేడు అసహాయడైన దుర్యోధనుడు అన్ని దిక్కులా శూన్యమే చూస్తాడు. తప్త హృదయముతో యుద్ధక్షేత్రమును పారిపోవలసి వస్తుంది అభిమానియైన దుర్యోధనుని అభిమానముంతయూ చూర్ణమైనది.

పదకొండు అక్షౌహిణీ సైన్యమునకు అధిపతియైన కురురాజు దుర్యోధనుడు, ఆత్మరక్షణకై  ఒంటిరిగా, కాలికి జోళ్లుకూడా లేకుండా, నగ్నపాదములతో వెళ్తూ, మళ్ళీ మళ్లీ.

శ్లో॥ సస్మార వచనం క్షత్తూ ధర్మశీలస్య ధీమత:
ఇద నూనం మహాప్రాజ్ఞో విదురోధృష్టనా అపూరా॥
మహత్ వైశ సనుస్మాకం క్ష త్రియానాంచ సంజుగె    శల్య ॥29/26,27

ధర్మశీలుడైన విదురుని మాటలు అతనికి జ్ఞాపకం రాసాగేయి. యుద్ధమున లోక క్షయము  మా యొక్క సర్వనాశనమును మహాప్రాజ్ఞుడైన విదురుడు ముందుగానే అవగతము చేసుకున్నాడని మనస్సులో అనుకున్నాడు.

దారిలో సంజయుడు కనిపించగా యెంతో దీనముగా అతని చేతులుపట్టుకొని ఇలా గంటాడు. సంజయా! నాన్నగారికి నా సంగతి చెప్పు, అతనితో

శ్లో॥ సహృద్ధి స్తాదృశైహీనా: పుత్రై భాతృభిరెవచ
పాండవైశ్చ హృతె రాజ్య కోనూ జీవెత మాదృశ:    శల్య ॥ 29/50

మహా పరాక్రమ శాలులైన సహద్వర్గమము పోగొట్టుకున్నాను. పుత్రులు, తమ్ములు, అందరూ పోయేరు. పాండవులు రాజ్యము హస్తగతము చేసుకుంటారు. ఇటువంటి అవస్థలో నా వంటివాడు బ్రతికి ఉండగలడా?  అని చెప్పమంటాడు. దాని తరువాత త్వరితముగా ద్వైపాయనహ్రదమునచేరి, దానిలో ప్రవేశించి, మాయ ద్వారా జలస్థంభన గావించి  దాక్కొని ఉంటాడు. లోకులవలన ఈ సంగతి తెలుసుకొని పాండవులు, కృష్ణునితో అక్కడకు వస్తారు. వారితో దుష్టద్యుమ్నుడు, శిఖండి, యుధామన్యుడు, సాత్యకి మొదలైన వీరులు కూడా ఉన్నారు. హ్రద సమీపమున వారి కోలాహలం అధికమైంది. అంతకుక్రితమే కృపాచార్యుడు, కృతవర్మ, అశ్వత్థామ వచ్చి దుర్యోధనునితో మాట్లాడి పాండవులు వచ్చుచుండట చూచి తొలగి పోయేరు.

కృష్ణుని సలహాతో, ధర్మరాజు, యుద్ధక్షేత్రం నుండి పారిపోయినందులకు దుర్యోధనుని యెగతాళి చేస్తాడు.

ధాంబికుడైన దుర్యోధనుడు నీటిలో నుంచేధర్మరాజుకు జవాభిస్తాడు.

శ్లో॥ నైత చ్చిత్రం మహారాజా మత భీ ప్రాణి ణ మాంచశోత్!
నచ ప్రాణభయా ద్భీతో న్యాపయాతో హస్మి భారతా! మొ. శల్య 31/ 36-30

మహారాజా! భయము తో నేను దాగున్నాని నీవు అంటున్నావు ప్రాణులు భీతిచెందుట అసహజము కాదే! కాని నేను ధీరువును కాదు. నా రథము, సారధి అన్నీ నాశనమయ్యేయి. కొద్దిపాటి సమయము అలసట తీర్చుకుందామని ఇక్కడకు వచ్చెను. నీవు యెంత మాత్రం ఆంధోళన పడకు. బయటకు వచ్చి మరల తప్పక యుద్ధము చేస్తాను.

ఇక్కడ దుర్యోధనుని మాటలలో నెమ్మది తనం కనిపిస్తోంది. మునపటి వాడిలేదు. ధర్మరాజును మహారాజా! అని సంభోదిస్తాడు.

చాలుకాని, ఇక బయటకు రా అని యుధిష్టరుడు అనగా దుర్యోధనుడు పలికి కరుణాతో కూడిన తీవ్ర వచరములకు ధర్మరాజు కూడా చలించిపోతాడు.

వీరశూన్యమైన వసుంధరను నీవేయెలుకో ?కొడుకులు, అన్నదమ్ములు, బంధవులు, గురువులు అందరూ పరలోక గతులయ్యేరు. ఇక నా రాజత్వం యెవరి కోసం? ధనరత్నములన్నియు నిశ్చేషితమయ్యేయి.

రాజా! నేను కాషాయిబట్టలు కట్టుకొని అడవులలోనికి పోతాను. స్మశానము వంటి ఈ రాజ్యము నాకు అక్కర లేదు. శ్రీని, హ్రీని కోల్పోయిన ఈ రాజ్యాన్ని మీరే యేలుకోండి అని అంటాడు.

ధర్మరాజు యుద్ధంలో గెల్చినా, సమృద్ధశాలివై రాజ్యన్ని అనుభవించ లేనన్నదే అతనికి యెంతో తృప్తి మరల ధర్మరాజు మెత్తగా పెట్టిన చీవాట్లుకి మరి ఓర్చుకోలేక పోతాడు దుర్యోధనుడు.

శ్లో॥ తథాసౌ వాక్రతో గెన తుద్య మాన: పున:
నచోన నుమ్రష రాజన్నుత్త మాశ్య : కశామిని ॥ శల్య॥ 32.

ఉత్తమమైన అశ్వము యెలాగ కొరడా దెబ్బలను ఓర్చుకోలేదో, కశాఘాతముల

వంటి మాటలను ధర్మరాజు మళ్లీ మళ్లీ అంటూ ఉంటే ఓర్చుకోలేక పోతాడు దుర్యోధనుడు గదాపాణి యైన దుర్యోధనుడు సరస్సు నుండి బయటకై వస్తాడు. అతని గద ఉక్కుతో చేయబడి బంగారు రేకు బయట తాపడం చేయబడి ఉంది.

అతనిని చూచి పాండవులు, పాంచాలురు ఆనందముతో ఒకరితోనొకరు కరమర్ధనము కావిస్తారు. అపహాస్యమును సహించలేని దుర్యోధనుడు, మీ నవ్వులు యెక్కవ సేపు నిలవవని గద్దించి, తాను యేకాకిని కాన ఒక్కొక్కరితో యుద్ధం చేస్తానని అంటాడు.

అపుడు ధర్మరాజు, ఒంటరి వాడైన అభిమన్యుని అన్యాయముగా మీరు సప్తరధులు చుట్టిముట్టి ఆక్రమణ చేసినప్పుడు ఈ క్షేత్ర ధర్మము జ్ఞాపకము లేదా? అని అంటాడు.

శ్లో॥ సర్వో నిమృషతె జంతు: కృచ్ఛస్తో ధర్మదర్మనమ్
పాదస్థ పి హి త ద్వారం పరలోకస్య పస్యతి ॥ శల్య ॥ 32/59

విపత్తిలో ఉన్నపుడు అందరికీ ధర్మప్రసంగములు జ్ఞాపకం వస్తాయి. సంపద గల దినములలో పరలోక ద్వారాలన్నీ మూసుకున్నాయని అనుకుంటారు.

ధర్మరాజు దుర్యోధనుని ప్రార్ధనను అంగీకరించి అతనికి కవచమిచ్చి ఇంకా నీకు కావలసిన యుద్ధ ఉపకరణములను మా వద్దనుంచి తీసుకో అని అంటాడు. అదేకాక, పాండవులలో యే ఒక్కరిని నైనా యుద్దము చేసి, జయిస్తే రాజ్యాన్నికూడా పొందవచ్చునంటాడు. ఇటువంటి మాట ఇచ్చినందుక కృష్ణుడు ధర్మరాజును కోప్పడతాడు. అయినా అభిమానియైన దుర్యోధనుడు, ధర్మరాజును కాని, నకుల, సహదేవులను కాని ఆహ్వానించక నాతో యుద్ధము చేద్దామనుకున్నవారు, గదను ధరించి రండు అని అంటాడు.

పాండవుల యెడ అతడు యెంత నీచముగా ప్రవర్తించినను, పేరుపెట్టి ఆహ్వానించడానికి స్వాభిమానం అడ్డువస్తుంది. అతని ఈ స్వాభిమానమే ధర్మరాజుకు శ్రీరామ రక్ష అయింది.

అనంతరరము భీమసేనుడు గదను ధరించి దుర్యోధనుని ముందుకు వస్తాడు. ఇద్దరి మధ్య ముందుగా తుమల వాగ్యుద్ధానంతరము గదా యుద్ధాము ఆరంభమవుతుంది.

వారిరువురిలో యెవరు శ్రేష్టులని అర్జునుడు ప్రశ్నంచగా, కృష్ణుడు ఇలా అంటాడు, ఇద్దరూ గదాయుద్ధమున సమముగానే ఉపదేశం పొందెరు. శారీరికమై శక్తి భీమునకు యెక్కువ కాని దుర్యోధనుడు కుశలత కలిగినవాడు, యత్నపరుడు గదాయుద్ధమున ధర్మసంగతముగా నియమములను పాటించి యుద్ధము చేసిన భీముడు జయించ లేదు.

శ్లో॥ ధనంజయంతు శృత్తైతత్ కేశవస్య మహాత్మన:
ప్రేక్షతీ భీమసేనస్య సవ్యమూరు మతాడయత్॥ శల్య ॥ 58/20

కేశవుని మాటలను విన్న అర్జునుడు భీముడు చూచుచుండగా తన యెడమ తొడ చరుచుతాడు. భీముడు దాని అర్థము తెలుసుకొని, సమయము కొరకు అపేక్షించి, దొరకగానే దుర్యోధనుని రెండు తొడపైన భీషణముగా గదతో మోది పగల గొడతాడు. దుర్యోధనుడు నేలపై పడిపోతాడు. అతని శిరస్సుపై కాలితో తన్ని భీముడు, అతడు పూర్వము చేసిన దుష్కృత్యములన్ని వర్ణించడం మొదలు పెడతాడు. ధర్మరాజు భీమని కఠోరముగా మందలించి, నీళ్లునిండిన కళ్లతో దుర్యోధనుని ఓదారుస్తాడు.

గదా యుద్ధమున బొడ్డుక్రింద కొట్టడం నిషిద్ధం. భీముని అధర్మచరణము చూచి, కోపించి, బలరాముడు చేతనున్న హలాయుధముతో భీముని చంప ఉద్యోగించిన, కృష్ణుడు, తమ ఆత్మీయుతలను, భీముని ప్రతిజ్ఞను తెలిపి యెంతో కష్టంతో అతనిని ఆపుతాడు. బలరాముడు ద్వారకకు వెడలిపోతాడు.

పాంచాలురు, ఇతరులు భీముని, ఉత్సాహంగా ప్రశంసిస్తారు. భీముని పొగుడ్తూ ములుకుల వంటి మాటలతో దుర్యోధనుని బాధిస్తారు. కృష్ణుడు వారిని వారిస్తూ ఇలాగంటాడు.

ఓడిన శత్రువును మరల మాటలతో బాధించుట ఉచితము కాదు. యేనాడు పాపాత్ముడైన ఈతడు భీష్మ, ద్రోణ, విదురుల మాటలు వినక పాండవులకు న్యాయంగా రావలసిన రాజ్యమును నియ్యక తానే ఉంచుకున్నాడో, ఆనాడే ఇతని మృత్యువు నొసట వ్రాయుబడింది.

కృష్ణుని ఈ తిరస్కార వాక్యములను ఓర్చుకోలేని దుర్యోధను రెండు చేతులు భూమిపై అన్చి, కృష్ణుని దెస క్రోధముగా చూస్తాడు.

శ్లో॥ అర్ధోన్నత శరీరస్య రూపమాసీనృపస్యతు
కృద్ధ శ్యాశీలిష స్యేవ ఛిన్న పుచ్ఛ స్య భారత
ప్రాణాంత కరణీం ఘోరాం వేదనామప్యచింతయన్
దుర్యోధనో వాసు దీనం వాగ్భిరు గ్రాభి రార్దయత్॥ శల్య 61/ 25, 26

ఆసయయమున అర్థోన్నత శరీరుడైన దుర్యోధనుడు తోక తెగియున్న సర్పము

వలె కన్పించుచుండెను. ప్రాణములు తీయుచున్న బాధతో ఉన్నప్పటికీ తీవ్రముగా కృష్ణుని తో మాట్లాడుతాడు.

అతడు కృష్ణుని కంసుని దాసుడైన వానికి మారుగా సంభోధిస్తూ ఇలా అంటాడు. అన్యాయముగా నా తొడలపై ఆఘాతము చేయనీయని నీవే అర్జునునితో చెప్పి సంకేతము తెల్పేవు . అన్ని అనర్థములకు నీవేమూలకారకుడవు. భీష్మ, ద్రోణ, భూరిశ్రవ, కర్ణాదులతోను నాతోను అన్యాయ యుద్ధము కావించక పోయిన మీరు యెన్నడూ జయించేవారు కాదు.

దానికి జవాబుగా కృష్ణుడు అతని లోభపూరిత దుష్కృత్యములను చెప్పి యెత్తిపొడుస్తాడు.

అనంతరము దుర్యోధనుడు తనజీవతములోని సాఫల్యతను కృష్ణునకు వివరిస్తాడు. జగతిలోని నానా విధములైన భోగవస్తువులను నేను అనుభవించేను. పృధ్విని అజేయుడనై రాజ్యము చేసేను. సుక్షత్రియునివలె గౌరవనీయుడనై మృతి పొందుచున్నాను. నా వంటి అదృష్టవంతు లెవ్వరున్నారు. బంధువులతోను, అన్నదమ్ములతోను స్వర్గమునకు వెళ్తున్నాను. మీ కోరిక విఫలమైనది. స్మశానము వంటి ఈ భూమిని పొంది మీరేమి సుఖపడతారు. దుర్యోధనుని ఈ వాక్యనంతరము ఆకాశము నుండి పుష్పవృష్టి కురిసెను. గెలుపొందినను శత్రువులు సుఖపడలేరన్నదే అతని ఆఖరి కాలపు తృప్తి నేల కూలియున్నా అతడు తన గొప్ప చెప్పుకోవడం మానలేదు. అన్యాయముగా తనను కూల్చకపోయిన భీముడు తనని గెలవలేడని అతడు నిర్భయంగా అంటాడు.

దీప్త పౌరుషులు, మదగర్వితుడు యైన దుర్యోధనుని నోట అదృష్టము అన్న మాట వినిపిస్తుంది. అతడు అశ్రుపూర్ణ నయనములతో సంజయునితో ఇలా అంటాడు.
శ్లో॥ యెకాదశ చమభర్తా సోహ్యహ మెతాం దశాం గతా:

కాలం ప్రాప్యా మహాబాహో న కశ్చిదతి నర్తతె శల్య 64/9

నేను పదకొండు అక్షౌహిణీలకు అధిపతిని. ఇదీ నేటి నా దశ! మహానుభావా! కాలము ఆసన్నమైన యెవ్వరూ నియతికి విరుద్ధముగా ప్రవర్తింపలేరు.

తల్లి తండ్రులతో చెప్పమని – తాను భాగ్యవంతుడనంటాడు.

శ్లో॥ యధిష్టం క్షత్రబంధూనాం ద్వధర్మాను తిష్టతామ్
నిధనం తన్మయా ప్రాస్తం కోనూ స్వస్తతరోమ శల్య॥ 64/45

స్వధర్మనిష్ఠా పరాయణుడైన క్షత్రియులు కోరుకోనే మృత్యువు పొందుచున్నావు. నా వంటి భాగ్యవంతుడు మరింకెవరున్నారు. అని అంటాడు.

దుర్యోధనుడు, తనను అన్యాయంగా చంపేరన్న సంగతి అశ్వత్థామ, కృతవర్మ, కృపాచార్యులకు చెప్పచూ ఉండెను.

ఆఖరి నిమిషాలలో కృపాచార్యులు, అశ్వత్థామ. కృతవర్మఅతనిని కలుసుకొంటారు. ఈ సమయమున దుర్యోధనుని, ఆకృతి, అసంపూర్ణంగా వర్ణించబడ్డాది.

అతడు పొడవైన చేతులు కలవాడు. గజబలుడు తెల్లని శరీరము కలవాడు. అతని శిరస్సున పొడవైన జుత్తు ఉంది దూళితో నిండిన అతని శరీరము మంచుతో కప్ప బడిన చంద్రునివలె ఉన్నది.

కంటి తడిని తుడుచు కుంటూ కృపాచార్యునితో, గురువర్యా! సకల ప్రాణుల పరిణామము ఇది! ఇది విధి నియమము. మీరు ధు:ఖించవలదు. అని అంటాడు.

ఈ సమయంలో కూడా పాండవులపై అతని విద్వేషం తొలగలేదు ద్రోణ, పాంచాలులను చూపు సంకల్పము తెలిపిన, ఆనంతముతో, కృపునిద్వారా, అశ్వత్థామను సర్వసేనాధిపతిగా అభిషిక్తుడను చేస్తాడు.

సౌప్తిక పర్వంలో మనకు పితృహత్యకు ప్రతీకారంగా అశ్వత్థామ నిద్రిస్తున్న వీరులను అమానుషంగా హత్య చేయడం తెలుస్తుంది. కృతకృత్యుడైన అశ్వత్థామ ఈవార్త దుర్యోధనునికి ఆఖరుక్షణంలో తెలియజేస్తాడు.

శ్లో॥ దుర్యోధన జీవసి త్యం వాక్యం శ్రోత్ర సుఖం శృణు
సప్త పాండవత: శేషా ధాత్ర రాష్ట్రాత్త్రయో నయం॥
తెచైన భ్రాత: పంచ వాసు దేవోహత సాత్యకి:
అహంచ కృత కర్మాచ కృప: శారద్యత్తస్తధా సేం 9/7,8.

దుర్యోధనా! చెవులకు విందు కలిగించు మాటలు వినబోతున్నావు. పాండవుల పక్షమున పంచపాండవులు, కృష్ణుడు, సాత్యకి, బ్రతికియున్నారు. మిగిలిన వారినందరిని హత్యచేసితిని నీ పక్షమున కృపాచార్యుడు, కృతవర్మ, నేను మిగిలియున్నాము.

ఈ వార్త దుర్యోధనుని మహాప్రయాయణమును ఆనందదాయకము చేసినది.

దుర్యోధనుడు రాజ్యశాసనమున నిపుణుడు ప్రజారాజకుడని కూడా ఖ్యాతి గలదు. ప్రజలు అతని అనుగతులు కాని పోయినను, చాలమంది రాజులతని స్నేహతులు కాకపోయినను అతడు పదకొండు అక్షౌహిణీల సైన్యమును కూర్చుకొనగిలిగెను. యెక్కువ

మంది వీరులు అతని పక్షమే వహించి యుద్ధము చేసేరు. బలరాముని శిష్యుడైన దుర్యోధనుడు గదాయుద్ధమున యెక్కువ నిపుణత కలిగినవాడు. మిత్రులను సమకూర్చుకొనుట, దానిని నిలుపుకొనుట. అతనికి బాగా తెలుసు. పాండవుల యెడ నీచాభిప్రాయము లేకున్న ధర్మరాజు చరిత్ర కన్నా అతని చరిత్రయే మక్కువ గౌరవము పొందెడిది.

## 9. ధు:శ్శాసనుడు:

ధు:శ్శాసనుడు, ధృతరాష్ట్రుని మూడవ కుమారుడు సహోదరుడైన ధుర్యోధనుడు, పినతల్లి కుమారుడు యుయుత్సుడు అతని కన్న పెద్దవాడు. ధృతరాష్ట్రుని అందరు కుమారులూ శస్త్ర, శాస్త్ర విద్యాప్రవీణులు, అందరికే పెళ్ళిళ్లు అయ్యేయి.

పాండవులయెడ ధు:శ్శాసనుడు కూడా ఈర్ష్యాపరుడై ఉండేవాడు. అన్నగారి ఆజ్ఞానవర్తియై అని ఇతనిలో ఆ ధోషము పూర్తిగా కనిపిస్తుంది. అన్నచెప్పిన మాటలు పాలించుటకాక ఇతని జీవితంలో మరే విశేషము లేదు. గుణమూలేదు. అతడు దుర్యోధనుని నీడలాంటివాడు. కురురాజైన దుర్యోధనుడు ఇతనిని యువరాజుగా అభిషిక్తుని మొదటిగా చేసేడు.

అతని పాండవ ద్వేషము, లక్కఇల్లు కాల్చురహస్య సమావేశములో తెలుస్తుంది. సభాపర్వమున ద్యూత క్రీడానంతరము అతని ప్రవర్తన పైశాచికముగా కనిపసిస్తుంది. అన్న ఆదేశాను సారము జూదములో గెలవబడిన ద్రౌపదిని అంత:పురము ప్రవేశించి, జుత్తుపట్టుకొని ఈడ్చుకొని రావడానికి యెంతమాత్రము జంకడు. కించపడడు. తన కేశములను గ్రహింపగానే కృష్ణ, నేను రజస్వలను, యేకవస్త్రను అనార్యుడా! ఇట్టి స్థితిలో నున్న నన్ను సభకు తీసుకొని పోవుట తగదు. అని పలుకగా రక్తారుణ నేత్రుడైన ధు:శ్శాసనుడు నీవు రజస్వనే కావచ్చు. యెక వస్త్రవైనను తుదకు వివస్త్రవైనను మా దాసివి. జూదమున మాకు ఓడితివి. నీవు యెలాగ ఉండాలనేది నిర్ణయించేది ప్రభువులమైన మేము నీవు కాదు. అని పలికి బలాత్కారముగా సభకు ఈడ్చుకొని పోయి, దాసి అని పది మందిముందూ సంభోధిస్తాడు. కర్ణుని మాటలువిని ద్రౌపదిని వివస్త్రను చేయ ప్రయత్నము చేస్తాడు కాని కృష్ణుని సహాయసంపదలు కల కృష్ణుడు అట్లుచేయలేక విఫలడవుతాడు.

ధు:శ్శాసనునని ఈ అనిష్టాచరణము అతని గుండెలోని రక్తము పానము చేస్తానని ప్రతిజ్ఞచేస్తాడు భీముడు.

దుర్యోధనుని కుడి చెయ్యి వంటి వాడు కర్ణుడు. యెడమచెయ్యి ధు:శ్శాసనుడు. దుర్యోధనుని ధు:శ్శాసనుడు. దుర్యోధనుని దుష్కార్యములన్నింటా అతడు ఉత్సాహము చూపేవాడు. దుర్యోధనుని అహంకారమనే అగ్గికి ఇంధనము చేకూర్చుదే ఇతని పని.

భారతయుద్ధమున సాత్యకి, దృష్టద్యుమ్నుడు, భీముడు మొదలైన వారితో యుద్ధము చేయనపుడు పలుమార్లు వెన్ను చూపి పారిపోయేను. సాత్యకితో యుద్ధముచేయలేక పారిపోవుచున్నపుడు ద్రోణాచార్యుడు తీవ్రముగా నిందిస్తాడు. రాజకుమారా! నీవు రాజు తమ్ముడవు యువరాజువు ద్యుత క్రీడలో ద్రౌపతని గెలుచు కొన్న వాడవు. వాటినీ మానము దర్పము, వీరగర్జనలు నేడు యెమయ్యేయి? అని యెత్తి పొడుస్తాడు.

భీముడు తన ప్రతిజ్ఞ నెరవేర్చుకున్నాడు. సుతీష్టమైన కరవాలముతో నేలపైబడిన దుశ్శాసుని పక్షము చీల్చి భీముడు అతని వేడి రక్తాన్ని గ్రహిస్తాడు.

## 10. వికర్ణుడు:

ధృతరాష్ట్రుని నూటొక్క కుమారులోను నలుగురి చరిత్ర మాత్రమే మనకు తెలుస్తుంది. అందులో దుర్యోధనుని చరిత్ర మాత్రమే విపులముగా చిత్రీకరించబడినది. ధు:శ్శాసనుడు, యయుత్సుడు, వికర్ణుల జీవితము కొద్దిగా మాత్రమే వర్ణించబడింది.

భారతంలో ఒకస్థానము అతడు ధృతరాష్ట్రుని యెనిమిదవ కుమారుడని (ఆది 67/44) మరింతెక సాధనము. పందొమ్మిదవ వాడని (ఆది 117/ 4) వర్ణించబడినది. వికర్ణుని స్వభావము దుర్యోధన, ధు:శ్శాసనులకు విపరీతము మొదటి ద్యూత క్రీడా సమయమున వికర్ణుడు కనిపిస్తాడు.

సభలో ద్రౌపది, జూదమున తానె ఓడిపోయిన భర్త, భార్యను పందెముగా కాయుటకు అర్హుడా? కాదా? అని ప్రశ్నిస్తుంది. ధర్మతత్వము సూష్మమైనదిని, ఈ ప్రశ్నకు నిజమైన జవాబు తానియ్య సమర్థుడను కానని అంటాడు, భీష్ముడు, ఇతర సభాసదులందరూ యేమనక కూర్చుంటారు. న్యాపర్పజడైన వికర్ణుడు ద్రౌపది అవస్థ చూసి చేతులు కప్పుకొని ఊరుకో లేక పోతాడు. వృద్ధులనందరినీ ఉద్దేశించి, రాజన్యులారా! యజ్ఞసేని ప్రశ్నకు సభికులమైన మనము జవాబు ఇచ్చి తీరాలి. లేకపోయిన మనకు నరకము ప్రాప్తింస్తుంది. అని అంటాడు.

సభికుల మౌనముగాంచి, వికర్ణుడు ధు:ఖముతోను క్షోభతోను తానె ఆ ప్రశ్నకు జవాబిచ్చి తనయుక్తి తర్కములతో ద్రౌపది విజిత కాదని తెలుస్తాడు. దుర్యోధనుని, శకుని, కితన (శఠుడు) అని సంభోదించడానికి వెరవడు. ధర్మరాజుని జూదప్రియా! అని అంటాడు.

ధృతరాష్ట్రుడు, కర్ణుడు, దుర్యోధనుడు, దుశ్శాసనుడు కలసి పాండవులను వనవాసము పంపడానికి మరల జూదమునకు పిలుచుటకు సిద్ధపడుసమయమున వికర్ణుడు వారితో ఇట్లాంటి పనులు చేయవలదని వారిస్తాడు.

వికర్ణుడు సత్యప్రియుడు, మంచి స్వభావము కలిగిన వాడు. రాయభారమునకు వచ్చి విఫలుడైన వెడలుచున్న కృష్ణునివెంట భీష్మ, విదురాది ప్రముఖల వెంట వికర్ణుడు కూడా వెళ్తాడు.

వికర్ణుని ఈ ఆచరణ అతడు మిగిలిన కౌరవుల వంటి వాడు కాదని తెలియజేస్తోంది. అతడు దీర్ఘదర్శిని యైన గాంధారికి తగిన కుమారుడు. అతడు తల్లిని పోలిన వాడు. తండ్రి గుణములు అబ్బలేదు. విధివిలాపు దాటరానిది. ఇటువంటి న్యాయ పరాయణుడైన వ్యక్తి కూడా కురుక్షేత్ర యుద్ధమున దుర్యోధనుని పక్షమున యుద్ధము చేసి భీముని బాణమున హతుడవుతాడు.

## 11. దృతరాష్టుడు గాంధారి యొక్క నూర్గురు కుమారులు, ఒక కుమార్తె

ఆది సర్వంలో 67 వ అధ్యాయములోను,

117వ అధ్యాయములోను గాంధారీ ధృత రాష్ట్రుల సంతానమైన నూర్గురు కుమారులు, ఒక కుమార్తెల పేర్లు వర్ణించ బడినది. పేర్లులో రెండింటిలోను కొద్ది బేధములున్నవి. వాటిని సమన్వయపరచి క్రమముగా క్రింద వ్రాయుబడినది.

ధుర్యోధన, దు:శ్శాసన, దు:స్సహ, దు:స్సల జలసంధ, సమ, సహ, వింద, అనువింద, దుర్ధర్ష, సుబాహు, దుష్ప్రదర్షణ, దుర్మర్షణ, దుర్మఖి, దుష్కర్ణ, కర్ణ, వివింశతి, వికర్ణ, సులోచన, చిత్ర, ఉపచిత్ర, చిత్రాంగ, చారుచక్ర, దుర్మద, దుర్విగాహ, వివత్సు, వికటాసన, ఉర్ణనాభ, సునాధ, నంద, ఉపనందక, చిత్రబాణు, చిత్రవర్మ, సువర్మ, దుర్వియోచన, అయోబాహు, మహాబాహు, చిత్రాంగ, చిత్రకుండల, భీమవెగ, బలాకి, బలవర్ధన, ఉగ్రయుధ, సుషేణ, కుండోదరు, మహోదర, చిత్రయుధ,నితుంగి, పానీ, బృందారక, దృడకర్ణు, ధృడ క్షత్ర, సోమకీర్తి, అనుదర, ధృడసంధ, జరాసంధ, సత్య సంధ, సహస్రనాత్,ఉగ్రశ్రవ, ఉగ్రసేన, సేనాని, దుష్టరాజయ, అపరాజిత, కుండశాయి, విశాలక్ష, దురాధర, ధృఢహస్త, సుహస్త, నాతవెగ, సువర్చస, ఆదిత్యకేతు, నిక్యసి, నాగదత్త, అగ్రసాయి, కవచి, క్రధన, కుండి కుండధార, ధనుర్ధర, ఉగ్ర, భీమరధ, వీరబాహు, అలోలోష, అభయ, రౌద్రకర్మ, ధృఢరభ, అనాదృష్య, కుండబేధి, విరాని, దీర్ఘలోచన, ప్రధమ, ప్రమాధి, దీర్ఘరోమ, దీర్ఘ బాహు, మహాబాహు, వ్యూఢోరు, కనకధ్వజ, కుండుజ, చిత్రక,

ఈ నూర్గురు కుమారులు కాక వైశ్యపరిచారిక వలన ధృతరాష్ట్రునకు మహతి అను కుమార్తె, యయత్సుడను కుమారుడు కలిగెను. అతడు దుర్యోధనుని కన్నా చిన్నవాడు. మిగిలిన వారికి జ్యేష్ఠుడు. ధృతరాష్ట్రుని ఆమె కుమార్తె పేరు దు:స్సల సింధురాజైన జయద్రధునితో ఆమె వివాహమైనది.

దుర్యోధనుడు కలి అంశమున జన్మించెను. అతని తమ్ములు యక్షుల అంశమున జననమొందరి. వారుక్రూరకర్ములు.

ధృతరాష్ట్రుని కుమారులు వీరులు, యుద్ధవిశారదులు, విద్యావంతులు అందరూ తగిన వివాహములు చేసుకున్నారు.

కురుక్షేత్ర యుద్ధమున యుయుత్సుడు తక్క మిగిలిన వారందరూ దుర్యోధనునికి సహాయులై నిలచి భీముని చేత చంపబడ్డారు.

## 12. యుయుత్సుడు:

యుయుత్సుడు ధృతరాష్ట్రుని రెండవ కుమారుడు వైశ్యజాతి స్త్రీ గర్భమున పుట్టినటువంటి వాడు. యుయత్సుని తల్లి ధృతరాష్ట్రుని వివాహిత స్త్రీ కాదు. తండ్రి క్షత్రియుడు తల్లి వైశ్యురాలు అందువలన ఇతడు కరణ జాతీయుడు.

యుయుత్సుడు చిన్నతనము నుంచె శాంతస్వభావుడు, పరోపకారి, బాల్యకాలమున దుర్యోధనుడు భీముని ఆహారములో కాలకూట విషము కలుపుట తెలుసుకొన్న యుయుత్సుడు, భీముని హెచ్చరిస్తాడు.

పాండవులను వనవాసమునకు పంపుటకై రెండవమారు ద్యూత క్రీడకు పిలుచునపుడు వికర్ణునితో యుయుత్సుడు కూడా తగదని వారిస్తాడు. ధృతరాష్ట్రుడు వారి మాటలను లక్ష్యపెట్టలేదు. ధర్మరాజు ఇలాగంటాడు.

మహాప్రాజ్ఞో రాజపుత్రో యుయుత్స: ఉ 23/ 13

వికర్ణుని వలె ఇతడు కూడా సత్యప్రియయుడు, మంచివాడు, ఇతడు కూడా రాయభారియై విఫలడైన కృష్ణుని అనుంగమిస్తాడు.

కురుపాండవుల యుద్ధము అనివార్యమైనప్పుడు యుయుత్సుడు తన అన్నదమ్ములను పరిత్యజించి పాండవ సైన్యమున కలుస్తాడు. అధర్ములై వారి పక్షము వహించి యుద్ధము చేయుటకు ఇష్టపడడు. ఇదినిజంగా కీర్తింప వలసిన విషయం.

రణక్షేత్రమున ఇతని గొప్పతనము యెక్కడా కనిపించలేదు. లోకక్షయ కరమైన యుద్ధము ముగిసిన పిమ్మట ధర్మరాజు ఆనతి తో యుయుత్సుడు అశృపూరిత లోచనములతో హస్తినానగరమును ప్రవేశిస్తాడు. యుధిష్టరుడు రాజైన పిమ్మట అతని సభలోనే సహాయకుడై వుంటాడు. పాండవులు మహాప్రస్థానము చేయు అవసరమున ధర్మరాజు బాలకుడైన పరీక్షత్తుని రాజుగా చేసి రాజ్యభారము యుయుత్సునిపై ఉంచుతాడు.

స్థిరబుద్ధి, విచక్షణజ్ఞాన సంపన్నుడైన యుయుత్సుడొక్కడె ధృతరాష్ట్రుని వంశమునకు మిగులుతాడు. అతని స్త్రీపుత్రాదుల విషయము యెక్కడా వర్ణించబడ లేదు. అతని తల్లి యెవరో కూడా ఆమె జీవితము యేమో యెక్కడా ఉల్లెఖించబడలేదు.

## 13. వసుషేణుడు (కర్ణుడు):

పృధ (కుంతి) వసుషేణుని తల్లి, కుమారిగా పితృగృహమున ఈ కుమారుని పొందినది. ఆమె తండ్రి గృహ క్షవ చాలకాలము వసించిన దూర్వాస మహర్షి ఆమె సేవలకు సంతసించి ఒక మంత్రము ప్రదానము చేసెను. ఆ మంత్ర ప్రభావమున యే దేవతను ఆహ్వానించిన, ఆ దేవతవలన ఆమె కుమారుని పొందును. కుతూహలవశమున కుంతి సూర్యుని ఆహ్వానిస్తుంది. అతనిదయ వలననే ఆమె వసుషెణుని జనని అయ్యింది.

కుంతీదేవి స్యయముగా ఈ విషయము మామగారైన వ్యాసమహర్షికి తెలియజేసింది. ఆమె ఇలాగంది. నేను స్వయముగా కోపిష్టియైన దూర్వాసుని తృప్తిపరచితిని. మరియు

కోపాస్థానేష్వసి మహత్స్య కుస్యన్న కదాచన ఆశ్ర 30/3

"తపస్వి ఆచరణ విశేషముగా కోపము చెందు కారణమున్నను నేను కోపగించుకోలేదు."

ఒక బాలిక అధికముగా కోపము చెందునట్లు తపస్వి యెట్టి ఆచరణ చేయగలడు. ఆ కారణమేటిటో చెప్పలేదు. ఈ వాక్యమువలన వసుషెణుని జన్మకుకారణము ఇంకేమైనా గోచరిస్తోందా? ఆలోచించ వలసిన విషయం!

వసుషేణుడు శరీరమున కవచము, చెవులకు కుండలాలతో జన్మించేడని తెలియవస్తోంది ఇది రూపక మాత్రమే అయి ఉండవచ్చు. అసామాన్య రూప లావణ్యములతో జన్మించినందున అది తెలియజేయడానికి ఇట్టి రూపకాలంకారము వాడబడి ఉంటుంది.

కళంకమునకు వెరచి కుంతి, దాది సహాయముతో కుమారుని పేటిక యందుంచి

రాత్రి కాలమున స్వహస్తములతో అశ్వనది యందు వదిలెను. ఆ పేటిక నీటి ప్రవాహములో కొట్టుకొని పోతూ చర్మవతి, యమున నదుల గుండా గంగానదిని దాటి చంపాపురి చేరి సమీపమున ధృతరాష్ట్రుని సఖుడైన అతిరధ సూతుని భార్య రాధచే బయటకు తీయబడుతుంది. అతిరధుడు ఆ పేటికను విప్పి అందాలరాశియైన కుమారుని గాంచి, సంతాన హీనులమైన తమకు భగవంతుడే అనుగ్రహించేదని ఆనందముగా గ్రహించి పెంచి పెద్దచేస్తాడు.

శరీరమున వసు (బంగారము) నిర్మత కవచముండుటచే బ్రాహ్మణులు బాలునకు వసుషేణుడని పేరిడిరి. చిన్న తనము నుండియు, విక్రమశాలి, ధార్మికుడు, సత్యవాది కనుక వృష అను నామాంతరము కలిగెను.

శ్లో॥ నిషప్త హేమవసుషం జ్యలనార్క సమప్రభం — క॥ 94/33
పద్మాయత విశాలాక్షం – పద్మతామ్ర దలోజ్యలం
సులలాటిం సుకేశాంతం........ ॥ — వన॥ 307/19

దీప్తి కాంతి ద్యుతి గుపై: సూర్యేందూజ్వల నోసమ:
ప్రాశు: కనక తాలాభా: సింహ సంహాననో యువా ॥ — ఆది 136/ 4,5

అష్ట రత్ని ర్మహా బాహు వ్యూఢోరుక:సుదుర్జయ:
అభిమానీచ శూరశ్చ ప్రవీర: ప్రియ దర్శన: క॥ — 72/ 27 క 34/ 157

కుంత్యాహి సదృశ్యా సాదౌ కర్ణస్యేతి మతిర్మమ — శా 1/42

వసుపేణుడు కాల్చిన బంగారపు వన్నె దేహకాంతికలిగిన వాడు, అగ్ని, సూర్యునివలె దీప్తి కలవాడు. కలువ శికులవంటి కన్నులున్న వాడు. ఉన్నత మైన కలలాటము, సుందర కేశజాలముతో అపురూపసౌందర్యము కలవాడు. సూర్యుని వలె దీప్తి, చంద్రని వంటి కాంతి, అగ్ని వలె ద్యుతి కలిగి దీర్ఘకాయుడ, విశాలదేహుడు అయిన కర్ణుడు సింహవిక్రమ విశాల వక్షస్థలముతోను, వృషస్కందములతోను శోభిల్లెడివాడు. అభి మానవంతుడు, మహావీరుడు అయిన వసుషేణుడు యదార్థముగా ప్రవీర: ప్రియదర్శన: అతడు అష్టరత్ని ప్రయాణుడు, అనగా యేడడుగుల యెత్తైనవాడు. అతని పాదముల ఆకృతి కుంతీదేవి పాదముల అకృతి లో నుండెవి.

యథాకాలమున విద్యాభ్యాసమునకు అతిరధుడు కుమారుని హస్తినానగరమునకు పంపేడు. వసుషెణుడు ఆచార్యద్రోణుని వద్ద, కృపాచార్యునివద్ద అస్త్ర విద్య నేర్చుకున్నాడు.

వసుషేణుడు బ్రహ్మాస్త్రమును నేర్పమని ఆచార్య ద్రోణుని వెడగా ఆతడు తిరస్కరించెను. దీనికి రెండుకారణాలున్నాయి. మొదటిది ప్రియ శిష్యుడైన అర్జునుని యెవ్వరూ మించకుండా ఉండడానికి నేర్పకపోవుట, రెండవది సూతపుత్రునికి దివ్యాస్త్రములను ఇచ్చిన అనంతరము అతడు రాజ్యమునకే ప్రమాదము చేకూర్చవచ్చు. అన్నది కాని ద్రోణుడు ఈ రెండు విషయాలని తెలియజేయక వసుషెణునితో బ్రాహ్మణులు సంయయులైన క్షత్రియులు మాత్రమే అర్హులని, అందువలన కర్ణునకు నేర్పజాలనని అంటాడు.

ఈ సమయం నుంచే కర్ణునకు అర్జునుని యెడల విద్వేషము జన్మించినది. అర్జునుని తో యుద్ధము చేసి తన వీరత్వ పరిచయము తెలుప నాడే ధృఢనిశ్చయుడయ్యేడు. ఆచార్యునిచే తిరస్కరించబడి వసుషెణుడు మహేంద్రపర్వతమున ఉన్న పరశురాముని వద్దకు చని, నమస్కరించి భృగు గోత్రీయుడైన బ్రాహ్మణుడునని తెల్పకొనగా, పరశు రాముడు శిష్యునిగా గ్రహిస్తాడు.

వసుషేణుడు ఒకనాడు ఆశ్రమసమీపమున, సముద్రతీరమున శస్త్రాభ్యాసము చేయుచుండెన. ప్రమాదవశమున అతని బాణము లేగదూడుకు తగులగా అది చనిపోతుంది. క్షమింపుమని బ్రాహ్మణుని వెడుకొన్నను క్రోధముతో బ్రాహ్మణుడు శపిస్తాడు. యెవరికి ప్రతిద్వదిగా నిలుచుటకు ఈవిద్య అభ్యసిస్తున్నావో అతనితో యుద్ధము జరిగినపుడు నీ రథచక్రము భూమిలో కుంగిపోవు గాక! ప్రతిక్షి మునీ శిరస్సు ఛేదించు గాక!అని శపిస్తాడు.

వసుషేణుడు గురవైన పరుశురాముని వద్ద బ్రహ్మాస్త్రమును పొందుతాడు. వ్రతము, తపస్సు, శుశ్రూషల వలన గురువు మనస్సు చూరగొంటాడు. ఒకనాడు పరశురాముడు అలసటచెంది, శిష్యుడైన వసుషేనుని ఒడిలో తల యుంచి విశ్రమిస్తాడు. ఆ సమయమున మాంసము రక్తము ద్రోలె కుమ్మరి పురుగు వసుషేణుని తొడలో దూరి గాయము చేసి రక్తపానము చేయసాగెను. గురువుకు నిద్రాభంగముగునని అతడు కదలక తీవ్రమైన బాధను అనుభవిస్తాడు. శరీరమునకు రక్తము తగలగానే పరశురాముని నిద్రాభంగమైంది. వసుషేణుని కారణ మడిగిన పురుగు సంగతి తెలియజేస్తాడు. భీషణమైన గాయాన్ని పురుగుని చూసిన పరశురాముడు కోపంతో ఇలా ప్రశ్నిస్తాడు.

శ్లో॥ అతి దు:ఖ మిదం మూఢా నజాతూ బ్రాహ్మణ: సతోత్,
క్షత్రియశ్యేవ తె ధైర్యం కామ యా సత్యముచ్యితామ్ శా॥ 3/25.

మూఢుడా! బ్రాహ్మణు ఇంత కష్టము యెంతమాత్రం ఓర్చుకొనలేడు. నీ ధైర్యము క్షత్రయోచితముగా యున్నది. నిజం చెప్పు? నీవు క్షత్రియుడవా ? కాదా?

వసుషేణుడు అపుడు తనను సూత పుత్రునిగా పరిచయము చేసుకొంటాడు. విద్యనేర్చుకొనే గురువు ననుసరించి తాను బార్గవుడనని చెప్పుకొన్నట్లు కూడా అంటాడు. క్షత్రియ కులాంతకుడైన పరశురాముడు శిష్యుని క్షమించడు. బ్రహ్మాస్త్రానికై నీవు నన్ను మోసగించేవు కావున మృత్యువు సన్నిహితమైనపుడు బ్రాహ్మాస్త్రజ్ఞానము తిరోహితమగుగాక! అని శపించి, పంపివేస్తాడు.

శాస్త్ర విద్యలలో కూడా వసుషేణుడు ప్రవీణుడు అతడు వేదాది శాస్త్రములను అధ్యయనము చేసేడు. అతడు ప్రతిదినము వేదపఠనము, ఉపాసన మొ॥ చేసేడి వాడు. వసుషేణుడు సూర్యోపాసకుడు రోజు మధ్యాహ్నము వరకు సూర్యుని ఉపాసన చేసేవాడు.. ఆ సమయమున బ్రాహ్మణులు దానములు పొందుటకై అతనిని చేరెడివారు. ఆ సమయమున వసుషేణుడు అడిగినది లేదనెడి వాడు కాదు. అతని దాన శీలత అసాధారణమైనది. తరువాత కాలమునాడు కవులు అతని దానవిషయమై యెన్నో ఉపాఖ్యానములు చేర్చేరు.

వసుషేణుడు మొదటి నుంచీ దర్యోధన పక్షపాతి పాండవులపై, ముఖ్యముగా అర్జునిపై అతని ద్వేషము సహజాతము. ద్రోణాచార్యుని వద్ద విద్యనభ్యసించు సమయమున అర్జునునిపై ఆచార్యుని పక్షపాతగుణములె ఈ విద్వేషం జన్మించడానికి మూలకారణమై ఉంటుంది.

కుమారగుణ అస్త్రవిద్యాప్రాప్తిఅనంతరము ఆచార్యద్రోణుడు హస్తినాపురమున సభచేసి శిష్యుల విద్యాపాటవాన్ని ప్రదర్శిస్తాడు. ద్రోణుని శిష్యుడైన వసుషేణుడు కూడా రంగభూమిని ప్రవేశిస్తాడు. గురుని అనుమతితో తన వివిధ శస్త్రముల నైపుణ్యాన్ని చూపగా, ఆనందించిన దుర్యోధనుడతనిని ఆలింగనము చేసుకొంటాడు. వసుషేణుడు అతనితో స్నేహన్ని కోరి అనంతరము అర్జునుని ద్వందయుద్ధానికి ఆహ్వానిస్తాడు.

“ఆచార్య కృపుడు, అర్జునుని వంశపరిచయము తెలిపి, వసుషేణునితో “నీ వంశ పరిచయము తెల్పు. దాని తరువాతనే అర్జునుడు నీతో యుద్ధం చేస్తాడు” అని అంటాడు.

శ్లో॥ వెనముక్తస్య కర్ణస్య వ్రీడావనత మాననమ్
;సభా వర్షాంబూ విక్లిన్నం పద్మమా గతితంయధా! ఆది 136/34

ఆ మాటలు వినగానే వసుషేణుడు అధికమైన సిగ్గుతో అధోముఖుడై నిలబడి ఉంటాడు. అతని ముఖము వర్షజల్లోన్న వృంతచ్యుత పద్మమువలె కన్పడెను.

కురవంశీయుడైన పాండపుత్రులకు యుద్ధముచేయ తగిన కులము, వంశమర్యాద తనకు లేదని అతనికి తెలుసు. అతని పరిచయము సూతపుత్రుడు మాత్రమే ఆగ్లానితోనే అతడు తన పరిచయము తెలియజేయలేక మౌనముగా వుంటాడడు. దుర్యోధనుడు వెంటనేఆక్షణముననే వసుషేణుని అంగరాజుగా అభిషిక్తుని చేస్తాడు. ఇప్పుడు రాజుతో రాజపుత్రుని ద్వంద యుద్ధమున యెటువంటి అటంకం లేదు. వసుషేణుడు దుర్యోధనుని ఈ వదాన్యత యెన్నడూ మరువలేదు.

ఆ సమయమున కుమారుని అమంగళమునకు భయపడుచూ సభలో ప్రవేసించిన అతిరధునికి అభిషేకశిక్తమైన తన శిరస్సుని ఆన్చి వసుషేణుడు ప్రణామము చేయగా, భీముడు, సూతపుత్రుడని అతనిని సంభోధించి పరిహాసము చేయగా అతడు

శ్లో॥ గగనస్థం వినిస్యన్య దివాకరము దైక్షత ఆది 137/8

ఆకాశమున సూర్యుని వంక చూచుచూ దీర్ఘవిశ్వాసము విడుస్తాడు. (అయితే, ఆనాడే వసుషెణుడు తన జన్నవృత్తాము తెలుసుకున్నాడా? నిజముగా తెలుసు కొన్నా, తన పాలక జనకుని పట్ల అతని భక్తి శ్రద్ధలు మధుర తరములనుట అత్యుక్తి కాదు)

భీముని వెక్కిరింతకు దుర్యోధనుడు వెంటనే తగిన జవాబిస్తాడు. అతడు కూడా వసుషేణుడు ఉన్నతకులస్థునిగానే అనుమానిస్తాడు. అందుకే భీమునితో

శ్లో॥ కథ మాదిత్య సదృశం మృగీ వ్యాఘ్రం జనిష్యతి ఆది 137/36

ఆదిత్య సదృశుడైన ఈ పురుష వ్యాఘ్రము యొక్క తల్లి యెంతమాత్రము లేడి (మృగి) అయి ఉండదు. అని అంటాడు.

ఈ రంగస్థలమున వసుషేణుని కౌశల్యము చూచిన యధిష్టరుడు ఇటువంటి ధనుర్ధుడు పృద్వియందు ఉండబోడు అని అనుకుంటాడు.
ఈ రంగస్థల పరీక్షానంతరమే పాండవులయెడ వసుషెణుని ఈర్ష్య, అసూయ, పరిస్ఫుటంగా కనిపిస్తాయి. కొద్ది రోజులలతరువాత జతూగృహ రహస్యాలోచనమున ఇతనిని కూడా చూస్తాం

రంగస్థలమున భీముడు అతనిని నీచకుల జన్మడనని అవమానించిన కొద్ది కాలమునకే ద్రుపదరాజు తనయ, కృష్ణ, స్వయంవర సభామంటపమున అవమానిస్తుంది. వసుషేణుడు కూడా మిగిలిన రాజులతో ద్రౌపదీ స్వయంవరానికి వెళ్తాడు. యెందరో రాజులు, రాజకుమారులు లక్ష్యమును ఛేదించ ప్రయత్నించి విఫలులవుతారు. వసుషేణుడు

ముందుకు వెడలి, బాణము యెక్కుపెట్టి విడుచుసమయమున ద్రౌపది గట్టిగా నేను సూతపుత్రుని వివాహమాడను. అని తన తిరస్కృతిని తెల్పుతుంది. అవమానితుడైన వసుషేణుడు నిరాసుడై సూర్యుని దెస చూచి వెనుకకు మరలుతాడు.

ఈ అవమానకారణముననే పాండవుల యెడ ఈ వీరుని ఈర్ష్య శతగుణ ప్రవర్ధమాన మైంది.

భీష్ముడు ద్రోణుడు విదురుడు యెల్ల వేళలా దుర్యోధనునికి సదుపదేశములను చేసేడివారు. అవి దుర్యోధనునికి రుచించనట్లే వసుషేణునికి కూడా ఇష్టపడేవికావు. యెన్నో మార్లు గురుజనులను నీచమైన సంభోధన చేసేడి వాడు. ఇట్టి సంఘటనలు అతని చరిత్రలో యెన్నో ఉన్నాయి.

అన్ని పనులలోను అతడు కురురాజు కుడి భుజము వంటి వాడు. దుర్యోధనుని సుసర్గదోషమున అతడు పతనము చెందేడా లేక అతని సహచర్యమున దుర్యోధనుడు పతనమయ్యేడా అన్నది చెప్పడం కష్టం, పాండవుల యెడ వసుషేణుడు కూడా దుర్యోధనుని వలె అయిష్టుడు. నీచుడు కళింగరాజు కుమార్తెను స్వవయంవర సభనుంచి అపహరించి తీసుకొని వచ్చుటకై దుర్యోధనునికి ముఖ్యసహాయకుడగుతాడు. మగధరాజైన జరాసంధుడు ఒకప్పుడు వసుషేణుని ద్వైరథ యుద్ధమునకు ఆహ్వానిస్తాడు. ఆ యుద్ధములో వసుషేణుడే గెలుస్తాడు. ఓడిన మగధరాజుతన రాజ్యములోని మాలిన అనే నగరాన్ని ఇస్తాడు.

సూతుని గృహములో పెంచబడి నందున వసుషేణుడు శూద్రునివలే జాతకర్మాది విధులు కావించబడ్డాయి. అతడు శూద్రకన్యలను వివాహము చేసుకొన్నాడు. వృషసేన, భానుసేన, సుశేణులనే అతని కుమారులతో మనకు పరిచయం అవుతుంది. వీరందరూ కురుక్షేత్రయుద్ధమున పాండవులచేత చంపబడ్డారు.

ద్యూత సభలో దు:శ్శాసనుడు అవమానపరచుచూ పాంచాలిని తెచ్చి దాసీ అని సంభోధించగా, అట్టహాసము చేయుచూ అతనిని ప్రశంసిస్తాడు వసుషేణుడు. ధృతరాష్ట్రుని కుమారుడు వికర్ణుడు అబలయైన ద్రౌపది లాంఛనానికి, సభికులను నిందింపగా వసుషెణుడు అతనిని ధిక్కరించి, ద్రౌపది, వేశ్య అని పిలుచుటకు కూడా వెరువడు. అతని ఆదేశానుసారమే దు:శ్శాసనుడు ద్రౌపదీ వస్త్రాపహరణకు సంసిద్ధుడవుతాడు. ఇటువంటి నీచప్రవర్తన కాపురుషుల లక్షణము. నాడు స్వయంవర సభలో ద్రౌపతికి చేసిన అవమానానికి సమయము దొరికినప్పుడు బదులు తీర్చుకున్నాడు. కాని ఇటువంటి ప్రవర్తన వీరపురుషులకు ఉచితమైనది కాదనటంలో యెటువంటి సందేహం లేదు కర్ణుని

ప్రతీకార వాంఛ ఇంతటితో ముగియలేదు పాండవులకు, ద్రౌపదికి దాసజనుల కార్యములను వర్ణించి, కఠోరమైన వాక్యము తో బాధపెడతాడు.

రెండవమారు ద్యూతక్రీడలో ఓడి పాండవులు అరణ్యవాసమునకు వెడలి పోతారు. వారికి ఇంకేమి కీడు చేయగలమా అని దుర్యోధన, దుశ్శాసన,కర్ణ, శకునులు, రహస్యాలోచనా చర్చలు చేస్తారు. వసుషేణుడు, మనము ఊరుకున్న లాభములేదు రహస్యముగా ఒకమారు పాండవులపై ఆక్రమణ చేసి వారిని వధించిన నిష్కటక మగును, అని అంటాడు. అతని మాటల ప్రకారము కౌరవులు సిద్ధపడు అవసరమున కృష్ణద్వైపాయనుడు వచ్చి వారిస్తాడు. ఈ సలహాకూడా నీచమైనదే కాని వీరోచిత మైనదికాదు.

ద్వైతవనమున పాండవుల కష్టములను స్వయముగా చూచుటకు, తమ వైభవము ప్రకటించుటకు దుర్యోధనుడు ఘోష యాత్రకు సిద్ధపడతాడు. ఈ విషయంలో కూడా వసుషేణుడు యెక్కువ ఉత్సాహన్ని కనపరుస్తాడు గంధర్వులతోడి యుద్ధములో అతడే ముందుగా ఓడి పలాయనం చిత్తగిస్తాడు. దుర్యోధనునికి యెట్టిగతి ప్రాప్తించిందో చూసే అవకాశం కూడా కలుగలేదు.

అనంతరము భీమార్జునుల భుజబలము వల్ల దుర్యోధనుడు గంధర్వుల బంధమునుండి ముక్తి పొందుతాడు. సిగ్గుతో అతడు హస్తినానగరము ప్రవేశింపక దేహత్యాగమునకు సిద్ధపడతాడు. ఈ సమయమున వసుషేణుడు దుర్యోధనునితో పలికిన ప్రభోదవాక్యములు బాలకోచితములు, సిగ్గు, శరము వదలి పెట్టబడినవి. వాటి సారాంశం యేమిటంటే ధర్మరాజు నీ ప్రజాకర్షములోనే కాదు రాజు ఆపదలో ఉన్నపుడు ఆదుకోవడం అతని కర్తవ్యం నీవు ఇందులకు సిగ్గుపడవలసిన అవసరము యెంత మాత్రము లేదు.

దుర్యోధనునకు సంతోషము చేకూర్చుటకై దిగ్విజయాత్రకు వెడలి, వసుషేణుడు, యెన్నో ధనరత్నములను సంగ్రహించి తీసుకొని వస్తాడు. దుర్యోధనుని వైష్ణవయజ్ఞం పూర్తియైన పిమ్మట, కర్ణుడు, అర్జునుని వధించుటకు ఇతరులచే పాదప్రక్షాళనము కావించనను, మాంసము, సుర, భక్షింపను, అని ప్రతిజ్ఞచేస్తాడు.

పాండవుల పన్నెండు సంవత్సరముల అరణ్యవాసము పూర్తియై, అజ్ఞాతవాసకాలమున ఉన్న సమయం లో ఇంద్రుడు వృద్ధ బ్రాహ్మణ వేషమున వసుషెణుని సమీపించి కవచకుండలములను అర్థిస్తాడు. అవి ఇస్తే ప్రతి పక్షి వద్ద ఓడిపోవలసి వస్తుందని తెలిసినా వెనుతీయడు, వసుషేణుడు అంతకు క్రితమే సూర్యదేవుని వలన సంగతి తెలుసుకొనుట వలన ఇంద్రుని వెంటనే పోల్చుకొని, దివాకరుని వాక్యాను సారము

దేవరాజువద్ద వైజయంతియను శత్రుఘాతినిమైన అమోఘమైన అస్త్రము పొంది కవచకుండలములను దానము చేస్తాడు.

స్వహస్తములతో కవచమును కర్తనము కావించి దానము చేటుచే వైకర్తనుడనియు, కర్ణములనుండి ఛేదించి  కుండములను ఇచ్చెను. కావున కర్ణుడనియు అతడు ప్రసిద్ధిచెందెను.

కర్ణుని ఈ  అత్మ త్యాగము  అతని చరిత్రను యెంతో యెల్ల వేళలా ప్రక్కప్రక్కల కనిపిస్తూ ఉంటాయి.

విరాటరాజు గోవులను హరించుటకు దుర్యోధనుడు సైన్యముతో బయుల దేరుతాడు. భీష్మ, ద్రోణ, కర్ణ కృప, అశ్వత్థామాదులందరూ వెళ్తారు. కాని యుద్ధము కావించకుండా ఆ పని చేయలేకపోతారు. యుద్ధ క్షేత్రమున  బృహన్నల రూపమున ఉన్న అర్జునుని చూచి భీష్మ, ద్రోణులు ప్రమాదాన్ని శంకిస్తారు కాని కర్ణుని ఆత్మస్తుతి కోటలు దాటుతుంది. అతని ప్రగల్భములను విని ఓర్చుకొనలేక ద్రోణ, కర్ణ కఠోరమైన మాటలతో తిరస్కరిస్తాడు. భీష్మపితామహుడు మధ్యస్థుడై వారి తగవును ఆపుతాడు. కర్ణుడు కొద్ది సమయైలోనే ఆత్మస్తుతికి తగిన ఫలితాన్ని పొందుతాడు. ముందుగా కర్ణునితోనే బృహన్నల యుద్ధం చేస్తాడు. యెంతోకష్టంతో ప్రాణాలు రక్షించుకొని పారపోతాడు.

కర్ణుని రథం, ధ్వజం సంక్షిప్తంగా వర్ణించబడ్డాయి అతని రథమునుకు తెల్లని గుఱ్ఱాలు పూన్చబడి యున్నాయి. రథము యొక్క తెల్లని పతాకంలో, యేనుగును కట్టే శకలం గీయబడియుంది. అది  ఇంద్రధనస్సు వలె కనబడెడిది. అతని ధనస్సు బంగారము తాపడం కలిగి ఉండేది. దానిని విశ్వకర్మ ఇంద్రుని కొరకై తయారు చేసేడు. ఆ ధనస్సును ఇంద్రుడు పరశురామునకు దానము చేయగా, శస్త్రగురువైన పరశురాముని వద్దనుంచి కర్ణుడు దానిని పొందేడు. ఆ ధనస్సు పేరు విజయము యుయమార్లు అర్జునుని యెవరు నిలిచి పోరాడినా తన  శత్రువును తెలుసు కొనలేని కర్ణుడు ఆత్మప్రశంశ మానక, భీష్మద్రోణాదులచే చీవాట్లు తింటూ ఉంటాడు.

వనవాసకాలము, అజ్ఞాతవాసకాలము పూర్తికాగా ధర్మరాజు చేసిన సంధిప్రస్థావన తిరస్కరిస్తాడు.  దుర్యోధనుడు  దుర్యోధనుని ఈ ఔన్యత్యానికి ప్రధాన కారణము కర్ణుడే కర్ణుడు పదే పదే, భయ మెందుకు? నేను పాండవులను  నాశనము చేస్తాను. అని అంటాడు. భీష్ముడు, కర్ణుని ఈ ప్రగల్భములకు ఓర్చుకొనలేక అర్జునునితో నీవు తృణసమానుడవు కూడా కాదని స్పష్టగా చెప్తాడు. అవమానింప బడినకర్ణుడు, భీష్ముడు ప్రక్కనుండగా యుద్ధము చేయనని  ప్రతిజ్ఞ చేస్తాడు. కర్ణుని ఈ ప్రతిజ్ఞవలన కురుక్షేత్ర

యుద్ధమున దుర్యోధనునకు యెంతో అపకారం జరిగింది.

కురుసభకు దూతగా వచ్చిన కృష్ణుని బంధించుటకై చేసిన ప్రయత్నములలో కర్ణుడు కూడా ఉన్నాడు.

శాంతిని స్థాపించుటకై ప్రయత్నించి విఫలుడైన కృష్ణుడు, ఉపప్లావ్యమునకు తిరిగి వెడలుసమయమున కర్ణుని, దుర్యోధనుని నుండి వేరు చేయడానికి ప్రయత్నిస్తాడు. యెన్నో విధములైన ప్రలోభములను చూపించి కూడా ధృఢమనస్కుడైన కర్ణుని మనస్సు మార్చలేక పోతాడు. దుర్యోధనుని యెడ కర్ణుని కృతజ్ఞత అపరిమితమైనది. ఇక్కడ మనకు, కర్ణునకు తన జన్మ రహస్యము పూర్తిగా తెలుసు అన్న సంగతి తెలుస్తుంది. తనకు అసంగతి యేవిధంగా తెలిసిందో మాత్రం కృష్ణునికి చెప్పడు. ఈ ప్రసంగంలో అతని చరిత్రలోని మరియొక మంచి దెస కనిపిస్తుంది. కర్ణుడిలాగంటాడు.,

శ్లో॥ యదబృభమహం కృష్ణ కటూకానిస్మ పాండనాన్
ప్రియార్థం ధాత్రరాష్ట్రస్య తెన తప్యోహ్య కర్మణా ఉ॥ 141/45

కృష్ణా! దుర్యోధనునకు సంతోషము కలిగించడానికి నేను పాండవుల యెడ కటువాక్యములను పలుకు చుందును. ఆ దుష్కర్మలకు నేను అసంత్రుప్తుడను.

కురుక్షేత్ర యుద్ధము అనివార్యమైన తరువాత ఒక రోజు మధ్యాహ్నము కుంతీదేవి కర్ణుని వద్దకు వస్తుంది.

శ్లో॥ ఆత్మజస్య తతస్తస్య ఘృణిణ, సత్య సంధి న:
గంగాతీరె పృధా శ్రీషీ ద్వేదాధ్యయన నింబన మీ ॥ ఉ 144/ 27

కుంతీదేవి గంగాతీరమున సత్యసంధుడు, దయార్ధహృదయుడు అయిన కుమారుని వేదధ్వని వింటుంది. అతడు సకార్యుని దెస ఊర్థ్వ బాహుడై ఊది సూర్యోపాసనానతరము కుంతిని చూస్తాడు. ఆమెకు కర్ణద్వయము జోడించి, నమస్కరించి

శ్లో॥ రాధేయోహం రామాధిరధి: కర్ణ స్త్వమభివాదయె
ప్రాస్తా కి మర్థం భవతీ బ్రూహి కిం కరవాణి తె ఉ 145/1

రాధ అతిరధుల కుమారుడను, కర్ణుడు నాపేరు. మీకు నమస్కరించుచున్నాను. మీరు యెందులకు నావద్దకు వచ్చితిరి, తెలిపిన నెరవేర్చుదును. అని అంటాడు. జవాబుగా కుంతీదేవి, వత్సా! నీవు కుంతీ పుత్రుడవు. అతిరధసూతుడు నీ తండ్రి కాదు. నీవు నేను కనీన పుత్రుడవు. సూర్యదేవుడు నీ జనుకుడు. వత్సా! నీవు అర్జునునితో కలసి, యుధిష్టిరుని

ఐశ్వర్యమును అనుభవింపుము. నీవు అర్జునుడు కృష్ణ-బలరాముల వలె ఒకటైన మీకు అసాధ్యమైనది యేమియూ ఉండదు. దేవతలవలె పరిమృతుడైన ప్రజాపతి వలె నీవు పాండవులు సేవలు చేయుచూండ దీప్తి చెందుము. నీవు సర్వగుణములా పాండవ జ్యేష్టుడవగుటకు ఉపయుక్తుడవు. అర్జునుడు మరి నిన్ను సూత పుత్రుడవు అనకుండా ప్రవర్తింపుము. అని వేడు కుంటుంది.

అదే సమయమున సూర్యుడు కూడా కుమారా! నీతల్లిపలికినది సత్యము ఆమె వచనములను అనుసరించిన నీకు శుభము చేకూరును. అని పలుకుతాడు.

తల్లి తండ్రుల మాటలు, సత్యసంధుడైన కర్ణుని చలితుని చేయ జాలవు. అతడు తల్లితో క్షత్రియ జననీ! నీ మాటలను పాలించుట  నాకు ఉచితము కాని వాటిని పాలించుటకు నేను అసమర్థుడును.

శ్లో॥ అకరోణ్మయి యతీపాపం భవతీ సుమహత్యదుమ్
అపాకేర్ణోహస్మి, యన్మాతస్తతయశ: కీర్తి నాశనమ్
అహంచేత్ క్షత్రియోజాతో నప్రాస్తం క్షత్ర సత్రికయామ్
త్వత్కృతె కన్ను పాసీయ: శత్రు: కూర్యాన్మ మాహిత మ్॥ ఉ 146/ 5,6

మాతా! నన్ను నీవు త్యజించి న అపచార దోషముననే నా జీవితము నాకు శాపముగా  పరిణమించునది. నేను క్షత్రియ కులాంగనకు జన్మించినా, క్షత్రియోచిత సంస్కారములను పొందలేక పోయేను. నీ అపచారము వలననే నాకి దుర్గతి ప్రాప్తించినది. దీనికన్నా శత్రుత్వం ఇంకేమిటి ఉంటుంది? నా హీనమైన జీవితము యెడ మీ కెన్నడూ జాలికలుగ లేదు నేడు హటాత్తుగా ఇంతదయ  యేల చూపుచున్నావు?

శ్లో॥ నవైమమహితం పూర్వ మాతృవచ్ఛేష్టతం త్వయా
సామాం సంభోధయస్యద్య కెవలాత్మహితైషిణీ ॥ ఉ ॥ 146/8

పూర్వము నీవు యెన్నడూ  నా తల్లివలె నామంచికి ప్రయత్నించలేదు. నేడు ఆత్మహితార్థమై నాకు ఉపదేశము చేయు చున్నావు. నేడు కృష్ణార్జునులు ఒకటైనారు. వారికలియిక అందరికి  భయము కలిగించుచున్నది. నేడు నేను పార్థుని పక్షము  వహించిన అందరూ భయముతో  వారి పక్షము చేరితి ననరా? నేటివరకు పాండవులుకు నేను అన్నని తెలియదు.? నేడు యుద్ధసమయమున వారివద్ద కు మీ అన్నని వెడలిన క్షత్రియకులము నన్నేమనును? ధాత్రరాష్ట్రులు నన్ను అభిమానించి, ఆదరించు చున్నారు. నేడు వారియెడల కృతఘ్నత చూపగలవా?

తల్లీ! నేను సత్యము వచించుచున్నాను. కౌరవుల మేలు చేకూర్చుటకై పాండవులతో తప్పక యుద్ధము చేతును. అందువలన మీ మాటలను మన్నించలేను. మీరు నావద్దకు యెందులకు వచ్చితిరో ఆ మాటను మన్నించుటకు అర్జునుడు తప్ప మిగిలిన తమ్ములెవరైనను నేను వధింపను. అర్జునునితో మాత్రమే ప్రాణములొడ్డి యుద్ధము చేయుదును.

శ్లో॥ నడి జాతు నషిష్యంతి పుత్రా: పంచ యశస్విని
నిరర్జునా: సకర్ణా నా సార్జునా వా హతెమయి॥ ఉ॥ 146/23

యశస్వనీ1 నీకు పంచపుత్రులుందురు ఇందు సందేహము లేదు. అర్జునుడు హతుడైన కర్ణునితో ఐదుగురు కుమారులుందురు. నేను మరణించిన అర్జునునితో నీకు ఐదుగురు కుమారులుందురు.

కర్ణుని ఈ ప్రతిజ్ఞనువిని కంపిత దేహముతో కుమారుని ఆలింగనము చేసుకొని కుంతి వెనుదిరిగిపోతే ధీమంతుడైన కర్ణుడు తనగృహమునకు మరలుతాడు.

ఈ కర్ణ-కుంతీ సంవాదములో కర్ణుడు కపటము లేకుండా తన క్షోభను తల్లికి తెలియజేస్తాడు. యెట్టి సమయంలోనూ ధైర్యమును కోల్పోడు. తల్లి ఆగమమునది సార్థకము చేయుటకు అతడు చేసిన ప్రతిజ్ఞ కూడా అతని ఉదారహృదయమును తెలియచేస్తుంది కాని అతని ఈ ప్రతిజ్ఞ వలన దుర్యోధనునికి హాని జరిగింది. దీనవలన కర్ణుని చరిత్రలో భావవేశము కనిపిస్తుంది.

కురుక్షేత్ర సంగ్రామము ఆసన్నమైనది. దుర్యోధనుడు సర్వసేనాధిపతి యైన భీష్మని రథాధిగణులను నిర్ణయము చేయమనిన భీష్ముడు అందరి సంగతి చెప్పచూ, అందరికన్నా ముఖ్యమైన సహాయకుడని నీవు తలంచుచున్న కర్ణుడు, అతిరథుడు కాదు. రథికుడు కూడా కాదు.

శ్లో॥ విముక్త: కవచెనైష సహజేన విచెతన:
కుండలాఖ్యాంచ దివ్యాఖ్యాం నియుక్త: సతతం ఘ్రుణీ
అభిశాపాశ్చ రామస్య బ్రాహ్మణష్య చ భాషణాత్
కరణానాం వియోగాశ్చతెనమె అర్థర థో మత: ఉ 167/ 5,6.

కవచకుండల విహీనుడు, పరశురాముడు, బ్రాహ్మణులచే శపించిబడిన వాడు, స్వభావముగా మూర్ఖుడు, పరనిందా తత్పరుడైన కర్ణుని అర్ధరథునిగా నేను పరిగణిస్తున్నాను.

ఆచార్య ద్రోణుడుకూడా, అహంకారియు, ప్రతి యుద్ధములోను వెన్నుచూపెడు

అటువంటి వాడు అయిన కర్ణుడు అర్ధరథుడనే నిర్ణయిస్తాడు.

భీష్మద్రోణుల మాటలు విని అత్యంత కుపితుడైన కర్ణుడు భీష్మునకు కఠోరమైన వాక్యములు వినిపిస్తాడు ఆఖరుగా దుర్యోధనునితో భీష్ముని సర్వసేనాధిపతిగా నిర్ణయించేవుకావున

శ్లో॥ నాహం జీవితి గాంగెయో యోతస్యరాజన్ కథంచన
హతెభీష్మెతూ యోద్ధాస్మి సర్వైరేవ మహా రథై: ఉ 167/29

రాజా! భీష్ముడు జీవించియుండగా నేను యెంత మాత్రము యుద్ధము చేయను. భీష్ముడు నిహతుడైన తరువాత మహారథులను కలసి యుద్ధము చేయుదును.

కర్ణుని మాటలకు భీష్ముడు కూడా కోపంతో కర్ణుని మాటలాడగా దుర్యోధనుడు మంచి మాటలతో ఉబయులను శాంతపరుస్తాడు.

యెవరెన్ని రోజులలో పాండవులను జయింప గలగురని దుర్యోధనుని ప్రశ్నకు భీష్మద్రోణులు దివ్యాస్త్రముతో నెలదినములలో సంభవమని అంటారు. ఆచార్య కృపుడు నెలదినములని, అశ్వత్థామ పదిరోజులని అంటాడు. ఆఖరిని

శ్లో॥ కర్ణస్తు పంచరాత్రెణ ప్రతి జ్ఞమహాస్త్రచిత్ ఉ 195/20

మహాస్త్రవిదులైన కర్ణుడు ఐదుదినములలో పాండవులను జయింతునని శపధం చేస్తాడు.

కర్ణుని మాటకు భీష్ముడు అట్టహాసముచేసి, రాధేయా! యుద్ధక్షేత్రమున కృష్ణార్జునులకు యెదురుపడెంత వరకే ఇటువంటి ప్రగల్భములనే పలుక గలవు అని తస్కరిస్తాడు.

ఈ మాటలు కర్ణుని అహంకారాన్ని తెలియచేస్తాయి.

కృష్ణార్జునుల సామర్థ్యము తెలిసి ఉన్నా ఇటువంటి మాటలు అనడానికి సిగ్గు పడడు. దుర్యోధనుని అనంద పరచడానికి అన్నట్లుగా అనిపించదు. కర్ణుని చరిత్రలో ఆత్మస్తుతి ప్రభలతరమై ఉంది.

యుద్ధము ఆరంభము అయిన వెంటనే కృష్ణుడు, కర్ణుని సమీపించి, నీవు భీష్ముడు జీవించియుండగా యుద్ధము చేయనని విన్నాను. అదే నిజమైతే భీష్ముడు మృతి వరకు పాండవ పక్షము వహించి యుద్ధము చేయమని కోరుతున్నాను. తరువాత కౌరవుల పక్షము చేరవచ్చును అని ఆహ్వానింపగా కర్ణుడు

శ్లో॥న: ప్రయం కరిష్యామి ధాత్ర రాష్ట్రాస్య  కేశవ
త్యక్త ప్రాణాంహి మాం విద్ధి దుర్యోధన హితైషిణమే॥ భీ 43/92

కేశవా నేను దుర్యోధనునికి అప్రియకార్యము చేయ లేను. దుర్యోధన హితార్థము నేను ప్రాణములను విడచుటకు కూడా సిద్ధముగా ఉన్నానని తెలుసుకొమ్ము అని అంటాడు.

కర్ణుని కృతజ్ఞత అనన్యసామాన్యమైనది దానికి అతడెన్నడూ పరిత్యజించ లేదు
యుద్ధము యెనిమిదవ రోజు వరకు కౌరవుల పక్షమే యెక్కువ హాని కలిగినది. ఆ రోజు సాయంకాలం కర్ణ దుర్యోధన దుశ్శాసన, శకునులు రహస్యాలోచనము చేస్తారు. భీష్మ, ద్రోణ, కృపాదులు యెమియూ చేయలేక పోతున్నారు.? ఇపుడు యెమి చేయాలి.? అని ప్రశ్నిస్తాడు దుర్యోధనుడు.

రాజా! నీవు విచారించవలదు. భీష్ముడు శస్త్రత్యాగము చేసిన వెంటనే నీ విజయము నిశ్చయము. నీవు భీష్ముని అస్త్రములను వదలుమనము. అనంతరము నేను ససైన్యముగా పాండవులను వధింతును అని ధైర్యముగా కర్ణుడు అనిన మాటలు విని దుర్యోధనునకు మరల విజయము పొందుదునన్న ఆశ కలుగుతుంది.

కర్ణుని  ఇట్టి అహంకారపూరితమైన వచనములు అతని ప్రకృతి సిద్ధములు
సంగ్రామము పదవదినమున భీష్ముడు పతనము చెందేడు. ఈ మారు కర్ణుడు కూడా కొద్దిగా భయపడుతాడు. అతడు అశ్రుపూరిత నయనములతో

శ్లో॥ అభ్యాత్య పాదామో రస్య నిపపాత మహాద్యుతి: ఇత్యాది భీ 122/4,5,

భీష్ముని పాదములపై పడి ఇలాగంటాడు. కురుశ్రేష్టా ! నీ పరమ  ద్వేషి, చక్షుశూలము అయిన రాధేయుడును నమస్కరించుచున్నాను. సస్నేహముగా అతనిని ఆలింగనము చేసుకొని భీష్ముడు నాయనా నీవు కుంతీ పుత్రుడవు సూర్యదేవుడు  నీ తండ్రి నీవు రాధాఅతిరధుల కుమారుడవు కాదు నారద మహర్షి,  వ్యాసభగవానులవలన నాకు ఈ సంగతి తెలిసినది నీ వన్న నాకు యెట్టి ద్వేషమూ లేదు. నీ ఔద్ధత్యము తగ్గుట కొరకే కఠినమైన వాక్యములను పలికెడి వాడను. అని మరల

శ్లో॥ అకశ్మాత్ పాండవాన్ సర్వానవాక్షిపసి సువ్రత

..........................................................................................

జతోహసి ధర్మలోసేన తత్స్తో బుద్ధిరీ దృశీ
నీచాశ్రయాన్మాత్స రేణ ద్వేషిణీ గుణినాయసి తెనాసి బహుశో ఋక్షం శ్రావిత: కురుసంసది॥
భీ ॥ 122/11 - బి

కర్ణా! కారణము లేకుండా నీవు పాండవులను ద్వేషింతువు. ధర్మసంగతముగా నీ జన్మకలుగలేదు. అందువలన నీకిట్టి బుద్ధి కలిగినది నీచుల సంసర్గమున నీ చరిత్ర కలుషితమైనది. అందువలననే గుణవంతులను ద్వేషింతువు అందువలననే కురుసభలో నీతో కఠోరమైన మాటలంటిని. అని స్పష్టముగా తెలియజేస్తాడు.

అనంతరము భీష్ముడు, కర్ణుని శాస్త్రజ్ఞానము, సత్యప్రీతి, వీరత్వవము, యెన్నో విధముల పొగిడి పాండవులతో సంధి చేసుకోమని ఉపదేశము చేస్తాడు. కర్ణుడిలాగ జవాబు ఇస్తాడు. మహానుభావా! నాకు ఇది అంతయూ తెలుసును. పాండవుల యొక్కయు, వాసుదేవుని యొక్కయు శౌర్యవీర్యములు నాకు తెలియనివి కావు.

శ్లో॥ అవకీర్ణత్య హం కుంత్యా సూతీనచ వినర్ధితా:।
భుక్యా దుర్యోధననైశ్యర్యం నమిధ్యా కర్తు ముత్సహే॥
వసుదేవ సుతో యశ్వత్ పాండువార్భె ధృధవ్రత:।
వ సూ చైవ శరీరంచ పుత్రదారాం తధా యశ:।
సర్వం దుర్యోధన స్యార్థె త్యక్తం మే భూరి దక్షిణ ॥

..........................................................................................................

నచ సక్యత న గ్రష్టూం వైరమేతత్స సుదూరుణమ్।
ధనుంజయేన యుద్ధేహ్యం యూధి సంప్రీత మానస:।
అనుజ్ఞా తత్యయా వీర యుద్ధ్యేయమితి మే మతి:
యదుక్తం విప్రతీపం నా సంరంభో శ్చాపలాత్తధా।
షన్మయేహ కృతం కించిత్తన్మోత్యం క్షంతు మర్హ సి॥ భీ 122/22-33

నేను కుంతి వలను పరిత్యక్తుడనై సంతునిచే పెంచబడితిని. నేను దుర్యోధనుని ఐశ్యర్యమును అనుభవించుచున్నాను. అతనిని నేను పరిత్యజింపజాలను. కృష్ణుడు యేవిధముగా పాండవుల మేలుకై ప్రయత్నించుచుండనో, నేను నాఅర్ధము, శరీరము, భార్యపుత్రులను యశస్సును కూడా పణముగా నొడ్డి దుర్యోధనుని హితార్థము ప్రయత్నము చేయుదును. అందువలన పాండవ వైరము మానుట కల్ల.

మహావీరా! నీవు నాకు అనుమతి ఇమ్ము. నీ అనుమతిని పొంది కృష్ణచిత్తుడవై అర్జునునితో యుద్ధమొనర్తును. క్రోధముతోను, చాపాల్యమునను నీ యెడ పలికిన కఠిన వాక్యములను, కార్యములను క్షమింప ప్రార్థించుచున్నాను.

కర్ణుని వచనము విని భీష్ముడు వత్సా నీవు పాండవుల యెడ వైరభావమే వీడలేక పోయిన

శ్లో॥ యుద్దస్యు నిరహంకారో  బలవీర్య వ్యసో(శ్రయ:
ధర్మ్యార్థి యుద్ధాచ్ఛె యోహ న్యత్ క్షత్రియశ్యన విద్యతె                    భీ 122/37

అహంకారమును విడిచి యధాశక్తి, యద్ధము కానింపుము. ధర్మసంగతమైన యుద్ధము కన్నా క్షత్రియునకు శ్రేయస్కరమైనది. వేరోకటి లేదు అని అంటాడు

భీష్ముని అనుమతి తీసుకొని మరల నమస్కరించి కర్ణుడు, రోదించుచూ, రథము నెక్కి దుర్యోధనుని వద్దకు బయలు దేరుతాడు.

ఈ భీష్మ-కర్ణ సంవాదములో కర్ణుని చరిత్ర యెంతో చక్కగా చిత్రీకరించబడినది. దుర్యోధనుని యెడ కృతజ్ఞత, తన దుష్కర్మలపై అనుతాపము అతని మహానీయతను పరిస్పుటము చేస్తాయి.  దుష్కృతరాశి అతని కంటి నీటితో తుడుచుక పోయినట్లు అనిపిస్తుంది.

యుద్ధములో ముందు పదిరోజులు కర్ణుడు అస్త్రము పట్టలేదు. అభిమన్యుని మృతి అనంతరము జయద్రధుని  సంహరింతునని అర్జునుడు చేసిన ప్రతిజ్ఞ విని దుర్యోధనుడు కర్ణుని శరణాపన్నుడవుతాడు. ఈ లోపుననే భీమార్జునుల రణ కౌశల్యము చూచి కర్ణుడు కూడా కొంత భీతి చెందాడు. అతడు దుర్యోధనునితో ఇలాగంటాడు.

శ్లో॥ అద్య యోత్స్యే హార్జున మహం పౌరష: స్యయ్యాపాశ్రిత:
తృదర్థం పురుషవ్యాఘ్ర జయోదేవే ప్రతిష్ట:॥                    ద్రో 143/30

ఓ పురుష వ్యాఘ్రా! నేడు నా సర్వశక్తిని ఉపయోగించి అర్జునుని తో యుద్ధము చేయుదును. కాని యుద్ధమందు విజయము దైవాధీనముకదా? ఉగ్రపేరుషవాదియైన వీరపురషుడు నేడు భగవంతుని శరణుజొచ్చుచున్నాడు.

ద్రోణునిచే పన్నబడిన వ్యూహమును ఛేదించి అర్జునుడు జయద్రధుని సంహరించెడు. ప్రియశిష్యుడైన అర్జునుని యెడ సేనాధిపతియైన ద్రోణాచార్యుని ప్రేమయే ఈ పరిస్థితికి కారణమని అనుమానిస్తాడు దుర్యోధనుడు  అ సమయమున కర్ణుడు దుర్యోధనునితో రాజా ఆచార్యుని సందేహించుట ఉచితము కాదు.  అతడు వృద్ధుడు ప్రతిపక్షియైన అర్జునుడు కృతి, దక్షుడు, శ్రేష్ఠధనుర్ధుడు. విధివిధనమున యెవ్వరు మాత్రము తప్పించగలరు.  మనము ఇంత  ప్రయత్నము చేసికూడా జయద్రధుని రక్షించ లేక పోయెము. యెన్నో విధముల ప్రయత్నము చేసియూ పాండవులను వధించ లేక పోయితిమి. యధాశక్తి యుద్ధము చేయుము. ఫలితము విధి లిఖించియే యున్నాడు. అని  కర్ణుడు అన్నమాటలు, అతడు అర్జునుని  రణకౌశలము చూచి  నిరాశ చెంది యున్నట్లు

అనిపిస్తుంది. అతడు అర్జునుని ప్రశంశించుటకు కూడా వెనుకాడుటలేదు. కాని ఇంద్రుడు ఇచ్చిన అమోఘమైన అస్త్రము చూచుకొని అర్జునుని వధింతునన్న ఆశను పోషించుచున్నాడు.

యుద్ధక్షేత్రమున అర్జునుని ప్రతాపముని చూచి భయపడిన దుర్యోధనుని ఉత్సాహపరచి, ఆస్ఫాలనము చేయుచూ కర్ణుడు

శ్లో॥ పరిత్రా మిహ ప్రాప్తో యది పార్థం పురందర:
తమ ప్యాస్తు పరాజిత్య తతో హంతాస్మి పాండవన్॥ ద్రో 156/5

నేడు పురందరున్ అర్జునుని రక్షించుటకు దిగివచ్చినా ఇంద్రుని కూడా ఓడించి, అర్జునుని వధింతును.

శ్లో॥ సర్వేషా యేవ పార్థానాం ఫాల్గుణో బలవత్తరా:
తశ్యాయోఘాం విమోక్ష్యామి శకిం శత్రు వినమ్రితాం ఇత్యాది ద్రో 1256/8 -11

కుంతీ తనయులలో అర్జునుడే శ్రేష్టుడు ఇంద్రుడిచ్చిన అస్త్రమును అతని మీదనే ప్రయోగింతును. అర్జునుడు నిహతుడైన అతని అన్నదమ్ములు నీకు వశమగుదురు. లేదా మరల అరణ్యములకు మరలి పోవుదురు. నేను బ్రతికుండగా నీవు చింతించ వలసిన అవసరము లేదు. పాండవ, పాంచాల కేకయ, వృష్ణి, వంశాదులందరనీ నేను సంహరింతును

అని ధంభముగా పలుకగా కృపాచార్యుడు కఠిన వాక్యములతో తిరస్కరించి, వేళాకోళం చేస్తాడు. కర్ణుడు ఊరుకొనక మరల వాసన దత్త శక్తిని జ్ఞప్తికి తెచ్చి కృపాచార్యునితో నీచముగా మాటలాడి ఆఖరుగా మరల మాట్లాడిన నాలిక కోసివేస్తానని అంటాడు.

మేనమామకు జరిగిన అవమానమునకు కోపించి అశ్వత్థామ కత్తిని ధరించి కర్ణుణి సంహరింతునని సిద్ధపడతాడు. దుర్యోధనుడు కృపాచార్యుడు అతనిని ఆపుతారు. దుర్యోధనుడు అనునయ వినయవాక్యములతో ఇద్దరు కొంత శాంతింప జేస్తాడు.

మరల యుద్ధము ఆరంభమైనది. కర్ణుడు వీరవిహారము చేయసాగెను. కృష్ణునకు కర్ణుని వద్ద వైజంతి అస్త్రము ఉన్నట్లు తెలుసు అందువలన అర్జునుడు అతని సమ్ముఖమునకు చనకుండా జాగ్రత్తపడుతుంటాడు.

పదమూడవ దినము సాయాంకాలమైనను యుద్ధము ఆపరు, రాత్రి కూడా యుద్ధం చేస్తారు. ఆ యుద్ధములో భీమునకు హిడింబి వలన కలిగిన కుమారుడు ఘటోత్కచుకుడు పాల్గొంటాడు. కృష్ణుని ఆదేశానుసారమే కర్ణ, ఆశ్వత్థామాదులతో యుద్ధము చేయుటకు ఆతడు సిద్ధపడతాడు. మాయావియైన ఘటోత్కచునితో జరిగిన యుద్ధములో కౌరవపక్షమున అసంఖ్యాకులైన సైనికులు మరణిస్తారు. ఘటోత్కచుని విక్రమమునకు దుర్యోధనుడు భయపడతాడు. తనతో తీవ్రముగా పోరాడుచున్న ఘటోత్కచుని చూచి కర్ణుడు కూడా ప్రమాదం శంకిస్తాడు. దుర్యోధనుని పక్షము వహించి పోరాడిన అలాయుధుడను రాక్షసుని ఘటోత్కచుడు సంహరిస్తాడు. కౌరవ పక్షమున త్రాహి, త్రాహి అని కేకలు మిన్నంటుతాయి. కౌరవసైన్యమును ఘటోత్కచుడు నిశ్చిహ్నము చేయమని భీతితో కౌరవులు కర్ణుని ఇంద్రదత్త శక్తిని ప్రయోగింపుమని ప్రార్థిస్తారు. ఆ పదను గుర్తించిన కర్ణుడు శక్తిని ఘటోత్కచునిపై ప్రయోగించక తప్పదు.

ఘటోత్కచుడు మరణించేడు. కర్ణుడు నేడు శక్తిహీనుడని కృష్ణుడు ఆనందంగా నవ్వుచూ అర్జునుని కౌగిలించుకుంటాడు. అర్జునుని వధించుటకు జాగ్రత్తపరచిన అస్త్రము ఘటోత్కచుని సంహరించి అంతర్హితమైంది.

పరిస్థితులకు లొంగి కర్ణుడు వైజయంతి అస్త్రము ప్రయోగించ వలసి వస్తుంది, నిజమే కాని అతడు స్థిరచిత్తుడై ఉన్నయెడల దానిని సంరక్షించుకొని ఉండేవాడు. వక్రించిన భాగ్యముచే అతని మనస్సు చెదిరినందులకు విచారం కలుగుతుంది. కృష్ణుని బుద్ధిబలము వలననే కర్ణుని చేతులు రిక్తమయ్యేయి.

పదహారవదినమున ద్రోణాచార్యుని పతనానంతరము కర్ణుడు సర్వసేనాధిపత్యం వహిస్తాడు. అభిషిక్తుడయిన వెంటనే కర్ణుడు తన స్వభావ సిద్ధమైన అహంకారంతో

శ్లో॥ జేష్యామి పాండవాన్ సర్వాన్ సపుత్రాన్ స జనార్ధనాన్,

..........................................................................................................

స్థిరో భ వ మహారాజా జితాన్ నిద్ధిచ పాండవాన్॥ క 10/40, 41

సపుత్రకముగా పాండవులను జనార్ధన సహితముగా ఓడింతును. మహారాజా! నీవు స్థిరుడవు కమ్ము పాండవులు నశించితరని తలంచుము. అని దుర్యోధనునకు ఉత్సాహము పుట్టస్తాడు. తన విజయ మనెడి ధనస్సు అర్జునుని గాండీవము కన్న శ్రేష్ఠ తరమైనదని కావున తప్పక తాను అర్జునుని ఓడింతునని సాహసవీరవచనములతో దుర్యోధనుని మనస్సులో కొత్త ఆశ పుట్టిస్తాడు.

అర్జునునకు కృష్ణుడు సారధ్యము వహించి సహాయపడుచున్నాడని తనకు ఉపయుక్తుడైన సారధి దొరికిన బాగుండునని, తనే శల్యుడు అందులకు తగిన వాడని యెంచుకొని శల్యుని పొగడుతాడు కర్ణుడు.

దర్యోధనుని ముఖత: ఈ మాటలు విన్న శల్యుడు ముందు కోపంతో చిందులు వేస్తాడు. ఈ ప్రస్థావన తనకు అవమానకరమైనదని భావిస్తాడు. దుర్యోధనుడు అతనిని యెన్నో రకాలుగా ప్రీతి వచనములు పలికి, నీవు కృష్ణుని కన్నా కూడా శక్తిమంతుడవు. వీరపురుషుడవు అని పొగుడుతాడు. పొగడ్తలుకు ఉబ్బిన శల్యుడు కర్ణుని రథసారధిగా ఉండడానికి ఒప్పుకుంటాడు. కాని రణక్షేత్రమున మనస్సు కి తోచిన మాటలు అంటానని, అందులకు కర్ణుడు యేమి అనడానికి వీలు లేదని అన్న షరతుతో దుర్యోధనుడు ఒప్పుకోక తప్పదు.

కర్ణుని జన్మవృత్తాంతము తెలియక పోయినా అతడు సూతుడు కాదని తప్పక ఉన్నత వంశస్థుడై ఉంటాడని దుర్యోధునుడు భావిస్తాడు. అందుకే శల్యునితో

శ్లో॥ నాపి సూతకులే జాతం కర్ణం మన్యే కథంచన।
దేవ పుత్రమహం మన్యే క్షత్రియాణాం కులధ్భవం॥
కథ మాదిత్య సదృశం మృగో వ్యాఘ్రం జనిష్యతి

.......................................................................................................

మహాత్మా య్యేష రాజేంద్ర రామశిష్య: ప్రకాసవాన్ క 34/154- 158

కర్ణుడు సూతవంశజాతుడునిన నేను యెంత మాత్రం నమ్మలేను. అతడు క్షత్రియజనని సంతానమని, దేవపుత్రుడని నా నమ్మకము. ఆ దిత్య సదృశ్యడైన ఈ నరవ్యాఘ్రుని తల్లి మృగి కాగలదా? రాజేంద్ర! ప్రతాపవంతుడైన కర్ణుడు పరశురాముని శిష్యుడని తెలుసుకొనుము.

కర్ణుడు యుద్ధక్షేత్రమున ధర్మరాజు, భీముడు, నకులుడు, సహాదేవులను ఒక్కొక్క సమయమున ఓడించి అవకాశము దొరికినను వధింపక వదిలివేసేను కుంతి వద్ద చేసిన ప్రతిజ్ఞ నిలుపుకొనటుకై అతడట్లు చేసేను.

దుర్యోధనుని పొగడ్తలకు పొంగిపోయి, అహంకారముతో రథము నధిరోహించన వెంటనే కర్ణుడు, నేడు యుద్ధమున నాకు అర్జునుని చూపిన వ్యక్తికి అశేషమైన ధనము ఇస్తాను. అతడు యేదికోరితే అది ఇవ్వడమే కాక కృష్ణార్జునుల వధించి వారి సంపత్తిని కూడా అతనికి ఇస్తాను! అని సాహంకారముగా ఘోషణ గావించి శంఖము పూరించి యుద్ధమునకు బయలు దేరుతాడు.

కటువాక్యములతో కర్ణుని తేజోహాని కలిగిస్తానని ధర్మరాజుకు వాగ్దానము చేసిన శల్యుడు యుద్ధసమయమున అర్జునుని, కృష్ణుని పొగుడుతూ వారిని సింహములతో పోల్చి, కర్ణుని నక్కతో పోలుస్తాడు.

అనంతరము రథ సారధి ఉభయులు వాగ్యుద్ధమునకు దిగి, జాతి, కులం మతం యెత్తి చెప్పి పాండవుల తో యుండగా దుర్యోధనుడు యెంతో కష్టంతో వారిని శాంతపరుస్తాడు.

ఇందులో అవమానము పొందిన కర్ణునితో హాని జరుగుటకూడా దైవ విడంబనే తాను బ్రహ్మణుని వలన శపింపబడిన సంగతి తెలియజేస్తూ కర్ణుడు, శల్యునితో –

శ్లో॥ తస్మాద్ విభేమి బలవత్ బ్రాహ్యణవ్యా కృతాదహమ్ క 42/42

(కృష్ణార్జునులకు నేను భయపడుట కాదు. బ్రాహ్మణులు వచనములు యెన్నడూ వ్యర్థము కావు) అందులకే బ్రాహ్మణుని శాపవచనములకు భయపడుచూ ఉన్నాను. అని అంటాడు

గురువైన పరశురాముని యెక్కయు, బ్రాహ్మణుని యొక్కయు శాపములు జ్ఞాపకము వచ్చినపుడల్లా కొద్ధిగా భయపడతూ కర్ణుడు ఉండేవాడు. ఇందులో సందేహము లేదు కాని అతడు సేనాధిపతి అయిన పిమ్మట అమిత విక్రమముతో యుద్ధము చేసేడు.

కర్ణార్జునుల యుద్ధము జరిగిన రోజు, అనగా కురుక్షేత్ర సంగ్రాము జరుగు పదిహేడవ దినమున కృష్ణుడు అర్జునితో ఇలాగంటాడు.

శ్లో॥ అన శ్యాలతు మయా వాచ్యం యత్ పథ్యాం తనపాండెవ
బా వమంస్థా మహాబాహో కర్ణమాహ నశోభినబ్॥
కర్ణోహి బలవాన్ ధృప్త: కృవాస్త్రశ్చ మహారథ:
కృతీచ చిత్ర యోధీచ దేశ కాలశ్య కోవిద:
బహ నాత్రి కి ముక్తిన సంక్షి పా చ్ఛృణు పాండవ
తృత్ సమం తద్విశిష్టం నా నున్యే కర్ణం మహా రథం॥ క 72/ 23 –25

పాండవా! నీకు హితము కలిగించు మాటలు చెప్పుట నా కర్తవ్యము. కర్ణుడు బలవంతడు, తేజస్వి శస్త్రవిశారదుడు మహారధి, కుశలజ్ఞుడు యెన్నో యుద్ధములు అభిజ్ఞత కలిగిన వాడు, దేశకాలవిదుడు, యెక్కువగా చెప్పడమెందులకు, సంక్షిప్తంగా చెప్పాలంటే కర్ణుడు నీ సరిజోడు. అధికుడను కూడా అతిశయోక్తి కాదు.

ఈ మాటలతో అర్జునుని సతర్కుడిని చేయడమే కాక అతని క్రోదము వృద్ధి పరచుటకై ;

శ్లో॥ యచ్ఛ యుష్మాసూ పాపం వై ధాత్ర రాష్ట్ర: ప్రయక్షవాన్
తత్ర సర్వత్ర దుష్టాత్మా కర్ణ: పాప మతిర్ముఖమ్॥ క 73/69

దుర్యోధనుడు మీ యెడ ఒనరించిన పాపా కార్యము లన్నిటియందు దుష్టాత్ముడు, పాపాత్ముడు అయిన కర్ణుడు ముఖ్యుడై ఉన్నాడు. అని అభిమన్యుని అన్యాయముగా చంపుట యందు కర్ణుని పాత్ర, అభిమన్యుని మృతి అనంతరము దుర్యోధన, కర్ణాదుల వికట్టహాసము అర్జునునికి చెప్పి ఉత్తేజితుడిని చేస్తాడు.

పదిహేడవ దినమందు కర్ణుని తేజమున వ్యాకులపడుచున్న పాండవ సైన్యమును చూసి అర్జునుడు, కర్ణుని వదింప కృతనిశ్చయుడవుతాడు. ముందుగా అర్జునుని బాణమున కర్ణుని కుమారుడు వృషసేనుడు నిహతుడవుతాడు. కుమారుని మృతిని గాంచి శోకమున ఆగ్రహపూరితలోచనములతో అర్జునికి యెదురగా రథము త్రిప్పి కర్ణుడు పదిబాణమలతో అర్జునిని క్లేశపరుస్తాడు. ఇద్దరు మహారథుల మధ్య భీషణమైన ద్వైరథ యుద్ధము ఆరంభము అవుతుంది. కర్ణుడు సర్పముఖము తోనున్న భీషణమైన ఒక బాణము వేస్తాడు. పాండవ దహన కాలమున తన తల్లిని చంపేడన్న కోపముతో అర్జునునిపై పగసాధించుటుక సుముఖుడనే నాగుడు యోగబలమున కర్ణుని తుణీరమందు త్మగోపనము కావించుకొని ఉన్నాడు. ఈ సంగతి కర్ణునకు తెలియదు. సంగతి తెలుసుకొన్న కృష్ణుడు కాలి బొటకన వ్రేలితో రథాన్ని కొద్దిగా భూమిలోనికి అణుస్తాడు. అందువలన బాణము అర్జునిని కిరీటము మాత్రమే పడద్రోయ గలిగింది. మరి ఎటువంటి అపకారము జరగలేదు.

ఆ నాగడు అర్జునుని వధించుటకై సహాయము చేతునని కర్ణుని చేరగా అతడు తిరస్కరిస్తూ

శ్లో॥ ననాను కర్ణో హ్యద్య రణె సరశ్య
బలం సమస్తయా జయం సభూషేత్॥ క 90/47

కర్ణునకు నేడు ఇతరుల శక్తి, సహాయతలతో జయము పొందు కాంక్షలేదు. అని అంటాడు. ఇందు కర్ణుని అసాధారణ వీరత్వము, నైతిక చరిత్ర కనిపిస్తాయి.

సర్వశక్తిని వినియోగించి కర్ణుడు ఘోరమైన సంగ్రామమున లిప్తుడై ఉండగా అతని రథము యొక్క యెడను చక్రము భూమిలోనికి కృంగి పోతుంది. బ్రహ్మాస్త్రజ్ఞానము తిరోసితమవుతుంది. అతడు విషన్న మనస్కుడై రథము దిగి చలించిన మనస్సుతో దైవాన్ని,

తన దురదృష్టాన్ని నిందిస్తూ, కంట నీటితో అర్జునుని వేడుకుంటాడు.

శ్లో॥ ....... ముహూర్తం క్షమ పాండవా।
సవ్యం చక్రం మహీగ్రస్తం దృష్ట్వా దైవాదిదం మమ॥
పార్ధ కాపురుషా చీర్ణమభిసంధిం వివర్జయ॥
నమాం రథస్తో భూమి ష్టయ సజ్జం హంతీమర్హసి క 90/1౦3 -108

పార్థా! ముహూర్తకాలము ఆగుము. దైవవశమున నా యెడమ రథ చక్రము భూమిలోనికి కూరుకుపోయింది. దానిని అవకాశముగా తీసుకొని కాలపురుషునివలె ప్రవర్తింపకుము. నీవు వీరుడవు. యుద్ధధర్మము తెలిసిన వాడవు. రథము పై నున్న నీవు భూమిపై యుద్ధమునకు సిద్ధముగాలేని నన్ను వధింపకుము.

శ్లో॥ తమబ్రవీత్ వాసుదేవో రథస్తో రాధేయదిష్ట్యా స్మర సేవా ధర్మం
పాయెన నీచా వ్యసనే నిమగ్నా నిందతి దైవం కంకృతం సమాస్యమం॥ క॥ 91/1

కర్ణుని సైకచవచనములు విని రథముపై వున్న కృష్ణుడు రాధేయా! దురదృష్ట వశమున నేడు నీవు యుద్ధ ధర్మాన్ని జ్ఞాపకానికి తెచ్చుకొంటున్నావు. సాధరణంగా, హీనచరిత్రులే విపత్తులలో వున్నపుడు ధర్మాపన్మాలు చెప్తూ దైవాన్ని నిందించడం చూస్తూనే ఉంటాము. వాళ్లు యెన్నడూ తాము చేసిన చెడ్డ పనులను మాత్రం జ్ఞాపకం చేసుకోరు.

అనంతరము కృష్ణుడు, మనస్సుకు నాటే మాటలతో, భీమునికి విషము త్రాగించడం, లాక్షాగృహదహనం, ద్యూతక్రీడ, ద్రౌపది అవమానము రెండవ ద్యూతక్రీడ, పాండవ వనవాసము, సంధి ప్రయత్నములు, అభిమన్య వధ మొదలైన సంఘటనలు వివరిస్తూ పదెపదె

శ్లో॥ క్వతె ధర్మస్తధా గత: ॥ క॥ 91/3

అప్పుడు నీ ధర్మజ్ఞానము యెక్కడికి పారిపోయింది? అని ఆఖరుగా

శ్లో॥యెద్వేష ధర్మస్త్రత్ర విద్య తేహి
కిం సర్వధా తాలూది శోషణేణ!
యద్వేహ ధర్మాణి విధత్సస్య సూత
తధాసి జీవన్న విమోక్ష్య సేహి॥ క 91/12

ఆ దుష్కర్మలన్నీ చేసేరోజు ధర్మం విషయమై యెట్టి చింతాకలుగలేదు. నేడు ధర్మం అని గొంతుకు ఆరిపోయెలా అరిస్తే లాభమేమిటి? నేడు యుద్ధక్షేత్ర మున

ధర్మాపన్నాలు చెప్పి ప్రాణాలు రక్షించుకోలేవు. అని దెప్పి పొడుస్తాడు.

శ్లో॥ యేవముక్త స్తదా కర్ణో వాసుదేవేన భారత।
లజ్జాయావనతో భూత్వా నోత్తరం కించి దుత్తవాన్॥ క 91/15

కృష్ణుని మాటలువిని కర్ణుడు సిగ్గుతో తలవంచుకొని జవాబు ఇవ్వక మౌనముగా ఉంటాడు.

మరుక్షణమే అతడు మరల మహా పరాక్రమముతో యుద్ధము చేయడం మొదలు పెడతాడు. కృష్ణుని మాటలతో కర్ణుని పూర్వకృత దోషములన్నీ స్మరణకురాగా అర్జునుడు కూడా మహాక్రోధముతో దివ్యాస్త్రములను గాండీవముపై సంధిస్తాడు. రోజంతా యుద్ధము జరుగాగా, సాయంకాల సమయమున అర్జునుని అస్త్రమున కర్ణుని శిరస్సు తెగి నేల పడుతుంది.

శ్లో॥ బ్రాహ్మణ స్యాభి శాసేన రామస్యాచ మహాత్మన:
కృత్యాశ్చ వరదానేన మాయ యాచ శతక్రతో:
భీష్మానమానాత్ సంఖ్యాయాం రథస్యార్థాను కీర్తనాన్।
శల్యాత్తోయో నధశ్చాపి వాసుదేవ నమేనచ॥
.........................................................................................
హతో వైక ర్తన: కర్ణో దివాకర సమా ద్యుతి:। శా 5/11-14

సూర్యసమాన తేజస్సుడైన ఈ అభిశప్త వీరుడు యెన్నో కారణములవల్ల , గాండీవ నిర్ముక్త దివ్యా స్త్రమువలన నిహతుడయ్యేడు. బ్రాహ్మణుని యొక్కయు, పరశు రాముని యొక్కయు శాపము, అర్జునుని తప్ప మిగిలిన పాండవులను చంపనని కుంతీ దేవికి ఇచ్చిన వాగ్దానము, ఇంద్రుని మాయవలన కవచకుండలములు దానము, భీష్ముడు అర్థరథుడని నిర్ణయించిన అవమానము శల్యుని దుర్వాక్యములవలన తేజోహాని, కృష్ణుని బుద్ధిబలము వలన ఇంద్రుడిచ్చిన శక్తిని ఘటోత్కచుని మీద ప్రయోగించుట మొదలైన కారణము లన్నిటి వలన ఈ మహావీరుడు క్రమక్రమముగా నిస్తేజుడయ్యేడు.

సమగ్రముగా కర్ణుని జీవితము పర్యాలోచన చేస్తే అతడు జ్ఞాన, గుణ, దాన, ధ్యానము లందు పాండవులకన్నా యెంత మాత్రం తక్కువ వాడు కాదని తెలుస్తుంది. దుర్యోధనుని దానత్వమున అంగరాజ్యాభిషిక్తుడైనందున తాను అతని అన్న పోషకుడునని భావించుకునేవాడు. కర్ణుని అండ చూసుకొనే అన్ని దుష్కర్మలు చేయడానికి సాహసించేడు దుర్యోధనుడు కుంతి ప్రవర్తన వలననే అతడుమాతృ ప్రేమ నుండి వంచింపబడి సమాజమున లాంఛితుడయ్యేడు. అందువలననే ముందు నుంచి అతడనిన మనకు

సానుభూతి కలుగుతుంది. అతని చరిత్రలో అశేష మహత్యము, అసంఖ్యాక హీనత్వముల సామంజోస్యము నిర్ణయించుట చాలా కష్టము నీలకంఠ శాస్త్రిగారు మహాభారత టీకలోని ఒక శ్లోకము ఇక్కడ ఉదహరిస్తున్నాము.

162. కౌశికె క్రౌర్య తపసీ రాధేయె శౌర్యభీరుతె।
ఖతె వాక్చిత్త వైనుత్యో బీజ సంస్కార సంకరాత్॥
విశ్వామిత్రుని క్రూరత - తపస్సు, కర్ణుని
వీరత్వము -భీరుత్వము ఖలుడైన వ్యక్తి యొక్క
వాక్యము -మనస్సు, వీటియొక్క పరస్పర విరోధ
భావమునుక కారణము జన్మము - సంస్కారము
విరోధమే. అనగా వారు జనకోచిత సంస్కారములను పొందక పోవుటే.
ఈ అభిశస్త వీరుని విషయమై మరేమి చ్పెగగము?

## 11. నకులుడు

పాండవులలో నాల్గవ వాడు నకులుడు. మాద్రి జ్యేష్ఠ పుత్రుడు పాండురాజు ఆదేశానుసారము కుంతీదేవి ముగ్గురు కుమారులను పొందిన తరువాత ఒకనాడు సాయంకాలము యేకాంతమున మాద్రి, పాండురాజుతో తల్లి అవ్వాలని తన కోరిక తెలియజేస్తుంది. దేవతలను ఆహ్వానించే మంత్రాన్ని చెప్పమని తననడిగితే, కుంతి యెక్కడ కాదంటుందో అని తన మనస్సులో సంగతి పాండురాజుకు తెలియ జేస్తుంది. అతడు కుంతితో చెప్పి ఒప్పించగా, కుంతి ఆ మంత్రం నేర్పుతుంది.ఆ మంత్ర ప్రభావము వలన మాద్రి అశ్వనీ కుమారులను ఆహ్వానించి ఇద్దరుకుమారులను పొందింది. శతశృంగవాసులైన ఋషులు ఆ కవలలకు నకులుడు, సహదేవుడు అని పేరు పెడతారు. వారి జన్మకాలమున ఆకాశవాణి ఇలా పలికింది.

శ్లో॥ నుత్యరూసగుణో పెతౌ భవతీహ అగ్యనితీ ఆది 124/18

ఈ కుమారులు శక్తి-సామర్థ్యములలోను రూపగుణమలలోను అశ్వనీ కుమారులను మించిన వారౌతారు.

పాండురాజు దేహ త్యాగము చేసిన తరువాత మాద్రి భర్తతో సహమరణం పొందుతుంది. శతశృంవాసులైన మునులు కుంతిని, పంచపాండవులను హస్తినా నగరమునకు తీసుకొని వచ్చి భీష్ముడు, ధృతరాష్ట్రులకు అప్పగిస్తారు. ధృతరాష్ట్రుడే పాండవులకు క్షత్రియోచితమైన సంస్కారములు గావించి విద్యార్జణకు యేర్పాట్లు చేస్తాడు. ఆచార్యకృపుడు, ఆచార్య ద్రోణుడు పాండవుల శస్త్రగురువులు నకులుడు, సహదేవుడు

చాలా అందమైన వారు. నకులు అకృతివిషయమై ;

శ్లో॥ రూపెనా ప్రతిమ్ భుని ! ఆది 67/111
శ్యామోయనా లోహితాక్ష సింహస్కంధో మహాభుజ
శ్యోమోజ యేష రక్తాక్షో బృహచ్ఛల ఇవోస్త్విత: సభా 65/12
వ్యాఢోరంకో మహాబాహు నకుల: వనక 12/123
సుకమారశ్చ శూరశ్చ దర్శనీయ: సుఖోచిత: వి 3/1
మనుష్యులుకె సకవె సమోహస్తి
జయోర్న రూపేన బరెన శీ హి॥ వి 71/16, ఆశ్ర 25/8

భూమిపైన నకులనితో సమానమైన రూపసంపన్నుడు మరియొకడు లేడు. అతడు శ్యామవర్ణుడు, లోహితక్షుడు, సిహస్కధుడు, మహాభుజుడు, సాలవృక్షమవలె ఉన్నతమైన దేహము కలవాడు. ధృడము, ప్రసస్థమైన వక్షస్థలము కలవాడు. అనుపమమైన రూపము, బలము, శీలము కలవాడు. అతడు సుకుమారుడు, శూరుడు, దర్శనీయుడు, అధికమైన ధు:ఖకష్టములను ఓర్చేఅలవాటు లేనివాడు, సుకుమారుడు. కాని అతడు కూడా యుధిష్టరాదులతోను నీడ వలె వెంట ఉండి కష్టములన్నీ ఓర్చుకొని ఉన్నాడు. అతడు కూడా ద్రౌపదిని వివాహమాడేడు. అతని వలన శతానీకుడు అనె కుమారుడు ఆమెకు గలిగేడు. చేదిరాజు శిశుపాలుని కుమార్తె (దృష్టకేతుని చెల్లెలు) కరేణుమతిని నకులుడు వివాహము చేసుకొనను. ఆమెవలన అతను నిరమిత్రుడనే కుమారుని పొందేను.

యుధిష్టిరుని రాజసూయయాగమునకు పూర్వము నకులుడు పశ్చిమాభిముఖముగా దిగ్విజయ యాత్రకు వెళతాడు. దశర్ణ, త్రిగర్త, మాళవ, మొదలైన దేశములు జయించి ధనరత్నములను సేకరించి ఇంద్రప్రస్థానికి విజయుడై తిరగి వస్తాడు.

సభాపర్వమున అన్నతనను పణముగా వడ్డి జూదమాడినా యేమి అనడు. రెండవ మారు ద్యూత క్రీడ జరిగిన తరువాత భీముడు, సహదేవుడు, భీషణమైన ప్రతిజ్ఞలు చేయగా నకులుడు కూడా ప్రతిజ్ఞ చేస్తాడు.

నేడు దుర్యోధనునకు ప్రీతిచేకూర్చుటకై సఖ్యముగా మాటలాడిన అసచ్యముగా ప్రవర్తించిన వారిలో పెక్కురను నేను యమలోకమునుకు పంపుతాను. అని ప్రతిజ్ఞ చేస్తాడు.

అరణ్యమునకు వెడలుచున్న సమయమున నకులుడు దేహమును ధూళి ధూశరితము కావించుకుంటాడు.

నాహం మనాంసాద్యదేయం మార్గె స్త్రీనమితి ప్రభు సభా 80/18

మార్గమున స్త్రీల మనస్సు నా పై పడకుండా అలాగ చేసేనన్నదే అతని ఉద్ధేశ్యం.

అజ్ఞాత వాసకాలమున నకులుడు ఎలగు ఉంటాడని ధర్మరాజు ప్రశ్నించగా నకులుడు

శ్లో॥ అశ్వబంధో భవిష్యామి విరాటనృపతెరహమ్।
సర్వధా జ్ఞాన సంపన్నా: కుశల: పరిరక్షణె॥ ఇత్యాది వి3/2-6

నేను విరాటరాజు యొక్క అశ్వరక్షకుడిగా ఉందును. నేను అశ్వ విద్యయందు, అశ్వరక్షణయందు దక్షుడను. గ్రంధికు డని నన్ను పరిచయం చేసుకుంటాను. (గ్రంధిక = అశ్వనీకుమారుడు) యెవ్వరైనా అడిగితే మహారాజైన యుధిష్టిరుని అర్యాధక్షుడిగా ఉండేవాడనని తెలియచేస్తాను. నా మారురూపు బయలు పడకుండా జాగ్రత్తగా ఉంటూ విరాటరాజుకు ఆనందము చేకూర్చుతూ ఉంటాను. అని అంటాడు.

ధర్మరాజు నకులునకు జయత్సనుడు అని గుప్తనామం ఉంచుతాడు. ధర్మరాజు మొదలైన వారు ప్రవేశంచిన పిమ్మట ఆఖరుగా నకులుడు మత్స్యరాజు యొక్క అశ్వములను పరీక్షగా చూసి రాజపురి ప్రవేశిస్తాడు. మత్స్యరాజు ప్రశ్నింపగా తానింతకు ముందు చెప్పినట్లుగా పరిచయము తెలిపి అశ్వదక్ష్యుడుగా అతని కొలువులో చేరుతాడు.

వనవాస, అజ్ఞాత వాసకాలములు పూర్తియైన పిమ్మట కృష్ణుడు కురసభకు రాయభారిగా వెళ్తున్నపుడు నకులుడు అతనితో :

శ్లో॥ స భవాన్ కురుమ ద్యే తం సాత్యపూర్వం భయోతరం!
బృయత్ వాక్యం యథా మందో శన్యథతె సు యోధను: ఉ 80/11

శ్రోతా చార్థస్య విదురస్త్వంచ వక్తా జనార్థనా!
కమిర్థం నివర్తంతుం స్థాపయేతాం న వర్త్మణి ॥ ఉ 80/18

జనార్థనా! కురుసభలో ముందుగా శాంతి ప్రస్థావన చెయ్యి తరువాత సుయోధనుడు వ్యధితుడు కాకుండా భీతిని పుట్టించే మాటలు కూడా చెప్పలసినది. నీవు వక్తవు విదురాదులు శ్రోతలు, మీ ప్రయత్నము యెంత మాత్రము నిష్టలముకాదు. మేము కోల్పోయిన రాజ్యము పొందుట, దుర్యోధనుని చెడ్డ ఆలోచనలు తగ్గుట ఇవి నీవలననే సంభవమవుతాయి. అని అంటాడు. నకులుడు పెద్దయోధుడుకాదు. యుద్ధములో చెప్పకోదగ్గ వీరత్వము యెక్కడా చూపించలేదు. కర్ణునితోటి, కర్ణుని, కుమారుడైన వృషసేనుని తోటి యుద్దము చేసి, పరాజితుడై రణక్షేత్రం నుంచి పారిపోయేడు.

నకులుని శంఖంపేరు సుఘోషము అతని రథము యొక్క గుఱ్ఱములు కాంబోజదేశమున తెల్లని రంగువి.

మహాయుద్ధము పూర్తి అయిన తరువాత విచారము తో ఉన్న అన్న, ధర్మరాజును, నకులుడు, కూడా ఓదారుస్తాడు. గారుస్థ్య జీవితాన్ని పొగిడి, ఆఖరుగా మహారాజా !నీవు మంచి గృహస్థుడవు కమ్ము నీవు ధర్మసంగతమైన కార్యమునే చేసేవు. దీనికి అనుశోచన యేల? న్యాయమైన మార్గం లో క్షాత్రధర్మం అవలంభించి రాజ్యాన్ని జయించేవు. ఇపుడు రాజ్యశాసనము చెయ్యి. తగినవారికి దాన ధర్మములు చేసి స్వర్గమున పొందుము. అని ప్రభోధిస్తాడు.

సింహాసనమును అధిరోహించన పిమ్మట ధర్మరాజు సైన్యము పరిరక్షించుటకు, కర్మచారుల కార్యములను పరివేక్షించుట, జీతములిచ్చుట మొదలైన పనులకు నకులుని నియోగిస్తాడు.

మహా ప్రస్థానకాలమున ద్రౌపదీ, సహదేవుల తరువాత నకులుడు భూమిపై కూలిపోగా భీముడు ధర్మరాజుతో

శ్లో॥ యోహయక్ష మతధర్మత్మా భ్రాకా వచనకారక:
రూపోనా ప్రతియో లోకే నకుల్దా పతితో భువి॥ మహాప్ర ॥ 2/14

ధర్మము తప్పనివాడు, యెల్లవేళలా నీ ఆజ్ఞను పాలించేవాడు. అతులనీయమైన రూపసంపద కలవాడు అయిన నకులుడు భూమిపై పడిపోయేడు. అని అనగా ధర్మరాజు నకులునకు తన వంటి అందగాడు లేదని అహంకారము దానివలననే నేడు పతనము చెందేడు. అని జవాబిస్తాడు.

నకులుని చరిత్రలో చెప్పుకోద్గ సంఘటనలు యేవీలేవు అతడు శాంత ప్రకృతి కలవాడు. మితభాషి, అన్నలపై భక్తి శ్రద్ధకలవాడు. పెద్దవారి అచరణలో యెన్నడూ తప్పులు పట్టలేదు.

## 15. సహదేవుడు

పంచమ పాండవుడు సహదేవుడ మాద్రిచిన్న కొడుకు. నకుల సహదేవులు కవలలు, సహదేవుడు కూడా నకులునివలె చక్కటి రూపము కలిగిన వాడు. అతడు కూడా ద్రౌపదిని పాణిగ్రహణము చేసుకొన్నాడు. ద్రౌపదికి అతనివల్ల కలిగిన కుమారుడు “శృతకర్ముడు” మద్రరాజు దుహిత విజయ ఇతని స్యయంవర సభలో పూలమాల వేసి వరించింది. ఆమె కుమారుడు సుహోత్రుడు. జరాసంధుని కుమార్తె ఇతని మరియొక

భార్య. ధర్మరాజు రాజసూయ యాగానికి ముందు సహదేవుడు దక్షిణ దిశకు విజయ యాత్రకు వెళతాడు. సూరసేనలు, మత్స్య, పాండ్యాది దేశములను జయించి అశేష ధన సంపదతో తిరిగి వస్తాడు.

రాజసూయ యజ్ఞమున భీష్ముని నిర్దేశానుంసారము ధర్మరాజు, కృష్ణునకు అర్ఘ్య ప్రదానము చేయగా శిశుపాలుడు మొదలైన రాజులు కోపగించి భీష్ముని ధర్మరాజును దుర్భాషలాడుతాడు. ఇదిచూసి ఓర్చుకొనకొక, సహదేవుడు రోషముతో

శ్లో॥ పూజ్యమానం మయాయోన: కృష్టం నసహతెశృప:
సర్వెయాం బలినాం మూర్థ్ని మమిదం నిహత: పదం ॥ సభా 39/2

కృష్ణుని పూజ చేసేము కృష్ణుని పూజించినందులకు అసహిష్ణులై దుర్భాషలాడిన వారికి నా పరాఘాతమే జవాబు అని అంటాడు. సమయోచితమైన దర్పము చూసి పెద్దల ప్రశంశ అందుకుంటాడు సహదేవుడు.

ద్యూతక్రీడలో ధర్మరాజు శోచనీయమైన పరాజయానుతరము భీమ, నకులుల వలె సహదేవుడు, శకునుని సవంశముగా నాశనము చేస్తాను. అని ప్రతిజ్ఞ చేస్తాడు. కుంతీదేవి సహదేవుని యెంత ప్రేమగా చూసుకునేది. రాజ్యము కోల్పోయి వనవాసమునకు పాండవులు, వెడలు సమయమున అతనిని తన వద్ద నే ఉంచుకుంటానని అంటుంది కుంతి. అన్న ప్రతిజ్ఞా భంగం జరుగుతుందన్న భయంతో మాతృవాక్యం పరిపాలించడు సహదేవుడు.

అరణ్యయాత్రా సమయమున క్షోభ, లజ్జ, అవమానములతో, వ్యధను పొంది తన ముఖమును మసి చేసుకుంటాడు. సహదేవుడు ఇతరులు తన ముఖము చూడకుండ ఉండాలనే ఉద్దేశ్యము.

శ్లో॥ నమే కశ్చిద్ విజానీయాన్మిత ముఖమద్యోతి భారత॥ సభా 80/17

కృప, ద్రోణుల వద్ద శస్త్ర విద్య నేర్చుకొన్న సహదేవుడు కూడా పెద్ద యోధుడన్న ప్రఖ్యాతిని పొందలేదు. కాని శాస్త్రవిద్యలో పండితుడన్న ఖ్యాతి మాత్రం ఉంది.

శ్లో॥ అయం ధర్మాన్ సహదేవోహనూ శాంతి।
లోకేహస్మిన్ పండితాఖ్యాం గతశ్చ ॥ సభా 65/15

“ఈ సహదేవుడు ధర్మవిషయమై చక్కటి ఉపదేశములను ఇస్తాడు. ఇతడు పృధ్విపై పండితుడని ఖ్యాతిని పొందేడు. అని అంటాడు ధర్మరాజు.

పన్నెండు సంవత్సరములు అరణ్యవాసము పూర్తి అయిన తరువాత విరాట రాజు వద్ద అజ్ఞాతవాసం చేద్దామని నిర్ణయించు కుంటారు పాండవులు. సహదేవుడు యేవిధముగా ఆత్మ గోపనము కావించు కుంటాడని ధర్మరాజు ప్రశ్నింపగా అతడు నేను విరాటరాజు గోధనమును పరివేక్షించుకు నియుక్తడవుతాను. గోవుల శుభాశుభలక్షణములు నిర్ణయించుట నాకు చక్కగా తెలుసు. కృషచము యొక్క మూత్రము ఆఘ్రుణించగానే దాని సామర్థ్యము నేను చెప్పగలను. నేను తంతి పాలుడు అన్న పేరుతో నిపుణతతో ఆత్మగోపనము గావించుకొంటాను. (తంతి = గోవులను కట్టె తాడు, మరియొక అర్థమున తంతి = వాక్కు, తంతిపాల వాక్యపాలకుడు) మీరు సందేహింపకుడు ధర్మరాజు, భీముడు,ద్రౌపది ప్రవేశించిన నామము, జయద్బలుడు ధర్మరాజు, సహదేవుడు అతడు గోపాలురకు ఉచితమైన వేషము తోనే వెళ్తాడు. విరాటరాజు నీ వెవ్వరిని ప్రశ్నించగా, అతడు గోపాలుర గ్రామ్యభాషలో తాను ధర్మరాజు గోపరిరక్షకుడనని చెప్తాడు. రాజోచితమైన అతని రూపము చూసి అసందర్భంగా ఉన్నాదను కున్నా విరాటరాజు అతనికి గోపపాలకునిగా నియోగిస్తాడు.

భీముని కన్నా కూడా సహదేవుడు వ్యక్తిత్వము ఉగ్రమైనది. రాయభారానికి వెళ్ళే కృష్ణుని తో సహదేవుడు.

శ్లో॥యదెతత్ కధినం రాజ్ఞా ధర్మయేష సనాతన:
యధా చ యుద్ధ యేవ శ్యం తృధా కార్యమరిందమ ఇత్యాది ఉ81/1-4

జనార్ధనా, మహారాజు (ధర్మరాజు) అన్నది ధర్మసంగతమైనదనుటలో సందేహము లేదు. కాని తప్పక యుద్దము జరిగేటట్టుగా మాత్రం నీవుచూడు. కౌరవులు సంధిచేసుకుందామనుకున్నా దానిని వ్యర్థము చేయుము. దుర్యోధనుడు వధింప బడేంత వరకు, పాంచాలికి చేసిన అవమానము కలిగిన నా క్రోధము తగ్గదు. భీముడు, అర్జునుడు, ధర్మరాజు ధర్మమలంబించి ఉందామనుకుంటున్నారెమో గాని, అ ధర్మమైనను నేను దుర్యోధనునితో యుద్ధానికే సిద్ధపడుతున్నాను. అని క్రోధముగా అంటాడు.

సాత్యకి సహదేవుని ప్రశంశిస్తాడు. అక్కడ ఉన్న యోధులు కూడా సహదేవుని వాక్యములకి హర్షం ప్రకటిస్తారు.

యుద్ధం ఆరంభము అయ్యేముందు దుర్యోధనుడు పంపగా ఉలూకుడు దూతగా వచ్చి దుర్యోధనుని మాటలుగా, కృష్ణుని, పాండవులను, అశ్రావ్యమైన భాషతో నిందించగా, సహదేవుడు , మిక్కిలి కోపిస్తాడు. అతడు ఉలూకునితో ఓరీ పాపాత్ముడా ! ధర్తరాష్ట్రులతో నీ తండ్రి సంబంధము వలననే దుర్యోధనాదులతో మాకు శత్రుత్వము కలిగిందని నీ

తండ్రి తో చెప్పు. ఆ దురాత్మడే కౌరవలు నాశనమునుక కారకుడవుతున్నాడు. ఆ పాపాత్ముడు యెల్లవేళలా యందు వైరభావము పూని ఉన్నాడు. కొద్ది కాలములోనే అతని ద్వేషం అంతా మాయమయ్యే టట్టు నిన్ను అతని కన్నులముందే సంహరిస్తాను. తరువాత ఆతనిని కూడా రాజులందరూ పొగడగా యమసదనానికి పంపుతాను.

సహదేవుని రణవాద్య శంఖము 'మణిపుష్పకము' అతని రధాశ్వములు తీతువు పిట్టవలె నల్లని రంగు కలవి.

సహదేవుడు యుద్ధములో ఉలూకుని, శకుని వధించి తన ప్రతిజ్ఞ నిలపుకుంటాడు. ఇది తప్ప యుద్ధమున అతని ప్రంశనీయమైన కార్యములు మరెవీ లేవు.

యుద్ధములో విజయం పొందిన పిమ్మట చింతాక్రాంతుడైన ధర్మరాజుతో సహదేవుడు, రాజా! బాహ్య భోగములను వీడినంత మాత్రాన ముక్తి లభింపదు. మన:కల్పిత వస్తువుల ఉపభోగము నర్జించి నిర్లిప్తతతో రాజ్యము చేయుటయే యదార్ధమైన ధర్మము

శ్లో॥ ద్వ్యాక్షరంతు భవే ర్మృత్యుస్త్ర్యాక్షరం బ్రహ్మ శాశ్వతమ్
మమేరిచ భతిర్మత్యూర్ణ మమేతిచ శాశ్వతమ్॥ ఇత్యాది శా 13/4-10

వస్తువులందరి మమతాభిమానములే సంసారములోని ధు:ఖములకు కారణం మమతలను వీడుటయే ముక్తిని పొంది ఉపాయం మనమందు నివసించు చున్ననూ విషయాసక్తులు శిధిలము కాకపోయిన ఆ అరణ్యావాసము నిష్ఫలము.

శ్లో॥ భవాన్ పితా భవాన్ భ్రాతౌ బవన్ మాతా భవాన్ గురు:
ధు: ఖ ప్రలాపనార్తస్యయ తన్మె త్యం క్షంత మర్హసె॥ శా 13/12

మీరే మా తండ్రి, తల్లి, అన్న గురువు, ధు:ఖముతో మేము అన్న మాటలకు క్షమించమని ప్రార్తిస్తున్నాను అని అంటాడు.

ఈ అధ్యాయములోని కొద్ది మాటలలోనే సహదేవుని పాండిత్యము, పెద్దల యెడల గౌరవము రెండూ చక్కగా వర్ణించ బడ్డాయి.

సింహాసనము అధిరోహించిన పిమ్మట ధర్మరాజు, సహదేవుని పార్ధ్మచరునిగ (దహరిక్షి) నియోగిస్తాడు.

కుంతీదేవి తపస్సు చేసుకొనుటకు ధృతరాష్ట్రుడు, గాంధారితో అరణ్యమునకు

బయలు దేరగా సహదేవుడు యెంతో బాధ పడతాడు. తరువాత యుధిష్ఠిరుడు సపరివారంగా అరణ్యమునకు వెళ్లి కుంతి మొదలైన వారినందరిన దర్శించి తిరిగి హస్తినానగరమునకు వచ్చు సమయమున కన్నుల నిండగా సహదేవుడు ధర్మరాజుతో

శ్లో॥ నోత్ సహ్యేహం పరిత్యక్తుం మాతర: భరతర్ష
ప్రతియాతూ భవాన్ క్షిప్రం తపస్త ప్యా మ్యహం విభో
ఇహైవ శేష ఇష్యామి తస్యసేదం కలేబరం ॥ ఆశ్ర 36/37, 38

రాజా! అమ్మను వదిలి వెళ్లుటకు నాకు బుద్ధి పుట్టడం లేదు. మీరు శ్రీఘ్రముగా హస్తినానగరమునకు మరలుడు. నేను ఇక్కడే ఉండి తపస్సు ద్వారా దేహమును త్యజిస్తాను. అని దీనంగా అంటాడు.

ఆదరముతో కుంతీ దేవి యెన్నోరకాలుగా ఓదార్చి సహదేవుని హస్తినానగరానికి పంపిస్తుంది. మహాప్రస్థాన సమయాన్ని ద్రౌపదీ పతనార్వాంతరమే సహదేవుడు పడిపోతాడు. సహదేవుని పతనానికి కారణమేమని భీముడు, ధర్మరాజును ప్రశ్నించగా అతడు

శ్లో॥ ఆత్మన: సదృశం ప్రాజ్ఞాం నైషేహమన్యత కంచన।
తెన దోషేణ పతి తస్తు స్ణాదేవ నృపత్మజ: ॥ మహాప్ర 2/10

తనతో సమానుడైన పండితుడెవ్వడూ లేడని అనుకునేవాడు. ఆ దోషముననే ఈ రాజకుమారుడు భూపతితుడయ్యేడు. అని సహదేవుని దోషాన్ని తెలియ జేస్తాడు.

## 16. యుధిష్ఠిరుడు

పాండురాజు కొంత కాలము రాజ్యము చేసిన తరవాత భార్యలతో అడవులకు వెళ్లిపోతాడు. అతని అరణ్య వాసమునకు తగిన కారణము కనుపింపదు. కిందము1ముని శాసమున అతడు నిర్వేదము చెందుతాడు. అందు వలననే తపస్సు చేయుటకై అరణ్యములకు వెడిలినట్లు అనిపిస్తుంది. హిమాలయములకు ఉత్తరమున శతశృంగ పర్వతముపై అతడు కొంతకాలము తపస్సు చేసేడు. భవిష్యత్తులో వంశలోపం అవుతుందనే భయంతో క్షేత్రజ పుత్రులకొరకై కుంతిని ప్రోత్సహిస్తాడు. అతని కోరికను మన్నించి అతని ఆజ్ఞానుసారము కుంతి, ధర్ముని ఆహ్వానించి అతని వలన కుమారుని పొందింది.

శ్లో॥ యైందె చంద్ర సమాయుక్తె ముహూర్తె హఛిజితెయే
దివా మధ్యగతె సూర్యె తి థౌ పూర్ణిహతి పూజితె॥
సమృద్వయ శశు కుంతీ సుషాన ప్రవరం సుతం।
జాతమాత్ర సుతె తస్మిన్ వీగువీచా శరీణీ।

యెష ధర్మ భృతాం శ్రేష్టు భవిష్యతి నరోత్తమ:
విక్రాంత: సత్యవాన్ నైవ రాజా పృత్యాం భవిష్యతి ఆది 1 23/6-8

జ్యేష్టానక్షత్రము, అష్టమి నాడు పగలు, పుణ్యతిధిని యుధిష్టరుడు పుట్టేడు. యుధిష్టిరుడు జన్మించిన వెంటనే ఆకాశవాణి :- "ఈ బాలకుడు రాజులందరిలో శ్రేష్టధార్మికుడు, వీరుడు, సత్యవాది, పృధివీశ్యరుడు" అగును అని పలికింది.

అంశావతరణ అధ్యాయంలో యుధిష్టిరుడు ధర్ముని అంశమున జన్మించినట్లు వ్రాయిబడినది. యుధిష్టిరుడు శైశనకాలముననే తండ్రి లేని వాడెయ్యేడు. పాండురాజు, మాద్రి స్వర్గవాసులైన తరువాత ఋషులు పాండవులను, కుంతిని, హస్తినానగరమునకు తీసుకొని వచ్చి ధృతరాష్ట్రునకు అప్పగించి వెడలి పోయేరు.

ధృతరాష్ట్రుడు స్నేహముతో పాండవులను పెంచి, పెద్దచేసి, క్షాత్రోచిత సంస్కారములను కావించెను.

పాండవుల బలవీర్యములను చూచి దుర్యోధనుడు మొదటి నుంచీ అసూయా పరుడయ్యేడు. యుధిష్టిరుడు తీక్షమైన బుద్ధితో స్థిరమతియై వుండేవాడు. ఈ లక్షణము చిన్న తనము నుంచే అతనిలో ప్రవర్ధమానమై యుండేది. దుర్యోధనునిచే విషము తినపింప బడి నదిలో పారవేయ బడిన భీముడు వాసుకి వలన రసాయనపానము చేసి, శక్తిపెంపొందించుకొని తిరిగి వచ్చిన పిమ్మట సాడంబరమగా నాగలోకపు సంగతులు చెప్పుచుండగా యుధిష్టిరుడు భీమునితో:-

శ్లో॥ తూష్ణీం భననతె జల్యామిదం కార్యం కధంచన! ఆది 129/34

"అధికముగా మాటలాడకు ఇటువంటి సంగతులు యెనయన్నడూ బయటకు చెప్పుకోకూడదు. అని మందలిస్తాడు. కొద్ది కాలమునకు పాండవులను చూసిన ధృతరాష్ట్రుడు ఈర్ష్య పడసాగేడు. గుప్త హత్య కావించుటకు వారిని వారణావతమునకు వెడలుడని చెప్పిన వెంటనే, పెద్దనాన్న మనస్సులో ఉద్దేశాన్ని అర్థం చేసుకున్నాడు యుధిష్టిరుడు.

శ్లో॥ ధృతరాష్ట్ర స్యతం కామ మ నూ వూధ్యా యుధిష్టిర:
ఆత్మ నశ్చా సహాయత్యం తథాసి ప్రత్యు నాచతమ్ ॥ ఆది 143/11

ధృతరాష్ట్రుని దురాగతము తెలుసుకున్నా తమ అసహాయస్థితిని తెలుసుకొని వారాణాశికి వెళ్ళడానికి అంగీకరిస్తాడు యుధిష్టిరుడు ఇది కూడా అతని బుద్ధి సూష్మతను తెలియ జేస్తుంది.

అంతకు క్రితమే భీష్ముడు దృతరాష్ట్రుడు, కృష్ణుడు, ద్రోణుడు, కురుపాండవుల శస్త్రగురువులుగా ఉన్నారు. శిష్యులు కూడా శక్తాను సారము విధ్య నేర్చుకున్నారు. శిష్యుల శస్త్ర కౌశల్యాన్ని ద్రోణుడు అందరి సమక్షంలో ప్రదర్శించేడు.

భీమ, అర్జున, కర్ణ, దుర్యోధనులవలె అస్త్రచాలనమందు యుధిష్టిరుడు కుశలుడు కాదు, కానీ దుర్బలుడు మాత్రం కాదు. పాండవ, కౌరవులలో అతడే పెద్దవాడు

భారతంలో అతని పూర్తి రూప వర్ణన లేక పోయినా తెలసినంతవరకు అతడు ఒక సుధర్షన సుపురుషుడు అని తెలుస్తుంది.

శ్లో॥ యాహస్ పురస్తాత్ కములాయ తాక్ష స్త నూర్స హో సింహ గతిర్యినీతా:
గౌరం ప్రలంబోజ్యల చారు ఘోన: నినా: శృత: సోహచ్యుత ధర్మపుత: ఆది 189/22

యమెష జంచానద శుద్ధ గౌర: .. ...వన 269/7

యనేష జంబునద తుద్భ గౌర తనూ ర్మహన్ సిరూ ఇ ప్రవ్యైద్య:
ప్రచంపఘోన: పృధూ దీర్ఘ నేత్రస్తా మ్రయ తాశ్య: కురురాజ యేష
: ఆశ్ర 25/5, వి 71/13

విశాల వక్షా: పృ ధులోహి తాక్ష : ద్రో 155/38

అతని కన్నులు పద్మసలాసకుసమములవలె దీర్ఘములు విశాలము పొడువైన ముక్కు, తామ్రవర్ణపు పెదవులు, విశాలమైన వక్షము కలిగినవాడు. అతని దేహవర్ణము మంచి బంగారము వలె గౌరవర్ణము. అతడు సింహము వలె అడుగులు వేసెడివాడు అతని అకృతిలో వినయము కన్పించెడిది.

పాండవులందరూ దీర్ఘకాయులు ఆనాటి సామాన్యుల కన్నా వారు అరమూరెడు యెక్కువ యెత్తుగా ఉండేవారు.

ఆచార్య ద్రోణుని గురుదక్షిణగా అర్జునుడు ద్రుపదుని ఓడించి బంధించి గురువునకు సమర్పించెను. తన అవమానమునకు ప్రతీకారము తీర్చుకొన్న ద్రోణుడు, ద్రుపదుని బంధవిముక్తుని చేస్తాడు. దీనిచే పాండవుల శౌర్యవీర్యముల ప్రశస్తి రాజ్యమంతటా వ్యాపించింది.

శ్లో॥ త త: సంవత్సర స్యాంతె యెన్యరాజ్యాయ పార్ధిన।
స్థాసితో ధృతరాష్ట్రేన పాండు పుత్రో యుధిష్టిర: ఆది 139/1

సంవత్సరము తరువాత ధృతరాష్ట్రుడు, యుధిష్టిరుని యువరాజుగా అభిషిక్తుని చేస్తాడు.

కొద్దికాలములోనే ధృతి, స్థైర్య, సహిష్ణుత, దయాది చరిత్రగుణములతో యుధిష్టిరుడు తండ్రి కన్నా యెక్కువ పేరు పొందేడు

శ్లో॥ ధృతి, స్థైర్య సహిష్టు త్యాదా సృసుశ్యాత్ తధార్జవాక్।

.......................................................................................................

పితురం తర్దతె కీర్తిం శీలావృత్త సమాదిభి: ఆది 139/23.

ప్రజలు పాండవులనిన అధికమైన ప్రేమానురాగములు కన్పరచసాగిరి. పుత్ర స్నేహాతురుడైన ధృతరాష్ట్రుడు ప్రమాదము జరుగుతుందని శంకించ సాగేడు. పాండవులకు కీడు చేయతలంపుతో నిద్రను కోల్పోయేడు.

తరువాత ధృతరాష్ట్రుని కుతుంత్రమున పాండవులు వారణావతమునకు చనిరి. జతూగృహమునుండి ముక్తిపొంది. యేక చక్రపురమున నివసించుట మొదలైన పెక్కు యిడుములను పడిరి.

వారణావతమునకు పాండవులు వెడలు సమయంలో విదురుడు ఇతరులు పోల్చుకోలేని భాషలో ధృతరాష్ట్రుని దురభిప్రాయమున యుధిష్టిరునకు తెలియజేస్తాడు. ధర్మరాజునకు మ్లేచ్ఛభాష తెలుసు.

యేక చక్రపురమున కుంభకారుని ఇంట రహస్యముగా వున్నసమయమున అర్జునుడు స్వయంవర సభలో లక్ష్యమును ఛేదించి ద్రౌపదిని పొందుతాడు. బ్రాహ్మణ వేషధారి యైన అర్జునుని విజయాన్ని అక్కడ వున్న రాజులు ఓర్చుకొనలేక పోతారు. బ్రాహ్మణునకు కన్యా సంప్రదాయము చేయు చున్నాడని ద్రుపదునిపై ఆక్రమణ కావిస్తారు. అదిచూచి యుధిష్టిరుడు, నకుల సహదేవులతో నివాస స్థానమునకు త్వరితముగా తిరిగి వస్తాడు. భీమార్జునుల వీరత్వముచూచి రాజు బృందమును పరాజితులను చేస్తారు. ఈ సమయమున యుధిష్టరుని ప్రవర్తన భీరుత్వాన్ని తెలుపుతున్నది. నకులుడు, సహదేవుడు కూడా చంటి పిల్లలు కాదు. జ్యేష్టానుక్రమములో ఒకరి కన్నమరి యొకరు సంవత్సరము మాత్రమే పెద్ద. అందువల్ల అర్జునుని కన్నా నకుల సహదేవులు సంవత్సరము మాత్రమే చిన్నవాళ్ళు.

శ్లో॥ అను సంవత్సరం జాత్కా పితె కురుసత్తమూ:

పాండుపుత్రా వ్యరాజంతు పంచ సంవత్సరా ఇవ॥ ఆది 124/22

గృహమునకు వస్తున్న పాంచాలిని చూచి యుధిష్టిరుడు కూడా ప్రలుబ్ధుడయ్యేడు. అన్న దమ్ములు ఐదుగురు ఒక స్త్రీకి యెలా భర్తలవగలరని ద్రుపదడు ప్రశ్నింపగా తమతల్లి ఆజ్ఞ అని అన్నా మనస్సులోని అభిప్రాయం మాత్రం స్పష్టమవుతుంది. తుదకు జ్యేష్టానుక్రమంగా అన్నదమ్ములు ఐదుగురు ద్రౌపదిని వివాహము చేసుకున్నారు. వివాహా నంతరము నారదుని సలహాపై, ద్రౌపది యే సమయమున యెవరిభార్యగా ఉంటుందో ఆసమయమున అతడు తప్ప మరియొకరు పాంచాలిశయన గృహము ప్రవేశించకూడదని, ప్రవేశించిన వారు పన్నెండు సంవత్సరములు, బ్రహ్మచర్యము అవలంబించి అరణ్యవాసము చేయ వలెనని నియమం యేర్పరచుకుంటారు.

పాండవుల ఉన్నతిని తెలుసుకొని చింతితుడైన ధృతరాష్ట్రుడు శక్తిమంతుడైన పాండవులను వంచింప లేనని, ఇష్టము లేక పోయినా భీష్మ, విదురుల సలహా ప్రకారం పాండవులను ఆదరముగా పిలిపించి అర్ధరాజ్యం పంచిఇస్తాడు. ధృతరాష్ట్రుని నిర్దేశాను సారము పాండవులు ఖాండవ ప్రస్థమున, ఇంద్రప్రస్థమును నగరమును నిర్మించు కొని సుఖముగా నివసించసాగిరి.

ద్రౌపది యుధిష్టిరులకు ప్రతివింధ్యుడను కుమారుడు కలిగెను. యుధిష్టిరునకు మరియొక భార్య కలదు. ఆమె పేరు దేవిక. ఆమె శైబ్యుని కుమార్తె, స్వయంవర సభలో ఆమె యుదిష్టిరుని వరించింది. దేవిక కుమారుడు యేధేయుడు. ఈ కుమారులను అశ్వత్థామ హత్యకావించేడు.

ఇంద్ర ప్రస్థమున మయదానవుడు నిర్మించిన సభాగృహమున యుదిష్టరాదులు పరమసుఖముగా ఉండిరి. ధర్మరాజు గుణములకు, రాజ్య శాసనమునకు అకర్షింప బడి యెందరో గుణవంతులు, జ్ఞానులు ఇంద్రప్రస్థమునకు వచ్చి నివసించ సాగిరి. యెందరో ఋషులతో నారదమహర్షి యుధిష్టిరుని సభయందు ఉండి యెన్నో రాజనీతి ధర్మాలను భోదిస్తాడు. యుధిష్టిరుని ధర్మజ్ఞతా పరిచయము పొంది, యెంతో సంతోషిస్తాడు.

శ్లో॥ అనుగ్రహాన్ ప్రజా: సర్వా: సర్వధర్మ భృతా: వర:
అనశేషెణ సర్వేషాం హి తం చక్రే యుధిష్ట ర: ॥ 2సభా 13/
7

ప్రజలనందరినీ సమానమైన దృష్టితో చూచి, ధార్మిక శ్రేష్టుడైన యుధిష్టిరుడు అందరికీ శుభము కలుగునట్లు చేసేడి వాడు.

యుధిష్టిరుడు తమ్ములతోను, ఋత్వికులతోను, పురోహితుడైన ధౌమ్యుని తోడను కృష్ణునితోను. మంత్రులతోను. వేదవ్యాసాది ఋషులతోను ఆలోచించి, వారి ఉద్దేశ్యము తెలుసుకున్న తరువాతనే రాజసూయ యజ్ఞము చేయుటకు సిద్ధపడతాడు. మంత్రణా ప్రియత్వము అతని చరిత్రలోని ముఖ్యమైన గుణము. రాజసూయ యజ్ఞానికి అందరినీ విధియుక్తముగా ఆహ్వానిస్తాడు. నకులుని హస్తినాపురమునకు పంపి భీష్మ, ద్రోణ, ధృతరాష్ట్రాది పెద్దలను, దర్యోధనాది భాతృవర్గమును ససమ్మనముగా ఆహ్వానిస్తాడు. ఆత్మీయులు, బంధువులె కాక దేశదేశాల గౌరవనీయులైన వారందరూ ఆహ్వానింపబడ్డారు. వచ్చిన రాజ బృందమును, యజ్ఞ దర్శనార్థులను, ఉచితరీతిని సత్కరించి వారు సుఖముగా ఉండే యేర్పాట్లు కావించెను. యజ్ఞకార్యములను తగిన వ్యక్తులకు అప్పగించడం లో కూడా అతని తెలివతేటలు వ్యక్తమవుతాయి. భక్షభోజ్యాదుల యేర్పాట్లు చేయుటానికి దుశ్శాసనుని, బ్రాహ్మణుల పరిచర్యలకు అశ్వత్థామను, రాజులను ఆహ్వానించుటకు సంజయుని అన్ని పనులు సరిగ్గా జరుగుతున్నాయో లేదో పర్యవేక్షణ చేయుటకు భీష్మద్రోణులను, స్వర్ణ, మణిమణిక్యాదుల తత్యావధానము, దక్షిణాదులు చూచుటకు కృపాచార్యుని, వ్యయవిభాగమునకు విదురుని, రాజన్యులు ఇచ్చిన వస్తువులను గ్రహించుటకు దుర్యోధనుని, అతడు నియోగిస్తాడు. బామిక, దృతరాష్ట్ర, సోమదత్త, జయద్రాయలకు తగిన కార్యములను అప్పగిస్తాడు. శ్రీకృష్ణుడు స్వయముగా బ్రాహ్మణుల పాదములు కడుగు పనిని స్వీకరిస్తాడు.

ఆ యజ్ఞయందు భీష్మని నిర్దేశానుసారము శ్రీకృష్ణునకు అర్ఘ్య ప్రదానము చేయగా కృష్ణద్వేషియైన శిశుపాలుడు, కృష్ణుని, భీష్మని అత్రావ్యభాషలతో దూషించి, కృష్ణునిచే నిహతుడగుతాడు.

యజ్ఞము పూర్తిఅయిన తరువాత ధర్మరాజు, వ్యాస మహర్షిని, శిశుపాల నిధనము యేదైన ఉత్పాతములకు సూచనా? అని ప్రశ్నిస్తాడు అపుడు వ్యాసుడు, రాజా! శిశు పాలుని వధ తీవ్రమైన అమంగళము సూచిస్తున్నది. పదమూడు సంవత్సరములలో క్షత్రియకులము నాశనము చెందనున్నది.దర్యోధనుని అపరాధమున, నీ నిమిత్తమై ఈ ధ్వంసలీల జరుగును. అని పలకగా యుధిష్టిరుడు చింతాకురిత హృదయ పడతాడు. అతడు తమ్ములను పిలచి, నేటినుండి పదమూడు సంవత్సరములు యెవరితోను అప్రియ వాక్యములు పలకను. జ్ఞాతి వర్గములకు అనుగతుడనై ఉంటాను. బేధ నీతియందు, యుద్ధనిగ్రహాదులను విప్తుడను కాను. అని ప్రతిజ్ఞచేస్తాడు. వారుకూడా అతని మాటలకు తమసమ్మతిని తెలియజేస్తారు.

ధుర్యోధనుడు, యుధిష్టిరుని ఐశ్వర్యముచూచి అసూయతో యెటుల నైనా అతని ధనము హరించవలెనని, పణపూర్వకమైన ద్యూత క్రీడాలోచనకు, కర్ణ, శకుని, దుశ్శాసనాదులతో చేయుసమమున శకుని ఇలా అంటాడు.

శ్లో॥ ద్యూతప్రియశ్చ కాంతెయో నస జానాతి దేనితుమ్।
సమాహృతశ్చ రాజేంద్ర న సఖ్యాతి నివర్తితుమ్ ॥ సభా 48/19

మహారాజైన యుధిష్టిరునకు జూదమనిన ఆశక్తి యెందు, కాని ఆటయందు అతనికి నేర్పులేదు. అతనిని ఆహ్వానించిన నివృత్తుడు కాడు.

యుదిష్టిరుని ద్యూతక్రీడా శక్తిఅందు నేర్పు లేని సంగతి, అందరికీ తెలుసు జూదమందు అతని ఆసక్తి, అతని దౌర్భాగ్యానికి కారణమైంది.

శకుని బలవంతం మీద దుర్బల చిత్తుడైన ధృతరాష్ట్రుడు, విదురుని మంచిమాటలు వినక అతినినే యుధిష్టిరుని ద్యూత క్రీడకు పిలవమని, పంపిస్తాడు. ఈ ద్యూత క్రీడ కౌరవుల పన్నాగము తప్ప వేరొకటి కాదని విదురుడే అన్నా ధర్మ రాజు :

శ్లో॥ ఆ హు తోహం న నివర్తివె కదాచితీ।
తదాహితం శాశ్వంతం వై శ్రతంమే సభా 58/16

ఆహ్వానింప బడితే నేను వెనుకాడను, ఇది నా చిరకాల వ్రతము అని అంటాడు. ఈ విధంగా తన సంకల్పము తెలియజేసి, సపరివారంగా వెడలుటకు సన్నాహములు కామిస ఆజ్ఞ ఇస్తాడు. ఈ విషయంలో తమ్ములతోగాని, ద్రౌపది తోకాని సంప్రదిద్దామన్న ఆలోచన కూడా అతనికి కలగ లేదు. భవిష్యత్తులో రానున్న శోచనీయ పరిస్థితి తెలిసికూడా యెవ్వరి సలహా కూడా తెలుసుకొనే ప్రయత్నం చేయలేదు ఇది దైవ నిర్ణయమని ఊరుకోలేము. ఈ విషయమై అతని మొండి పట్టుదలే కారణమని అనిపిస్తుంది.

హస్తినానగరమున రాజసభలో శకుని, దుర్యోధనుల మాటలు విని వారి దురుద్దేశాన్ని పూర్తిగా గ్రహిస్తాడు. భయపడి పోవు జూదమాడుట నుండి నివృత్తుడవగును. అని శకుని అనగా యుధిష్టిరుడు.

శ్లో॥ ఆహతో న నివర్తె మితి వ్రత మాసితమ్
విధిశ్చ బలవాన్ రాజన్ దిష్టశ్యాస్మి వసెస్థి త: సభా 59/18

ద్యూతక్రీడకు ఆహ్వానిస్తే నేను ఆడనని అనను ఇదే నా సంకల్పం నియతికి, అదృష్టానికి వశవర్థిని నేను అనిఅంటాడు. యుధిష్టురుని ఈ సంకల్పంలో పౌరుషము

కాని , గొప్పతనము కాని కనిపించడంలేదు.

జూదములో అతడు శోచనీయమైన పరాజయం పొందడం మొదలు పెట్టేడు. పణముగా ఒడ్డి క్రమ క్రమంగా సర్వసం ఓడిపోయేరు. ఆఖరికి తాను, తమ్ములు, ద్రౌపదిని కూడా ఓడి దుర్యోధనుని అధీనులు అవుతారు. అజ్ఞమత్తులో అతడి వివేకము బుద్ధి మాయమయ్యేయి. ఆ సమయములో అతడు పూర్తి వివేకంతో వున్నట్లు అనిపించదు. స్థిరమతియైన యుధిష్టిరుని ఈ బుద్ధిభ్రంశం చూసి మనకు ఆశ్చర్యం వేస్తుంది.

సభలో భీముని ప్రతిజ్ఞ, భీష్మ, ద్రోణ, విదురుల వాక్యములు, అమంగళము సూచెంచే శకునములతో  ధృతరాష్ట్రుడు ద్రౌపదికి వరము లిచ్చి, దాసత్యమునుంచి వారికి ముక్తినిచ్చి అనంతరము జూదములో ఓడిపోయిన సంపత్తిని తిరిగి  ఇచ్చి వారిని ఇంద్రప్రస్థము మరలుటకు అనుమతి ఇస్తాడు.

పాండవులు ఇంద్రప్రస్థమునకు మరలిన పిమ్మట దుర్యోధనుడు మరల తండ్రికి బోధనలు చెయ్యడం. మొదలు పెడతాడు. తమకు జరిగిన అవమానానికి వారు యెన్నడూ మరిచి పోలేరని, వారిని  మరల జూదమునకు పిలిపించి, ఓడిన వారు  పన్నెండెళ్ళు, అరణ్యవాసం, సంవత్సరం అజ్ఞాతవాసం  పణంగా  ఆడాలని, అజ్ఞాత వాస కాలంలో పట్టుబడితే మరల పన్నెండేళ్ళు అరణ్య వాసం చెయ్యాలని అంటాడు. భీష్ముడు, ద్రోణుడు, విదురుడు, గాంధారి మొదలైన వారి సదుపదేశములను వినక ధృతరాష్ట్రుడు ప్రతీకామిని, పాండవులను పిలుచుటకై పంపగా యుధిష్టిరుడు తమ్ములతో

శ్లో॥ జానాంశ్చ శకు నిర్నయాం పార్థో ద్యూతమియాత్ పున:    సూ 76/6

శకుని మోసం చేస్తున్నాడని తెలిసినా, తమ్ములతో జూదమాడుటకు వస్తాడు.

ఈ మారుకూడా శకునితో ఆడి ఓడిపోతాడు. ధర్మరాజు ద్యూత క్రీడకు ఆహ్వానింప బడినపుడు వెనకాడుట క్షాత్ర ధర్మమునకు నిరుద్ధమని ధర్మరాజు, అర్జునుడు కూడా అంటారు. కాని ఈ మాటపై గురుత్వము ఆరోపించి యుధిష్టురుని దోషాన్ని మన్నించలేము. యెందుకంటే మొదటి మాటజూదనికి ఆహ్వానము తీసుకొని వచ్చిన విదురునితోనే వెళ్లాలా? వద్దా? అని ప్రశ్నిస్తాడు యుధిష్టిరుడు, విదురుడు జూదానికి అనర్థములకు హేతువన్నా అతడు మానలేదు. జూదమునకు ఆహ్వానము రాగానే వెళ్ళడమనేదే క్షాత్రధర్మమైతే విదురుని సలహా అడగడం అనే ప్రశ్న యెక్కడ నుండి వస్తుంది? వనవాసకాలమున కృష్ణుడు కూడా తానే ఉన్న  ఈ జూదాన్ని ఆపేవాడని  అంటాడు.

ద్యూతక్రీడ యందు ఓడి, ధర్మరాజు, ద్రౌపది, తమ్ములు వనవాసమునకు బయలు దేరుతారు. పురోహితుడు ధౌమ్యుడు కూడా వారితో వుంటారు. విచారంతోను, కౌరవులపై కోపంతోను ప్రజలు కూడా వారిని అనుసరిస్తారు. అనునయ వచనములతో వారిని వెనక్కి పంపిస్తాడు. యుధిష్టిరుడు మర్యాహతుడైన విదురుడు పాండవులతో ప్రభోధ వాక్యములు పలికి వారికి ఉపశమనం కలిగేటట్లు చేస్తాడు. పాండవులు పశ్చిమ దిశగా ప్రయాణము చేసి సరస్వతీ నదీతీరమున ఉన్నది. మునులకు ప్రియమైనవి అయిన కామ్యకవనమును చేరిరి. (ధృతరాష్ట్రుని వలన అవమానితుడైన విదురుడు వారిని ఇక్కడనే కలసుకున్నాడు.)

యుధిష్టురుడు, అతని తమ్ములు, సత్యము, ధర్మము తప్పరు అని శకుని, కర్ణుడు, మొదలైన శత్రువులు కూడా నమ్మేవారు. అందువల్లనే, విదురుని సలహాపై ధృతరాష్ట్రుడు మరల పాండవులను పిలచి అర్థరాజ్యము ఇస్తాడేమో అని దుర్యోధనుడు సంశయం ప్రకటించగా, శకుని,

శ్లో॥ సత్యవాక్యే స్థితా: సర్వే నగ్రహీష్యంతి పాండవా భరతర్షభ।
పితుస్తే వచనం తాత నగ్రహీష్యంతి కర్హిచిత్। వన 7/8

రాజా! పాండవులందరూ సత్యనిష్ఠాపరులు, నీతండ్రి మాటలు వారు యెన్నడూ వనవాసము చేయుడమన్న ప్రతిజ్ఞను తప్పరు అని అంటాడు.. కర్ణుడు, అదే అభిప్రాయాన్ని తెలియజేస్తాడు.

శ్లో॥ నాగ మిష్యంత వేధీరా అకృత్వా కాల సంవిధమ్। వన 7/13

స్థిర బుద్ధి సంపన్నులైన పాండవులు ప్రతిజ్ఞచేసిన సమయమున పూర్తికాకుండా తిరిగి రారు. ఘోష యాత్రకు పూర్వము పాండవుల వద్దకు వనమునకు వెళ్దామా? ఒద్దా? అని చర్చ జరిగినపుడు ధృతరాష్ట్రుడు ధర్మరాజు సహిష్ణుతను పొగడగా, శకుని, ధర్మనిష్టను కీర్తిస్తాడు.

శ్లో॥ ధర్మరాజో న సంక్రోధోత్ । నన 238/9
ధర్మజ్ఞ: పాండవో జ్యేష్ఠా। వన 238/18

కామ్యకవనమున పాండవులు ఉన్న సమయమున కృష్ణుడు వారిని కలసుకొని కొంత కాలం ఉంటాడు. కృష్ణుడు ద్వారకకు మరలిన పిమ్మట పాండవులు ద్వైతవనం ప్రవేశిస్తారు. యెందరో, మునులు, బ్రాహ్మణులతో ధర్మరాజు ధర్మప్రసంగములు చేయుచూ

సమయం గడుపుతాడు. ఒకనాడు సాయంకాలము ద్రౌపది, పాండవులు, ఒకచోట కూర్చొని తమ పరిస్థితిని తలుచుకొని ధు:ఖిస్తారు. విచారముతోను అవమానముతోను క్రుంగుచున్న ద్రౌపది కోపము ఓర్చుకోలేక అధికమైన శాంతము మంచిది. కాదని ధర్మరాజును తీవ్రవచనములతో ఉద్రేక పరచ ప్రయత్నిస్తుంది. కాని యుధిష్ఠిరుడు నిర్వికారముగా ఉండి, పదే పదే క్షమ యొక్క మహత్యాన్ని వర్ణిస్తూ :

శ్లో॥ యెత దాత్మ వతా: వృత్త మేష ధర్మ: సనాతన:
క్షమా చైనా నృశం స్యంచ తత్ కర్తా స్మ్యా హ మంజసా॥ న న 29/52

క్షమ, దయ ఈ రెండె యదార్థముగా సత్పురుషుని ధర్మములు, అందువలననే నేను అన్నింటికన్నా మిన్నగా ధర్మమును అవలంబించుచున్నాను. అని అంటాడు.

ద్రౌపది తరువాత భీముడు కూడా దంభోక్తులు పలుకుచూ, అన్నని రెచ్చగొట్టె మాటలని, దుర్యోధనుని పై వెంటనే ఆక్రమణ చేద్దామని అంటాడు. ధర్మరాజు ముందుగా భీమునితో ధర్మము, సత్యము తప్పకూడదని చెప్పి, శాంతపరుచప్రయత్నిస్తాడు. అఖరుగా భీష్మ,ద్రోణ, కర్ణ, కృపాచార్యాదులు తమ యావత్ శక్తిని ఉపయోగించి దుర్యోధనుని రక్షిస్తారని కూడా హెచ్చరిస్తాడు.

ఆ సమయమున మహా యోగి కృష్ణ ద్వైపానుడు అచ్చటకు వచ్చి యుధిష్ఠిరునకు 'ప్రతిస్మృతి' అన్న విద్య నేర్పించి, ఈ విద్యవలన అర్జునుడు ఇంద్ర, రుద్రాదుల వద్ద దివ్యాస్త్రములను పొంది అజేయుడవుతాడు. అని తెల్పి మరల మరియొక వనమునకు చనుడని ఉపదేశము చేసి అంతర్హితుడవుతాడు.

పాండవులు ద్వైత వనమును వదలి మరల కామ్యకవనము ప్రవేశిస్తారు. యుధిష్టరుడు తనకు లభించిన ప్రతిస్మృతి విద్యను అర్జుననకు నేర్పిస్తాడు. ఆ విద్యా ప్రభావమున అర్జునుడు దివ్యాస్త్రములను పొందుతాడు. వనవాసి అయినను యుధిష్టిరుడు ప్రతిదినము యెందరో బ్రాహ్మణులను భక్ష్య భోజ్యాదులతో తృప్తిపరుస్తూ ఉండేవాడు. పాండవుల ఆరోగ్యము మరియూ పాడవలేదు. లేడి మాంసమే వారి ముఖ్య ఆహారము.

ఒకప్పుడు మహర్షిబృహదశ్వుడు కామ్యక వనమున పాండవులను కలసుకొని, యుధిష్ఠిరాదుల ధు:ఖము చూచి నలదమయంతుల ఉపాఖ్యానము వినిపించి ఊరట కలిగిస్తాడు. మహర్షి అక్షహృదయ విద్యలో అభిజ్ఞుడు. ఆ విద్య తెలిసిన అక్షక్రీడలో అజేయడగుదురు. యుధిష్టిరుడు బృహశ్వుని వద్ద ఈ విద్య నేర్చుకుంటాడు.

అస్త్రసంగ్రహణార్థము అర్జునుడు దేవలోకమునకు వెడలిన సమయమున

నారదుడు, లోమస మహర్షి, ధైమ్య పురోహితుడు యెన్నో తీర్థముల గొప్పతనము ధర్మరాజునకు వినిపిస్తారు. వారి వర్ణనలు విని యుధిష్టిరుడు లోమస మహర్షి, ధౌమ్యుడు, ద్రౌపది, తమ్ములు, ఇంద్రసేనాది భృత్యులతో తీర్థ పర్యటన చేయుటకు బయలు దేరుతారు. యెన్నో తీర్థములు దర్శించిన పిదప వారు నరనాయణ ఆశ్రమము (బదరికాశ్రమము) చేరి అచ్చట వాస స్థానము యేర్పరచు కుంటారు. ఆ సమయమునకు పాండవులు అరణ్య వాసము నాలుగు సంవత్సరములు గడచినవి. హిమాలయమున గంధమాదవ పర్వత సమీపమున వారు నివసించు సమయమున దేవలోకమునుండి తిరిగి వచ్చి అర్జునుడు వారిని కలసుకుంటాడు.

హిమాలయములందు తిరుగుచున్న సమయమున యుధిష్టిరుడు అజగరరూపమున ఉన్న నహుషుని కలుస్తాడు. ఆ సర్పము వేసిన ప్రశ్నలకు యుధిష్టిరుని జవాబులు, అతడు గొప్ప పండితుడన్న సంగతి తెలియజేస్తుంది. వనపర్వమున ఈ భాగము అజగర పర్వము అని ప్రసిద్ధి చెందినది. అగస్త్యుని శాపమున సహుషుడు పరురూపము పొందేడు. ధర్మరాజు దర్శనము పొందిన తరువాత శాపము తీరునని ముని తెల్పుతాడు.

తరువాత పాండవులు కామ్యకవనమునకు మరలి వస్తారు. ఆ సమమున శ్రీకృష్ణుడు, మార్కండేయ మహర్షి వారిని చూచుటకు వస్తారు. కృష్ణుడు యుధిష్టిరుని ధీర సహిష్ణుతలను యెన్నో విధముల పొగడుతాడు.

శ్లో॥ నగ్యాన్య ధర్మేషు రతిస్తనాస్తి
కామాన్న కించిత్ కురుషే నరేంద్ర
నచార్థలోఖాత్ ప్రజహాసి ధర్మం
తస్మాత్ ప్ర భా వాదగి ధర్మరాజా:॥ వన 189/ 18

మహారాజా! నీవు జితేంద్రియుడవు. లోభవశుడవై యెట్టి కార్యమును చేయవు. అర్థలోభమున ధర్మమును నీవెన్నడూ త్యజింప లేదు. ఆ ధర్మప్రభావము వలననే నీవు 'ధర్మరాజు' వని ఖ్యాతిని పొందితివి! అని పొగడుతాడు.

యుధిష్టిరుడు దీర్ఘ జీవుడైన మునివద్ద లోక వ్యవహారిక విషయములు, ధర్మవిషయములు తెలుసు కుంటాడు. వనపర్వమున ఆ భాగము, మార్కండేయ సమస్యాపర్వము అని పేరు పొందింది ఆ పర్వములో యుధిష్టిరుని ప్రతి ప్రశ్నా అతని ధర్మజ్ఞత, వినయము, శిష్యసులభమైన మనోభావము పరిస్ఫుటమవుతాయి.

అనంతరము వారు మరల ద్వైతవనమును చేరుతారు. అహంకారపూరితుడైన

దుర్యోధనుడు పాండవుల యొక్కయు, ద్రౌపది యొక్కయు దీన వేషములు చూచి అపహాస్యము చేయుటకు, తమ వైభవము ప్రకిటించుటకు అరణ్యయాత్ర చేస్తాడు. వారితో మంత్రి సామంతులు, రాణివాస స్త్రీలు కూడా వెళ్తారు. ప్రకాశ్యముగా, 'ఘోషయాత్రకు' అనగా అరణ్యములో తను పశుసంపద చూచుటకు వెళ్తాన్నామని ప్రకటిస్తారు. అరణ్యములో ఆ ప్రదేశమునకు అధిపతియైన గంధర్వరాజుతో యుద్ధము చేయవలసి వస్తుంది. ఆ యుద్ధములో కౌరవసైన్యము, కర్ణాది మహావీరులు పరాజితులై పారిపోతారు. దుర్యోధన, ధు:శ్శాసనాదులు భార్యలతో గంధర్వుని బందీలవుతారు. భీతమనస్కులైన కౌరవసైన్యము పాండవులను చేరి సహాయపడమంటారు. ఆ వార్తవిని భీముడు కాగల కార్యము గంధర్వులే చేసేరని ఆనందిస్తాడు. యుదిష్టిరుడు భీమునితో మనము ఆనందింప వలసిన కారణము లేదంటూ

శ్లో॥ యదాతు కశ్చిత్ జ్ఞాతీనాం బ్యాహ్యం పార్థయతే కులమ్
న మర్షయంతి తత్ సంతో బోర్యానాభి ప్ర దర్శనమ్ ॥ ఇక్యాది వన 242/3-7

ఇతురులెవరైనా జ్ఞాతులను అవమానించినపుడు సజ్జనులు దానిని సహింపరు. దుర్యోధనుని ఈ అవమానము మన వంశములోని అందరికీ అవమానము అందువలన తమ్ములారా! యుద్ధమునకు సిద్ధము కండు దుర్యోనాధులకు ముక్తి చేకూర్చుడు. అని అంటాడు.

మూల మహాభారతమున లేకపోయినను గురు పరంపరగా వినిపించే శ్లోకం ఉదహరిస్తు ఉచితము

శ్లో॥ పరస్పర విరోధేహి వంపంచ చకిశతమ్
అన్య్: సహ విరోదేహితునయం పంచోత్తరం శతమ్॥

మనకు కౌరవులకు విరోధము కలిగినపుడు మనము ఐదుగురు అన్నదమ్ములము, వారు నూర్గురు అన్నదమ్ములు, కాని ఇతరులెవ్వరి తోనైన విరోధము కలిగినపుడు మనమందరమూ కలసి నూటఐదుగురు అన్నదమ్ములము.

దేవతుల్యమైన యుధిష్టిరుని చరిత్ర ఇచ్చట ప్రకటితమవుతుంది. ఇటు వంటి ప్రవర్తన దుర్లభము. అతడు తమ్ములతో యుద్ధము చేయకుండా కార్యము సఫలము చేయ ప్రయత్నము చేయండని మంచి మాటలు పనిచేయనపుడే యుద్ధమునకు తలపడుడని అంటాడు. ఆఖరికి యుద్ధమే చేయవలసి వస్తుంది. దుర్యోధనుని దురాలోచన తెలుసుకున్న ఇంద్రుడే, గంధర్వపతి ద్వారా దుర్యోధనుని ఇట్టి దశకు తీసుకొని వచ్చే దన్న విషయాన్ని

కూడా గంధర్వరాజు తెలియజేస్తాడు. దుర్యోధనుని బంధ విముక్తుని చేసి యుధిష్ఠిరుడు ఇలా బోధిస్తాడు.

శ్లో॥ మాస్మతాత పున: కార్షీరీ దృశ: సాహసం క్వచ్చిన్.
నహి సాహస కర్తార: సుఖ మేదంతి భారత ॥ వన 245/22

వత్సా ! యెన్నడూ ఇలాగ మొండిపట్టుదల, సాహసము చూపకుము. హటకారిత సుఖము నివ్వదు. అవమానము తోను, సిగ్గుతోను సగము చచ్చిన దుర్యోధనుడు ధర్మరాజునకు నమస్కరించి సెలువు తీసుకొంటాడు. పాండవులు మునులతో ద్వైతావనములో ఆనందముగా నివసిస్తూ ఉంటారు.

ఒక నాటి రాత్రి యుధిష్ఠిరుడు ద్వైతవనములోని వంశ నిర్మూలము చేయవలదని ప్రార్థిస్తున్నట్లు కల కంటాడు. మరునాడు అతడు ఈ విషయము తెలిపి, సంవత్సరము, యెనిమిది మాసముల ద్వైతవనమున గడపి మరల కామ్యకవనముకు ప్రయాణమవుతారు. అక్కడకుచేరి కొద్దికాలము గడిపిన పిమ్మట అరణ్యవాసపు పదకొండు సంవత్సరములు పూర్తిఅవుతాయి. ఆ సమయమున వేదవ్యాసుడు వారిని సమీపించి యెన్నో ఉపదేవములు చేసి, పదమూడు సంవత్సరములు గడచిన పిమ్మట వారు పోగొట్టుకొన్న రాజ్యం తిరిగి పొందుతారని ఆశీర్వదిస్తాడు.

ఒకనొక సమయమున దుర్యోధనుని ఆతిధ్యము స్వీకరించి సంతుష్టుడైన దుర్వాసమహర్షి వరము కోరుకొమ్మనగా, దుర్యోధనుడు ద్రౌపది భోజనము అయిన పిదప, శిష్యసమేతముగా యుధిష్ఠిరుని అతిధిగా వనమందు వారిని కలిసికొనుడు అని కోరుకొనెను.

ముని అలాగే చేసేడు. యుధిష్ఠిరుడు పరమ భక్తితో పరిచర్యలు చేసేడు. యెంత మాత్రము విచలితుడు కాలేదు. బెంగతో ద్రౌపది కృష్ణుని ఆహ్వానింప అతడు వారిని ఆ సమయంలో ఆదుకున్నాడు. కాని దూర్వాసుడు, ధర్మరాజు యేమిటి చేస్తోడో అని భయపడి శిష్యులతో

శ్లో॥ వృధా పాకిన రాజర్షె పరాధ: కృతో మహన్।
మాస్మనదాక్లుద్ధ్య క్ష్యై వ పాండవా: క్రూరచక్షుషా ॥ ఇత్యాది వన 262/32-34

మనము రాజర్షి యుధిష్ఠిరుని అతిధులమై వంటలు వండించి అపరాధులమైతిమి. తమ క్రూరదృష్టితో పాండవులు మనలను దగ్ధులను కావించకుండా వదిలతే ధన్యులమే యెందులకనగా వారు ధార్మికులు, వీరులు కృతవిద్యులు, తపస్యులు అని పలికి దూర్వాసుడు శిష్యులతో పారిపోయి ప్రాణాలు రక్షించుకుంటాడు. రాజర్షి విశేషముతో దుర్యోధనుడు

యుధిష్టిరుని తప:శక్తి విషయము తెలియజేస్తాడు.

అడవులలో పర్ణశాలలో నివసించినా యుధిష్టిరుడు అతిథి పరాయణుడు. ద్రౌపది అతనిని అతిథి ప్రియుడని అంటుంది. ఐదుగురు అన్న దమ్ములు పెక్కు మృగములను చంపి మాంసము తెచ్చెడివారు. దానితోనే అతిథిసేవ, తరుభోజనం కూడ జరిగేది.

ద్రౌపదిని అపహరించుటకు ప్రయత్నించిన జయద్రధుని ప్రాణములు యుధిష్టిరుడే కాపాడుతాడు. జయద్రధుని మస్తకమున సదా ఘాతముచేయుచూ, భీముడు అతనిని మునులు, ధర్మరాజు, ద్రౌపది ఉన్నస్థలమునకు ఈడ్చుకొని వస్తాడు. భీముని ఆదేశానుసారము జయద్రధుడు యుధిష్టిరునకు దాసుడనని దాసత్వము అంగీకరిస్తాడు. అతని దుర్దశను చూచి ధర్మరాజు ముక్తి ఇస్తాడు.

శ్లో॥ అదాసో గచ్ఛ ముక్తొహసి మైనం కర్షీ: పున: క్కచ్చిత్।

.....................................................................

ధర్మతే వర్ధతాం బుద్ధిర్మా చా ధర్మేనున: కృతా :॥ న న 271/21-23

దాసత్వమునుంచి నీకు ముక్తి నిస్తున్నాను. ఇక ముందు ఇటువంటి పనులు చేయకు, ధర్మమందు మనస్సు నిలుపు. అధర్మాచరణ చేయకుము. అని బుద్ధి చెప్తాడు. ఈ విధమైనా క్షమజగత్తులో దుర్లభము. ధర్మరాజు, ధైర్యమునకు ప్రతిమూర్తి అనిపిస్తుంది. అతడు ప్రతి హింసయందు తలంపు లేక సంయమనము కలిగినవాడు.

ద్రౌపదీలాంఛనమునకు విషన్నుడై వున్న యుధిష్టిరునకు మార్కండేయ మహర్షి రామాయణము, సావిత్రి ఉపాఖ్యానము వినిపించి ఊరట కలిగిస్తాడు.

అనంతరము పాండవులు ద్వైతవనమునకు వెళ్లారు. అక్కడ ఒక బ్రాహ్మణుడు పాండవులను కలసుకొనిచెట్టునకు కట్టిఉన్న తన అరణి (యజ్ఞమున అగ్గిపుట్టించే కఱ్ర ) మంధవి (నిప్పురగల్చేకట్టె) ఒక దుప్పి కొమ్మలకు చిక్కుకొనగా వాటిని తీసుకొని అది పారిపోయినదనియు వాటిని తెచ్చి ఇవ్వవలసినదని వేడుకుంటాడు. వెంటనే వారు బయలు దేరి యెంత వెదికినను మృగము కనుపించ లేదు. ఆకలి దప్పులతో నున్న పాండవులు ఒక మఱ్ఱి చెట్టునీడని కూర్చుంటారు. యుధిష్టిరుని ఆదేశాను సారము నకులుడు వృక్షము అధిరోహించి జలపక్షులు వెడలుట చూచి దగ్గరగా జలాశము ఉన్నట్లు తెలుసుకొని నీరు తీసుకొని రావడానికి ఆ దిశగా వెళ్తాడు. అతడు వచ్చుట ఆలశ్యమగుట చూచి ధర్మరాజు సహదేవుని పంపుతాడు. అతడు కూడా మరలలేదు. ఇట్లు క్రమముగా భీముడు,అర్జునుడు కూడా వెళ్తారు వారు యెవ్వరూ తిరగి రాకపోవుసరికి ఉత్కంఠతతో ఆ జలాశయమును

చేరి అచ్చట తమ్ముల మృత దేహములను చూస్తాడు. యేమిజరిగిందో కూడా తెలుసుకొనలేక, దప్పిక తీర్చుకోవడానికి నీటిలో కాలుపెట్టగానే ఆకాశమునుండి నేను శైబాలుడును. బకమును  నేను మత్స్యభోజిని. నీనలుగురు తమ్ములూ నా వలన మరణించిరి ఈ జలాశయము నాది. నా మాటలు వినక సాహసము చూపవలదు. నా ప్రశ్నలకు జవాబులు ఇవ్వకుండా నీరు త్రాగిన, నీవు,కూడా మృతి చెందెదవు. ముందుగా ప్రశ్నలకు ఉత్తర మిచ్చి నీరు త్రాగుము అన్న మాటలు వినిపిస్తాయి. తరువాత ఒకే రూపమున ఉన్న యక్షుడు తన నిజరూపాన్ని చూపుతాడు.

అట్టి దు:ఖశోకములతో నున్న సమయంలోకూడా యుధిష్టిరుడు  యక్షుని ప్రశ్నలన్నింటికి చక్కని సమాధానాలు ఇస్తాడు. ప్రశ్నలు యెలాగ పాండిత్యపూరిత ములో జవాబులు కూడా అలాగే ఉంటాయి. జవాబులలో యుధిష్టిరుని ప్రజ్ఞా విశేషములు, తెలుస్తాయి. అతని ప్రత్యుత్తరములకు సంతసించి యక్షుడు చనిపోయిన వారిలో ఒకనిని బ్రతికిస్తాను. యెవరిని బ్రతికించాలో చెప్పుమనగా ధర్మరాజు నకులుని బ్రతికించమంటాడు. భీమార్జునలో ఒకరిని యెందుకు కోరుకోలేదనగా అతడు నేనుబ్రతికి ఉన్నాను. అందువలన జనని కుంతి సపుత్రిక నకులుడు బ్రతికి వుంటే తల్లి మాద్రికుమారుడు కూడా ఒకడు వుంటాడు అందువలననే నకులుని బ్రతికించమని అని అంటాడు.యుధిష్టిరుని ధర్మప్రవర్తనకు సంతోషించి యక్షుడు భీమాది నలుగురు తమ్ములను పునర్జీవితులను చేసి, తన నిజరూపాల్ని ప్రకటిస్తాడు.

అతడు దర్ముడు. యుధిష్టిరుని జనకుడు, అతనిని పరీక్షించుటకే మృగ రూపముతో అరణిని యెత్తుకొని వచ్చెడు. అజ్ఞావాసకాలము విరాటనగరమున గడుపుదని మరల మరల ఆశీర్వదించి ధర్మదేవత మాయమవుతాడు. వనపర్వములోని ఆఖరి ఐదు అధ్యాయాలలో ఇది ఆరణేయపర్వముగా వర్ణింపబడ్డాది.

యుధిష్టరుడు ధర్మని వద్దనుంచి అరణిని తీసుకొని వచ్చి, బ్రాహ్మణునకు ఇస్తాడు. పాండవుల పన్నెండు సంవత్సరముల అరణ్యవాసం పూర్తి అయ్యింది. అజ్ఞాతవాసం చెయ్యడానికి విరాటనగరం సరియైన స్థలమని యెన్నుకుంటారు. అర్జునుని ప్రశ్నకు జవాబుగా ధర్మరాజు తాను కంకుడను పేద బ్రాహ్మణ వేషమున విరాట రాజు సభలో వుంటానని, ద్యూతక్రీడ ద్వారా అతనికి ఆనందం చేకూరుస్తానని యుధిష్టిరుని స్నేహితుడనని తెల్పెదనని అంటాడు. విజయుడు అతని పరస్పర సంకేత నామము.

మిగిలిన నల్గురు తమ్ములు, ద్రౌపది వేరువేరు పద్మవేషముల, వేరువేరు  పనుల చేయుదురని స్థిరపరిచిరి. ధర్మరాజు అగ్నిహోత్రము రక్షించుటకు  ధౌమ్యపురోహితుని

ద్రుపదుని వద్దకు, ఇంద్రసేనాది పరిచారకులు పంపెను. మత్యరాజు నగరమున వారుయెట్లు నివసించవలెనన్నది. ధౌమ్యుడు వారికి భోధిస్తాడు. యుధిష్టరుడు శ్రద్ధతో వాటిని శిరసావహిస్తాడు.

విరాటనగరమును ప్రవేశించుటకు ముందు యుధిష్టరుడు దుర్గాదేవిని స్తుతించి, దేవి, ఆశీర్వాదము పొందుతాడు. వైఢూర్యమణి మయమైన పాచికలను ఉత్తరీయమున కట్టుకొని బ్రాహ్మణ వేషమున విరాటరాజు సభ ప్రవేశిస్తాడు. అతని తేజస్సు చూచి మత్స్యపతి యే మహారాజో వచ్చేడని అనుకుంటాడు. తరువాత ధర్మరాజు వలన కుత్రిమ పరిచయము తెలుసుకున్నా ఆదరముతో తన సభాసదునిగా స్థానమిస్తాడు.

విరాటరాజు బావమరది, కీచకుడు ద్రౌపదిని రాజుసమక్షమననే కాలితో తన్ని అవమానింపగా, దీనముగా ఆమె యెన్నో మాటలంటుంది. గూఢభాషలో పతులను ధిక్కరిస్తుంది. భీతి చెందిన విరాటరాజు ఆమె అభియోగమును విచారించడు ఆ సమయమున

శ్లో॥ యుధిష్టిరస్య కోపాక్తూ లలాటే స్వెద ఆదమత్ వి16/39

కోపముతో యుధిష్టిరుని లలాటము చెమటతో నిండిపోయింది.

అతడు ద్రౌపదితో సూర్యసమాన తేజస్సు కల నీ గంధర్వపతులు, ఇది కోపము బయలు పరుచు సమయముకాదని అనుకొని వుండవచ్చు అని అంటాడు.

బృహన్నల యుద్ధవిజయము తరువాత విరాటరాజు ఉత్తరకుమారుని వీరత్వము వలననే కౌరవులు ఓడిపోయేరని అనుకుంటాడు. కాని కంకుభట్టు, పదేపదే బృహన్నలను పొగుడుతుంటే విని ఓర్మికోల్పోతాడు. చేతిలో నున్న పందెపు పిక్కలతో యుధిష్టిరి ముఖమున ఆఘాతముచేయగా ఆ వేగమునకు అతని ముఖమునుండి రక్తము ప్రవింపసాగెను. యుధిష్టిరుడు ఆ రక్తమునేలపడకుండా దోసలి పడతాడు అతని ఇంగితమును గ్రహించి ద్రౌపది సువర్ణపాత్రను తీసుకొనివచ్చి పడుతుంది సరిగ్గా అదేసమయమున ఉత్తరుడు, అర్జునుడు, సభాద్వారము వద్దకు వస్తారు. మత్స్యరాజు వారిని వెంటనే ప్రవేశపెట్టమని దేవారికుని ఆదేశించినను, యుధిష్టిరుడు అతనితొ మెల్లగా బృహన్నల వెంటనే లోపలకు రాకుండా చూడమని చెప్తాడు. అన్నరక్తము బయట పెట్టినవారిని వధింతునని అర్జునుడు శపథము చేసియున్నాడు. కావున రాజుయెడ అతడు యెట్టీ దుర్వ్యవహారము చేయుకుండా ఉండుటకే అతడు అట్లు చెప్పేడు.

అనంతరము ఉత్తరుని వలన సంగతి అంతయు తెలుసుకొని విరాటరాజు, కంకుని క్షమించమని కోరగా, అతడు

శ్లో॥ చిరం క్షాత మిద, రాజన్ నమన్యూర్యిద్యతే మమ ఇక్యాది                వి 68/63-65.

రాజా !నిన్నే ముందెక్షమించితిని. నా కెట్టి విచారము లేదు. నా రక్తము నేలపడిన ఈ దేశము, నీవు, నాశనము చెందెడివారు శక్తిమంతుడైన ప్రభువులు ఇట్టి నృశంస కార్యములు చేయుచుందురు. కావున మీ కార్యమునకు నేను కోపము వహింపలేదు. అని అంటాడు.

క్షమకు ఉదాహరణములు ధర్మరాజు చరిత్రలో అనేకములు అతడు నిజమైన రాజర్షి. ధర్మరాజు చరిత్రలో అనేకములు అతడు నిజమైన రాజర్షి. ధర్మరాజు విషయమై అర్జునుడు తరువాత విరాటరాజుతో ఇలా అంటాడు.

శ్లో॥ మహర్షి కల్పో రాజర్షి త్రిషూ లోకేషు నిశ్రుత:
బలవాన్ ధృతిమాన్ సౌమ : సత్య నాదీ జితెంత్రి ।                లి 70/14

ఈ పరిచయంలో అర్జునుడు అత్యుక్తి యేమి పలుక లేదు. పాండవుల అరణ్య, అజ్ఞాతవాసకాలం పూర్తి అయ్యింది అభిమన్యుని వివాహ ఉపలక్ష్యముగా కృష్ణుడు, బలరాముడు, ద్రుపదుడు, దుష్టద్యుమ్నుడు, మొదలైన బంధువులందరూ విరాటనగరమునకు వస్తారు. వివాహము పూర్తి అయిన మరునాడు ఉదము విరాటరాజు సభలో అందరూ కలసుకొన్న సమయంలో కృష్ణుడు కౌరవుల నీచత్వము, పాండవుల దీర్ఘకాల క్లేశము వివరించగా, తక్షణ కర్తవ్యముగా ధార్మికుడు, శుచి, సంపన్నుడు, సత్కులమున పుట్టిన వ్యక్తిని దుర్యోధనుని వద్దకు పాండవుల రాజ్యార్థము తిరిగి ఇవ్వమని తెలుపుటకు పంపమని నిశ్చయించిరి. కాని ధృతరాష్ట్రుడు, దుర్యోధనుడు రాజ్యము తిరిగి ఇవ్వరని దూతను పంపుటయే కాక యుద్ధసన్నాహము చేయు సంకల్పించిరి. విభిన్న దేవ నృపుతులను తమ పక్షమున చేరుటకు వారి వద్దకు శ్రీఘ్రగాములైన దూతలను పంపిరి. అనంతరము వయోవృద్ధుడైన పాంచాలరాజు తప్ప మిగిలిన వారు తమ గృహముల కేగిరి. ద్రుపదుడు తన పురోహితునే హస్తినా నగరమునకు దూతగా పంపుతాడు.

ముద్ర రాజు శల్యుడు నకులసహదేవులు మేనమామ యుధిష్టిరుని దూతవలన సంవాదము పొంది పాండవులతో చేరుటకు ససైన్యముగా బయలు దేరెను. ఈ సంగతి తెలుసుకొన్న దుర్యోధనుడు మార్గమున శల్యునకు, అతని సేనలకు, మంచి విడుదులు యేర్పాటులు చేసి, ఆనందము చేకూర్చుగా సరళప్రకృతి గల శల్యుడు దుర్యోధనునకు, సహాయపడుదునని మాట ఇస్తాడు. తరువాత అతడు పాండవులకు జరిగినది చెప్పగా ధర్మరాజు అతనితో ఆదరముగా సంభాషించి యుద్ధములో కర్ణుని రథ సారధ్యము

చేయుసమయమున అర్జునునకు మేలు కలుగునట్లు, కర్ణుని తేజోహాని కలిగింపుమని కోరుతాడు ఆఖరుగా

శ్లో॥ర అకర్తవ్య మపి హ్యేతత్ కర్తు మర్హసి మాతుల । ఉ 8/44

మామా! ఈ పని అనుచితమైనది. కానీ మాటను మన్నించి ఈ కార్యము చేయుము అనిన శల్యుడు అంగీకరిస్తాడు. ఈ ప్రార్థనలో యుధిష్టిరుని ముందు చూపు తెలుస్తున్నా అతని సత్యనిష్టకు ఇది మచ్చే. యుద్ధము ఆరంభము అయ్యేటపుడు ధర్మరాజు మరల శల్యునకు అతని ప్రతిజ్ఞ జ్ఞాపకం చేస్తాడు.

పాంచాలపురోహితుని దౌత్యము మిష్ఫలమైంది. అతని మాటలు స్పష్టముగాను తీక్షణముగా ఉండుటచే భీష్ముడు

శ్లో॥ అతి తీ క్ష్ణంతు తె వాక్యం బ్రాహ్మణ్యాదితి మే మతి:! ఉ 21/8

బ్రాహ్మణులగుటచే నీ మాటలు తీక్షణముగా ఉన్నట్లున్నవి అని అంటాడు. అనంతరము పురోహితుని కఠినమైన మాటలకు భయపడి ధృతరాష్ట్రుడు రాయభారిగా సంజయుని ఉపప్లావ్యము వృద్ధుని సందేశ సారంశం. యేమిటంటే, ధర్మపరాయణుడు, సత్య నిష్ఠాపరుడు కాబట్టి యుధిష్టిరుడు కోపగించక, దుర్యోధనుడు రాజ్యం తిరిగి ఇవ్వక పోయినా యుద్ధము చేయకుండా ఉండడమే.

యుధిష్టిరుడు మహాతపస్వి, అజాతశత్రుడు అని, అతడు కోపించిన అమంగళము అనివార్యమని ధృతరాష్ట్రునకు తెలుసు. అందులకే సంజయుని తో:-

శ్లో॥ ధర్మారామో స్రీనిషె మత రస్వీ<br>
కుంతీ పుత్ర: పాండవో అజాత శత్రు:।<br>
మహాతపో బ్రహ్మ చర్యేణ యుక్త:<br>
సంకల్పోహం మానస్తస్యా సిద్ధె ఉ 22/ 33-35

యుధిష్టిరుడు ఆదరముగా సంజయుని ఆహ్వానిస్తాడు సంజయుని ద్వారా హస్తినానగరమున పెద్దలందరికి యధాపూర్వకముగా అభివాదము తెలపి, కురుపాండవుల యుద్దము జరుగకుండా చూడమంటాడు. ఆఖరిగా దుర్యోధనునితో చెప్పమని ఇలాగంటాడు.

శ్లో॥ ద దశ్యనా శత్రు పురీం మ మైనా<br>
యుద్ధశ్వ నా భారతముఖ్యవీర । ఉ 30/19

వీరా! భారతశ్రేష్టా! నాఇంద్రప్రస్థమును తిరిగి ఇమ్ము. లేదా యుద్ధము చేయము

యుద్ధము కాకుండా ధర్మరాజు అన్ని ప్రయత్నములు చేసేడు. సంజయుడు మరలిన పిమ్మట కృష్ణుని హస్తినానగరమునకు రాయభారిగా వెళ్లమని కోరుకొంటాడు. కృష్ణుని ప్రయాణ సమయమున ధర్మరాజు ఇలాగంటాడు.

శ్లో॥ విశ్వసేన కురూన్ సత్యా భరతాన్ సమమే: ప్రభో!
యాధాసర్వే సుమనశ: సహస్యామ సుచేతస: ఉ 72/90

మహానుభావా! నీవు కురుదేశమునకు చని భరతవంశీయులను శాంతపరచుము. అందరూ కలిసి మెలసి సుఖముగా కాలము గడుపునట్లు చేయుము.

యుద్ధము జరగకుండా ఉండుటకు ధర్మరాజు, దృతరాష్ట్రుని ఐదుగ్రామాలు మాత్రం కోరతాడు. అసహాయుడైన ధృతరాష్ట్రుడు, దుర్యోధనుని ఒప్పించలేకపోతాడు. పాండవులకు సూదిమొన మోసేటంత జాగా కూడా ఇవ్వనంటాడు, దుర్యోధనుడు. దూతగా కృష్ణుని శాంతి ప్రస్థావన, భీష్మ, ద్రోణ విదురాదుల ఉపదేశము, గాంధారి అనుపాసనము అన్నీ వ్యర్థమయ్యేయి. దుర్యోధనుడు తన పట్టుదల వదల లేదు. యుద్ధారంభానికి ఐదు రోజుల ముందుగానే కృష్ణుడు అనాడు పాండవ పక్షమున యుద్ధఘోషణ చేసేడు.

పాండవులు పక్షమున యేడు అక్షేహిణీల, కౌరవుల పక్షమున పదకొండు అక్షౌహిణీల సైన్యము కురుక్షేత్రమున సమావేశమయ్యేయి. దుర్యోధనుడు పంపగా వచ్చిన దూత ఉలూకుని అశ్రావ్యభాష వినినప్పటికి ఓర్మిని కోల్పోడు. ధర్మరాజు శాంతము గానే అతనిని తిరిగి పంపించివేసేడు.

ఇరువైపుల సైన్యము సిద్ధము కాగా రణభేరి మ్రోగుట మొదలైనది. వుభయపక్షముల ఉన్నవారు సుసజ్జితులై తమ తమ, శంఖములను పూరించి భూమి,ఆకాశములను కంపింప జేసిరి. యుధిష్టిరుని శంఖము అనంత విజయము అతని ధనస్సు యెర్రని రంగు తో చూచుటకు అందముగా నుండెడిది. అతని రథమున మృందంగము అంకితమై ఉండెడిది. అందువలన అతనిని మృదంగకేతు అని పిలిచెడివారు.

యుద్ధము ఆరంభమగుటకు ముందు ధర్మరాజు, కవచము ధనుర్భాణములు వదలి, రథము దిగి కాలి నడకన శత్రుసేనవైపు వెళ్తాడు. భీమ, ఆర్జునాదులు, ప్రమాదము జరుగుతుందేమో అని అనుమానిస్తారు. కాని కృష్ణుడు మాత్రం అతని అభిప్రాయాన్ని అర్థం చేసుకుంటాడు. యుధిష్టిరుడు క్రమముగా భీష్మ, ద్రోణ, శల్యులకు నమస్కరించి

ఆశీర్వదించమని కోరుతాడు. ప్రతియొక్కరూ యుద్ధమున జయము పొందుమని ఆశీర్వదిస్తారు. ఇందు నమస్కరించిన వారు, నమస్కరించ బడిన వారు ఉభయుల యొక్కయు మహత్యము ప్రకటితమైనది. భీష్మాది మహారథులు అన్నఋణము తీర్చుకొనుటకు మాత్రము అచ్చట ఉపస్థితులయ్యేరన్నది. సిగ్గుపడుతూ వారన్నమాటలలో తెలుస్తుంది.

అనంతరము యుధిష్టిరుడు గొంతెత్తి గట్టిగా , యెవ్వరైనను మా పక్షము వహింప దలచిన వారిని ఆదర పూర్వకముగా ఆహ్వానించుచున్నాను. అనగా ధృతరాష్ట్ర తనయుడు యుయుత్సుడు ఈ ఆహ్వానమును స్వీకరించి పాండవపక్షము వహిస్తాడు. ధర్మరాజు ప్రవర్తనకు వీరులందరి కన్నులు చెమ్మగిల్లుతాయి. అందరూ అతని ధర్మ నిష్టను ప్రశంశిస్తారు.

మహాయుద్ధము ఆరంభమయినది ఇరుపక్షములో యెందరో వీరులు మృతి నొంద సాగేరు. భీష్ముని విక్రమమునకు పాండవ పక్షమున హాహా కారములు చెలరేగెను. అందరూ చింతాన్వితులు కాసాగిరి. సైన్య క్షయమునకు యుధిష్టిరుడు నిర్వేదము పొందసాగేడు. మరల వనముల కెగుటయే శ్రేయస్కరమని యెన్నో రకములుగా భోధించి వుత్సాహపరుస్తాడు.

యుద్ధము ఆరంభమయ్యేముందు ఆశీర్వాదము పొందు సమయములోనే భీష్మునికీ అతని జయించు ఉపాయము అడిగి తెలుసుకుంటాడు. తొమ్మిదివ దినము రాత్రి యుధిష్టిరుడు, కృష్ణునితోను తమ్ములతోను వినీత వేషమున భీష్ముని శిబిరమును చేరి వందన మాచరింప అతడు ఆదరముగా ఆహ్వానించి, కుశల ప్రశ్నానంతరము

శ్లో॥ కిం నాకార్యం కరోన్యద్య యుష్మాకం ప్రీతినర్ధనమ్
నర్వాత్మ నాపి కర్తాస్మి యద్యపిపుత్ సు దుష్కరమ్॥ భీ 107/60

నేడు మీకు ప్రీతిని కలిగించుటకు యేమి చేయగలనో తెలియచేయుడు. యెంత కష్టమైన దైనను దానిని నెరవేర్చెదను అని అంటాడు.

భీష్ముని మాటలు విని యుధిష్టిరుడు నిశ్చింతతో, దీన భావమున ధర్మజ్ఞా! మీ ఉపాయముచే మేము విజయము పొందగలము. ఈ లోకక్షయము యెలాగ నివారించ గలము? మీ అసమాన విక్రమము యేవిధముగా యెదుర్కొన గలము? అని

శ్లో॥ భవాన్ హి నో నధో పాయం బ్రవీత్ స్వయమా త్మన: భీ 107/63

మిమ్ము వధించు ఉపాయము మీరే  దయచేసి మాకు తెలుపవలసినది. అని వేడుకుంటాడు.

శిఖండిని ముందుంచుకొని అర్జునుడు తనను వధింపగలడని భీష్ముడు వారికి తెలియజేసిన పిమ్మట వారు మృత్యంజయుడైన తాతకి నమస్కరించి వెనుతిరుగుతారు. యుధిష్ఠిరుని ఈ ప్రశ్నలో సరళతతో బాటు కుటిలత కూడా ఉంది.

యుధిష్ఠిరుడు, అర్జునాదులవలె వీరుడు కాక పోయినను శస్త్ర విద్య పారంగతుడు అర్జునుడు మత్స్యరాజుతో

శ్లో॥ యెషో అస్త్రం వివిధం నెత్తి  త్రైలోక్యే సచరాచరె,
న చైనాన్య: పూనున్ నేత్తిన వీతస్యతి కదా చన ॥ ని 70/11

ఇతడు వివిధ అస్త్రవిద్యలందు నేర్పుకలావాడు. త్రిలోకమందు స్కరాచరము ఇటువంటి అభిజ్ఞులు కన్పింపరు. అని యుధిష్టిరుని విషయమై అంటాడు.

యుదిష్టిరుని అన్ని దివ్యాస్త్రముల నేర్పు ఆచార్య ద్రోణునితో జరిగిన యుద్ధసమయమున తెలుస్తుంది.

అభిమన్యుని మృతికి ద్రోణ, కర్ణ, అశ్వత్థామ, కృపాచార్యుల నృశంతయే కారణమని ధర్మరాజు భావిస్తాడు. జయద్రధుని వధకు విచారించి కృష్ణునితో

శ్లో॥ కర్ణ ద్రౌణౌ రణె పూర్వం హంతవ్యావితియే మతి:
యేతాహి మూలం దు:ఖనామస్మాకం పురష ర్షభ ॥ ద్రో 182/46

పురుషశ్రేష్టా! కర్ణుని, ద్రోణుని ముందుగా వధింప వలసినది. వీరిద్దరే ప్రస్తుతం మన ధు:ఖమునకు కారకులు అంటాడు.

ఈ మాటలవలన అతడు ద్రోణుని ఆ చరణకు ధు:ఖము, కోపము చెందేడని అనిపిస్తుంది. యుద్ధక్షేత్రమున ద్రోణుని అసాధారణ విక్రమము చూసి కృష్ణుడు యెలాగైనా అతడస్త్రములు వదులునట్లు చేయాలి అని అంటాడు. అశ్వత్థామ చనిపోయెదని తెలిస్తే ఈ బ్రహ్మణుడు తప్పక అస్త్ర సన్యాసము చేస్తాడు. అందువలన ధర్మము వదిలైనా అబద్ధము ఆడాలని అంటారు.

శ్లో॥ యెతన్నారోచయ నీ రాజన్ కుంతీపుత్రో ధనుంజయ:
అన్యేత్యరో చయ న్ సర్వే కృచ్ఛె ణ తు యధిష్టర:॥ ద్రో 189/ 13

అర్జునుడు  ఈ ప్రస్థావనని ఒప్పుకోడు. ధర్మరాజు అతికష్టం మీద అంగీకరిస్తాడు. మిగిలిన వారు పూర్ణసమర్ధన తెలుపుతారు.

పాండవ పక్షమున యుద్ధము చేయుచున్న మాళవరాజు ఇంద్రకర్మ యెనుగు పేరు అశ్వత్థామ, భీముడు గదతో మోది దానిని చంపి, ద్రోణుడు వినేటట్లు గట్టిగా, అశ్వత్థామ హత: అని అరుస్తాడు. ద్రోణుడు ఈ మాటలను పూర్తిగా నమ్మడు. ఇంకా యుద్ధము చేస్తూ ఉంటాడు. ఆసమయమున విశ్వామిత్రాది మహర్షు ని క్రూరకర్మలు త్యజించిమని బ్రహ్మలోకానికి ఆహ్వానిస్తారు. భీముని వాక్యములు, దేవతలు, మునుల ఆహ్వానము యెదురగా ధుష్టద్యుమ్నుని చూచి మనోవ్యధతో, ఆచార్యుడు ధర్మరాజు యెన్నడూ ఆబద్ధమాడడను నమ్మకముతో, అశ్వత్థామ విషయము ప్రశ్నిస్తాడు.

భీముడు, కృష్ణుడు, ప్రోత్సాహమ ఇస్తూఉండగా,

శ్లో॥ తమతధ్యాభయె మన్నే జమే సక్తో యుధిష్టిర:
అవ్యక్తి మబ్రనీత్ రాజన్ హత: కుంజర ఇత్యుత ॥ ఇత్యాది ద్రో 189/55

అబద్ధ మాడుటకు భయపడుచున్నా, యుద్ధములో విజయము పొందు ఉత్సుకతతో యుధిష్టిరుడు, ఆచార్యునితో అశ్వత్థామ నిషాతిత: గట్టిగా అని మెల్లగా నికుంజర ఇతిపి అని అంటాడు.

యుధిష్టిరుని వాక్యములు యెన్నడూ మిథ్యకావని వృద్ధ ఆచార్యుడు ఆస్త్రములను వదులతాడు. కాచుకొని వున్న దుష్టద్యుమ్నుడు అతని శిరచ్ఛేధనము కానిస్తాడు.

ధర్మరాజు చరిత్రలో ఈ అన్నిటికన్నా పెద్దకళంకము ఈ ఘటన.

ఇతడు కొన్ని సమయములలో రక్షక్షేత్రమున ఓడివెన్ను చూపించేడు. వేరువేరు సమయములలో కృతవర్మ. అశ్వత్థామ, కర్ణులతో యుద్ధముచేసి, ఓడి, పారిపోయి ప్రాణములు రక్షించుకున్నాడు. ఆందువలన ఆస్త్ర విద్యయందు నేర్పు, బలము అంత లేని వాడనియు వారి సమకక్షడు కాడనియు అనిపిస్తుంది. కర్ణుని బాణములతో శరీరమంతయు గాయములు కాగా మిక్కిలి బాధపడుచున్న సమయమున అర్జునుడు చూచుటకు రాగా, కర్ణుని వీరత్వము పొగుడుచూ, అర్జునుని, అతని గాండీవమును ధిక్కరించి, గాండీవమును కృష్ణునకు ఇవ్వమంటాడు. గాండీవమును దూషించిన వాడిని, దేనిని ఇతరులకు ఇవ్వనున్న వారిని వధిస్తానని అర్జునుడు ప్రతిజ్ఞ కావించి యున్నాడు. ప్రతిజ్ఞా పాలనను కావింప అర్జునుడు అరనుండి కత్తితీయగానే అతని అభిప్రాయమును పోల్చుకొన్న కృష్ణుడు వెంటనే ఆపి, పెద్దవారిని నువ్వు అని సంభోధించుట శిరచ్ఛేధన సమానమని తెలుపగా, అర్జునుడు కఠోరమైన భాషతో సమస్త అనర్థములకు మూలము నీ ద్యుతాశక్తెనని దూషిస్తాడు. అనంతరము సిగ్గుతోను, గ్లానితోను ఆత్మహత్య చేసుకునెందుకు ప్రయత్నిస్తాడు. అర్జునుడు. కృష్ణుడు ఆపి ఆత్మస్తుతి, ఆత్మహత్యతో

సమానమని తెలుపగా యుధిష్టిరుడు నగరమునకు సిద్ధపడతాడు. ఈ విపత్తును కూడా కృష్ణుడు ఆపుతాడు. యుధిష్టిరుని శాంత పరుస్తాడు. అర్జునుడు యెడుస్తూ అన్నపాదాలమీద వ్రాలుతాడు. ధర్మరాజు కూడా కన్నీటితో అతని శిరస్సు తడిపి, లేవనెత్తి, ఆలింగనము కావించుకుంటాడు.

శ్లో॥ రుద్వితా సుచిరం కాలం భ్రాత రౌ సుమహా ద్యుతీ।
కృతశౌచౌ మహారాజా ప్రీతిమంతే నభూన కు: క 71/14

ఇట్లుచాలాసేపు రోదించిన పిమ్మట అన్నదమ్ములిద్దరూ మనస్సు లోని దు: ఖ క్లేశములు తగ్గి స్వస్థులవుతారు.

రణక్షేత్రమున శల్యుడు, అతని తమ్ముడు యుధిష్టిరునిచే చంపబడతారు. ఇంతకన్నా ధర్మరాజు అస్త్రనైపుణ్యనికి మరే ప్రమాణము లేవు. శల్యుని మృతి అనంతరము అన్ని ఆశలు నశింప దుర్యోధనుడు ద్వైపాయునమను సరస్సులో దాగుంటాడు. లోకులు వలన పాండవులకు ఈ సంగతి తెలుస్తుంది. కృష్ణసహితుడై పాండవులు అచ్చటకు చని యే విధముగానైనా శత్రువును జయించాలి అన్న కృష్ణుని మాట ప్రకారము, ధర్మరాజు , దుర్యోధనుని సంభోధించి, రాజా! సుయోధనా ! క్షత్రియ కులమంతా నాశము అయ్యేటట్లు ప్రవర్తించి నేడు స్వయంగా ఇలా దాగున్నావెందులకు? నీ పౌరుషమంతా యేమి ఉటుంది? లే! యుద్ధం చెయ్యి! జయించి రాజ్యలక్ష్మిని పొందు. లేదా వీరస్వర్గమలంకరించు అని యెత్తిపోడవగా, అభిమానధనుడైన దుర్యోధనుడు ఓర్చుకొనలేక తగిన విధంగా జవాబు ఇస్తూ నీటిలో నుంచే నేను అస్త్రవిహీనుడను అసహాయుడను మీలో ఒక్కొక్కరితో యుద్ధము చేయుటకు నాకు సమ్మతమే అనగా ధర్మరాజు నీకు కావలిసిన అస్త్రములను ఇస్తాము. మాలో ఒక్కొక్కొరితో నైన యుద్ధము చేసి నీవు గెలిచిన రాజ్యము పొందగలవు. అనిన, మీలో ఒకరితో గదాయుద్ధము చేస్తానని బంగారము తాపడముచేసిన గదను తీసుకొని నీటిలో నుంచి బయటకు వస్తాడు, దుర్యోధనుడు ధర్మరాజు అతనికి కవచము ఇస్తాడు. యే ఒక్కరి తోనైన యుద్ధము చెయ్యమని దుర్యోధనుని ఆహ్వానించినందులకు కృష్ణుడు యుధిష్టరునికి చీవాట్లు పెడతాడు. భీముని తప్ప ఇతరులను ఆహ్వానించిన యెటువంటి శోచనీయమైన పరిస్థితి కలగెడిదో ఆలోచించ లేదు. ధర్మరాజు భీముడు దుర్యోధనునితో గదాయుద్ధముచేసి కృష్ణుని సలహాపై అర్జునుడ సైగ చేయగా యుద్ధ నియమము తప్పి, సుయోధనుని తొడలపై గదతో మోది నేల పడవేస్తాడు.

అతని వల్ల తమకు కలిగిన నష్టములు జ్ఞాపకము రాగా భీముడు దుర్యోధనుని మస్తకమును కాలితో తన్నుతాడు. ఈ ప్రవర్తనకు యెందరో విచారిస్తారు. భీముని

ఆశోచనీయమైన ప్రవర్తనకు  ఉల్లాసమును ఆపుతూ ధర్మరాజు :-

శ్లో॥ మా శిరో హస్య సద మదీద్మా ధర్మస్తే హదిగో భవేత్
రాజా జ్ఞాతిర్హత శ్చయం నైత న్యాయం తవానఘ
యెకాదశ చమూనాధం కురునా మధిపం తధా
మా స్ప్రాక్షీర్భీమ పాదేన రాజానం జ్ఞాతి యేవచ॥
హ తర్భంధర్వ తామాత్యో భ్రష్ట సైన్యో హతో మృధే।
సర్వ కారెణ శోచ్యోయం నా మహాస్యోయ మీశ్వర:॥ శ ॥ 59/ 16-18

భీమా నీవిటుల సుయోధనుని శిరస్సును తన్నవలదు నీవు ఇట్లు ప్రవర్తించి ధర్మమును ఉల్లంఘించుచున్నావు. ఇతడు రాజు, జ్ఞాతి, భూపతితుడు నీవు అన్యాయముగా ప్రవర్తించుచున్నావు. ఇతడు పదకొండు అక్షౌహిణీలకు అధిపతియై ఉండెవాడు. కురుకులమునకు రాజు మనకు బంధువు. అటువంటి మహనీయుని కాలితో తాకుట తప్పు. యుద్ధములో ఇతిని బంధువులు, మంత్రులు, సైన్యము అందరూ  నిహతులయ్యేరు. ఇతడు కూడా గడియో, క్షణమో అన్నదశలో ఉన్నాడు. ఇతడు దయను చూపవలసిన పరిస్థితిలో ఉన్నాడు. అపహాస్యము చేయుట ఉచితము కాదు. అని పలికి ధర్మరాజు కన్నీటితో దుర్యోధనుని ప్రక్కకూర్చొని నాయనా విచారించ వలదు. చేసిన కర్మలకు ఫలితము అనుభవించు చున్నావు. లోభము, అహంకారము, తెలివితక్కువ తనము వల్ల మీకీ దశ ప్రాప్తించినది. అయినను నీమృత్యువు శ్లాఘనీయమైనది. నీవు వీరమరణము పొంద చున్నావు. నీకన్నా మా దశయె హీనమైనది. బంధువులు, మిత్రులు, కుమారులు, మనుమలు, వీరందరూ మృతి చెందగా వారిని తలచుకొని రోదించుటకు మేము మిగిలి ఉన్నాము. రాజా! నీవు స్వర్గమున కేగుచున్నావు. మేము నరకమువలె వైధవ్యము పొందిన స్త్రీల అనిశాసనములతో ధు:ఖపూరిత జీవితము గడుపుతాముఅని ఓదారుస్తాడు.

అన్యాయ యుద్ధము చేసి దుర్యోధనుని చంపినందులకు తప:శక్తి సంపన్న యైన గాంధారి యేమిచేస్తుందో అని భయపడుతూ ధర్మరాజు ఇలా అనుకుంటాడు.

శ్లో॥ సాహి పుత్ర వధూ శ్చత్య కృత మస్మభిరీ దృశం।
మాననే అగ్నినా కృద్ధా భస్మ సాన్న: కరిష్యతి శ 63/11

అన్యాయ యుద్ధమునకు మా వలన కుమారుడు చనిపోయిన వార్త తెలిసిన - గంధారి మానసాగ్నితో మమ్ములను భస్మము చేయవచ్చు. అని ఈ విపత్తునుండి రక్షించుటకు ఆపదరక్షకుడైన కృష్ణుని ముందుగా, హస్తినాపురమునకు పంపుతాడు. యుధిష్టిరుడు శ్రీ

కృష్ణుడు హస్తినాపురమునకు చని ధృతరాష్ట్రగాంధారులతో, ముఖ్యముగా గాంధారితో ఊరట కలిగించ మాటలాడి కొంత శాంతింపచేస్తాడు.

తెల్లవారు ఝామున ప్రాణములు రక్షించుకొని బయట పడిన దుష్యద్యుమ్నుని సారథి ధర్మరాజాదుల వద్దకు వచ్చి రాత్రి సమయమున అన్యాయముగా నిద్రపోతున్న పాండవపక్షము వారిని కృతకర్మ, కృపాచార్యుడు, అశ్వత్థామా యెలాన చంపెరో చెప్తాడు. ఈ వార్తవిని ధర్మరాజు పుత్రశోకమున మూర్ఛపోతాడు. సాత్యకి, తమ్ములు చేసిన శైత్యోపచారములకు తెలివి రాగా చనిపోయిన వారిని తలుచుకొని రోదించుచూ, తన విజయమును పదేపదే తిట్టుకొనసాగేడు. తండ్రి, అన్న, కుమారులు, మృతికి ద్రౌపది చెంత ధు:ఖము తలచుకొని పరితపిస్తాడు. ద్రౌపదిని తీసుకొని వచ్చుటకు నకులుని ఉపప్లావ్యమునకు పంపిస్తాడు. తరువాత శిబిరము ప్రవేశించి, దుష్యద్యుముని యొక్కయు, కుమారుల యొక్కయు మృత దేహమములు చూచి బిగ్గరగా యెడుస్తూ మరల మూర్ఛపోతాడు. భీమార్జునులు కూడా అటువంటి దశలోనే ఉంటారు. కొంత సేపటికి అందరూ స్వస్థులగుతారు. ద్రౌపది పతులను సమీపించి దారుణమైన వార్తనువిని అచేతనురాలవుతుంది. జ్ఞానము రాగానే ఆమె, ఇట్టి నీచకార్యము ఆచరించిన అశ్వత్థామను యుద్ధము చేసి చంపమని భర్తలను ఉత్తేజిత పరుస్తుంది. తరువాత ధర్మరాజు వచనములకు కొంతశాంతించి, అశ్వత్థామ, శిరమున ధరించు మణి ధర్మజుని మస్తకము చెరకపోయిన ప్రాణత్యాగము చేస్తానని అంటుంది. భీముడు వెదుకుచూ తుదకు గంగా తీరమున అశ్వత్థామను చూస్తాడు. అశ్వత్థామ పాండవ వంశము నిర్మూలము కావించుటకై బ్రహ్మశిర అస్త్రమును ప్రయోగిస్తాడు. భీముని వెంట కృష్ణుని తో వస్తున్న అర్జునుడు, అశ్వత్థామ భీష్మణ కార్యము చూచి, కృష్ణుని ఆదేశాను సారము తాను కూడా దివ్యాస్త్రము ప్రయోగిస్తాడు. దేవర్షి నారదుని యొక్కయు, వేదవ్యాసుని యొక్కయు సలహాప్రకారం అర్జునుడు తన అస్త్రాన్నిఉపసంహరిస్తాడు. కాని అశ్వత్థామ అలాగ చెయ్యలేక పోతాడు అఖరికి ఉత్తరా గర్భస్థ శిశువుపై దానిని త్రిప్పుతాడు. పాండవుల వశము అయినట్లుగా తన శిరమున ఉన్న మణిని భీమునకు ఇచ్చి ధరించమంటుంది.

శ్లో॥ తతో దివ్య మణివరం శిరసా ధారయాన్ ప్రభు:
శుశుఛె సతదా రాజా సచంద్ర ఇనపర్వత: సౌ 16/36

ఆ మణిని శిరస్సున ధరించి యుధిష్టిరుడు చంద్రయుక్త పర్వతమువలె ప్రకాశించెను. విదురుడు లోక క్షయకరమైన మహాయుద్ధము పూర్తి అయింది. శోకార్తుడైన దృతరాష్ట్రునకు చక్కని మాటలతో ఊరట చేకురుస్తాడు. దృతరాష్ట్రుడు, గాంధారి,

నారీజనము కురక్షేత్రమహా స్మసానానికి వస్తారు. ఈ వార్త తెలుసుకొని ధర్మరాజు, కృష్ణుడు, యయధానుడు, యుయుత్సుడు, ద్రౌపది, తమ్ములతో వారిని అనుసరిస్తాడు. స్త్రీజనముల తిరస్కారవచనములు వింటూ ధర్మరాజు, ధృతరాష్ట్రుని చేరి నమస్కరిస్తాడు. శోకార్తుడైన ధృతరాష్ట్రుడు, యుధిష్టరుని ఆలింగనము కావించుకొని కంటతడి పెడతాడు. శోకముతోను, కోపముతోను గాంధారి, ధర్మరాజును పిలిచె, భయముతో వణుకుతూ ఆమెను సమీపించి, పాదములపై వ్రాలి.

శ్లో॥ పుత్రహంకా నృశం సోహం తనదేని యుధిష్టిర:
శాపార్హ: పృధి నీవాశె హేతు ధూత: శపస్యమాక్॥ స్త్రీ 15/26

దేవీ! నీకుమారులను చంపిన హంతకుడను. యుధిష్టిరుడను పృధ్వి నాశనము చెందుటకు కారణమైనవాడను శేపార్హుడను. నన్ను శపింపుము అని అంటాడు.

గాంధారి మేనము వహించి, ధీర్ఘమైన నిట్టూర్పు విడుస్తుంది. ఆమె కన్నులకు కట్టుకున్న వస్త్రము యొక్క ఖాళీ నుండి ధర్మరాజు చేతులయొక్క చివరి భాగామున ఆమె ధృష్టి పడగానే అవిమాడిపోయెయి. ఇది చూచి అర్జునుడు కృష్ణుని వెనుక దాగుంటాడు. మిగిలిన వారు కూడా భయముతో ఇటు, అటు, తప్పకుంటారు. గాంధారి కోపము వెంటనే చల్లారింది. తల్లివలె వారిని మరల ఆదరించి, ఓదార్పు మాటలు, అంటుంది.

గంగాతీరమున మృతవీరులకు తర్పణములు వదలునపుడు విచారముతో నున్న కుంతి, యుధిష్టిరుని చేరి, కర్ణుని యదార్థ పరిచయము తెలిపి అతనికి తర్పణము వదులుమంటుంది. తల్లిముఖమున కర్ణుడు తన అన్న అని తెలియగానే చలించి పోతాడు. ధర్మరాజు దీనముగా రోదించుచూ సమగ్ర స్త్రీజాతినే అతడు

శ్లో॥ అతో మానసియర్ దుహ్యం స్త్రీణాం తన్న భవిష్యతి స్త్రీ 27/28 శాంతి 6/11

నేటినుండి స్త్రీల మనస్సులో యెట్టి రహస్యము ఉండకూడదుఅని శపిస్తాడు.

భాతృశోకమున ధర్మరాజు కర్ణునకు కూడా తర్పణము వదులుతాడు. అనంతరము ధృతరాష్ట్ర, విదురాదులతో తాము యుద్ధకాలమున చేసిన పాప పరిహారార్థము గంగా తీరమున నెల దినములు నివసిస్తారు.

కృష్ణ ద్వైపాయనుడు, నారదుడు, దేవతలు, మొదలైన మహర్షులు ఆ సమయమున వారితో వుంటారు. యుద్ధమున మృతి చెందిన బంధువులను ముఖ్యముగా కర్ణుని తలచుకొని పదేపదే విలిపిస్తాడు ధర్మరాజు. యుద్ధమునకు తనేకారణమని దీర్ఘవిశ్వాసములు విడుచుచూ పదేపదే.

శ్లో॥ ధిగస్తు క్షాత్ర మాచారం ధిగస్తు బలపౌరుషమ్                    నా 7/5

క్షత్రియ ఆచారమునకు ధిక్ బలపౌరరుషములకు ధిక్ అని అనుకుంటాడు.

అర్జునునకు రాజ్యభారము అర్పించి వనములకేగు ఇచ్ఛప్రకటిస్తాడు. ధర్మరాజు తమ్ములు, ద్రౌపది, అచ్చుటనున్న మునులు యెన్నో విధముల బోధనలు కావించి అతని సంకల్పం నుండి అపుతారు. అనంతరము యధాసమయమున హస్తినానగరమున ప్రవేశించిన తరువాత యుధిష్టిరుని రాజ్యాభిషేకం జరుగుతుంది. రాజ్యభిషిక్తుడై, పౌరులు అభినంధించుచుండ, భీముని యువరాజుగా అభిషిక్తుని చేస్తాడు. ధర్మరాజు విదురుని మహామంత్రిగాను, ధనవిషయములను చూచుమంత్రిగా సంజయుని నిర్ణయిస్తాడు. అటులనే ప్రతి యొక్కరిని తగిన కార్యముల నియోగించి రాజ్యముచేయడం మొదలు పెడతాడు. ఆ సమయమున పౌరులను ఉద్ధేశించి

శ్లో॥ యది చాహమనూగ్రా క్యా భరతాం సుహృదాం తధా॥
ధృతరాష్ట్రాయధా పూర్వం వృత్తిం వర్తితునమర్హిత॥
యెష నా ధోహి జగతో భవతాంచ మయా సవా ।
అశ్యైన పృధివీ కృత్ స్నా పాండవా :సర్వ యెవచా                    శా 41/6,7.

మీరు బంధువులవలె నా స్నేహము కోరువారైన, ధృతరాష్ట్రునితో మునపటి వలెనే ప్రవర్తింపుడు. అతడు మీకునాకు కూడా పాలకుడు. సమస్త పృదిని, మనము, ఇతని అధీనులము అని అంటాడు.

తరువాత, ధర్మరాజు అమిత ధనవ్యయముగావించి యుద్ధములో చనిపోయిన ఆత్మీయు స్వజనుల శ్రాద్ధ కర్మలు నెరవేర్చి ధృతరాష్ట్రుని చేత కూడా అటులనే చేయింపిస్తాడు. దానములు, దక్షిణలతో బ్రాహ్మణులకు తృప్తులను గావించి, వర్ణాశ్రమధర్మములు రక్షించుచూ శాంతిని సుస్థిర పరుస్తాడు. ఒకనాడు ధ్యానములో ఉన్న కృష్ణుని సమీపించి, మహాభక్తుడైన భీష్ముని యందు మనస్సు లగ్నమైనదని తెలుసుకుంటాడు. కృష్ణుడు అతనితో భీష్ముడు అంతరించిన యెన్నో ధర్మశాస్త్రములు అంతరించునని, ఆతనిని చేరి వాటిని నేర్చుకొనమని చెప్తాడు. యుధిష్టిరుడు అశృలోచనుడై కృష్ణుడు ముందుగా పయనించుచుండ, తమ్ములతోను, ఋషులతోను, కృపాచార్యుడు, సంజయుడు, యుయుత్సుడు మొదలైన వారితోను పితామహుని వద్దకు, కురుక్షేత్ర సమీపమున ఓషవతీ నదీతీరమునకు వెళ్తాడు. ముని జనులతో కూడియున్న భీష్ముని నిర్యాణమునకు ఇంకా నెలదినములు మాత్రమే గడవుంది. కృష్ణుని ఆశీర్వాదము వలన భీష్ముని శారీరక క్లేశము,

దూరమవుతాయి. కృష్ణుని కోరికపై సర్వజ్ఞానియైన భీష్ముడు, ధర్మరాజునకు ధర్మోపదేశములు చేయుటకు అంగీకరించి దర్మరాజును గుణములు పొగడి అతనినే ప్రశ్నలు వేయమంటాడు.

అస్తమిస్తున్న సూర్యునివలె నున్న భీష్మునకు నీతుడై నమస్కరించి ధర్మరాజా! రాజుధర్మము, వర్ణాశ్రమ ధర్మము, మోక్షధర్మములని విషయమై అసంఖ్యాకములైన ప్రశ్నలు వేయగా, సర్వజ్ఞుడైన పితామహుడు, సరళమైన భాషలో, కథలు, ప్రాచీన ఇతిహాసములు తెలియజేయుచూ అన్ని ప్రశ్నలకూ చక్కటి సమాధానములు నిచ్చెను. శాంతి పర్వంలో 56వ అధ్యాయము నుండి అనుశాసన పర్వములోని 167 వ అధ్యాయము వరకు 477 అద్యాయములలో ఈ ఉపదేశమణి వివరించబడినది. దేహము వదలు పూర్వముహూర్తము వరకు తన అమృతోపసమానమైన ఉపదేశమలతో శ్రోతలను అభిషిక్తులను చేస్తాడు. ఈ ఉపదేశములతో మానవ జీవితములోని యెట్టి సమస్యనైనను తీర్చు ఉపదేశములున్నవి.,

భీష్ముని అంత్యక్రియలు జరిగిన తరువాత ధర్మరాజు మరల మూర్చితుడవుతాడు. ధృతరాష్ట్రుని యొక్కయు, కృష్ణుని యొక్కయు స్వాంతన వాక్యములతో ఉపశమనము చెందుతాడు. కాని ఈ లోకక్షయమునకు తానే కారణమన్నది మాత్రం మరచిపోలేక పోతాడు. ఈ పాపము తొలగించుకొనుటకు అశ్వమేధయాగము చేయమని సలహా ఇస్తాడు. వ్యాసమహర్షి తదనుసారము ధర్మరాజు యజ్ఞమునుకు కావాలసిన వస్తువులను సమకూర్చుకొని, చైత్ర పూర్ణమి నాడు యజ్ఞదీక్ష వహిస్తాడు.

దాన ధక్షిణలతో యజ్ఞము నిర్విఘ్నముగా సంపూర్ణమైంది. దుర్యోధనడుకూడా మరచిపోయెటట్లు ధృతరాష్ట్రునకు, గాంధారికి సేవా శుశ్రూషలను కావిస్తాడు ధర్మరాజు వారికి యెట్టిలోపం కలుగకుండా చూస్తూ ఉంటాడు.

ధృతరాష్ట్రుడు కోరిన వన్నియు వెంటనే నెరవేర్చెడి వాడు. ఇన్ని జరుగుతున్నా శోకాతురుడైన ధృతరాష్ట్రునుని హృదయమున శాంతం లేదు. అతడు దుర్మతులైన కుమారులను తలచుకొని, తనకు కర్మలను జ్ఞప్తికి తెచ్చుకొని విచారిస్తూ ఉండేవాడు. ఈ విధంగా పదిహేను సంవత్సరములు గడిచేయి. ఇతరులు చూడకుండా ఉన్నపుడు భీముడు ధృతరాష్ట్రునితోను, గాంధారితోను, దుర్యోధన దుష్కర్మలు, తన బాహుబలు, తాను ధుర్యోధనుని చంపిన విధము వర్ణించలేక ధర్మరాజుతో తన ఆశ్రమ వాస ఇచ్ఛ తెలుపతాడు. ధృతరాష్ట్రుడు ఆమాటలు విని ధర్మరాజు తనని తాను నిందించుకొనచూ, పెద్దనాన్నను, తన అభిమతము మార్చుకొనమని యెన్నో విధముల వేడుకుంటాడు. ధృతరాష్ట్రుడు తన సంకల్పము మార్చుకొనక, ధర్మరాజుతో యెన్యో ఊరట కలిగించె మాటలాడి.

వానప్రస్థమునకు యేర్పాట్లు కావించడం మొదలు పెడతాడు. గాంధారి, విదురుడు, సంజయుడు అతనిని అనుసరిస్తారు. విచారముతో, కృంగుచున్న కుంతి కూడా, బయలు దేరుతుంది. వికలమనస్కుడై ధర్మరాజు కుంతిని ఆపుటకు యెన్నో విధముల ప్రయత్నించి విఫల మవుతాడు.

యధాసమయమున ధృతరాష్ట్రాదులు అరణ్య యాత్రకు బయలు దేరతారు. వారు వెడిలిన పిదప పాండవులు యెల్ల వేళలా వారినే తలచుకుంటూ ఉంటారు. ఆఖరుకి పాండవులందరు పరివారముతో అరణ్యములో ఉన్న పెద్దలను చూచుటకు బయలు దేరుతారు. వారు ధృతరాష్ట్రుని సమీపించి పాండవులకు నమస్కరిస్తారు. ఆ సమయమున తపస్వి విదురుడు యోగబలమున యుధిష్టిరుని దేహమున ప్రవేశించి మహాప్రయాణము చేస్తాడు.

వ్యాసమహర్షి అనుగ్రహమువలన అందరూ పరలోకగతులైన వారిని చూస్తారు. నెలదినములు గురుజనులతో గడపిన తరువాత ధృతరాష్ట్రుని ఆదేశాను సారము పాండవులు హస్తినానగరమునకు మరలు తారు.

రెండు సంవత్సరములు గడచిన పిమ్మట దేవర్షి నారదుని వలన ధృతరాష్ట్రుడు, గాంధారి, కుంతి యొక్క నిర్యాణము తెలుసుకొని మిక్కిలి విచారించి, ధర్మరాజు వారి పార లౌకిక కృత్యములు నెరవేరుస్తాడు.

శ్లో॥ యుధిష్టరంతు నృసతి ర్యాతి ప్రీతమనాస్తదా।
ధారయూ మా సతత్ రాజ్యం నిహతాజ్ఞాతి బాంధవ: ఆశ్ర 39/21

జ్ఞాతివర్గమును, బంధువర్గమును పోగొట్టుకొని యుధిష్టిరుడు విషన్న చిత్తుముతో రాజ్యము చేయసాగెను.

రాజ్యము దొరికిన తరువాత, ఇట్లు, ముప్పైఐదుసవత్సరములు గడిచిపోయెను. ఆనా టికి యుధిష్టిరుని వయస్సు నూటయెనమిది సంవత్సరములు, అతడు నలువైపులా యెన్నో దుర్లక్షణములను, గమనించసాగేడు. వారిలోవారు కొట్టాటలాడి వృష్ణివంశము నాశనము అయ్యింది. కృష్ణుడు దేహము త్యజించెడు. కృష్ణుని సారధి తారకుని వలన ఈ వార్త విని పాండవులు ధు:ఖిస్తారు. స్మశానములో ఉన్న ద్వారకా నగరమునకు చని అర్జునుడు కాలోచిత కృత్యములు నెరవేరుస్తాడు. కాని అతని శక్తిసామర్థ్యములు కూడా నశించేయి. ధు:స్పహ శోకమున ధర్మరాజు తమ్మునితోను, ద్రౌపదితోను మహాప్రస్థాన సంకల్పము చేయగా అందరూ ఒకే మాటలో అంగీరించి అతనిని అనుసరిస్తారు. అభిమన్యుని కుమారుడు పరీక్షిత్తునకు రాజ్యాభిషేకము చేసి రాజ్య పరిచాలనమునకు

యుయుత్సుని ఉంచుతారు. కృపాచార్యుని, పరీక్షిత్తుని గురువుగా నియమిస్తారు. హస్తినలో పరీక్షిత్తుని, ఇంద్రప్రస్థమున యదువంశీయుడైన వజ్రాది రాజ్యాభిషిక్తులను చేసి, ఆభిమన్యుని తల్లి సుభద్రను వారి మంచి చెడ్డలను చూచుటకు నిర్ణయించి, వసుదేవుడు బలరాముడు, కృష్ణుడు మొదలైన వారి పారలౌకిక క్రియలు యధావిధిగా నెరవేర్చిన తరువాత ధర్మరాజు ప్రజలను సభకు పిలచి తన అభిప్రాయము తెలియజేస్తాడు. కాలధర్మాది నృపతులు, ప్రజలు దారిని అపుటకు ప్రయత్నించి విఫలులవుతారు. ఐదుగురు అన్నదమ్ములు, ద్రౌపది వల్కలములు ధరించి నగరము వదులుతారు. ఒక కుక్కకూడా వారిని అనుసరించింది.

ముందుగా పాండవులు తూర్పుగా పయనించి యెన్నో నదులు దేశములు దాటి లోహిత సాగరతీరము చేరుతారు దక్షిణాభి ముఖముగా పయనించి లవణ సమ్రుము చేరి ప్రశ్నించు దిశగా పయనించి ద్వారకానగరము సందర్శించి ఉత్తరాభిముఖులైరి.

క్రమముగా హిమాచలము దాటి విశాలమైన యెడారిలో ప్రయాణము చేసి ఉత్తర మేరుపర్వతము వద్దకు వచ్చిరి. క్రమముగా ద్రౌపది, సహదేవుడు, నకులుడు, అర్జునుడు, భీముడు దారిలో పతనమయ్యెరు., ధర్మరాజు మాత్రము చలింపక నిర్వికారముగా ప్రయాణము చేయసాగెను. వెంట బయలు దేరిన కుక్క మాత్రము ఆతనిని వదలలేదు. ఇంద్రుడు స్వయముగా రథము తీసుకొని స్వర్గమునకు ఆహ్వానింప ద్రౌపది, తమ్ములు లేకుండా రాలేనని అంటాడు. వారిని స్వర్గమున చూడ గలవని ఇంద్రుడు పలికిన రథమున తనతో పాటు కుక్కని కూడా ఎక్కించుకొమ్మంటాడు. ధర్మరాజు దీనికి ఇంద్రడు అసమ్మతి తెలుపగా, యుధిష్టిరుడు యెన్నో శాస్త్రవాక్యములను తెలిపి తన నమ్మకమైన ప్రాణిని పరిత్యజింపజాలనని, ధృడ సంకల్పము తెలియ జేస్తాడు. స్వయముగా ధర్ముడే అతనిని పరీక్షించుటకు కుక్క రూపమున అతనిని అనుసరించేడు. అతడు ఆశీర్వదించి ఇంద్రుని రథము యెక్కిస్తాడు. ఇంద్రుడు అతనిని తిన్నగా సశరీరముగా స్వర్గమునకు కొనిపోవదలంచినను యుధిష్టిరుడు తమ్ములు, ద్రౌపది నివసించిన స్థలముననే ఉంటా నంటాడు. స్వర్గమున దుర్యోధనుని చూచి ధర్మరాజు ఆశ్యర్యపడతాడు. దేవర్షి నారదుడు సమపదేశము చేసి శాంతపరుస్తాడు. కర్ణుని, తమ్ములను, ద్రౌపదిని చూచుటకై ధర్మరాజు వ్యాకులపడ సాగెడు. దేవదూత అతని వెంట పెట్టుకొని, దుర్గమము, దుర్గందపూరితము అంధకారముయైన దారిగుండా పాపుల దుర్గతి చూపుచూ వెడలసాగెను. ఆభీషణమైన నరకములో కర్ణుడు, భీముడు, ద్రౌపది, దుష్టద్యుమ్నుడు మొదలైన వారి గొంతులు విని యెంతో ధు:ఖిస్తాడు. ధర్మరాజు. అతడు దేవదూతను పంపి తాను అచ్చటనే ఉంటాడు. దేవదూత వలన సంగతి తెలుసుకొని ఇంద్రాది దేవతలు యుధిష్టిరుని చేరి, అతనిని

పుత్సాహపరచుచూ పాపాత్ములు ముందుగా పుణ్యఫలము అనుభవింతురని అనంతరము నరకమునకు చేరుదురని ద్రోణాచార్యుని అబద్ధమాడి చంపించినందున అతడు కూడా నరకమును దర్శించవలసి వచ్చినదని తెలియ జేస్తారు. అనంతరము దేవతలు నిర్ధేశానుసారము అతడు పుణ్యప్రదమైన దేవనదియందు స్నానము చేసి మానవదేహము పరిత్యజించి దివ్యధామము చేరెను. అతని సుహృద్గణము కూడా అతనిని అనుసరించిరి.

యుధిష్టిరుని జీవితము పర్యాలోచనము చేసిన అతడు పండితుడనియ, స్థిరబుద్ధి, సంపన్నుడని తెలుస్తుంది. అతడు అసమానమైన ఓర్పు కలవాడు. దృతరాష్ట్రుడు, కర్ణుడు, దుర్యోధనుడు, శకుని మొదలైన ప్రముఖులనెవ్వరూ అతని యెడ అమర్యాదగా ప్రవర్తింప లేదు. అందరూ అతని నమ్మేవారు. అతని ధర్మనిష్టయందు అందరికీ నమ్మకముండేది. శత్రుక్రోధమును ఆపుకొని గలిగినవాడు. అందువలననే ప్రతీకారవాంఛ అతనిలో తక్కువ అందువలననే కుంతి, భీముడు, ద్రౌపది, మొదలైన వారి గొణుగుడు వినవలసివచ్చేది. కాని అతడు యెన్నడూ విచలితుడు కాలేదు. ఆలోచించనిదే తొందరపడి యేపనీ చేసేడివాడుకాదు. సహజముగా క్షమాగుణము కలవాడు. ఇన్ని మంచి గుణములున్నను అతనిలోని పెద్దలోపము జూదమందు ఆశక్తి జూదమాడు సమయములందు హితాహితజ్ఞానము అతనిలో నశించెడిది. అతని జీవితములోని యెన్నో ధు:ఖ కష్టములకు ద్యూతా శక్తి కారణము.

రామచంద్రని అరణ్యవాసమందు మహత్యము ఉన్నది. దానికాతడు కారకుడు కాదు. తండ్రి మాటనిలిపి సత్పుత్రుడై ఆదర్శస్థానీయుడయ్యెడు. కాని యుధిష్టిరుని వనవాసమందు యెట్టి గొప్పతనము లేదు. అది అతని ద్యూతాసక్తి అనెడి దుష్కర్మకు ఫలితము.

## 17. భీమసేనుడు

భీమసేనుడు కుంతికి పుట్టినవాడు. పాండురాజురెండవ పుత్రుడు. యుధిష్టిరుని జన్మానంతరము పుత్రలాభార్థము పాండురాజుకోరగా కుంతి వాయుదేవుని ఆహ్వానించి అతని వలన ఈ కుమారుని పొందినది. వయస్సులో అతడు యుధిష్టరునికన్నా సంవత్సరము చిన్న. చైత్రమాసపు శుక్ల త్రయోదశిన శతశృంగ పర్వతమున అతడు జన్మించెడు.

దుర్యోధనుడు కూడా ఆనాడే జన్మించేడు. దుర్యోధనుడు రాత్రి పుట్టేడు. భీముడు పుట్టగానే దైవవాణి ఇలాపలికింది

శ్లో॥ సర్వేషాం బలినాం శ్రేష్టా జాతోహ్యమితి భారత ఆది 128/15.

జన్మించిన కొద్ది సేపటికే భీముడు తల్లిఒడిలో నుండి పెద్దశిలపై పడిపోగా, అది ముక్కలయ్యెను. అది చూచి పాండురాజు అశ్చర్యపడతాడు. శిశువు మహాబాహుడు. భీమపరాక్రముడు. అందువలననే అతనికి భీమసేనుడని పేరిడిరి. అతని ఉదరమున నృకమనెడి అగ్ని వుండేది. అనగా అతడు యెక్కువగా ఆహారము తీసుకొనెడివాడు. కావున అతనిని తదుపరి కాలమున వృకోదరుడని పిలచెడివారు.

పాండురాజు చనిపోయిన తరువాత అతడుకూడా హస్తినానగరమునకు వచ్చెను. దృతరాష్ట్రుని కుమారులలోను, పాండవులలోను అతడే దైహిక బలము అధికముగా కలవాడు. ధృతరాష్ట్రుడు పితృస్నేహమున పాండువులను పెంచి క్షాత్రోచిత కురుపాండవ కుమారులు ఆటలాడు కొనుసమయమున భీమడు దుర్యోధనాదులను తన బలముతో యేడిపించేవాడు ఆటలలో మిగిలిన బాలురు చెట్లు యెక్కునపుడు పదాఘతమున చెట్లను ఊపి వారిని కింద పడదోసేవాడు. పెద్ద పెద్ద ఫలవృక్షములను సైతము కూలద్రోసెవాడు. అతనిశక్తి చూచి దుర్యోధనాదులు అసూయపడేవారు. సరళస్వభావమున బలప్రదర్శన కావించి ఆనందించెడువాడు తప్ప ఈర్ష్య, అసూయ, తెలియవు భీమునకు.

శ్లో॥ యెనం సధార్త రాష్ట్రాశ్చ స్వర్థమానో వృకోదర:
అప్రియే తిష్ట దత్యస్తం బాల్యాన్న ద్రోవాచేతసా ॥ ఆది 518/ 24

భీముని హత్య చేయుటకు దుర్యోధనుడు అవకాశం కోసం కనిపెట్టుకొని ఉన్నాడు. ఒకనాడు దుర్యోధనుడు గంగాతీరమున ప్రయాణం కోటి అనుప్రదేశమున విహారమునకు యేర్పాట్లు చేయించి పాండవులను జల విహార యాత్రకు బయలు దేరుతాడు. యెన్నో రకలములైన ఆహార పదార్థములను వేడుకగా ఒకరికొకరు తినిపించుకొనసాగేరు. దుర్యోధనుడు భీమునకు కాలకూట విషయము కలిపిన పదార్థములను అధికముగా తినిపించెను. తీవ్ర విషము వలన భీముడు మూర్చితుడుకాగా, దుర్యోధనుడు యుధిష్టరాదులు చూడకుండా అతనిని లతలతో కట్టి గంగానదిలో పారవైచెను. మూర్ఛతావస్థలోనె భీముడు నాగలోకము చేరెను. అచ్చట యెన్నో విషనాగులు కాట్లువేయగా అతని శరీరమలోని విషమునకు అది విరుగుడయ్యెను. నాగరాజైన వాసుకి భీముని తన మనముద్దైన కుంతి భోజుని మనుమనిగా తెలుసుకొని ఆనందించి కడవల కొద్దీ రసాయనము పానము చేయింపిస్తాడు. దానితో భీముని బలము యెంతో వృద్ధి పొందుతుంది. నాగులు అతనిని మరల గంగా తీరమున వదలి వెళ్ళిపోతారు.

కొంత కాలము గడిచిన పిమ్మట దుర్యోధనుడు మరల భీముని భోజనములో విషము కలపుతాడు. కాని విషముకలిపిన అన్నము తిని, భీముడు దానిని అరిగించుకుంటాడు.

భీముడు కూడా ఆచార్యకృపుడు, ద్రోణునివద్దనే శస్త్ర విద్యలను నేర్చుకుంటాడు. అనంతరము బలరాముని వద్ద కత్తియుద్ధము, గదాయుద్ధము, రథాయుద్ధము, బాగా నేర్చుకున్నాడు. ఇట్లు అతడు కృత విద్యడయ్యేడు.

శ్లో॥ పరాక్రమో సంపన్నో భాతృ నాను చరన్ నసె, ఆది 139/9

అతడు అతి పరాక్రమశాలియై అన్న దమ్ములతో కలసిమెలసి ఉండెవాడు.

భీముని అపరిమితమైన శారీరక శక్తి విషయము యెన్నో సందర్భములలో వర్ణించబడినది. మహాభారతములో అతని వంటి బలసంపన్నులు మరి యెవరు లేరు అతని అకృతి మనోహరమైనది.

శ్లో॥ అయ:ం శ్యామో మహా బాహు : సిరవాస్కంధో మహాద్యుతి
కంబుగ్రా వ: పుష్కరాక్ష: ......... ఆది 152/18
న వ హే మాభ: మహాబలమ్ । ఆది 154/7
యమేష నార్ష భతుల్య రూప:
గౌ రో యువాసంహన ననో పపన్న: ఆది 192/6
ప్రాంశ: కనక వర్ణాభ: సిరనా సంవావానసోయనాని
మత్తకారణ విక్రాంతో మత్తవారణ నెగనాన్ వన 146/8
ననా వతారం బాసస్య। వన 146/31
సిరహర్ష భగతి: శ్రీమాన దార: కనక ప్రధ: ఇత్యాది, వన 160/
సింహోతాం సోహయ మదీన రూపనాన్ వి. 8/3
అయం పునర్ణత్త గజేద్ర గామీ ప్రతప్త చామీ కరశుద్ధ గౌర:
పృత్థాయతాంగో యుగదీర్ఘబాహు నృకోదర: పర్యత పశుకైనమ్॥ వి 71/ 14 ఆశ్ర 25/6
శూరస్తథా ప్రతిబలో గౌరస్థల ఇనౌన్నత:
ప్రమాణతో భీమసేన: ప్రాదోసెనాధి కోహార్జునాత్ ॥ ఉ 51/19

అతడు బాగా పొడగరి, అర్జునునికన్నా పన్నెండు అంగుళముల యొక్కువ యెత్తుగా ఉండేవాడు. కాల్చిన బంగారపు వన్నె శరీరము కలవాడు. సింహస్కంధుడు శంఖమువలె మెడ, పద్మములవలె కన్నులు ఉండెడివి. సింహమువలె దృఢమైన దేహము

కలవాడు. అతని నడక, వేగము మదించిన యేనుగువలె యుండెడిది. ప్రసస్థమైన తొడలు, ఆజానురించితమైన బాహుద్వయము కలవాడు.వేయి యేనుగుల బలము కలవాడు. అతడు అతిగా భోజనము చేసేడి వాడు. అతిని జరరాగ్ని తీవ్రమైనది.

అతని రథధ్వజమున సువర్ణమయమైన సింహము వైఢూర్యమణి యుక్తనేత్రములు కలిగియండెడివి.అతని రథముయొక్క గుఱ్ఱములు యెఱ్ఱనివి యుద్ధమున 'పౌండ్రక 'మను శంఖమును పూరించి అతడు శత్రవుల హృదయము నిరీర్ణము చేసెడివాడు. మిగిన అన్నిటకన్నా గదాయుద్ధమనిన అతనికి ఇష్టము మహాయుద్ధమునకు ముందు భీముడైన ధృతరాష్ట్రుడు భీముని గదను ఇట్లు వర్ణిస్తాడు.

శ్లో॥ అష్టాగ్రమా యజ ఘోరాం గదాం కాంచన ధూషంమ్
వనసాహం ప్రపశ్యామి బ్రహ్మదండ మివోద్యుతమ్॥ ఉ 81/8,24
నైక్యాంతాత చతుష్కి స్కుం షడశ్రమ మతౌజసమ్।
ప్రహికాం ధు:ఖసం స్పర్శాం కథం శక్ష్యాంతి మీ స్వకా: ఉ 51/8

యెనిమిది అగ్రములతో, బంగారము తాపడము చేయబడెను. రెండుమూరల పొడవైనది, బ్రహ్మదండ సమానమైనది. భీషణ మైనది యైన భీముని గద నామం నేత్రమున చూచుచున్నాను.

గదను రెండు రకములుగా వర్ణించుట బట్టి భీముని వద్ద అటువంటి రెండు గదలు ఉన్నాయనిపిస్తుంది. గదను ధరించి కోపముతో ఉన్న భీముడు సాక్షాత్తు నిదండపాణి విరాంతక: దండపాణి యముని వలె ఉండేవాడు. ఖాండపదహనమున ముక్తిని పొందిన యముడు కృతజ్ఞతాసూచకముగా కైలాస పర్వతమున బిందు సరోవరము నుండి దానరాజు వృషపర్వుడు వదలిన గదను భీముని ఉపయోగమునకు అర్జునునకు ఇస్తాడు.

కుటిలుడైన ధృతరాష్ట్రుడు పాండవులను, కుంతిని వారణావతమున లక్క ఇంటిలో కాల్చి చంపుదామనుకుంటాడు. అతని కుతంత్రము ఫలించలేదు.

ఒకనాటి రాత్రి భీముడు లక్క ఇంటికి పురోచనుడు నశించునట్లు నిప్పంటించి, ముందునుంచి చేసుకొన్న యేర్పాటు ప్రకారము సొరంగము గుండా తల్లిని భజములమీదను, నకుల సహదేవులను ఒడిలోను, అర్జునుని, ధర్మరాజును హస్తము లందును వహించి మహావేగమున దుర్గమమైన అరణ్యమార్గము గుండా పయనిస్తాడు. అడ్డుగా వచ్చిన వృక్షములను కూల్చుచూ వాయువేగమున పలాయనము కావించెను.

ఆ ఆపదనుండి భీముని భుజబలము వలననే కుంతి మిగిలిన అన్నదమ్ములు

రక్షింపబడ్డారు. అనంతరము ఆ అడవిలో రాత్రి వేళలందు ఒక్కడే తెలివిగా ఉండి మిగిలిన వారు విశ్రమించెటట్లు చేసేడివాడు. ఆ అరణ్యములోనే నరమాంసభక్షకుడైన హిడింబాసురుడు పాండవులను చంపితెమ్మని చెల్లెలు హిడింబని పంపుతాడు. హిడింబి, భీముని రూపమునకు మోహించి తనను వరించమంటుంది. కామరూపియైన హిడింబిని మానవ రూపమున చూచినా ఉపేక్ష వహిస్తాడు భీముడు. ఆమె రాకకు ఆలస్యమగుటచే హిడింబాసురుడు అచ్చుటకు స్వయముగా వచ్చి మానవరూపమున ఉన్న హిడింబిని చూచి, మిక్కిలి కోపించి భీమునితో యుద్ధమునకు తలపడతాడు.

వారుభయుల గర్జనలకు కుంతి, ధర్మరాజాదులు మేల్కొని హిడింబి వలన సంగతి అంతయూ తెలుసుకుంటారు. భీముడు రాక్షసుని పీకనొక్కి చంపేస్తాడు. అనంతరము హిడింబిని కూడా చంపబోగా యుధిష్టిరుడు స్త్రీ హత్య మహా పాపమని ఆపుతాడు. హిడింబి తన మనస్సులోని కోరిక ధర్మరాజుకు తెలియజేయగా అతడు, దినమంతయు అతనిని నీవద్ద ఉంచుకొనుము కాని సాయంకాలమగు సరికి మా వద్దకు తీసుకొని రమ్ము అని తెలియజేస్తాడు.

భీముడు కూడా ఆమెతో కుమారుడు కలుగు వరకు మాత్రమే ఉందునని తెలియజేయగా అన్నిటికీ ఆమె ఒప్పుకున్నది. రాక్షసి హిడింబకు భీముని వలన ఒక కుమారుడు కలిగెను. అతని పేరు ఘటోత్కచుడు అనంతరము భీమసేనుడు హిడింబిను పంపివేస్తాడు.

ఆ అరణ్యమును వదిలి పాండవులు, తల్లితో త్రిగర్త, మత్య, పాంచాల దేశములు దాటుతారు. ఆ సమయమున వేదవ్యాసుడు వారిని కలుస్తాడు. అతని ఆదేశానుసారము వారు యేకచక్రనగరమున బ్రాహ్మణ వేషమున ఒక బ్రాహ్మణుని ఇంటనివసిస్తారు. పాండవులు జటావల్కలాజినములతో బిక్షాటనము చేయుచూ తపస్యులవలె నుండిరి.

శ్లో॥ అర్థం సర్వస్వం భక్షంస్యభీమో భుక్తో మహాబల: ఆది 157/6

వారు తీసుకొని వచ్చిన భిక్షాన్నములో సగము మహాబలుడైన భీముడు భుజించేవాడు.

ఒకనాడు వారికి ఆశ్రయమిచ్చిన బ్రాహ్మణుని గృహభాగము నుండి యేడ్పులు వినిపించేయి. సంగతి తెలుసుకొనుటకు కుంతి వెళ్ళి, ఆనగరమునకు సమీపమున బకుడను రాక్షసుడు నివసించుచున్నాడనియు, అతడు ప్రతిదినము ఒక మానవుని తినుననియు, అతని భోజనము నగరములోని వారె సమకూర్తురనియు, ఆ దినమున బ్రాహ్మణుని

వంతు వచ్చినదనియు తెలుసుకొనెను.

బ్రాహ్మణుని కుటుంబములో బ్రాహ్మణుడు, భార్య, కుమారుడు, కుమార్తె యున్నారు. ప్రతియొక్కరూ తాము రాక్షసుని ఆహారము అవుతామని అంటున్నారు. వారిని మిగిలిన వారు వారిస్తు బిగ్గరగా రోదించుచున్నారు.

కుంతి బ్రాహ్మణుని ఓదార్చి, అతడు వారించుచున్నను రాక్షసుని వద్దకు భీముని పంపించెను. వేయియేనుగుల బలము గల భీముడు మల్లయుద్ధమున బకాసురని యమలోకమునకు పంపెను.

శ్లో॥ దృష్ట్వా భీమ బలోద్భూతా: బక: అనిహీత: కదా
జ్ఞాత యోస్య భయో ద్విగ్నా: ప్రతి జన్మ స్తుత స్థత: ఆది 164/8

బకాసురని, భీముడు వధించుటచూచి రాక్షసుని బంధవులు భయంతో ఆ దేశము వదలి పారిపోయిరి.

కొద్దికాలము తరువాత లోకుల వలన పాంచాల దేశపు రాజుకుమార్తె స్వయంవర వార్త పాండవులు విని బ్రాహ్మణ వేషమున స్వయంవర సభకు వెళ్తారు. లక్ష్యమును ఛేదించి అర్జునుడు కృష్ణను పొందుతాడు. ఒక బ్రాహ్మణనకు కన్యదానము చేయుటకు రాజన్యులు కోపించి ద్రుపదునిపై ఆక్రమణ చేసి భీమార్జునుల వీరత్యమునకు పరాజితులైరి.

మాతృవాక్యమున, పిదప వేదవ్యాసుని ఉపదేశము వలనను, ఐదుగురు అన్నదమ్ములు ద్రౌపదిని వివాహమాడేరు. ద్రౌపది వివాహనంతరము, ధృతరాష్ట్రుడు భీతితో కుంతిని పాండవులను రప్పించుటకు విదురుని పంపెను పాండవులు ద్రుపదుని అనుమతి తీసుకొని హస్తినానగరమునకు బయలు దేరిరి.

భీముని వలన ద్రౌపదికి 'సుతసోముడు' అను కుమారుడు కలిగెను. భాగవతములో అతని పేరు శ్రుత సేనుడని వర్ణింపబడినది. భీమునకు మరిఇద్దరు భార్యలు కలరు. కాశీరాజు కన్య బాలంధర, శల్యుని చెల్లెలు కాళి. బాలంధరకు 'సర్వకుడు' కాళికి 'సర్వగతుడు' అను కుమారులు కలిగిరి. భీముని ఈ కుమారులందరూ అశ్వత్థామచే నిహతులైరి.

అవకాశము దొరికి నపుడల్లా భీముడు కర్ణుని, సూతపుత్రా అని అపహాస్యము చేసెడివాడు. కర్ణుడు కూడా ఇతనిని 'తిండిపోతు' మూఢుడు అని వేళాకోళము చేసెడివాడు ఇద్దరూ ఈ అపహాస్యములకు మనస్సులో బాధపడేవారు. కానీ బయటకు యేమీ అనేవారు

కాదు. ఆచార్యద్రోణుని శస్త్రవిద్యాప్రదర్శన దినమున భీముడే ముందుగా కర్ణుని 'సూతపుత్రా అని వెక్కిరిస్తాడు. కర్ణుడు ఆమరణాంతము దీనిని మరచిపోలేదు.

ఇంద్రప్రస్థమున ధర్మరాజు రాజసూయ యాగమునకు సన్నహముచేయసాగెను. కృష్ణుడు అతనితో మగధదేశమునకు రాజు కంసుని మామయైన, జరాసంధుని వధింపకుండా నిర్విఘ్నముగా యజ్ఞము చేయలేవని సలహాఇచ్చెను. మహాబలుడు, గర్విష్టి అయిన జరాసంధుడు తన రాజధానియైన గిరివ్రజపురమున యెనభై ఆరుగురు రాజులను బందీలుగా ఉంచెను. మరియొక పదనాల్గురు కూడిన నూర్గురను పాశుపతా యజ్ఞమున బలి ఇచ్చుటకు సిద్ధముగా ఉండెను. ఆ రాజులను విడిపింపకపోయిన యజ్ఞము సంపూర్ణము కాదు. జరాసంధుని భయముచేత కృష్ణుడు మధురానగరము వదలి ద్వారకకు వెడలిపోయెను. కృష్ణుని మాటలు విని ధర్మరాజు ముందు వెనుకలు ఆలోచించసాగేడు. భీముడు అతనికి ఉత్సాహము కలిగిస్తూ కృష్ణుడు అర్జునుడు, నేను ముగ్గరము జరాసంధుని తప్పక వధింతుము.

శ్లో।। కృష్ణో నమో మయిబలం జయ: పార్థో ధనుంజయ। సభా 15/13

కృష్ణుని బుద్ధి, అర్జునుని కౌశలము, నాశక్తితో పని తప్పక సఫలమవుతుంది. అని అంటాడు.

కృష్ణుడు, అర్జునుడు కూడా ఉత్సాహము కలిగించిన ధర్మరాజు ఆఖరికి ఒప్పుకుంటాడు.

కృష్ణుడు, అర్జునుడు, భీముడు బ్రాహ్మణవేషమున గిరివ్రజపురము చేరి, యజ్ఞదీక్షితుడై ఉన్న జరాసంధుని ఆతిధ్యము పొందుతాడు. తను వచ్చిన కారణము తెలియ జేయగా అతడు భీమునితో మల్లయుద్ధము చేయుటకు సిద్ధపడతాడు. భీముని యందు వీరునకు తగిన ఆకృతి చూచియే అతనితో యుద్ధమునకు ఇష్టపడ్డాడు. జరాసంధుడు. అఘోరమైన యుద్ధము జరిగిన పిదప అలసిపోయిన జరాసంధుని ఒక పాదమును కాలితో అణచి, రెండవ పాదమును పట్టుకొని రెండుగా చీల్చివేస్తాడు. మహాబలుడైన భీముడు.

శ్లో।। కరే గృహీత్వా చరణం ద్వేధా చక్రే మహాబల్గా। సభా 24/10
విజయుడైన భీముని నినాదముతో దిక్కులు పిక్కటిల్లెను.

శ్లో।। కిన్నూ స్వాందీమవాన్ భిన్న: కిన్నూ విద్యతే మహీ।
ఇతివై మాగధా జఇస్మ భీమసేనస్య నిశ్యనాత్।। సభా 24/10

భీముని గర్జన విని మగధవాసులు, హిమాలయపర్వతము దొర్లిపోయిందా లేక, భూమి బ్రద్దలైనదా? అని భ్రమ చెందేరు.

కారాగారమున ఉన్న రాజులను బంధవిముక్తులను గావించి, జరాసంధుని కుమారుడు సహదేవుని మగధసింహాసనారూఢని గావించి, రాజ బృందముతో, ముగ్గురు యోధులూ ఇంద్రప్రస్థమునకు తిరిగి వచ్చిరి. తమ కృతజ్ఞతను తెలిపి రాజులు స్వదేశములకు చనిరి. భీముని బాహుబలము వలననే ఈ అసాధ్య కార్యము సంభవమైనది.

ధర్మరాజు రాజసూయ పర్వమున మిగిలిన నలుగురు దిగ్విజయమునకు బయలుదేరుతారు. భీముడు తూర్పునకు చని గండక, దశార్ణ, చేది, కోశల, అయోధ్య, కాశి, మత్స, తామ్రవిస్త, కర్వట, సుష్మ, తౌసిత్యాది దేశములను జయించి ధనరత్న రాసులు సమకూర్చెను. అవి యుధిష్టిరుని యజ్ఞమున వ్యయమయినవి.

శ్రీకృష్ణుని అర్ఘ్యప్రదానము తరువాత యజ్ఞ సభలో శిశుపాలుడు, కృష్ణుని, భీష్ముని అనరాని మాటలతో నిందింప సాగెను. అర్జునునికూడా దూషిస్తాడు. ఆ మాటలు విని భీముడు మిక్కిలి కోపించి, శిశుపాలునకు తగిన శిక్ష విధింతునని లేవబోగా భీష్ముడు అతనిని ఆపుతాడు.

శ్లో॥ తస్య భీమస్య భీష్మణ కార్యమానస్య భారత।
గురుణా వినవై ర్వాక్యై క్రోధ: ప్రసమమాగత:॥ సభా 42/14, 15

భీష్ముని వివిధ వాక్యములచే భీముడు కోపము తగ్గి శాంతించెను. పెద్దవాడు, గురుజనుడుయైన భీష్ముని మాటలు అతడు దాటలేదు.

కోపస్వభావుడైనను, సరళ చిత్తుడైన భీముడు యెల్ల వేళలా పెద్దలను తగిన విధముగా గౌరవించెవాడుధర్మరాజు తమ్ములు యెవ్వరినీ సలహా అడగకుండానే ద్యూతక్రీడకు ప్రయాణమైనప్పుడు అతడు ఎదురాడలేదు. యుధిష్టిరుడు జూదములో ఒళ్ళు మరిచి ధనరత్నరాసులు, రాజ్యము తరువాత క్రమముగా సహదేవుడు, నకులుడు, అర్జునుడు, భీముడు, తనని కూడా ఒడ్డి ఓడిపోయినా మారుపలుక లేదు. భీముడు కాని ద్రౌపదిని ఒడ్డి ఓడిరాగా అమెకు జరిగిన అవమానము కాంచి మరి తాళలేకపోతాడు. ఈ మహావీరుడు. మహాకోపమున ధర్మరాజుతో శత్రువుల మాయా జూదము వలన ధనరత్నరాసులు రాజ్యమే కాక మనని కూడా వశపరచుకున్నారు.

శ్లో॥ నచమే తత్ర కోపాపభూత్ సర్వేస్యేసోహినో భవాన్।
ఇమం త్వతిక్రమం మన్యే ద్రౌపదీ యత్ర పణ్యతి॥

యేషా హ్యనర్హతీ చాలా పాండవాన్ ప్రాస్య కౌరవై:
 తృత్ కృవె క్లేశ్యాతె క్షుద్రైనృశంసైర కృతా త్మఖ:॥
అస్యా: కృతె మన్యురయం త్వయి రాజన్ నిపాత్యతె
బాహతె సంపధక్ష్యామి సహదేవాగ్ని మాన యయ॥ సభా 68/46/

దానికి నా కెట్టి కోపమూ, అభ్యంతరము లేదు. యెందుకునగా నీవు మా అందరికీ ప్రభువు. కాని ద్రౌపదిని పణముగా ఉంచుట అసంగతమైన కార్యమని నేననుకొనుచున్నాను. పాండవుల భార్య, బాలికయైన ఈమె ఇట్టి లాంఛనములకు పాత్రురాలుకాదు. నీతప్పులవలననే నీచులు, దుష్టులు, నృశుంసులు అయిన కౌరవులచే అవమానింపబడుచున్నది. రాజా। ఆమె ఈ దీనదశకు కారణభూతుడవైన నీపై నాకు క్రోధము కలిగినది. ఇపుడే నీ బాహు ద్వయమును కాల్చివైచెదను సహదేవా! అగ్నిని తెమ్ము! అని కఠోరమైన వాక్యములు పలికెను.

ఆ సమయమున అర్జునుడు, మన ఈ ప్రవర్తనకు శత్రువులు ఆనందిస్తారని, ఇట్టి ఆచరణ ధర్మవిరుద్ధమని యెన్నో రకములగా మాటలాడి భీముని కొంత శాంత పరుస్తాడు.

కర్ణుని ఆదేశమున దుశ్శాసనుడు ద్రౌపదిని వివస్త్రను చేయబూనగా, ఆమె రోదనకు జాలిపడి, కృష్ణుడు లోకులకు అగోచరుడై ఆమె శీలమును రక్షిస్తాడు.సభలో వున్న వారందరూ ఛీ అని ధిక్కరిస్తారు. ఆ సమయమున

శ్లో॥ శశాప తత్ర భీమస్తు రాజమధ్యే బృహత్ స్వన:
 కోధాద్వి స్ఫుర మానెష్ట వి నిష్పిస్య కరెకరమ్॥

క్రోధముతో పెదిమలు కంపించుచుండ, ఒక చేతిలో మరియొక చేయినుంచి నిష్పేషణ కావించుచూ సభలో గర్జించుచూ ప్రతిజ్ఞ చేస్తాడు భీముడు

క్షత్రియులారా! నా ప్రతిజ్ఞను వినుడు. ఇంతకు క్రితము యెవ్వరూ ఇట్టి ప్రతిజ్ఞ చేయలేదు. ఇకముందు చేయబోరు. దుర్బుద్ధి, పాపకర్ముడు, భరతకులకళంకుడు అయిన ఈ ధు:శ్శాసనుని యుద్ధమున గుండెలు చీల్చి అతని రక్తము పానము చేసెదను. అట్లు చేయలేక పోయిన పూర్వపురుషుల గతి తప్పిన వాడనౌతాను. అని భీషణతో మహర్షము అయిన భీముని ప్రతిజ్ఞను విని అనేకులు ధన్యవాదములు అర్పిస్తారు.

తననుతాను ఓడిన ధర్మరాజునకు ద్రౌపదిని ఒడ్డు అధికారము ఉన్నదా లేదా? అని ద్రౌపది వేసిన ప్రశ్నకు యెవ్వరూ జవాబు ఇవ్వరు. పాండవులనే అడుగమంటాడు. దుర్యోధనుడు క్రోధముతో భీముడపుడు

శ్లో॥ యద్వేష గురురస్మాకం ధర్మరాజా మహామన:
నప్రభూస్యాత్ కులస్యాస్య నవయం మర్షమే మహి ॥ ఇత్యాది నచా 70/12,13

ధర్మాత్ముడైన యుధిష్టిరుడు మా గురువు. ఇతడు మా ప్రభువు కానిచో ఈ అవమానము సహించేవాడనుకాను. ఇతడు మా పుణ్యము తపస్సు మా ప్రాణములకు కూడా అధిపతి. అని మరల తన బాహుబలమున ప్రశంసించుచూ ధర్మరాజే ఆదేశమిచ్చిన ఇపుడు సింహము క్షుద్ర జంతువులను నాశనము చేయునట్లు ఈ ధార్తరాష్ట్రులను వధింతును. అని సక్రోధముగా పలికెను

భీముని వచనములు విని, భీష్మ, ద్రోణ విదురాదులు నిక్షమ వహింపుము, నీవు అట్టి పని చేయగలవాడవు.ఎ అని అంటారు. అవమానభారమున తలవంచుకొని మౌనముగా ధర్మరాజు ఉండుట చూచి దుర్యోధనుడు తన యెడమ తొడ చూపి సైగచేస్తాడు. ద్రౌపదితో, ఆ దృశ్యమును చూచి భీముని కన్నుల నుండి అగ్ని వర్షము కురియసాగెను. అతడు అందరూ వినునట్లుగా ఇలాగ ప్రతిజ్ఞ చేస్తాడు.

శ్లో॥ పితృభి: సహ సాలోక్యం మాస్మగచ్చేత్ వృకోదర:।
యద్యేత మూరుం గదాయా న భింద్యోం తే మహా హవే॥ సభా 71/14

మహాయుద్ధమున గదతో నీ తొడలు బ్రద్దలు చేయకపోయిన పితృలోకములను చేరను.

క్రోధముతో భీముని శరీరము నుండి అగ్నిస్ఫులింగములు నిర్ణీతమవసాగెను. విదురుడు అందరినీ ఉద్దేశించి హెచ్చరిస్తాడు.
శ్లో॥ పరం భయం పశ్యత భీమసేనాత్। సభా 71/16

భీముని వలన యెట్టి భయంకర కృత్యమైనను జరుగ వచ్చును. సావధానులు కండు.

ధృతరాష్ట్రుడు భయపడి ద్రౌపదికి వరము లిచ్చి, ఆమెను పాండవులను దాసత్యమునుండి ముక్తులను కావించెను. ఆ లాంఛమునకు కోపముతో భీముడు అప్పుడే కౌరవులను నాశనము చేయు సంకల్పం తెలియ జేస్తాడు.

శ్లో॥ స్యాంత్య మానో వీక్ష్యమాణం పార్థేనాక్లిష్టకర్మణా।
ఖద్యత్మోష మహాబాహురంతరద్రహిన వీర్యవాన్ సభా 72/23

ప్రశాంత భావమున అతని వైపు చూచుచూ యుధిష్టిరుడు ఓదార్చుచుండ, వీర్యవానుడు, మహాబాహుడు అయిన భీముడు గుండెలో మంటలను అనుభవించుచుండెను.

రెండవ మారుకూడా ధర్మరాజు జూదమునకు ఆహ్వానమురాగా యెవరిని అడగకుండా బయలు దేరిస్తాడు.

జూదమున ఓడి పాండవులు అజినోత్తరీయములు మాత్రమే ధరించి అరణ్యములకు బయలు దేరిరి. ఆ సమయమున ధు:శ్శాసనుని అశ్రావ్యభాష విని హుంకరించుచూ భీముడు-

శ్లో॥ యధా తూదసి మర్మాణి వాక్శరైరిహ నో భృశమ్ ।
తథా స్మరయితా తేహం కృంత మర్మాణి సంయగే॥ సభా 77/17

మా మనస్సులను యెలాగ బాధ పెడుతున్నావో! యుద్ధక్షేత్రమున నీ మాటలనే బాణములతో హృదయమున బ్రద్దలుచేసి నీకు ఈ నాటి వాక్యము జ్ఞాపకానికి తీసుకొని వస్తాను. అంటాడు.

మరల దుశ్శాసనుని రక్తపానము,దుర్యోధనుని ఊరు భంగము ప్రతిజ్ఞలను అంటూ, అన్నను అనుసరిస్తాడు. ఆ సమయమున అతడు పదే పదే తన విశాలమైన బాహువులను చూస్తూ ఉంటాడు.

పాండవులు ముందుగా సరస్వతీ నదీతీరమున కౌమ్యక వనము ప్రవేశిస్తారు. ఒక రాక్షసుని అన్న, హిడింబాసురుని స్నేహితుడు అయిన కిమ్మీరుడను రాక్షసుడు ఆ వనములో నివసిస్తున్నాడు. పాండవుల రాక నెరింగి ఒకనాటి రాత్రి భీముని వధింప వచ్చెను. ప్రచండ బాహుయుద్ధమున భీముడు రాక్షసుని గతాసువును చేస్తాడు.

కొంత కాలము తరువాత పాండవులు ద్వైతవనమునకు వస్తారు. ఒకనాటి సాయంకాలము వారందరూ కూడా తమ దుస్థితికి విచారించు అవసరమున ద్రౌపది తన అవమానమును జ్ఞాపకము చేసి, క్షమా ధర్మము వదిలి క్షాత్ర తేజను చూపుమని ధర్మరాజును ఉత్తేజపరచ ప్రయత్నిస్తుంది. శాంతవచనములతో యుధిష్టిరుడు ఆమెను ఓదారుస్తాడు. యుధిష్టిరుని ఆ మాటలు విని భీముడు మిక్కిలి కోపించి, అతని క్షమాగుణమును నిందిస్తూ దుర్యోధనుడు కపటముగా మన రాజ్యము బాగుకున్నాడు. మనము దానికి యెందుకు బదులు తీర్చుకొనకూడదు.? నీ తెలివి తక్కువ తనము వలననే మనకు ఇట్టి దుర్దశ సంప్రాప్తమైనది. నీ దేస చూచి యే మేము కష్టము లన్నియూ

ఓర్చుకొనుచున్నాము. రాజా! నీ దుర్బలత్వము పరిత్యజించు ప్రజలందరూ మన పక్షమున ఉన్నారు. నీ తమ్ముల ధీరత్వము తక్కువైనది కాదు.నా గదా ఘాతమును యెవ్వరు సహించపగలరు? ధర్మమో యని పేడివానివలె జీవితము గడుపనేల? యే పని తనకు తనపరివార వర్గమునకు ధు:ఖము చేకూర్తుందో అది ధర్మమేకాదు. సునీరీష్టమైన పన్నెండు సంవత్సరములు అరణ్యవాసము చేయుట చాలా కష్టము. రాజా! నీ బుద్ధి బ్రాహ్మణుని వంటిది. క్షత్రియోచితమైనది కాదు. అన్యాయము చేయువానిని క్షమించవలదని మనువు అన్నాడు. మనవంటి వారు అందులో ముఖ్యముగా ద్రౌపది అజ్ఞాత వాసము చేయుట సంభవము కాదు. వెంటనే కౌరవులపై దండెత్తుటకు అనుజ్ఞనిమ్ము. ప్రతిజ్ఞా భంగమునకు భయపడవలదు. మనమిప్పుడే పదమూడు నెలలు అరణ్య వాసం చేసెము. మునులు యజ్ఞకాలమున నెలను సంవత్సరముగా పరిగణిస్తారు. అదేకాక ఒక వృషభమును పశుపాలకునకు దానము చేసిన ప్రతిజ్ఞా భంగ పాపము కలుగును. అందువలన రాజా! నీవు శత్రువధకు కృతనిశ్చయుడవు కమ్ము. అని పలికెను.

ధర్మరాజు మంచిమాటలతో తమ్ముని శాంతపరుప ప్రయత్నిస్తాడు. అన్నగారి మాట జవదాట కూడదు అన్న తలంపుతో కల్లాకపటము తెలియని భీముడు మంత్రము వేయ బడిన పాములాగ ఊరుకుంటాడు. మరియెకదినమున కూడా దు:ఖముతో అన్నతో ఇలాగంటాడు.

శ్లో॥ భవతో ద్యూత పోషేణ సర్వేవయముపప్లుతా:
ఆహీన పౌరుషా చాలా బలఖి బలవత్త రా: ॥
క్షాత్రధర్మం మహారాజా క్షత్రియస్య వ నా శ్రయ:॥ వన 52/13/14

నీ జూదమందలి కాంచయనెడి దోషము చేతనే మనకందరికి ఇట్టి తలవంపులు కలిగేయి. మనము అధికమైన బలము పౌరుషము కలిగియు శత్రువుల కుతంత్రములకు అసహాయులమైతిమి. రాజా నీవు క్షాత్ర ధర్మము వహింపుము అరణ్య వాసము క్షత్రియ ధర్మముకాదు. అనెను.(ధర్మరాజు మరల అతనిని శాంతపరుస్తాడు.) అర్జునుడు దేవలోకమునకు చనిన పిదప పాండవులు, ద్రౌపది లోమసమునితో యెన్నో తీర్థయాత్రలు చేస్తారు. పురోహితుడు దేమ్యుడు కూడా వారితో ఉంటాడు. వారందరూ కైలాశ పర్వతమును దాటి గంధమా వనము ప్రవేశిస్తారు.అచ్చట వేయి రేకుల పద్మమును కాంచి, దాని అందమునకు, వాసనకు ముగ్ధురాలై ద్రౌపది అటువంటి పుష్పములు ఇంకా తెమ్మని భీముని కోరుతుంది. భీముడు ఆమెకు ఆనందము చేకూర్చుటకు త్వరితముగా వాసన వచ్చిన దెసచనెను. గంధమాదన పర్వత సమీపమున కదళి వనమందు, భీమునకు

అపకారము జరుగునేమో అని అతని జ్యేష్ఠభ్రాత హనుమంతుడు దారిని అడ్డు పడుకొని యుండెను. హనుమంతుడు తోకతో చేసిన శబ్దమునకు భీముడు అచ్చటకువచ్చి హనుమంతుడు సామాన్యమైన వానరమని తలచి దారి తొలగుమనగా అతడు, వృద్ధుడనని, వ్యాధిగ్రసుడనని, తోకను తొలగించి పొమ్మనికోరెను. భీముడు సర్వశక్తిని ఉపయోగించి కూడా తోకను కదపలేకపోతాడు. అపుడు రామదూత భీమునకు తన పరిచయము తెలిపి యెన్నో బోధనలు చేయగా వృకోదరుడు భక్తి శ్రద్ధలతో వింటాడు. అర్జునునీ ధ్వజమున ఉండి భీషణ నాదమున శత్రువులకు భయోత్పాదన కలిగింతునని తెలిపి అందర్హితుడవుతాడు హనుమంతుడు.

అనంతరము కుబేరుని గృహసమీపమున ఉన్న పుష్కరిణి నుంచి, బాహుబలముతో, సౌగంధి పుష్పములను తీసుకొని వచ్చి భీముడు ద్రౌపదికి ఆనందము చేకూరుస్తాడు. ఉద్విగ్నుడైన యుధిష్టిరుడు ద్రౌపది, తమ్ములతో అక్కడకు వస్తాడు. అందరూ కలసి బదరికాశ్రమమునకు తిరిగి వస్తారు.

ఒకపుడు జటాసురుడను రాక్షసుడు పాండవుల అస్త్రశస్త్రములను, హరింపనెంచి బ్రాహ్మణ వేషమున వారిని సమీపించి, భీముడు, ఘటోత్కచుడు ఆశ్రమమున లేని సమయమున, జటాసురుడు, యుదిష్టిరుడు, నకులుడు, సహదేవుడు, ద్రౌపదులను, పాండవుల అస్త్రశస్త్రములను తీసుకొని పారిపోతాడు. అతని వ్యవహారము తెలుసుకొని భీముడు, ఆ రాక్షసుని మల్లయుద్ధము చేసి సంహరిస్తాడు. ఈ రారక్షసుడు, బక, హిడింబుల బంధువు.

హిమాలయపర్వతమున అష్టిషేణుని ఆశ్రమసమీపమున ద్రౌపది కోరికపై పర్వత శిఖరదేశమును చేరగా భీముడు, యక్షరాక్షసులతో యుద్ధముచేయవలసి వస్తుంది. అసమయముననే భీష్ముడు, కుబేరుని సఖుడైన మణిమానునితో ఘోరయుద్ధము చేసి సంహరిస్తాడు.

ఈ ఘటన తరువాత అర్జునుడు దేవ లోకమునుండి తిరగివచ్చి, అన్నదమ్ములను, ద్రౌపదిని కలుస్తాడు. వారందరూ కలిసి రాజర్షి వృషపర్వుని ఆశ్రమమునకు వస్తారు. ఆ ఆశ్రమ సమీపమున నిర్భయముగా చరించుచున్న భీమసేనుని ఒకసర్పము చుట్టి కదలలేకుండా చేస్తుంది. ఆ సర్పరూపమున ఉన్నది, బ్రాహ్మణశాపమున, నహుషుడను రాజర్షి, యుదిష్టిరుని చూచుటకు అతడు భీముని బంధించేడు. భీముని విలాపములకు లొంగక తన పరిచయము తెలిపి, తన ఆహారముగా దొరికెనని అంటాడు. ఇక్కడ ఆశ్రమమున చెడ్డశకునములు గాంచి ధర్మరాజు, భీముని వెదకుటకు బయలు

దేరుతాడు. అందందు వెదుకుచూ తుదకు సర్పముచే బంధితుడైన భీమునిగాంచి, సర్పముతో ఇతర జంతువుల మాంసమిత్తునని, తమ్ముని వదలమని వేడుకుంటాడు. సర్పము దానికి అంగీకరింపక తను వేయు ప్రశ్నలకు తగిన జవాబు ఇచ్చిన వదులుతానని అంటాడు. నహుషుడు వేసిన ప్రశ్నలకు జవాబు ఇచ్చి తమ్ముని రక్షించుకుంటాడు ధర్మరాజు.

ధృతరాష్ట్రుడు, భీముడనిన యెంతో భయపడేవాడు. దుర్యోధనాధులు ఘోషయాత్రకు వెళతామంటే అతడు –

శ్లో॥ భీమసేన స్త్వమర్షన: వన 238/9

"భీమసేనునకు ఓర్పు తక్కువ కోపిష్టి,అని అంటాడు. అంటేవారు అడవికివెళ్తే, భీముని వల్ల అపాయము జరగవచ్చును, అని భయం అనంతరము దుర్యోధనాధులు గంధర్వులచే బంధింపబడి అతని అమాత్యులు పాండవులకు సంగతి తెలియ జేసి సహాయపడుడనగా భీముడు, ఆనదించి, మేము ప్రయత్నపూర్వకముగా చేయవలసినపని, గంధర్వులే చేసేరు." అని ఆంటాడు.

యుదిష్టిరుని ఆదేశానుసారము, భీమార్జునులు, దుర్యోధనాదులను విడిపిస్తారు.

మదమత్తులైన జయద్రధుడు పాండవులు ఆశ్రమములో లేని సమయమున ద్రౌపదిని అపహరించి తీసుకొని పోతాడు. పాండవులు అతనిపై ఆక్రమణచేయగా భయముతో రథము విడిచి అడవిలోకి పారిపోతాడు. భీముడు పారిపోతున్న జయద్రధుని జుత్తుపట్టుకొని, నేలపై పడవైచి తలపై కాలితో తన్ని, తరవాత గుండెలపై కూర్చొని చంపబోగా అర్జునుడు, అన్నయుధిష్టిరుని మాటలు జ్ఞాపకానికి వచ్చి, వారిస్తాడు. మహాకోపంతో నున్న భీముడు, జయద్రధుని అర్ధచంద్ర బాణముతో పంచచూడుని చేసి బంధించి ధర్మరాజువద్దకు తీసుకొని వస్తాడు. జయద్రధుడు, ద్రౌపది మొదలైనవారి వద్ద దాసత్యము స్వీకరించి ధర్మరాజు దయతో ప్రాణభిక్షపొంది వెడలిపోతాడు.

పన్నెండు సంవత్సరముల తరువాత ఒక సంవత్సరము అజ్ఞాతవాసకాలము వచ్చింది. ధర్మరాజుతోను వల్లభుడను స్థిర వంటవానిగా ఉంటానని అంటాడు భీముడు. భీమునికి వంటచాలా బాగా వచ్చు. అందువలన అజ్ఞాతవాసకాలమున వంట వానిగా విరాటనగరము ప్రవేశిస్తాడు. వంటకు అధికముగా వంట చెఱుకు తెచ్చి విరాటరాజుకు ఆనందము చేకూరుస్తానని మల్లయుద్ధము చేసి అందరనీ తృప్తులను చేస్తానని అంటాడు. యెవ్వరైన పరిచయమడిగిన మహారాజు యుధిష్టిరుని వద్ద పాచకుని గాను, మల్లునిగాను, ఉండేవాడినని చెప్తానని అంటాడు. అతని గుప్తనామము జయంతుడు, యుధిష్టిరుని ప్రవేశానంతరము అతడు ఒకచేత గరిట మరియొక చేతిలో ఒరనుంచి తీసిన కత్తితో

మత్స్యరాజపురము ప్రవేశిస్తాడు. అతడు యెట్టిటి బట్టలు కట్టుకొని ఉన్నాడు.. విరాటరాజు అతని పరిచమము విని సామాన్యుడన్న నమ్మడుకాని తన పాఠశాలకు అధ్యక్షుడిగా ఉండమంటాడు.

అజ్ఞాత వాస కాలపు నాల్గవ మాసమున విరాటనగరమున, బ్రహ్మోత్సవమునకు యెందరో మల్లులు వస్తారు వారిలో జీమూతుడను వానితో యెవ్వరూ మల్లయుద్ధము చేయలేకపోతారు. అపుడు విరాటరాజు వల్లభునితో జీమూతుని తో మల్లయుద్ధము చేయమంటాడు. తమ రహస్యము తెలిసి పోతుందని భయముగా ఉన్నా రాజుమాటలు వినకు తప్పలేదు. చాలాసేపు మల్ల యుద్ధము జరిగిన తరువాత, జీమూతమల్లుడు భీముని చేతులలో మరిణిస్తాడు. వల్లభసమానులు మరియెవ్వరూ లేనందున వల్లభుదల సింహములు, పులులై యేనుగులు మొదలైన క్రూర మృగములతో పోరాడి ప్రేక్షకులకు సంతోషం కలగచేస్తాడు. రాజు సంతోషించి బహుమతులను అశేషధనము ఇస్తాడు.

దుశ్చరిత్రుడు, రాజస్యాలకుడు, సేనాధిపతియైన కీచకుడు ద్రౌపదిని బలాత్కరించ బోగా, అతనిని ఒక తీపు తన్ని పరుగు పరుగున సభలోనికి ఆశ్రయం పొందడానికి వస్తుంది ఆమె. దుర్మార్గుడైన కీచుకుడు, రాజుసమక్షమునే జుత్తుపట్టుకొని ఈడ్చి ద్రౌపదిని పదా ఘూతమున అవమానిస్తాడు. ఆ దృశ్యము చూచి, క్రోధముతో అజ్ఞాతవాస విషయమే మరచిపోయినట్లున్న భీముని చూచి, శంకిస్తాడు. ధర్మరాజు, ఆసమయమున కనుబొమ్మలు ముడుకొని, చెమట నొసట నిండగా కంపించిపోయేడు భీముడు.

శ్లో॥ భయశ్చ త్వరిత: కృద్ధా: సహసాత్థామ మైచ్చత వి 16/16

కోపముతో ముందుకు వెళ్ళబోయేడు. (అప్పడే కీచుకుని వధించటయే వుద్దేశ్యము)

దగ్గరగా నున్న ధర్మరాజు భీముని చేయినొక్కి హెచ్చరించక పోతే ఆరోజే అతడు భీముడని అందరికీ తెలిసిపోయెడిది. ద్రౌపది రోదనను అరణ్యరోదనమే అయింది. అవమానభారము భరించలేని ద్రౌపది రహస్యముగా భీముని కలుసుకొని తన దీనదశకు తెలియజేయగా శత్రుభయంకరుడైన భీముడు విచారముతో–

శ్లో॥ తతస్తస్యా: కరౌసూక్ష్మే కిణవంతౌ వృకోదరు:
ముఖమానీయ ద్రౌపద్యా రురోద పరవీరహా॥ వి 20/30

కాయలుకాచిన ద్రౌపది అరచేతులను తన ముఖమును చేర్చుకొనిరోదిస్తాడు.

తరువాత యెందరో సాధ్వీమణుల కష్టపూరిత గాధలు ఉదాహరణచూపి ఆమెకు ఊరట చేకూర్చి, మరునాడు రాత్రి నర్తనశాలకు కీచకుడు వచ్చెటట్టుగా ప్రలుబ్ధ పరచమంటాడు. ఆసమయమునకు తాను అచ్చటనుండి కీచకుని వధిస్తానని అంటాడు. అతడు చెప్పిన విధంగానే పని నెరవేరింది. దురాత్ముడైన కీచకుని వధించి, కోపముచల్లారకా, అతని మృత దేహమును నొక్కి మాంస పిండముగా చేసి భీముడు, ద్రౌపదికి అదిచూపి, రహస్యంగా వంటశాలకు వెడలి పోతాడు.

ద్రౌపది నర్తనశాల కాపరులతో కీచుకుని తనగంధర్వపతులు సంహరించేరని అంటుంది. ఆ సంగతి విని అందరూ ఆ అద్భుత, భీభత్స ధృశ్యాన్ని చూస్తారు. కీచకుని బంధువుల, కీచుకుని శరీరముతో, సైరంధ్రిని కూడా కాల్చివేయుటకు విరాటరాజు అనుమతి కోరగా, ఉపకీచకులకు భయపడి, రాజువారి ప్రస్థావన అంగీకరిస్తాడు. ఉపకీచకులు సైరంధ్రిని బంధించి స్మశానమునకు బయలదేరుతారు. భయముతో ద్రౌపది రక్షించమని పతులను జయ, జయంతాది గుప్తనామములతో పిలుస్తుంది వల్లభుడు ఆమెను భయపడవలదని హెచ్చరించి, తన వేషమును మార్చుకొని కోటగోడ గెంతి స్మశానము వైపుకు వెళతాడు. బాహుబలముతో పెద్ద వృక్షమును పెల్లగించి, ద్వితీయ దండధరుని వలె చితిని సమీపిస్తాడు. అతనిని చూడగానే కీచకుని బంధుబాంధవులు సైరంధ్రిని వదిలి పారిపోతారు. మహా కోపముతో నున్న గంధర్వుడు (వల్లభుడు) నూటఐదుగురు కీచుకులను వధిస్తాడు. సైరంధ్రిని నగరము లోనికి పంపి వల్లభవేషమున రహస్యముగా వంటశాలను చేరుతాడు.

గంధర్వుల అద్భుతమైన శక్తిని తెలుసుకొని, శ్రద్ధతోను, భక్తితోను శైరంధ్రి దిశచూచుటకు కూడా లోకులు భయపడసాగేరు. ఇక అజ్ఞాత వాసం పూర్తికావడానకి పదమూడు రోజుల మాత్రమే ఉన్నది.

భీమాదులు అన్నను యెలాగ గౌరవించెవారో భీష్మద్రోణుల మాటలలో తెలుస్తాయి. ద్రోణుడు

శ్లో॥ శూరశ్చ కృత విద్యాశ్చ బుద్ధిమంతో జితింద్రియా:
ధర్మ జ్ఞాశ్చ కృతజ్ఞాశ్చ ధర్మరాజమను వ్రతా:
నీతి ధర్మార్థతత్వజ్ఞ: పికృవ్య సమాహితా:
ధర్మేస్థితం సత్యధృతిం జ్యేష్టం జ్యేష్టాను యాయయిన: ॥ వి 27/23

పాండవులు వీరులు, కృతవిద్యులు, బద్ధిమంతులు, జితేంద్రియలు, ధర్మజ్ఞులు, కృతుజ్ఞులు వారు నీతి ధర్మార్థతత్వజ్ఞులు, పెద్ద అన్నగారిని అనుసరించేవారు. ధార్మికుడు,

సత్యవంతుడు  అయిన అన్నను, తమ్ములందరూ తమ తండ్రి వలె గౌరవించి అతని మాటలను పాటించేవారు. అని అంటాడు.

తరువాత అధ్యాయములో సుశర్మ, విరాటరాజు గోధనము దొంగలించుటకు వెళ్తాడు. మత్స్యపతి విరాటరాజుతో ఘోరమైన యుద్ధము జరుగుతుంది. విరాటరాజును బంధించి సుశర్మ స్వదేశమునకు మరిలిన సంగతి తెలుసుకొని, విరాటరాజును విడిపించుటకు ధర్మరాజు, భీముని పంపిస్తాడు. భీముని పదాఘతమునకు తిగర్తాధిపతి తెలివి తప్పిపడిపోతాడు. ఆఖరికి విరాటరాజు దాసత్యమును అంగీకరించి, సుశర్మ ప్రాణములతో బయటపడతాడు. పాండవుల అజ్ఞాత వాస కాలము పూర్తి అయ్యింది. ఇరువైపులవారి శాంతి నిమిత్తము రాయభారులను పంపేరు. కాని లోలోపల యుద్ధసన్నాహములు చేయసాగేరు. ధ్రుతరాష్ట్రుడు పంపిన సంజయుడు పాండవులను చేరి వారి మనోగతాభిప్రాయములను తెలుసుకొని హస్తినానగారమున సభలో పాండవుల అర్థరాజ్యము తిరిగి ఇవ్వక పోయిన యుద్ధము అనివార్యమని తెలియజేస్తాడు. అతని మాటలు విని ధృతరాష్ట్రుడు భయముతో, పాండవులందరూ మహావీరులు అందరిలో భీముని తలచుకొన్న నా శరీరము కంపిస్తుంది. మిగిలిన నలుగురు ఒక్కటైతే భీముడొక్కడే వారిని మించిపోతాడు. భీముని వీరత్వము జ్ఞాపకము  వచ్చినపుడు నాకు నిద్ర కూడా పట్టదు. భీముని యెదుర నిలువగల వీరుడు ఒక్కడు కూడ కౌరవుల పక్షమున లేరు. ధృఢ ప్రతిజ్ఞుడైన ఆ వీరుడు యుద్ధము సంభవించిన నా కుమారులనందరినీ వధించును చిన్నతనమునుండియు  అతని బాహుబలము చూచియే నా కుమారులు ఈర్ష్యా పరవశు లయ్యేరు. ద్యూతక్రీడ సమయముననే  నాకుమారులు అతని చేత సంహరింపబడక పోవుటయే మహాభాగ్యము.

శ్లో॥అస్త్రి ద్రోణార్జున సమం వాయువేగ సమం జవే
మహేశ్వర సమం క్రోదే కోహన్యత్ భీమ మాహమె॥ ఉ 51/17,18

భీముడు అస్త్రవిద్యలో ద్రోణ, అర్జునుల సమానుడు, వేగమున గాలితో సమానుడు, క్రోధమున మహేశ్వరుని వంటివాడు. ఇతనని చంపుట యెవరితరము?సంజయా ! చిన్నతనమునే అతడు నన్ను లక్ష్యపెట్టేవాడు కాదు. ఇపుడు నా కుమారులు వలన మిక్కిలి కష్టములనుభవించిన పిమ్మట నా మాట వింటాడా? నిష్టురపడి  అతిక్రోది అయిన భీముడు విరిగిపోతాడేమోగాని, వంగడు. అని అంటాడు. పూర్తి అద్యాయములోని అరవై యొక్క శ్లోకములలో భీముడన్న ధృతరాష్ట్రుని శోకం, భయం వర్ణించ బడింది.

ఆఖరుగా కృష్ణుడు హస్తినానగరమునకు రాయభారమునకు వెళ్తాడన్నది.

నిర్ణయమైన తరువాత భీముడు అతనితో శాంతంగానే తన ఉద్దేశాన్ని తెలియజేస్తాడు. మధుసూధనా నీవు యుద్ధము సంగతి ప్రస్థావించి ఐశ్వర్య మదమత్తుడైన కౌరవులకు కోపం పుట్టించకు. యుద్ధము జరగని విధంగానే మాటలాడుము. దుర్యోధనుడు మృత్యువునైనా వరిస్తాడు కాని, తన పట్టుదల వదలడు. నీవు తీయ్యటి మాటలతో ఆ పాపాత్ముని శాంతపరుప ప్రయత్నింపుము. భరతవంశము నశించుటకన్నా దుర్యోధనుని వశకర్తులమై చేయవలెనను కాంక్షలేదు. కౌరవులతో భాతృభావమున కలసి మెలిసి ఉండాలన్న మా కాంక్ష అని పెద్దలతో చెప్పవలసినది. అని అంటాడు.

భీముని ఈ నెమ్మదికి కృష్ణుడు కూడా ఆశ్యర్యపడతాడు. అతడు భీముని మనోభావమును

శ్లో॥ గిరో రిన లఘుత్వము తత్ శీతత్వ మివపావనే ! ఉ 75/2

పర్వితలఘుత్వము, అగ్నిశీతలముగా తలుస్తాడు. కృష్ణుడు అతని ప్రతిజ్ఞలను జ్ఞాప్తికి తెచ్చి, ఉత్తేజితుని చేయ ప్రయత్నిస్తాడు. అపుడు భీముడు యుద్ధమనిన భయపడవాడనుకాను. ప్రతిజ్ఞావిషయము కూడా జ్ఞాపకముంది.

శ్లో॥ కింతు సౌహృతయె వైతవ్ కృపయా మధుసూదన!
సర్వ్యాం స్థితిక్షే సంక్లేశాన్ మాజనో భరత నౌశన్॥ అ 76/18

మధుసూదనా మనస్సులోని కరుణ వలన అన్నదమ్ముల కలయిక విషయము చెప్పుచుంటివి. ఆ ఉద్దేశ్యముతోనే అన్ని ధు:ఖ కష్టములను సహించుటకు సిద్ధముగా ఉన్నాను. అని పలుకగా కృష్ణుడు, నీ మనస్సులోని అభిప్రాయము తెలుసుకొనుటకే ఇటులంటిని. నిందించుటకు కాదు.

శ్లో॥యధా చాత్మని కళ్యాణం సంభావయసి పాండవ।
సహస్రగుణ మస్యోత్యయి సంభావయామ్యహమ్ ॥
యదృశెచ కువెజన్మసర్వరాజాభి పూజితె॥
బంధుభిశ్చ సుహృద్భిశ్చ భీమత్వమసి తాదృశ: ఉ 77/3,4,

నీవు నిన్ను యెంత కళ్యాణ కామిగా తలంచు చున్నవో అంతకన్నా వేయిరెట్లు హిత కామినని నాకు తెలుసు. శ్రేష్ట వంశమున జన్నించిన నీవుకామినిని నాకు తెలుసు శ్రేష్టవంశము జన్మించిన నీవు తగిన విధముగా బంధుబాందువులయెడ సుహృధ్భావము వహించియున్నావు.

నేనురేపె హస్తినానగరమునకు బయలుదేరుచున్నాను. అక్కడ ప్రయత్నము

ఫలించిన నాకు యెనలేని కీర్తి లభించును. నీకోరిక తీరును. కౌరవులకు కూడా శు భమలు కలుగును. కాని ప్రయత్నము వ్యర్థమైన యుద్ధమేగదా. యుద్ధమె ఆసన్నమైన నీవు యెనలేని భారము వహింప వలసి యున్నది. అని అంటాడు.

యుద్ధము తప్పదని నిర్ణయమైన తరువాత ధర్మరాజు యెదుగురు సేనాధిపతులను యెన్నుకుంటాడు. భీముడు వారిలో ఒకడు ఇరువైపులయుద్ధసన్నాహములు పూర్తి అయ్యెయి. దుర్యోధనుడు శకుని కుమారుడు ఉలూకుని పాండవువద్దకు రాయభారిగా పంపుతాడు. పాండవులను, కృష్ణుని ఇతర యోధులను అశ్రావ్యభాషలో నిందించి రమ్మంటాడు. ఉ లూకుడు తన పనిని నిష్పణతతో నెరవేర్చెడు. భీముడు అత్యంత కోపంతో చిందులు వేసి, మూర్ఖుడా! అసమర్థులమనుకొని మమ్ములను కీర్తించడానికి దుర్యోధనుడన్న మాటలను విన్నాము. హస్తినాగరమున అందరిముందు దుర్యోధనడన్న మాటలను విన్నాము. హస్తినానగరమున అందరి ముందు దుర్యోధనునితో నా మాటలుగా ఇట్లు చెప్పుము

శ్లో॥ అస్మాభి: ప్రీతి కామైస్తు భ్రాతు జ్యేషస్య నిత్యశ:
మర్షితంతె దురాచార తత్యం నబహు మన్యసే॥
వేషతశ్చ హృషీకేశ: సమాకాంక్ష కురూన్ ప్రతి।
కులస్య హిత కామెన ధర్మరాజేన ధీరుతా॥
త్వం కాలచెదితో మానం గంతు కామో యముక్షయమ్।
గచ్చస్వాహవ మస్మాభి స్తుచ్ఛ శ్యోభవతా ధ్రువం ॥ ఉ 161/21-23.

దుర్మార్గుడా! మేము అన్నకు ఆజ్ఞాతనుకర్తులనుగుటచే నిన్ను క్షమించి విడిచివచ్చితిమి. అనుకొని నీవు లక్ష్యపెట్టటలేదు. ధర్మమును కాక్షించు యుధిష్టిరుడు శాంతి ప్రతిష్టకు కృష్ణుని హస్తినాపురమునకు పంపేను కాలప్రేరితుడనైన కృష్ణుని హస్తినాపురమునకు పంపెను. కాల ప్రేరితుడనైన నీవు మృత్యువునే వరించుచున్నావు యుద్ధ యాత్ర కావింపుము తప్పక యుద్ధములోనే మదము అణిచెదను. అని భీముడు తాను చేసిన ప్రతిజ్ఞలను వర్ణించి, మరల ఉలూకునితో దుర్యోధనునితో చెప్పమని

హత్యా సుయోధన త్యాం వై సహితం సర్వ సోదరై:
ఆక్రమిష్యే పదా మూర్థ్న ధర్మరాజస్య త: సుయోధన ఉ 16/34

సుయోధనా! నీ సహోదరులను, నిన్ను వధించి, ధర్మరాజు ముందర నీ శిరస్సును కాలితో తన్నెదను. నెనొక్కడనే దృతరాష్ట్రతనయులకు యమధర్మరాజు నగుదును.

ఈ విధముగా దూతను పంపి దుర్యోధనుడు పాండవుల యొక్క ముఖ్యముగా భీముని కొపమనెడి అగ్నిలో అజ్యం వేసెడు.

భీముడు తాను కావించిన ప్రతిజ్ఞ లన్నింటినీ, నెరవేర్చెడు. సుయోధనుని సహోదరులు ఒక్క డొక్కడుగా, భీముని చేతులలో ప్రాణములు కోల్పోయేరు..

యుద్ధమునకు వెడటకు ముందు భీముడు కొద్దిగా మద్యపానము చేసేవాడు. దానిచే అకల్పిత మరింత ప్రచండ రూపం ధరించేవాడు. యుద్ధములో భీముడు కర్ణుని, ఓడించేడు. కర్ణుడు కూడా భీముని ఓడించేడు. ద్రోణుడు తీవ్రంగా యుద్ధముచేయుచుండ కృష్ణుడు, అశ్వత్థామ చనిపోయిన వార్త తెలిపి అతనిని ఆపవచ్చునని అంటాడు.

భీముడు వెంటనే ఉపాయము ఆలోచిస్తాడు. పాండవపక్షమున యుద్ధము చేయుచున్న మాళవరాజు ఇంద్రకర్మవద్ద అశ్వత్థామ అను పేరుగల యేనుగు కలదు. భీముడు గదతో మోది ఆయేనుగును చంపి ద్రోణుడు వద్దకు చని

శ్లో॥ అశ్వత్థామ హత ఇతి శబ్ధము ఛైశ్యకారహ! ద్రో 189/16

అశ్వత్థామ హతుడయ్యెడు అని గట్టిగా అంటారు. ఆచార్యుడు కొద్దిగా చలించినా ఆ మాటలను నమ్మలేదు. కాని ధర్మరాజునోట ఆ మాటలు వినగానే అస్త్రసన్యాసము చేసేడు. దుష్టధ్యుమ్నుడు ద్రోణుడు ద్రోణుని శిరస్సు ఖండిస్తాడు. ఇటువంటి అబద్ధమాడుటకు కృష్ణుడిచ్చిన సలహాను అర్జునుడు సమర్ధించలేదు ఆచార్యుని ఇట్టి శోచనీమైన మృత్యువునకు యుధిష్టిరుని, భీముని, దుష్టద్యుమున్నని నిందిస్తాడు. అతని కఠోరమైన మాటలు హృదయమున నాటగా భీముడు, నీవు క్షత్రియుడవు. నీనోటఇటువంటి మాటలు రాణింపవు. ఇవి అరణ్యమున నివసించే మునులు వాక్యములు మనము పడిన ధు:ఖము, కష్టములు జ్ఞాపకము చేసుకొమ్ము. జరిగిన సంగతులన్నియు మరచి ధర్మపధమున ఉన్నంత మాత్రమున క్షాత్ర ధర్మము పాలించునట్లు కాదు. అని అంటాడు.

ఒకనాడు యుద్ధమున దు:శ్శాసనుడు, భీముని సమ్ముఖమునకు రాగా కోపముతో ఉన్న సింహమువలె అతని వైపు లంఘిస్తాడు.

అతని గదా ఘాతకమునకు ధు:శ్శాసనుని రథము ముక్కముక్కలయ్యెను. ధు:శ్శాసనుడు తెలివి తప్పి నేలపై పడిపోయెను. అతని దుష్కర్మలు జ్ఞప్తికి రాగా సింహమవలె గర్జించుచూ భీముడు, దుర్యోధనుని, కర్ణుని, కృపాచార్యుని, అశ్వత్థామను, కృత వర్మను ఉద్దేశించి, నేను దు:శ్శాసనుని వధించుచున్నాను. శక్తియున్న అతనిని రక్షించుకొనడు అని విద్యుత్ వేగమున రథమునుండి దిగి, ధు:శ్శాసనుని మెడ కాలితో తొక్కి పట్టి వాడియైన కత్తితో అతని వక్షస్థలము చీల్చి చిమ్మెట వలె చిమ్ముతున్న రక్తముతో పదేపదే పుక్కిలించి, తుదకు శిరచ్ఛేదము కావించి ఇక యే ఉపాయమున ప్రతిహింస చేయగలను? అని

శ్లో॥ మృత్యునో రక్షతో హస ।                                    క 83/22
మృత్యువే నిన్ను రక్షించింది అంటాడు.

భీముని ఆ భీకరమూర్తిని చూచి కౌరవసైనికులు భయముతో పారిపోతారు భీముడు ఆనందముతో నృత్యముచేయుచూ పదేపదే ఈ మారు యజ్ఞపశువైన దుర్యోధనుని తొడలు విరచి, అతని శిరస్సు కాలితో తన్ని ఈ రణమనెడి యజ్ఞాన్ని పూర్తి చేస్తాను అని అంటాడు.

కర్ణుడు చనిపోయిన తరువాత హతాసుడైన కృపాచార్యుడు, సంధిచేసుకొమ్మని దుర్యోధనునితో చెప్పగా తీవ్రమైన పాశ్చాత్తాపముతో కుందుచున్న దుర్యోధనుడు

శ్లో॥ మధ్యమ: పాండవతీ భీమసేనో మహాబల:
ప్రతిజ్ఞాతంచ తెనోగ్రం సభజ్యేత న సంనమెత్ ॥                    శల్య 5/13

మధ్యమ పాండవుడు, భీమసేనుడు మహాబలము కలవాడు. అతికోపిష్టి, అతడు ఉగ్రమైన ప్రతిజ్ఞ చేసేడు. అతడు విరుగునేకాని వంగడు అని అంటాడు.

భీముని ధృడచరిత్ర, దర్యోధనుడు ధృతరాష్ట్రుడు ఇద్దరూ గుర్తించేరు.

సర్వసేనాధిపతియైన శల్యుడుకూడా మరణించెడు. మిగిలిన దుర్యోధనుని తమ్ములందరూ భీముడనే మంటలో శలభములవలె మాడిపోయెరు. ఇక భీముని రెండో ప్రతిజ్ఞ పూర్తి చేసేకాలం సమీపించింది. దుర్యోధనుడు ద్వైపాయన క్రిదములో దాగి వుంటాడు. ఆ సంగతి లోకులవలన విని పాండవులు కృష్ణునితో అక్కడకు వస్తారు. ధర్మరాజు యెత్తి పొడుపుమాటలతో దుర్యోధనుడు నీటినుంచి బయటకు వచ్చి యుద్ధమునకు సిద్ధపడతాడు. పాండవులలో యే ఒక్కరి తోనైనా యుద్ధము చేసి గెలుచుకొన్న రాజ్యము పొందగలవని ధర్మరాజు అన్న ఒక్కొక్కరితోను యుద్ధంచేస్తానంటాడు. దుర్యోధనుడు గదను ధరించి భీముడు అతని యెదుట నిలుస్తాడు. శిష్యులిరువురి యుద్ధము చూచుటకు బలరాముడు కూడా ఆగుతాడు.

ఇరువురి వాగ్యుద్ధానంతరము తీవ్రమైన గదాయుద్ధాము ఆరంభమయ్యెను. న్యాయమైన యుద్ధమే భీముడుచేస్తే దుర్యోధనుడే తప్పక గెలుస్తాడని కృష్ణుడు అర్జునునితో అంటాడు. భీముడు బలశాలి. అయినను దుర్యోధనుడు మెలుకువలు తెలిసిన వాడగుటయే దానికి కారణము కృష్ణుని మాటలను తెలిసిన అర్జునుడు తన యెడమ తొడ చరిచి భీమునికి సైగ చేస్తాడు. సమయము చూచుకొని భీముడు దుర్యోధనుని తొడలపై ప్రచండమైన ఘాతము చేయగా, తొడలు విరిగి అతడు నేల కూలి పోతాడు. నేల

కూలిన దుర్యోనునితో అతని దుష్కర్మలు వర్ణించి, యెడమ కాలితో  అతని శిరస్సును తంతాడు. భీముడు  భీముని ఈ ఆచరణకు అనేకులు ధు:ఖిస్తారు. ధర్మరాజుకూడా భీముని మందలిస్తాడు. గదా యుద్ధమున నాభికి  క్రింది భాగమున ప్రహారము చేయుట అన్యాయము. అందువలన బలరాముడు మిక్కిలి కోపముతో  కలాయధముతో భీముని సంహరింప ఉద్యుక్తుడు కాగా, కృష్ణుడు  తియ్యటి మాటలతో అతనిని శాంతింప జేస్తాడు. కోపముతో బలరామడు ద్వారకానగరమునకు మరలుతాడు.

ఆర్ధరాత్రి సమయమున అశ్వత్థామ పాండవ శిబరములు ప్రవేశించి దుష్టద్యుమ్నాది పాంచాలురను, ద్రౌపది పుత్రులను హత్యచేస్తాడు. ఈ శోచనీయమైన ఘటనకు శోకార్తయైన ద్రౌపది అశ్వత్థామను  తగిన  విధముగా శిక్షింపక పోయిన నీరుకూడా  ముట్టనని అంటుంది. ద్రౌపది రోదనను చూచి భీముడు వెంటనే రథముపై బయలు దేరతాడు. అతనికెనుకనే ధర్మరాజు, అర్జునుడు కృష్ణడుకూడా వెళ్తారు. భగీరథీతీరమున వ్యాసమహర్షి సమీపమున ధూళి ధుశరిత అశ్వత్థామను చూస్తారు. పాండవులను చూడగానే భయము తో  అశ్వత్థామ బ్రహ్మశిరో అస్త్రమును ప్రయోగిస్తాడు. కృష్ణుని ఆదేశమున అర్జునుడు కూడా అదె అస్త్రమును వేసెను. నారదుడు, వ్యాసుడు, మొదలైన ఋషులుకోరగా అర్జునుడు తన అస్త్రమును ఉపసంహరించుకొనెను. కాని అశ్వత్థామ తన అస్త్రమును వెనుకకు మరలించలేకపోతాడు. ప్రాణభీతితో అతడు తన శిరస్సున ఉన్న అమూల్యమైన మణిని పాండవులకు ఇవ్వవలసివస్తుంది. భీముడు ఆ మణిని ద్రౌపదికి ఇస్తాడు.

లోక క్షయకరమైన యుద్ధము సమాప్తి చెందింది. మహాశోకము తో దృతరాష్ట్రుడు కురుక్షేత్ర  మహాస్మశానానికి బయలు దేరుతాడు. ఈ సంగతి తెలుసుకొని పాండవులు పెద్దనాన్నను కలుసుకుంటారు. ఆలింగనము చేసుకొనుటకు ధృతరాష్ట్రుడు భీముని పిలువగా అతని ఉద్దేశ్యము గ్రహించి కృష్ణుడు, భీముని ఆపి లోహనిర్మితమైన విగ్రహము అంధుని సమీపమున ఉంచుతాడు. అయుతహస్తి బలశాలియైన వృద్ధుడు అదే భీముడనుకొని ఆలింగనము చేసుకొనగా అది ముక్కముక్కలయ్యెను. పుత్రహతకుడైన భీమునిపై ఆతని ఆక్రోశము ఇక్కడ తెలుస్తుంది. అన్యాయముగా దుర్యోధనుని చంపినందులకు గాంధారికూడా భీమునిపై కోపిస్తుంది. ఆమె మాటలలో  ఇది తెలుసుకొని భీముడు భయముతో,  సవినయముగా మాతా! ఆత్మరక్షార్ధణమే నేను ఇట్లు చేయవలసి వచ్చినది. నీ కుమారులు ఆచరించిన దుష్కర్మలకు,  దానివలన మేము పడినబాధలకు ఓర్చుకొనలేక పోయితిని నన్ను క్షమింపుము అనగా గాంధారి అతడు  ధు:శ్శాసనుని

రక్తపానము చేయటకు తరిస్కరింపగా భీముడు తల్లీ! నేను రక్తమును త్రాగలేదు. పెదవులకు మాత్రమే తగులు నట్లు చేసితిని. ద్రౌపదిని అవమానపరచిన దినమున చేసిన ప్రతిజ్ఞను నిలుపుట కొరకే ఆ నిష్టురకర్మను ఆచరించితిని. అంటూ భీముడు కూడా కొద్దికోపముతో గాంధారి నుద్దేశించి

శ్లో॥ అని గృహ్యా పూరా పుత్రో నస్మాస్వనపరాధిషూ
అధునా కింనూ దోషేణ పరిశంకితుమర్హసి స్త్రీ 15/20

నిరపరాధులమైన మాయెడల నీ కుమారులు యెట్టి అత్యాచారములు చేసినను, వారిని నాడు ఆపలేదు నేడు మా దోషములు యేల యెంచుచున్నావు? అనిప్రత్యుత్తర మిస్తాడు.

అప్పుడు గాంధారి అంధరాజు మనశాంతికి అల్పాపరాధియైన ఒక్కకుమారుని యైన మిగల్చలేకపోయెవా ఒక్క కుమారుడు మిగిలి ఉన్న మాకే విచారముండెడిదికాదు. అని దీనంగా అంటుంది.

చనిపోయిన వీరులకు తర్పణము ఇచ్చుసమయమున కుంతి, ధర్మరాజుతో, కర్ణుడు అతని అన్న అని తెలియజేయగా పాండవులు అందరూ చింతిస్తారు. యుధిష్టిరుని ధు:ఖాన్ని మాత్రం యెవ్వరూ ఆపలేకపోతారు తమ్ములకు రాజ్యభారన్ని అర్పించి అడవులకు వెళ్ళి పోతానంటాడు. అతని సంకల్పము విని భీముడు రాజా! అడవులలో ఉందామన్నదే నీ ఉద్ధేశ్యమైతే, మేము అస్త్రములనే ధరించే వారము కాదు. నూతిని త్రవ్విన తరువాత యెవ్వరూ బురదను అంటించుకొని వెనకకుపోరు. శత్రువులను చంపిన తరువాత ఆత్మహత్య చేసుకోరు నీ వంటి దుర్భల చిత్తుడు మా అన్న అని చెప్పుకునెందుకు కూడా సిగ్గుగా ఉంది. మేము బలశాలురర మైనను నీవంటి పేడివాని ఆధీనమున ఉండి దుర్బలులవలె ఉంటిమి. ఇదే మా దుర్భాగ్యం యే ఉపద్రవము లేకుండా అరణ్యములో నివసించుటయే ధర్మలాభమునకు కారణమైతే పర్వతములు, చెట్లుమొదలైనవి పరమధార్మికులకు ప్రతీకలు కర్తవ్యము వదలి యెవ్వరూ సాఫల్యము పొందలేరు. అని అంటాడు.

మిగిలిన తమ్ములు, ద్రౌపది, వ్యాసాదిమహర్షులు యెన్నో భోదించి ధర్మరాజుని స్వస్థుని చేస్తారు. ధర్మరాజు రాజ్యాభిషేకము అయింది. యుధిష్టిరుని భీముని యువరాజుగా అభిషిక్తుడినిచేస్తాడు.

ప్రజలు సుఖముగా జీవించసాగేరు. గాంధారీ ధృతరాష్ట్రులు ధర్మరాజుచే

పూజింపబడి మునపటి కన్నా సుఖముగా ఉన్నా పుత్రశోకాన్ని మాత్రం మరచిపోలేక పోతారు. ధర్మరాజు శిరస్సుపై నున్న భీష్ముని వద్దయెన్నో ఆచరించుచూ రాజ్యశాసనము చేయసాగెను. ఈ విదముగా పదిహేను సంవత్సరములు గడచినవి.

భీమునిపై ధృతరాష్ట్రుని కోపము చల్లారలేదు. భీముడుకూడా ధృతరాష్ట్రుడు పూర్వము ఆచరించిన పనులను క్షమించులేదు. ఇతరులు చూడకుండా గాంధారి., ధృతరాష్ట్రులతో తన బహుబలమును పొగడుకొనచూ, అంధనృపతి పుత్రులను యే విధముగా యమసదనమునకు పంపినది, సానీడంబరముగా వర్ణించెడి వాడు. నౌకర్ల చేత వృద్ధుని ఆజ్ఞలను ఉల్లఘింపజేసి కసి తీర్చుకొనెవాడు. భీముని ఈ ఆచరణలకు ధృతరాష్ట్రుడు అత్యంత ధు:ఖముతో నిరాశతో ధర్మరాజు మొదలైన వారిని పిలిచి, అసలు సంగతి దాచి, తాము వానప్రస్థమునకు వెడల నిశ్చయించిన సంగతి తెలియ జేస్తాడు. ధర్మరాజు అనునయ వాక్యములను అతడు అంగీకరింపడు.

ధృతరాష్ట్రుడు చనిపోయిన బంధువులు యొక్కయు, గాంధారియొక్కయు తన యొక్కయు శ్రాద్ధకర్మలు చేయదలచి అనగా ధర్మరాజు ముక్తహస్తముతో కావలసిన ధనము ఇచ్చుటకు అంగీకరిస్తాడు. కానీ

శ్లో॥ ర భీమశ్చ సర్వదు:ఖాని సంస్మృత్య బహులాన్యుత
కృచ్ఛా దిన మహాబాహురను జ నిని: శ్వసన్ ॥ ఆశ్ర 13/5

భీముడు తాము పడిన కష్టములు జ్ఞాపకము రాగా దీర్ఘవిశ్వాసము విడిచి, యెంతో కష్టము మీద ధర్మరాజుమాటలను అమోదిస్తాడు.

ఈ శ్రాద్ధకర్మలు జరుగకపోతే దుర్యోధనాది దుష్టాత్ములు పరలోకములో నైనా యాతనలు అనుభవిస్తారు. అన్నదే అతని అభిప్రాయము. ఈ విషయం స్పష్టంగానే అంటాడు.

శ్లో॥ కష్టాత్ కష్టతరము జాంతు సర్వే దుర్యోధనాదయ:
వైరియం పృధివీ కృత్ శ్నా ఘాతికా కులపాంశనై : ఆ 11/19

యెంతోకాలమైన భీముని కోపం చల్లారలేదు. అందవలననే అతడు, విదురుడు, ధర్మరాజు మొదలైన వారిముందు స్పష్టంగా తన అభిప్రాయాన్ని తెలియజేస్తాడు. భీముని ఈ తలంపులకు యుధిష్టిరుడు యెంతో సిగ్గుతో ధృతరాష్ట్రుని పదేపదే క్షమించుమని ప్రార్థిస్తాడు.

ధృతరాష్ట్రునితో గాంధారి, కుంతి, విదురుడు, సంజయుడు, కూడా అరణ్య యాత్రకు బయలు దేరుతారు.

కొంతకాలం తరువాత పాండవులు అరణ్యములో ధృతరాష్ట్రాదులను కలసుకొని, కొంతకాలము అచ్చటనుండి హస్తినానగారమునకు మరలుతారు. రెండు సంవత్సరముల తరువాత దేవర్షి నారదముని వలన ధృతరాష్ట్రుడు, గాంధారి, కుంతి యొక్క మహాప్రయాణము విషయము తెలుసుకొని విచారిస్తారు. భీముడు కూడా తల్లి మృతికి రోదిస్తాడు.

యుధిష్టిరుడు సింహాసనము అధిష్టించి ముప్పదియైదు సంవత్సరములు గడిచిపోయేయి. 36 వ సంవత్సర కాలమున ధర్మరాజు యెన్నో దుర్నిమిత్తములు చూస్తాడు. ముషలము వలన తమలో తాము కొట్టుకొనగా యదువంశము నష్టమయ్యింది. కృష్ణుడు, బలరాముడు కూడా ఇకలీలలు త్యజించేరు. ధర్మరాజు మహాప్రస్థానమునకు సంసిద్ధులైయ్యేడు. అతని సంకల్పానికి తమ్ములు, భార్య ద్రౌపది కూడా ఆమోదము తెల్పుతారు. భరత వర్షమునకు ప్రదక్షిణ మాచరించి వారు హిమాలయముల దాటి మేరు పర్వతము చేరగా క్రమముగా ద్రౌపతి, సహదేవుడు, నకులుడు, అర్జునుడు భూమిపై పడిపోయి తరువాత భీముడు పతనమవుతాడు. అతడు ధర్మరాజుతో, మహరాజా!నేను యే దోషమున పతనమైతిని నీకు తెలిసిన దయచేసి చెప్పుము అని ప్రశ్నిస్తాడు.

నీవు అతిభోజివి నీ బలమునను చూసుకొని ఇతరులను లక్ష్యపెట్టెడి వాడవు కాదు. ఆ దోషమువలననే పతనమైతివి. అనిఅంటాడు. ధర్మరాజు.

ఆ పతనమే భీమసేనుని మహాప్రస్థానము.

భీముడు సరళస్వభావుడు. స్పష్టముగా ఉన్నదిఉన్నట్లుగా అనేవాడు. కులమునశించే యుద్ధము ఆపుటకు అతడు కూడా ప్రయత్నముచేసేడు. అతడు ధర్మభీరులైన అవసరము వచ్చినప్పుడు మోసాన్ని ఆశ్రయించడానికి వెనుకాడే వాడుకాదు. అన్న,గద తప్ప మరియేమియు అతనికి తెలియదు. అన్నది నిజముకాదు. సుపురుషుడు, స్పష్టవ్యక్తి, అమిత బలిశాలిఅయిన ఈ పురుషసింహము నిజమైనక్షాత్ర తేజము కలవాడు. అన్నదమ్ములు, ద్రౌపది అతని బాహుబలముపైనే ఆశలన్నీ పెట్టుకొని ఉండేవారు. ఇటువంటి బలశాలి, విక్రమము కలవాడు అన్న మాటను జవదాటక పోవుట ఆశ్చర్యకరమైన విషయము.అతని యందె మనకు శ్రద్ధకలుగుతుంది. ఈ సరళ ప్రకృతి వీరుడు భారతములోని వ్యక్తులందరిలోను యెక్కువ జనప్రీతి ఆర్జించుకున్నాడు.

## 18. అర్జునుడు

పాండురాజు మూడవ క్షేత్రజపుత్రుడు అర్జునుడు. దేవరాజు ఇంద్రుని వలన కుంతీ దేవికి జన్మించేడు. యుధిష్టిరుడు, భీముడు, జన్మించిన తరువాత కూడా పాండురాజునకు పుత్రకాంక్షతీరక, మునుల పరామార్శప్రకారము కుంతిని సంవత్సరకాలము వ్రతము చేయమని, తానుకూడా కఠోరమైన తపస్సు చేసి ఇంద్రునిమెప్పించి అతని వరము వలన ఈ కుమారుని పొందెడు. అర్జునుడు పూర్వజన్మమున, నరుడను ఋషి నారాయణునితో అతడు బదరికాలమున శతశృంగపర్వతమున అర్జునుడు జన్మించేడు. అతడు జన్మించగానే దైవవాణి.

శ్లో॥ జామదగ్న సమ: కుంతి విష్ణుతుల్య పరాక్రమ:
యేష వీర్య వ్రతాంశ్రేష్టో భవిష్యతి మహాయశా: ఆది 123/43

ఓ కుంతీ ! ఈ శిశువు పరశురామునివలె తేజోసంపన్నుడు, విష్ణుమూర్తివలె పరాక్రమశాలి, వీరులలో శ్రేష్టుడు, యశశ్వి అగును అని పలికింది.

యెందరో ఋషులు ఆ నవజాతశిశువును ఆశీర్వదిస్తారు. ఆకాశము నుండి దేవతలుకూడా ఆ బాలకుని ఆశీర్వదిస్తారు.

పితృవియోగనంతరము శతశృంవాసులైన ఋషులు పాండవులను, కుంతిని హస్తినాపురమునకు దిగవిడిచివెడతారు. ధృతరాష్ట్రుడు బాలుర యధస్త్ర సంస్కారములు కావిస్తాడు. కృపుడు, ద్రోణాచార్యుడు అస్త్రవిద్యనేర్పుతారు. పాండవులు వేదాది శాస్త్రములను కూడా నేర్చుకుంటారు. కురుపాండవ కుమారులలో శస్త్రవిద్యలో అర్జునునితో సమానమైన వారు యెవ్వరూ లేరు. నృత్యతాది గాంధర్వవిద్యలలో కూడా అర్జునుడు ప్రావీణ్యము పొందుతాడు. క్రమముగా అర్జునుడు యక్తవయస్కుడయ్యేడు. అతడు మనోహరమైన రూపము కలవాడు.

శ్లో॥ యశ్య దీర్ఘౌ సమ్వీన్ ఘజౌ పరిఘసన్నిఛౌ।
మేర్వీకృత కిణ్ వృక్తే ఖడ్గాయుధ ధనుర్ధరే॥
నిష్కాంగద కృతాపీడౌ పంచశిర్షాభిరో రగౌ । వన 80/18, 19
శక్తో సపన్న: పురుషోహ మరోపమ:
శ్య మోయునా వారణ యూధ పోపమ: ॥ వి 11/5
నీలాంబుత సమప్రఖ్యాం మత్తువారణగామినమ్ వన 80/14
సికోన్నతాంశో గజరాజ గామీ।
పద్మాయతక్షో అర్జున వేష వీర: వి 71/15 ఆశ్ర 25/7

ఊర్ధ్వరేఖ తతౌ దౌ పార్థశ్య శుభలక్షణౌ । ఉ 59/9
(పిండకెహస్యాది కె యత: అశ్వ 87/8 )

అర్జునుని బాహుద్వయము దీర్ఘములు, పుష్ణములు, చూచుటకు గదలవలె యుండెడివి. పదే పదే ధనస్సు యొక్క నారి లాగుటచే అతని చేతులలో కాయలు కాచెను. రెండుచేతులను బంగారు వలయములతో ఐదు తలల పాములవలె యుండెడివి. దేహసేవము చూడగానే మహావీరుడని ప్రకటితమయ్యేది. అతని శరీరపు వర్ణము మేఘమువలె కృష్ణవర్ణము. సింహమువలే ఉన్నతమైన హంస ద్వయము కలవాడు. నడక గజరాజును పోలియుండెడిది. పద్మముల వలె కన్నులు కలవాడు. అతని పాదతలమున ఊర్ధ్వరేఖలు విరాజిల్లు చుండెడివి. ఇవి అన్నియు అతని శరీరమములోని శుభలక్షణములు. (ఇన్ని శుభలక్షణములు గల అర్జునుడు వేల జీవితములో ఇన్ని కష్టములను భరింపచుచున్నడని ధర్మరాజు, కృష్ణుని ప్రశ్నింపగా, అతని జానుద్వయమందలి కందరములు స్థూలములు, దీర్ఘములు, ఈ అశుభలక్షణమే అతని కష్టములకు కారణమని కృష్ణుడు తెలియజేస్తాడు.

యుధిష్టిరుని, భీముని,అర్జునుని, పృధ పుత్రులుగా పార్థుడని పిలచినా, ఈ పిలుపు ముఖ్యముగా అర్జునునికే వర్తించేది. అర్జునుని అసలు పేరు కృష్ణ. అతనికి మరి తొమ్మిది పేర్లు ఉన్నాయి. ప్రతియొక్క దానికి తగిన అర్థముంది.

శ్లో॥ అర్జునో ఫాల్గుణో జిష్ణ: కిరీటి శ్వేతహన:
భీభత్సు ష్వజయ: కృష్ణ: సవ్యసాచీ ధనుంజయ: వి44/9

బహు జన పదములను జయించి, ధనము సేకరించెను కావున ధనుంజయుడు, అనియు యుద్ధములో జయింపక మరలెడువాడు కాదు కావున విజయుడనియు అతని రథాశ్వములు తెల్లని రంగు వగుటచే నిశ్వేతాహనుడనియు, ఉత్తర ఫాల్గుణీ నక్షత్రమున జన్మించటచే, ఫల్గుణుడనియు, రాక్షసులచే యుద్ధము చేయుసమయమున ఇంద్రుడు బహుమూల్యమైన కిరీటమును మస్తకము నందంచుటచే కిరీటి అనియు యుద్ధములో భీభత్సకరమైన పనులు చేసేడివాడు కాదు కనుక నిభీభత్సుడు అనియు రెండు చేతులను గాండీవము నుండి బాణములు వదులువాడు కావున సవ్యచాచి, అనియు శుభకర్మల యందు మనస్సు ఉంచెడివాడు కావున అర్జునుడనియు దుర్ధష్య వీరపుంగవుడగుటచే జిష్ణు అనియు, గాత్రవర్ణము నలుపుకాని ఉజ్జ్వలము, చిత్తకర్షకరము అగుటచే కృష్ణ అనియు అతడు ప్రసిద్ధిచెందెను.

అర్జునుడు నిద్రను జయించుటచే గుడాకేశుడని కూడా అతనిని పిలిచెడివారు.

ద్రోణాచార్యులు శిష్యులకు విద్యనేర్పుట ప్రారంభించు సమయమున మీరు నావద్ద సుశిక్షుతుడైన పిదప నాకోరిక ఒకటి తీర్చ వలెను. అని అడుగగా అందరూ మౌనము వహించి ఉండగా, అర్జునుడొక్కడే, గురువు కోర్కెతీర్తునని ప్రతిజ్ఞ చేస్తాడు. తర్వాత నిలబెట్టుకున్నాడు. కూడా ఆచార్యుడు అతనిని కౌగలించుకొని మస్తకాఘ్రాము కావిస్తాడు. అతని కన్నులవెంట ఆనంద భాష్పములు రాలుతాయి. విద్యనేర్పుట ఆరంభమయినిది.

శ్లో॥ అర్జునో పరమం యత్నమతాష్టద్ గురుపూజనె

అస్త్రిచ పరమం యోగతి ప్రియో ద్రోణస్య చా భవత్ ॥ ఆది 132/20

అర్జునుడు గురుశుశ్రూషలు కావించుచూ, విలువిద్యయందు మనస్సు నిడి, ద్రోణచార్యుణి ప్రియశిష్యుడయ్యెను.

ఒకనాటి రాత్రి అర్జునుడు భోజనము చేయుచుండగా గాలికి దీపము ఆరిపోయెను. చీకటిగా ఉన్నాతనచేతిలోని భోజనము తిన్నగా నోటిని చేరుట అర్జునుడు గమనించేడు. అభ్యాసము ఇట్లు చేయగలిగితేనని భావించి, అతడు, రాత్రులందు కూడా శస్త్రాభ్యాసము కావించుట ఆరంభించేడు. అది చూచి ద్రోణుడు ఆనందంచి అర్జునుని ఆలింగనము కావించుకొని ఇలా అంటాడు.

శ్లో॥ ప్రతతిష్యే తథా కర్తూం యథా నాన్యో ధనుర్ధర:

త్యత్ భవితాలోకె సత్యమేతత్ బ్రనీమితె॥ ఆ 132/27

నీతో సరిసమానమై ధనుర్ధరుండు భూమిపై లేకుండునట్లు నీకు విద్యనేర్పుదును.

అనంతరము ద్రోణుడు అర్జునుని అస్త్రవిద్యలో అద్వితీయునిగా చేస్తాడు. శిష్యుని వీరత్వము, గురువు సుఖ్యాతి దేశ దేశాంతరములకు వ్యాపించెను. ఒకనాడు నిషదరాజు హిరణ్యధనుని కుమారుడు యేకలవ్యుడు ద్రోణుని వద్దకు విద్యనేర్పుమనిరాగా, ద్రోణుడు నిరాకరిస్తాడు. నిషధబలకుడు కురుపాండవులకన్నా శస్త్ర విశారదుడవుతాడెమోనన్న అనుమానంతో అతడు నిరాకరించేడు. నిరాకరింపబడినను, యేకలవ్యుడు, మట్టితో చేసిన ద్రోణుని బొమ్మ ముందు అభ్యాసము చేయసాగేడు. వేటనిమిత్తరము రాజకుమారులు ఆడవికి వెళ్లారు. వారితో ఒక కుక్కకూడా ఉంటుంది. అది కృష్ణాజినములతో, జటాధారియైన యేకలవ్యుని చూచి మొరగగా యేకలవ్యుడు ఐదు సబ్దబేది బాణముతో దాని నోరుబంధిస్తాడు. ఆ అవస్థలో నున్న కుక్కనుచూచి, విలుకాని నేర్పరి తనమునకు ఆశ్యర్యపడి వెదుకుచూ యేకలవ్యుని సమీపించి ద్రోణశిష్యునిగా తెలుసుకుంటారు.

నగరమునకు తిరిగివచ్చి కురుపాండవులు ఈ విషయము గురువునకు

తెలియజేస్తారు. ఈర్ష్యాపరవశుడైన  అర్జునుడు గురువరా! మీరు స్నేహముతో నన్ను ఆదరించి నన్ను మించిన విలుకాడు ఉండడని అన్నారు మీ శిష్యుడనని చెప్పకొను  ఈ నిషాదుడు నన్ను మించినవాడని తెలియుచున్నది. అని రోషముతో అంటాడు. అర్జునునితో గురువు యేకలవ్యుని సమీపింప అతడు భక్తితో నమస్కరిస్తాడు. అంత ఆచార్యుడు, నన్నె గురువుగా భావించిన గురుదక్షిణఇమ్ము, అనగా యేకలవ్యుడు అమాయకముగా నా సర్వస్వము మీదే కావలసినది ఆజ్ఞచేయుడు అనిన ద్రోణుడు నిష్ఠురత్వముతో-

శ్లో॥ తమబ్రమీత్ వ్యయాంగుష్ఠో దక్షిణో దీయకామితి                    ఆది 132/56

నీ కుడిచేతి బొటనవేలు  ఇమ్ము. అని అడుగుతాడు. సత్యనిష్ఠాపరాయణుడైన యేకలవ్యుడు తనకుడిచేతి బొటకన వ్రేలు కోసి గురువుకు దక్షిణగా ఇస్తాడు. అతని నేర్పరితనము నశించిపోతుంది. ఆచార్యుని ప్రక్కనే నిలుచొని ఉన్న అర్జునుడు ఆ నిష్ఠుర కార్యమును చూచి ఆనందిస్తాడు. అతని ఈర్ష్య దూరమైంది.

శ్లో॥ తతో అర్జున: ప్రీతమనా వభూవ విగత జ్వర : ।                    ఆది 132/60

ఈ సంఘటనలో నిర్దయతో కూడిన నిర్లజ్జత అర్జునుని చరిత్రకు కళంకం అపాదిస్తున్నాది.

శిష్యుల యేకాగ్రత పరీక్షి,చుటకు ఆచార్యుడు ఒకదినమున ఒక చెట్టుపై పక్షి బొమ్మనుంచి దాని తలను బాణముతో పడగొట్టుటకు శిష్యులను ఒక్కొక్కరిని పిలుస్తాడు. వారి లక్ష్యము వైపు యేకాగ్రతగా లేనట్లుగా గ్రహిస్తాడు. ఆఖరుగా అర్జునుని పిలిచి, నీవు యేమి చూచుచున్నావు? అని ప్రశ్నించగా, లక్ష్యముంచిన పక్షిశిరస్సు తప్ప మరియెమియూ కన్పించుటలేదు. అని అంటాడు. అర్జునుడు ఆచార్యుని ముఖము ఆనందముతో ఉజ్జ్వలమైంది. బాణము వదులమని శిష్యుని ఆదేశించిన తక్షణమే పక్షిశిరస్సు నేల కూలింది. హద్దులేని ఆనందం పొందేడు. ద్రోణుడు.

ఒకప్పుడు శిష్యులతో ఆచార్యుడు గంగా స్నానమునకు వెళతాడు. ఒక మొసలి ఆచార్యుని తొడను పట్టుకుంటుంది. స్వయముగా ఆ మొసలిని చంపగలిగే పరిస్థిలో నున్నను శిష్యులను పరీక్షించుటకు  సహాయపడమంటాడు. నీటిలో కనిపించకుండా ఉన్న మొసలిపై బాణము వేయబోయి గురువునకే అపకారము చేస్తానేమోనని  భయముతో అందరూ  దిక్కుతోచక నిలబడి ఉంటారు. అర్జునుడు త్వరితముగా ఐదు బాణములతో మొసలిని ముక్కలుగా చేసి ఆచార్యుని రక్షిస్తాడు. శిష్యుని నేర్పరితనానికి మిక్కిలిసంతోషించి ద్రోణుడు అతనికి బ్రహ్మశిరోఅస్త్రము ,ప్రయోగోపసంహార యుక్తముగా నేర్పి-

శ్లో॥ భవితా త్వత్సయో నాన్య: పుమర్లోకే ధనర్ధర:।
అజేయ: సర్వశత్రూణాం కీర్చిమాంశ్చ భవిష్యసి ॥ ఆది 133/23

పుడమిపై నీతో సమానుడైన ధనుర్ధరుడండడు. నీవు శత్రువులకు అజేయుడవయ్యెదవు. కీర్తి ప్రతిష్టలను పొందుదువు. అని ఆశీర్వదిస్తాడు.

కురుపాండవుల అస్త్రశిక్ష పూర్తి అయ్యింది. ద్రోణాచార్యుడు విషయము ధృతరాష్ట్రునకు, భీష్మునకు ఈ శుభవార్త తెలియజేస్తాడు. రాజకుమారులు అందరి సమక్షమున తను విద్యప్రదర్శించుటకు యేర్పట్లకు అనుజ్ఞఅడుగతాడు. ఉపయుక్త సమయమునకు క్రీడారంగము తయారైంది. రాజకుమారులు, అందరిముందూ తమ తమ విద్యాకౌశల్యము ప్రకటించి శేబాష్ అని పించుకుంటూరు. ఆ పరీక్షయందు అర్జునుని నేర్పు అందరి కన్నా యెక్కువ అని స్పష్టమైంది.

ద్రోణుని చిన్ననాటి స్నేహితుడు పాంచాలరాజు పెద్దవాడైన తరువాత బీద బ్రాహ్మణుడని, ద్రోణుని ఆదరించకపోవటయేగాక, అవమానిస్తాడు. ద్రోణుడు ఆ అవమానాన్ని మరచిపోలేకపోతాడు. ఇక శిష్యుల విద్యాభ్యాసము పూర్తిఅయ్యింది. ఆచార్యుడు వారిని పిలిచి గురుదక్షిణ అడుగతాడు.

శ్లో॥ పాంచాలరాజం దృపదం గృహీత్యా రణమార్ధణి।
పర్యానయత భద్రం వ: సాస్యాత్ పరమదక్షిణా ॥ ఆది 138/3

యుద్ధము చేసి పాంచాలరాజు, ద్రుపదుని బంధించి తెండు. అదే శ్రేష్టగురు దక్షిణ మీకు శుభము కలుగుగాక

ఆచార్యుని ముందుంచుకొని శిష్యులు పాంచాలదేశంపై దండయాత్రకు, వెళతారు. అక్కడు ఆచార్యుడు యేమియు చేయనక్కరలేక పోతుంది. మహాధనుర్ధరుడైన అర్జునుని వీరత్వము వలన ద్రుపదుడు ఖైదీ అవుతాడు. ఆచార్యుని వద్దకు అతనిని తీసుకొని రాగా, ద్రోణుడు అతనిని కఠినముగా మందలించి, దరిద్రుడైన వాడు, రాజైన, నీస్నేహితుడుకాజాలడు కావున సగము రాజ్యాన్ని నేను తీసుకొని సగము నీకు తిరిగి ఇస్తున్నాను. అని గంగానది దక్షిణ భాగమునకు ద్రుపదునకు ఇచ్చి ఉత్తర భాగమును తన అధీనమున “అహిచ్ఛత్రపురము” రాజధానిగా ఉంచుతాడు. ఆచార్యుడు, ద్రుపదునికి తగిన విధముగా మందలించుటకే నామ మాత్రముగా రాజ్యాధికారము తీసుకున్నాడు. యెన్నడూ రాజ్యశాసనము చేయలేదు. ద్రుపదుడే రాజ్యము చేసేవాడు.

పాండవుల శౌర్యవీర్యములకు అసూయచెంది ధృతరాష్ట్రుడు పాండవులను

హత్యచేయటకు దురాలోచన చేసి వారణావతమున లక్క ఇంటికి పంపుతాడు. కాని అతని కార్యము వ్యర్థమైంది. తల్లితో యెన్నో కష్టములు పడిన పాండవులు తుదకు పాంచాల దేశము చేరుతారు. బ్రాహ్మణవేషమున ద్రౌపతి స్వయంవరానికి వెళ్తారు. వచ్చినరాజులందరూ ఒక్కొక్కరే లక్ష్యమును ఛేధించుటకు ప్రయత్నించి విఫలులు కాగా బ్రాహ్మణ బృందమునుండి లేచి

శ్లో॥ ప్రణర్వ్య శిరసా దెవమీరానం వరదం ప్రభూం।
కృష్ణంచ మనసా కృత్యాజగృహె చార్జునోధమా: ఆధి 188/18

వరములను ఇచ్చే భగవానుడు మహాదేవునకు నమస్కరించి, మనస్సు లోనే కృష్ణుని ధ్యానించి అర్జునుడు ధనస్సునుగ్రహిస్తాడు.

నిమేషమాత్రమున ధనస్సును సంధించి ఐదు బాణములతో లక్ష్యను ఛేధించి నేల పడవేస్తాడు. దేవతలు అర్జునుని శిరస్సుపై పూలవాన కురిపిస్తారు. కృష్ణ మహాధనుర్ధరుని మెడలో స్వయంవర మాల వేస్తుంది.

ద్రౌపది బ్రాహ్మణుని మెడలో పూలమాల వైచుట. అచ్చటి రాజులు సహించలేక ద్రుపదునిపై ఆక్రమణ చేస్తారు. భీమార్జునుల పరాక్రమమునకు తాళ లేక వెనుతిరుగుతారు. పాండవులు ద్రౌపదితో ఆశ్రయము తీసుకున్న కుంభకారుని ఇంటికి వచ్చి ఉత్కృష్టమైన బిక్షను తెచ్చేమని తల్లితో అనగా, కుంతి గృహమధ్యము నుండి చూడకుండా అందరూ సమానముగా పంచుకోండి అనిన తరువాత ద్రౌపదిని చూసి తాను అన్న మాటలకు సిగ్గుపడుతుంది. పాండవులు కూడా తడబాటు పడతారు. ఈ వార్త విని ద్రపదుడు కళవరపడగా వ్యాసమహర్షి వారందరి సందేహము తీర్చిన పిమ్మట ఐదుగురు అన్నదమ్ములు వరుసక్రమముగా ద్రౌపదిని వివాహము చేసుకుంటారు. ద్రుపదుడు పాండవులను తన వద్దనే ఆదరముగా ఉంచుకుంటాడు.

తమ కుతంత్రము విఫలమగుటయే కాక ద్రుపదునితో వివాహసంబంధము యేర్పరుచుకొని పాండవులశక్తి అభివృద్ధి చెందుట నెరిగి ధృతరాష్ట్రుడు భీష్మ, విదురల ఆదేశానుసారము పాండవులను కుంతిని, ద్రౌపదితో హస్తినానగరమునకు విదురుని పంపి రప్పిస్తాడు. పాండవులకు ఆర్థరాజ్యము మిచ్చి ఖాండవప్రస్థమున నివసింప అనుజ్ఞ ఇస్తాడు. పాండవులు అచ్చట మనోహరమైన పట్టణము నిర్మించుకుంటారు. దానిపేరు ఇంద్రప్రస్థము.

రాజ్యమును పొంది పాండవులు సుఖముగా కాలము గడుపసాగిరి. ద్రౌపదికి

అర్జునుని వలన శ్రుతిక్రీతి అనే కుమారుడు కలుగుతాడు. మహాభారతయద్ధానంతరము అతడు అశ్వత్థామ వలన చంపబడతాడు.

నారదమహర్షి ఉపదేశానుసారము పాండవులు తమలో తాము, ద్రౌపది ఒకరి భార్యగా నున్నపుడు మరియొకరు ఆమె శయనగృహమును ప్రవేశింపకూడదని, నియమము తప్పినవారు పన్నెండుసంవత్సరములు, బ్రహ్మచర్యమువలంభించి అరణ్య వాసము చేయవలెననియు నియమము యేర్పరుచుకుంటారు. ఒకనాడు ఒక బ్రాహ్మణుని గోవులను చోరులు దొంగలించుకొని పోగా అతడు పాండవుల శరణువేడుతాడు. అర్జునుడు అతనికి అభయమిచ్చి త్వరితముగా అస్త్రాగారము ప్రవేశించి ధనుర్బాణములు గ్రహించి రథమునెక్కి, త్వరితగతిన ప్రయాణముచేసి దొంగలను శిక్షించి గోవులను బ్రాహ్మణునకు తిరగి ఇస్తాడు.

అర్జునుడు ఆయుధములు గ్రహించు సమయమున అస్త్రాగారమున యుధిష్ఠిరుడు ద్రౌపదితో యుండెను. అదితెలిసినప్పటికి బ్రాహ్మణుని ధనము లక్షించుటకు ప్రవేశింపవలసి వచ్చింది.

అర్జునుడు నగరమున ప్రవేశించిన వెంటనే గురువులను నమస్కరించి ఆరణ్యయాత్రనిమిత్తము ధర్మరాజు అనుమతి కోరుతాడు. గురుజనుల వద్దకు చేరి తప్పుకాదని ధర్మరాజు అర్జునుని విరమింప చేయుటకు ప్రయత్నించగా అతడు.

శ్లో॥ నవ్యాజ్యేనచరేర్ధర్మమితి యెభవత: శృతమ్।
న సత్య ద్విచలిష్యామి సత్యేనాయుధ మాలభే ॥ ఆది 213/34

కపటముతో కూడిన ధర్మము ఆచరింపరాదు. అన్నది మీవద్దనే తెలుసుకొంటిని . నేను సత్యమును తప్పనని ఆయుధమును గ్రహించి శపధము చేయుచున్నను అని అంటాడు.

అర్జునుని యెవ్వరూ సత్యవాక్య పరిపాలన నుండి మరలించలేక పోతారు. అతడు అరణ్యవాసమునకు బయలుదేరుతాడు. అతడు యెన్నో అడవులను దాటి తుదకు గంగాద్వారము (హరిద్వారము) చేరుతాడు. ఒకనాడు అతడు గంగానదిలో స్నానము చేసి బయటకు వచ్చుసమయమున "కౌరవ్యుడను" నారుని కుమార్తె "ఉలూషి" అర్జునుని రూపమును చూచి మోహించి, అతనిని పతిగా పొందటకు అతనిని పాతాళలోకమునకు తీసుకొని పోయి తన మనోవాంఛ తెలియజేస్తుంది. ముందుగా తన బ్రహ్మచర్యవిషయము స్మరణకు వచ్చినను, ధర్మచ్యుతుడు కాదని తెలిసిన పిమ్మట ఆమెతో ఆ రాత్రి అచ్చట

గడుపుతాడు. మరునాడు అమెతో గంగా ద్వారము వద్దకు మరలినపిమ్మట, ఉలూపి, అర్జునునకు నీటిలో అజేయడవు కమ్మని వరమిచ్చి ప్రిత్రాలయమునకు మరలుతుంది. గర్భవతియైన ఆమెకు "ఇరావానుడను" కుమారుడు కలుగుతాడు.

ఉలూపి పూర్వము వివాహిత. ఆమెభర్తను సుపర్ణుడు (గరత్మంతుడు) అపహరించెను. కావున ఇరావానుడు క్షేత్రజపుత్రుడు.

అనంతరము అర్జునుడు బహుదేశములు దాటి మణిపురము చేరుతాడు. ఆ దేశమునకు రాజైన చిత్ర వాసనుని కలుసుకొనుటకు వెడలి అతని కుమార్తె చిత్రాంగదను చూచి ఆమె రూపమునకు ముగ్ధుడై, తనపరిచయము తెలిపి, ఆమె పాణిగ్రహణము చేయ గోరగా, రాజు, చిత్రాంగద తన యేకైక సంతానమని, భవిష్యత్తులో ఆమెకుమారుడె తమ పారలౌకిక కృత్యములు కావించి తన రాజ్యమునకు రాజగుననియు, అందుకు అర్జునుని అభ్యంతరములేక పోయిన చిత్రాంగదను వివాహము చేసుకొనుమనియు అంటాడు. రాజువచనములను అర్జునుడు అంగీకరిస్తాడు. చిత్రాంగను వివాహముచేసుకొని అర్జునుడు మణిపురమున మూడు సంవత్సరములు గడుపుతాడు. చిత్రాంగదకు ఒక కుమారుడు కలగెను. అతని పేరు "బభ్రువాహనుడు."

అనేక తీర్థములను దర్శించిన పిమ్మట నారీతీర్థమును చేరి అర్జునుడు బ్రాహ్మణుని, శాపమున జలజంతు రూపమున ఉన్న ఐదుగురు దేవకన్యలను (వర్గ, సౌరభెలు మొ॥) శాపముక్తులను కావించి, మరల మణిపురమునకు వచ్చి భార్యను కుమారుని చూచి, మరల యుధిష్టిరుని రాజసూయ యాగసమయమున కలుసుకొందుమని, మరల తీర్థయాత్రలకు బయలుదేరెను. పశ్చిమసముద్రతీరమున అనేక తీర్థములను దర్శించి, ప్రభాసతీర్థమును చేరిన సమయమున, ఈ వార్తను తెలుసుకొని , కృష్ణుడు అతనిని కలుసుకుంటాడు. వారిరువులు దైవతక పర్వతమున ఒకదినము విశ్రమించి మరునాడు ద్వారకు వస్తారు అక్కడ అర్జుననకు కొంతకాలము అతిథిగా ఉంటాడు. వృష్టి కులజుల ఉత్సవమున కృష్ణునితో పాల్గోన్న అర్జునుడు అపురూపసౌందర్యముతో చెలికత్తెలతో విహరించుచున్న కృష్ణుని చెల్లెలు సుభద్రను చూచి మోహిస్తాడు. కృష్ణుడు ముందు హాస్యము చేసినా, తరువాత బలపూర్వకముగా అపహరించుటయే తగిన కార్యమని తెలియ చేస్తాడు. శీఘ్రగామియైన అనుచరుని పంపగా ధర్మరాజు కూడా ఆనందముగా అంగీకారము తెలుపుతాడు. అర్జునుడు సంగతి కృష్ణునికి తెల్పి, సుభద్రను రథమున నిడుకొని ఇంద్రప్రస్థాభి ముఖుడౌతాడు. అర్జునుని ఈ పని తమకు అవమానముగా తలించి, యాదవులు, ముఖ్యముగా బలరాముడు, అర్జునుని శిక్షింప తలంపగా, కృష్ణుడు యుక్తిపూర్ణవచనములతో వారిని ఆపుతాడు.

కృష్ణుని మాటలకు తృప్తి చెందినవారై యాదవులు సుభద్రార్జునులను సగౌరవముగా ద్వారకకు తెచ్చి, వైభవముగా వారి వివాహము కావిస్తారు. అర్జునుడు అచ్చట సంవత్సరకాలము సుఖముగా కాలము గడిపి, అనంతరము పుష్కరతీర్థమున కొంతకాలము గడిపి, పన్నెండు సంవత్సరములు పూర్తికాగా ఇంద్రప్రస్థమునకు మరలుతాడు. సుభద్రకు "అభిమన్యుడు" అనే కుమారుడు జన్మిస్తాడు.

ఉలూపి కోరిక తీర్చుటలో ధర్మత: అర్జునుని బ్రహ్మచర్యము నష్టము కాలేదు. కాని చిత్రాంగదను, సుభద్రను కామార్తుడై వివాహము చేసుకొన్నాడు. శాస్త్రనుసారము ఇచ్చట అర్జునుని వ్రత భంగమైనది. అరణ్యవాసము చెయ్యనేలేదు. అత్తమామలవద్ద నాలుగు సంవత్సరములు సుఖముగా జివించేడు ఈ విషయంలో కూడా అతని ప్రతిజ్ఞాభంగము అయ్యింది. ఇది అతని చరిత్రలో దుర్బలత్యము కాకా మరేమిటి?

అర్జునుడు ఇంద్రప్రస్థమునకు మరలిన పిమ్మట, ఒకనాడు కృష్ణార్జునులు, ధర్మరాజు అనుజ్ఞ తీసుకొని యమునా నదిలో జలక్రీడలకు వెళ్తారు. ద్రౌపది, సుభద్ర మొదలైన అంత:పురకాంతలుకూడా వారితో వెళ్తారు. జలకేళి కావించి అర్జునుడు, కృష్ణుడు, యమునాతీరమున విశ్రమించియున్న సమయమున 'అగ్ని' బ్రాహ్మణవేషమున వారిని సమీపించి, నేను అతిభోజినైన బ్రాహ్మణుడను మీరు నాకు భోజనమిడి తృప్తి కలిగించుడు ఇదె నాకు భిక్ష అనగా, కృష్ణార్జునులు అతని మాటకు అంగీకరింపగా, అగ్ని తన నిజరూపమునుచూపి, ఖాండవ వనమున తక్షకుడు సపరివారంగా ఉంటున్నాడు. అతడు దేవరాజు ఇంద్రునిస్నేహితుడు. అందువలన నేను ఈ వనమును దగ్ధము చేయ సంకల్పించినపుడల్లా ఇంద్రుడు వర్షముకురిపించి ఆపుతున్నాడు. మీరద్దరూ మహాధనుర్ధరులు. మీ సహాయమతో ఈ వనము బక్షించుటయే నా కోరిక అని అంటాడు.

శ్వేతకి అను రాజు పన్నెండు సంవత్సరములు చేసిన యజ్ఞములో అగ్ని అపరిమితమైన ఘృతము భక్షించుటచే మందాగ్నితో బాధపడుచూ, తేజోహీనుడై బ్రహ్మను చేరగా అతడు, ఖాండవ వనమందలి పశుపక్షులమేధో మాంసములు బక్షించిన అతని రోగము, తగ్గునని తెలిపెను. అగ్ని యేడుసార్లు ప్రయత్నము చేసి విఫలడయ్యేడు. విచారముతో అతడు మరల బ్రహ్మను ప్రార్థింపగా, చతుర్ముఖుడు నరనారాయణులను మహర్షులు కృష్ణార్జునులగా జన్మించిరనియు వారి సహాయమున కృతకృత్యుడ వయ్యెదవనియు తెలిపెను.

అగ్ని కోరగా వరుణ దేవుడు అర్జుననకు గాండీవము అనువిల్లు, రధము ,అక్షయ తుణీరములను, కృష్ణునకు సుదర్శన మనెడి చక్రమును, కేమోదకి అను గదను ఇచ్చెను.

అర్జునుని రథమునకు వాయువేగమున పరుగెత్తు తెల్లని గుఱ్ఱములు నాల్గు పూన్చ బడియుండెను.

అగ్నివలన అస్త్రములను పొందటచే కృష్ణార్జునుల తేజస్సు అభివృద్ధి గాంచెను. కృష్ణార్జునుల సహాయమున అగ్ని ఖాండవవనమును దహించసాగెను. ఇంద్రుని వారి వర్షమువ్యర్థమయ్యెను. ప్రాణుల ఆరారావములతోను, ఆగిన హుంకారముతోను ఆ వనము ప్రకంపించెను. ఖాండవ దహనమునకు ముందే తక్షకుడు కరుక్షేత్రమునకు వెడలుటచే అతని ప్రాణములు రక్షింపబడ్డాయి. మరికొందరు కృష్ణార్జుల శరణువేడి ప్రాణములతో బయటపడ్డారు. ఆఖరుకు ఇంద్రుడు కూడా అర్జునుని వీరత్వమునకు సంతుష్టిచెందుతాడు. ఇట్లు ఆరురోజులు అగ్ని ఖాండవ వనమును దహించి శాంతిస్తాడు.

దానవ శిల్పి యముని, అర్జునుడు రక్షిస్తాడు. కృతజ్ఞతతో యముడు అర్జునుని హితము చెయుదుననగా అతడు కృష్ణుని వద్దకు పంపెను. కృష్ణుడు, చక్కని సభాగృహము నిర్మించి ఇచ్చి ధర్మరాజునకు ఆనందము చేకూర్చుమని ఆజ్ఞాపిస్తాడు. యముడు కైలాసపర్వతము నుండి ఉపకరణములను తెచ్చి, సభను నిర్మించుటయేకాక అర్జుననకు దేవదత్తమనెడి శంఖమును కూడా ఇస్తాడు.

రాజసూయయాగము చేయదలంచి, కృష్ణుని అభిమతముకోరగా, జరాసంధుని ముందుగా వధింపనిదే లాభము లేదని అంటాడు. భీముడు, అర్జునుడు కూడా జరాసంధవధకు ధర్మరాజును ప్రోత్సహిస్తారు. కృష్ణుడు, అర్జునుడు, భీముడు గిరివ్రజపురమునకు వెడలి జరాసంధుని యుద్ధమునకు ఆహ్వానిస్తారు. భీముని బాహుబలమున జరాసంధుడు మరణిస్తాడు. అతని కారాగారమున బంధింపబడియున్న 86 మంది రాజులు ముక్తి పొందుతారు. కృష్ణుడు, భీముడు, అర్జునుల భుజబలముపై ఆధారపడే ధర్మరాజు రాజ్యశాసనము చేసేవాడు. ధర్మరాజు.

శ్లో॥ భీమార్జు నా వు భౌ నేత్రో మనో మన్యేజనార్ధనమ్।
మనచక్షుర్విహీనస్య కదృశం జీవితం భవేత్ ॥ సభా 16/2

భీముడు, అర్జునుడు, వీరిరువురు నా కన్నులు. జనార్ధనుడు నా మనస్సు, మనస్సు, కన్నులు లేకుండా జీవితము యెట్లుండును? అని అంటాడు.

రాజసూయ యజ్ఞమునకు పూర్వము, యుధిష్టరుని ఆదేశానుసారము భీమాది పాండవులు దిగ్విజమయాత్ర చేస్తారు. అర్జునుడు ఉత్తరదిశగా పయనించి, ప్రాగ్జ్యోతిషపురము కాశ్మీరము, త్రిగర్తము, కోకనదము హాటకము మొదలైన దేశములు జయించి అమిత

ధనరాసులను సంగ్రహించి సమస్తము అన్నకు సమర్పిస్తాడు.

యుధిష్టిరుని రాజసూయయాగము పూర్తి అయ్యింది. ఈర్ష్యాతురుడైన ధృతరాష్ట్రుడు, యుధిష్టిరుని ద్యూతక్రీడకు ఆహ్వానిస్తాడు.. తమ్ములను అడగకుండానే ధర్మరాజు ఆహ్వాన్నాన్ని అంగీకరిస్తాడు. భాతృభక్తులైన తమ్ములు అతని వెంట వెళ్తారు. కపటజూదమున అతడు పందెము కాసి సర్వస్వము ఓడిపోతాడు. ఒక్కొక్కరినే తమ్ములను తనను ఆఖరుకు ద్రౌపదిని కూడా పణముగా ఒడ్డి ఓడిపోతాడు ధర్మరాజు ద్రౌపదికి దుర్యోధనాదులు కావించిన అవమానమును సహించలేక భీముడు అన్నచేతులు నరకుటకు సిద్ధపడగా అతనిని వారిస్తు అర్జునుడు.

శ్లో॥ భ్రాతరం ధార్మికం జ్యేష్టం కోహతి వర్తితు మర్కతి ॥ సభా 68/8

ధార్మికుడు, భీష్ముడు అయిన అన్నను అతిక్రమించి, అవమానించుట ఉచితమా? అని అంటాడు.

అర్జునుడు తన క్షోభను మనస్సులోనే అణచి ఉంచుతాడు. అన్నపై యెట్టి ధోషారోపణచేయడు. భయముతో ధృతరాష్ట్రుడు ద్రౌపదికి వరము లిచ్చి దాసత్యమునుండి తప్పించి, పోగొట్టుకున్న రాజ్యమిచ్చి ఇంద్రప్రస్థమునకు మరలుడని అంటాడు.

కర్ణుడు అశ్రవ్య భాషతో పాండవులను వెక్కిరింపగా, అర్జునుడు హీనులతో మాటలాడరాదు. ప్రతీకారము తీర్చుకొనగలిగినను, మంచివారు శత్రుత్వపు తలపులు రానివ్వరు. మొదట వారి మంచి కార్యములనే యెంచుతారు. అని అతడు అర్జునుని ఈ మాటలలో యెట్టి ధు:ఖము వ్యక్తముకాదు. అతడు గంభీరమైన వ్యక్తిత్వము కలవాడు. రెండవ మారు ద్యూతక్రీడలో ఓడి పాండవులు అజినోత్తరీయములు ధరించి అడవులకు వెడలు సమయమున దుర్యోధనుడు, దు:శ్శాసనుడు, కర్ణుడు యెన్నో సూదిపోటుల మాటలంటారు. పాండవులకు క్లేశను కలిగిస్తారు. భీముడు అవమానమును సహించలేక ఘోరమైన ప్రతిజ్ఞ చేస్తాడు. అర్జునుడు భీముని ఆపుతూ–

శ్లో॥ నైనం వాచ న్యనసెతం భీమ విజ్ఞాయతెసతాకు।
ఇత చతుర్ధసె వర్షె ద్రష్టాదోయత్ భవిష్యతి ॥ సభా 77/30–

విజ్ఞులు వాక్యములుద్వారా తమను వ్యక్తపరచుకొనరు. నేటికి పదున్నాల్గవ సంవత్సరము జరిగినది. ప్రేక్షకులే చూస్తారు. అని అంటాడు.

భీముని శాంతింపజేయుటకు ప్రయత్నించినా, అర్జునుడు దీని తరువాత

కర్ణుని వధిస్తాని ప్రతిజ్ఞచేస్తాడు. ఆ సమయము అతడు కూడా ఆవేశాన్ని ఆపుకోలేకపోతాడు వనములకు వెడలు సమయమున అర్జునుడు, రెండు చేతులను ఇసుకను చల్లుతూ వెళతాడు. శత్రువులపై యుద్ధమున బాణవర్షము కురిపించటయే దాని ఉద్దేశ్యము.

పాండవులు వనవాసముచేయసాగేరు. ధర్మరాజు వ్యాసమహర్షి తెలిపిన ప్రతిస్మృతి విద్యను అర్జునునకు నేర్పి, వత్సా భవిష్యత్తులో కౌరవులకు మనకు యుద్ధము సంభవించిననూ ఆశలన్నియూ నీ మీదనే యుండును. ఋషి ఇచ్చిన ఈ విద్య వలన నీవు దేవతలను ఆశీర్వదము పొంది, వారి దయతో దివ్యాస్త్రములను పొందగలవు. నీవు నేడే ఇంద్రలోకమునకు బయలు దేరుము. అని అంటాడు. ద్రౌపది కూడా అర్జునుని ఈ ప్రయాణాన్ని సమర్ధించి ఉత్సాహపరుస్తుంది. అర్జునుడు అందరివద్దా శలువు తీసుకొని బయలు దేరుతాడు. ఒక దినములోనే హిమాలయములను చేరి అచ్చట నుండి ఇంద్రలోకమును చేరి ఇంద్రునికి నమస్కరిస్తాడు. స్వర్గసుఖములను తిరస్కరించి, అతని వద్ద దివ్య అస్త్రములను కోరుతాడు. అర్జునుడు యోగము అవలంబించి మహాదేవుని ధ్యానించుట మొదలు పెడతాడు.

అతని కఠోరమైన తపస్సును శంకరుడు మెచ్చుకుంటాడు. అతడు అర్జునుని పరీక్షించుటకు కిరాత వేషమున స్త్రీజనముతో అర్జునుని వద్దకు వస్తాడు. అదే సమయమున అర్జునుని వధించుటకు 'మూక' నామకుడైన రాక్షసుడు వరాహరూపమున వస్తాడు. కిరాతుడు, ఆర్జునుడు ఒకేసారి వరాహముపై బాణములు వేస్తారు. మరణించిన వరహాముకొరకై వారిరివురు ముందుగా వాగ్యుద్ధము తరువాత ధనుర్యుర్ధము ఆరంభిస్తారు. అర్జునుడు శతధాప్రయత్నము చేసియు కిరాతుని జయింపలేక, మృణ్మయ లింగమునకు పూజచేసి, తాను, పూజలో సమర్పించిన మాల, కిరాతుని మెడలో చూచి, కిరాతుడే శివునిగా గుర్తించి, పాదములపై పడతాడు. మహా దేవుడు ప్రీతుడై నిజరూపము చూపి, అర్జుననికి అతని పూర్వజన్మవృత్తాంతము తెల్పి అర్జునుడు కోరగా, పాశుపతాస్త్రము ప్రయోగోపసంహార యుక్తముగా ఇచ్చి అంతర్హితుడవుతాడు.

అనంతరము అర్జునుడు ఇంద్రుడు పంపిన దివ్య రథము నధిరోహించి దేవలోకమునకు వెళ్తాడు. ఇంద్రుడు అత్యంత ఆదరణతో అర్జుననకు దివ్య అస్త్రములను ప్రదానము చేస్తాడు. ఇంద్రుని ఆదేశానుసారం అతని స్నేహితుడు చిత్రరథుడు అర్జునునకు గీత, నృత్య, వాయిద్యాది గాంధర్వ విద్యలు నేర్పుతాడు. ఘృతాచి, మేనక, ఊర్వశి మొదలైన అప్సరసలు ఇంద్ర సభలో నృత్యము చేయుచున్న సమయమున అర్జునుడు, ఊర్వసిని తదేకముగా చూచుటచే ఆమె యందు మనస్సు కలిగినదని భావించి ఇంద్రుడు, చిత్రరథునిచే

కబురు పంపి ఊర్వసిని, అర్జునుని బసకు పంపుతాడు. ఊర్వసి వలన ఆమెరాకకు, కారణము తెలుసుకొని అర్జునుడు, చెవులు మూసుకొని, తల్లీ, నీవు నాకు కుంతి, శచీదేవి వంటి దానవు. నీవు పరమశిష్టజననివి. అందుకనే నిన్ను తదేకముగా చూచితిని. అని అనగా తనకోరిక తీరకపోగా, అతని మాటలను అవమానజనితముగా భావించి, ఊర్వశి, అత్యంత కోపముతో

శ్లో॥ తన సిత్రా భ్యను జ్ఞాత: స్వయంచ గృహమగతమ్
య స్యన్మాం నాభి నం వి ధా: కామబాణ వశం గతామ్॥
తస్మాత్వం నర్తన: పార్థస్త్రీ మధ్యే మాన ర్జిత:
అపుమార్నితి విఖ్యాత: షండవత్ విచరిష్యసి॥ వన 46/49,50

పార్థా! నీ తండ్రి పంపగా నేను వచ్చితిని. మనసు పడిననన్ను తిరిస్కరించితివి కనుక సిగ్గు, యెగ్గులు, వదలి ఆడవారి మధ్య నాట్యమాడుతూ నపుంసకునిగా జీవించుము అని ఊర్వసి శపిస్తుంది.

ఈ వార్త చిత్రసేనునివలన తెలుసుకొని ఇంద్రుడు అర్జునితో మనోధైర్యమును మెచ్చుకొని, అజ్ఞాతవాసకాలమున నీకు ఈ రూపమే వరముగా అగును అని ధైర్యము చెప్తాడు.

ఇంద్రుడు లోమసాది మహర్షుల వద్ద అర్జునుని పూర్వజన్మము, అప్పటి తపస్సు తెలియజేసి, అర్జుననిగా పుట్టుటకు కారణము కూడా చెప్తాడు.

శ్లో॥ నరనారాయణౌ యెతౌ పురాణ ఋషిసత్తమ్
తావిమానను జానీహి హృషీకెశధనుంజమ్॥

..............................................................................

భూమి ర్భారావతరణం మహావీర్యా కరిష్యత: ॥ వన 47/10-14

భూమియొక్క భారము తగ్గించుటకై బదరికాశ్రమమున తీవ్రమైన తపస్సు చేయు నరుడను ఋషి అర్జుననిగాను, నారాయణుడను ఋషి కృష్ణునిగాను జన్మించిరి.

దివ్యఅస్త్రములు పొందటకై అర్జునుడు దేవలోకము చనిన వార్త తెలుసుకొని ధృతరాష్ట్రుడు తన కుమారులు యేమిటై పోతారో అని బెంగ, భయమలతో రోధిస్తాడు.

అర్జునుని నియోగమున విచారముతో ఉన్న ధర్మరాజు భీముడు, సహదేవుడు, ద్రౌపదులను తియ్యని మాటలతో నారదుడు, లోమసుడు, ధౌమ్యుడు, మొదలైనవారు

ఓదారుస్తారు. ఈ మునులతో పాండవులు తీర్థయాత్రలు చేయుటకై బయలు దేరుతారు. ఐదు సంవత్సరములు అర్జునుని చూడకుండా ఉండి, ఉద్విగ్న మనస్కుడై ఉన్న సమయమున అతనిని తలచుకొని ధర్మరాజు ఇలాగంటాడు.

శ్లో॥ యశ్య బాహు బలె తుల్యం ప్రమానేచ పురందర:
జనే నా యర్సుచె సోమ: క్రోధే మృత్య: సనాతన: ఇత్యాదివన 141/21, 22

బాహుబలమున ఇంద్రునితో సమానమైన వాడు, వాయువువలె వేగము కలవాడు, మృత్యువు ను పోలు కోపము కలవాడు. చంద్రునివంటి మోము కలవాడు యైన నరవ్యాఘ్రమువంటి అర్జునుని చూచుటకు గంధమాదన పర్వతమును చేరుదము.

కొలది దినముల తరువాత అగ్నేయ, వారుణ, సౌమ్య వాయువ్య, వైష్ణవ, ఐంద్ర, పాశుపతాది అస్త్రములను పొందిన అర్జునుడు మధ్యలోకమునకు వచ్చి అన్నదమ్ములను, ద్రౌపదిని కలుసుకొని జరిగిన దంతయు తెలియచేస్తాడు. అతడు స్వర్గము నుండి వచ్చు సమయమున నివాత, కవచులు, కాలకుంజాదులు మొదలైన రాక్షససమూహమును తన భజబలముతో నాశనము చేస్తాడు.

పాండవుల పన్నెండు సంవత్సరములు అరణ్య వాసకాలం పూర్తిఅయ్యింది అజ్ఞతావాసకాలం సంవత్సరం విరాటనృపతి వద్దగడుపటకని నిశ్చయమయ్యింది. తన మారురూపము ధర్మరాజుతో తెలియచేస్తు అర్జునుడు–

శ్లో॥ ప్రతిజ్ఞా షంటకో హస్మీతి తరష్యామి మహీపతే

.......................................................................

నేణీకృత శిరా రాజాన్నా న్నూ చైనబృహన్నలా ॥ ఇత్యది వి2/25–27

రాజా! బృహన్నల యను పేర నపుంసకుని (ఘుటికి) ఉండును. కాయలుకాసియున్న నా హస్తములు కనిపించకుండా, పలుచటి వలువకప్పుకొని, చేతులకు గాజులు, చెవులకు కుండలములు, అంత: పురకాంతలకు చిత్రమైన వార్తల తెలిపి వారికి ఆనందము చేకూర్తును. నృత్య, గీతాదులు నేర్పింతును. విరాటరాజు ప్రశ్నంచిన మునుపు ద్రౌపదికి పరిచారికగా ఉండేదానినని చెప్పెదను, అని అంటాడు. అర్జునుని సంకేతిక నామము విజయుడు.

ధర్మరాజు, భీముడు, సహదేవుడు, ద్రౌపది విరాటనగరమును ప్రవేశించిన తరువాత, నపుంసకుని వేషమున అర్జునుడు విరాటరజు వద్దకు వెల్తాడు., అతని తేజస్సును

చూచి విరాటుడు అతడు మారువేషమున ఉన్న మహారాజు అని అనుకుంటాడు. అందులకే అతనిని పరీక్షించి, పేడివానిగా నిర్ధారణచేసుకొన్న తరువాతనే అంత:పుర కాంతులకు నృత్య వాద్యములను నేర్ప నియోగిస్తాడు. కొద్ది కాలములోనే బృహన్నలగా అందరి మనస్సు చూరగొంటాడు. అంత:పురమున పరిచారికగా తనకు దొరికిన పాతబట్టలు అన్న దమ్ములకు, భార్యకు ఇస్తాడు.

అజ్ఞాతవాసకాలము పూర్తికానున్నది. త్రిగర్త దేశపు రాజు సుశర్మ విరాటరాజుగోవులను అపహరింప బూనగా, విరాటడు ససైన్యముగా అతనిని యెదుర్కుంటాడు. విరాటడు లేని సమయమున దుర్యోధనాది కౌరవులు ఉత్తర దిశనున్న గోవులను తరలించుకొని పోసాగేరు. ఈ వార్త తెలుసుకొని విరాటుని కుమారుడు ఉత్తరుడు (భూమింజయుడు) యుద్ధమునకు సిద్ధ పడతాడు. ఉత్తరుడు యెన్నో బీరాలు పలికి, సారధిలేడని విచారం ప్రకటిస్తాడు. ఉత్తరుని పెద్దమాటకు కుతూహలము కలిగి బృహన్నలగా నున్న అర్జునుడు, సైరంధ్రిని రహస్యముగా పిలిచి, తాను ఇంతకుక్రితము అర్జునునికి రథసారధిగా ఉండెడి వాడనని ఉత్తరునికి తెలియజేయమంటాడు. ఈ సంగతి తెలుసుకొని ఉత్తరుడు చెల్లెలితో చెప్పి బృహన్నలను సారథ్యము చేయమని అడుగుతాడు. బృహన్నల తన అజ్ఞానమును ప్రదర్శించి అందరినీ నవ్వించి తుదకు, తప్పదన్నట్లుగా ఉత్తరుని రథసారధ్యం అంగీకరిస్తాడు.

బృహన్నలను సారధిగా పొంది సాడంబరముగా యుద్ధమునకు బయలుదేరుతాడు ఉత్తరుడు. దూరమునుంచే భీష్మ, ద్రోణాది వీరులను చూచి, భయముతో పారిపోవుచున్న ఉత్తరుని ఆపి, అర్జునుడు, తాను యుద్ధము చేస్తానని, నీవు రథము నడుపుమని ఉత్తరునితో అనగా, భయపడుతూనే అంగీరిస్తాడు ఉత్తరుడు. ఉత్తరుడు బృహన్నలచెప్పిన ప్రకారము స్మశానము వద్దకు రథము తీసుకొనిపోయి, శమీవృక్షమునుండి పాండవుల అస్త్రములను దింపుతాడు. గాండీవమును చూచి వెరుగు పడిన ఉత్తరునితో, ఆర్జునుడు, తన పరిచయము తెలియజేస్తాడు. బృహన్నల, కౌరవ వీరులనందరిని చీకాకు పరచి తుదకు సన్మోహనాస్త్రముతో భీష్ముని తప్ప మిగిలిన వారిని సంజ్ఞాహీనులను కావించగా, ఉత్తరుడు వారి, ఉత్తరీయములను, తీసుకొని వస్తాడు. వాటిని ఉత్తర తన బొమ్మలకు వస్త్రములుగా ఉపయోగిస్తుంది.

యుద్ధము ఆరంభమగుసమయమున అర్జునుడు, ద్రోణచార్యుని పాదముల వద్దను, చెవులప్రక్క నుంచి తన బాణములు వదులుతాడు. అవి నమస్కార, కుశల బాణములుగా గ్రహించి ప్రత్యర్థిగా నిలచినది అర్జునుడని పోల్చుకుంటాడు.

గాండీవ టంకారము, వీరత్వము, కపిధ్యజములతో బృహన్నలను అందరూ పోల్చుకుంటారు. కౌరవమహారథులందరూ ఒక్కొక్కరె బృహన్నల వద్ద ఓడి పారిపోతారు. మూర్ఛనుండి తేరుకొన్న దుర్యోధనుని ధంబములు విని భీష్ముడు, ఇంతసేపు నీ వీరత్వము యెమయ్యింది? పార్ధుడు అధర్మపరాయణుడు కనుకనే మనం ప్రాణాలతో బయటపడ్డాం అని అంటాడు. అజ్ఞాతవాసకాలము ఇంకా రెండురోజులున్నదనియు, రాజుతో తన నామము తెలియజేయ వద్దని ఉత్తరునితో బృహన్నల అంటాడు.

కుమారుని సాఫల్యమునకు విరాటుడు ఉత్సవము గావించి ఆనందముతో పదే పదే అతనిని ధర్మరాజు బృహన్నల గొప్ప వాడని అనగా విరాటరాజు కోపముతో చేతిలోనున్న పాచికలను యుధిష్టిరుని మొహముపై విసరగా, గాయమై రక్తము స్రవించసాగెను. ధర్మరాజు బృహన్నలను ముందుగా రానివ్వడు. తనను గాయపరచిన విరాటునికి అపకారం జరుగవచ్చునని ఉత్తరుని ముందు రప్పిస్తాడు. ఉత్తరుడు, కౌరవులపై పొందిన విజయము తనదికాదని, ఒక గంధర్వుడు సహాయ పడ్డాడని అంటాడు.

మూడవ దినము పాండవులు అభ్యంగస్నానమాచరించి, తెల్లని బట్టలు ధరించి, సభలో రాజాసనములు అలంకరిస్తారు. సింహాసనారూఢుడైన కంకుని చూచి విరాటడు కోపముతో కన్నులు యెఱ్ఱచేయగా, చిరునవ్వుతో తెలియజేస్తాడు. ఉత్తరుడు కౌరవతోడి యుద్ధసమయమున అర్జునుని వీరత్వము వర్ణించి చెప్తాడు. విరాటుడు పాండవులను ఆలింగనము కావించుకొని పదే పదే తన అజ్ఞాతవృత దోషములను మన్నింపుడని ప్రార్ధించి, ఉత్తరను వివాహము చేసుకోమని అర్జునుని కోరుతాడు.

మత్యరాజు కోరికను విని ధర్మరాజు, అర్జునుని దెసచూడగా, అర్జునుడు ఆమెను తన కోడలిగా చేసుకొందునని ఇలాగంటాడు.

శ్లో॥ అంత: పురేహషిత: సదా పశ్యన్ సుతాం తన।
ఆచార్య వశ్చమాం నిత్యాం మవ్యతె దుహితాతన ॥
వయస్థయా తయా రాజన్ సహ సంవత్సరోషిత: ।
అతిశంకా భవేత్ స్థాన్ తనలోకస్య వా నిభో॥

......................................................................................................

స్నూషాయా దుహితుర్వాపి పుత్రి చాత్మని వా పున:
అభిశంకాం నపశ్యమి తెన శుద్ధిర్భుని ష్యతి॥ ని 72/ 2-6

రాజా! నేను సంవత్సరకాలము ప్రకాశ్యముగాను, యేకాంతముగాను మీ కుమార్తెతో అంత:పురమున ఉన్నాను. ఆమె నన్ను ఆచార్యునిగా గుర్తించినది. ఆమె

వయస్కురాలు, నేడు ఆమెను భార్యగా స్వీకరించిన మీకు, ప్రజలకు, నాయెడ, నా బ్రహ్మచర్యమునెడనను ప్రమాణము చేయుచూ ఉత్తరను నా పుత్రవధువుగా గ్రహించుటకు మీరు ఆజ్ఞ ఇండు. అని తన అభిమతము తెలిపెను.

విరాటుడు అర్జునుని కోర్కెను ఆనందముగా అంగీకరించెను. ఉత్తరా అభిమన్యుల వివాహము వైభవముగా జరిగెను. ఆ పెండ్లికి కృష్ణుడు, బలరాముడు, ద్రుపదడు, ప్రముఖులైన బంధువర్గము అంతావస్తారు. వివాహానంతరము పాండవులు విరాటనగర సమీపమున ఉపప్లావ్యమున నివసింప సాగిరి.

వివాహము జరిగిన మరునాడు ఉదయము అందరూ మత్యరాజుసభలో సమావేశ మౌతారు. సాధారణ సంభాషణ తరువాత కృష్ణుడు, అందరినీ ఉద్దేశించి, కౌరవులు, ముఖ్యముగా దుర్యోధనుని దుష్ప్రవర్తన తెలిపి, పాండవులు పోగొట్టుకొన్న రాజ్యము తిరిగి పొందే ఉపాయము ఆలోచించమంటాడు. బలరాముడు వెంటనే ధర్మరాజు యొక్క ద్యూసక్తి వారి కష్టములకు మూలమని, దుర్యోదనుని తప్పులేదని అంటాడు. సాత్యకి అతని మాటలు ఖండిస్తూ దుర్యోధనుని చెడ్డపనులన్నీ మళ్లీ యేకరవు పెడతాడు. చాలా సేపు వాగ్వాదము జరిగిన తరువాత ద్రుపద పురోహితుని శాంతి ప్రస్థావన నిమిత్తం ధృతరాష్ట్రుని వద్దకు పంప నిశ్చయిస్తారు. అదే కాకా యుద్ధము సంభవించిన తమకు సహాయపడుడని తెలుపటకు వివిధ దేశ రాజన్యుల వద్దకు త్వరితగతిని వెడలు దూతలను పంపవలెనని నిర్ణయిస్తారు.

కృష్ణుడు, బలరాముడు మొదలైన యాదువులు ద్వారకకు మరలేరు. ఈ విషయములన్నియూ గుప్త చారులవలన దుర్యోధనుడు తెలుసుకుంటాడు. వెంటనే సహాయము కోరుటకై ద్వారకకు కృష్ణుని వద్దకు వస్తాడు. అదేదినమున అర్జునుడు కూడా కృష్ణసహాయమునకు ద్వారకానగరము వస్తాడు. దుర్యోధనుడు అంత:పురము ముందుగా ప్రవేశించుసరికి కృష్ణుడు నిద్రపోవుచుండటచూచి అతని తల వద్దనున్న ఆసనముపై కూర్చుంటాడు. తరువాత అర్జునుడు వచ్చి కృష్ణుని పాదముల వద్ద వినీతుడై కూర్చుంటాడు. నిద్ర లేచిన కృష్ణుడు ముందుగా అర్జునుని చూచి, పలకరించి పిదప దుర్యోధనుని అవలోకించి, ఆదర సంభాషణ జరిపి వారి రాకకు కారణమడుగగా దుర్యోధనుడు, రాబోయె యుద్ధంలో మాకు నీ సహాయము కావలెను. ముందుగా నేను వచ్చితిని. కావున నా కోర్కెతీర్చుట ధర్మము అని అనేసరికి వాసుదేవుడు ధుర్యోధనా! నీవు ముందుగా వచ్చితివి అన్నది సత్యము కాని నేను ముందుగా అర్జునుని చూచితిని. అదేకాక చిన్నవాడైన అర్జుని కోర్కెతీర్చుట సముచితము. అర్జుదసంఖ్య యున్న నా నారాయణి సైన్యము ఒకవైపు,

ఆయుధములు గ్రహింపకుండా నేనొకవైపు సహాయపడుదుము. అర్జునా! నీవు ముందుగా కోరుకొనుము. అనిన, అర్జునుడు ఆయుధరహితుడై కేశవునే వరిస్తాడు. నారాయణి సైన్యము పొంది దుర్యోధనుడు ఆనందముగా వెడలిపోతాడు. తదుపరి యేకాంతమున కృష్ణుడు, అర్జునునితో, అస్త్రములు ధరింపని నన్ను యేల కోరితివి అనగా అతడు

శ్లో॥ భ వాంతు కీర్తిమాన్ లోకెతత్ యశత్యాం గమిష్యతి।

.................................................................................................................

సారథ్యంతుఅ త్వయా కార్యమితి జే మానసం సదా ।
చిరరాత్రో ప్సితం కామం తత్ భవాన్ కర్తు కురహసి॥ ఉ 7/36,37

నీవు కీర్తిమంతుడవు. నీ వలననే యుద్ధము యొక్క ఫలాఫలములు నిర్ణయించబడతాయి. చిరకాలము నుంచి నిన్ను సారధిగా పొందవలెనను నా ఆశ తీర్చుము అని అంటాడు.

కృష్ణుడు అతని సారధిగా ఉంటాడు. అంగీకరించి, అతనితోనే ఉపప్లావ్యమునకు తిరిగి వస్తాడు. ఈ లోపున ద్రుపదిని పురోహితుడు రాయభారము విఫలముకాగా తిరిగివస్తాడు. యుద్ధభయముతో ధృతరాష్ట్రుడు సంజయుని దూతగా పంపుతాడు. రాజ్యము తిరగి ఇవ్వకపోయినా యుద్ధము చేయవద్దు. అన్నదే దృతరాష్ట్రుని సందేశమూలంశం. అర్జునుని వీరత్వం స్మరిస్తూ అతడు.

శ్లో॥ సహైనైక : పృధినీం సవ్యసాచీ
గాండీవ ధన్య ప్రణు దేత్ రథస్థ: ఉ22/10

ఆగాండీవము ధరించి, సవ్యసాచి, రథారూఢుడై, తానొక్కడే సమస్త విశ్వమును నాశనము చేయగల సమర్థుడు అని అంటాడు.

ఉపప్లావ్యమున సంజయుడు, అంత:పురమున ఆసనపానమత్తుడై ఉన్న కృష్ణార్జులతో ధృతరాష్ట్రుని మనోభిప్రాయము తెలుపుగా, కృష్ణుడు అర్జునుని శౌర్యవీర్యములు వర్ణించి, కఠినమైన భాషలో భయావహ యుద్ధపరిణామము తెలుపుతూ–

శ్లో॥ యత్తద్ విరాట నగరే శ్రయతె మహదద్భూతమ్।

యెకస్యచ బహూనాంచ పర్యస్తం తన్ని దర్శనమ్। । ఉ 59/27–29

విరాటనగరమున అర్జునుడొక్కడూ కౌరవయోధులందరితో చేసిన యుద్ధము విస్మయకరము. అర్జునుని శౌర్య వీర్యములకది యొక ఉదాహరణము. బల, వీర్య, తేజ, ధైర్య, వేగ, క్షిప్రతలలో అర్జునునితో సమానుడు ఇంకొకడు లేడు. అంటాడు కృష్ణుడు.

కృష్ణుడు ఈ విధముగా అన్నతరువాత, అర్జునుడన్న మాటలు భయముతో ఒళ్ళు కంపింపజేస్తాయి. అని సంజయుడు హస్తినా నగరమున దృతరాష్ట్రునితో అనగా అతడు భయముతో నిజముగానే కంపిస్తాడు.

శాంతిప్రతిష్టకు ఆఖరి ప్రయత్నముగా కృష్ణుడు కౌరవులకును రాయభారిగా వెళ్ళుటకు,అంగీకరిస్తాడు. ఆ సమయమున అర్జునుడు కృష్ణునితో జనార్ధనా! నీవు కౌరవులకు, పాండవులకు కూడా బంధువుడవు. వారి మంచి కోరెడివాడవు. అన్ని విధముల సంధి కలుగునట్లు ప్రయత్నింపుము. అదికాని పక్షమున నీకు ఉచితమైన రీతిని, కర్తవ్యమును నిర్వర్తింపుము అని అంటాడు.

శాంతి కామియైన కృష్ణుడు హస్తినానగరమున విదురుని ఇంట బసచేసి అక్కడనే ఉన్న మేనత్త కుంతికి నమస్కరింపగా, ఆమె పాండవులందరూ క్షేమము అడుగుతూ అర్జునుని విషయమై ఇలా అంటుంది

శ్లో॥ క్షిప్రత్యేకెన నేగిన పంచబాణ -శతానియ: ।

...........................................................................................

తేజసాది త్య సదృశో దమే ।
క్షమయా ప్రృధివీ తుల్యు మహేంద్రసమవిక్రమ: ।
సరిబ్రాత సభా నైన కథమద్య ధనంజయ : ॥ ఉ 90/29 -34

ఒకేమారు ఐదువందల బాణములు వదలగలిగినవాడు, తేజమున ఆధిత్యసమానుడు, ఇంద్రియ నిగ్రహమున, మహర్షిసమానుడు, క్షమకు పృధినితో సమానమైనవాడు, విక్రమమున మహేంద్ర సమానుడు అయిన నీ భ్రాత, సఖుడు, ధనుంజయుడు కుశలమేనా? అని ప్రశ్నిస్తుంది.

కురుసభలో కృష్ణుని శాంతిప్రస్తావన విని భీష్మ,విదురాదులు దృతరాష్ట్రునితో సంధిచేసుకొనమని మళ్ళీ మళ్ళీ చెప్తారు. పరశురాముడు కూడా కృష్ణార్జునులు, నరనారాయణులని తెలిపి సంధిచేసుకొమ్మంటాడు. కాని సంధి విఫలమైంది. కురుక్షేత్ర మహాయుద్ధము అనివార్యమైంది. దుర్యోధనుడు తమ సర్వసేనాధిపతిగా భీష్ముని యెన్నుకొనగా, అతడు ఇలాగంటాడు.

శ్లో॥ నతు సశ్యామి యోద్ధార మా త్మన: సదృశం భు వి,
ఋతె తస్మా నరవ్యఘ్రుత్ కుంతీ పుత్రా ధనంజయాత్॥ ఉ 155/18

పృధినిపై నాతో సరిసమానుడు నరవ్యాఘ్రము వంటి వాడు,

కుంతీ పుత్రుడైన అర్జునుడు  ఒక్కడే

పాండవులను రేకెత్తించడానకి దుర్యోధనుడు, శకుని కుమారుడైన ఉలూకుని దూతగా పాండవుల వద్దకు పంపుతాడు. దుర్యోధనుని నిర్దేశాను సారము ఉలూకుడు కృష్ణుని, పాండవులను నిందించుచూ పలికి దుర్భాషలకు అందరూ కోపము చెందుతారు. ముఖ్యముగా భీముడు, సహదేవుడు రుద్రమూర్తి తాల్చగా, అర్జునుడు మందహాసము చేయుచూ, భీముని ఆపి, ఉలూకునితో,

శ్లో॥ దుర్యోధనునకు తెలుప మని ఇలగంటాడు.
శ్లో॥ స్యో భూతె కథిత స్యాస్య ప్రతి వాక్యం చమూముఖే।
గాండీవెనాభి ధా స్యామి క్లీవాహి వననోత్తరా: ॥ ఉ161/42

రేపే రణక్షేత్రమున గాండీవముతో నీ మాటలకు జవాబిస్తాను. పేడివానివలె అధిక ప్రసంగము వలన లాభమేమి? అని అంటాడు.

అర్జునుని ఈ ధైర్యపూర్ణమైన మాటలకు అచ్చటనున్న రాజులందరూ ఆశ్చర్య పోతారు.

మహా యుద్ధము ఆరంభము కానున్నది. ఇరువైపుల సైనికులు, సమావేశమయ్యేరు. ఆ సమయమున కృష్ణుడు  అర్జునునితో మహాబాహుశుచివై దేవీస్తుతి కావింపుము. ఆమె ప్రసాదమున తప్పక విజయము పొందెదవు. అని పలుకగా అర్జునుడు రథము దిగి భక్తితో భగవంతుని ప్రార్థింప, అంతరీక్షమునుండి దేవి, జయము పొందుమని వరమిచ్చి, మాయమయ్యెను. కృతార్థుడైన అర్జునుని మనోబలము అధికమయ్యెను.

ఇరుసైన్యములు మధ్య రథము నిలచియుండగా, ఇరువైపుల వారిని చూచి, అర్జునుని మనస్సు విచారముతో నిండిపోతుంది. యెదుటిపక్షమున యుద్ధము చేయుటకై నిలచియున్న గురువులు, బంధువులు, బాంధవులు, అన్నదమ్ములు,  పుత్రపౌత్రులను చూచి నిర్వేదము చెందుతాడు. వారిని వధించి రాజ్యము పొందుటకన్నా బిచ్చమెత్తుకొని జీవించడం మేలు అని భావిస్తాడు. అతని శరీరము వణికింది. చేతిలోని గాండీవము జారి పోయింది. శోకముతో నేల కూర్చుండి పోతాడు. అతని కన్నులు అశ్రుపూరితము లయ్యేయి. శ్రీకృష్ణుడు, అర్జునుని ఈ పరిస్థితిని చూచి, కర్మయోగము, జ్ఞానయోగము, భక్తి యోగములు తత్వము ఉపయోగించి, అతని విషాదమును బాపి యుద్ధమునకు సంసిద్ధుని చేస్తాడు. ఈ కృష్ణార్జున సంవాదము భగవద్గీతగా  ప్రసిద్ధిచెందింది.  కృష్ణుని ముఖమున గీతను విని అర్జునుడు ఆఖరున ఇలాగంటాడు.

శ్లో॥ నష్టో మోహం స్మృతిలచ్ఛా తత్ ప్రసాదాన్మయాచ్యుత।
స్థితో హస్మి గత సందేహా : కరిష్యే నచనంతన ॥ భీ 42/73

అచ్యుతా నీ ప్రసాదమున నా మోహము నశించింది. ఆత్మతత్వ విషయమైన జ్ఞానము లభించినది. నీ ఉపదేశము శిరశావహించితిని. సంసయములు తీరినని నీ వుపదేశము సారిస్తాను ( అంటె యుద్ధము చేస్తాను)

పార్ధసారధి ఉపదేశము పొంది పార్ధుడు కృతనిశ్చయుడై యుద్ధము చేసేను. అతని రణకేశమునకు భీష్మపితామహుడు కూడా ఆశ్యర్య పోతాడు. అర్జునగాండీవ నిర్ముత్త బాణములకు యెందరో యోధులు నేల కూలేరు.

శ్లో॥ మహత్ కృతం కర్మ ధనంజయెన
కర్తుం యధా నర్హతి కశ్చిదన్య: ॥ భీ 59/136

యుద్ధములో అర్జునుని వలె ఇంకెవ్వరూ శౌర్యవీర్య ములు ప్రదర్శించలేదు. అని దుర్యోధనుడు కటువైన మాటలు పలుకగా భీష్ముడు కూడా అసమాన పరాక్రమమున పాండవ సైన్యము నాశనము చేస్తాడు. యుద్ధము తొమ్మిదవ రోజున భీష్ముని దాటికి యెవ్వరూ ఆగలేకపోతారు. కృష్ణుడు ప్రతిజ్ఞను మరచి, భీష్ముని, వధింప ఉద్యుక్తుడు కాగా అతికష్టము మీద అర్జునుడు అతనిని ఆపుతాడు.

ఆ రోజు రాత్రి పాండవులు, కృష్ణునితో భీష్ముని శిబిరమునకు వెళ్లి, ధర్మరాజు తాతను,అతనిని పడగొట్టే ఉపాయము తెలుపుమని వేడగా అతడు శిఖండిని ముందునుంచుకొని అర్జునుడు తనను వధింపగలడని చెప్తాడు. భీష్ముని వధోపాయమును తెలుసుకొని పాండవులు తమ శిబిరాలకు తిరిగివస్తారు. తాతను వధించుటకు విచార పడుతూ అర్జునుడు, కృష్ణునితో, కురువృద్ధుడు, మహాప్రాజ్ఞుడుయైన పితామహుని నేనెట్లు చంపగలను?బాల్యకాలమున మలినమైన బట్టలతో ఆ మహాత్ముని ఒడిలో కూర్చొని అతని వస్త్రములను పాడుచేస్తు నాన్నా అని పిలిచిన ఆ మహానుభావుడు, నీ తండ్రికి తండ్రిని అని నవ్వుతూ అనే వాడు. అటువంటి మహాపురుషుని నేను యే విధముగా చంపేది? అతడు నన్ను వధించినను సరే, నేను మాత్రము అతనిని చంపను అని దీనంగా అంటాడు.

కృష్ణుడు అర్జునుని ఓదారుస్తూ, శత్రువును వధించట యే ధర్మమని, ధర్యచ్యుతుడవు కావద్దని భోధిస్తాడు. పదియవదినమున తీవ్రముగా పోరాడు భీష్ముని, వాసుదేవుని ఆదేశానుసారము అర్జునుడు, శిఖండిని ముందుంచుకొని భీష్ముని యెదుర్కుంటాడు. భీష్ముడు మహాక్రోధముతో శిఖండి దెసచూస్తాడు. కాని అతని స్త్రీ తత్వము స్మరణకురాగా అతనిపై

బాణములను వేయదు. ఆ అవకాశము చూసుకొని అర్జునుడు తీక్షణమైన బాణములతో భీష్ముని శరీరం నింపేస్తాడు. ఆ బాణములు వేగము, తీవ్రత చూచి భీష్ముడు అర్జుననివిగా గుర్తిస్తాడు. అపుడు తనకు సహాయముగా నున్న దుశ్శాసనునితో భీష్ముడు ఇవి అర్జునుని బాణములే శిఖండివికావు. యెండ్రకాయ సంతానము తల్లిని చీల్చుకొని బయటకు వచ్చినట్లు ఇవి నా దేహమును దీర్ణాణ్ణము చేయచున్నవి. అని అంటాడు.

శ్లో॥ అర్జునస్య ఇమె బాగా నె నె బాణా: శిఖండి నా:
కృతంతి మమ గాత్రాణి మాఘమాం సెగనా ఇన॥ భీ 119/65

భీష్ముడు రథము మీద నుంచి క్రిందకు పడిపోతాడు. కురుపాండవులు యుద్ధవేషములను త్యజించి పితామహుని పాదసమీపమునకు వస్తారు. శరశయ్యపై నున్న భీష్ముడు ఉపాదానమడిగిన అశ్రుపూరితనయముమలతో అర్జునుడు మూడు తీష్టమైన బాణములచే తాతకు తలగడ పెడతాడు. భీష్ముడు పానీయమడగగా పర్జన్యాస్త్రముతో అర్జునుడు భూమిని ఛేధించి చల్లటి నీటితో పితామహుని దాహము తీరుస్తాడు. భీష్ముడు అందరిముందు అర్జునుని శౌర్యవీర్యములను పొగిడి దుర్యోధనునితో

శ్లో॥ నశక్య: పాండవ స్తాత యుద్ధె జేతుం కథంచన।
అమానుషాణి కర్మాణి యశ్త్యెతాని మహాత్మ న: ॥ భీ 121/43

వత్సా ! యె మహానుభావుడు ఇటువంటి అమానుషమైన కర్మలను చేయగలడో, అటువంటి అర్జునుని యేవిధముగాను జయింపజాలవు. అందువలన సంధిజేసుకొనుము) అని ఉపదేశిస్తాడు.

పదకొండవ రోజు కౌరవులు ద్రోణుని సర్వసేనాధిపతిగా వరిస్తారు. రణక్షేత్రమున అర్జునుని ప్రతాపము విని విచారముతో ధృతరాష్ట్రుడు

శ్లో॥ నవెదకృష్ణం దశార్హ్వ మర్జునైష్ణవ పాండవమ్।
పూర్వదేవౌ మహాత్మానౌ నరనారాయణా భువౌ॥ ద్రో 10/14

కృష్ణుడు, అర్జునుడు, పూర్వజన్మమున నారాయణుడు నరుడు అను ఋషులను సంగతి నా కుమారుడైన దుర్యోధనుడు గుర్తించలేక పోతున్నాడు. (కాలవశమున ఆతని బుద్ధి భ్రంశమగుచున్నది.) అని అంటాడు

ద్రోణాచార్యుడు కూడా పదే పదే దుర్యోధనునితో–
శ్లో॥ మా విశంకీర్యచో మహ్యమజేయ్ కృష్ణ పాండవౌ। ద్రో 16/4

నా మాటలను సందేహింపవలదు. కృష్ణుడు, అర్జునుడు అజేయులు అని అంటాడు.

రణక్షేత్రమున అర్జునుడు సహామయముగా లేకున్న యెడల ధర్మరాజును బంధించి అప్పగిస్తానని ద్రోణాచార్యుడు మాట ఇచ్చుటచే దుర్యోధనుని ప్రేరణతో త్రిగర్తధిపతి సుశర్మ అర్జునుని యుద్ధమునకు సుదూరప్రాంతమునకు ఆహ్వానిస్తాడు. సంశప్తక సైన్యములను అర్జునడు గాండీవానలమున దగ్ధులను కావిస్తాడు.

ప్రాగ్జిషిదాధిపతి భగదత్తుడు కూడా అర్జునునిచే చంపబడతాడు. ధర్మరాజును బంధించలేక పోయేరు, గాని అర్జునుని కుమారుడు అభిమన్యుడు నిహతుడగుతాడు. కుమారుని మరణవార్త విని శోఖమున అధీరుడై, కొంతసేపటికి తెప్పరిల్లి, అశ్రు లోచనములతో, అభిమన్యుని మృతికి కారణమైన జయద్రధుని రేపు యుద్ధమలో తప్పక వధింతును. రేపు సూర్యాస్తసమయమునకు అతనిని వధింపలేకపోయిన అగ్ని ప్రవేశము చేసి ఆత్మహత్య చేసికొందును. అని ప్రతిజ్ఞ చేస్తాడు.

కృష్ణుని నిర్దేశానుసారము ఆ రాత్రి ఈశ్వరుని ఉపాసించి అర్జునుడు, మహాదేవుని ప్రసాదమున శక్తిని అభివృద్ధి పరచుకుంటాడు. మరునాడు గురుజనులకు నమస్కరించి కృష్ణార్జునులు యుద్ధమునకు వెళతారు. ఆనాడు గాండీవము నుండి వదలబడిన బాణములతో యెందరో యోధులు ప్రాణములు పోగొట్టుకుంటారు. దుర్యోధన, దుశ్శాసనాదులు భయముతో పారిపోతారు., అర్జునునికి సహాయమగా సాత్యకి, భీముడు, నిలుస్తారు. మహావీరుడైన భూదిశ్రవును బారినుండి సాత్యకిని రక్షించుటకు అర్జునుడు భూ అశ్రవుని బాహువులు ఖండిస్తాడు. తనతో యుద్ధము చేయని భూరిశ్రవుని చేతులు నరకినందులకు, ధర్మవిరుద్ధ కార్యము చేసితివని, పలువురు అర్జునుని నిందిస్తారు. అర్జునుడు, అభిమన్యుని వధించుట అన్యాయమముకాదా అని ప్రశ్నించి, తనను తాను సమర్థించుకుంటాడు.

సాయంకాలము కానున్నది. అర్జునుని ప్రతిజ్ఞ ఇంకా పూర్తికాలేదు. యోగీశ్వరుడైన కృష్ణుడు యోగబలమున చీకటిసృష్టించి సూర్యుని క్రమ్మునట్లు చేస్తాడు. అంధకారమగుటచూచి కౌరవులు అర్జునుని అగ్నిప్రవేశము చూచుటకై ఉల్లాసముగా హర్షధ్వానములుచేయసాగిరి. ఆ సమయమున జయద్రధుని రక్షించుచున్న కర్ణ, అశ్వత్థామాది వీరులను క్షిప్రహస్తుడై పరస్తులనుచేసి, జయద్రధుని శిరస్సు ఖండిస్తాడు. అర్జునుడు జయద్రధుని తండ్రి క్షత్రడు తన కుమారుని శిరస్సు నేల పడవైచిన వాని శిరస్సు శతధానిదీర్గమై మరణించునని శపించి యున్నాడు. అందువలన కృష్ణుని నిర్ధేశాను సారము

అర్జునుడు బాణముతో జయద్రధుని శిరస్సు నేలపడకుండా శమంతక పంచముకావల తపస్సు చేసుకొనుచున్న అతని తండ్రి చేతులలో పడునట్లు చేస్తాడు. అకస్మాత్తుగా చేతులలో యేదో పడుటచే గాభరాగా క్షత్రిడు లేవగానె నేతలలోని జయద్రధుని శిరస్సు నేలపడిపోయింది. వెంటనే వృద్ధకక్షత్రుని శిరస్సు బ్రద్దలై అతడు కూడా మరణిస్తాడు.. జయద్రధుని మరణానంతరము కృష్ణుడు తన మాయ ఉపసంహరించగానే సూర్యస్తమయము కాలేదని అందరూ తెలుసుకుంటారు.

జయద్రధుని రక్షింపలేక పోయినందులకు దురాత్మడైన దుర్యోధనుడు ఆచార్యద్రోణుని యెడ తిరస్కారవాక్యములు పలుకుచుండగా కర్ణుడు అతనిని వారిస్తూ రాజా! ఆచార్యుని ఇట్లు తూలనాడుట ఉచితముకాదు. అర్జునుడు శూరుడు, దక్షుడు, కృతాస్త్రుడు, క్షిప్రహస్తుడు అతనిని ఆపుట ఆచార్యుని సాద్యాతీతము అని అంటాడు. ఈ వాక్యమువలన అహంకారియైన కర్ణుడు కూడా అర్జునుని శౌర్యవీర్యములకు విస్మితుడయ్యెదని తెలుస్తోంది.

అర్జునుని ఓడించలేకపోయినందులకు ఆచార్యునితో దుర్యోధనుడు పదె పదె అసహనము ప్రటించగా అతడు రాజా నీవు మూఢునివలె మాటలాడుచున్నావు. అర్జుని ముందు నిలిచి యెవ్వరూ తమని రక్షించుకోలేరు. అతని వీరత్వమును చెపుచున్నాను, వినుము.

శ్లో॥ తం నదేవా నగంధర్వ న మక్లె నచరాక్షసా:

ఉత్సహుతు రణే జేతూ కుసితం సవ్యసాచి యే ॥ ఇత్యది ద్రో 184/ 14-2

కుసితుడైన సవ్యసాచిని దేవతలు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు, కూడా జయింపజాలరని తెలుసుకొనుము. ఖాండవ దహనకాలమున దేవరాజు ఇంద్రుడు కూడా అతనిచే ఓడింప బడ్డారు. ఘోషయాత్ర విషయము అపుడే మరచిపోయేవా? నివాతకవచుల వధ. హిరణ్యపురవాసులైన దానవుల వధ తెలసికూడా సవ్యసాచి సామర్థ్యము తెలుసుకొనలేక పోతున్నావా? అని అంటాడు.

యుద్ధము పదిహేనవ రోజున ద్రోణుని అసమాన తేజస్సుకు పాండవ సైన్యము దగ్ధమవసాగెను. ఆతనితో అశ్వత్థామ చనిపోయినట్లుగా తెలిపి యుద్ధవిరతుని చేయ నిశ్చయిస్తారు. అర్జునుడు దీనికి ఒప్పుకోడు.

శ్లో॥ యెతన్నా రోచయత్ రాజన్ కుంతీపుత్రో ధనంచయ:॥ ద్రో 189/

ద్రుష్టద్యుమ్నుడు ఆచార్యుని వధింపబోవు సమయంలో కూడా అర్జునుడు ఆపుటకు ప్రయత్నిస్తాడు.

శ్లో॥ జీవంతు మానయాచార్యాం మా నధీ దృసతత్మజా। ద్రో 191/66

ఆచార్యుని జీవితావస్థ యందు రానిమ్ము. అతనిని వధింపవలదు. అని అన్న అతని మాటలను లక్ష్యపెట్టక ద్రుష్టద్యుమ్నుడు ద్రోణుని వధిస్తాడు. ఈ ఆచరణకు అర్జునుడు విచారముతో ధర్మరాజు తో ఇలాగాంటాడు.

శ్లో॥ ఉపచీర్లో గురు ర్మిధ్యా భవతా రాజ్యకారణాత్।
ధర్మజ్ఞాన సతాం నాను సోహ ధర్మం సుమహాన& కృత:॥
చిరు స్థాస్యతి చా కీర్తిస్త్రైక్ణోకే సచరాచరే
రామేవాలి వధాత్ యధ్ వ దేనం ద్రోణే నిపాతిత్॥ ద్రో 195/34,35

మీరు రాజ్యము కొరకై గురువుతో విధ్యాచరణ కావించేరు. రాముడు వాలిని వధించి దుష్కీర్తిని పొందినట్లు మిమ్ము కూడా లోకులు దూషింతురు.

భీముడు ద్రుష్టద్యుమ్నుడు కూడా కఠోరమైన వాక్యములు పలికినా అర్జునుడు కోపపు దృక్కులు ద్రుష్టద్యుమ్నుని యెడ పంపుచూ కన్నీటితో నిధిక్ఁ నిధిక్ అని తిరస్కారపూర్వకముగా నిందిస్తాడు. దీర్ఘమైన నిట్టూర్పులు విడుస్తాడు.

శ్లో॥ అర్జునస్తు కటాక్షణ జిఘ। విప్రేక్ష్య పర్షతమ్
సభాష్పమతి ని:శ్వస్య ధిగ్ దిగి చ్యవ చాబ్రవీత్ ॥ ద్రో 197/6

ఆచార్య వధ నిమిత్తమై, దుష్టధ్యుమ్నుడు, సాత్యకి మధ్య కలహం చెలరేగుతుంది. పితృ వధకు కృద్ధుడై అశ్వత్థామ నారాయణాస్త్రము ప్రయోగిస్తాడు. ఆ అస్త్రము ప్రయోగించినందులకు అర్జునుడు గురుపుత్రుని తిరస్కరింపగా అశ్వత్థామ కోపముతో కృష్ణార్జునులపై ఆగ్నేయస్త్రము ప్రయోగింప అది విఫలమయ్యెను. అసక్తుడైన ద్రోణతనయుడు కోపముతోను ధు:ఖముతోను రణ క్షేత్రము వదలి వెళ్లిపోతాడు. అశ్వత్థామ తన అస్త్రములు యెల పనిచేయలేదని వ్యాసమహర్షిని ప్రశ్నింప అతడు కృష్ణార్జునులు పూర్వ జన్మమున అతి ఘోరమైన తపస్సును చేసిన నరనారాయణులను మహర్షులని, అందువలననే అశ్వత్థామ ప్రయోగించిన అస్త్రములు వారిని యేమియు చేయలేకపోయినవని తెలియజేస్తాడు.

అర్జునుడే ఒకప్పుడు వ్యాసునితో తాను యుద్ధంచేయు సమయమున రుద్రుడు సూలపాణియై తన వెంట ఉండుననియు అతని దయవలననే యుద్ధములో జయము పొందుచున్నానని తెలియచేస్తాడు.

యుద్ధము ఆరంభమై పదిహేను రోజులు పూర్తి అయ్యేయి . కౌరవుల పక్షమున కర్ణుడు సర్వసేనాధిపతిగా అభిషిక్తుడగుతాడు. ఒకప్పుడు కర్ణుని బాణములచే తీవ్రముగా బాధపడుచున్న ధర్మరాజు, అర్జునుని అసక్తుడవని అనుటయే కాక గాండీవమును కృష్ణునకు ఇవ్వమని అంటాడు. గాండీవమును ధరించుటకు తాను తగిన వాడు కాదని యెవ్వరినైనను వారిని వధింతునని అర్జునుడు శపధము చేసి యున్నాడు. అందువలన అర్జునుడు అన్నను వధింతునని కరవాలమును తీయగా కృష్ణుడు అతనిని వారించి, పెద్దవారిని దూషించుట వధించుటతో సమానము అనగా అర్జునుడు కఠినవచనములతో ధర్మరాజుయెడ తిరస్కార వచనములు పలుకుతాడు. తాను చేసిన పనికి ఆత్మగ్లానితో అర్జునుడు ఆత్మహత్యా ప్రయత్నము చేయగా, కృష్ణుడు మరల అతనిని ఆపి ఆత్మస్తుతి ఆత్మహత్యతో సమానముగా ఆతడట్లు చేసేను. అర్జునుని వాక్యణములకు తీవ్రమైన మనోక్షోభతో యుధిష్టిరుడు మరల అరణ్య వాసమునకు చన ఇచ్ఛకుడు కాగా వాసుదేవుడు యెన్నో విధముల అతనిని ఓదార్చి ఆపుతాడు. సిగ్గుతో తలవంచుకొని యున్న అర్జునుని, అన్నతో కలుపుతాడు. అర్జునుడు అన్న కాళ్ళపై పడి రోదించుచుండ ధర్మరాజు కూడా భాష్పజలముతో అతనిని అభిషిక్తుని కావించేడు అనంతరము అన్నదమ్ములిరువురు కౌగలించుకొని కొంతసేపటికి స్వస్థులౌతారు.

శ్లో॥ ద చిత్యా సుచిరు కాలం (ఖాతరౌ సుమహా జ్యతీ
కృతశ్చౌ మహారాజా ప్రీతిమంతా వ భూవతూ: ద్రో 71/14

అది యుద్ధపు పదిహేడవ రోజు, ఆ దినమున కర్ణుని వధించు నిశ్చయముతో బయలు దేరుతాడు. పార్థసారధి అందులకే కర్ణుని చెడ్డపనులన్నిటినీ పదే పదే వర్ణించి అర్జునుని ఉత్తేజితుని చేస్తాడు. ఉత్తేజితుడైన అర్జునుడు ఆవేశముతో మత్తుడై తనను తాను పొగడు కోవడం మొదలు పెడతాడు. అర్జునుని ఇటువంటి ప్రవర్తనముందెన్నడూ జరగలేదు.

శ్లో॥ దనుశ్యి దె మత్సయో నాస్తి లోకే
పరాక్రమే కా మను కో హ స్తి తుద్యా: ॥ క 74/49

అతడు భూమిపై ధనుర్వేదమున నాతో సమానమైన వారు యెవ్వరూ లేరు. పరాక్రమములో కూడా నాతో సమతుల్యు లేరీ ? అని ధంభోక్తులు పలుకుతాడు.

ఆ దినము ముందుగా కర్ణుని కుమారుడు వృషసేనుని అర్జునుడు వధిస్తాడు. కర్ణార్జునుల ద్వైరథయుద్ధము ఆరంభమయ్యింది. కృష్ణుడు అర్జునునకు ఉత్సాహము కలిగే మాటలు అనసాగేడు. అటు కమారుని కోల్పోయి. విధివంచితుడై, కర్ణుడు మహాస్త్ర

ప్రయోగము మరచి పోయెను. అపరాదా కాలమునకు కర్ణుని రథచక్రము భూమిలో క్రుంగి పోయింది కర్ణుడు రథము దిగి అర్జునుని ముహూర్తకాలము అగుమని అభ్యర్తిస్తాడు. కృష్ణుడు అతడు ఆచరించిన దుష్కర్మలు తెలిపి యెత్తి పొడవగా, కర్ణుడు సిగ్గుతో తలవంచుకుంటాడు. ఆ అవకాశమును అర్జునుడు మహాస్త్రమును ప్రయోగించి కర్ణుని శిరస్సు ఖండిస్తాడు.

పదినెనిమిదవ దినమున అసంఖ్యామైన కౌరవవసైన్యమును నాశనము చేసి అర్జునుడు త్రిగార్భాధిపతి సుశర్మను అతని నలభై అయిదుగురు కుమారులను సంహరిస్తాడు. మహా యుద్ధము పూర్తి అయ్యింది. దుర్యోధనుడు ద్వైపాయన ప్రవారుమున ప్రవేశించి దాగి యుండగా పాండవులు అదితెలుసుకొని అచ్చటకు వెళతారు. ధర్మరాజు యెత్తపొడుపు మాటలు ఓర్చుకొనలేక దుర్యోధనుడు బయటకు వచ్చి భీమునితో గదాయుద్ధము చేసేడు. న్యాయయద్ధమున భీముడు, దుర్యోధనుని గెలువలేడని కృష్ణుని వలన తెలుసుకొన్న అర్జునుడు

శ్లో॥ ప్రేక్షతో భీమసేనస్య నవ్యమారతాడయత్ ॥ శల్య 58/20

భీమసేనునకు చూపుతూ తన యెడమ తొడ చరుస్తాడు. భీముడు అర్జునుని ఉద్ధేశ్యము తెలుసుకొని గధాఘాతమున దుర్యోధనుని తొడలు భగ్నము కావిస్తాడు..

ఆదినము సాయంకాలము కృష్ణుడు అర్జునునితో గాండీవముతోను, అక్షయతీణీరములతోను రథము ముందుగా దిగుమని, అతడు దిగిన తరువాత తాను దిగుతాడు. వెంటనే కపిధ్వజము పై కపిమాయమ్గా రథధ్వజము అశ్వములతో భస్మమయ్యెను. ఆశ్చర్యముతో అందరూ కృష్ణుని కారణమడుగగా అతడు, ద్రోణుని యొక్కయు కర్ణుని యొక్కయు, దివ్యాస్త్రములచే, రథము ఇంతకు క్రితమే దగ్ధమయ్యెను నేను రథమున యుండుటచే యుద్ధసమయమున భస్మము కాలేదు. నేడు అర్జునుని పని పూర్తి అయినది. నేను ముక్తుడనైతిని అని అంటాడు.

కృష్ణుడు తెలుపగా పంచపాండవులు సాత్యకి ఓఘవతీ తీరమున రాత్రి గడుపుతారు.

ఆరాత్రి అశ్వత్థామ పాండవ శిబిరమున ప్రవేశించి, దుష్టద్యుమ్నదివీరులను, ద్రౌపదీ పుత్రులను హత్యచేస్తాడు. ప్రాణ భయమతో అతడు బ్రహ్మశిరో అస్త్రము ప్రయోగింపగా అర్జునుడు కూడా ఆ దివ్యాస్త్రము యొక్క ప్రతిషేధకము ప్రయోగిస్తాడు. వ్యాసదేవుని ఆజ్ఞానుసారము అర్జునుడు తన అస్త్రమును ఉపసంహరిస్తాడు. అశ్వత్థామ తన అస్త్రమును వెనుకకు మరల్చ లేక పోతాడు.

గురువులు, ఆత్మీయస్వజనము, పుత్రులు, పౌత్రులు మృతిని తలచుకొని యుధిష్టిరుడు విచారముతో రాజ్యము వదిలి మరల అరణ్యవాసము చేయుదునని తెలుపగా అర్జునుడు కూడా అతనిని ఓదారుస్తాడు.

యుధిష్టిరుడు రాజ్యభిషిక్తుడైన పిమ్మట అర్జునుని సర్వసేనాధిపతిగా నియమించి, దు:శ్శాసనుని అంతపురము నివసించుటకు ఇస్తాడు. కృష్ణుడు బహుకాలము ద్వారకను వదలి హస్తినానగరమున ఆనందముగా కాలము గడుపుతాడు. పిదప ద్వారకకు చనుటకై ధర్మరాజు అనుమతి కోరుమని అర్జునునితో చెప్పగా అతడు సఖుని తో నాడు యుద్ధారంభమును చేసిన గీతా వచనములు మరల వినిపింపుమని కోరగా కృష్ణుడు.

శ్లో॥ నూన మశ్రద్ధ వోసి దుర్మేధా వ్యాసి పాండవ

.....................................................................................

నశకం తన్మయా భూయా స్తుదా వక్తును శేషత:
పరంహి బ్రహ్మ కధితు యోగ యుక్తిన తన్మయా ॥ అశ్వ 16/11-12

పాండవా! నీవు శ్రద్ధాహీనుడవుగాను జ్ఞాపకశక్తి తక్కువగా ఉన్నట్లు అనిపిస్తోంది. మరల యోగ ముక్తుడనై పరబ్రహ్మతత్వము తెలిపెదను. కాని మునుపటి వలె తెలుపుట సాద్యముకాదు. అని కృష్ణుడు ప్రాచీన ఇతిహాసము, కథలతో (అశ్య 16 శా 5 అద్యయములు) ముపై ఆరు అధ్యాయములలో (అను గీతా, బ్రాహ్మణగీత, గురుశిష్యసంవాదము) అర్జునునికి గీతాతత్వము ఉపదేశము చేసేడు. తరువాత అతడు ద్వారకకు బయలుదేరుతాడు.

ఇంతకాలము తరువాత కృష్ణుడు మరల ధర్మరాజు చేయ అశ్వమేధయజ్ఞము చూచుటకు బంధుమిత్రులతో వస్తాడు. యజ్ఞాశ్వమును రక్షించుటకు అర్జునుడే తగిన వాడని నిశ్చయించి వ్యాసుడు, ధర్మరాజుతో

శ్లో॥ భీమసేనద వరజ: శ్రేష్ట: సర్వదనుష్టతామ్।
జిష్ణు: సహిష్ణు ర్ధ ష్యంచ సమెనం పాలయిష్యతి।
సక్త: సహి మహీం జేతుం నివాత క వచంతక:

భీమసేనుని అర్జునుడు ధనశ్రేష్టుడు, సహిష్ణుడు, ధైర్యశాలి, జిష్ణుడు, అయిన అర్జునుడు యజ్ఞాశ్వమును రక్షించుగాక ఆ నివాతక చాంతకుడు పృదివినంతయు జయించుగలడు.

గాండీవధారి యజ్ఞాశ్వము వెంటబయలు దేరుతాడు. త్రిగర్త,

ప్రాగ్యోతిషపురములను జయించి మణిపురము వద్దకు వస్తాడు. మణిపురమునకు రాజైన బభ్రువాహనుడు  తండ్రి వచ్చుట తెలుసుకొని భక్తిపూర్వకముగా చేరి నమస్కరించిన, అర్జునుడు అతనిని మందలించుచూ.

శ్లో॥ ధిక్ త్వామస్తు సుదుర్బుద్ధిం క్షాత్ర ధర్మ బహిష్కృతమ్ ।
యోమాం యుద్ధాయ సంప్రాప్తం సామ్నైవ ప్రత్య గృహ్ణా ధా: ॥ అశ్వ 79/5

క్షాత్ర ధర్మమును అవమానించిన నిన్ను లోకులు  ధీరుడనరా? నేను యదార్థినై వచ్చిన నన్ను శాంతి పూర్వకముగా అభ్యర్థించెదనేల? అని ధిక్కరిస్తాడు.

ఆసమయమున నాగకన్య ఉలూపి అచ్చటకు వచ్చి సిగ్గుతో అధోవదనుడై యున్న బభ్రువాహనుని యుద్ధముచేయుమని ప్రోత్సహిస్తుంది. కుమారుని యుద్ధవేషము తిలికించి అర్జునుడెంతో ఆనందిస్తాడు. తండ్రీకొడుకుల మధ్య తీవ్రమైన యుద్ధము జరిగింది తుదకు బభ్రువాహనుని తీక్ష్ణమైన బాణములకు అర్జునుడు మూర్ఛితుడై నేలపడిపోతాడు. ఈ వార్త తెలిసి చిత్రాంగద అచ్చటకు వచ్చి విలపించసాగెను. ఉలూపి త్వరితముగా నాగలోకము నుండి సంజీవి మణిని తెచ్చి అర్జునుని వక్షస్థలమందుంచగా అతడు పునర్జీవితుడగుతాడు. అనంతరము ఉలూపి, అర్జునునితో, నాథా! నీవు భీష్ముని వధించినందలకే వసువులు నీపైకోపించి, నరకప్రాప్తుడవగువమని శపించిన సంగతి తెలుసుకొని నా తండ్రితో వారిని చేరిప్రార్థింప వారు,  అర్జునుడు కుమారునితో యుద్ధము చేసిన శాపముక్తుడగునని తెలిసిన వెంటనే బభ్రువాహునుని యుద్ధము చేయపోతనీ పంపితిని అని తెలిపెను.

ఇతని భార్యయైనను ఉలూపి, కుమారుని ప్రసాదించిన అర్జునుని పతిగా భావించెడిది. తరువాత ఆమె అశ్వమేధయజ్ఞానంతరము దీర్ఘకాలము  హస్తినానగరమున నివసించెను. అర్జునుడు కూడా ఆమెను భార్యగా స్వీకరిస్తాడు.

పుత్రుని, భార్యలను ఆహ్వానించి, అర్జునుడు కోసల అంగాది దేశములు జయించి, అశ్వమేధయాగమునకు వారిని పిలిచి హస్తినా నగరమునకు మరలుతాడు. చైత్రపూర్ణిమినాడు ధర్మరాజు అశ్వమేధయజ్ఞము ప్రారంభిస్తాడు. నిర్విఘ్నంగా యజ్ఞము పూర్తి అయ్యింది.

యుధిష్టిరుడు సింహాసనము అధిరోహించి పదిహేను సంవత్సరములు, పూర్తిఅయినవి. భీముడు తప్ప మిగిలినవారందరూ ధృతరాష్ట్ర, గాంధారుల సుఖ, స్వచ్ఛంద విషయమై శ్రద్ధతీసుకొంటారు. భీముని కఠిన వాక్యములకు ధృతరాష్ట్రుడు

పరి(వ్రాజకుడగుదునని నిశ్చయించి అందుకు తన కోరిక తెలియజేస్తాడు. అరణ్యయాత్రకు పూర్వము, ధృతరాష్ట్రుడు పారలౌకిక కృత్య ములకు, ధర్మరాజు వద్ద ధనముకోరగా, భీముడు అపుటకు ప్రయత్నిస్తాడు. అపుడు అర్జునుడు భీమునితో

శో॥ నస్మరా స్త్వపరాద్వని స్మరుతి ను కృతా వ్యపి।
అసంభిన్నా ర్య మర్యాదా: సాధన: పురోషోత్తమా:॥ ఆశ్ర 12/2

మంచివారు ఇతరుల అపరాధములను యెంచక వారి మంచిపనులనే స్మరిస్తారు. అని అంటాడు.

ధృతరాష్ట్రుడు, గాంధారి కుంతి, విదురుడు, సంజయుడు పరివ్రాజక వ్రతము గ్రహించిరి. సంజయుడు తప్పమిగిలినవారు యోగమార్గమున దేహము త్యజిస్తారు. పాండవులు రాజ్యభోగము అనుభవిస్తూ 35 సంవత్సరములు గతించెయి. ఇక వారు అనేక దైవ దుర్నిమిత్తములు గమనిస్తారు ముషలో కారణము న యమ వంశము నశించునట్లు తెలుసుకొని మిక్కిలి విచారిస్తాడు. కృష్ణుని సారధి దారకుని వలన ఈ సంగతి తెలుసుకొని అర్జునుడు ద్వారకకు వెళ్తాడు. స్మశానము వలె నున్న ద్వారకా నగముచేరి కృష్ణుడు, బలరాముడు దేహము త్యజించినట్లు తెలుసుకుంటాడు. కృష్ణ శూన్యమై, వైధవ్యము పొందిన స్త్రీల, ఆర్త నాదముతో వ్యాకుల పడతాడు. కుమారుని కొరకై విచారించుచున్న వసుదేవుని ఓదార్చుటకు వెడలి, అతని వలన కృష్ణుడు నిర్యాణము చెందుటకు ముందు, నేను పోయిన సంగతి తెలసుకొని అర్జునుడు తప్పక వచ్చి, ఉచిత రీతిని, కార్యము గావించును. ఆతడు చనిన పిమ్మట ద్వారక సముద్ర జలములలో కలసిపోవును. అని చెప్పినట్లు తెలుసుకుంటాడు.

శ్లో॥ మోహం తమార్జును చద్ధి యో అర్జున: సోహమేవతు ॥ వెలి 6/21

అర్జునుడెనేను, నేనే అర్జునుడను అన్నదే కృష్ణుని అంతిమ వాక్యము

అర్జునుడు వసుదేవాదుతో కలసి ఆబాల స్త్రీ వృద్ధులను హస్తినానగరమునకు కొనిపోవ నిశ్చయిస్తాడు. యదువంశీయుడు, కృష్ణుని మనుమడైన వజ్రుని ఇంద్రప్రస్థమునుకు రాజుగా చేయుటకు యేడవదినము ప్రయాణమగుటకు ఆందరూ నిర్ణయిస్తారు. మరునాడు వసుదేవుడు మహాప్రస్థానము చేయగా దేవకీ, భద్ర, రోహిణి, మదిర భర్తతో చితిని అధిరోహిస్తారు. మృతులదాహ శ్రాద్ధశాంతులు కావించిన పిమ్మట అర్జునుడు యేడవదినమున అందరిని వెంట నుంచుకొని రథమునెక్కి హస్తినానగరమునకు బయలు దేరుతాడు. వారు వెడలిన వెంటే సముద్రము ద్వారకను తనలో కలుపుకొనెను.

వారు పంచనది ప్రదేశమున విశ్రమించియుండగా దస్యుడైన గోపాలకులు, బహుసంఖ్యాక స్త్రీలను బలాత్కరముగా తీసుకొని పోసాగిరి. అర్జునుడు కొందరు దస్యులను చంపేడు కాని అతడు అన్ని దివ్యాస్త్రములు ప్రయోగ పద్ధతిని మరచిపోయేడు. మిగిలిన వారితో యెట్లో హస్తినానగరము చేరుతాడు.

వజ్రుని మాటలను వినక అక్రూరుని భార్యలు పరివ్రాజకులగుతారు. కృష్ణునిభార్యయైన రుక్మిణి, గాంధారి, శైఖ్య, హైమవతి, జాంబవతి అగ్ని ప్రవేశము చేసి ప్రాణములు వదులుతారు. సత్యభామ మొదలైన వారు తపస్సు చేసుకొనుటకు వజ్రుని రాజుగా అభిషిక్తుని చేసి మిగిలిన పురుషులను అతని మంత్రులగునట్లు చేస్తాడు.

అనంతరము అర్జునుడు బదరికాశ్రమమున వ్యాసుని కలుసుకొని యదువంశనాశనము, కృష్ణబలరాముల నిర్యాణము, పంచవ్రాదమున తన అసమర్థత తెలియజేయగా, మహర్షి అర్జునా! భూమి భారము తగ్గించి కృష్ణుడు అవతారము చాలించేడు. నీవుకూడా దేవతలకు ఆనందము కలిగించు మహార్ కార్యములను పూర్తిచేసితివి. మీ కార్యము పూర్తిఅయినది. మహా ప్రయాణము చేయుసమయము ఆసన్నమైనది.

శ్లో॥ యెనం బుద్ధిశ్చ తెజశ్చ ప్రతిపత్తిశ్చ భారత।
భవంతి భవకావేషు విపద్యంతె వి పర్యయె॥ మౌ 8/32

బుద్ధి, తేజస్సు, ప్రతిపత్తి మొదలైన వన్నియూ ప్రయోజనము కలిగినపుడే ఈశ్వర ప్రసాదమున అవివృద్ధిచెంది, కార్యానంతరము లోపము చెందును. (కావున దివ్యాస్త్రము పనిచేయుట లేదని విచారింపకుము) అని చెప్తాడు.

వ్యాసదేవుని వాక్యములచే అర్జునుని మోహము తొలగుతుంది. అనంతరము యుధిష్టిరుడు మహాప్రస్థానమునకు బయలు దేరగా మిగిలిన తమ్ములు, ద్రౌపది ఆతనిని అనుసరిస్తారు. అర్జునుడు మాత్రము గాండీవము, తుణీరద్వయము పరిత్యజించలేదు. లౌహిత సాగరతీరమున అగ్ని వారిని కలసుకొని అర్జునునితో గాండీవము, వరుణ దేవునకు తిరిగి ఇమ్మని కోరగా అతడు గాండీవము, తుణీరములను సముద్రములో విసర్జించుతాడు.

(మిగిలిన మహాప్రస్థాన విషయములు ధర్మరాజు చరిత్రలోనున్నవి)

ద్రౌపది, నకులుడు, సహదేవుడు పతనమైన పిమ్మట అర్జునుడు కూలిపోతాడు. అర్జునుని దశకు కారణమేమని భీష్ముడు ప్రశ్నించగా, యుధిష్టిరుడు అర్జునుడు ఒకే దినములో కౌరవులను నాశనము చేయుదునని ప్రతిజ్ఞకావించెను కాని చేయలేకపోయెను. తానే అందరినీ మించిన ధనుర్ధరుడనని అతడు తలంచెడి వాడు. ఆ అహంకారమువలననే

పతనమయ్యెను. ఆ పతనమే అర్జునుని మహాప్రస్థానము.

పాండురాజు దేనికొరకై మూడవ కుమారుని కోరుకున్నడో ఆ కోరికలన్నిటినీ అర్జునుడు తీర్చేడు. అతడెంతటి యోగో అంతభోగి. అతని చరిత్రలో త్యాగశీలత కూడా అధికమే. వీర్యశులక్నయైన యజ్ఞసేనిని తల్లి ఆజ్ఞప్రకారము మిగిలిన వారుకూడా ఆమెకు పతులగుటకు సానందముగా అంగీకరిస్తాడు. ఆతని తపోసంపన్నుడైన పూర్వజన్మవృత్తాంతము అనేకుల వలన విశదమౌతుంది. చిన్న తనమునుండి పట్టుదల యెకాగ్రత కలవాడు. కృష్ణునితో అతని సంపర్కము మధురమైనది. అతడు కృష్ణగత ప్రాణి. అతని జీవితములోని సంఘటనలు విచిత్రములు, విస్మయకరములు, అర్జునుడు మితభాషి, పెద్దలయెడ గౌరవ మర్యాదలతో ప్రవర్తించెడి వాడు. యెన్నడూ ఔద్ధత్యము ప్రకటింపలేదు. స్థిరుడు, ధీరుడు, గంభీర ప్రకృతి సంపన్నుడైన ఈతడు పనులలోనే తన ఇంగితము తెలియజేసినాడు. భీష్ముడు, విదురుడు, ధృతరాష్ట్రుడు, దుర్యోధనుడు మొదలైన వారందరూ అతని యెడ జాగ్రత్తగా ఉండేవారు. యెవ్వరి నోట అతనిపై నిందా వాక్యములు వినిపింపవు. బాహుబలమున, బుద్ధిబలమున, శస్త్రబలమున అతడు అనన్యాసాధారణుడు. అర్జునుడు ఆచార్య ద్రోణుని శ్రేష్ట శిష్యుడు. భీష్ముని ప్రియ పౌత్రుడు. పాండవులలో సర్వశ్రేష్టుడు. ఈ మహా యోధుని మనస్సుమాత్రము కోమలమైనది. అందువలననే భక్తి, స్నేహములతో కర్తవ్యచ్చుతుడైనపుడు కృష్ణుడు తన ప్రభోధ వాక్యములతో అతనిని ఋజు మార్గమునకు తెచ్చెడివాడు. మహాపురషుడై కృష్ణుని భగవద్గీతామృతము వినుటకు అతడు తగిన పురుషుడు. శ్రీ కృష్ణుడే స్వయముగా అతని రథసారధియై గౌరవిస్తాడు. శ్రీమద్భాగవతం లోని ఆఖరి శ్లోకములో సంజయుడు దృతరాష్ట్రునితో ఇలాగంటాడు.

శ్లో॥ యత్ర యోగేశ్వర: కృష్ణో తత్ర పార్థో ధనుర్ధర:।
తత్రశీర్విజయో భూతి ధృవా నీతి మతిర్మర:॥

యెక్కడ యోగిశ్వరడైన కృష్ణుడు, అర్జునుడ ఉంటారో అచ్చట నిశ్చయముగా కళ్యాణము విజయము, ఐశ్వర్యము , నీతి, ఉంటాయి. అన్నదే నా అభిప్రాయము.

## 19. అభిమన్యుడు:

అంశావతరణ అద్యాయమున ఇలా వర్ణించబడినది.

శ్లో॥ యంతు వర్చా ఇతి ఖ్యాతా: సోమ పుత్ర ప్రతాపవాన్।
సోహాభిమన్యు బృహత్కీర్తి అర్జునస్య సుతో భవన్॥ ఆది 67/112

సోముని కుమారుడు వర్చుడనువాడు అర్జునుని కుమారుడు గా జన్మించెను. అతడె ప్రఖ్యాతిని పొందిన అభిమన్యుడు.

కృష్ణుని చెల్లెలు, సుభద్ర, అభిమన్యుని జనని. అభిమన్యుడు వీరోచితమైన రూపము కలావాడు.

శ్లో॥ దీర్ఘ బాహు మనోసుకం వృష బాక్ష మరిందమమ్।
సుభద్రా శుషువే వీర మభిమన్యుం నర ర్ష భ మ్॥
అభిశ్చ మన్యుమాం శ్చైవ తతస్తు మరిమర్ధనమ్ ।
అభిమన్యు మితి ప్రాహుర ర్జునీం పురుష ర్షభమ్ ॥ ఆది 221/66,17

కృష్ణస్య సదృశం శౌర్య వీర్య రూపె తధా కృతౌ॥ ఆది 221/77

దయితశ్చక్ర హస్తస్య బాలయె వాస్త్ర కోవిద। వి 72/8

దీర్ఘమైన బాహువులు, విశాలవక్షః స్థరము, అకర్ణాంత విశాల నేత్రములు కలవాడు అభిమన్యుడు. నిర్భీకుడు, వీరపురుడు అయిన అతని, అభిమన్యుడను పేరు సార్ధకమైనది. శౌర్య, వీర్య, రూప, ఆకృతులలో కృష్ణునితో సమానమైనవాడు. ముఖ్యముగా అతడనిన కృష్ణునకు మిక్కిలి అభిమానము.

పుట్టినప్పటి నుంచి కృష్ణుని స్నేహ వాత్సల్యములతో పెరిగేడు. అర్జునుడు తండ్రివద్దనే అన్ని శస్త్రవిద్యలను నేర్చుకొనెను. అస్త్రవిద్యలలో తనతో సమానుడై నందులకు మిక్కిలి సంతసిస్తాడు. అర్జునుడు ద్రౌపది కుమారులు కూడా అర్జునునే గురువుగా గ్రహించి శస్త్రవిద్యలన్నీ నేర్చుకున్నారు. పురోహితుడైన ధౌమ్యుడు కుమారులు క్షాత్రోచిత సంస్కారములు కావించెను. అతడే వేదాది విద్యలు వారికి నేర్పించెను. దేవతుల్యులైన ఆ కుమారులను గాంచి పాండవులు ఆనందమునకు అవధులులేవు.

పాండవుల అరణ్యావాసకాలమున అభిమన్యుడు మేనమామల ఇంట ద్వారకానగరమున నివసించెను. అరణ్య అజ్ఞాతవాస కాలానంతరము విరాటరాజు కుమార్తె ఉత్తరతో అభిమన్యుని వివాహము నిశ్చయమైనది. యుధిష్టిరుడు పంపిన దూతవలన ఈ వార్తను ఆహ్వానమును పొంది కృష్ణుడు, బలరాముడు, ఆత్మీయులతో అభిమన్యుని వెంటనిడుకొని విరాటనగరమునకు వచ్చిరి. మహా సంరంభముతో ఉత్తరా – అభిమన్యుల వివాహము సుపన్నమాయెను.

యుద్ధాలు ఆరంభమునకు ముందు దుర్యోధనుడు ఇరుపక్షములలోని యోధులు

శక్తి సామర్ధ్యములను ప్రశ్నింపగా

**భీష్ముడు**

శ్లో॥ ద్రౌపదేయ మహారాజా సర్వేపంచమహారథః।

......................................................................................

అభిమన్యు ర్మహాబాహు రథయూధసయుధసః
సమపార్థన సమరె వాసుదేవెన చారిహ।
లభ్ధాస్త్ర చిత్ర యోధీచ మనస్వీచ ధృడవ్రతః॥ ఉ 169/1-3

మహారాజా! ద్రౌపది కుమారులు ఐదుగురు మహారధులు. మహాబాహుడైన అభిమన్యుడు మహామహా రథుడు. సమరములో ఈ శత్రు హంతడు కృష్ణార్జున సమానుడు యేకగ్రత, ధృడసంకల్పము కలవాడు.

ధృతరాష్ట్రుని తో సంజయుడు, అభిమన్యుని విషయమై ఇలా అంటాడు.

శ్లో॥ యేచ కృష్ణే గుణాః స్ఫీతాః పాండవేయాచజెగుణః।
అభిమన్యు కివైకస్థా దృశ్యాంతె గుణ సంజయాః॥
యుధిష్టిరస్య ధైర్యణ కృష్ణస్య చరితెన చా॥
కర్మభి భీమసేనస్య సదృశో భీమకర్మణః॥
ధనుంజయస్య ఉపేణ విక్రయేణ శృతినచా।
వినయాత్ సహదేవస్య సదృశో నకులస్యచ ॥ ద్రో 33/8-10

కృష్ణనిలోను, పాండవులలోను ఉన్నసుగుణములన్నియు అభిమన్యునియందు కలవు. పనులలో భీమకర్ముడైన భీమునితో సమనామైన వాడు. రూప, విగ్రమ, విద్యలలో ధనుంజయుని వంటివాడు. వినయమున నకుల సహదేవుని వంటివాడు.

ఈ రెండు వర్ణనల బట్టి అభిమన్యుడు అల్పవయస్కుడైనను సుదర్శనుడు, విద్వానుడు, మహావీరుడు, సచ్చరిత్రుడైన పురుషసింహమని పిలుస్తుంది.

యుద్ధమున పదమూడవ దినమున ఆచార్య ద్రోణుని ఆదేసానుసారము, దుర్యోధనుడు, సంశప్తకులచే అర్జునుని యుద్ధముకు ఆహ్వానింపగా, అర్జునుడు దక్షిణ సమరాంగమునకు చనెను. ఆసమయమున సర్వసేనాదిపతియైన ద్రోణుడు తనసైన్యమును చక్రాకారవ్యూహమున నుంచెను. కర్ణుడు, ధుఃశ్శాసనుడు, కృపాచార్యుడు, దుర్యోధనుడు, ద్రోణాచార్యుడు, అశ్వత్థామ,జయద్రధుడు యెడుగురూ కలసి పాండవసైన్యము నాశనము చేయసాగిరి. దుర్భేధ్యమైన చక్రవ్యూహమును గాంచి యుధిష్టిరుడు, అభిమన్యునితో

కుమారా! నీవు అర్జునుడు, కృష్ణుడు, ప్రద్యుమ్నుడు, మాత్రమే చక్రవ్యూహమును ఛేదించుటయే నేర్చుకొంటిరి, కాని విపత్కమయమున వ్యూహమునుండి బయటకు వచ్చు నేర్పుమాత్రము నాకు లేదు. అని తెలిపెను.

ఆతని మాటలు విని, యుధిష్టిరుడు, భీముడ, వత్సా ! వ్యూహము ప్రవేశించుటకు మార్గము యెర్పచినంతమాత్రమున మేము లోనికి ప్రవేశింతుము. అని ఉత్సాహముగా పలికిరి.

పెద్దనాన్న చెప్పిన విధముగా తరుణ వయస్కుడైన అభిమన్యుడు ద్రోణుని వ్యూహమును ఛేధించి లోనికి ప్రవేశించెను. అతని విక్రమమునకు యెందరో శత్రుసైనికులు మరణించిరి. సప్తరధులు ప్రతియొక్కరూ అతని ధాటికి ఆగలేక ఆందోళన పడిరి.

మహాదేవుని వరమచే జయద్రధుడు అజేయుడై వ్యూహద్వారమున రక్షించచుండెను., భీముడు, సాత్యకి, ధుష్టద్యుమ్నుడు మొదలైన వీరులు శతవిధముల ప్రయత్నించి యూ అభిమన్యుని సహాయార్థము వ్యూహమును ప్రవేశించలేక పోతారు.

పురుషసింహుడైన అభిమన్యుడు యేకాకియై యుద్ధముచేయుచూ క్రమముగా అలసిపోయెను. ద్రోణుడు, కర్ణుడు మొదలైన వీరులు పదేపదే అతనిచే ఓడింపబడి తుదకు క్రోధముతో అందరూ కలసి మూకుమ్మడిగా అతనిని ఆక్రమించి, ఖడ్గము, ధనస్సు, కవచము, మొదలైనవి ఒకొక్కొరూఛిన్నాభిన్నము చేసిరి ధు:శ్శాసనుని కుమారుడు అభిమన్యుని సారధిని, అశ్వమును గదతో మోది చంపగా, గత్యంతరము లేక రథముదిగి అతనితో గదాయుద్ధమునకు సంసిద్ధుడయ్యెను. ధు:శ్శాసనుని కుమారుని గద తీవ్రమైన వేగముతో అభిమన్యుని శిరస్సు తాకగా నేల కూలిపోతాడు. మరి ఇకలేవలేడు.

అభిమన్యుని మృతిసమయమునకు ఉత్తర అంతస్థ అభిమన్యుని కుమారుడే పరీక్షితుడు.

### 20. ఘటోత్కచడు:

భీమసేనుని పెద్దభార్య హిడింబి కుమారుడు ఘటోత్కచుడు ఘటోత్కచుని ఆకృతి అతిభీషణమైనది.

శ్లో॥ ప్రజజ్ఞె రాక్షసీ పుత్రం భీమసేనా న్మహబలమ్।
విరూపాక్షం మహావక్త్రం శంఖకర్ణం విభీషణమ్।
భీమనాదం సుతామ్రేష్టాం తీక్ష్ణ దంష్ట్ర మహాబలమ్ ॥ ఇత్యాది ఆది 155/31-39

రాక్షసి హిడంబి కుమారుని కన్నులు పెద్దవై విరూపములు. పెద్దనోరు. శంఖపు ఆకారపు చెవులు. కంఠస్వరము అతి భయంకరమైనది. పెదవులు తామ్రవర్ణములు. పెద్దతీక్ష్ణమైన దంతములు, దీర్ఘమైన నాసిక, విశాలము, కఠినము, ప్రశస్థమైన వక్షస్థలము కలవాడు. అతివేగము కలవాడు. బలశాలి ఇతడు జన్మించగానే పెరిగిన శరీరముతో యువకునివలె ఉండెడి వాడు. ఇతడు పుట్టిననపుడు ఘటోత్కచుడని పేరిడిరి.

ప్రయోజనము కలిగినపుడు స్మరింపగానే మీ వద్దకువత్తును. అని ఘటోత్కచుడు నాయనమ్మ, తల్లి, తండ్రి, పితృవ్యుల వద్దశలవు తీసుకొని ఉత్తరదిశగా చనెను.

వనవాసకాలము పాండవులు పయనించుటకు కష్టపడుచున్న సమయమున తలచుకొనగానే ఘటోత్కచుడు వచ్చి, తన అనచరులతో, ద్రౌపదిని తాను మోయుచూ, అనుచరులు పాండవులను, మునులను తీసుకొని రాగా గంధమాద వన పర్వతమున చేర్చుతాడు. ఇట్లు పాండవులతో కొంకాలము నివసించి వారికి సహాయపడతాడు, ఘటోత్కచుడు.

కురుక్షేత్రసంగ్రామము ఆరంభమైనపుడు ఘటోత్కచుడు, ఘోరకాపులైన అరక్షోహిణి రాక్షససైన్యముతో తండ్రులను సహాయపడుటకు వచ్చేను ఆసేనల అస్త్రములు శూల, ముద్గర, ప్రస్థరఖండ, వృక్షఖాండములు.

శ్లో॥ శూల ముద్గర ధారిణ్యా శైల పాద సహస్తయా।
రాక్షసాం ఘోరరూపేణా మేక్షహిణ్యా సమానృత: ॥ ద్రో 154/61

ఘటోత్కచుని రథము, ధ్వజము వర్ణించబడ్డాయి. అతని రథము ఇనుముతో చేయబడింది. భల్లూక చర్మముతో కప్పబడినది. మేఘగర్జనమువలె చప్పడు చేసేడిది అశ్వములు, యెనుగులు, కాకుండా యేనుగులవంటి జంతువులచే లాగబడేది. రథపు ధ్వజమున గ్రద్ద చిహ్నము ఉండేది. పతాకము యెఱ్ఱరంగుది.

ఘటోత్కచుడు మాయనవలంభించి, అంతరీక్షమునుంచి రాత్రులందు కూడా యుద్ధముచేయు నేర్పుకలవాడు. యుద్ధము పదునాల్గవదినపు రాత్రి ఘటోత్కచుని యుద్ధకౌశలముచే కౌరవసేనలు త్రాహి, త్రాహి, అనసాగెను. కర్ణుడు కూడా ఘటోత్కచునిచే ప్రయోగింపబడిన ఆయుధమునకు వెరుగుచెందుతాడు. దుర్యోధనాదులు కోరగా, తుదకు, అర్జున ప్రయోగార్థమై ఉంచుకొన్న వైజయంతి అస్త్రము ఘటోత్కచునిపై ప్రయోగిస్తాడు. ఆ శక్తి ఘటోత్కచుని మర్మస్థలమున తగులుగా

శ్లో॥ పత ద్రక్షం స్వెనకామిన తూర్గమతిప్రమాణిన వివర్ధతాత।

ప్రియం కుర్వాన్ పాండువా నాం గతాసవా అక్షౌహిణం తన తూర్ణాంజఘున॥ 177/62

ఆయువు పట్టున ఆయుధము తగులగా రాక్షసుడు పాండవులకు మేలు చేయటకు దేహమును యెన్నోరెట్లు వృద్ధిపరచి గతాశుడై సైనికులపై పడగా అతని శరీరము క్రిందనలిగి అక్షౌహిణి సైన్యము నాశనమయ్యేను. అని సంజయుడు, ధృతరాష్ట్రునితో చెప్తాడు.

అర్జునిని వధించుటకై యెంతో జాగ్రత్తగా కర్ణుడు దాచుకున్న అస్త్రము, ఘటోత్కచునిపై వేయబడటచే కృష్ణుడు యెంతో ఆనందిస్తాడు. దీనికి రెండు కారణాలున్నాయి. అర్జునుడు రక్షింపబడ్డాడన్నది ఒకటి.. దేవవిద్వేషియైన ఘటోత్కచుడు నేడు మృతి చెందక పోయిన ఆతనిని వధించుటకు కృష్ణుడు మళ్ళీ అవతారం యెత్తవలసివచ్చేది. అన్నది రెండవది ఈ విషయమునే కృష్ణుడు అర్జునునితో చెప్తాడు.

ఘటోత్కచుని మృతికి ధర్మరాజు మిక్కిలి విలపించేను తనను ఓదార్చుచున్న కృష్ణునితో అతడు.

శ్లో॥ విమృజ్యనేత్రి పాణిభ్యాం కృష్ణం వచన నబ్రవీత్ । ఇత్యాది ద్రో 182/26

రెండు చేతులతో కన్నీరు తుడుచుకొనుచూ మహానుభావా! అకృతజ్ఞత బ్రహ్మహత్యాసమానము అర్జునుడు దివ్యస్త్రములకొర్కై దేవలోకమునకు చనిన సమయమున ఘటోత్కచుడు బహుకాలము మాతో ఉన్నాడు. ద్రౌపదిని యెన్నోస్థలములకు మోసుకొని వచ్చేవాడు. యుద్ధ క్షేత్రమున అతని విక్రమము వర్ణనాతీతము అతడు మాకు యొక ఇష్టుడు భక్తుడు, నేను అతనిని సహదేవునివలె ప్రేమతో చూచుకునేవాడిని. అభిమన్యుడు మీరులేని సమయమున వధింపబడ్డాడు. కాని ఇది మీ సమక్షంలోనే జరిగింది. మీరుకూడ అతనిని రక్షించలేక పోయెరన్నదే నాబాధ అని పలుకగా కృష్ణుడు, వ్యాసమహర్షి మృదువచనములతో అతనిని ఓదారుస్తారు.

ఘటోత్కచుని కుమారుడు అంజనపర్వుడు కూడా కురుక్షేత్రయుద్ధమున యెనిమిదవ దినమున బకరాక్షసుని స్నేహితుడు, భీముని శత్రువు అయిన ఆర్యశృంగి అనురాక్షసుని ఖడ్గాఘాతమున మరణించేడు.

## 21. పరీక్షిత్తుడు:

పంచపాండవులలో అర్జునుని యొక్క వంశము మాత్రమే నిలబడ్డాది. మిగిలిన వారి కొడుకులందరూ నిస్సంతానముగానే మరణించేరు పరీక్షిత్తుని తండ్రి అభిమన్యుడు. తల్లి విరాటరాజుకుమార్తె ఉత్తర. పితృవధకు కుపితుడైన అశ్వత్థామ బ్రహ్మశిరోఅస్త్రమును పాండవశూన్యము చేయదలంపుతో ప్రయోగించి, వ్యాస నారదాది మునులు కోరగా దానిని

మరల్చలేక, పాండవులను యేమియూ చేయలేక ఉత్తరాగర్భస్థ శిశువుపై దానిని ప్రేరేపిస్తాడు.

ఉపాయాంతరము కానక ఈషికా రూపమున, అస్త్రమును ఉత్తరాగర్భములో నున్న బిడ్డపై ప్రయోగించేనని వ్యాసమహర్షితో చెప్తాడు.

శ్లో॥నచశక్తోహస్మి భగవాన్ సంహక్తుం పునరుద్యతమ్।
యెత దస్త్ర మతస్త్వెవ ఉత్తర గర్భషు విశృజ్యామహం॥ సౌ 15/32

భగవన్! ఈ మహాస్త్రమును వెనుకకు మరల్చు శక్తి నాకులేదు. అందువలన నేను ఉత్తర గర్భముపై ఈ అస్త్రమును నిక్షేపముచేయుచున్నాను అని అంటాడు.

ఆసమయములోనే కృష్ణుడు, అశ్వత్థామతో, గర్భస్థశిశువు మృతుడై జన్మించినను, దీర్ఘజీవి అవుతాడని, శిశుహంతకుడన్న మచ్చ అశ్వత్థామకు పోదని అంటాడు.

ధర్మరాజు అశ్వమేధయాగమునకు సన్నాహములు చేయసాగెను. కృష్ణుడు, బంధువులతో హస్తినానగరమునకు వచ్చెను. ఆ సమయమున పరీక్షిత్తుడు మృతావస్థయందు జన్మించేడు. అంత:పురము స్త్రీలరోదనతో నిండిపోయింది. కుంతి, సుభద్ర, ద్రౌపది, యెడుస్తూ కృష్ణుని సమీపించి కరుణించమని వేడు కుంటారు. కృష్ణుడు వారికి ధైర్యముచెప్పి సూతికాగృహము ప్రవేశించగానే ఉత్తర దీనముగా విలపించసాగేను. ఆ దృశ్యముచూచి కృష్ణుడు కూడా చలించిపోతాడు. కృష్ణుడు అందరినీ ఓదారుస్తూ, శిశువు ప్రాణములు పొందేటట్టు చేస్తానని ప్రతిజ్ఞ చేస్తాడు. అతడు వారితో

శ్లో॥ యధా సత్యంచ ధర్మంచు మయి నిత్యం ప్రతిషితౌ
తధా మృత: శిశురయం జీవితా దభిమన్యుజ: ॥ అశ్వ 69/22

నేను యెన్నడూ సత్యము, ధర్మము తప్పలేదు. ఆసత్యధర్మముల బలముతో అభిమన్యుడు జీవితుడగుగాక అని అంటాడు.

కృష్ణుడు ఇలాగనేసరికి మృతశిశువు శరీరములో చలనము కలుగుతుంది. కృష్ణుని దయతో బ్రహ్మశిరోఅస్త్రము ప్రతిసంహతమైనందులకు అందరూ ఆనందించెరు. ఉత్తర కుమారుని ఒడిలోనికి తీసుకొని కృష్ణుని పాదములపై వ్రాలుతుంది. కృష్ణుడు బహు ధనరత్నములు బహుమతిగా ఇచ్చి బాలకుని ఆశీర్వదిస్తాడు.

శ్లో॥...నామ చాస్య కరోత్ ప్రభూ:।
పితూస్తవ మహారాజ సత్యజ్ఞాతో హ్యారుభిమన్యుజ:
పరీక్షితే కులే యస్మజ్ఞాతో వ్యారుభిమన్యుజ:
పరీక్షిదితి మా మస్య భయంతి త్య్రబనీవీత్తదా॥

(వైశంపాయునుడు జనమేజయునితో అంటున్నాడు)మహారజా!

సత్యసంధుడైన జనార్ధనుడు మీ తండ్రి నామకరణము చేసెను.

ఆసమయమున అతడు అభిమన్యుని ఈ కుమారుడు పరక్షీత (వంశధరుల మృత్యుతో లప్తప్రాయమైన) వంశమున జన్మించేడు కావున ఈతని పేరు పరీక్షత్త దగుగాక అని పలికెను.

శ్రీమద్భాగవతములో (1/12/16) విష్ణు (కృష్ణుని) వలన జీవనము పొందేడు కావున అతనికి విష్ణురాతుడని కూడా పేరుకలిగింది. పరీక్షిత్తుడు సమయంకాకుండానే ఆరవనెలలో తల్లిగర్భము నుండి భూమిష్టుడయ్యేడు.

కృపా చార్యునివద్ద పరీక్షిత్తు శస్త్ర విద్యాలాభము పొందెను. పరీక్షిత్తు ఇతర విద్యాశాస్త్రములందు కూడా ప్రవీణుడయ్యెను. వైశంపాయనుడు జనమేజయునితో ఇట్లనెను.

శ్లో॥ ధనుర్వెదతు శిష్యాహ భృన్నప: శారద్యతస్యస:।
గోవిందస్య ప్రియశ్చాశీత్ పితా త్ జనమేజయ:॥

..........................................................................................................................................

రాజధర్మార్థ వంశలో యక్త సర్వ గుణైవృతా :॥
జితెంద్రియశ్చాత్మ వాంశ్చ మెధానీ ధర్మసేవితా
షడ్ వర్గ జిన్ను బుద్ధి నీతి శాస్త్ర విదుత్తరు: ఆది 49/13-16

ఈ వర్ణనవల్ల పరీక్షిత్తుడు సద్గుణ సంపన్నుడని తెలుస్తుంది. అతడు మద్రేశ్వరుని కుమార్తె మాద్రవతిని వివాహమాడెను. వారి కుమారుడు జనమేజయుడు.

పరీక్షిత్తు వయస్సు 36 సంవత్సరములపుడు కృష్ణుడు అవతారము చాలించేడు. హస్తినా నగరమున కూడా యెన్నో అశుభ సూచనలు కనిపించేయి. ఇక పాండవులు మహాప్రస్థాన సమయము అసన్నమైంది. యుదిష్టిరుడు, పరీక్షిత్తుని హస్తినానగర సింహాసనమున కూర్చుండ బెట్టి, అతని చూచు భారము సుభద్ర, యుయుత్సుడు, కృపాచార్యులకు అప్పగించి, ద్రౌపది, తమ్ములతో బయలుదేరెను.

పరీక్షిత్తుడు ఇరవై నాల్గు సంవత్సరములు ప్రజారంజకముగా రాజ్యమేలెను. అతని దేహత్యాగ వివరణ దయపుట్టిసుంది. అరవైసంత్సరముల వయస్సులో అతడు మరణించెను. జనమేజయుడు వేసిన ప్రశ్నకు మంత్రులు ఇలాగన్నారు. రాజా! నీ తండ్రి, పాండునృపతివలె మృయాసక్తికలవాడు. ఒకమారు అతడు వేటకు వెడలి, ఒక లేడిని గాంచి బాణము వేయగా గాయపడి పారిపోయెను. రాజు దాని వెంట చనెను. బహుదూరమేగిన పిమ్మట రాజు ఆ లేడిని కానక, వెనుకకు మరలెను. అలసియున్న

పరీక్షిత్తు మహారాజు మార్గమున ఒక ముని ఆశ్రమము గాంచి ధ్యాన మందున్న మునిని గాంచి, ప్రశ్నించిన అతడు జవాబు ఇవ్వక పోగా కోపముతో ముని మౌనవ్రతము తెలియక ప్రక్కనే చచ్చిపడియున్న ఒక పామును అతని మెడలో వైచి రాజధానికి చనెను. మనికూడా రాజును ఆపలేదు. ఆశాంతప్రకృతి మునిపేరు శనీకుడు. అతని కుమారుడు శృంగి ఆబాలకుడు తేజస్వి కోపస్వభావి. అతడు తండ్రికి జరిగిన అవమానము స్నేహితుని వలన విని కోపంతో శాంత స్వభావుడైన నా తండ్రి మెడలో మృత సర్పమును వైచిన వ్యక్తి తక్షక నాగునివలన నేటికి యేడవ దినమున కాటు వేయబడి మృతి చెందుగాక అని శపించెను.

ముని శమీకుడు కుమారుని వలన ఆ వృత్తాంతము విని, విచారించి, గౌరముఖదను శిష్యుని రాజు వద్దకు పంపి సంగతి తెలిపి హెచ్చరించెను. మునిపుత్రుని శాపము వ్యర్థము కాలేదు. రాజభవనమున ఉన్న నృపతి తక్షక దంశనము వలన మరణించెను ఆదిమేము స్వమయముగా చూచితిమి అని తెలిపిరి.

(శమీకుని శిష్యునివలన తనకు రాబోవు మృతువు నెరింగిన పరీక్షిత్తుడు జీవన్ముక్తుడు, మహాపురుషుడు అయిన శుకమహర్షి వలన శ్రీ మద్భాగవతము వింటాడు.

## 22. జనమేజయుడు:

పరీక్షిత్తుమహారాజునకు మద్రమతి వలన నలుగురు కుమారులు కలిగిరి. వారు జనమేజయుడు, శృతసేనుడు, ఉగ్రసేనుడు, భీమసేనుడు. జనమేజయునిది తప్ప మిగిలిన వారి జీవన వృత్తాంతము భారతములో ఉల్లేఖించబడలేదు. తండ్రి చనిపోయిన తరువాత జనమేజయుడు పిన్న వయస్సులోనే సింహాసనము అధిరోహించెడు.

నృపం శిశుం తస్య సుతం ప్రచక్రిరె — ఆది 44/6

చాల వేనాభిషిక్తత్వం ప్రచక్రిరే । — ఆది 49/18

అతడు చాలకాలము జీవించెను. అతని విద్యాభ్యాసవిషయము మనకు తెలియదు. అతని వీరత్వపరిచయము కాకపోయినను, ప్రాసంగికముగా అతడు విద్యానుడని, గుణ ద్రోహి అని తెలుస్తుంది.

జీవపుష్టము జనమేజయుని భార్య, ఆము కాశీరాజు సువర్ణవర్మ కుమార్తె, వపుష్టమకు ఇద్దరు కుమారులు జన్మించేరు. శతానీకుడు, శంకకర్ణుడు శతానకునిభార్య విధర్భరాజపుత్రిక, వారి కుమారుడు అశ్వమేధదత్తుడు. (కురువంశములో ఆఖరిగా అశ్వమేధదత్తుని పేరు మహాభారతంలో ఉల్లేఖించబడినది.)

మహాభారత కథ విన్న మొదటి వ్యక్తి జనమేజయుడు. అతడు చేసిన సర్పయాగంలో గురువు ఆదేశానుసారం వైశంపాయనుడు అతనికి భారత కథ చెప్తాడు.

జనమేజయుడు తమ్ములను కురుక్షేత్రంలో ఒకదీర్ఘకాలిక యజ్ఞం చేస్తాడు. అతని తమ్ములు యజ్ఞస్థలమును చేరిన కుక్కను కొట్టి తరిమి వేయగా, అది తల్లివద్దకు మొరుగుచూ దీనముగా చేరగా దేవశుని కోపముతో, నాకుమారుడు మీ యజ్ఞము పాడుచేయలేదు. మీరు అన్యాయముగా కొట్టితిరి. కనుక అతర్కితముగా భీతులు కందు అని శపించెను.

దేవసుని శాపమునకు జనమేజయుడు, భయపడతాడు. విచారిస్తాడు. యజ్ఞము పూర్తియైన పిమ్మట వారు హస్తినానగరమునకు తిరిగివచ్చిరి. జనమేజయుడు తమ్ములు చేసిన పాపకృత్యపరిహార్థము శాంతి చేయించుటకు తగిన పురోహితుని వెదుకసాగెను. ఒకనాడు వేటకు వెడలిన రాజు ఒక ముని ఆశ్రమమును చూచెను. అది శ్రుతశ్రవుడను ఋషి ఆశ్రమము. అతనికి తపోసంపన్నుడైన సోమశ్రవుడను కుమారుడు కలడు. నృపతి, సోమసోవశ్రవుని పురోహితునిగా వరించుగోరిన శ్రుతశ్రవుడు, నా కుమారుడు సర్పగర్భమున జన్మించెను. అతడు మహాతపస్వి, సంగీతుడు. ఇతడు మహాదేవుని శాపమును తప్ప, ఇతర పాపకృత్యము లేవైనను, వాటిశాంతిక్రియ చేయగల సమర్థుడు. కాని ఇతడు బ్రాహ్మణులు అడిగినది లేదనని వ్రతానుష్టానము చేయువాడు. దీనికి నీ అభ్యంతరము లేక పోయిన తప్పక నాకుమారుని పురోహితునిగా తొడ్కొని చనుము అనిన అందులకు జనమేజయుడు ఆనందముగా అంగీకరించి నమస్కారపూర్వకముగా ఋషి కుమారుని హస్తినానగరమునకు తీసుకొని వచ్చి తమ్ములు, నేను ఈ మహానుభావుని పురోహితునిగా తీసుకొని వచ్చితిని ఈతని ఆజ్ఞానుసారము రాజ్యము నిర్వహారముగా పాలింపుడు అని పలికిన వారు అటులనే మెసలసాగిరి.

ఒకపుడు జనమేజయుడు తక్షశిలా నగరమును జయించి, హస్తినానగమునకు తిరగివచ్చెను.

వేదుడను పండితుడు జనమేజయుని యొక్కయు,పౌష్యుడను రాజుయొక్కయు ఉపాధ్యాయుడు ఉథంకుడను వేద శిష్యుడు పౌష్యని వద్దనుంచి కుండలములను గురువుకు దక్షిణగా ఇచ్చుటకై తెచ్చు సమయమున తక్షకుడు అవి అపహరించెను. అతికష్టముతో ఉదకుడు వాటిని తిరిగి పొంది, తక్షకునిపై క్రోధముతో అతనికి కీడు జేయదలంచి, హస్తినానగరమునకు వచ్చెను. అతడు జనమేజయుని చేరి ఆశీర్వదించి

శ్లో॥అన్యస్మిన్ కరవీయె తు కోశ్య పార్థివ సత్తమా।
బాల్యది వాన్యదేవ త్యం కురషే నృపసత్తమా॥ ఆది 3/174

హేనృపసత్తమా! నీవు అవశ్యముగా చేయవలసిన కార్యములను వదలి జాలకునివలె ఇతరమైన రాజ్యములు జయించుట మొదలైనవి) కార్యములను

చేయుచున్నావు. అని అనగా జనమేజయుడు, మునివరా! నేను ధర్మమార్గము నవలంభించి రాజ్యము చేయుచున్నాను. నేను అవశ్యము నెరవేర్చ వలసిన కార్యమేదో దయచేసి తెలియజేయుడు అని ప్రార్థింపగా ఉదంకుడు

శ్లో।।తక్షకేన మహే,ద్రేంద్ర యెన తెహింసిత: పితా।
తస్మై ప్రతికురుష్య త్యం పన్నపాయ దురాత్మనే।। ఇత్యాది ఆది 3/178-185

నృపశ్రేష్టా! దురాత్ముడైన పన్నగుడు తక్షకుడు నీ తండ్రి పరీక్షిత్తును కాటు వేసి హత్య చేసేను. నీవు వానిపై పగ తీర్చుకొనుము. నీ తండ్రికి కీడు చేసిన వానిపై ప్రతీకారము తీర్చుకొను సమయము ఆసన్నమైనదని నేను భావించుచున్నాను. నిరపరాధియైన నీ తండ్రి తక్షకుడు కాటు వేయగా మొదలు నరికిన వృక్షము వలె అన్యాయముగా చంపెను. రాజును రక్షించుటకై వచ్చుచున్న కశ్యపుడును విషవైద్యుని ఆ దుర్మాత్ముడు వెనుకకు పంపించి వేసెను. రాజా! నీవు వెంటనే, సర్పయాగము ఆరంభించి పాపాత్ముడైన ఆ తక్షకుని భస్మము కావింపుము. నా అభిప్రాయము కూడా తీరును. గురదక్షిణ సమయమున దుర్మాత్ముడు నాకు చీకాకులు కలిగించేడు.

శ్లో।। యెతచ్ఛృత్యా తు నృపతిస్త క్షకాయచు కోపకా।
ఉదంకవాక్యహనిషా దోష్తోగ్ని ర్హహిషా యధా।।
అపృచ్ఛసే తదా రాజా మంత్రి నత్యాం సుదో:ఖకా:
ఉదంకస్యేవ సాన్నిధ్యే పిత: స్వర్గ గతి ప్రతి।। ఆది 3/188, 187

ఉదంకుని ఈ మాటలు విని జనమేజయుని కోపము అగ్నిలో వేసిన ఘృతమువలె ప్రజ్వరిల్లింది. (అతనికి ఈ విషయము ఇంతకు ముందు తెలియదు) ఉదంకుని సమక్షమునే మంత్రుల వలన సంగతి అంతయూ తెలుసుకుంటాడు. ముఖ్యముగా విషవైద్యుడైన బ్రాహ్మణుడు కశ్యపుని రాకను ఆపినందులకు తక్షకునిపై అత్యంతకుపితుడౌతాడు. జనమేజయుడు. తండ్రి గోజనీయమైన మృతికి కొంతవడి ధు:ఖించి, మంత్రలతో తక్షకునికి తగిన శిక్ష విధింప తలంచుచున్నాను. శృంగిశాపము కారణము మాత్రమే! అమిత ధనురాశులను కశ్యపునకు ఇచ్చి తక్షకుడు తన గొప్పతనము ప్రకటించేడు. నా పితృహంతుకునిపై పగతీర్చుకొని, మహానుభావుడైన ఉదంకునకు కూడా ఆనందము చేకూర్చెదను. అని పలికి-

శ్లో।। యెవముక్తా తత: శ్రీమాన్ మంత్రిభిశ్చాను మోదిత:
ఆరురోహ ప్రతిజ్ఞాం స సర్పసత్రాయ పార్థివ:।। ఆది 51/1

ఈ విషయమై మంత్రులతో సంప్రదించి, వారి ఆమోదము పొంది జనమేజయుడు

సర్పక్రతు అనుష్టానముచేయ ప్రతిజ్ఞా బద్ధుడయ్యెను.

ఋత్విక్కులు, పురోహితులు, మొదలైన వారు రాజు అనుజ్ఞ ప్రకారము యజ్ఞరునకు కావలసిన వస్తువులన్నియు సమకూర్చిరి రాజు సర్పయజ్ఞమునకు దీక్షవహిస్తాడు.వేదవిదులైన పండితుల ఆజ్ఞానుసారము తక్షశిలలో యజ్ఞస్థానము కొలిచి నిర్ణయిస్తారు. అనంతరము వాస్తు విద్యా విశారుదుడైన సూత్రధారుడు రాజును కలసుకొని, స్థానకాలములనుసరించి, యజ్ఞమునకు ఒక బ్రాహ్మణుని వలన ఆటంకము కలుగ వచ్చునని తెలియజేయగా, జనమేజయుడు దెవారికునితో తన అనుమతి లేకుండా యెవ్వరినీ లోపలకు పంపవద్దని ఆజ్ఞాపిస్తాడు.

యధా సమయమున యజ్ఞము ఆరంభమయ్యెను. మంత్రబలమున సర్పకులము ప్రజ్వలించుచున్న అగ్నిలో పడి మాడిపోసాగెను. వేదవ్యాసుడు, కౌత్సుడు, చండభార్గవుడు, శ్వేతకేతుడు, అసితుడు, దేనలుడు మొదలైన వేదజ్ఞులైన మునులు ఆ మహాయజ్ఞము యొక్క వేరు వేరు పనులను చేయసాగిరి. తమకు కలగుచున్న ఘోరమైన ఆపదకు అత్యంత భీతితో నాగారాజు వాసుకి చెల్లెలైన జరత్కారిని కలుసుకొని సహోదరీ! నీ గర్భమున జన్మించిన బాలకుడు (జరత్కర మహర్షి కుమారుడు) వేదవిదుడైన బ్రాహ్మణుడు ఆస్తీకుని వలన నాగకులము విపత్తునుండి రక్షింపబడునని నాడు బ్రహ్మ చెప్పియుండెను. కావున నీవు కుమారుని పంపి మన కులమును రక్షింపుము అని దీనముగా వేడికొనెను.

తల్లి ఆదేశానుసారము ఆస్తీకుడు, మేనమామ అయిన వాసుకుని ఓదార్చి, అభయమిచ్చి, యజ్ఞభూమికి బయలుదేరెను. ప్రవేశద్వారమున ఉన్న దేవారికుడు అతనిని లోపలికి పోనీయక ఆపగా,అతడు ఉచ్ఛకంఠమున, చక్కని భాషలో రాజుని, యజ్ఞము చేయించు చున్న మునులను, యజ్ఞాగ్నిని పరిపరి విధముల కీర్తించసాగెను. యజ్ఞభూమిపై కూర్చొని యున్న వారందరూ అతని స్తుతివాక్యములు విని ముగ్ధులౌతారు. జనమేజయుడు బ్రాహ్మణ బాలకునకు వరమిచ్చుటకు సిద్ధపడగా హోత, తక్షకుడు వచ్చువరకు ఆగుమనెను. ఇటు తక్షకుడు ప్రాణభయమతో స్నేహితుడైన ఇంద్రుని శరణుజొచ్చెను. హోతలకు భయపడి ఇంద్రుడు శరణిచ్చిన తక్షకుని వదలిపారిపోతాడు. మంత్రబలమున తక్షకుడు పట్టుదప్పిన శరీరముతో మహావేగమున పడిపోవసాగేను. అదిగమించి, ఋత్విక్కులు రాజుతో ఇకనీవు బ్రాహ్మణ బాలకునకు వరమిమ్ము అని తెలిపిరి. ఆనందముతో రాజు ఆస్తీకుని వరము కోరమనగా అతడు

శ్లో॥ వరం దాదాసి చేత్మకాం బృణోమి జనమేజయ।
సత్రం తె విరమత్వేతన్న పతె యారిహోరగపి ॥ ఆది 56/21

ఈ యజ్ఞమనందు ఇక పన్నగములు పడి మృతినొందకుండా యజ్ఞమునాపుము ఇదేనేను కోరు వరము

రాజు విచారముతో, మరియొక వరము కోరుకొనమని అనగా, ఆస్తీకుడు రాజు ఇవ్వబోయిన ధనరత్నదులను తిరస్కరించి తనుకోరినది చేయమని మరల ప్రార్థిస్తాడు. తుదకు మాటతప్పినవాడు అవుతాడని విషన్న వదునుడైన రాజుతోఋత్వికులు అందరూ
శ్లో॥ రాజాను మోచా: నహితా లభతాం బ్రాహ్మణోనమమీ ఆది 56/27

యేకవాక్యముగా రాజుతో బ్రాహ్మణునకు వరములభించుగాక అని అంటారు. తక్షకుడు అంతరీక్షముననే వ్రేలాడుచూ ఉంన్నాడు. ఆ సమయమున తప్పని సరిగా రాజు

శ్లో॥సమాస్యదామిదం కర్మ పన్నగాం సక్రుతునామయా:।
ప్రీయతామయ మాస్తీకా సత్యం సూతరాచో హస్తుతత్॥ ఆది 58/8

ఈ యజ్ఞము సమాప్తికావింపుడు సర్పకులము సుఖముగా ఉండుగాక, ఆస్తీకుడు సంతోషించుగాక, యజ్ఞశాలను నిర్వించుసమయములో సూత్రధారుడు పలికిన వాక్యములు సత్యములగు గాక అని అంటాడు.

రాజు అందరికీ భూరిదానములిచ్చి సంతుష్టలను కావించి, అవభృత (యజ్ఞాంత) స్నానమాచరించెను. అనంతరము ఆతడు తక్షశిలనుంచి హస్తినానగరమునకు మరలెను.

తరువాత జనమేజయుడు అశ్వమేధయాగము కూడా చేసేడు. (దాని విషయము గాని, అతని తదుపరి జీవిత విశేషముగాని మనకు తెలియవు. యెందులకనగా అతని సమక్షములోనే వైశంపాయనుడు మహాభారతగాథను తెలియజేసెను.)

## 23. జయద్రధుడు:

జయద్రధుడు సింధు దేశపురాజైన వృద్ధ క్షేత్రది కుమారుడు ధృతరాష్ట్రుని ఒక్క కుమార్తె దుశ్చల భర్త. ఈతడు ముందుగా ద్రౌపది స్వయంవర సభలో కనిపిస్తాడు.

పాండవులు కామ్యకవనమున నివసించు సమయమున, ఒకనాడు ఆ మార్గమున జయద్రధుడు వివాహ నిమిత్తము, ఆడంబరముగా శళ్యదేశమునకు వెడలుచూ అరణ్య మద్యమున ఆశ్రమ ద్వారము వద్ద నిలచి యున్న సౌందర్యవతియైన స్త్రీని గాంచి,ఆమె యవరో తెలుసుకొని రమ్మని, పాండవపత్ని, ద్రౌపదిగా అతనివలన తెలుసుకొనెను. ఆశ్రమమును ప్రవేవించిన జయద్రధుని, అతిథి మర్యాదలతో ద్రౌపది సత్కరించబోగా ఆతడు పాండవుల దుర్గతిని వర్ణించుచూ ఆమెతో

శ్లో॥ భార్య మేభవశం శ్రోణి, త్యజైనాన్ సుఖమాప్నుహి వన 266/20

శశ్రోణీ! నీవు పాండవులను వదలి నన్ను వరింపుము సుఖములను పొందుము అని అంటాడు.

పతుల రాకకై యెదురు చూచుచూ ద్రౌపది అతనిని యెన్నో విధముల వదలించుకొన ప్రయత్నించెను. ఆమె ఉద్దేశ్యము గ్రహించి జయద్రధుడు అమె చీరకొంగు పట్టుకొని సమీపింపగా ద్రౌపది బిగ్గరగా పురోహితుడైన ధౌమ్యుని పిలువసాగెను. కోపమున జయద్రధుడు ఆమెను పడద్రోసెను.

శ్లో॥ పాపాత శాఖీవ నికృతమూల: । వన 267/24

ఆమె నరికివేయబడిన చెట్టువలె కూలిపోయెను.. ఆమెను బలాత్కారముగా యెత్తుకొని రథమున ఇడి జయద్రధుడు దారికడ్డుగా వచ్చి అనునయ వాక్యములతో ఆపబోయిన ధౌమ్యుని నెట్టి బయలుదేరెను. ధౌమ్యుడు పాదచారియై రథమును అనసరించెను.

ఆశ్రమమునకు తిరిగి వచ్చిన పాండవులు ద్రౌపది దాసివలన సంగతి అంత తెలుసుకొని, రథములనధిరోహించి అమితవేగమున ప్రయాణమచేసి అసంఖ్యాకులైన సింధు సౌవీరయోధులను సంహరించి జయద్రధుని దెసగా రాసాగిరి. తనను బంధింతురని భయముతో జయద్రధుడు ద్రౌపదిని వదలి ముందుకు సాగెను. యుధిష్టిరుని, నకులుని, సహదేవుని, ధౌమ్యుని ద్రౌపదిని ఆశ్రమమునకు పంపి, భీమార్జునులు, రథము దిగిఅడివిలోని పారిపోవుచున్న జయద్రధుని వెంటడిరి. భీముడతనిని కేశకర్షణము గావించి నేలపై పడవైచి ప్రహారము చేయసాగెను.

శ్లో॥ పదామూర్ధ్ని మహా బాహు ప్రహారాత్ విలపిష్యతి వన 271/4

జయద్రధుడు విలపించుచున్నను భీముడు ఆతని శిరస్సుపై పదె పదె కాలితో తన్నసాగెను. అర్జునుడు ధర్మరాజు మాటలు జ్ఞాపకము చేయకపోయిన ఆ సమయముననే అతడు భీముని చేతులలో మరణించెను. తుదకు అర్థచంద్రబాణముతో భీముడు అతనిని పంచశిఖలు కలవానిగా చేసి, బంధించి, రథముపై పడవైచి ధర్మరాజు వద్దకు తీసుకొని వస్తాడు. భీముని గర్జనలతో జయద్రధుడు. ధర్మరాజు దాసుడనని, దాసత్వము స్వీకరిస్తాడు. యుదిష్టిరుడు, ద్రౌపది, కోరగా భీముడు అతనిని బంధవిముక్తుడను గావింపగా హస్తములు జోడించి నిలుచొని యున్న జయద్రధుని తో యుధిష్టిరుడు

శ్లో॥ అదాశో గచ్ఛ ముక్తోహసి మైనం కార్థీ :పున: కృచ్చిత్

స్త్రీకామాంచ ధిగంతు త్వాం షుద్ర: క్షుద్రసహాయవాన్॥ వన 271/21

దాసత్యమునుంచి నీకు ముక్తి నిచ్చుచున్నాను. నీవు ఇక ముక్తుడవు. ఇకముందు ఇటువంటి పనులు చేయవలదు. నీవు ద్రాత్ముడవు. నీ సహచరులు కూడా క్షుద్రులే స్త్రీకాముకుడవు నీకు ధిక్కారము తప్పమరేమియు లేదు అని పొమ్మంటాడు.

ధు:ఖముతోను సిగ్గుతోను జయద్రధుడు కొంతసేపు అధోముఖుడై నిలుచొని అనంతరము గంగాద్వారము (హరిద్వారము) వైపు చనెనను. అతడచ్చుట మహాదేవుని కొరకై తపస్సు ఆచరించగా అతడు ప్రీతుడై ప్రత్యక్షముకాగా, పంచపాండవులనుజయించుటకు వరమడిగెను. మహాదేవుడు, అర్జునుడు తప్ప మిగిలిన వారిని ఒక దినము ఆపగలగు శక్తి మాత్రము ఇచ్చెను.

శ్లో॥ ............వారయిష్యసి తాన్‌యుధి।
ఋతిఅర్జునం మహా బాహుం నరం నామ సురేశ్వరమ్॥

ఈ సంఘటన తరువాత ఆతని ప్రస్థావన మరల యుద్ధారంభమునకు ముందు మరిలేదు.

కురుక్షేత్రయుద్ధము ప్రారంభము అగు సమయమున దుర్యోధునుడు ఇరువైపుల నున్న యోధుల బలాబలములు ప్రశ్నింపగా కౌరవసేనాదిపతయైన భీష్ముడాతనితో

శ్లో॥ సింధరరాజో మహారాజ మతోమే ద్విగుణో రథ:। ఇత్యాధి । ఉ 164/29/–32

మహారాజా ! సింధుదేశాధిపతి ద్విగుణ రథుడు ఈ రథోత్తరుడు విక్రమముతో యుద్ధము చేయగలడు. ద్రౌపదిని అపహరించుసమయమున పాండవులచే పొందిన అవమానము మనస్సులో నుంచికొని తప్పక అదికమైన వీరత్వము ప్రదర్శించును. అని అంటాడు.

జయద్రధుని ఆకృతి యెక్కడా వర్ణింపబడలేదు. అతని ధ్వజవర్ణనలో

శ్లో॥ వరాహా: సింధూరాజశ్య రాజతోఅభిరాజితె
ధ్వజాగ్రే లో పితాకార్ఫో హేమజాల పరిష్కృత: ॥ ద్రో 103/20

సింధు రాజుయొక్క ధ్వజాగ్రమున రజతమయమైన వరాహము విరాజిల్లుచుండెను సువర్ణముతో అలంకరించబడి యుండుటచే రక్తవర్ణ సూర్యుని వలె కన్పించుచుండును.

దుర్యోధనుడు, ఒక అక్షౌహిణీసైన్యమునకు అధ్యక్షునిగా నియమించి, జయద్రధుని గౌరవిస్తాడు.

యుద్ధమున ద్రోణుడు యేర్పరచిన పద్మవ్యూహమును ఒటరిగా ప్రవేశించిన అభిమన్యునకు సహాయపడుటకు యెన్నో విధముల ప్రయత్నించిన యుధిష్టిరుడు, భీముడు, నకులడు సహదేవుడు, సాత్యకి, ద్రష్టద్యుమ్నుడు మొదలైన వీరులందరూ మహాదేవుప్రసాదలబ్ధుడైన జయద్రధుని చే ఓడింపబడి ప్రవేశింపలేక పోతారు. భారత యుద్ధమున జయద్రధుని వీరత్వము ఈ ఒక్కవిషయములోనే మనకు కనిపిస్తుంది.

అభిమన్యుని మరణానంతరము సంగతి అంతయూ తెలుసుకున్న అర్జునుడు శోకముతోను, క్రోధముతోను మరునాడు సూర్యాస్తసమయములోపల జయద్రధుని వధింతునిని, అట్లుచేయలేక పోయిన అగ్నిలో దూకి ప్రాణములు త్యజింతునని ప్రతిజ్ఞచేస్తాడు. చారులవలన ఈ వార్తను తెలుసుకొని జయద్రధుడు మిక్కిలి భయపడతాడు. అతడు దుర్యోదనాదులను చేరి, "పాండురాజు క్షేత్రమున కాముకుడైన ఇంద్రునకు జన్మించిన దుర్బుద్ధి సంపన్నుడు. అర్జునుడు నన్ను ఛేధింతునని ప్రతిజ్ఞచేసినాడు. కావున నేను ఇంటికి మరలి ప్రాణములు రక్షించుకొందును. లేదా మీరందరూ కలసి నన్ను రక్షింతుమని మాట ఇందు. భయంతో నా శరీరము వణుకుచున్నది." అని అంటాడు. ఆతడు అర్జునుని జన్మవిషయమై అన్న మాటలు, అసమర్థుడు భయముతో ఒంటి మంట తీర్చుకొనుటకు అన్నదిమాత్రమే అనిపిస్తుంది.

దుర్యోధనుడు ద్రోణాచార్యుడు పలికిన ధైర్యవచనములతో ఆతడు స్వదేశపలాయము విరమిస్తాడు.

ఆరోజు రాత్రి జయద్రధుడు, దుర్యోధనునితో ఆచార్యుని శిబరములో కలుసుకొని నమస్కరించి, కుశల ప్రశ్ననంతరమూ, శస్త్రకౌశలమున తనకూ, అర్జునునికి గల తారతమ్యము తెలియజేయమనగా ఆచార్యుడు.

శ్లో॥ సమమాచర్యాం తాత తవ చైనార్జునశ్యచ
యోగా ద్దు: ఖోషిత త్యాచ్చ తస్మాతుక్తోధికో అర్జున : ద్రో 72/23

వత్సా! నేను అర్జునునకు నీకు, ఇరువురకు ఆచార్యుడను (ఇద్దరికీ సమానముగానే విద్య నెర్పితిని) కాని అదికమైన పరిశీలన, ధు:ఖములనుభవించుటచే అర్జునుడు నీకన్నా అదికమైన బలము కలిగిన వాడయ్యేడు అని చెప్తాడు.

ఆచార్యుని ఈ మాటలవలన జయద్రధుడు కూడా ద్రోణచార్యుని వద్దనే విద్యనేర్చుకున్నట్లు తెలుస్తున్నాది.

మరునాడు ఇరుపక్షములవారు ఘోరమైన యుద్ధము చేసేరు. కౌరవ పక్ష యోధులు ప్రాణములపై ఆశవదులుకొని తీవ్రమైన యద్ధము చేసినా జయద్రధుని రక్షించలేకపోయేరు.

కృష్ణుని బుద్ధిబలముచే సూర్యస్తసమయమునకు కొద్దిసేపు ముందు అర్జునుడు, జయద్రధుని శిరస్సు బాణమువేసి ఖండిస్తాడు.

జయద్రధుని తండ్రి వృక్ఛక్షత్రుడు తపస్సు చేసి మహాదేవుని వలన, తనకుమారుడి శిరస్సు నేల పడవైచిన వ్యక్తి కూడా శిరస్సు నూరువ్రక్కలై చనిపోవుట్లుగా వరము పొందుతాడు. కృష్ణునకు ఈ సంగతి తెలుసు కృష్ణుని ఆజ్ఞానుసారము అర్జునుడు బాణమువైచి జయద్రధుని శిరస్సు నేల పడకుండా శమంతపంచకమునకు ఆవల తపస్సు చేసుకొనుచున్న వృద్ధక్షత్రుని ఒడిలో పడేటట్లు చేస్తాడు. అకస్మాత్తుగా ఒడిలో యెదో పడుటచే భయపడి, ఆశ్చర్యముతో అతడు లేచి నిలబడగానే కుమారుని శిరస్సు భూమిపైకి దొర్లిపోతుంది. తక్షణమే ఆతని శిరస్సు శతధా విధీర్ణముకాగా మరణించెడు.

జయద్రధునకు అనేకులు భార్యలు కలరు. దుర్బలాగర్భమున అతడు సురధుడను కుమారుని పొందెను. యుదిష్టిరుడు అశ్వమేధయజ్ఞము చేయు సమయమున అశ్వముతో అర్జునుడు సింధుదేశము ప్రవేశింపగా, అర్జునుని పేరు వినగానే భయముతో సురధుడు ప్రాణములు వదిలెను.

## 24. ద్రోణాచార్యుడు:

ఆచార్యద్రోణుడు భరద్వాజముని కుమారుడు, అతని జననము రెండవ రకముగా వర్ణించబడింది.

శ్లో॥ భరద్వాజస్య చ స్కందం ద్రోణ్యాం శుక్రను వర్షత।
మహర్షే కుగ్ర తపకుస్తాత్ ద్రోపోన్యజాయతే ॥ ఆది 63/106

ఉగ్రమైన తపస్సు చేసెడి భరద్వాజుని శుక్రము ద్రోణియందు (పర్వతగుహ) పడగా, దానినుండి ద్రోణుడు జన్మించెను.

మరియొక స్థలమున ఇట్లు వర్ణించబడినది. గంగాద్వారమున (హరిద్వారమున) మహర్షి భరద్వాజుని ఆశ్రమముకలదు. ఒకప్పుడాతడు ఇతర మునులతో గంగానదియందు స్నానము చేయుచూ రూప యవ్వన సంపన్నురాలైన ఘృతాచి అను అప్సరస కన్యను చూచెను. మహర్షి మనస్సు చలింపగా శుక్రము పతనమాయెను. ఆతడు దానిని ఒక ద్రోణములో (యజ్ఞకలశము) యుంచెను. :-

శ్లో॥ తతం సంభవత్ ద్రోణః కలశే తస్యధీమతః ఆది 130/ 38

ధీమంతుడైన ముని కలశమునుండి, ద్రోణుడు జన్మించెను. అయోని

సంభూతుడైన ఈ మహర్షి తనయుడు, ద్రోణుడని పిలువబడెడివాడు.

శ్లో॥ అధ్యరిష్టస వేదాంశ్చ వేదాంగాని చసర్వస: । ఆది 130/38

అతడు వేదములు, వేదాంగాములు సమగ్రముగా అధ్యాయనము చేసెను.

తండ్రే అతని గురువు అయి ఉండవచ్చు. అగ్నిపుత్రుడు మహర్షి అగ్నివేశ్యుడు "భరద్వాజుని" వద్ద "అగ్నియాస్త్ర" విద్య నేర్చుకొనెను. అతడే గురు పుత్రుడైన ద్రోణుని శస్త్రగురువు.

శ్లో॥ బృహస్పతె బృహత్కీర్తీ దేవర్షిర్విధి భారత।

ఆంశాద్ ద్రోణం సముత్పన్నం భరద్వాజ ఋషికుమారుడు అయోనిజ ద్రోణుడు జన్మించెను. అతడు, వేదము, ధునర్వేదము తెలిసినటువంటి వాడు.

పాంచాల దేశపు రాజైన పృషతుడు భరధ్వాజుని సఖుడు. అతని కుమారుడు ద్రుపదుడుద్రోణుని సమవయస్కుడు. సతీర్థుడు, అతడు ధరద్వాజుని ఆశ్రమమునకు వచ్చుతూ, ద్రోణునితో విద్యాభ్యాసము చేయుచూ, అటలాడుచూ ఆనందముగా సమయము గడిపెడివాడు. తండ్రి మృతి అనంతరము ద్రుపదుడు రాజయ్యెను. భరద్వాజమహర్షి పరలోకగతుడుకాగా, ద్రోణుడు ఆశ్రయము నందే కఠోరమైన తపోనుష్టానము చేయసాగెను.

శ్లో॥ తత్రైవచ నసన్ ద్రోణస్తు సస్తేసే మహాతపా: । ఆది 130/44

కాని అశరీడడైన తండ్రి ఆదేశానుసారము పుత్రార్థము వివాహము చేసుకొనెను.

శ్లో॥ శారద్యతీం తతోభాగ్యాం వృసీం ద్రోణిహి విందత ।

అగ్నిహోత్రచ ధర్మే చ దమేచ సతతం రతామ్ ॥ ఆది 130/46

మహర్షి శరద్వాన గౌతమముని కుమార్తె కృపి అతని భార్య ఆమె అగ్నిహోత్ర, ధర్మయుక్తమైన పనులు చేయుచూ అతని అనురాగినియై యుండెడిది.

గౌతమి కృపివలన కలిగిన కుమారుడు అశ్వత్థామ సంసారి అయి అతడు ఆర్థికముగా క్లేశము అనుభివించసాగెను. తండ్రి ఆశ్రమమందే ధనర్వేధము శిష్యులకు నేర్పుచూ కాలము గడుపసాగెను. ఒకప్పుడు పరశురాముడు వానప్రస్థానము గ్రహించి యొనర్చుచున్న సంగతి తెలుసుకొని, శిష్యులతో అతనిని చేరి నమస్కరించి :-

శ్లో॥ అగతాం విత్తకామం మాం విద్ధి ద్రోణం ద్విజోత్తమం । ఆది 130/6

నేనుబ్రాహ్మణకుల సంభూతుడను, నా పేరు ద్రోణుడు మీ వద్ద ధనము గ్రహించుటకై వచ్చితిని అని తెలిపెను.

స్వాగత వాక్యానంతరము, పరశురాముడు, తపోధనా! నా వద్ద నున్న సంపదనంతయూ బ్రహ్మణులకు దానము చేసితిని నా దేహమహామూల్యమైన అస్త్రశస్త్రములు మాత్రమే యున్నవి. నీ కేమి కావలయునో తెలుపుము అని అడిగెను.

ద్రోణుడు, ప్రయోగోప సంహారయుక్తముగా, ఆతనివద్ద నున్న అస్త్రశస్త్రములను, గ్రహించి, ప్రియసఖుడైన ద్రుపదుని కలుసుకొనుటకు బయలుదేరెను.

ద్రుపదుని సమీపించి, ద్రోణుడు తనను ఆతని స్నేహితుని పరిచమము తెలుపుకొనగా, అహంకారియైన ద్రుపదుడు కోపముతో దరిద్రబ్రాహ్మణుని స్నేహము ఒప్పుకొనక పోవుట యేకాక ధనికులు, దరిద్రులు, మధ్య యెన్నడూ స్నేహభావము వుండజాలదని కూడ అంటాడు. అవమానితుడైన ద్రోణుడు ఒక నిశ్చయమునకు వచ్చి కురు, పాండవ రాజకుమారులకు అస్త్రగురువుగా నున్న శ్యాలకుడు గౌతమకృపుని కడకు హస్తినా నగరమునకు చనెను.

శ్లో॥ సనాగపురమా గుర్య గౌతమస్య నివేశనే
భారద్వాజోహ వసత్తత్ర ప్రఛన్నం ద్విజసత్తిమ: ॥ ఆది 131/14

భారద్వజ ద్రోణుడు హస్తినా నగరమున గౌతమ కృపుని గృహమున ప్రచ్ఛన్నముగా నివసింపసాగెను. అతని కుమారుడు, భార్యకూడ అచ్చటనే ఉండెడివారు. కృపాచార్యుని భోదనానంతరము ఆశ్వత్థామ కూడా రాజకుమారులకు అశ్త్రవిద్య నేర్పెడివాడు. కాని ఆతడెవ్వరో రాజకుమారులకు తెలియదు.

ఒకనాడు బిళ్ల కర్రా ఆడుసమయమున రాజుకుమారుడు బిళ్ల, నీరులేని నూతిలో పడిపోయెను. వారు దానిని బయటకు తీయలేక పోయిరి.

శ్లో॥ తెహపశ్యన్ బ్రాహ్మణం శ్యామమాసన్నం పలితం కృతమ్ ।
కృత్యవస్తు మదూరస్త అగ్ని హోత్ర పురపృతమీ ॥ ఆది 131/30–

సమీపముననే వారు అగ్నిహోత్రము ముందు అనుష్టానతుడైఉన్న శ్యామ వర్ణుడు, కృశకాయడు, పవిత కేశుడు అయిన బ్రాహ్మణుని చూసిరి. అతని రూపురేఖలు మరి యొకస్థలమున ఇట్లు వర్ణింపబడింది.

శ్లో॥ తత: శుక్లాబరధర: శుక్లయజ్ఞోప నీతనాన్
శుక్ల కేశ: సితస్మస్ృ: శుక్ల మాల్యాను వేపన: ॥ ఆది 134/5

ఆతడు తెల్లని వస్త్రములు ధరించి తెల్లని యజ్ఞోపమీముతోను, శుక్లవర్ణ, కేశ,

స్మస్రువులతోను, తెల్లని లేపనముతోను శోభిల్లెను.

ఆ సమయమునకు ద్రోణుని యవ్వనము అతిక్రమించెను. (కురుక్షేత్ర యుద్ధసమయమునకు

అతడు 85 సంవత్సరములని)

రాజుకుమారులు బ్రహ్మణుని తమ కాష్టగుళికను తీయుమని కోరగా ఆతడు మీరు క్షత్రియసంతానమై కూడా దీనిని తీయలేక పోతున్నారా? నేను దానినే కాక, నా ఉంగరమును కూడా పడవైచి, ఈషికా కాష్టమున బయటకు తీయదును. నా జీవిక యేర్పరచుడు. అని తన ఉంగరమును కూడా నూతిలో పడవైచెను. అంత యుధిష్టిరుడు కృపాచార్యులు అనుమతించిన తప్పక మీకు చిరకాలము బిక్షఇత్తు. అని వచింపగా ద్రోణుడు నవ్వి, ఒకదాని వెంట మరియొక ఈషిక ప్రయోగించి, బిళ్లను, ఉంగరమును బయటకు తీసెను. ఆశ్చర్యపోవుచూ రాజకుమారులు ఆతనిని పరిచయమడుగగా ద్రోణుడు పాదశిష్యులుగా నిర్వేశించెను. ఆచార్యుడు, ఆనందముతో వారిని శిష్యులుగా గ్రహించి, సస్నేహముగా వారితో, కుమారులారా! నాకొక కోరిక కలదు. మీరు అస్త్రశస్త్ర విద్యలలో ప్రవీణులై నా కోరిక తీర్చుడు. అని వచించిన, అర్జునుడు తప్ప మిగిలిన వారు యేనులై ఉండిరి. అర్జునుడొక్కడే ఆచార్యుని కోరిక తీర్తునని ప్రతిజ్ఞ చేసేను. ఆచార్యుడు అతనిని కౌగలించుకొని, నుదుట, ముద్దిడి, ఆనందభాష్పములు రాల్చెను. ఆచార్యుడు అతి ఉత్సాహముతో శిష్యులకు నానా విధములైన దివ్యాస్త్రముల యొక్కయు మానుషాస్త్రముల యొక్కయు ప్రయోగపద్ధతులను నేర్పసాగెను. ఆతని విద్యాప్రదానము నుతికెక్కగా దేశ విదేశముల రాజకుమారులు హస్తినానగరమునకు వచ్చి, ఆతని శిష్యులైరి. వృష్టికుల రాజపుత్రులు, కర్ణుడు, ఆతనే వద్దనే శస్త్రవిద్యను అభ్యసించిరి. అతని శిష్యులలో అర్జునుడు శ్రేష్ఠుడు. అతడు తనకుమారునకు కూడా ధనుర్వేదము నేర్పుటయే కాక విద్యనేర్పుటలో పక్షపాతము చూపెడివాడు.

శ్లో॥ కమండలంచ సర్వేషా ప్రాయచ్ఛ చిర కారణాతే।
పుత్రాయచ దద్ కుంభనువిలంబనకారణాత్॥ ఇత్యాది 132/26

కమండలములతో నీరు నింపుట ఆలశ్యమగునని మట్టికుండతో వేగముగా నింపిరావచ్చునని, మిగిలిన రాజ కుమారులకు కమండలములను తన కుమారుడైన అశ్వత్థామకు కుండను నీరు తెచ్చుటకు ఇచ్చెడివాడు. ముందుగా వచ్చిన కుమారునకు అధికముగా నేర్పడివాడు. అర్జునుడు ఈ కౌశలము తెలుసుకొని నారుణాస్త్రముతో కమండలము నింపి తానుకూడా త్వరితముగా వచ్చేవాడు.

శబ్దమును గ్రహించి బాణములు వేయు నేర్పరితనము అర్జునుడు పొందకుండా ఉండుటకు, ద్రోణుడు, వంటవానితో అతనికి యెన్నడూ చీకటిగా ఉన్నస్థానమున భోజనము పెట్టవద్దని చెప్పెను. ఒకనాటి రాత్రి అర్జునుడు భోజనము చేయుచుండగా జోరుగా వీచిన గాలికి దీపము ఆరిపోయెను. కాని అభ్యాసవశమున ఆతని చేయినోటినే చేరుచుండెను. ఇది గ్రహించిన అర్జునుడు చీకటిలో కూడా బాణాభ్యాసము చేయసాగెను. అర్జునుని వద్ద అతని ఉపాయము లన్నియూ వ్యర్థమయ్యెను. తుదకు ఆచారుడీ శిష్యుడనిన పరమప్రీతుడై ఆదంముతో ఆలింగనము చేసుకొని :-

శ్లో॥ ప్రపయతిష్యేధా కర్తీం యధా నాన్యో ధనుర్ధర:।
త్వత్ సమో భవితాలోకే సత్యమేతద్ బ్రవీమితే॥ ఆది 132/27

నేను సత్యము పలుకు చున్నాను. జగత్తులో నీతో సమానుడైన ధనుర్ధరుడు మరియొకడు లేకుండ నట్లుగా విద్యనేర్పెదను అని ఆదరముగా అంటాడు.

అనంతరము అతడు శిష్యులకు ముఖ్యముగా అర్జునునకు నానావిధ శస్త్ర విద్యలందునూ పారదర్శులగునట్లు విద్యనేర్చ ప్రయత్నించసాగెను. వేలకొలది విద్యార్థులతని శిష్యులైరి. అతడు “భరతాచార్యునిగా” దేశవిదేశముల ప్రసిద్ధికెక్కెను. భరతకులము లేక భారతీవీరుల ఆచార్యుడు అని ఈ రెండింటికీ అర్థము భరతాచార్యునిగా తెలపవచ్చును. కృష్ణుడు. అశ్వత్థామతో ఇలాగంటాడు.

శ్లో॥ భారతా చార్య పుత్రత్యమీ........ సె 12/35
అశ్వత్థామ కూడా

శ్లో॥ ... భారతా చార్య:.... మేసితా.... సౌ 12/3 అని అంటాడు.

ఒకపుడు నిషదాధిపతి హిరణ్యధనుని కుమారుడు యేకలవ్యుడు ద్రోణుని చేరి నమస్కరించి, తనను శిష్యునిగా గ్రహింపుమని కోరెను.

శ్లో॥ న స త ప్రతిగ్రా హ నైషారితి చింతయన్ ।
శిష్యం ధనుషి ధర్మజ్ఞస్తేషా మే నాన్య వేక్షయా॥ ఆది 132/32

ఆచార్యద్రోణుడు ధనుర్వేదము ఆతనికి నేర్పి శిష్యునిగా గ్రహించుటకు అంగీకరించలేదు. దీనికి రెండు కారణాలు ఉన్నాయి. యేకలవ్యుడు నిషాధుని పుత్రడన్నది మొదటిది. ఈ నిషాద బాలకుడు అర్జునుని మించి పోతాడేమో అన్నది రెండవది.

యేకలవ్యుడు ఆచార్యునకు నమస్కారము చేసి అరణ్యములోనికి వెళ్లి పోతాడు.

అచ్చట అతడు ద్రోణుని ప్రతిమ మట్టితో చేసి దాని ముందు ధనుర్విధ్య సాధనము చేయసాగెను. శ్రద్ధాయేకాగ్రతలతో ఆతడు మంచి విలుకాడయ్యెను. ఒకనాడు కురుపాండవ రాజకుమారులు ఆ అరణ్యమునకు వేటకై వెడలిరి. వారి వెంట ఉపకరణములను తెచ్చు వాహకుడు, వాని కుక్క కూడా ఉన్నారు. రాజకుమారులు అరణ్యములో తిరుగు సమయమున ఆ శునకము అందందు చరించుచూ, ధూళి ధూసరిత దేహుడైన యేకలవ్యుని చూచి మొరగసాగెను. యేకలవ్యుడు ఆ శబ్ధమువిని నిమేషమాత్రములో యేడు బాణములు వైచి దాని నోరు కట్టివైచెను. దానికి గాయము కాలేదు. ఒక్కబాణమూ వ్యర్థము కాలేదు. బాణపూర్ణముఖముతో ఆ శునకము రాజు కుమారులను చేరగా వారు, ప్రయోగించిన వాని శబ్ధభేదిత్యమునకు హస్తలాఘవమునకు వెరుగుపడి, పరిసర ప్రాంతములను వెదకి గంభీర అరణ్యమున అనవరతము బాణాభ్యాసము చేయుచున్న వికృతదర్శునుడైన ధనుర్థరునుని చూచి పరిచయమడిగిరి. ఏకలవ్యుడు తన పరిచయము తెలియజేయుచూ

శ్లో॥ నిషదాధి పతేర్యీరా హిరణ్య ధనష: సత:।
ద్రోణ శిష్యంచ మాం విత్త ధనుర్వేద కృత శ్రమం ॥ ఆది 132/45

వీరులారా! నన్ను ధనుర్వేదము నేర్చుకొను ద్రోణ శిష్యునిగా భావింపుడు. నేను నిషదాదిపతి హిరణ్యధనుని కుమారుడను అని నుడివెను.

రాజకుమారులు అరణ్యమునుంచి తిరిగి వచ్చి జరిగినదంతయూ ద్రోణునకు తెలియజేసిరి. అర్జునుడు యేకాంతమున గురువుతో మీరు నాతో స్నేహపూర్వకముగా, మీ శిష్యులలోని యెవ్వరూ నా కన్నా శ్రేష్టుడు ఉండరని పలికిరి. ఈ శిష్యుడు నాకన్నా యెన్నో రెట్లు అధికుడన్నది నేడు అవగతమైనది. అని దీనముగా అంటాడు.

అర్జునుని మాటలు విన్న తరువాత ద్రోణాచార్యుడు కొద్దిసేపు ఆలోచించి ఒక నిర్ణయమునకు వచ్చి, అర్జునునితో అరణ్యమునకు బయలుదేరెను.

అతడు మలినమైన దేహముతో నారబట్టలు కట్టుకొని, జటాధారియై, ధనుర్ధారియై, శరభ్యాసము చేయుచున్న యేకలవ్యుని సమీపించగానే, ఆతడు పరమభక్తితో ఆచార్యునకు పూజలొనరించి, ఆతని శిష్యునిగా యెరకపరచుకొని, చేతులు కట్టుకొని నిలబడెను. నీవు నా శిష్యుడవైన, గురుదక్షిణ ఇమ్ము అని ద్రోణుడనగా, గురువు వచనములకు తన జీవితము ధన్యమైనదని భావించి యేకలవ్యుడు:-

శ్లో॥ కింప్రయచ్ఛామి భగవన్నాజ్ఞాపయత్ మాం గురు:।
నహికించి దదేయం యే గురువే బ్రహ్మావిత్తము ॥ ఆది 132/55

భగవాన్! నేనేమి దక్షణ ఇవ్వగలను. మీరే ఆజ్ఞాపించుడు.

ఓ! బ్రాహ్మణోత్తమా! గురువునకు ఇవ్వకూడనిది నా వద్ద నేమియూ లేదు అని వినయముగా పలికెను.

శ్లో॥ (తమబ్రవీత్) త్వయాం గుష్ఠో దక్షణో దీయతమితి । ఆది 132/56

నీ కుడి చేతి బొటన వేలు దానమిమ్ము

అని ద్రోణుడు కోరగా, ఆ దారుణవచనములకు ఏకలవ్యుడు సత్యభ్రష్టుడు కాలేదు. అతడు :-

శ్లో॥ తదైవ హృష్టవదవస్తు దైవాధీనమానస:।
ఛిత్వా విచార్యా తం ప్రదాద్ ద్రోణాయాంగుష్ఠ నూత్మన: ॥ ఆది 132/ 58

పూర్వమువలనే నవ్వుముఖముతో, ధైర్యమును కోల్పోనక, తన దక్షణ అంగుష్టమును ఛేదించి ద్రోణునకు ఇచ్చెను.

అనంతరము ఏకలవ్యుడు మునపటివలె మరి బాణములు వేయ లేకపోయెను. అర్జునుడు సంతుష్టుడయ్యేడు. ద్రోణుడు అర్జునకిచ్చిన మాటకూడా నిలిచినది. ఇది ద్రోణార్జునుల ఇద్దరి చరిత్రకూ పెద్ద కళంకమూ, ముఖ్యముగా ద్రోణుని నిష్ఠురమైన ప్రవర్తన అతని యెడ అసహ్యము పుట్టిస్తుంది. తాను పొమ్మన్న శిష్యుని, భక్తి, శ్రద్ధలకు, విద్యాపాటవమునకు అతని మనస్సు, గుణముల గొప్పతనము తెలుసుకొని ఆదరించకపోగా, కసాయివానివలె ప్రవర్తింపజేసింది. ఆచార్యుని శిష్యులందరి విద్యాభ్యాసములు, పూర్తి అయినవి. అతడు చెట్టు చివర కుత్రిమమైన పక్షినుంచి శిష్యులను పరీక్షించెను. అర్జునుడు తప్ప మిగిలిన వారేవ్వరూ వుత్తీర్ణులు కాలేదు. అందరి ముందు రంగస్థలమున శిష్యులు తమ నేర్పుప్రదర్శించగా అందరూ అతని శిక్షదానమునకు ప్రశంసలు తెలియజేసిరి. అనంతరము అతడు గురుదక్షిణ కోరుతూ శిష్యులను పిలచి ఇట్లు ఆదేశించెను.

శ్లో॥ పాంచాల రాజం ద్రుపదం గుహీత్వా రణమూర్ధణి।
పర్యానయత భద్రం వ: సాస్యాత్ పరమదక్షిణా ॥ ఆది 138/3

"పాంచాల దేశపురాజు ద్రుపదుని యుద్ధమునకు ఆహ్వానించి, ఆతనిని బంధించి" తెండు. ఆదే మీరు ఇవ్వగలిగిన శ్రేష్టగురుదక్షిణ. మీకు శుభము కలుగు గాక.

శిష్యులు పరమోత్సాహముతో అగ్రమున గురువు నుంచికొని పాంచాలదేశాభిముఖులైరి. ద్రుపదుడు ప్రాణములపై ఆశ వదలి, వారిని ఆపప్రయత్నించెను. కాని విఫలుడయ్యెను. రాజకుమారులు అతనిని బంధించి, ఆచార్యుని పాదములకడ పడవైచిరి.

"ద్రుపదుడు ఆచరించిన అవమానము జ్ఞాపకము రాగా," ద్రోణుడు, నేను బలమును వుపయోగించి నేడు నిన్ను బంధించితిని. నీ ప్రాణములు శత్రువు చేతిలో ఉన్నాయి. నీవు నా స్నేహితుడవు. నీకేమి కావలయును. చెప్పు అని మెల్లగా నవ్వుతూ వీరుడా నీ ప్రాణములను తీయను. నేను బ్రహ్మణుడను సహజముగా దయార్ద్ర హృదయుడను. క్షమాగుణము కలవాడను. నీవు నా పిన్నవయసునాటి సఖుడవు. నేను మరల నీ సఖ్యమును కోరుచున్నాను.

శ్లో॥ వరుదదామి తెరాజన్ రాజ్యాస్యార్థమ నా ప్నుహి।
అరాజా కిలనో రాజ్ఞః సఖా భవితు మర్హసి।
అతః ప్రయతితం రాజ్యే యజ్ఞసేన మమాతవ ॥ ఆది 138/ 18, 69

రాజా ! నీయెడ దయ చూపుచున్నాను. నేను గెలుచుకున్న పాంచాలరాజ్యపు అర్థభాగము నీకు ఇచ్చుచున్నాను. నేనిపుడు పాంచాలరాజును కావున నిన్ను రాజును కావింపక పోయిన నీతో యెట్లు స్నేహము చేయగలను. అందువలననే సగము రాజ్యము నీకు తిరిగి ఇచ్చుచున్నాను.

అని మరల, నీవు గంగానది దక్షిణభాగమునకు అధిపతివి నేను ఉత్తర తీరమును ఉంచుకొనుచున్నాను. ఇక నీవు నన్ను స్నేహితునిగా గ్రహింతువని ఆశించుచున్నాను. అని ద్రుపదుని బంధవిముక్తుని గావించి, తగిన విధముగా గౌరవించెను. అహిచ్ఛత్ర పురమును ద్రోణుడు తన రాజధానిగా చేసుకొనెను. (ద్రోణుడు నామమాత్రముగా రాజయ్యెను. ద్రుపదుడె సమగ్ర రాజ్యమును పాలించెడూ)

ఆచార్య ద్రోణుడు తగిన విధముగా శాస్తి చేసి ద్రుపదుని వదిలేడు. అవమానముతో మనస్సు దగ్ధమగుచున్నను ద్రపదుడు బయటకు సౌజన్యత ప్రకటించి, ద్రోణునితో ఆమరణము వారి స్నేహము నిలుపుమని కోరెను. ప్రతీకారమునకు అతడు క్షాత్రశక్తిపై ఆధారపడక బ్రాహ్మణశక్తినే నమ్ముకొని తగిన కుమారునికొరకు వ్యాకుల పడ్డాడు. (ద్రుపదుడు చేసిన, యజ్ఞకుండపు అగ్ని నుంచి జన్నించిన దుష్టద్యుమ్నుడు మహాభారత యుద్ధమున ద్రోణుని శిరచ్ఛేధనము కావించెను.)

పాండవుల బల వీర్యములుకు ఓర్చుకొన లేక ధృతరాష్ట్రుడు, దుర్యోధనుడు, వారిని చంపుటకు లక్క్యాగృహము నిర్మించి వారణావతనమునకు పంపిరి. వారి కుతంత్రము

వ్యర్థమయ్యింది. ద్రుపదుని స్వయంవరములో అర్జునుడు లక్ష్యము ఛేదించి ద్రౌపదిని పొందెను. ఆమెను పాండవులైదుగురు వివాహమాడరి. తల్లితో వారు పాంచాల రాజువద్ద నివసవించసాగిరి. వారి సహాయ సంపద అభివృద్ధి గాంచెను.

పాండవుల ఉన్నతి విదురుని వలన తెలుసుకున్న ధృతరాష్ట్రుని హృదయము ఈర్ష్యతో మండసాగింది. కాని బయటకు ఆనందమే ప్రకటించేడు. విదురుడు, భీష్ముడు, అంధరాజుతోను, దుర్యోధనునితోను, పాండవులను హస్తినానగరమునకు పిలిపించి, వారికి అర్థరాజ్యము ఇచ్చుట ఉచితమని తెలిపిరి. ద్రోణాచార్యుడు, భీష్ముని మాటలను సమర్థిస్తూ, ప్రియభాషియైన వ్యక్తిని, బహుమతులతో ద్రుపదపురికి పంపి, ఆదరముగా పాండవులను పిలిపించి, మార్గమున తగినవిధముగా అభ్యర్థన తెలిపి, వచ్చిన పిమ్మట, వారి పై తృకసంపత్తిని ప్రత్యార్పణము కావింపుడని తెలిపెను.

ద్రోణుని మాటకు కర్ణుడు తిరస్కారపూరితమైన వచనములంటాడు. ఆసభలో జరిగిన సంభాషణలవలన దృతరాష్ట్రాదులు, ద్రోణుని తమహితైషిగా, భీష్ముని వంటివారితో వెక్కించి గౌరవించెడి వారని తెలుస్తుంది.

అనంతరము విదురుడు ధృతరాష్ట్రునితో:-

శ్లో॥ చింత శ్చన పశ్యామి రాజంస్తవ సువ్రాత్త మం।
అభ్యాం పురుష సింహాభ్యాం యోనాస్యత్ ప్రజ్ఞయాధికః॥
ఇమ్హి వృద్ధే వయసా ప్రజ్ఞయాచ శృతెనచ।
శమ్చ త్వయి రాజేంద్ర తధా పాండు సుతెషుచ ॥ ఆది 205/4,5

రాజా! భీష్మ ద్రోణులు ఇరువురు పురుషసింహాల వాంటివారు వారికన్నా నీకు హితుడైన శ్రేష్ఠులు మరి యెవ్వరూ లేరు. వీరికన్నా వివేకసంపన్నులు కూడా లేరు. వీరుభయులు వయస్సులోను, ప్రజ్ఞలోను, విద్యలోను వృద్ధులు, వీరు మీ యెడ, పాండవులయెడ, సమదృష్టిని నిలిపియుందురు. అని అంటాడు.

మితభాషి, మహామతియైన విదురుడు యెవ్వరినీ, వృధాగా స్తుతించుటకాని నిందించుట గాని యెరుగడు. అతని మాటలు చాలా విలువైనవి. అతని ఈ మాటల వలన కురురాజ్యమున ద్రోణుని సమ్మానము, ప్రభావమునకు తెరుస్తుంది. ధృతరాష్ట్రుడు ఆచార్యుని ఋషిగా భావించెడి వాడు. అతడు విదురునితో :-

శ్లో॥ ర ద్రోణశ్చ భగావాన్ ఋషి ఆది 200/1

అని అంటాడు.

ఇంద్రప్రస్థమున ధర్మరాజు రాజసూయ యాగము చేయసమయమున, ససన్మానముగా నిమంత్రితుడై ద్రోణుడు కూడా వెళతాడు. యుధిష్ఠరుడు, భీష్మని ద్రోణుని, ప్రధానపర్వవేక్షకులు, (సదస్సులు) గా యెన్నుకుంటాడు.

శ్లో॥ కృతాకృత పరిజ్ఞానే భీష్మద్రోణౌ మహామతి సభా 35/6

ద్యూత క్రీడసమయమున సభలో ఆచార్యద్రోణుడు కూడా ఉన్నాడు. యుదిష్ఠరుడు ద్రౌపదిని పందెముగా కాచినపుడు వృద్ధులందరూ ఆతనిని నిందించేరు. మరియు

శ్లో॥ భీష్మ ద్రోణ కృపాదీనాం శ్వేదశ్చ సమజాయత । సభా 65/41

భీష్మ, ద్రోణ కృప ప్రముఖుల శరీరమున చమటలు పట్టేయి. ద్రౌపది లాంఛనము చూచి ఆచార్యుడు వెంటనే సభను వదల లేదు. అతడు తనను ధృతరాష్ట్రుని చే పోషింపబడినట్లు భావించేవాడు. ఈ దుర్భలత వల్లనే అన్యాయమునకు యదురు తిరగలేదు. కాని తరువాత భీష్మునితో అతడు కూడా సభను పరిత్యజిస్తాడు.

శ్లో॥ ప్రతిష్ఠత తతో భీష్మో ద్రోణేన సహసంగత: । సభా 81/26

రెండవమారు ద్యూతక్రీడానంతరము ఓడిపోయిన పాండవులు అరణ్యములకు వెడలుచు అందరి వద్దా శలువు తీసుకొను సమయమున భీష్మ, ద్రోణాది ప్రముఖ వ్యక్తులు సిగ్గుతో మాటలాడలేక పోయేరు.

శ్లో॥ మనోభిరేవకల్యాణం దధ్యుస్తే తస్య ధీమత: సభా 78/4

మనస్సులోనే ధీమంతుడైన యుదిష్టిరుని ఆశీర్వదించిరి. పాండవులు అరణ్యమునకు వెడలిన పిమ్మట యెన్నియో దుశ్శకునములు కనిపించెను. దేవర్షి నారదుడు కురసభలో ధృతరాష్ట్రునితో, పదమూడు సంవత్సరముల తరువాత యుద్ధము జరుగునున్నట్లూ దుర్యోధనాదుల పాపము పండగా భీమార్జునుల చేత చంపెబడెదరనియు చెప్పి అంతరివాతుడవుతాడు.

శ్లో॥ తతో దుర్యోదన: కర్ణ: శకునిశ్చాపి సెబల:।
ద్రోణం ద్వీపమన్యస్తు రాజ్యం చస్మైవువేదయన్ ॥ సభా 80/36

దీని తరువాత, దుర్యోధనాదుల ప్రీతివచనములకు సంతసించి, పాండవులు దేవతా సంతానము. వారిని యెవ్వరూ వధింపజాలరు. మీరు నాశరణు కోరినారు. యధాశక్తిగా ప్రయత్నము చేయుదుము. కాని ద్రుపదుని కుమారుడు, దుష్యద్యుమ్నుడు నన్ను వధించును. ఆతడు తప్పక పాండవుల పక్షము వహించును. నేటికి పదునాల్గవ

సంవత్సరమున భయానకమై యుద్ధముజరుగును. మీ పక్షము కన్నా, పాండవ పక్షము శక్తి వంతమైనది. కావున స్థిరముగా ఆలోచించి పాండవులతో సంధిచేసుకొనుటయే మేలు. అని తెలిపెను.

పాండవుల అరణ్యావాసము, అజ్ఞాతవాసము ఇంచుమించు పూర్తి అయ్యేయి. అజ్ఞాతవాస కాలమున పాండవులను గుర్తించి వారిని మరల పన్నెండు సంవత్సరములు అడవులకు పంపవలెనను ఆశతో దుర్యోధనుడు నాల్గువైపులా చతురులైన చారులను పంపెను. వారు పాండవుల జాడ యెక్కడా తెలియలేదని తిరిగి రాగా, దుర్యోధన, దుశ్వాసన, కర్ణాదులు, వారు నశించియుందురని భావింపగా ద్రోణుడు, పాండవుల శౌర్య, వీర్యములను పొగిడి పాండవుల నాశనము చెందుట అసంభవమనియు, వారు పుణ్యవంతులు, తపస్యులు, తెలివైనవారు, తేజో సంపన్నులు అని అంటాడు. తరువాత భీష్ముడు కూడా

శ్లో॥ తద్దైన బ్రాహ్మణ: ప్రాహ ద్రోణ: సర్వార్థ తత్త్వవిద్।
తద్వాక్య మభినందామి నమేస్త్వత్ర విచరణో ॥ వి 28/4

సర్వార్థతత్వ విదుడైన బ్రాహ్మణుడు, ద్రోణుడు పలికిన వాక్యములను నేను అభినిందించుచున్నాను. అతని మాటలు యుదార్థములనుటలో సందేహములేదు అనిఅంటాడు.

విరాటరాజు గోహరణసమయమున దుర్యోధనాదులతో ఆచార్యుడు కూడా వెళతాడు. ఇటువంటి చెడ్డపనులలో ఆతని వంటివారు సహాయకులు కాకుండాట మేలనిపిస్తుంది.

అచ్చట ఉత్తురుని రధశబ్ధము వినాగానే ద్రోణుడు తప్పక ఆరథములో అర్జునుడన్నాడని అంటారు. ఆచార్యుని ముఖమున సవ్యసాచి ప్రశంసా వాక్యములను విని ఓర్చుకొనలేక కర్ణుడు దుర్యోధనునితో ఆచార్యుని సేనాధిపతిగా ఉంచిన మంచి జరగదు. అంటాడు. కారణమేమనగా: -

శ్లో॥ అర్జునే చాస్య సుప్రీతి మధిక ముపలక్షయే ని 47/21

అర్జునుని యెడ ఇతడు అధికమైన అభిమానము కలిగియున్నాడు. అని అంటాడు.

యుద్ధము ఆరంభము అయ్యేముందు అర్జునుడు, ఆచార్యుని పాద సమీపమున రెండు, కర్ణద్యయముల వద్ద నుంచి రెండు, బాణములు వదులగా, అతడు, తన ప్రియశిష్యుడు నమస్కరించి, కుశలప్రశ్నలు వేసినట్లుగా తెలుసుకుంటాడు.

ద్రోణాచార్యుని రథాశ్వములు యెఱ్ఱనివి. అతని రథధ్వజమున కమండలముతో ఉన్న స్వర్ణమయ యజ్ఞ వేదిక కలదు.

విరాటనగరమున ద్రోణునితో యుద్ధము చేసేముందు అర్జునుడు అచార్యుడు ముందుగా తనపై బాణము వేసిన తరువాతనే యుద్ధముచేస్తానని అంటాడు. అదే అతని సంకల్పము ఆచార్యుడు శిష్యుని కోరిక మన్నిస్తాడు.

గురుశిష్యుల తుముల యుద్ధమున శిష్యుడే విజయము పొందేడు. కుమారుడు అశ్వత్థామ సహాయంతో ఆచార్యుడు ఆపద తప్పించుకొని పారిపోతాడు.

పాండవులు అజ్ఞాతవాసం కూడా పూర్తి అయ్యింది. తమ రాజ్యభాగము తిరిగి ఇమ్మని వారు ధృతరాష్ట్రుని వద్దకు దూతను పంపుతారు. రాజ్యము తిరిగి ఇవ్వకపోయిన పాండవులు తప్పక యుద్ధము చేస్తారా? చెయ్యరా? అన్నది తెలుసుకొనుటకు ధృతరాష్ట్రుడు సంజయుని ఉపప్లావ్యమునకు పంపిస్తాడు. సంజయుడు తిరిగి వచ్చిన త తరువాత పాండవుల రణోత్సాహము తెలియజేయగా వృద్ధుడు భయపడిపోతాడు. భీష్ముడు సంధిచేసుకొనుమని దుర్యోధనునితో, చేయప్రయత్నిస్తాడు. ఆ సమయమున కర్ణుని అహంకారపూరిత వచనములు విని, భీష్ముడు కోపముతో అర్జునుని ముందు కర్ణుని బలము  అతిహీనము అని అంటాడు.

శ్లో॥ భీష్మస్య తునచ: శుత్యా భరద్వాజో మహా మనా:।
ధృతరాష్ట్రము నా చెదం రాజనుస్యాభిపూజయన్॥ ఇత్యాది ఉ 49/43-48

భీష్ముని వచనములు విని రాజన్యులముందు, భారద్వాజుడు, ధృతరాష్ట్రునితో భరతకులశ్రేష్టుడైన భీష్ముని వచనములు అంగీరింపుము. ధనలోభుడైన వారి మాటలను విన వలదు. పాండవులతో సంధి చేసుకొనటయే ఉత్తమమని నేను భావించుచున్నాను. అర్జునుడు సంజయునితో అన్న మాటలు అన్నీ తప్పక నెరవేరుస్తాడు. త్రిలోకములలోను అర్జునునితో సమానుడైన ధనుర్ధరడు లేడు. అని పలికెను.

ధృతరాష్ట్రుడు ఆచార్యుని మాటలను లెక్కింపలేదు. అతడు కూడా ఇక అధికముగా మాటలాడి లాభము లేదని మిన్నకుండెను.

కృష్ణుని రాయభారము తరువాతకూడా స్వత: ప్రకృత్తుడై దుర్యోధనునితో సంధిచేసుకొనుమని తెలియజేసేను. కాని ఆతడు ఆ సలహాను మన్నింపలేదు.

కృష్ణుడు ఉపప్లావ్యమునకు మరలుటకు ముందు కుంతి అతనితో కుమారునితో చెప్పవలసినదిగా చెప్పిన ఉత్తేజకపూర్ణమైన మాటలు విని బీష్మ, ద్రోణులు, మరల

దుర్యోధనునితో సంధిచేసకొనమనిరి. కాని వారి మాటలన్నీ వ్యర్థమయ్యేయి.

విఫలుడైన కృష్ణుడు తిరిగి వచ్చిన పిమ్మట పాండవులు ఆతనితో మాటలాడి సంగతులన్నియూ తెలుసుకొనుసమయమున ధర్మరాజు హృషీకేశా! దుర్యోధనుడు నీ మాటలు వినకపోగా, పితామహుడైన భీష్ముడు యేమనెను?

శ్లో॥ ఆచార్యోవా మహా భాగో భరద్వాజ: కిమబ్రవీత్? ఉ 147/8

మహానుభావుడైన ఆచార్యభారధ్వాజ దేమనెను? అని క్రమముగా, ధృతరాష్ట్రుడు, గాంధారి, విదురుల సంగతి ప్రశ్నిస్తాడు. కురురాజ్యములో భీష్ముని తరువాత స్థానము ద్రోణునిదే! విదురుడు, ప్రాజ్ఞుడు, సృష్టవాది అన్నది అందరూ అంగీకరించినను, వయస్సులోను, విజ్ఞతలోను, కురుపాండవుల హిత కాంక్షలలోను ద్రోణాచార్యుని భీష్మునితో సమానముగా వెక్కింరిచేడివారు. ధర్మరాజు యొక్క ప్రశ్నలలో కూడా అదే స్పష్టమవుతుంది. బయటనుండి వచ్చిన ఆచార్యునికి ఈ సన్మానమునకు కారణము అతని సద్గుణములే.

శ్రీ కృష్ణుడు కురుసభలో ద్రోణాచార్యుడు అన్నమాట యుధిష్టిరునకు చెప్పేడు. భీష్ముని తరువాత, రాజన్యులయందు, సునక అయిన ద్రోణాచార్యులు, ధుర్యోధనునితో రాజా ! గొప్పదైన మీ వంశములో గృహవివాదము మంచిదికాదు. పాండవులతో కలసి సఖ్యతతో రాజ్య సుఖములను అనుభవింపుము. యుద్ధభయముతోను ధనలోభముతోను నేనీ మాటలననుటలేదు.

శ్లో॥ భీష్మేన దత్తమస్యామి నత్వయా రాజసత్తమా। ఉ 148/13

రాజోత్తమా! నేను భీష్ముడు యేర్పరచిన వృత్తితో జీవితము గడుపుచున్నాను. నీ వలన కాదు.

శ్లో॥ నాహం త్వతోత్తభికాంక్షస్వే మృత్యుసాయం జనాధిప
యతో భీష్మస్తుతో ద్రోణో యద్భీష్మ స్తవ్యహ తత్ కురు॥
దీయతాం పాండుపుత్రేభ్య రాజ్యార్థమరి కర్షణ
సమమాచార్యకం తత తన తేషాంచ యేసదా॥
అశ్వత్థామా యధా మహ్యం తధా శ్వేతహమోమమ।
బహునా కిం ప్రలాసేన యతో ధర్మస్తతో జయ: ॥ ఉ 148/11

నేను నీవు ఇచ్చు ధనము కాంక్షించు వాడను కాను. రాజా! భీష్ముడెచ్చట నుండునో ద్రోణుడు కూడా అచ్చటనుండును.

భీష్ముని వచనములను వినుము. పాండవులకు అర్థరాజ్యమిమ్ము. నేను మీకు

యెట్లు ఆచార్యుడునో పాండవులకు కూడా అటులనే ఆచార్యుడును అశ్వత్థామ, అర్జునుడు నాకు సమాన స్నేహభాజనులు, ఇక అధికమననేల, ధర్మమెచ్చటనుండునో, జయము కూడా అక్కడనే ఉండును.

కృష్ణుడు, అమిత తేజస్కుడైన ఆచార్యుని మాటలను దుర్యోధనుడు వినలేదని చెప్తాడు. ఈ మాటలలో ద్రోణుని స్పష్టముగా ఉన్నమాట నీ పక్షమున మించి నేను యుద్ధము చేయనుఅని ద్రోణుడు కాని, భీష్ముడు కాని అనలేదు. అందుచే కృష్ణునకు వారిపై కోపము, వచ్చినది. అతడు భీష్మద్రోణుల మాటలను ప్రశంశింతురనిరి. కృష్ణుడు అర్ధంచేసుకున్నాడు. అతడు యుధిష్టిరునితో:-

శ్లో॥ నచ భీష్మో నచద్రోణో యుక్తం తత్రాతుర్యచ:
సర్వేతమను వర్తంతే ఋతే వి దురమచ్చులే ॥ ఉ 153/33

ఆ కురుసభలో భీష్ముడు, ద్రోణుడు అన్నమాటలు సందర్భమునకు తగినంతగా లేవు. విదురుడు తప్ప మిగిలిన వారందరూ దుర్యోధనుని అనుయాయులే అని అంటాడు.

తీక్షమైన బుద్ధిసంపన్నుడైన కృష్ణుడు, భీష్మద్రోణుల బలహీనతను అర్ధం చేసుకున్నాడు. యుద్ధసన్నాహములు ఆరంభమయ్యేయి. దుర్యోధనుడు సర్వసేనాధిపతిగా భీష్ముని యెన్నుకుని, ఇరువైపుల ఉన్న యోధుల బలాబలములను అడిగినపుడు భీష్ముడు, ద్రోణుని విషయమై

శ్లో॥ పితా త్యస్తు మహా తేజా వృద్ధోహపి యవభి ర్భర :।
రణేకర్మమహత్ కర్థో అత్రమేనాస్తి, సంయశ: ఇత్యాది 166.

మహా తేజస్సుడైన అశ్వత్థామ తండ్రి వృద్ధుడైనను యువకుల సమూహము కన్నా అధికమైన శక్తి ప్రదర్శించును. ఇందులో సందేహము లేదు. ఈ నరశ్రేష్టుడు పాండవుల అసంఖ్యాకములైన సైనికులను నాశనము చేయును. కాని అర్జునుడు ఈతని ప్రియశిష్యుడు. అందువలన పుత్రాధికుడై అర్జునునకు యెట్టి అపకారము తలపెట్టడు. దివ్యాస్త్ర సంపున్నుడైన భారద్వాజుడు రణక్షేత్రమున అధ్భుతమైన పరాక్రమము ప్రదర్శించును. అని అంటాడు.

దుర్యోధనుడు ఆచార్యుని అక్షౌహిణీ సేనకు అధిపతి గావించి గౌరవిస్తుండగా, ఆచార్యుడు కూడా ఆనందంతో దుర్యోధనుని పక్షమున యుద్ధము చేయ సంసిద్ధుడయ్యెను.
భీష్ముడు, ద్రోణుడు దుర్యోధనుని పక్షమున యుద్ధము చేసినను, ప్రతిదినము ఉదయముననే సంయతచిత్తులై ఇలా ఆశీర్వదించెవారు:-

శ్లో॥ జయోస్తు పాండు పుత్రాణామ్ । భీ 17/6
పాండు పుత్రులకు జయము కలుగుగాక,

సంత్యసంధులైన ఈ మహావీరులు తాము అన్యాయపక్షమున యుద్ధము చేస్తున్నామన్నది గుర్తించేరు. విపక్షముయొక్క ఉన్నతి ఈ విధముగా కోరుట నిజముగా గొప్ప హృదయముల పరిచయము. ఈ యుద్ధములో పాల్గొనుట, తమ వివేకమును చంపుకొనుట అని యే వారు భావించియుందురు.

యుద్ధము ఆరంభము అయ్యేముందు యుదిష్టిరుడు పాదచారియై శత్రుసైన్యమును ప్రవేశించి, ఆచార్యునునకు నమస్కరించి యుద్ధమునకు అనుమతి ఇవ్వమని కోరుతాడు. ఆచార్యుడు ఆతనికి రాజా! నీ ఆచరణకు యెంతో సంతోషించితిని. నీవు నావద్దకు రాకపోయిన తప్పక శపించెడివాడను. నా ఆశీర్వచనములు గ్రహింపుము. విజయడవు కమ్ము. యుద్ధవిరతి తప్ప మరేదైనను కోరుకొనుము.

శ్లో॥ అర్థస్య పురుషోదాసో దసస్త్వర్థోన కశ్చచిత్।
ఇతిసత్యం మహారాజ బద్ధోస్మర్థేన కౌరవై:॥
బ్రలీయ్యేతత్ క్లీబవక్యాం యుద్ధా దన్యాత్ కిమిచ్ఛసి।
యో త్స్యేహం కౌరవస్యార్ఫే తనాశాస్యో జయోనుమా భీ 45/56,57

మనుష్యులు ధనమునకు దాసులు, ధనము మాత్రము యవ్వరికి దాసికాదు. మహారాజా! ఇది యదార్థము. నేను కౌరవులచే ధనమూలమున బద్ధుడనై ఉన్నాను. నీతో నంపుంసకులవలె మాటలాడుచన్నాను. యుద్ధవిరతి తప్ప కావలసినది కోరుకొనుము. నేను కౌరవుల పక్షమున యుద్ధము చేసినను నీ విజయమునే కోరు చుందును. అనిన యుధిష్ఠిరుడు, బ్రహ్మణోత్తమా! నా జయమును కోరుడు. హితము నుపదేశింపుడు. ఇదేనేను కోరువరము. అనిపలికెను.

ఆ పలుకులకు ఆచార్యుడు,

శ్లో॥ యతోధర్మస్త తవే కృష్ణ, యత: కృష్ణస్తతో జయ: భీ 45/60

ధర్మమెచ్చటనుండునో కృష్ణుడక్కడ ఉండును, మరియు కృష్ణుడెచ్చటనుండునో జయమచ్చట నుండును అని అంటాడు.

అతనిని జయించు ఉపాయమేదని ప్రశ్నించిన యుధిష్టిరునితో ఆచార్యుడు, లేశమాత్రము చలింపక, నా చేతులనుండి అస్త్రములు త్యజింపజేయు వుపాయ మాలోచింపుము లేనిచో నన్ను వధింపజాలవు.

శ్లో॥ శస్త్రం చాహం రణి జ్యేహ్యం శ్చత్వాతు మహత్ప్రియమ్
శద్ధేయ వాక్యాత్ పురషాగేతత్ సత్యం బ్రతీమితే॥ భీ 43/66

విశ్వాసయోగ్యమైన వ్యక్తి ముఖమున అతి అప్రియమైన వార్త తెలిపిన, నేను శస్త్రములను పరిత్యజింతును. ఇది సత్యము  అని తన వధోపాయాన్ని తెలియజేస్తాడు.

ఈ మాటల వలన, ఆచార్యుడు మృత్యుభయమును జయించినట్లు తెలుస్తుంది. స్పష్టమైన భాషలో యెదుటి పక్షము వానికి తనను వధించు ఉపాయము తెలియ చేయటకు వెనుకాడలేదు. మృతుభీతితో చరించు సామాన్యులు, ఇట్టి మహానీయుల చరిత్రను చర్చించుట అతి దుష్కరము. భీష్ముని జీవితములో కూడా ఇట్టి దృశ్యమే కాన వస్తుంది.

యుద్ధపు పదవ దినమున భీష్ముడు శరశయ్యను అలంకరించేండు. ఇక యెవ్వరిని సేనాధిపతిని చేతునా అని ఆలోచించుచున్న దర్యోధనునితో కర్ణుడు.:-

శ్లో॥ అయంచ సర్వయోధాన మాచార్యం స్థవిరో గురు:।
యుక్త: సేనాపతి: కర్తుం ద్రోణ: శస్త్ర భృతాంవర:॥
షేష సేనాప్రణే తృణామేష శస్త్ర భృతామపి।
యేష బుద్ధిమతాంచైన శ్రేష్టోరాజన్ గురుశ్చతె॥ ద్రో 5/25

రాజా! యోధులందరి ఆచార్యుడు, వృద్దుడు గురువు శస్త్ర విశారాదులలో శ్రేష్టుడు అయిన ద్రోణాచార్యుని సేనాధిపతిగా వరింపుము. ఇతడు సేనాద్యక్షులలోను, యోధులలోను, విద్యావంతులలోను శ్రేష్ఠడు ముఖ్యముగా ఇతడు నీ గురువు. అని చెప్తాడు.

దుర్యోధనుని సవినియ నివేదనను ఆచార్యుడు స్వీకరిస్తాడు. కాని పర్షతుని (దుష్టద్యుమ్నుని ) మాత్రం చంపనని, ఆతడు తనను వధించుటకు జన్మించేడని అంటాడు.

పదకొండవ దినమున ఆచార్యుడు శకటవ్యుహమును నిర్మించి, మహా విక్రమముతో యుద్ధము చేసెను. ఆతని ప్రతాపమునకు అందరూ ఆశ్చర్య పడతారు. దుర్యోధనుని విషయము నకు పొగడ్తలకు, సంతసించి ఆచార్యుడు వరము కోరుకొమ్మనగా సజీవముగా యుధిష్టిరుని బంధించి ఇవ్వమని అడుగుతాడు. దుర్యోధనుడు సత్యప్రతిజ్ఞడైన ధర్మరాజుచే మరల జూద మాడించి దీర్ఘ కాలము వనవాసమునకు పంపి  నిశ్చంతగా రాజ్యము చేయవచ్చునన్నదే అతని ఉద్ధేశ్యము. తన కపట ఆలోచన గురువుతో చెప్పడానికి కూడా  జంకడు. యుద్ధరంగమున అర్జునుడు ఆచార్యుని ప్రతిజ్ఞ, సైనికులలో ప్రచారం చేస్తాడు. ఆచార్యుని ప్రతిజ్ఞ బద్ధుని చేయుటయే దీని  ఉద్ధేశ్యము. ఇది తెలుసుకున్న అర్జునుడు జాగ్రత్తగా మెసలి దుర్యోధనుని కోరిక  విఫలంచేస్తాడు.

ద్రోణుని ప్రతిజ్ఞ తెలుసుకున్న త్రిగార్తధిపతి సుశర్మ పన్నెండవ దినమున అర్జునుని యుద్ధమునకు ఆహ్వానించి కురుక్షేత్రము నుంచి దూరముగా దక్షిణ దిశకు వచ్చేటట్లు చేస్తాడు. సాత్యకిని, ద్రష్టద్యుమ్నుని అన్నకురక్షకులుగా ఉంచి వెళతాడు. అర్జునుడు, యుధిష్టిరుడు, ఆ దినమున ఆచార్యుని ధాటికి ఆగలేక పారిపోయి ప్రాణము రక్షించుకోవలసి వస్తుంది. ఒక్క పాంచాలరాజకుమారడు ఆ దినమున ద్రోణుడు తన ప్రాణములర్పిస్తాడు.

అర్జునుడు సుసప్తకులను ఓడించితిరిగివస్తాడు. పదమూడవ దినమున దుర్యోధనుడు, సైనికులముందే, ఆచార్యునితో :-

శ్లో॥ నూనం నయం వధ్య పక్షో భవతోద్విజస్తమ।
తథాహి నాగ్రహీం ప్రాప్తం సమీసేద్య యుధిష్టిరమ్। ఇత్యాది ద్రో 30/45

ద్విజోత్తమా ! తప్పక నీను నన్ను శత్రుపక్షంలోని వానిగా భావిస్తున్నట్లుగా ఉన్నది. అందువలననే ధర్మరాజు చేతిలో చిక్కినా వదిలివేసేరు. దేవతులు దిగి అడ్డ వచ్చినా మీరు తలచుకున్న తప్పక అతనిని బంధించగలిగి ఉండేవారు. మీరు నాకు మాట ఇచ్చేరు, కాని దానిని నిలబెట్టుకోలేక పోయెరు. అని హేళనగా అంటాడు. ఆ మాటలు విని ఆచార్యుడు, నేను నీ పక్షముననే సాద్యమైన విధముగా యుద్ధము చేయుచున్నాను. నీవు నాతో ఇటువంటి మాట అనుట ఉచితముకాదు. అర్జునుడు యెవరినైతే రక్షిస్తున్నడో అతను మనుషే కాదు, దేవ, అసుర, యక్ష, గందర్వాదులు కూడా యేమియూ చేయలేరు. అని సిగ్గుపడుతూ అంటాడు.

శ్లో॥ సత్యం తాత బ్రవీమాద్య నైతజ్ఞా త్యన్యధా భవేత్।
అద్వైషాం, ప్రవరంకంచిత్ పాతయిష్యే మహారథమ్ ॥ ఇత్య ది 32/52

వత్సా! నేడు పాండవ పక్షమున ఒక మహారథుని యమలోకమునకు పంపెను. ఇది సత్యము నేడు దేవతలు కూడా ఛేధించలేని వ్యుహము- పన్నెదను. అర్జునునకు తెలియనివి, అసాధ్యము అన్నవి లేవుకాన యెదో ఉపాయముతో దూరముగా ఉండునట్లు చేయుము. అని ద్రోణుడు ఉత్సాహముగా పలికెను.

ఈ వార్తతెలిసిన సంస్తప్తకులు మరల అర్జునుని యుద్ధమునకు ఆహ్వానిస్తారు. వారితో యుద్ధమునకు అర్జునుడు వెడలిపోగా ఇటు ద్రోణుడు పద్మవ్యూహమును యేర్పరచి పాండవసైన్యమును నాశనము చేయసాగేను. ఆ వ్యూహమును ఛేదించగలవారు అర్జునుడు, కృష్ణుడు, అభిమన్యుడు, ప్రధ్యుమ్నుడు మాత్రమే యుధిష్ఠిరుడు కోరగా అభిమన్యుడు వ్యూహఛేదమునకు పూనుకున్నా తనకు తిరిగి వచ్చుట తెలియదని చెప్తాడు. భీముని

సహాయమును నమ్ముకొని అభిమన్యుడు వ్యూహమున ప్రవేశించి అద్భుతమైన పరాక్రమము చూపుతాడు. భీముడు, సాత్యకి, ద్రుష్టద్యుమ్నుడు మొదలైన మహాయోధులు శతధా ప్రయత్నము చేసికూడా, వ్యూహము ప్రవేశించలేక పోవుటచే అతనికి సాయపడలేక పోయిరి. ద్రోణుడు, కృపుడు, కర్ణుడు, అశ్వత్థామ, కోశలాధిపతి, బృహద్బలుడు (దుశ్శాసనుడు మతాంతరమున) కృతవర్మ, జయద్రథడు, ఈ సప్తరథులతో చుట్టివేయబడి చంపబడతాడు. అభిమన్యుడు.

జయద్రధుని వధింతునని పదునాల్గవ దినమున యుద్ధక్షేత్రం ప్రేవేశిస్తాడు. అర్జునుడు. ఆచార్యుడు శకటవ్యూహము పన్ని స్వయముగా వ్యూహద్వారమునకు రక్షకునిగా ఉండికూడా అర్జునుని ఆపలేకపోగా, కోపముతో దురోధనుడు:-

శ్లో॥ జనానిత్యం మహాభాగ పాండవానమ్ హి తెరతమ్।
తధా వ్యూహమి చబ్రాహ్మన్ కార్యవక్తం విచింతపన్ ॥ ఇత్యాది ద్రో 92/11-18

బ్రహాణోత్తమా! మీరు పాండవులు క్షేమం కోరు వారు అని నాకు తెలుసు ఇక జయద్రధుని యేవిధముగా రక్షింపగలనో నాకు భోదపడుటలేదు. మీకు తగిన జీవనోపాధిని కల్పించితిని. పరమశ్రద్ధా భుక్తలచే సేవలు చేసితిని. కాని మీ హృదయము తేనెపూసిన కత్తి, అని మాత్రం తెలుసుకొనలేక పోయెను. మీరు అభయమియ్యకపోయినా, భీతుడైన జయద్రధుని ఇంటికిపోనిశ్చేవాడిని అని మరల, మహానుభావా! నా వచనములు ఆర్తుని ప్రలాపముగా పరిగణింపుడు. ప్రసన్నుడవై జయద్రధుని రక్షింపుడు. అని వేడుకుంటాడు.

అంత ఆచార్యుడు దుర్యోధనునితో నిన్ను నేను అశ్వత్థామతో సమానముగా చూచుకుంటున్నాను. నీ వచనములు నాకు కోపము కలిగించలేదు. ధనుంజయుని యొక్క సారధి, అశ్యములు, బాహుబలము అనన్య సాధారణములని నీకు తెలియదా! నేను వృద్ధుడనైతిని ఆ మహాధనుర్ధరునితో సమానమైన వేగముతో చరించుట నాకు సాధ్యాతీతము. అందువలననే యుధిష్టిరుని బందించుటకు వ్యూహముఖమును వదలి అర్జునుని వెంట వెడలలేదు. అని పలికెను.

దుర్యోధనుని మాటలకు కోపము వచ్చినను ఆచార్యుడాతనితో ఇంతవరకు యెట్టి కటువచనములు అనలేదు, ఇక ఆతనిని తూలనాడుచూ:-

శ్లో॥ రాజా శూర: కృతీ దక్షో వైరము త్సాద్యపాండవై:।
వీరసి స్వయం ప్రయాహ్యత్ర యత్రయాతో ధనుజంయ:॥ ద్రో 92

నీవు రాజువు, శూరుడవు, వీరపురుషుడవు, దక్షుడవు నీవె పాండవులతో

వైరము పూనేవు. ఇపుడు, నీవే యుద్ధక్షేత్రమున అర్జునుని సమ్మగీనుడువుకమ్ము. అనెను.

ఈ మారు దుర్యోధనుడ మెత్తబడ్డాడు. అర్జునునితో యుద్ధము చేయగలిగే శక్తి సామర్థ్యములు తనకు లేవని ఒప్పుకొక తప్పలేదు. యేడుపుగొంతుకతో ఆచార్యునితో ఇలా అంటాడు.

శ్లో॥ సరనానాసి భవతి ప్రేష్యనద్ రక్షయేయశ: ద్రో 93/32

నేను నీ ఆధీనమున ఉన్న సేవకుని వంటి వాడను. నా యశమును నిలబెట్టుడు.

ఆచార్యుడు సర్వశక్తిని ఉపయోగించికూడా అర్జునుని, సాత్యకిని ఆపలేక పోతాడు. సాత్యకి బాణములకు తాళలేక రణ క్షేత్రమున వీడి పారిపోవుచున్న దుశ్శాసనునితో నీవు రాజు పుత్రుడవు. రాజభ్రాతవు, యువరాజువు. ద్యూతక్రీడలో పాంచాలిని దాసిగా పొందిన వాడివి. పాండవులను, ద్రౌపదిని, యెన్నోచెడ్డ మాటలను అనగలిగినావు కాని సాత్యకి బాణములకు తాళలేక రణక్షేత్రమును వీడి పారిపోవుచున్న దుశ్శాసనునితో నీవు రాజ పుత్రుడవు, రాజ భ్రాతవు, యువరాజువు, ద్యూతక్రీడలో పాంచాలిని దాసిగా పొందినవాడివి. పాండవులను, ద్రౌపదిని యెన్నోన చెడ్డమాటలను అనగలగేవుకాని సాత్యకి బాణాలకే ఇంతభయపడుతున్నావెందులకు? భీమార్జుల ముందు నోరు మెదపకుండా భరిస్తాడు. ఆనాడు ద్రోణాచార్యుని పరాక్రమమును గాంచి అందరూ ఆశ్చర్యపడతారు. ఆ మధ్యహ్నము ద్రోణుడొక్కడే చెరి, పాంచాల సంజయ సైన్యములను చీకాకుపరుస్తాడు.

శ్లో॥ ఆకర్ణ పలిత శ్యామో వయశాసతి పంచ చ।
రణె పద్యచరద్ ద్రోతోవృద్ధ: షోడశ వర్షనత్॥
అధ ద్రోషో మహారాజ విచరంతు మభీతమ్ ।
వజ్రహస్తు మమన్యస్తు శత్రున: శత్రుసూదనమ్ ద్రో 128/72,73

చెవులవరకు పండినతల వెంట్రుకలతో శ్యామవర్ణుడు, యైనభైయైదు సంవత్సరరములు వృద్ధుడు అయిన ఆచార్యుడు పదహారు సంవత్సరముల యవకునివలె యుద్ధరంగమున సంచరించును. నిరీకుతును మాడుచున్న ఆతనిని చూచి శత్రుసైనికులు వర్ంధారియై ఇంద్రుడని భావింపదొడంగిరి.

పదేపదే తనను పాండవపక్షతాతినని దుర్యోధనుడనగా విరక్తితో ఆచార్యుడు, శకుని ద్యూతక్రీడలో ఆడినపాచికనేడు తీవ్రశరమునై నీ శరీరమును తూటు చేయుచున్నది. అని అంటాడు. ఆనాటి యుద్ధములో దుర్యోధనునే ఒక్కరు తమ్ములు ధీటున గదాఘాతముతో మరణిస్తాడు. కౌరవులు ప్రాణములొడ్డి కూడా జయద్రధుని రక్షింపలేకపోతారు. కృష్ణుని బద్ధి బలమును గాండీవి బాణముచే అతడు నిహతుడయ్యెను.

హతోత్సాకుడైన దుర్యోధనుడు కృష్ణార్జునుల శక్తిని తెలుసుకొని విదురుని హితవచనములను స్మరిస్తాడు. తన అసమర్థతను తెలుసుకున్న మూఢుడైన దుర్యోధనుడు ఆచార్యుని తూలనాడుతాడు.

శ్లో॥ భవానుపేక్షాం కురుతె శిష్యత్వాదర్జున స్యహి।
అతో వినిహతా: సర్వేయెస్మజ్జయ చికేర్షన:॥
కర్ణయెవతు పస్యామి సంప్రాత్య స్మజ్జయై నిషమ్ ।                    ద్రో 148/31,32

అర్జునుడు మీ ప్రియశిష్యుడు. అందువలన మీరు ఉపేక్షవహించుచున్నాను. జయాకాక్షునైన మా వీరులు మరణించుచున్నారు. ఇప్పుడు కర్ణుడొక్కడే నా మంచికోరుకునేడని అనిపిస్తున్నది. అని మరల చనిపోయిన వీరులపేర్లు స్లరిస్తూ-

శ్లో॥ నహిమె జీ వితే నార్థ స్థాన్మతే పురుషర్షభాన్
ఆచార్య: పాండుపుత్రాణా మనుజానాతు శోభవాన్ ॥                    ద్రో 148/5

ఆ వీరులందరూ మరణించిన పిమ్మట నేను బ్రతికి యుండె లాభమేమి? మీరు పాండపుత్రులకే ఆచార్యులు! ప్రాణములు విసర్జించుటకు నాకు అనుజ్ఞ ఇందు అనిన,

తీవ్రవేదనకు గురియైన ఆచార్యుడు క్షణమాత్రము మేనముగా నుండి అనంతరము-

శ్లో॥ దుర్యోధన కి మేను నాక్చరైరభి కృంతసి।
అజ్యేయం సతతం సంఖ్యో బృవాణం సత్యసాచి నమ్ ॥                    ఇత్యాది ద్రో 149/61

దుర్యోధనా నీవు నన్నెల ఇట్లు వాక్యబాణములతో క్లేశము కలుగజేయుచున్నావు? సవ్యసాచి యుద్ధమందు అజేయుడు అని నీకు పదే పదే తెల్పితిని. యెవనిచే కాపాడబడుతూ శిఖండి మహావీరుడైన భీష్ముని కూల్చెనో ఆతని శక్తి నీవు తప్పక తెలుసుకొనవలసి యుండెడిది. శకుని ద్యూతక్రీడలో ఆడిన పాచికలే నేడు అర్జుని గాండీవ నిర్ముక్త బాణములై నీ సైన్యమున నాశనము చేయుచున్నది మనీషివైన విదురుడు నీకు కలగబోయే దురవస్థను మరీ మరీ తెలియజేసేడు. ఆతని మాటలు వినక తిరస్కరిస్తే ఇటువంటి ఆపదలే కలుగుతాయి. ద్రౌపదిని అవమానపరిచినందులకు ఫలితము నేడు కన్పించుచున్నది.

శ్లో॥ పుత్ర నామిద చైతెషాం ధర్మమాచరతాం సదా।
ద్రుహ్యేత్ కో నూ నరో లోకే మదన్యో బ్రాహ్మణ బృవ:          ఇత్యాది ద్రో 149/15-22

యెల్లవేళలా ధర్మఫధములు నడుచువారు, పుత్రతుల్యులు అయిన పాండవుల

యెడ నావంటి అధమబ్రాహ్మణుడు తప్ప, ఇంకెవ్వరైనా వారికి చెడుపు ప్రయత్నిస్తారా? కర్ణుడు, శల్యుడు, కృపుడ, అశ్వత్థామ మరియు నీ వంటి మహా యోధులుండగా జయద్రధుడు యెల నిహతుడయ్యెను.

అనగా, దుర్యోధనుడు కోపంతో ఉన్నయేమీ బదులపల్కడు. తరువాత అతడు కర్ణుని చేరి ఆతనితో ఆచార్యుని పాండవ పక్షపాతవైఖరి చెప్పి తన అక్కసు తీర్చుకొనబోగా కర్ణుడు. –

శ్లో॥ ఆచార్యమాం నిగర్హస్వ శక్త్య సౌ యద్ధతె ద్విజః।
యధాబలం యధోత్సాహో వృత్యా జీవిత మాత్మన: ॥ ఇత్యాది ద్రో 150/ 15–22

ఆచార్యుని దూషించుట ఉచితముకాదు ప్రాణముల మీద మోహము వదలి, సర్వశక్తులను వినియోగించి ఈ బ్రాహ్మణుడు యుద్ధము చేయుచున్నాడు. అర్జునుడు యువకుడు, కృతి, క్షిప్రహస్తుడు, ఆచార్యుడు వృద్ధుడయ్యెడు. ఆతడెట్లు అర్జునునివలె వేగముగా బాణములను వేయగలడు అందువలనే ఆతడు అర్జునుని ఆపలేక పోయెను. మనము మాత్రము జయద్రధుని రక్షింప ప్రయత్నము చేయలేదా! దైవనిర్ణయమును యెవరు యెదిరింపగలరు? విధి పాండవులకు సహాయపడుచున్నాడు. కానున్నది కాక మానదు. యధాశక్తిగా యుద్ధముచేయుము అని అంటాడు.

జయద్రధ వధానంతరము ఆసాయంకాలము పాండవులు తీవ్రముగా ద్రోణునిపై ఆక్రమణ చేస్తారు. ఆ రాత్రి ద్రోణుని యుద్ధమును చూచి అందరూ ఆశ్చర్యపడతారు బహుపాండవ సైన్యము ద్రోణుని బాణాగ్నితో భస్మీభూతమైనది.

ఆ రాత్రి యుద్ధములో అసంఖ్యాకములైన కౌరవసైన్యము నాశనముచేసి ఘటోత్కచుడు నిహతుడయ్యేడు. పాండవులకు సహాయపడుతున్నారని ఆ రాత్రి కూడా దుర్యోధనుడు ఆచారునితో ఇలాగంటాడు.

నేడు పాండవులు చాల అలసిపోయి విశ్రమించియున్నారు. మన శోకసమయమున వారిని శాంతిగా నిద్రింప నొచ్చుట ఉచితముకాదు. యుద్ధములో మనకే యెక్కువ నష్టము కలిగనది. మీ సాయముతో పాండవుల శక్తి వృద్ధి పొందుచున్నది. మీ వలె దివ్యాస్త్ర కుశలుడు అరుదు, కాని నా దుర్భాగ్యవశముననో లేక ప్రియశిష్యులైన పాండవలపై నున్న ప్రేమతోనో మీరు ఆ మహాస్త్రములను ప్రయోగించుట లేదు. అని దుర్భాషలాడగా ద్రోణుడు అత్యంతకుసితుడై, నేను వృద్ధుడను యధాశక్తిగా యుద్ధము చేయుచున్నాను. యెదియేమైనా దివ్యాస్త్రములను ప్రయోగింతును దీనివలన మంచే జరుగుతందో, చెడేజరుగుతందో ఆలోచింపను. ఈ క్షుద్రనృశంస కార్యము వలన నీకు

జయము కలుగుతే కలుగనీ అర్జునుని సామర్థ్యము పూర్తిగా తెలుసుకొనలేకపోయితివి. గనుకనే ఆతడు అలసియున్నాడను చుంటివి. నీవు అందరినీ సందేహ దృష్టితోనే చూచెదవు. నీవు అతి పాపాత్ముడవు కనుకనే నీ మేలు కోరువారిని కూడా తూలనాడెదవు. నీవు యెంతో వీరుడవని భుజాలు యెగరేస్తూ ఉంటావు. ఒకామారు అర్జునునికి యెదురు పడు? కర్ణునితోను ధు:శ్శాసునితోను విజయుడవు కారాదా? నాడు కురుసభలో పలికిన వీరాలాపము స్మరించుకొనుము. అని కోపపడతాడు.

తెల్లారకుండా రాత్రిఇంకనూ నాల్గవభాగము ఉండగానే మరల యుద్ధము ఆరంభమైనది క్రమముగా చీకటి తొలిగి తెల్లవారినది. నేడు పదిహేనవ దినము యుద్ధము.

శ్లో॥ ఆ తిష్ణ దాహనే ద్రోణో విధు మోహాగ్ని దినజ్యలన । ద్రో 185/24

యుద్ధ క్షేత్రమున ద్రోణుడు పొగలేని అగ్ని వలె ప్రజ్వరిల్లసాగెను.

సూర్యోదయము అయ్యేసరికల్లా ద్రోణుడు పాండవ పక్షమున ఇద్దరు మహారథులు, విరాటుని ద్రుపదుని యమలోకమునకు పంపెను. చేది, మత్స్య,కేకయదేశపు పలువురు వీరులు ద్రోణుని బాణములతో అసువులు కోల్పోయిరి. ద్రోణుని దివ్యాస్త్రప్రయోగమును గాంచి పాండవులు ప్రమాదము లెక్కింపసాగిరి.

శ్లో॥ త్రస్థాన్ కుంతీ సుతాన్ దృష్ట్యా ద్రోణసాయక పీడితాన్।
మతినూన్ శ్రేయసే యుక్త: కేశనోర్జన వబ్రనీత్॥
న్యస్త శస్త్రస్తు సంగ్రామో శక్య హంతుం భవేన్నృభి:।
ఆస్తీయతాం జయెయోగే ధర్మము నృజ్యపాండవా:॥ ఇత్యాది ద్రో 189/ 9-13

ద్రోణుని బాణములతో గాయపడుచూ, వ్యాకులపడుచున్న కుంతీ పుత్రులను చూచి, వారి హితకాంక్ష, మతిమంతుడు అయిన కేశవుడు, అర్జునునితో యుద్ధముచేసి ఈతనిని జయింపజాలము ఇతడు అస్త్రములను వదిలిన తరువాతనే యవరైనను వధింపగలరు. పాండవులారా! ధర్మమును పరిత్యజించి జయమును పొందు ప్రయత్నింపుడు. అశ్వత్థామ మరణవార్త వినిన అస్త్రసన్యాసము చేయుననిపించుచున్నది. అందువలన ఈతని వార్త తెలియజేయుడు అని సలహా ఇస్తాడు.

అతని ఉపదేశమును అర్జునుడు తప్ప మిగిలిన వారందరూ అంగీకరిస్తారు. యుదిష్టిరుడు ముందు కాదన్నా చివరకు ఒప్పుకుంటాడు. వెంటనే భీముడు తమ పక్షమున ఉన్న మాళవరాజు ఇంద్రవర్మయొక్క అశ్వత్థామయను యేనుగును గదాఘాతమున వధించి,

ద్రోణుని సమీపించి, గట్టిగా, అశ్వత్థామ హత: అని అంటాడు.

ఈ మాటలు విని ఆచార్యుడు కొద్దిగా తడబడినా నమ్మడు. ఆ సమయమున అతడు బ్రహ్మాస్త్రము ప్రయోగించి 20 వేల పాంచాలసైన్యము, 5వే మత్స్య సైన్యం , అనేక సంజయ సైన్యమును వధించెను.

అమానషిక క్రూర కర్మ యందలిప్తుడైన ఆచార్యుని వద్దకు విశ్వామిత్రుడు, జమదగ్ని, గౌతముడు, భరద్వాజుడు మొదలైన ఋషులు వచ్చి, నీవు వేదవేదాంగదుడవు. సత్యధర్మరతుడవు, బ్రాహ్మణుడవు. నీవు గర్హిత క్రూరకార్యములు చేయరాదు. నీ కాలము పూర్తి అయినది. అస్త్రములను త్యజింపుము అని ఉపదేశిస్తారు.

ఋషుల ఉపదేశము, భీముని మాటలు యెదురుగా ద్రుష్టద్యుముని చూచి, ఆచార్యుడు చలించిన మనస్సు కలవడౌతాడు. చిన్న తనము నుంచి సత్య వాక్పరిపాలకునిగా యుధిష్టిరుని ఆతడు యెరుగును. మూడులోకములనున్న ఐశ్వర్యము లాభించుననన్నను. ఆతడు అబద్ధమాడడని నమ్మియుండెను. ఈ నమ్మకముతోనే ఆచార్యుడు కుమారుడైన అశ్వత్థామ మృతి యుధిష్టిరుని నోట వినదలుచుకుంటాడు. ధర్మరాజు, ముందు వెనుకలాడుచుండగా కృష్ణుడాతనితో ఆపద కలిగినపుడు అబద్ధమాడుట తప్పుకాదని భోధించగా, అబద్ధమాడుటకు భయపడుతూ, యుద్ధములో జయము పొంద ఉత్కంఠితుడు అయిన యుధిష్టిరుడు–:

శ్లో॥ అ వ్యక్తి, మబ్రవీత్‌రాజన్ హత: కుంజర ఇత్యత ।　　　　ద్రో 189/55

ఓరాజా! (సంజయుడు ధృతరాష్ట్రుని ఉద్దేశించి అన్నది.) అశ్వత్థామహత: అని పిదప యెవరికే వినిపింపకుండా కుంజర ఇతి: (అనగా అశ్వత్థామ అనెడి యేనుగు మరణించినది) అని పలికెను.

యుధిష్టురుని వాక్యము విని ఆచార్యుడు పుత్రోశోకముతో జీవతముపై విరక్తి చెందేడు. ఆ సమయమున ద్రుష్టద్యుమ్నుడు ఆచార్యుని వధించుటకు అగ్ని సమానమైన బాణము యెక్కుపెట్టి ఆతని యెదుట నిలచెను. ఆతడు దానిని ఆపుటకు ప్రయత్నము చేయనుంకించి నంత శస్త్రప్రయోగమే మరచినట్లు అనుభూతి పొందుతాడు. ఆచార్యునకు సహాయపడుటకు ఇతరులు రాసాగిరి. అంత భీముడు మృదువైన భాషలో ఆచార్యునితో ఇలాగంటాడు. వర్ణోచితమైన స్వకర్మను వదలి బ్రాహ్మణలు క్షత్రియ నిధనమునకు పూనుకొనకపోయిన ఇందరు క్షత్రియులు మరణించేవారు కాదు. స్త్రీపుత్రులను పోషించుటకొరకై అర్థలోభమున చండాలుని వలె దివ్యాస్త్రములను వేసి అనుభవజ్ఞులైన వీరులను చంపుట బ్రాహ్మణుల ధర్మముకాదు. ఓ బ్రాహ్మణా! యే కుమారుడు కొరకై

స్నేహవశమున దారుకర్మలో లిప్తుడవైతివో ఆ కుమారుడీ జగత్తులో లేడు. ధర్మరాజు మాటలు వినిన తరువాత కూడా మీకు నమ్మకము కలుగుటలేదా అని పలికిన భీముని వచనములు విని ఆచార్యుడు నిర్వేదముతో కర్ణ, కృప, దుర్యోధనులకు సంభోధించి–

శ్లో॥ పాండవే భ్య: శివం శోహస్తు శస్త్రమభ్యుత్ సృజామ్యహమ్ । ద్రో 191/50

పాండవులనుంచి మీకు శుభముకలుగుగాక (లేక పాండవుల యెడల మీరు శుభముకలుగునట్లు వ్యవహిరింపుము)

నేను శస్త్రత్యాగము చేయుచున్నాను. అని ఆచార్యుడు కుమారుని పేరు గట్టిగా అని రోదించుచూ, అస్త్రములను వదిలి రథముపైనే కూర్చుండి సర్వభూతములకు అభయమిచ్చుచూ యోగమవలంబించి –

శ్లో॥ పురాణం పురుషం విష్ణుం మనసాపరమ్ ద్రో 191/50

పురాణపురుషుడైన విష్ణుని యేకాగ్రచిత్తముతో ధ్యానింపసాగెను.

శ్లో॥ ఓం మిత్యేకాక్షరం బ్రహ్మ జ్యోతిర్భూతో మహాతపా:।
స్మరిత్యా దేవ దేవేశ మక్షరం పంమం ప్రభూం।
దినవక్రూమదాచార్యం సాక్ష్యాత్ సద్భిర్దురాక్రమామ్ ద్రో 191/52/53

ఓంకార స్వరూపుడు, యేకాక్షం బ్రహ్మ, దేవదేవవేసుడు, అక్షరుడు, పరమప్రభువు అయిన వానిని స్మరించుచూ, జ్యోతిర్మయ మహా తపస్యులకు, సాధువులకు దుష్యలమైన స్వర్గలోకమును చేరెను.

ఆచార్యుని ఈ సద్గతిని శ్రీకృష్ణుడు, యుధిష్టిరుడు, అర్జునుడు, అశ్వత్థామ, సంజయుడు మాత్రమే చూడగలిగిరి. ఇతరులెవ్వరూ ఈ అలౌకిక క్రియను గమనింపలేకపోయిరి.

శ్లో॥ ధికృత: పార్షతస్తస్తు సర్వభూవై పరామృశత్।
తష్య మార్థాన మాఅంబ్యా గత సక్తస్య దేహిన:॥
కించితబ్రువత: కాయద్ విచకర్తసినాశిర: ॥ ద్రో 191/62,63

గతప్రాణుడు, వీరుడు, అయిన ఆచార్యుని, అందరూ ధిక్కరించుచుండగా, ద్రుష్టద్యుమ్నుడు, ఆచార్యుని రథమెక్కి, జుత్తు పట్టుకొని, కత్తితో శిరస్సు ఖండించెను.

ఐదురోజులు కౌరవపక్షమున సర్వసేనాదిపత్యము వహించెను. బ్రహ్మ లోకమును

చేరేడు. ఆచార్యుడు.

శ్లో॥ త్రయో దశ్యాస్నే భారద్వాజో నిపాతిత: నీలకంఠునిలోక  భీ 17/3

మార్గయుద్ధము పూర్తిఅయిన పిదప కురుక్షేత్రమహాస్మశానమునకు గాంధారి, కృష్ణునకు ద్రోణుని మృతదేహమును చూపి
శ్లో॥ ద్రోణస్య నిహతస్యాసి దృశ్చతే జీవతోయధా ।  స్త్రీ 23/31,

మరణించిన ద్రోణుని శరీరమున ఇంకనూ జీవకళల ఉష్ణంతో ఉట్టిపడుచున్నది అని అంటుంది.

ఆచార్యుడు మరణించుసరికి ఆతని భార్య కృపిప్రతికియే యున్నది. కురుక్షేత్ర మహాస్మశానమున ఆమె పతి మృతదేహమును ఒడిలోనికి తీసుకొని దీనముగా విలపించింది.

వివిధ అస్త్రశస్త్ర ములతో చితిని యేర్పరచి, ఆచార్యుని ద్విజాతి శిష్యులు సామగానము చేయుచూ ఆతని పార్థివ శరీరమునకు దహనము గావించిరి. వారు అగ్నివలె నున్న తేజ:స్సుతో అగ్నిలో ఆహుతి చేసినట్లు అయినది.

శ్లో॥ అగ్నా నగ్ని మివాధాయ ద్రోణశిష్యా ద్విజాతయ:।
అపసవ్యాం చితిం కృత్యా పురస్కృత్య కుపీంచతె॥  స్త్రీ 23/42

ఆ అంత్యేష్ట క్రియకు కృపికలదు. కాని అశ్వత్థామ పేరు మాత్రం ఉల్లేఖించబడలేదు.

ఆధ్బుత కర్ణుడు, మహావీరుడు, వేద విదుడైన బ్రాహ్మణుడు, తపస్వి, సరస్వభావుడు, అయిన ద్రోణచార్యుడు బ్రాహ్మణ వృత్తి పరిత్యజించి క్షాత్రధర్మమును స్వీకరించెను. కిశోర, యవ్వనావస్థ యందలి దారిద్రమే ఆతనిని యుద్ధవిద్యలలోనికి ప్రేరేపించి ఉండవచ్చు. అందువలననే ఆతడు తనని తాను బ్రాహ్మణ నామ మాత్రమునకే బ్రాహ్మణుడుగా అనుకునేవాడు. క్షత్రియ ధర్మమును మాత్రము వదలలేకపోయేవాడు. దుర్యోధనుడు ఈతనిని పాండవుల హితము కోరువాడు అని భావించినా, సర్వసేనాధిపతిగా యెన్నుకున్నాడు. దీనవలన ఆతడు ద్రోణుని కర్మనిష్ట, భుజబలములపై యెంతో నమ్మకమున్న వాడని తెలుస్తుంది. కుమారునిపైగల అధికమైన వాత్సల్యము వలననే ద్రోణుడు అస్త్రసన్యాసము చేసేడు. 85 సం॥ల వృద్ధుడు 16 సం॥ల యువకుని వలె యుద్ధము చేసి దుర్యోధనునికి వున్నఋణము తీర్చుకొని యోగమార్గమున పరమగతిని

పొందెను. దోషములందు, గుణములందు అతని చరిత్ర అనన్య సాధారణమైనది.

## 25. కృపాచార్యుడు:

గౌతమ మహర్షి శరద్వానుడు, శరద్వానుడు వేదశస్త్రములను, ధనుర్వేదము అభ్యసించి పండితుడాయెను. అతని ఉగ్రతపస్సునకు భయపడి ఇంద్రుడు దానిని విఘ్నము చేయుటకు జానపది యును సురకాంతను పంపెను. పరమ సుందరియైన దేవకాంతను గాంచి శరద్వానుని మనస్సు చలించెను. అతని చేతిలోని ధనుర్బాణము జారికిందపడెను. విచలితుడైన ముని ఆసనమువదలి మరియొక స్థలమునకు పోవునపుడు శుక్రము పతనమై శరగుచ్ఛముపైపడి రెండుగా చీలిపోయెను. ఆ శరస్థంభమునుండి ఒక కుమారుడు, ఒక కమార్తె జన్మించెను.

వేటకై వచ్చిన శంతన మహారాజునకు అనుచరులు శిశువుల వృత్తాంతము తెలియుచేయుగా, ఆతడు చెంతనున్న ధనుర్బాణములను, కృష్ణాజి చూచి, బ్రాహ్మణసంతానమని భావించి, కృపాపరవసుడై తన గృసమునకు వారిని తెచ్చి, దైవమిచ్చిన సంతానమని భావించి పెంచి పెద్దచేసేను. తరిబలమున ఈ సంగతి తెలుసుకున్న శరద్వానుడు, శాంతునని సమీపించి శిశువుల గోత్రప్రవరాదులు తెలియజేసేను. శాంతనుడే వారి బ్రాహ్మణుని సాంస్కరములు చేయించెను.

శ్లో॥ కృపయా జన్మయా బాలావిమ్ సంవర్ధితానితి।
తస్మాత్తయోర్నామ చక్రె తదేవ సమహీపతి: ఆది 130/19

"కృపాపరవశుడనై ఈ శిశువులను పెంచితివి కావున వీరి పేర్లు కృపుడు, కృపి, అని పలికి మహారాజు వారికి నామకరణము గావించెను.

కృపుని తండ్రి శరద్వానుడు ఆతనికి అల్పకాలములోనే నిఖిలశాస్త్రములు, ధనర్వేదమందలి గూఢతత్వములను ఉపదేశించెను. అంశావతరణాధ్యాయమున:-

శ్లో॥ యస్తు రాజన్ కృపోనామ బ్రహ్మర్షి భవత్ క్షితా।
రుద్రానాస్తు గణాత్ నిద్ధి సంభత మతి పౌరుషమ్॥ ఆది 66/77

రాజా! (వైశంపాయునడు జనమేజయునితో అనుచున్నాడు.) రుద్రగణములు అంశమున కృపుడు అను బ్రహ్మర్షి జన్నించెనని తెలుసుకొనుము

కురురాజు ధృతరాష్ట్రుడు ముందుగా కృపాచార్యునే కురు, పాండవులకు ధనుర్వేదము నేర్పుటకు నిమమించెను. తరువాత అతని బావ ద్రోణుడు ఆచార్యునిగా

వున్నాడు. వృష్ణివంశపు రాజకుమారులు, ఇతరదేశపు క్షత్రియులు ధనుర్వేదము నేర్పుటకు కృపుని గురువుగా స్వీకరించిరి.

యుధిష్ఠిరుడు, ఆచార్యకృపుని యెంతో గౌరవించేవాడు. అతడు రాజసూయయాగము చేయునపుడు సువర్ణ, మణిముక్తాదులు రక్షణాభారమును ఆచార్యకృపునకు సమర్పిస్తాడు. యజ్ఞరతులైన ఋత్వికులకు, బ్రాహ్మణులకు దక్షిణ నిచ్చు కార్యమునుకూడా కృపాచార్యుడే నిర్వహిస్తాడు. ఆచార్యుడు తన పనిని యెంతో చక్కగా నిర్వహించేడు. ద్యూతక్రీడా సమయమున కృపాచార్యుడు కూడా కురుసభలోనే కలడు. అన్నీ ఓడిపోయిన యుధిష్టిరుడు తుదకు ద్రౌపదిని పందెముగా ఒడ్డుతాడు. ఆసమయమున భీష్మ, ద్రోణ, కృపాచార్యాదుల మేను చెమటతో నిండిపోయింది.

శ్లో॥ భీష్మద్రోణ కృపాదీనం స్వేదశ్చ సమజాయత । సభా 68/14

ద్రౌపదిలాంఛనము చూచి, ఆమె నిజముగా దుర్యోధనుని అధీనురాలైనదా? అను ప్రశ్న వచ్చినప్పుడు, అందరూ మౌనము అవలంభించినపుడు, ధృతరాష్ట్రుని కుమారుడు వికర్ణుడు, భీష్మ,ద్రోణాదులతో పాటు కృపచార్యుని కూడా జవాబివ్వమని అంటాడు.

శ్లో॥ భారద్వాజూహి సర్వేషా మాచార్యా: కృపయేవచ।
కుతయేతావాపి ప్రశ్నం నాపతు ద్విజసత్తమౌ॥ సభా 68/14

భరద్వాజుడు, కృపుడు, అందరికీ ఆచార్యులు ఈ ద్విజశ్రేష్టులిరువురు పాంచాలి ప్రశ్నకు జవాబు యేల ఇచ్చుట లేదు? అని అంటాడు.

దీనివలన కురురాజ్యములో ఆచార్యకృపుడు కూడా మన్నన నీయులైన వారిలో పరిగణింపబడె వాడని తెలుస్తుంది.

ద్రౌపది లోంచనానాంతరము యెన్నో దుశ్శకునములు చూచి భీష్మ, ద్రోణ, కృపాచార్యాది ప్రముఖులు సభను వదలివెడలిరి

శ్లో॥ ప్రతిష్ఠిత తతో భీష్మో ద్రోణేన సహసంగత: ।
కృపశ్చ సోమదత్రశ్చ బాహ్లీకశ్చ మహామనా: ॥ సభా 81/26

ద్రౌపదితో పాండవులు అరణ్యవాసమునకు వెడలునపుడు కుంతి దీనముగా విలపించుచూ, భీష్ముని, ద్రోణుని, కృపాచార్యుని కురుకులనాధులుగా అనగా రక్షకులుగా ఉల్లేఖిస్తుంది.

శ్లో॥ సేయం నీతార్థ విజ్ఞేషు భీష్మద్రోణ కృపాదిషు

స్థిలేషు కులనాథేషు కథమాపదుసాగతా ॥ సభా 79/26

"నీతి, అర్థశాస్త్ర విధులైన భీష్ముడు, ద్రోణుడు, కృపుడు మొదలైన ప్రముఖులుండగా ఇట్టివిపత్తు యెలాగ సంభవించింది.? అని ఆమె అన్నది.

పాండవుల అరణ్యవాసము తరువాత పాండవులకు వారి రాజ్యభాగము తిరిగి ఇవ్వమని కృపాచార్యుడు కూడా దుర్యోధనునితో అంటాడు. కురుపాండవుల యుద్ధము అనివార్యమైన పిమ్మట దుర్యోధనుడు కృపాచార్యుని శక్తి సామర్థ్యములను భీష్ముడు ఈ విధముగా దుర్యోధనునికి తెలియజేసెను.

శ్లో॥ కృప: శారద్వతోరాజన్ రథయా థస యాథప:।
పియాన్ ప్రాణాన్ పరిత్యజ్య ప్రధక్ష్యతి రిపుంస్థవ ॥ ఉ 165/28

ఓ రాజా! శారద్వత కృపుడు శ్రేష్టుడైన మహారథి, అతడు ప్రాణములొడ్డి నీ శత్రువులను నాశనము చేయును. అని అంటాడు

కృపుడు యెంత పెద్దయోధుడైనను, అర్జునుని యెన్నడూ యుద్ధములో ఓడించలేడు. విరాటరాజు గోహపరణసమయమున ఈతడు కూడా కౌరవసైన్యముతో వెడలెను. బృహన్నలవేషములో ఉన్న అర్జునుని చూచి కర్ణుడు డంబములు పలుకుచుండగా కృపుడు అర్జునుని గుణములను పొగడుచూ ఆతనిని వీర్రవీగవద్దని అంటాడు. తరువాత అర్జునుని ధాటికి ఆగలేక అతడు కూడా రణక్షేత్రమును వదలి పారిపోతాడు.

కృపాచార్యుడు స్థిరమైన బుద్ధికలవాడు. మితభాషి, దుర్యోధనుడు, యెన్నిదినములో పాండవులను నాశనము చేయగలమని భీష్మాదులను ప్రశ్నింపగా, భీష్ముడు ద్రోణుడు నెలదినములని, అశ్వత్థామ పది దినములని, కర్ణుడు ఐదు దినములని తెలిపిరి. కాని –

శ్లో॥ ద్వాభ్యామేవ తు మాసాభ్యాం కృప: శారద్వెబ్రవీత్ । ఉ 195/39

శారద్వతుడైన కృపాచార్యుడు, రెండుమాసములు పాండవసైన్యమును నాశనముచేయుట అసంభవము అని తెలియచేసెను.

కృపాచార్యుడు బహుశా బ్రహ్మచర్యము అవలంబించి యుండును. అతని వివాహవిషయము యెచ్చటనూ ఉదహరించబడలేదు. అతని అకృతికూడా మనకు తెలియదు. అతని విషయమై–

శ్లో॥ ఆచార్యస్య పాండూనాం బ్రాహ్మణస్య యశస్విన:।
గోనృషోగౌతమస్యా సీత్ కృపశ్చచ పరిష్కృత ॥ ద్రో 105/

పాండవుల ఆచార్యుడు, యశస్వి, బ్రాహ్మణుడు అయిన గౌతమ కృపుని రథధ్వజమున ఒక ఉజ్జ్వలమైన వృషభము అంకితమై ఉండెడిది. (అందువలననే అతనిని వృషభకేతు అనిపిలచెడి వారు.)

యుద్ధారంభమునకు ముందు యుధిష్ఠిరుడు, భీష్మునకు, ద్రోణునకు వందనమాచరించిన పిమ్మట కృపాచార్యుని వద్దకు వచ్చి నమస్కరించి ఆశీర్వదించ మనెను. భీష్మద్రోణులవలె అతడు కూడా, రాజా! నావద్దకు ఆశీర్వచనములు పొందుటకు రాకున్న పరాజయము పొంద శపించెడివాడను. మహారాజా! మనిషి అర్థమునకు దాసుడు. ధనము మాత్రము యెవ్వరికీ దాసత్వము చేయుటలేదు. ఇది సత్యము. నేను కౌరవులతో డబ్బుతో బంధింపబడి ఉన్నాను. అందువలననే వారిపక్షమున చేయుచున్నాను. యద్ధము తప్పమరేమయినను కోరుకొనుము. అనగా యుధిష్ఠిరుడు మిమ్ము కోరునది యేమనగా అని కృష్ణుని చిరంజీవత్వము జ్ఞాపకమురాగా మిన్నకున్న, ఆచార్యుడు అతని అభిప్రాయమును అవగతము చేసుకొని, మహారాజా! నేను అవధ్యుడను. యుద్ధమునసీవు తప్పక జయము పొందెదవు, ఇది నిక్కము. ప్రతిదినము నీజయమునే కాంక్షించుచుందును అని ఆశీర్వదిస్తాడు.

జయద్రథ వధానంతరము, కర్ణుడు, దుర్యోధనుని ఓదార్చి ధైర్యము చెప్పుచూ, తానొక్కడే ససైన్యముగా పాండవులను నాశనము చేసి నిష్కంటకము చేయుదుననగా, అతని వాచాలత్వమును వేళాకోళము చేయుచూ, కృపాచార్యుడు పాండవులను పొగడి, ముఖ్యముగా అర్జునుని ముందు నీవు అత్యంత తుచ్ఛుడవని కఠోరమైన భాషలో అంటాడు.

అనంతరము వారిరువురి మద్య తీవ్రమైన వాగ్వాదము చేలరేగగా కర్ణుడు, అసమర్థడవు, అదేకాక పాండవుల యెడ స్నేహపరవశడవు. అందువలననే నా సామర్థ్యమును అర్థము చేసుకోలేవు. ఇకముందు యెన్నడైనను ఇట్టి అప్రియ వాక్యములు నాతో పలికిన నీ నాలిక తెగవేయుదును. అని కోపముగా పలికెను.

తన మేనమామకు జరిగిన అవమానమును సహింపలేక అశ్వాత్థామ నిజముగానే ఒరనుండి కత్తి దూసి కర్ణుని దెసచనగా, దుర్యోధనుడు, కృపుడు ఆతనిని ఆపుతారు. దుర్యోధనుడు యెన్నో స్తుతి వాక్యములతో కృపాచార్యుని అశ్వత్థామను శాంతపరుస్తాడు.
శ్లో॥ తత: కృపోప్యవా చెద మాచార్యా: సమహామనా:।

సౌమ్య స్వభావాద్ రాజేంద్ర క్షిప్రమాగత మార్దన:॥
తవైతత్ క్షమ్యతెస్మాభి: సుతాత్మజ సుదుర్మతె
దర్పము త్పెత్సమొ త్వో ఫాల్గుణో సృత్యజనాధిపమ్॥ ఇత్యాది ద్రోణ 157/17, 18

ఓ రాజేంద్రా! (వైశంపాయనుడు జనమేజయునితో అంటున్నాడు) అనంతరము, చంచలమైన మనస్సును స్వాధీనపరచుకొనుచూ, మనన్యమైన కృపాచార్యుడు కర్ణుని ఇట్లనెను. సూతపుత్రా! నీ ఈ ప్రవర్తనను నేను క్షమించుచున్నాను. అధికమైన నీ దర్పమును అర్జునుడు నాశనము చేయును.

యుద్ధములో కృపాచార్యుడు యధాశక్తిగా యుద్ధముచేసేను. కాని ఆతడు వయసుమళ్ళిన వాడు. వృద్ధుడు, ఆ సమయమునకు ఆతని వయస్సు సుమారు 80 సంవత్సరములు. కర్ణుడు కూడా ఆతనిని వృద్ధుడనే అన్నాడు.

కర్ణుని మృతి అనంతరము కౌరవుల దురవస్థ, అర్జునుని విక్రమము తిలకించి–
శ్లో॥ కృపావిష్ణ కృపోరాజన్ నయ: శీల సమన్విత:।

అబ్రదీతత్ర తేజస్వీ సోహభి సృత్యజనాధిపమ్ ॥ ఇత్యాది శ్య 415

వయుసు మళ్ళినవాడు, గుణవంతుడు, తేజస్విఅయిన కృపాచార్యుడు కృపపరవశు డై సహజశాంత స్వభావమున దుర్యోధనునితో–

రాజా! నీ మేలు కోరి నేను పలుకు మాటలను సావధానులై విని కర్తవ్యమును, నిర్ణయించుకొనుము. నీ పక్షమున& శ్రేష్టులైన వీరులందరూ పరమగతిని పొందిరి. యెవరి బాహుబలమును ఆధారపడి ఉండెడివాడవో ఆ మహారథులందరూ విగతజీవులైరి. భీమ కృష్ణార్జునుల యెదుట నిలచి యుద్ధముచేయగల వీరుడెవ్వడూ మన సైన్యమున లేడు. అర్జునుని చూడగానే నీ సైన్యము చెదిరి పోవుచున్నది. భీముడు తన ప్రతిజ్ఞ నెరవేర్చుకున్నాడు. పూర్తి కానివి కూడా తప్పక నెరవేరుస్తాడు. కృష్ణార్జులను జయించుట యెవ్వరి తరము కాదు. ఇపుడు నీ ప్రాణములే సందిగ్ధావస్థలో ఉన్నవి. రాజా! బలము క్షీణించినవారు సంధి చేసుకొనుటయే మేలు. అనునది బృహస్పతి నీతి. దృతరాష్ట్రుడు సంధి ప్రస్థావన చేసిన, యుధిష్టిరుడు, కృష్ణుడు తప్పక అంగీకరింతురు. కృష్ణుడు నిన్ను హస్తినానగరసింహాసనమున ప్రతిష్టిడవగునట్లు చూచును. పాండవులు కృష్ణుని మాటను దాటరు. నేను ప్రాణభయముతో ఈ మాటలనుట లేదు. నీ శుభముకోరియే తెలుపుచున్నాను. అని పలికి దీర్ఘముగా నిట్టూర్చి మూర్ఛాప్రాయుడయ్యెను.

ధుర్యోధనుడు ఆచార్యుని మాటలు విని, అందలి సత్యముగ్రహించి కూడా, దీనముగా దానిని పాలించలేనని తన అసక్తతను తెలిజేస్తాడు. శల్యుడు కూడా నిహతుడయ్యెను. దుర్యోధనుడు తొడలు విరిగి చివరి దశలో ఉన్నాడు. కౌరవుల పక్షమున కృపాచార్యుడు, అశ్వత్థామ, కృతవర్మ మాత్రమే మిగిలేరు. తన పితృహత్య, దుర్యోధనుని

తలకాలితో తన్ని భీముడు అవమానించుట ఉదహరించి అశ్వత్థామ నిద్రించుచున్న పాండవయోధులను చంపనిశ్చయించి, మేనమామను సలహాఅడుగగా –

ఆచార్యుడు దైవ, పురుషాకారములు, జ్ఞానుల వచనములు మొదలైన విషయాలు తెలిపి దుర్యోధనునితో లోభము, అధర్మాచరణములను తెలియజేసెను అనంతరము ఆచార్యుడు–

శ్లో॥ అనువర్తా మహేవయ తం పాపపూరుషమ్,
అస్మానప్యనయస్తు స్యాత్ ప్రాప్తోద్వయం దారుణోమహాన్॥
అనేనతు మమద్యాపి వ్యసనేనోపతాపితా।

బద్ధిశ్చింతయత: కించిత్ స్వం శ్రేయోనానవుధతే॥ ఇత్యాది సే 2/28–33

మేము పాపాత్ముల పక్షము వహించి యుద్ధము చేయుచున్నాము. అందవలన దారుణమైన దుర్నీతిమమ్ములను కూడా ఆవహించినది. విపత్కరసమయములో బుద్ధి మోహగ్రస్తమగు చున్నది. సరియైన దారియేదో నిర్ణయించలేకపోవుచున్నాను. అందువలన నీవు, ధృతరాష్ట్రుని, విదురుని, గాంధారిని అడిగి వారి ఉపదేశానుసారము వ్యవహరింపుము అని అంటాడు.

ఈ సమయమున సరళస్వభావుడైన ఈ బ్రాహ్మణోత్తముడు తన కృత్యములకు అనుతప్తుడై, కింకర్తవ్యతా విముధుడై అసహాయునిగా తలంచెను. మాతులుని సలహా రుచించలేదు. అశ్వత్థామకు ఆతడు తన సంకల్పము మరల్చుకొనలేదు. ఆచార్యుడు మరలపాండవులను సమ్ముణసమరమున కు ఆహ్వానింతుమనగా ద్రోణిదానిని కూడా తిరస్కరించెను. అతడు ఆరాత్రి పాండవ శిబిరములను ప్రవేశింప నిశ్చయించెను.

ఆచార్యుడు మరల మేనల్లునితో ధర్మము, పరలోముల ప్రసక్తి తెచ్చి భయపించుచూ ఇట్లనెను.

శ్లో॥ కురమే వచనం తాత యేన పశ్చాన్న తస్ససే।
నవధ: పూజ్యతె లోకే సుప్తానామిహ ధర్మత: ॥ సె 5/10

వత్సా! నామటాలు వినుము పిదప పాశ్చాత్తాపపడు పనులు చేయకుము. నిద్రితవ్యక్తులను హత్యచేయుట ధర్మయుక్తము కాదు.

అశ్వత్థామ ఆగలేదు. ఆరాత్రిసమయమున తన కోరిక తీర్చుకొనుటకు బయలు దేరెను. తుదకు కృపాచార్యుడు, కృతవర్మ కూడా ఆతనిని అనుసరించిరి.

మేనల్లునిపైగల అత్యధిమైన వాత్యల్యమువలన ఆచార్యుడు కూడా ఈ అధర్మకార్యమునకు సహాయకుడయ్యెను. అశ్వత్థామ పాండవ శిబిరములు ప్రవేశించి ఒక్కొక్క వీరుని హత్య చేయసాగెను. ఆతనిని తప్పించుకొని, శిబిరము బయటకు రాబోవువారిని ద్వారదేశమున వున్న కృతవర్మ, కృపాచార్యుడు వధించిరి.

కృష్ణుడు, పాండవులు, సాత్యకి ఆరాత్రి శిబరములలో లేరు. శిబిరములో యెవ్వరూ దాగి అశ్వత్థామను మోసగించకుండా, కృతవర్మ, కృపుడు శిబిరపు మూడు వైపుల మంటలు వేస్తారు. అశ్వత్థామ తన పితృహత్యకు తగిన ప్రతీకారం తీర్చుకున్నాడు. అనంతరము వారు ముప్వరూ దుర్యోధనునికి తెలుపగా, ఈ ప్రియావార్తవిని ఆతడు పరమతృప్తితో, ఊపిరి వదలెను.

శోకార్తుడైన ధృతరాష్ట్రుడు, గాంధారి, లెక్కలేనంత మంది విధవలతో యుద్ధభూమికి వెడలిరి. దారిలో అశ్వత్థామ, కృతవర్మ, కృపాచార్యులను, వారిని కలసిరి. కన్నీటితో వారు సమయోచిత వచనములతో గాంధారీ ధృతరాష్ట్రులను ఓదార్చిరి. అనంతరము పాండవులకు భయపడి వారు గంగానదివైపు తమ తురగములను మరల్చిరి. గంగానదీ తీరమున వారు విడిపోయిరి. కృపచార్యుడు హస్తినానగరమునకు మరలెను. కృతవర్మదారకానగరాభి ముఖడయ్యెను. అశ్వత్థామ వ్యాసమహర్షి ఆశ్రమమునకు వెడలెను.

సింహాసనము అధిరోహించిన పిమ్మట ధర్మరాజు ఆచార్యుని హస్తినానగరమున ఉంచి తగిన విధముగా గౌరవించెను.

ముప్పై ఐదు సంవత్సరములు గడిచిన పిదప యుధిష్టిరుడు, తమ్ములతోను, ద్రౌపదితోను మహాప్రస్థానమునకు బయలు దేరి, పరీక్షిత్తుని రాజ్యాభిషిక్తుని కావించి, కృపచార్యుని హస్తము లందాతనిని శిష్యునిగా సమర్పించెను. ఆ సమయములో కూడా అతని కర్మశక్తి 114 సంవత్సరములు. ఆ సమయములో కూడా అతని కర్మశక్తి క్షీణించలేదు. భారతీయుల చిరంజీవులలో కృపాచార్యుడొకడు. –

శ్లో॥ అశ్వత్థామా బలి వ్యాపో హ ను మాంశ్చ విభీషణః।
కృప: పరశురామశ్చ సప్తైతె చిరంజీవినః॥

## 26. అశ్వత్థామ:

కృపి, ఆచార్యద్రోణుల యేకైక సంతానము అశ్వత్థామ అంశావతరణా ధ్యామమున వర్ణించబడినది.

శ్లో॥ మహాదేవంతకా ఖ్యాంచ కమోత్ క్రోదశ్చ భారత।

యేకత్వమా ప పన్నానం యజ్ఞే శూర: పరంతస:।
అశ్వత్థామా మహావీర్యా: శత్రుపక్ష భయావహ:।
వీర: కమల పత్రాక్ష: క్షితానాసీ న్నరాధి ప ॥ ఆది 67/72,73

మహాదేవుడు, యుముడు, కాముడు, శత్రునాశకుడు అయిన అశ్వత్థామ జన్మించెను. అతని కన్నులు కలువరేకులవలెనుండెడివి.

జన్నించగానే బాలకుడు, అశ్వమువలె భీక్తారము చేయుటచే అశ్వత్థామ యను పేరుకలిగెను.

అశ్వత్థామ తండ్రివద్దనే వేదాది శాస్త్రములను, ధనుర్వేదమును నేర్చుకొనెను. తల్లి దండ్రులతో ఆతడు కూడా మేనమామ కృపాచార్యుని ఇంట హస్తినానగరమున నివసించెను. ఆ సమయమున కురుపాండవ రాజకుమారులకు అతడు ధనుర్వేదము నేర్పెడివాడు. కాని ఆతడెవ్వరో వారికప్పుడు తెలియదు. అనంతరము భీష్ముడు ద్రోణుని ఆచార్యునిగా నియమించిన తరువాత అందరూ అతనిని పరచయము తెలుసుకొనిరి.

కుమారుని పైగల అధికమైన ప్రేమ వలన ఆచార్యుడు అతనిని ధునుర్విద్యా విశారదుని చేయదలంచి రహస్యముగా నేర్పుచుండెడివాడు. తండ్రివద్ద అతడు నానావిధ దివ్యాస్త్ర ప్రయోగపద్ధతిని నేర్చుకొనెను.

దుర్యోధనుని వలన సన్మానితుడై అశ్వత్థామ కూడా హస్తినానగరముననే నివసించెడివాడు. దుర్యోధనుని అన్ని దుష్కర్మలకు మూగసాక్షిగా ఆతడు కూడా తన వివేకము, బుద్ధిని అనుసరించి లేదు. విరాటనగరమునకు గోహరణకు కౌరవసైన్యము తో ఈతడు కూడా వెడలెను. బృహన్నల వేషమున ఉన్న అర్జునుని చూచి గొప్పలు చెప్పుకొనుచున్న కర్ణునితో అశ్వత్థామ తిరస్కార వాక్యములు పలికి అర్జునునితో నీవు సరిపోవవని కఠోరమైన వాక్యములు పలుకగా, వారి వాగ్వాదమును దుర్యోధనుడు అనునయవచనములతో ఆపెను.

కురురాజ్యములో అశ్వత్థామ కూడా గౌరవనీయులైన వ్యక్తులలో ఒకడు. అర్జునుడు సంజయునితో, భీష్మ ద్రోణ, కృప, అశ్వత్థామ, విదురాదులు తలంచిన విధముగా జరుగును. వీరు కురుపాండవుల యుద్ధము యెంతమాత్రము కోరరు. వీరి ఉపదేశానుసారము కౌరవులకు శుభముకలుగుగాక అని అంటాడు.

శ్లో॥ వృద్ధో భీష్మ: శాంతనన: కృపశ్చ ద్రోణ: సుపుత్రో విదురవ్చ దీమాన్।

యెతె సర్వేయత్ వదుత్యోతస్తు ఆయుష్మత: కురన: సంతునర్వే॥ ఉ 48/ 90

మహా యుద్ధమునకు అన్ని సన్నాహములు జరిగిన తరువాత దుర్యోధనుడు ప్రశ్నింపగా భీష్ముడు యోధుల శక్తి సామర్థ్యములు వర్ణించుచూ, అశ్వత్థామ విషయమై-

ఈతడు శక్తిలో అర్జునునితో సమానమైన వాడు. దివ్యాస్త్రవిదుడు. అసాధారణమైన వీరపురుషుడు యెన్నో సద్గుణములన్నను :-

శ్లో॥ దోషస్త్వస్య మహానేకో యేనైష భరత ర్షభ
నమేరథో నాతిరథో మత: పార్థివసత్తమ॥
జీవితం ప్రియనత్యర్థ మాయస్మామ: సదాద్విజ: ॥ ఉ 166/78

ఈతని యందు ఒక పెద్ద దోషమున్నది. ఈతనిని రథులతోగాని, మహారథులలో గాని లెక్కింప లేకున్నాను. "మహారాజా! ఈ బ్రాహ్మణునకు ప్రాణములందు మమత అత్యధికము" అన్న భీష్ముని వాక్యములు లెక్కింప దగ్గవి. యుద్ధక్షేత్రమున అశ్వత్థామ వెన్ను చూపిన పరిస్థితులు కోకొల్లలు.

యెవరు యెన్నిదినములలో పాండవుల సైన్యమును నాశనము చేయ గలుగుదురన్న దుర్యోధనుని ప్రశ్నకు జవాబుగా

శ్లో॥ ద్రోణిస్తు దశరాత్రేణ ప్రతిజ్ఞె బల క్ష యమ్ । ఉ 195/19

ద్రోణపుత్రుడు ప్రతిజ్ఞ చేసి పదిదినములో పాండవ సైన్యము నాశనము చేయుదును. అని పలికెను.

ఈ ప్రతిజ్ఞలో అతని మొండి సాహసమే కనిపిస్తుంది. దుర్యోధనుడు ఆచార్య పుత్రుని కూడా అక్షౌహిణి సైన్యమునకు అధిపతి చేసి గౌరవించెను.

అశ్వత్థామ రూపము మనకు అంతగా తెలియదు. కాని అతడు సుపురుషుడన్నది సత్యము. అతడు నీలిరంగు వస్త్రములను దరించెడివాడు. అతని తలపై ఒక అమూల్యమైన మణి ఉండెడిది. అతని ధ్వజము సింహలాంగూలము అంకితమై ఉండెడిది.

అహంకారియైన కర్ణుడు ఒకప్పుడు కృపాచార్యుని అవమాంచగా అశ్వత్థామ ఒరతీసినకత్తితో అతని పై పడెను. దుర్యోధనుడు కృపుడు అనునయ వచనములతో ఆతనిని ఆపిరి. కర్ణుని అహంకారమును కృపుడు, అశ్వత్థామ ఇద్దరూ ఓర్చుకొన లేక పోయెడివారు.

ఒకనాడు దుర్యోధనుడు పాండవుల తేజస్సునకు ఓర్చుకొనలేక గురు పుత్రునితో, మీ తండ్రిగారైన ఆచార్య ద్రోణుడు పాండవులను తన కుమారుని వలె రక్షించుచున్నాడు. నా దుర్భగ్యవశమున మీరుకూడా వారితో అమోఘ బాణములతో యుద్ధము చేయుటలేదు. మీరు ధర్మరాజునకు, ద్రౌపదికి ఆనందము చేకూర్చుటకు ఇట్లు చేయుచున్నట్లు ఉన్నది. అని కఠినమైన వ్యాక్యములు పలికెను.

దుర్యోధనుని ఈ కటువైన మాటలకు అశ్వత్థామ మర్మాహాతుడయ్యెను. అతడు కూడా దుర్యోధనునికి కఠినమైన వాక్యములతోనే ప్రత్యుత్తరమిచ్చెను. రాజా! నేను నా తండ్రి పాండవుల యెడ ప్రేమ కలిగి యున్నాము. వారుకూడా అటులనే మమ్ము ప్రేమించుచుందురు. ఇది ధృడసత్యమైనను యుద్ధక్షేత్రమున ప్రేమ, మమతలకు స్థానములేదు.

శ్లో॥ త్యంతు లబ్ధతమో రాజన్ నికృతి జ్ఞశ్చ కౌరవ।
సర్వాభిశంకీ నూనీ చ తతో స్మానభి శంక సే॥
మన్యేత్యం కుత్సితో రాజన్ పాపాత్మాపాపపురుష:।
అన్యానపి సన: క్షుద్రశంకసే పాపభావిత: ॥ 158/ 9, 10

రాజా! నీవు లోభివి. మొండి పట్టుదల కలవాడవు. అహంకారివి. యెవ్వరినీ నమ్మలేవు. అందువలననే మమ్ము కూడా శంకించుచున్నావు. నీవు కుత్సితుడవు, పాపపుతలంపుతో నున్న పాపపురుషుడవు. కుద్రాత్ముడవు. పాపపు బుద్దులు కల నీవు మమ్ము ఇతరులను అనుమానించుచున్నావు.

కురురాజుతో ఇట్లనుట సాధారణ విషయము కాదు. దుర్యోధనుడు కూడా ప్రత్యుత్తరమివ్వలేదు. ఆచార్యుని కుమారడు ఇంత స్పష్టముగా తనముఖముననే ఇట్లు పలుకునని ఆతడు భావించి ఉండడు. ఆదినము అశ్వత్థామ అనేక పాంచాల వీరులను యమాలయమునకు పంపెను.

తండ్రి శోచనీయమైన వధవిన్న అశ్వత్థామ శోకముతోను, క్రోధముతోనూ, భయానకమైన నారాయనాస్త్రము ప్రయోగించెను. ఆదివ్యాస్త్రప్రభావము వలన పుడమి కంపింప సాగెను. ఆచార్యుని మృతికి శోకముతో అభిభూతుడైన అర్జునుడు యుధిష్టిరునితో

శ్లో॥ సేహర్థం సర్వభూతెషు యం కరోత్యతి మానువు:
సేహద్య కేశగ్రాహం శ్రుత్యా పి తుర్ధమ్యతి శోరణే ॥ ద్రో 195/42

అన్ని ప్రాణుల యెడల సేహర్థము చూపు మహామనీషి, తన పితృదేవుని కేశములు

గ్రహించిన సంగతి వినిన నేడు రణక్షేత్రమున మనలను దగ్ధము చేయును. అనిన వచనములను బట్టి అశ్వత్థామ వీరపురుషుడు, సర్వభూతములందు స్నేహము చూపు మహావ్యక్తి, అని తెలుస్తుంది. తండ్రిశోచనీయమైన మృతి అనంతరము, ప్రతీకారము తీర్చుకొనదలంచుటచే ఆతని చరిత్రలో యెంతో మార్పు వచ్చినదని విశదమగుచున్నది. ధు:ఖముతోను క్రోధముతోనూ ఆతడు మతిచలించిన వానివలె అయ్యెను. ఆతడు వదిలిన నారాయణాస్త్రము వలన పాండవ సైన్యము నాశనము కాకుండా కృష్ణుడు అందరినీ అస్త్రములను త్యజింప ఆజ్ఞాపించెను. అట్లు కావించుటచే ఆ అమోఘాస్త్రము నిరర్థకమయ్యెను.

అశ్వత్థామ ధ్రుష్టద్యుమ్నుని వధించుటకై యెన్నో విదముల ప్రయత్నము చేసినను, భీమ, అర్జున, సాత్యకులనే రక్షింపబడుచున్న ఆతనిని యేమియూ చేయలేకపోయెను. ఆతడు ప్రయోగించిన అగ్నేయాస్త్రముచే యెట్టి అపకారము జరుగకుండుట చూచి అశ్వత్థామ–

శ్లో॥ ధిక్ దిక్ సర్వమిదం మిథ్యేత్యుతాత్వా సంప్రాద్రవద్ రణాత్ ॥ ద్రో 200/ 47

ధిక్ ధిక్ అంతయూ మిథ్య (ఆగ్నేయాస్త్ర విషయమై శాస్త్రములలో వర్ణించిన శక్తియంతయూ మిథ్య) అనుచూ రణక్షేత్రమును వీడి చనెను.

క్షోభ, దు:ఖములతో అశ్వత్థామ వ్యాసదేవుని సమీపించి తన అసమర్థతకు, వ్యర్థతకు కారణమేమని ప్రశ్నించిన, ముని, కృష్ణార్జునుల పూర్వజన్మత సో బలమును తెలియజేసి వారి మహత్యము వర్ణించి, జయించుట అసాధ్యమని ఓదార్చెను.

కర్ణార్జునుల యుద్ధమందు అర్జునుని వీరత్వము చూచిన అశ్వత్థామ దుర్యోధనుని రెండు చేతులు పట్టుకొని వేడికోలుగా రాజా! ఇక పాండవులతో సంధిచేసికొనుము నీ పక్షమున ఉన్న మహావీరులందరూ మరిణించిరి. నేను నా మేనమామ కృపాచార్యుడు అవద్యులము. నేను శాంతి ప్రస్థావన కావించిన అర్జునడు నా మాట త్రోసివేయడు. కృష్ణుడు కూడా యుద్ధము కోరడు. యుధిష్టిరుడు ధార్మికుడు, దయకలిగిన వాడు. ఆతని తమ్ములు అతని మాటలు జవదాటరు. రాజా! నీమంచి కోరువాడను కావుననే ఇట్లు దీనముగా వేడుచున్నాను. ప్రసన్నుడవు కమ్ము. నా మాటలను వినుము కర్ణుని నేను శాంతింప జేయుదును. లేనిచో తరువాత అధికముగా అనుతప్తుడవయ్యెదవు. అని పలికెను.

దుర్యోధనుడింకను కర్ణుని బలవీర్యములను స్మరించుకొనచుండెను. గురుపుత్రుని కాతర వచనము లాతని రణస్పృహను శిథిలము కావించలేక పోయెను.

కర్ణుడు కూడా అర్జునునిచే వధింపబడ్డాడు. హతాసుడైన దుర్యోధనుడు, సర్వలక్షణ సంపన్నుడు, శృతిపరాశుడు, తపస్వి, అప్రితమ కర్ముడు, సుదర్శునుడు యైన గురుపుత్రుని సమీపించి, గురుపుత్రా! నేడు నీ వే మా పరమాశ్రయుడవు. నీవు చెప్పిన విధముగా నేను సేనాధిపతిని యెన్నుకొనెదను. అనిన అశ్వత్థామ శల్యుని సేనాధిపతిగా నుంచమనిన ఆతడట్లు చేసేను. దుర్యోధనుని ఈ మాటలలో అశ్వత్థామ అసాధారణపురషుడని తెలియుచున్నది.

తొడలు విరిగి పడియున్న దుర్యోధనుని వద్దకు కృపాచార్యుడు, కృతవర్మతో అశ్వత్థామ కూడా చని పలు విధముల విలపించెను.

శ్లో॥ తధా తు దృష్వ్యారాజానాం భాషశోక సమన్వితం।
ద్రోణీ: క్రోధన జజ్యాల యధావహ్నిర్జగత్ క్షయే॥ ఇత్యాది శల్య 65/32-35

కురురాజు దీనస్థితిని గాంచి ఆశృలోచనుడై శోకాకులుడైన ద్రోణపుత్రుడు క్రోధముతో ప్రళయ కాలము నాటి అగ్ని వలె జ్వలించెను. అతడు దుర్యోధనునితో నీచులు నృశంసులు నా పితృదేవుని హత్యకావించుటచే కలిగిన దు:ఖముకన్నా, నీ అవస్థ చూచి తతోదికమైన విచారము పొందుచున్నాను. నేడు వాసుదేవుడు అడ్డువచ్చినను పాంచాల వంశమును సమూలముగా నాశనము చేయుదునని ప్రతిజ్ఞ చేయుచున్నాను. రాజరాజా! నీవు అనుజ్ఞనిమ్ము అని గద్గతకంఠమున పలికెను.

ఈ ప్రతిజ్ఞవిని ముముక్షువలెనున్న దుర్యోధనుని ముఖమండలము ఆనందముతో ఉజ్జ్వల మయ్యెను. వెంటనే ఆతడు కృపాచార్యుని అశ్వత్థామ కురురాజును ఆలింగనము కావించుకొని దిక్కులు కంపింపజేయుచూ సింహనాదము చేసి బయలుదేరెను. చింతాన్వితులైన కృపాచార్యుడు, కృతవర్మ అతనిని అనుసరించిరి.

ఆ ముగ్గురు వీరులు అందందు సంచరించుచూ దట్టమైన అరణ్యమును ప్రవేశించిరి. సూర్యాస్తమయము కాగా వారుఒక పెద్ద మర్రి వృక్షము కింద విశ్రమించిరి. కృతవర్మ, కృపాచార్యుడు నిద్రించిరి కాని క్షోభతో కుములుచున్న అశ్వత్థామ మాత్రము నిద్రరాక ఇటు, అటు తిరుగుచుండెను.హటాత్తుగా, ఆతడు ఘోరరూపముతో నున్న ఒక గుడ్లగూబ నిద్రించుచున్న పక్షులను వధించుట గాంచెను. ఆ దృశ్యమును చూచి ద్రోణిఇట్లుతలపోసెను.

శ్లో॥ ఉపదేశ: కృతెనెన పక్షిణా మమ సంయగే।
శత్రుణాం క్షయతె యుక్త: ప్రాప్తకాలశ్చ యేమత: ॥ ఇత్యాది సె 144/34

ఈ పేచకము మాకు శత్రువులను వధించు ఉపాయము నేర్పుచున్నది. మేముకూడా ఇపుడు సమయోచితమైన ఉపాయము ఆలోచింపవలెను. సమ్ముఖసమరమున పాండవులను వధించుట అసాధ్యము. ఇది దర్హిత కర్మయైనను క్షాత్ర నిందితము కాదు. పాండవులు కూడా యుద్ధరంగమున యెన్నో మోసములు కావించేరు. యేవిధముగా నైనను శత్రువును నాశనము చేయుట నిందనీయముకాదని ధర్మవిదులందురు.

ఇట్లు తలంచి అశ్వత్థామ పాంచాలురను, పాండవులను నిద్రితావస్థయందే హత్య చేయు స్థిరనిశ్చతుడయ్యెను. అనంతరము ఆతడు కృతవర్మను, కృపాచార్యుని లేపి అవేగపూరితమైన భాషలో తన ఉద్ధేశ్యము తెలియజేయుగా వారు, సిగ్గుతో మౌనమవలంభించిరి. కృపాచార్యుడు ఇది ధర్మముకాదనియు, ఇహపరములకు చెందకుండా చేయుననియు యెన్నో విధముల భోధించినను అశ్వత్థామ తన ఉద్దేశ్యము మార్చుకొనలేదు. పితృహత్యకు ప్రతీకారము తీర్చుకొనుటకై దావాగ్ని వలె నున్న హృదయముతో నున్న అశ్వత్థామ మేనమామ ఉపదేశమును తిరస్కరించెను. తుదకు కృతవర్మ, కృపాచార్యుడు అతనిని అనుసరించిరి.

పాండవుల శిబిరప్రాంతమును చేరి అశ్వత్థామ మహాదేవుని ప్రార్థించగా పరమశివుడు స్యయముగా ఉపస్థితుడై-

శ్లో॥ దదే చాస్మై విమలం ఖడ్గ ముత్తమమ్ । సౌ 7/65

శోణిత ఖడ్గమును ఆతని కిచ్చేను
దైవశక్తిని పొందిన అశ్వత్థామ బలము వృద్ధికాగా ఆకాళరాత్రిలో పాండవ శిబరము ప్రవేశించెను.

ముందుగా అతడు నిద్రించుచున్న దుష్టద్యుమ్నుని కాలితో తన్ని లేపి, జుత్తుపట్టుకొని పదేపదే మోది, శక్తిహీనుని గావించి కంఠము, వక్షస్థలములపై పాదముతో తన్ని సంహరించెను. అనంతరము ఆతడు ఉత్యమాశ్యుడు, యధామన్యుడు మొదలైన వీరులను ఖడ్గముతో నరికి సింహనాదము చేసేను. నిద్రను మెల్కోని అశ్వత్థామను యెదుర్కొనిన యెందరో వీరులు అతని నిశిత కరవారమునుకు యెరయైరి.

శ్లో॥ తస్య లోహిత సిక్తస్యదీప్త ఖడ్గస్య యధ్యత:।
అమానుష ఇవాకరో న భౌ పరమ భీషణ:॥ ఇత్యాది సౌ 8/42-43

రకాక్త కళేబరుడు, ఖడ్గపాణి, యుద్ధరతుడు అయిన అశ్వత్థామ భీషణ రూపమును గాంచి యెవ్వరూ మనిషిగా భావించలేక పోయిరి.

అనంతరము ఆతడు భీషణ గర్జనలతో ద్రౌపది పుత్రులను, శిఖండిమొదలైన పాంచాల వీరులను, సోమకుని యముని సన్నిధికి పంపెను. భయముతో శిబిరమునుండి యెటులనో తప్పించుకొని బయటపడినవారిని శిబిరద్వారమున వున్న కృపాచార్యుడు, కృతవర్మ విగతజీవులను కావించిరి.

పాండవులు, కృష్ణుడు, సాత్యకి ఆ రాత్రి గంగాతీరమున గడుపటచే అశ్వత్థామ ఇట్టిభీషణప్రళయకాండము చేయసమర్థుడయ్యెను.

అనంతరము అశ్వత్థామ, కృతవర్మ, కృపాచార్యుడు కురుక్షేత్రమహాస్మశానమున తొడలు విరిగి పడియున్న దుర్యోధనుని చేరి సంతోష వార్త తెలియజేసిరి. అచేతనునివలె పడియున్న దుర్యోధనుడు ఆనందముతో చేతనావస్థలోనికి వచ్చి మెల్లగా అశ్వత్థామకు కృతజ్ఞత తెలియజేసి ప్రాణములు వదిలెను.

కృతవర్మ అజగర్తగా నుండుటచే దుష్యద్యుమ్నుని సారథి యెటలనో మృత్యువును పప్పించుకొని బయటపడి మరునాడు ఉదయము ఈ దారుణమైన వార్తను యుధిష్టిరాదులకు తెలియ జేసెను. పాండవులు విచారసాగరమున మునిగిపోయిరి. పుత్రశోకమునను భాతృశోకమునను తల్లడిల్లుచున్న ద్రౌపది అశ్వత్థామను వధించి ఆతని తలనున్న మణి ధర్మరాజు ధరించినిచో తాను ప్రాయోజ వేశము చేతునని ప్రతిజ్ఞ చేసేను. ఆమె వాక్యములు వినినంతనే భీముడుత్తేజితుడై రథముపై బయలు దేరెను.

అంత కృష్ణుడు యుధిష్టిరునితో, భీముని ఈ విధముగా వెడలనిచ్చుట మంచిదికాదు. అశ్వత్థామ బ్రహ్మశిర మనెడి మహాస్త్రప్రయోజకము తెలిసినటువంటి వాడు. ఆ మహాస్త్రము సమస్తప్రపంచమును నాశనము చేయుశక్తి గలది. ద్రోణాచార్యుడు అర్జుననకు ఆ మహాస్త్రమును నేర్పెను. ఇష్టములేకపోయిననుఆతడు కుమారుడైన అశ్వత్థామ ప్రార్థనను తిరస్కరింపలేక ఈ అస్త్రమును నేర్పెను.

శ్లో॥ విదితం చాపలం హ్యాసీదాత్మజస్య మహాన:॥ ఇత్యాది సె 12/7

తనకుమారుని చంచల స్వభావము ఆచార్యునకు తెలుసు. కుమారునకు ఈ విద్య నేర్పి అతడు – వత్సా! యెంత విపత్తులోనున్నను మానవులపై ఈ మహాస్త్రమును ప్రయోగించపకుము. అని తెలిపిమరల, నీవు సత్మ్రధమును అనుసరింపజాలవు. ఇది నాకు తెలుసు అనగా తండ్రి అప్రియవచనములకు దు:ఖితుడైన అశ్వత్థామ పృధిని పర్యటనము చేసేను. మీరువనవాసకాలము గడుపుచున్న సమయమున ఆతుడు ద్వారకానగరమునకు వచ్చెను. ఒకనాడు సముద్రతీరమున ఒంటరిగా నున్న

నన్నుకలుసుకొని, నా తండ్రి భరతాచార్యుడు, ద్రోణుడు అగస్త్య మహర్షి వద్ద బ్రస్మశిర మను మహాస్త్రమును పొందెను. ఆతడు నాకు ఆ అస్త్రము ఉపదేశించెను. నీవు ఆ విద్యను నావద్ద గ్రహించి నీ హస్తమున ఉన్న చక్రమును ఇమ్ము, అనగా నేను ఆ విద్యను గ్రహింపకనే చక్రము ఇచ్చితిని. అతడు తన సమస్తశక్తిని ఉపయోగించుచూ చక్రమును యెత్తలేకపోయెను. అంత నేను నా ప్రియాతి ప్రియజనులు కూడా యెన్నడూ ఈ చక్రమును అడగలేదు. నీవు యెవరితో యుద్ధముచేయదలచి ఈ అస్త్రమును కోరుచున్నావు. అని ప్రశ్నింపగా, ఆ పాపాత్ముడు నాతో యుద్ధముచేయ దలంచి ఇట్లు అడిగితినని పలికెను. యుద్ధమందు అజేయునిగా యుండుటయే ఆతని కోరిక. అనంతరము నేనిచ్చిన ధనరత్నాదులను గ్రహించి ఆతడు వెడలిపోయెను.

శ్లో॥ స సంసభి దురాత్మాచ చపల: క్రూరయేవచ।
వేద చాస్త్రం బ్రహ్మశిరస్తుస్మాద్ రక్ష్యో వృకోదర: సౌ 12/41

అశ్వత్థామ అహంకారి, దురాత్ముడు, చపలుడు, క్రూరుడు, ఆతనికి బ్రహ్మశిర అస్త్రప్రయోగము తెలియును. భీముని ఆతనినుంచి రక్షింపవలెను.

ఇందు కృష్ణునిచే అశ్వత్థామ విషయమై అన్న మాటలు, అర్జునుడు, పలికిన సర్వభూతములకు బంధువు వంటి వాడు. అతిమానవుడు అన్నవిశేషములకు పూర్తి వ్యతిరేకములై ఉన్నవి. ముఖ్యముగా కృష్ణుని మాటల బట్టి ద్రోణాచార్యునకు కూడా తనకుమారడు చపల చిత్తుడని తెలియునని, ఆతనిని పూర్తిగా నమ్మేవాడు కాదని తెలుస్తుంది. అశ్వత్థామ నిజముగా బాహ్యేత: కరణలలో సమానముగా ఉండెవాడు కాదా? అన్న ప్రశ్న వస్తుంది.

కృష్ణుడు వెంటనే యుదిష్టిరుని, అర్జునుని రథమున నధిరోహింప జేసి భీముని అనుసరించెను. వారుభీముని దూరముగా చూసికూడ ఆపలేక పోయేరు. భీముడు మహావేగముతో గంగనదీ తీరమున వ్యాసమహర్షి ఆశ్రమ సమీపమున కాషాయంబరధారియై ఘృతాక్తుడు, కుశవస్త్రుడుయైన అశ్వత్థామను సమీపించెను.

శస్త్ర ధారియై వచ్చుభీముని, ఆతిని అనుసరించి వచ్చుచున్న కృష్ణార్జునులను అశ్వత్థామ చూచి పాండవులను నాశనముచేయ సంకల్పించి ఒక గడ్డిపోచతృంచి బ్రహ్మశిరోనామకాస్త్రము నభిమంత్రంచి ప్రయోగింపగా అది నిప్పులు కక్కుచూ బయలు దేరెను. కృష్ణుని నిర్దేశానుసారము అర్జునుడు దాని నెదుర్కొనుటకు ఆ అస్త్రమునే ప్రయోగించెను. ఆ మహాస్త్రములచే ప్రళయకాలము వలె పుడమి కంపింప సాగెను. దేవర్షి నారదుడు, వ్యాసమహర్షి ఆ అస్త్రద్వయముల మధ్య నిలచి అర్జునుని, అశ్వత్థామను

మందలింపగా అర్జునుడు తన అస్త్రమును మరలించెను. కాని అసమర్థత వల్ల అశ్వత్థామ అట్లు చేయలేక పోయెను. వ్యాసమహర్షి తరిస్కార వాక్యములతో అశ్వత్థామ చంచలత్వము, అవివేకము తెలిపి, ఆతని తలనున్న మణిని పాండవులకు అర్పింపుమని నిర్దేశించెను.

ఇష్టములేక పోయినను తుదకు  అశ్వత్థామ  మణిని ఇచ్చి! తన అస్త్రమును ఉత్తరాగర్భస్థ శిశువుపై మరలించెను. అశ్వత్థామకు ఉపసంహారము తెలియనందున మహర్షి ఈ కార్యమునుకు ఆమోదము తెలిపెను.

అశ్వత్థామ కావించిన ఈ క్రూర కార్యమునకు మిక్కిలి కోపించి కృష్ణుడిట్లు శపించెను. ఉత్తర గర్భమున ఉన్న శిశువు చనిపోయినను పునర్జీనితుడగును. కాని పెద్దలందరూ నిన్ను  భ్రూణఘాతివిగా తిరస్కరింతురు. నీవు ఆచరించిన పాపమునకు తగిన  ఫలితము నీవు తప్పక పొందెదవు. మూడు వేల సంవత్సరములు మనుష్యసంపర్కములేకుండా దేశద్రిమ్మరిగా అడవుల చరించెదవు.

శ్లో।। భవిత్రీ నహితె క్షుద్ర జనమద్యెషు సంస్థిత:!<br>
పుయశోణిత గంధీచ దుర్గకాంతార సంశ్రయ:।<br>
విచరిష్యసి పాపాత్మన్ సర్వ వ్యాది సమన్విత: సౌ 16/11,12

క్షుద్రాత్మా! మనుష్యులు చరించు  స్థలముల నీకు స్థానములేదు. పాపాత్మా! మహారోగమైన కుష్టురోగముతో బాధపడుచూ దుర్గమ వనములందు చరింపుము.

అనంతరము వ్యాసమహర్షి కూడా, నీవు బ్రహ్మణుడవై యుండియూ క్షాత్రధర్మమవలంబించి దారుణమైన పాపకృత్యమును ఆచరించితివి. అందుచే తప్పక కృష్ణుని వచనానుసారము బాదపడెదవు. అని పలికెను.

అశ్వత్థామ వ్యాసుని ఇట్లు  ప్రారించెను. -

శ్లో।। సహైన భవతా బ్రహ్మణ్ స్థాస్యామి పురుషే షిహ।<br>
సత్యవాగస్తు భగవానంచ పురుషోత్తమ: ।। సౌ 16/19

"బ్రాహ్మణోత్తమా! నేను  మీతో  ఇచ్చట వసింతును పురుషోత్తముడైన భగవానుని వచనములు సత్యమగు గాక"

శ్లో।। ప్రచాయాధ మణిం ద్రౌణి: పాండవానాం మహాత్మనామ్।<br>
జగామ విమనాస్తేషాం సర్వేషాం పశ్యతాం మనం ।। సౌ 16/20

అని మహాత్ములైన పాండవులకు మణిని ఇచ్చి, అందరియెదుట అశ్వత్థామ ధు:ఖిత చిత్తుడై

వనమునకు చనెను.

అశ్వత్థామ వివాహము చేసుకొను లేదు. అతడు బ్రహ్మచారి తండ్రివలె ఆతడు కూడా క్షాత్రవృత్తి నవలంభించెను. తుదకు తన మొండిపట్టుదలవల్ల యెన్నో అవమానములకు గురి అయ్యెను. ఆతని చరిత్రలో యెన్ని సద్గుణములున్ననూ హటకారిత వలననే అవి అన్నియూ మలినమయ్యెను. ఆతడు కూడా కృపాచార్యునివలె దీర్ఘజీవి.

## 27. సంజయుడు:

హస్తినానగరమున, సూతవంశమున, (రథచాలకునకు) సంజయుడు ననమొందెను. గవల్గణుడు అతని తండ్రి. సంజయుడు విద్యావంతుడు, మంచి చరిత్రగల శుద్ధమతియైన పురుషుడు. మహాభారమున అతనిది ఒక అసాధారణమైన చరిత్ర. ఆతడు మునవలె ఒక తపస్వి

శ్లో॥ అజగామ విశుద్ధాత్మా పునర్గా వల్గనిస్త దా ।  ద్రో 1/6

సంజయో ముని కల్పస్తు  ఆది 6397

మహాభారతమందు యెనిమిదివేల యెనమిది వందల శ్లోకములు గూడార్థములు కలవి. వీనిని వ్యాసకూటమి అని అందురు. సౌతి ఇట్లనెను.

శ్లో॥ అహ వెద్మిశుకోవేత్తి సంజయో వేత్తి వా నవా  ఆది 1/81

ఆ కూట శ్లోకముల గూఢార్థము నాకు తెలుసు, శుక దేవునకు తెలుసు, సంజయునకు తెలిసిన తెలిసి యుండవచ్చు.

సంజయుని పాండిత్యమునకు ఇంతకన్నా పెద్ద తార్కాణ మవుసరము లేదు. మరియు యెన్నో సందర్భములలో ఆతడు విద్యాన్ మతిమాన్ అను విశేషములతో సంభోధింపబడెను.

సంజయుడు విదురుని సమవయస్కుడై ఉండనోపును. ఆతడు ధృతరాష్ట్రుని మంత్రులలో ఒకడు.

అతని స్పష్టభాషణ పదునైన కత్తివలె ప్రకాశించెడిది. ద్యూత క్రీడా సమయమున ఆతడు కూడా సభలో ఉపస్థితుడై ఉండెను. విదురుని హితవచనములు కౌరవులు వినకపోగా సంజయుడు కూడా మౌనమవలంబించెను. పాండవులు అడవులకు వెడలిపోయిన పిమ్మట, భయముతో చింతాక్రాంతుడై ఉన్న ధృతరాష్ట్రుని ,ఆతడుసమీపించి,

రాజా! పాండవులను రాజ్యభ్రష్టులను గావించి సంపూర్ణరాజ్యమునకు నీవే ఆధీశ్వరుడవైతివి. ఇంకనూ చింతాక్రాంతుడవై ఉండుటకు కారణమేమి? అని ప్రశ్నింపగా ధృతరాష్ట్రుడు, మహావీరులు, యెందరో మిత్రులుగా కలవారు అయిన పాండవులతో శత్రుత్వము కలిగిన పిమ్మట యెట్లు నిశ్చింతగా ఉండగలుగుదుననెను. అంత సంజయుడు, మహారాజా! నీ దుష్కృత్యములు ఫలితముగా ఈ వైనము సంభవించినది. దీనివలన పృధ్వి ధ్వంసమగును. భీష్ముడు, ద్రోణుడు, విదురుడు, మొదలైన వారి హితవచనములు లెక్కింపక పాపాత్ముడైన నీ కుమారుడు ధర్మచారిణియైన ద్రౌపదిని సభకు రప్పించెను. పాపాత్ములను శిక్షింపదలచినప్పుడు పరమేశ్వరుడు ముందుగా వారి బుద్ధిని కలుషితము కావించును. ఆ కలుషిత బుద్ధిని పొందిన వారు దుర్నీతినే సునీతిగా భావింతురు. అని పలికెను.

పాండవుల వనవాసకాలమున కృష్ణుడు వారివద్దకు వచ్చుట, అర్జునుడు తపస్సు చేయుట మొదలైన వార్తలు విన్న దృతరాష్ట్రుడు భయముతో సంజయుని పిలిపించి, యెన్నో విధములుగా తన అనుతాపమును ప్రకటింపగా సంజయుడు

శ్లో॥ వ్యక్తి క్రయో యం సుమహాంస్త్వయా రాజన్నుపేక్షిత:।
సమర్థేనాపి యన్మోహాత్ పుత్రస్తే న నివారిత ॥ ఇత్యాది వన 51/15-17

రాజా ! నీవు సమర్థుడవై యుండియూ మోహముచే కుమారులను వారింపక దుర్నీతికి ఆశ్రయమిచ్చుచున్నావు. శ్రీకృష్ణుడు, ద్రుష్టద్యుమ్నుడు మొదలైన ప్రముఖులు కామ్యకవనమున పాండవులతో చర్చించి, భవిష్యత్తులో జరుగబోయె మహాయుద్ధమునకు సిద్ధపడుచున్నారు. గుప్తాచారుల వలన నాకీ వార్త తెలిసినది. కురుకులమును నాశనముచేసి ధర్మరాజును మరల సింహానారూఢుని చేతునని కృష్ణుడు మాటఇచ్చెను. అని తెలియజేసెను.

పాండవుల అరణ్య అజ్ఞాత వాసకాలముల పూర్తిఅయ్యెను. ఉపప్లావ్యమునుండి ద్రుపదుని పురోహితుడు పాండవుల దూతగావచ్చి హస్తినాపుర రాజసభలో సంధిప్రస్తావన కావించి, సంధి కావించక పోయిన కౌరవులు మిక్కుటమైన దుర్గతి పాలగుదరని కూడా వక్కాణించెను. పురోహితుని తీక్షమైన మాటలకు దూతగ వెడలుమని ధృతరాష్ట్రుడు భయపడెను. ఆతడు సంజయుని పిలిచి పాండవులను ప్రశంసించి, తాను శాంతినికోరుచుంటినని యుధిష్టిరునకు తెలుపుమనెను. స్వార్థాంధుడైన అంధుడు రాజ్యార్థము తిరిగి ఇచ్చుప్రస్థావన మాత్రము చేయలేదు. యుద్ధభీతిచేతనే ఆతనిని పంపెను. సంజయుడు కూడా నేర్పుతో ధృతరాష్ట్రుని మనోవాంఛను పాండవులకు తెలియజేసెను. విషయమును కృష్ణుడు, ధర్మరాజు అర్ధము చేసుకొనిరి. రాజ్యార్థమును తిరిగి ఇచ్చిన ధృతరాష్ట్రునకు అనుగతలమగుదుమని లేదా యుద్ధమే శరణ్యమని కృష్ణుడు తెలియజేసెను.

కృష్ణుని వచనానంతరము, యుధిష్టిరుడు తమ ఐదుగురు తమ్ములకు ఐదు(గ్రామమములిచ్చినను శాంతితో నివసింతుమనెను. ఉపప్లావ్యము నుండి హస్తినానగరమునకు తిరిగి వచ్చిన సంజయుడు, ధృతరా(ష్ట్రునితో ఆతని దుర్బుద్ధులకు మృదువుగా మందలించి, తాను అలసిపోయితిననియు మరునాడు సభలో అందరి సమక్షమున యుధిష్టిరుని అభి(ప్రాయము తెలియజేతుననియు పలికి శలవు తీసుకొనెను.

దుశ్చింతతో ధృతరా(ష్ట్రుడు ఆరా(త్రి ని(ద్రలేకుండా గడిపెను. విదురుని హితవచనములు, సనత్కుమారుని అధ్యధ్మకవాణి విని ఆతడు కొంత ఊరట చెందెను. మరునాడు ఉదయము సంజయుడు సభలో ముందుగా అర్జునుని తేజోదీప్తమైన వచనములు తెలిపెను. పాండవుల పక్షమున ఉన్న వీరులు, భీమార్జునులు శౌర్యవీర్యములు స్మరణకు రాగా ధృతరా(ష్ట్రుడు భయముతో కంపించి పోయెను. సంజయుడు కఠోరమైన భాషలో తిరస్కారపూర్వకముగా -

శ్లో॥ ఇదం జతమిదం లబ్ధమితి (శుత్వా పరాజితాన్।
ద్యూతకాలే మహారాజా స్మయసేస్మ కుమారనత్॥ ఇత్యాది 54/5-22

మహిరాజా! ద్యూతకాలమున పాండవులు పరాజితుడైనపుడు, కుమారులు ఈ వ(స్త్రములను జయించిరి. ఈ వస్తువులను పొందిరి, అని నీవు శిశువువలె ఆనందము (ప్రకటించితివి. నీ కుమారులు అనాగరికులవలె పాండవులతో దుర్భాషలాడు చుండగా నీవు వారిని ఆపవైతివి. పు(త్రులు సమ(గ్రరాజ్యమును జయించి తెచ్చిరని భావించితివి. అధ: పతనము చెందుచుంటినని ఒక్క మారు కూడా ఆలోచింపవైతివి. నేడు నీ అనుయాయులెందరో నిన్ను అసహ్యించుకొనుచున్నారు. ఈ సమయమున పాండవుల శౌర్యవీర్యములు స్మరించి అసమర్థుని వలె విలపించి లాభమేమి? అని వచించెను.

దుర్యోదనుడు తమ పక్షమున ఉన్నవీరుల గుణగణములను వర్ణించి, వికలమనస్కుడైన తం(డికి ధైర్యము చేకూర్చెను. ఆశచిగురింపగా ధృతరా(ష్ట్రుడు సంజయునితో పాండవుల బలాబలములను (ప్రశ్నించెను. సంజయుని స్పష్టవచనములతో, వృద్ధిపొందిన ఆతను భీతిచెంది మనస్సును దుర్యోధనుడు పదే పదే ఆస్ఫాలనము గావించి సన్మోహితునిగావించెను. భీష్మ, విదురాదులు సదుపదేశములు కూడా నిష్ఫలము కాగా అందరూ సభాగృహమును వదలిరి. ధృతరా(ష్ట్రుడు మరల యేకాంతముగా సంజయుని, ఇరుపక్షముల నున్న వీరుల బలాబలములను తెలియజేయమనగా, ఆతడు, చికాకు, వరక్తి (ప్రకటించి -

శ్లో॥ సత్యాం బ్రుయాం రహితెజాతు కించి దసూయా హిత్యాం (ప్రవిశేత రాజాన్।

ఆనయశ్వపెతరం మహా(వ్రతం గాంధారీంచ మహిషీమాజ నీథ ఉ 67/6

రాజా నిర్జనముగా నీతో నేను మాటలాడను. యేలననగా, నావచనములకు నీవు క్రుద్ధుడవగుదువు. మహావ్రతుడైన నీ తండ్రిని (వేదవ్యాసుని) మహిషిగాంధారిని ఇక్కడకు రప్పింపుము అనిన ధృతరాష్ట్రుడు విదురుని పంపివారిని రప్పించెను.

అనంతరము సంజయుడు ధృతరాష్ట్రునితో మహారాజా! నీవు పదేపదే ఇరుపక్షముల బలాబలుములను ప్రశ్నించుచున్నావు. సంక్షేపముగా నీకు తెలియజేసెదను.-

శ్లో॥ యేక తోవా జగత్ కృత్స్నా యేకతోవా జనార్థన:।
సారతో జగత: కృత్స్నా దతిరిక్తో జనార్ధన: ఉ 68/7
యత: సత్యంతుతో ధర్మో యతో(హ్రీరార్జవం యత:
తతో ధవతి గోవిందో యత: కృష్ణ స్తతో జయ: ఉ18/9

సమగ్రజగత్తు ఒకవైపు కృష్ణుడు ఒక వైపు అయినా జగత్తుంటికన్నా కృష్ణుడే బలవానుడు. యెచ్చట సత్యము ధర్మము, లజ్జ,శ్రీ, సరళత ఉండునో కృష్ణుడచ్చటనుండును. మరియు కృష్ణుడెచ్చట నుండొనో జయము అచ్చట నుండును. మరియు :-

శ్లో॥ సకృత్యా సాండవాన్ శక్రం లోకం సన్మోహ యన్నివ।
అధర్మ విరతాన్ మూఢాన్ దగ్ధమచ్ఛ తితె సుతాన్ ఉ 68/11

ఆతడు (శ్రీకృష్ణుడు) పాండవులను ఉపలక్ష్యముగా చేసుకొని ప్రపంచమంతను మోహావిష్ణము గావించి, అధర్మనికరతులు, మూఢలు అయిన నీ కుమారులను దగ్ధము కావింపం తలంచి యున్నాడు. సంజయుని మాటలువిని ధృతరాష్టుడు నీవు ఆతనిని యెట్లు తెలుసుకొంటివి. నేనేల గుర్తింప లేకపోయితిని అని ప్రశ్నింపగా సంజయుడు-

శ్లో॥ శ్రుణురాజన్నతె విద్యా మమ విద్యాన హీయతె।
విద్యాహీనస్తమో ధ్వస్తో నాభిజానాతి కేశవమే ॥ ఉ 69/2
మయాం నసేవేభద్రం తెన వృధా ధర్మమాచరే।
శుద్ధభావం గతో భక్త్యా శాస్త్రాద్ దెఘ్ని జనార్ధనమ్ ఉ 69/5

రాజా! తమోవిహీనమైన ప్రజ్ఞనీలోలోపించినది. నాయందు లోపింపలేదు. తమోగుణాచ్ఛన్నుడై విద్యాహీనుడైనవ్యక్తి కేశవుని స్వరూపమును గుర్తింప జాలడు. నేను సత్యము వచించుచున్నాను. నాకు అహంకారము లేదు. భగవంతుని యందే నామనస్సు నిలిపి చేసిన కార్యములతనికే అర్పించి ధర్మమాచరింతును. భక్తివలన నా మనస్సు శుద్ధిచెందినది. అందువలన శాస్త్రవాక్యానసారము జనార్ధనుని స్వరూపమును

తెలుసుకొంటిని. అని తెలిపెను.

మహర్షి వ్యాసుడు ధృతరాష్ట్రుని వద్దకు వచ్చి భవిష్యత్తు లో జరుగబోయే వాటిని యెదుర్కొనుటకు ధైర్యము అవలంభింపుమని ఉపదేశించి మహాయుద్ధము తన కన్నులతో చూచు ధృష్టి ధృతరాష్ట్రునకు ఇయ్యబోగా ఆతడు స్వజనుమృతి చూడజాలనని, యుద్ధవివరములు తెలిపిన చాలుననగా, ముని సంజయునకు జరుగు సంగుతులు చూచుటకు, వినుటకు వరమిచ్చి ఆతని వలన అనిన వార్తలు తెలుసుకొనగలవని ధృతరాష్ట్రునకు తెలియజేసెను. మరియు వ్యాసమహర్షి మహారాజా నీవు స్థితప్రజ్ఞుడవుకమ్ము నియతిని యెవ్వరూ దాటలేరు. యతోధర్మస్తతో జయ: అని మాయమయ్యెను.

వ్యాసభగవానుని వరమువలన సంజయుడు దివ్య దృష్టిని పొంది యుద్ధవార్తలన్నియూ ధృతరాష్ట్రునకు తెలిపెడివాడు. పదవ దినమున భీష్ముని పతన వార్తవిని ధృతరాష్ట్రుడు కుమారుల భవిష్యత్తు తలచుకొని విలపించుచూ, కుమారుల లోభప్రవృత్తిని దూషింపగా సంజయుడు –

మహారాజా! నీవు చేసిన పాపకృత్యములను ఇతరులుపై మోపుట మంచిదికాదు. నీ దెసచూసియే పాండవులు యెన్నో అవమానములను సహించిరి. నీవు నీ కర్తవ్యమును పాలింపలేదు. అని మందలించెను.

యుద్ధము ప్రథమదినమున జరిగిన సంగతులన్నియూ విన్న ధృతరాష్ట్రుడు ధు:ఖముతో సంజయునితో, యుద్ధము జరుగుట తనకు యెంత మాత్రము ఇష్టము లెదనియూ, పాపాత్ముడైన దుర్యోధనుని వలననే ఇట్టి విపత్తు సంభవించినదనియూ అనగా, వెంటనే సంజయుడు–

శ్లో ॥ శుణురాజన్ స్థిరోభూత్యా తవాపజ
నచదుర్యోధనే దోష మినుమాధాతు మర్హసి।
గతోదకె సేతుబందో జాదృక్ తా దృంగమాతిస్తవ।
సందీప్తో భవనేయద్వత్ కూపస్య ఖననం తథా ॥ భీ 49/22,23

రాజా !ధైర్యము వహించి నీ దుర్నీతి ఫలితమును వినుము దుర్యోధనునిపై దోషము ఆరోపింప వలదు. నీరు ప్రవహించిన పిమ్మట ఆనకట్ట కట్టినట్లు, ఇంటికి నిప్పు అంటుకున్న తరువాత నుయ్యిత్రవ్వడం మొదలు పెట్టినట్లు ఇప్పటి నీ సుబుద్ధివలన యెట్టి ప్రయోచనము లేదు. అనికఠినముగా అంటాడు.

భీముని చేతులలో తన కుమారులు కొందరు వధింపబడిన వార్త తెలుసుకొని ధృతరాష్ట్రుడు శోకముతో సంజయుని, పాండవులు అవధ్యులా? యెవరు వారికి

వరములిచ్చెరు. వారికి మాయలేమైన తెలుసునా? అని ప్రశ్నింపగా, సంజయుడు, తీక్షమైన భాషతో, రాజా! నీవు హితులు, మహానుభావులు అయిన వారి సద్వచనములను చెవినిడలేదు. యతో ధర్మ, స్తతోజయ: అన్న మహావాక్యమును నమ్మువైతివి. పాండవులు యెట్టి మాయలు పన్నుటలేదు. వారు న్యాయసంగతమైన యుద్ధము చేయుచున్నారు. కుమారుల డంబములువిని పాండవుల శక్తి సామర్థ్యములను నీవు గుర్తింపలేదు. నేడు దానికి ఫలితమును అనుభవింపుముఅనెను.

తమ పక్షము పదేపదే పరాజయము పొందుట విని ధృతరాష్ట్రుడు విదురుని మాటలు స్మరించుచుండెడివాడు. విధిదాటనెనమని పలుమార్లు సంజయుడు ఆతనిని ఓదార్చెవాడు. (కొన్ని క్రింద ఉదహరించబడ్డాయి)

శ్లో॥ ఆత్మదోషాత్త్వ యా రాజన్ ప్రాప్తం వ్యసనమీదృశం ఇత్యాది భీ 77/ 1-5

అనతిక్రమతోయోయం కృతాంత స్వార్థ తో విధి:।
మాశుచో భరతశ్రేష్టో ద్రుష్టయేతత్ ఫరాతనే॥ ద్రో 84/3

యదిహిత్యం ఫరా ద్యూతాతీ కుంతీపుత్రాంయుధిష్టిరమ్
అనారయిష్యా: పుత్రాంశ్చ నా భవిష్యజ్ఞన క్షయ: ఇత్యాది ద్రో 84/ 4-22

రాజా! నీవు స్వదోషమువలన ఇట్టి ధు:ఖము ననుభవించుచున్నావు. మహాకవులు యొక్క అధ్భుత విధానము యెవ్వరూ దాటలేరు నీవు యుధిష్టిరుడు, నీకుమారులు మద్యజరిగిన ద్యూత క్రీడను ఆపిన ఈ విపత్తు సంభవించెడిదికాదు. అతిలోభియైన దుర్యోధనుని నాడు బందించి యుంచిన నేడు ఈ గతి పట్టెడిదికాదు. నీవు యెంతో ప్రాజ్ఞుడవయ్యు దుర్మార్గులైన దుర్యోధనుడు కర్ణుడు, శకుని మొదలైన వారి పనులను సమర్థించెడి వాడవు నీ మాటలు నాకు విషము కలిపిన తేనె వలెనున్నవి. కృష్ణుడు నిన్ను యెంతగానో గౌరవించెడి వాడు కానినీవు రాజ్యధర్మచ్యుతుడైన పిమ్మట ఆతడు నీయెడ గౌరవము ప్రదర్శింపలేదు. పాండవుల యెడ నీ కుమారులు ప్రధర్శించిన అధర్మాచరణములను, అవమానములను నీవు ఉపేక్షించి దండింపక పోవుటచే నీవు రాజ్యలోభినని అందరూ గ్రహించిరి. నేడు యుద్ధము జరుగుసమయమున కుమారులను నీవు పదే పదేదూషించుట యుక్తియుక్తము కాదు. కృష్ణుడు యెవరికి మంత్రో, అర్జునుడు, భీముడు, సాత్యకి మొదలైన వీరులు యేపక్షమున యుద్ధము చేయుచున్నారో వారిని జయింతుమని ఆశపడువారు మూఢులైన నీ మూర్కులు మాత్రమే కౌరవుల పక్షమున ఉన్నవారు శక్తానుసారము యుద్ధము చేయుచున్నారు.

శ్లో॥ ఆత్మాపరాధం సంభూతం కృసనం భరతర్షభ॥
ప్రాస్య ప్రాకృతవత్ దీర నత్యం శోచితు మర్హసి ఇత్యాది ద్రో 112/47-56

భరతశ్రేష్టా! నీవు చేసిన అపరాధములకు విచారరించుట ఉచితము కాదు. హితులు, శ్రేయోభిలాషులు వచనములు తృతీకరించిన వారు నీ వలె ననే ధు:ఖము పొందెదరు. నీగుణహీనత, కుమారులపై నీ పక్షపాత దృష్టి, ధర్మమందు విశ్వాసము లేకుండట, పాండవులనిన ఈర్ష్య, కుటిలత మొదలైనవి తెలియును. కనుకనే కృష్ణుడు ఈ యుద్ధము ఘటింప చేసేను. నానా విధములైన పాపకృత్యములు ఆది, మధ్య, అంతము లందు యెచ్చటను నీ సాధుప్రవర్తన మచ్చుకైన కన్పింపదు. నేడు ఆర్తుని వలె రోదించి లాభమేమి? మృతదేహమున నగలు అలంకరించి లాభమేమి? రాజా? దైర్యము వహించి వినుము జగత్తులోని చివరి గతిని స్మరింపుము.

శ్లో॥ య: సశోచసి కౌరవ్య వర్త మానే మహాభమే॥
త్వమస్య జగతో మూలం వినాశస్య న సంశయ: ఇత్యాది ద్రో 155/ 25-4

కౌరవ్యా వర్తమానము చూచి అతిభయముతో నీవు మిక్కిలి శోకించుచున్నావు. ఈ వినాశమునకు నీవె హేతువు. ఇందు సంశయములేదు. పుత్రుల మాటలు విని పాండవులతో భయానకమైన శత్రుత్వము పొంది, మృతిని పొందదలచినవాడు పథ్యము తీసుకొనకుండునట్లు హితుల వచనములు లెక్కింప లేదు. రాజా! నీవు స్వేచ్ఛగా కాలకూట విషమును త్రాగితివి. పాప ఫలితమున ననుభవించుచూ, కౌరవ పక్షమున యధా శక్తిగా యుద్ధము చేయువారిని నిందించుచున్నావు.

శ్లో॥ విలపంశ్చ వహు క్షత్తా శమం నాలభత్వలు
సుపుత్రో భరత శ్రేష్ట తస్య, భుక్ష్య ఫలోధయం ॥ ఇత్యాది ద్రో 155

విదురుడు యెన్నో విధముల విలపించియూ నీ మనస్సు మార్చలేక పోయెను. భరతశ్రేష్టా! నేడు కుమారుతో కృతవర్మల ఫలము భోగింపుము. నీవు వృద్ధుడవు. బుద్ధిమంతుడవు. అయినను ఈ పరిణతిని తెలుసుకొనలేక పోయితిని ఇది దైవలీల ఓ నరశ్రేష్టా శోకింపకుము. నీవె నీకుమారుల మృత్యువుకు కారణమని నేను తలంచుచున్నాను.

శ్లో॥ సంజయోహక్షి తిపతె కచ్చిదాస్తి సుఖంభనాన్॥
స్వదోషై రాపదం ప్రాప్య కచ్చిన్నాన్య విముహ్యాసి ఇత్యాది 52/58

మహారాజా! నేను సంజయుడను. మీరు సుఖముగా నున్నారా? నిజదోషములకు నిమూఢలు కాలేదు కదా! విదుర, ద్రోణ, భీష్మాదుల హిత వచనములు ఉపేక్షించినందులకు నేడు పాశ్చత్తప పడుతున్నారా! ఆ మహావీరుల మృతి మీకు ధు:ఖము కలిగించుట లేదా?

సంజయుని తిరస్కార వచనములు విని ధృతరాష్ట్రుడు భీష్మద్రోణాదులను స్మరించి విలపిస్తాడు.

ఇక కర్ణుని మరణవార్త తెలియజేయుటకు ముందు సంజయుడిట్లనెను.

శ్లో॥ తవాపరాధాత్ మృత్తం కౌరవేయేషు మారిష।
తచ్ఛృత్యా ద్య థాం కార్షీధిష్టిన న్యవధపె బుధ: క 2/24

నీ అపరాధమున కౌరవులకు కలిగిన అవస్థకు వ్యధను చెందవలదు. దైవ విధానమునకు పండితులు ధు:ఖింపరు.

దుర్యోధనుని పతనము తెలియజేయుచూ సంజయుడు –

శ్లో॥ యేవ మేష క్షయో నృత్త: కురుపాండవసేనయో:
ఘోరో విశసనో రౌద్రో రాజన్ దుర్మంత్రి తెతన॥ నె 9/60

రాజా! నీ దుష్ట మంత్రాణాలోచన వలన కురుపాండవ సైన్యములు ఇట్లు నాశనము చెందినవి అనిపలికెను.

ఒకచోట మాత్రము సంజయుడు కౌరవులకు కుటిలమైన సలహా ఇచ్చినట్లు తెలియుచున్నది. దుర్యోధనుడు, శకుని, దుశ్శాసనుడు, సంజయుడు యుద్ధకాలమున ప్రతిదినము కర్ణునకు ఉత్సాహము కలుగ చేసేవారు.–

శ్లో॥ శ్య: సర్వసైన్యాన్యుత్ సృజ్య జహికర్ణ ధనంజయమ్। ఇత్యాది ద్రో 180/21-23

కర్ణా! రేపు సకలసైన్యమును వదలి అర్జునునిపై వాసన దత్తశక్తిని ప్రయోగించి ఆతనిని వధింపుము అట్లు కావించిన పాండవులు, పాంచాలురు సేవకులవలె మన వశమగుదురు. లేదా పాండవుల మూలముయైన కృష్ణుని నాశనము చేయుము. పాండవులు కొమ్మలవంటివారు. తపస్వియైన సంజయుడు కూడా ద్రోణాచార్యుడు యోగమార్గమున బ్రహ్మలోకము చేరుట దర్శించెను.

మహాయుద్ధపు ఆఖరిదినమున సంజయుడు సాత్యకికి పట్టుబడగా, వ్యాసమహర్షి ఆతనిని వారించి సంజయుని విడిపించెను.

దుర్యోధనుడు స్వర్గస్తుడుకాగా సంజయుడు శోకాతురుడైన ధృతరాష్ట్రునకు సంగతి అంతయూ తెలియజేసి తుదకు–

శ్లో॥ తనపుత్రే గతెస్వర్గం శోకార్తస్య మమానఘ।
ఋషిదత్తం ప్రణష్టం తదివ్య దర్శితయ మద్యవై॥ సౌ 9/61

మహాత్మా! నీ కుమారుడు స్వర్గస్తుడయ్యెను. నేనుకూడా శోకార్తుడనైతిని ఋషిప్రదత్త దివ్య దర్శనము కూడా నేడు నష్టమైనది.

విచారసాగరరమున మునిగి దీనాలాపములాడుచూ పరితపించు ధృతరాష్ట్రుని సంజయుడు ఓదార్చ ప్రయత్నించెను. నియతి, దైవలీలలు మొదలైన సమయోచితమైన మంచిమాటలన్నను తన స్పష్టభాషం మాత్రము వదలలేదు.

శ్లో॥ మధుయ: కేవలం దృష్ట్వా ప్రపాతం నాను పశ్యతి।
సభ్రష్టా మధులోభేన శోచ త్యేనం యధాభనాన్ ॥ స్త్రీ 1/34
స్వయము తెపాద మిత్యాగ్నీన్ వస్త్రేణ పరివేష్టయన్।
దహ్యమానో మనస్థాపం భజతె న స పండిత: ॥ స్త్రీ 1/36

తేనె పట్టు నుంచి తేనె పొందుటకై ఆశపడి చెట్టుకొమ్మల చూడక తేనెవైపే దృష్టినుంచువాడు, నీవలననే నేలబడి విచారించును. తాను కట్టుకున్న వస్త్రములను తానే నిప్పంటించుకొని ధు:ఖము పొందువాడు విజ్ఞుడు కాదు.

సంజయుని అనంతరము విదురుడు కూడా ధృతరాష్ట్రుని ఓదార్చెను. ఆతని మాటలలో దోషారోపణలు లేక జగత్తుయొక్క అస్థిరత్వమే విపులీకరించబడినది.

ఆదిపర్వమందు మొదటి అధ్యాయములో ధృతరాష్ట్రుని విలాపములో ప్రతి శ్లోకము చివర వృద్ధుడు సంజయునితో–

శ్లో॥ తదా నాశంసే విజయాయ సంజయా।

సంజయా! విజయము పొందుదువని ఆ సమయమున అనుకోలేదు అని అన్న సమయమున సంజయుని మాటలలో కటుత్వము లేదు. అతడు–

శ్లో॥ దైవ ప్రజ్ఞా వివేషేణ కో నివర్తి తుమ రూతిజ
విధాతృ విహితం మార్గం న కశ్చిదతి వర్తతె ॥ ఆది 1/246

ప్రజ్ఞాబలమున దైవనిర్ణయమును యెవరు ఆపగలరు.? విధి వ్రాసిన వ్రాత యెవ్వరూ తప్పించుకొన లేరు.

శ్లో॥ఇత్యేవం పుత్రశోకార్తం ధృతరాష్ట్రం జనేశ్వరమ్।
అశ్వాస్య స్వస్థనుకరోత్ సూతో నవల్గణి విస్త దా॥ ఆది 1/25

ఈ విధముగా పుత్రశోకార్తుడైన ధృతరాష్ట్ర మహారాజును గవల్గణ పుత్రుడు

సూతుడు (సంజయుడు) ఓదార్చెను.

యుద్ధానంతరము ధృతరాష్ట్రునితో సంజయుడు తియ్యాటి మాటలాడుట ఆతని మనస్సునకు కష్టము కలిగించకుండా ఉండటమే. యేలననగా సంజయుడు తానే అతి విచారములో ఉన్నాడు.

ధర్మరాజు హస్తినానగరసింహాసనము అధిష్టంచు పిమ్మట–
శ్లో॥ కృతా కృత పరిజ్ఞానే తధాయ వ్యవచింతనే।
సంజయం యోజయా మాస వృద్ధం సర్వగుణై ర్యుతమ్ ॥ శా 41/11

సర్వగుణ సంపన్నుడైన వృద్ధుడు సంజయుని, పనులు మంచిచెడ్డలు, ఆదాయ వ్యయములు చూచుటకు నియోగించెను. మరియు ధృతరాష్ట్రుడు సుఖముగాను, స్వచ్ఛందముగాను ఉండుటకు తగిన యేర్పాట్లు గావించుటకు ధర్మరాజు విదురుని, సంజయుని, యుయుత్సుని నియోగించెను. వారు యెల్లవేళలా ధృతరాష్ట్రుడు విచారమగ్నుడై ఉండకుండా శాంతితో వసించునట్లు చూచుచుండిరి. వీటిన్నిటివలన సంజయుని చరిత్రబలము, అభిజ్ఞతేకాక ధృతరాష్ట్రుని పూర్వపు దుష్కృత్యములను యెన్నక ధు:ఖనివారణకు ప్రయత్నించెడి వాడని తెలియుచున్నది.

పదిహేను సంవత్సరములు గడచిన పిమ్మట ధృతరాష్ట్రుడు గాంధారితో వానప్రస్థాశ్రమము గ్రహింప సంకల్పించి బయలు దేరుసమయమున–
శ్లో॥ వనం గతుంచ విదురో రాజ్ఞా సహ కృతక్షం :।
సంజయ యశ్చ మహామాత్రా: సూతో గవాల్గణి స్తదా ॥ ఆశ్ర 16/4

ధృతరాష్ట్రునితో విదురుడు, మహాజ్ఞాని సూతపుత్రుడు, అయిన సంజయుడు సన్యాసులై బయలు దేరిరి.

సంజయుడు, విదురుడు వనవాసియైన ధృతరాష్ట్రునకు శుశ్రూష చేయుచూ తపస్సుయందు తమ ఆత్మలను లగ్నము కావించిరి. కొంతకాలము తరువాత విదురుడు యోగమార్గమున దేహమును త్యజించెను. రెండు సంవత్సరములు తరువాత ధృతరాష్ట్రుడు, గాంధారి, కుంతి యోగాసనమున కూర్చొని, అడవిలో జనించిన దావాగ్నిలో దేహములను ఆహుతి గావించిరి. అంతిమసమయమున ధృతరాష్ట్రుడు సంజయునితో–

శ్లో॥ గచ్ఛ సంజయ యాత్రాగ్నిన్ త్వాం దహతి కర్హిచిత్। ఆశ్ర 37/23

సంజయా! అగ్ని నిన్ను దహింపజాలని దిశకు చనుము అని పలికెను.

మహాజ్ఞానియైన సంజయుడు వారికి ప్రదక్షిణము గావించి, దృతరాష్ట్రునితో మహారాజా! నీవు యోగయుక్తుడవు కమ్ము అనిన

శ్లో॥ ఋషిపుత్రో మనీషీ సరాజా చక్రేహస్యె తత్ వచ: ఆశ్ర 32/3

అతని వచనములు విని ఋషిపుత్రుడు, మనీషి అయిన ఆ మహారాజు యోగమునవలంభించెను.

శ్లో॥ సంజయంతు మహా మాత్రస్తు న్మాద్దావాద ముచ్య శ్రే॥ ఆశ్ర 37/37

మహాముని సంజయుడు దావాగ్ని నుండి తనను తాను రక్షించుకొనెను.

దేవర్షి నారదుడు హస్తినానగరమునకు వచ్చి ఈ విషయము ధర్మరాజునకు తెలియజేసెను.

శ్లో॥ గంగా కూలే మయా దృష్టస్తపసై: పరివారిత:।
సతనామంత్ర్య తేజస్వీ నినెద్యైతచ్చ సర్వశ:।
ప్రయమౌ సంజయో ధీమాన్ హిమవంతుం మహీధరమ్॥ ఆశ్ర 37/33, 34

నేను గంగా తీరమున మునులచే పరివేక్షింపబడి యున్న సంజయుని చూచితిని. ఆతడు వారితో ధృతరాష్ట్రుని దేహత్యాగము వివరముగా తెలిపి శలవు తీసుకొని హిమాలయ పర్వతములపైకి చనెను.

ఈ హిమాలయ యాత్రయే సంజయుని జీవితములోని ఆఖరి దృశ్యము. తరువాత ఆతని విషయము మనకు తెలియదు. సంభవత: ఆ తపస్వి యోగబలమున దేహము త్యజించి యుండును.

వానప్రస్థ ఆశ్రమము గ్రహించు సమయమున ఆతని వయస్సు నూరు సంవత్సరములకు అధికము. సంజయుని భార్యా పరిగ్రహణ విషయము మహాభారతమున ఉల్లేఖించ బడలేదు. ఆతడు నైష్టిక బ్రహ్మచారియై యుండనోపును.

## 28. శకుని:

గాంధార రాజు సుబలుని పెద్దకుమారుడు శకుని. అతడు గాంధారికి అన్న. శకునితాత నగ్నజిత్తు. సుబలుని పాప కృత్యమునకు ఫలితముగా దేవతల కోప ప్రభావము వలన అధార్మికుడైన ఈ కుమారుడు జన్మించెను.

శ్లో॥ తస్యప్రజా ధర్మహంత్రీ జజ్ఞె దేవప్రకోపనాత్ । ఆది 63/78

అంశావతరణా ద్యాయమున–

శ్లో॥ శకుని ర్నామ జస్త్యాసీత్ రాజాలోకే మహారథ:।
ద్వాపరం విద్ధితం రాజన్ సంభూత మరిమర్దనమ్ ॥ ఆది 67/78

ద్వాపర అంశమున శకుని అను శత్రుఘాతియైన రాజు జన్మించెను.

శకుని తమ్ములు గవాక్షుడు, శరభుడు, విభుడు, సుభగుడు, భానుదత్తుడు, వృషకుడు, అచలుడు, మొదటి ఐదుగరు కురుక్షేత్రయుద్ధమున భీముని గదకు యెరకాగా చివరి ఇద్దరూ అర్జునుని బాణములకు గురియైరి.

చెల్లెలు గాంధారి వివాహనంతరము శకుని ధృతరాష్ట్రుని పరివారముతో హస్తినానగరమున నివసింపసాగెను. ఆతని విద్యార్జనాది విషయములు మనకు తెలియవు. జలక్రీడా సమయమున భీముని లతలతో బంధించి గంగలో పారవేయుట, మరల ఆతనికి కాలకూటవిషము పెట్టి చంపప్రయత్నించుట మొదలైన దుష్కర్మలన్నింటియందును శకుని మేనల్లుడైన దుర్యోధనునితో సహకరించెను. ఆసమయము నుంచె ఆతడు అల్లుళ్లకి అనుగామిగా, సహచరునిగా మనకు అగుపిస్తాడు.

శ్లో॥ యెనం దుర్యోన: కర్ణ: శకుశ్చాపి సౌబల:।
అనేకై రభ్యుపాయస్తాన్ జిఘాంసంతి స్మపాండవాన్॥ ఆది 129/40

ఈ విధముగా దుర్యోధనుడు, కర్ణుడు, సుబలపుత్రుడు నానా వుపాయముల పాండవులను హత్యకావింప ప్రయత్నించిరి.

లక్షాగృహమును పాండవులను చంపు కుతంత్రమున కూడా శకుని పాల్గొన్నాడు.

ద్రౌపది స్వయంవరమునకు దుర్యోధనాదులతో శకుని కూడా పాణిప్రార్ధిగా ఉపస్థితుడయ్యెను. కాని లక్ష్యమును ఛేధించలేక తిరిగివచ్చి రాజన్యులను చూచి ముందుకు వెడలుటకు సాహసింప లేదు.

రాజసూయ యజ్ఞము చేయుసమయమున ధర్మరాజు నకులని పంపి భీష్మద్రోణాతులతో శకునుని కూడా ఆహ్వానించెను. యజ్ఞముపూర్తి అయిన పిమ్మట కూడా ఆతడు దుర్యోదనునితో ఇంద్ర ప్రస్థమున ఉండి యుధిష్ఠిరుని మయసభను దర్శించెను. హస్తినానగరమునుకు తిరిగి వచ్చిన పిమ్మట దుర్యోధనుడు పాండవుల ఐశ్వర్యము తలచుకొని వ్యధను పొందసాగెను. దీనిని ఆతడు శకుని వద్ద దాచకఅంతయూ తెలియజేయగా శకుని–

శ్లో॥ దుర్యోధన నతెమర్ష: కార్యా: ప్రతియుధిష్టిరమ్।
భాగధెయానిహిస్వాని పాండవా భుంజతె సదా॥ ఇత్యాది సభ 48/1-12

దుర్యోధనా! నీవు యుధిష్టిరుని చూచి అసూయ పొందవలదు. పాండవులు తమ భాగ్యఫలమును అనుభవించుచున్నారు. యెన్నో విధముల ప్రయత్నము చేసియూ నీవు వారికి హాని చేయలేకపోయితివి. వారు ద్రౌపది వంటి సౌందర్యవతిని భార్యగా పొందిరి. ద్రుపదుడు, కృష్ణుడు మొదలైన ప్రముఖులు వారికి అండగా ఉన్నారు. తమ భుజబలమున వారు పితృసంపదను అభివృద్ధి కావించిరి. దీనికి నీవు మనస్తాపము యేల పొందుచున్నావు.? ఖాండవదహనకాలమున అర్జునుడు యమునకు సహాయపడెను. కావుననే అపురూప సౌందర్యభరితమైన సభాగృహమును పొందిరి. తమ శక్తి సామర్ధ్యముల చేతనే పాండవులు అభివృద్ధిచెందిరి. ఇందు నీవు ధు:ఖించు కారణమేమియూ కనిపించుట లేదు. భీష్ముడు, ద్రోణుడు, అశ్వత్థామ, కృపుడు, కర్ణుడు మొదలైన మహామహులు నీ అనునాయులు కనుసన్నలలో నడిచే తమ్ములున్నారు. వీరితో నీవు పృధ్వి యావత్తూ జయింపగలవు, అని పలికెను.

శకుని ముఖమున ఇటువంటి మంచి మాటలు యింకే సందర్భమున మనకు వినిపింపవు.

అంత దుర్యోధనుడు నేను పాండవులను భీష్మాదులసహాయముతోను నీ సహయముతో జయింప తలచుచున్నాను. వారిని జయించిన నాకు నిఖిల భువనములను జయించిన ఆనందమూ కలుగును. అనిన శకుని అర్జునుడు భీముడు, కృష్ణుడు, మొదలైన వీరులను దేవతలు కూడా జయింపజాలరు. కాని ఒక ఉపాయముచే ధర్మరాజును ఓడింపగలవు అని పలికెను.

మామా! యే ఉపాయమున విశిష్టవ్యక్తులు, బంధువులు వలన చెడ్డమాట పడకుండా ఈ కార్యమును సాధింపగలమో నాకు తెలియజేయుము అని దుర్యోధనుడు వేడికొనగా శకుని-

శ్లో॥ ద్యూత ప్రియశ్చ కాంతెయో నసజానాతి దేవితుమ్।
సమాహృతశ్చ కాంతేయో నసఖ్య తి నివర్తితునమ్।
దేవనె కుశలశ్చాహం నమేహస్తి సదృశుభుని।
త్రియలోకేషు కౌరవ్య తు త్యం ద్యూతె సమాహ్యయ॥
తస్యాక్ష కుశలో రాజాన్నా ద్యాసేహమసంశయమ్।

రాజ్యంశ్రీయంచ తాందీప్తాంత్వ దర్థం పురషర్షభ॥ సభా 58/19-21

ధర్మరాజునకు జూదమనిన ఆశక్తిమెండు. కాని నేర్పులేదు. పిలిచిన ఆ రాజశ్రేష్టుడు ఆహ్వానమును తిరస్కరింపడు. నేను ద్యూతక్రీడయందు యెంతో నేర్పుకలవాడను. త్రిలోకములలోను నాతో సమానుడెవ్వడూ లేడు. కావున కౌరవ్యా! నీవు ఆతనిని ఫణపూర్వక ద్యూతక్రీడకు ఆహ్వానింపుము. అక్షక్రీడయందు నేర్పరినైన నేను ఆతని సమస్త రాజ్యము, ఐశ్వర్యము నీదిగా చేతును. అని ధృతరాష్ట్రును అనుమతి పొందుభారము గ్రహించి దుర్యోధనునితో ఆతనిని సమీపించి, మహారాజా! దుర్యోధనుడు దినదినమునకు పాలిపోయిన ముఖముతో కృశించుచున్నాడు. నీ జ్యేష్ట పుత్రుని సంతాపకారణము నీవు తెలుసుకొంటివా! అని ప్రశ్నింపగా, అంధనృపతి కుమారుని, అతని విచారమునకు కారణమేమని ప్రశ్నింపగా, దుర్యోధనుడు నిష్కపటముగా తనజ్ఞాతుల శ్రీవృద్ధి యే కారణమని తెలియజేసేను.

దుర్యోధనుని మాటలు పూర్తికాగానే శకుని పాండవుల సంపదను యెట్లు అపహరింప గలమన్న ఉపాయము తెలియజేయగా, ద్విగ్రస్తుడైన ధృతరాష్ట్రుడు విదురునితో చర్చించి, కర్తవ్యము నిర్ణయింతుననెను. విదురుడు ఈ కార్యమును ఆప ప్రయత్నించెను. కాని దుర్యోధనుని మాటలు విని ధృతరాష్ట్రుడు విదురుని మాటల యెడ ఉపేక్ష వహించెను. శకుని ఉత్సాహవచనములతో ఆశ చిగురించి దుర్యోధనుడు తండ్రితో-

శ్లో॥ అయము త్సహపిరాజన్ శ్రియమాహర్తు మక్షవిత్।
ద్యూతెన పాండుపుత్రె భ్య స్తదనుజ్ఞాతును మర్హసి ॥ సభా 56/5

మహారాజా! ఈ అక్షక్రీడా విశారుదుడు (శకుని) ద్యూత క్రీడలో పాండవుల ఐశ్వర్యము పొందునట్లు చేతుననుచున్నాడు. నీవు దీనికి అనుమతించుము అని అనుజ్ఞకోరెను.

యెన్నో ఉపదేశములు చేసికూడా ధృతరాష్ట్రుడు కుమారుని మనస్సు మరల్చలేకపోయెను. తుదకాతడు విదురుడు ఇంద్ర ప్రస్థమునకు యుధిష్టిరుని పిలువపంపెను. విదురుడు ధర్మరాజుతో ఇట్లనెను.

శ్లో॥ గాంధార రాజా: శకుని నిర్వశాస్సతె
రాజాతి దేవీ కృత హస్తో మతాక్ష: । సభా 58/13

మహారాజా! ఆ సభలో ద్యూతవిశారదుడైన గాంధార రాజుశకుని నీతో అక్ష క్రీడసేయును

యుధిష్టరుడు, విదురుని ముఖమున శకుని మరియు ఇతర ప్రతిక్షు పేర్లువిని–

శ్లో॥ మహా భయా: కితనాం సన్నివిష్ణా
మాయోపధా దేవితా రో హ త్ర సంతి । సభా 58/14

భయము కలిగించు కపట ద్యూత క్రీడాసక్తుడైన పురుషులు అచ్చట వుపస్థితులై వున్నారు. అని అంటాడు.

ఈ మాటలవలన శకుని జూదమందలి నేర్పు, కపటత యెవ్వరికీ తెలియని సంగతి కాదని స్పష్టమగుచున్నది.

యుధిష్టిరుడు సపరివారముగా హస్తినానగరమున కేగెను. మరునాడు ఉదయము అందరూ సభాగృహమున ఉపస్థితులైరి. ఆటకు అన్ని యేర్పాట్లు కావించి శకుని యుధిష్టరునితో, మహారాజా! సభాసదులందరూ నీకై యెదురు చూచుచున్నారు. ఇక పందెము నిర్ణయింపుము. అనిన ధర్మరాజు పణపూర్వకముగా జూతమాడుట కపటముగా ప్రతిక్షిని ఓడించుట ప్రశంసనీయము కాదని, నిగర్విత ముని అనెను. శకుని ఆతనితో తుదిగా

శ్లో॥ యేలత్వం మామిహాభ్యైత్య నికృతిం యదిమన్యసే।
దేవనాత్ విని వర్తన్య యదితె విద్య తె భయమ్ ॥ సభా 59/13

ఇన్ని యేర్పాట్లు కావించిన పిమ్మట ప్రతిపక్షినైన నన్ను చూచి మోసగింపబడుదునను అనుమానమున్నా భయపడినా, ద్యూతక్రీడ నుంచి విరతుడవు కమ్ము. అని పలికెను.

యుధిష్టిరుడు మనస్సులోనే సిగ్గుపడుతూ, "భాగ్యమున వ్రాసి యున్నది. జరుగుతుంది. ఆహ్వానింపబడి నేను వెనుకకు మరలను ఇదే నా సంకల్పము. నాతో యెవ్వరు ఆడుదురు? పందెము యెవరు కాతురు? అని ప్రశ్నింపగా దుర్యోధనుడు–

శ్లో॥ అహం దాతాస్మి రత్నానాం ధనానాంచ విశిస్పతె
మదర్థె దేవితా చాయం శకునిర్మాతులో మమ॥ సభా 59/20

మహారాజా! నేను ధనరత్నములను పందెముగా ఒడ్డుతాను. నా మామ శకుని నా పక్షమున ఆట ఆడుతాడు అని పలికెను.

ఒకరి పక్షమున మరియొకరు ఆడుట అసంగతిమని అన్ననూ ధర్మరాజు పెద్దగా అడ్డు చెప్పకుండా శకునితో ఆడుటకు సిద్ధపడెను. ప్రతీమారు శకుని యుధిష్టిరునితో

నేను  గెలిచెను, అని అనేవాడు.

శ్లో॥ జితమిత్యేవ శకుని ర్యుధిష్టిరమభాషత                                                    సభా 60/9

ఆట ఉత్సాహములో ధర్మరాజు ఒక్కటికొక్కటే ధన రత్నములను ఓడిపోయెను. మహామతియైన విదురుడు  మౌనముగా నిలువ లేక పోయేడు. రానున్న మహా ఆపదను తెలియజేసి ఆతడు ధృతరాష్ట్రుని హెచ్చరించెను. అర్జునునిచే దుర్యోధనుని బంధించమని కూడా సలహా ఇచ్చేడు. శకుని విషయమై–

శ్లో॥ జానీమహే దే వితం సెబలస్య వేదద్యుతె పా: తీయ:।
యత: ప్రాప్త: శకుని స్తత్ర జాతు మా యు యుధో భారత పాండవెయాన్॥ సభా 63/10

సుబల పుత్రుని అక్షక్రీడనాకు బాగుగా తెలుసు. పర్వత వాసియైన ఈతనికి ద్యూతక్రీడలోని మెలుకువలు తెలుసు శకుని యెచ్చటి నుంచి వచ్చేడో అచ్చటకు మరలి పొమ్మనుము. భరతశ్రేష్టా! పాండవులతో యుద్ధము తెచ్చుకొనకుము అని హెచ్చరించెను.

విదురుని మాటలకు కుపితుడైన దుర్యోధనుడు తిరస్కారవచనములు పలుకగా, విదురుడు తగిన  ప్రత్యుత్తరమిచ్చెను. ఇటు ధర్మరాజు వివేకము కోల్పోయి ఒక్కక్క తమ్ముడుని, తనను తాను ఒడ్డి ఓడి తుదకు ద్రౌపదిని కూడా పందెముగా ఒడ్డి  ఓడిపోతాడు. ఓటమికి, అవమానమునకు పరాకాష్ట నందుకున్నాడు.

దు:శ్యాసనుడు ద్రౌపది కేశములు గ్రహించి సభకు ఈడ్చుకొని వచ్చెను. ఆమెను తాకి 'దాసి' అని సంభోధించెను. కర్ణుడు అట్టహాసము చేయుచూ, దు:శ్యాసనుని అనిష్టాచరణకు  అనినందించెను.

శ్లో॥ గాంధార రాజ: సుబలస్య పుత్రస్తడైన దు:శ్సాసన రుభ్యనందత్।                సభా 67/45

సుబలపుత్రుడు గాంధార రాజు కూడా దు:శ్యాసనుని పొగడెను. యెన్నో దుశ్శకునములను గాంచి, భీముని ప్రతిజ్ఞలను విని, విదురుని హెచ్చరికలు, విని, ధృతరాష్ట్రుడు భయముతో ద్రౌపదికి వరములిచ్చి, పోయిన రాజ్యము తిరిగి ఇచ్చి వారిని వెనుకకు  పంపెను.

దుర్యోధనుడు, కర్ణుడు, శకుని యెన్నోవిధముల ధృతరాష్ట్రుని బోధపరచి మరల ద్యూత క్రీడకు యేర్పాట్లుకావిస్తారు. ఈ మారు కూడా దుర్యోధనుని పక్షమున శకునే ఆడతాడు. ఓడిన ధర్మరాజు తమ్ములతోను, భార్యద్రౌపదితోను అరణ్యావాసమునకు వెడలిపోతాడు.

దు:ఖితుడైన యుధిష్టిరుడు కోపము చెందు భీముని ఓదార్చుచూ ప్రసంగవశమున శకుని విషయమై మాయావి, పార్వతీయుడు, మొదలైన విశేషములు వాడతాడు.

దుర్యోధనుని ఉన్నతికి కర్ణుడు, శకుని యెంతయో ఆనందించిరి. శకుని తమ ఐశ్వర్యమును వల్కలములు ధరించియున్న పాండవులకు చూపుదుమని ప్రస్థావన చేయగా కర్ణుడు సమర్థించెను. ఈ ప్రసంగమున శకుని దుర్యోధనునితో, మహారాజా! నీవు స్త్రీపుత్రాదులతో అచ్చటకు మహావైభవముగా వెడలిన అదికమైన ఆనందము లభించును. నీవు సింహాసనమును అదిష్టించియుండ పాండవులు దీనులు, హీనులయై అడవుల తిరుగుచున్నారు. నీ ధనసంపదలను వీక్షించి వారు అసూయతో మండిపోతారు. దీనికన్నా ఆనందకరమగు విషయము మరింకేమున్నది.? శత్రువుల దీనదశ రాజ్యాధిలాభముకన్నా ఆనందకరమైనది. నీ భార్యల అలంకారములు చూచి ద్రౌపది ఈర్ష్యాన్వితు రాలగును. అనిపలికెను.

దీనికి దుర్యోధనుడు ఆనందముగా అంగీకరించినను, తండ్రి అనుమతిస్తాడో లేదో అని సందేహించు చుండగా శకుని, ఘోషయాత్ర విషయముతెలిపిన అతడు అంగీకరించుననెను. శకుని తెలివి తేటలకు అందరూ ఆనందించి, కరమర్దనము కావించిరి. అనంతరము శకుని, కర్ణుడు, మహారాజైన ధృతరాష్ట్రుని చేరి గోధన సందర్శనార్థము, వేటకు  అనుమతికోరి. మాయతో ఓడింపబడిన పాండవులు యేమి చేయుదురో అని మహీపతి వెనుకాడుచుండ, శకుని పాండవులవద్దకు వెడలమని, అచ్చట యెట్టి అనిష్టాచారము చేయమని ఘోష యాత్రకు ఒప్పించెను. దుర్యోధనుని ప్రధాన సహాయకులైన శకుని, కర్ణుడు, ధు:శ్శాసనుడు కూడా ఘోషయాత్రకు వెడలిరి.

దుష్కర్మకు ఫలితముగా దుర్యోధనుడు వెంటనే ఘోరమైన అవమానము పొంది, సిగ్గుతో హస్తినానగరము ప్రవేశింపలేక ఆత్మహత్య కావించుకొన సంకల్పించెను. కర్ణదుశ్శాసనులు యెన్నోవిధముల ప్రయత్నించియు ఆతనిని ఆపలేక పోగా తుదకు కర్ణుడు, మహారాజా! పాండవులు నీ ప్రజలు, నీ ఆపదసమయమున సహాయపడుట వారి కర్తవ్యము వారు తమ కర్తవ్యము నెరవేర్చిరి. దీనికి సిగ్గుపడనవసరము లేదు.

శకుని కూడా కర్ణుని వచనములను సమర్ధించెను. కాని పాండవుల శక్తికి కొద్దిగా భయపడి నట్లుగా దుర్యోధనునితో రాజా! నీవు వ్యాకుల పడుట ఉచితనముకాదు. నీ సుఖముకొరకే పాండవుల సర్వస్వము హరించితివి. మోహపరవశుడవై నీవు ఆ ఐశ్వర్యము

త్యజించి ప్రాణత్యాగము చేయతలంచుచున్నావు. నిజముగానే సిగ్గుపడుచున్నయెడల-

శ్లో॥ ప్రయచ్ఛ రాజ్యం సార్థానాం యశోధర్మనువా ప్నుహి।
క్రియా మేతాం సమాజ్ఞాయ కృతజ్ఞస్త్వం భవిష్యసి॥
సౌ భ్రాత్రాం పాండవై: కృత్యా సమనస్థాప్య చైవతాన్।
పిత్ర్యాం రాజ్యాం ప్రయచ్ఛే షాంతత: సుఖమవాప్స్యసి॥ నన 250/ 8-10

పాండవులకు రాజ్యము తిరిగిఇమ్ము. దానితో నీ యశస్సు, ధర్మగుణము పేరుకెక్కును. ఈ పనివలన నీ కృతజ్ఞకూడా వన్నెకెక్కును. పాండవులతో సఖ్యతయేర్పరచుకొనివారికి రాజ్యభాగము తరిగి ఇచ్చిన నీవు కూడా సుఖముగా జీవింపగలవు. అని వచించెను.

దుర్యోధనుడు ఈ మాటలను లెక్కింపలేదు. తదుపరి పాతాళవాసులైన రాక్షసులు ఉత్సాహవచనములతో ధైర్యము వహించి ఆతడు హస్తినానగరము ప్రవేశించెను.

పాండవుల అరణ్య, అజ్ఞాతవాసకాలము పూర్తికాగా కృష్ణుడు రాయభారిగా హస్తినానగరమునకు వచ్చెను. ఆతనిని బంధించదలచిన దుర్యోధనాదులతో శకుని కూడా యేకమయ్యెను.

శకుని కుమారుడు ఉలూకుడు యుద్ధసన్నాహములు జరుగుసమయమున పాండవులను రేకిత్తించుటకు దుర్యోధనుడు ఆతనిని దూతగా కటువాక్యములు పలికిరమ్మని ఉలూకుని ఉపప్లావ్యమునకు పంపెను. దీనికి శకునికూడా ఉత్సాహము చూపెను. ఉలూకుడు ఒక్క అక్షరము కూడా పొల్లు పోకుండా దుర్యోధనుని వచనములు తెలుపగా భీముడు, సాత్యకి, సహదేవుడు, ఓరిపాపాత్ముడా నా మాటలుగా నీ తండ్రికిట్లు చెప్పుము. ధృతరాష్ట్రునితో నీ సంబంధము యేర్పచకపోయిన కౌరవులతో మాకు వివాదము యేర్పడెడిది కాదు. నీవు ధృతరాష్ట్రుని వంశమేకాక జగత్తు యొక్క ధ్వంసము జరుగుటకు జన్మించితిని. ఉలోకా! పాపాత్ముడైన నీ తండ్రి యెల్లశేళలా మా యెడల నృశంసకార్యములనే చేయుచున్నాడు. ఇక ఆశత్రుత్యము యొక్క అవసానము కావింతును-

శ్లో॥అహమదౌ నిహత్సత్యాం శకునే: సంప్రపశ్యత:।
తతోహస్మి శకునిం హంతా మిషతాం సర్వదన్మినామ్॥ ఉ 161/34

నేను ముందుగా శకుని సమక్షమున నిన్ను వధించి తరువాత వీరులముందు ఆతనిని కూడా వధింతును అనిపలికెను.

అత్యంత క్రోధముతో అన్ననూ సహదేవుని మాటలు అబద్ధములుకావు. శకుని,

కర్ణుడు, ఉండక పోయిన కురపాండవ వివాదము జరిగెడిదికాదు. ఈ మాటలలో శకుని యధార్థ స్వరూపము తెలియుచున్నది.

దుర్యోధనుడు స్వపక్ష, విపక్ష బలాబలములు తెలియజేయుసమయమున భీష్ముడు–

శ్లో॥ శకుని ర్మాతులస్తే సౌ రథ యేకోనరాధిప।
ప్రయజ్యపాండవైర్వైరం యోత్ స్యాతె నాత్రసంశయ:॥
యెతస్యసేనా దుర్ధషా సమరె ప్రతి యాయిన:।
వికృతాయుధ భూ యిష్టా వాయువేగసమాజనే॥ ఉ 166/1,2

(నరాధిపా! నీ మామ శకుని ఒక రధికుడు మహారధి, అంటే పెద్ద యోధుడుకాడు) ఈతడే పాండవులతో వైరము పుట్టించేడు. ఈతడు ప్రాణములొడ్డి యుద్ధముచేయును. ఇందు సందేహములేదు. ఇతని అధీనమున వాయువువలె వేగము కలిగిన యెన్నో అస్త్రశస్త్రములు కలిగిన దుర్ధస్య సైన్యముకలదు.

దుర్యోధనుడు, మేనమామను ఒక అక్షౌహిణీ సైన్యమునకు అధిపతిని గావించెను. యుద్ధమున శకుని వీరత్వము యెచ్చుటా కనిపించదు. అతని యుద్ధక్రీడవర్ణనకూడా యెచ్చుటలేదు.

మహాయుద్ధఅంతిమ దినమున (18వ దినమున) భీమ,సహదేవులతో శకుని అతని కుమారుడు ఉలూకుడు తీవ్రమైన యుద్ధము చేసిరి. సహదేవుడు శకుని సమక్షముననే ఉలూకుని బల్లెముతో పొడిచి చంపెను.

శ్లో॥ పుత్రస్తు నిహతం దృష్ట్వా శకుని స్తత్ర భారత।
సాశ్రుకంఠో వినశ్యస్య క్షత్తుర్వా క్య మనుస్మరన్॥ ఇత్యాది శల్య 28/32,33.

పుత్రుని మరణము చూచి శకుని అశ్రుపూర్ణలోచనుడై దీర్ఘవిశ్వాసములు విడుచుచూ, విదురుని వాక్యములు స్మరించుకొనుచూ సహదేవుని యెదుర్కొనెను.

యుద్ధము జరుగుచుండగా సహదేవుడు, మూఢుధా! కపటద్యూత సమయమున పడిన ఆనందము ఇపుడు లేదేమి? మమ్ముఆనాడు అపహాస్యము చేసిన వారందరూ నశించిరి. నీవు, దుర్యోధనుడు మాత్రమే మిగిలియున్నారు. కౌరవుల దుర్నీతికి మూలమైన నీవంతు ఇపుడు వచ్చినది, అని సింహమువలె యెగిరి శకుని శిరస్సు ఖండించెను.

## 29. శల్యుడు:

అంశావతరణాధ్యాయమున–

శ్లో॥సుహ్రోద ఇతివిఖ్యాత: ప్రహ్లోదశ్యనూజంతు య:।
స శల్యా ఇతి విఖ్యాతో యజ్ఞ వాహీక స్కందన:॥ ఆది 67/6

ప్రహ్లోదుని చిన్నతమ్ముడు సుహ్లోదుడు పరజన్మమున మద్రదేశపు రాజు శల్యునిగా జన్మించెను.

పాండురాజు ద్వితీయ భార్య మాద్రి శల్యుని చెల్లెలు. శల్యుడే మాద్రికి వివాహము చేసెను అందువలన అతడు చిన్నతనముననే పితృవిహీనుడైనట్లు తెలియుచున్నది. శల్యుని తండ్రి అర్తాయనుడు.

అతని విద్యార్జన విషయము మనకు తెలియదు. అతడు కూడా కుమారునితో ద్రౌపది స్వయంవర సభకు వచ్చెను.

పాండవుల వనవాసకాలము పూర్తియైనది. ఇరుపక్షముల వారు సేనలు కూర్చుకొనుటకు వివిధ దేశములకు దూతలను పంపిరి. పాండవుల ఆహ్వానము అందుకొని శల్యుడు పెద్ద సైన్యముతో బయలు దేరెను. హస్తినా నగర సమీపమున ఆతడు సైన్యముతో విశ్రమించియుండెను. ఈ సంగతి తెలుసుకొని దుర్యోధనుడు అతని సన్మనార్థము యెన్నో యెర్పాట్లు చేసి ఆహ్వానింపగా మద్రరాజు ఆనందముతో దుర్యోధనుని కౌగలించుకొని, అతని కోరికతెలుపుమనగా, దుర్యోధనుడు

శ్లో॥సత్యనాత్ భవకల్యాణ వ రోవై మమదీయతాం।
సర్వసేనాసమేతా వైభవాన్ భవితు మర్హతి॥ ఉ 8/18

ఓ హితకాంక్షే మీ వచనములు సత్యమగుగాక. మీరు నా పక్షమున సేనాధ్యక్షునిగా వుండప్రార్థించుచున్నాను. అనిన, శల్యుడు అంగీకరించెను. అనంతరము దుర్యోధనుని సమ్మతిగ్రహించి పాండవులను ఉపప్లావ్యనగరమున కలుసుకొనెను. కుశలప్రశ్నానంతరము అతడు యుధిష్టిరునితో తాను కౌరవుల పక్షము వహించిన వార్త తెలియజేయగా, యుధిష్టిరుడు రాజా! నాదికూడా ఒక చిన్న విన్నపము కలదు. ఇది గర్హితకార్యమైనను మా యందు దయయుంచి అలంకరింపుడు. యుద్ధమున మీరు వాసుదేవునితో సమానమైన వారు. కర్ణార్జునుల ద్వైరథయుద్ధమున దుర్యోధనుడు తప్పక మిమ్ము కర్ణుని రథసారిధిగా యుండవేడికొనును. ఆ సమయమున మీరు కర్ణుని తేజోహాని కలిగించి అర్జునుని రక్షింపుడు. మామా! ఇది కానిపని యైనను మీరు అవశ్యము ఆచరింతురని నమ్ముచున్నాను. ఇదే నా ప్రార్థన అనిపలుకగా శల్యుడు, కర్ణుడు కూడా నన్ను వాసుదేవతుల్యునిగా తలంచుచున్నాడు. ఆతడు నన్ను సారధిగా ఉండ ప్రార్థించును. అతని తేజోహాని

కలుగుటకు, ఉత్సాహము తగ్గుటకు ప్రతి కూలవచనములు పలికెదను. మీరు పడిన కష్టములకు తప్పక సుఖమునను భవింతురు అని ఓదార్చెను.

యుద్ధారంభమున దుర్యోధనుడు, అక్షౌహిణీసైన్యమునకు అధిపతిని చేసి శల్యుని గౌరవించెను. ఉభయపక్షముల బలాబలవివరణలో భీష్ముడు-

శ్లో॥ మద్రరాజో మహేష్వాస: శల్యోమే అతి:ధోనుత:।
స్పర్ధతె వాసుదేవేనా నిత్యం మోవై రణెరణె॥ ఇత్యాది ఉ 164/26,27

సర్వదా ప్రతి యుద్ధమందు తననుతాను వాసుదేవునితో సమానుడనని భావించు మహా ధనుర్ధరుడైన మద్రరాజు శల్యుడు అతిరథుడని నేను భావించుచున్నాను. ఈతడు తన మేనల్లుళ్లను వదలి నీ పక్షమున చేరెను. ఈతడు అన్ని విధముల శత్రువులను సంహరించును అనిపలికెను.

శల్యుని రథధ్వజము ఇట్లు వర్ణించబడినది-

శ్లో॥ మద్రరాజస్య శల్యస్య ధ్వజాగ్రె అగ్నిశిఖామిన।
సెవర్ణీం సమపశ్యామ సీతాను త్రతిమాం శుభమ్॥ ద్రో 103/18

మద్రరాజు శల్యుని ధ్వజగ్రము అగ్ని శిఖవలె సువర్ణయమమైన నాగలితో ప్రకాశించుచుండెడిది.

యుద్ధారంభమున ధర్మరాజు, భీష్మ,ద్రోణ, కృపాచార్యలతో శల్యునకు కూడా నమస్కరించి తన మాటమరల జ్ఞాపకము చేయగా శల్యుడు ఆశీర్వదించి, మాట తప్పక నిలబెట్టుకుందునని తెలిపెను.

మహాయుద్ధపు పదిహేడవ దినమున కర్ణుడు, అర్జునునితో ద్వైరథయుద్ధమునకు సిద్ధమగుచూ, తనభుజబలమునతానే అహంకార యుక్తముగా పొగుడుకొనుచూ దుర్యోధనునితో

శ్లో॥ అయంతు సదృశ: శౌగె;శల్యా; సమితి శోభన:।
సారధ్యం యదిమేకుర్యాత్ ధ్రునంతే విజయోభవేత్॥ ఇత్యాది క 31/58

యుద్ధవిశారదుడైన శల్యుడు, కృష్ణునితో సమానమైన వాడు ఇతడు నా రథసారధియైన నీ విజయము సునిశ్చయము. కృష్ణునివలె ఈతని కూడా అశ్వహృతయ విశ్వయందు కుశలుడు. బాహుబలమునందు కూడా ఈతనితో సమానములేరు. అనిపలికెను.

తన గొప్పలచే చెప్పుకొను కర్ణునకు సాధారణముగా ఇతరుల వీరత్వము పొగుడు అలవాటు లేదు. అతనిచే పొగడబడిన వీరుడు సామాన్యుడుకాడు.

శల్యునితో ఈ విషయమును దుర్యోధనుడు తెలియజేయగానే అతడు–

శ్లో॥ త్రిశిఖాం భ్రుకుటిం కృత్యా ధున్వన్ హస్తౌ పున: ।
క్రోధరక్తే మహా నేత్రే పరివృత్య మహాభుజ:।
కులేశ్వైర్య శృత నవై ధృప్త: శల్యోహ బ్రవీవిదమ్॥ ఇత్యాది క 32/ 30,39

కోపముతో నుదట మూడు రేఖలు పడికుంచించుకొనగా చేతిలో చేయినుంచి పదే పదే పీడనము చేయచూ కన్నులు యెర్రవై విప్పారగా, కులము, ఐశ్వర్యము, విద్య, దైహిక బలముతో ఉన్నతుడనని గర్వితుడైన మహాభుజుడు శల్యుడు, గాంధారీ నందనా? నీవునన్నేల ఇట్లు అవమానించుంతివి? నీవు నాకన్నా కర్ణుడు పెద్దవీరుడను కొనుచున్నట్లున్నది. వాయువేగామున పరుగెత్తు నాఅశ్వములను, హేమపట్టభూషితమైన గదను గమనింపుము. నా బాహుబలమును యెట్లు వర్ణింతును. నేనే కోపగించిన భూమిని విదీర్ణము కావింపగలను. కొండలను పిండిచేయుగలను. సూతజాతి వ్యక్తులు క్షత్రియుల పరిచారకులుగా నుందురు. క్షత్రియుడైన్నడూ శూద్రుని సేవకుడుకాజాలడు. నేను రాజర్షి కులసంభూతుడును. మూర్ధాభిషిక్తుడనైన మహారధిని. నీవు నన్ను సూతపుత్రుని రథసారథిని కమ్మనుచున్నావా? ఇకనేను యుద్ధము చేయను. వెంటనే స్వగృసమునకు మరలెదను. అని మరలుప్రయత్నముచేయుచున్న శల్యుని దుర్యోధనుడు అనునయ వాక్యములతోను. పొగడ్తలతోను శాంతపరచి, మహానుభావా! ధర్మజ్ఞా మహాబాహు! నిన్ను అవమానించుటకు నేను ఈ కార్యము చేయమనలేదు. నీవు నాకన్నా కర్ణుని కన్నా యెన్నో రెట్లు శ్రేష్టుడవని నాకు తెలియును. అశ్వహృదయమును తెలుసు కొనుటలో నీవు వాసుదేవునికి రెండురేట్లు అధికమైన నేర్పుకలవాడవు రణక్షేత్రమున నీవు శత్రువులకు నిజముగా శల్యస్వరూపుడవు సార్థకనామధేయుడవు. నిన్ను కర్ణుడు సారథిగా పొందిన నాకు తప్పక జయము కలుగును అందువలననే నిన్ను వేడుకొనుచున్నాను, అని ప్రార్థించెను.

దుర్యోధనుని స్తుతివాక్యములను శల్యుని క్రోధాగ్ని చల్లారెను. అతడు ప్రసన్న వదనుడై కురుపతితో–

శ్లో॥ యస్మాం బ్రవీషి గాంధారే మధ్యేసైన్యశ్య కౌరవ।
నివిష్టం దేవక పుత్రాత్ స్త్రీతిమానస్మాహం త్యయి॥ ఇత్యాది క 32/62,64

ఓ గాంధారీనందనా! సైన్యబృంద సమక్షమున నీవు నన్ను దేవకీపుత్రుని కన్నా శ్రేష్టడనని పలికితివి. అందువలన నేను అత్యంత ప్రీతుడనైతిని. యశస్వియైన రాధేయుని సారథ్యము నేను వహింతును. కాని ఆసమయమున నేను పలుకువచనములను ఆతడు ఓర్చుకొనవలెను. అనిన ఆషరతుకు దుర్యోధనుడు కర్ణుడు ఇద్దరూ అంగీకరించిరి. సారధియగు విషయమై శల్యుని వచనములు అభినయమని అనిపించుచున్నవి. పాండవులమేలు కొరకై ఈ పని చేయుదునని ముందే ఆతడు ధర్మరాజునకు మాట ఇచ్చెను. యుధిష్టిరుడు ప్రార్థించినపుడు రానికోపము దుర్యోధనుడు అడుగగానే ప్రజ్వరిల్లినది. తన ప్రతిశృతిని రక్షించుకొనుటకు ఈ పని ఆతడు చేయనిశ్చయించు కొనినను, నిపుణతతో కోపము నటించేడు. అతడు వాసుదేవుని కన్నా పెద్ద వీరుడనినిన పొంగి పోవడమేకాక, తనంతతానె గర్వంగా అందరివద్దా చెప్పుకునేవాడు. ఈ ప్రవర్తన వల్ల ఆతడు పెద్దతెలివైన వాడు కాదని అనిపిస్తుంది. పాండవుల పక్షమున యుద్ధముచేయుటకు బయలు దేరి దారిలో దుర్యోధనుని సేవాశుశ్రూషలకు పొంగిపోయి, తన మేనల్లుళ్ళు, ధర్మమార్గఅవలంబులు అయిన వారిని వదిలి, కౌరవుల పక్షమున చేరిపోయేడు. ఇది అతని చరిత్రలోని ధృఢతా విహీనము యొక్క కర్ణుని తేజోహాని కలిగించి, భగినేయులకు సహాయపడుటకు మాట ఇచ్చుట కూడాఅస్థిరచిత్తమునకు, కృతఘ్నుతకు సూచన.

భీష్మునకు, దుర్యోధనకు, యుధిష్టిరునకు శల్యుడు దుర్బల చిత్తుడని తెలియును. దుర్యోధనుడు మరల తియ్యటి మాటలతో ఉబ్బవేస్తూ శల్యునితో త్రిపురవధ ఉపాఖ్యానము తెల్పి–

శ్లో॥ తథా భవానపి క్షిప్రం రుద్రస్యేర పితామహ:।
సంయచ్ఛతు హయానస్య రధెయస్యమహాత్మన:॥
తృహి కృష్ణాచ్చ, కర్ణాచ్ఛ ఫాల్గునాచ్ఛ విశేషత:।
విశిష్టోరాజ శార్దూల నాస్తి తత్రవిచరణా॥ క 34/118–119

రుద్రనిరథముపై పితామహుడైన బ్రహ్మయేవిధముగా సారధిగా యున్నాడో నీవుకూడా మహాత్ముడైన రాధేయుని రధాశ్యపరిచాలనము చేయును. ఓ రాజశ్రేష్టా! నీవు కృష్ణుడు, కర్ణుడు, అర్జునుని కన్నా శ్రేష్టుడవు. ఇందు సందేహములేదు. అని దుర్యోధనుడు ఇంకనూ యెన్నో విధములుగా స్తుతింపకా శల్యుడు తన శక్తి సామర్థ్యములు తెలియజేయగా కర్ణుని రథసారధ్యమునకు అంగీకరించెను.

రథమున నధిరోహించిన వెంటనే కర్ణుడు  తాను యెట్లు త్వరితగతిని పాండవులను నాశనము చేయుదును అన్నది అస్ఖలన పూర్వకముగా తెలుపగా శల్యుడు అతనిని హేళనచేయుచూ, గాండీవము యొక్క శబ్ధమువిననవెంటనే  నోటమాటరాదని అన్ననూ కర్ణుడు, ఆ మాటలను లెక్కింపక పదేపదే తనను తాను పొగడుకొనచూ, సైనికులతో,తనకు కృష్ణార్జునులను ముందుచూపువారికి అపార ధనరత్నములిత్తునని మాటఇచ్చెను. ఈ సాహంకార వాక్యములను విని శల్యుడు, సూతపుత్రా!నక్క సింహములను చంపినట్లు యెన్నడూ విన లేదు. అని యెత్తిపొడుస్తాడు. ఇట్లు కర్ణుడు శల్యుని మధ్య వాగ్వావాదము కుల, శీల, మానాదుల, ఉల్లేఖనముతో చెలరేగెను. అవమానకరమైన మాటలు విని కోపముతో కర్ణుని తేజోహాని కాసాగెను. శల్యుడు ఆతనిని ఇంకనూ రేకెత్తించి పాండవులకు తానిచ్చినమాట నిలబెట్టుకొనసాగెను. ఇది నిజముగా దయుపుట్టించుస్థితి వీరుభయుల వాగ్వాదము  మహాభారత పాఠకుల మనస్సులో కర్ణునిపై సనూభూతి, శల్యునిపై అసహ్యము కలుగుతాయి.

దుర్యోధనుడు వీరిరువురి వాగ్వాదము విని యెంతో మర్మాహతుడవుతాడు. స్నేహితడైన కర్ణుని చేతులు పట్టుకొని, చేతులెత్తి నమస్కరించి శల్యుని ప్రార్ధి,చి అప్రీతికరమైన సంగతిని ఆపుతాడు.

ఆ దినపు భయానకమైన యుద్ధమున మధ్యాహ్నకాలమున విధివంచితుడైన కర్ణుడు గాండీవశరముచే నిహతుడయ్యెను. చిరిగిన బట్టలతోను, విచారవదనముతోను శల్యుడు దుర్యోధనుని సమీపించి, యుద్ధతీవ్రత, కర్ణుని వీరత్వము మొదలైనవి తెల్పి, దుర్యోధనుని ఓదార్చుచూ

శ్లో॥దైవంతు యస్మాత్ స్మవశ: ప్రవృత్తం।
తత్ పాండవాన్ పాతి హినస్తి చాస్మాన్॥ క 92/12

యేదైవము  మన అందరి అధీనుడు కాడొ ఆతడు పాండవులను రక్షించుచూ మనలను నాశనము చేయుచున్నాడు. అని పలికెను.

దు:ఖశోకములతో అభిభూతుడైన దుర్యోధనుడు ఆరాత్రి యెవ్వరిని సేనాధిపతిగా చేతునని గురుపుత్రుడైన అశ్వత్థామను ప్రశ్నింపగా ఆతడు–

శ్లో॥ అయం కులెన వీర్యేణ తేజసా యశసా శ్రయా।
సర్వై గుదై: సముచిత: శల్యో శోహస్తు చమాపతి॥ శల్య 6/19

శల్యుడు కలడు, వీర్య, తేజస్సు, యశస్సు మొదలైన సర్వగుణ యుక్తుడు. ఈతడు మనసేనాధిపతి అగుగాక అని తెల్పెను.

దుర్యోధనుడు పరమసన్మానముగా శల్యుని అభిషిక్తునికావించెను. సేనాధిపతియైన వెంటనే శల్యుడు దుర్యోధనునితో కృష్ణార్జునుల ఇద్దరూ కలిసికూడ తనతో సమానులు కారు అని, తాను శత్రువుల నందరినీ యమసదనమునకు పంపుట, లేదా వీరస్వర్గము నలంకరించుటయో చేతునని పలికెను.

కౌరవుల పక్షమున శల్యుడు సేనాధిపతి అయ్యెనని తెలియగానే కృష్ణుడు యుధిష్టిరునితో, ఈతడు భీష్మ,ద్రోణ, కర్ణులకన్నా తక్కువవాడుకాదని, ధర్మరాజు తప్ప మరియెవ్వరూ వృద్ధుడైన శల్యుని యెదుర్కొనలేరని పలికి–

శ్లో॥ భీష్మ ద్రోణార్ణవం తీర్త్వా కర్ణపాతా:సంభవమ్।
మానిమజ్జస్యసగణ: శల్యమాసాద్య గోష్పదమ్॥ శల్య 7/37

భీష్మ ద్రోణుల రూపమున ఉన్నసముద్రమును, కర్ణరూపమున ఉన్న పాతాళ సంభూత జలరాశిని దాటి శల్యరూపమున ఉన్న గోష్పాదమున మునిగిపోకుము అనెను.

మరునాడు (పనునెనిమీదవ దినమున) ప్రాత:కాలమున దుర్యోధనుడు, శల్యుడు ముందు బయలు దేరగా యుద్ధమునకు తరలెను. సంజయుడు ధృతరాష్ట్రునితో ఇట్లనెను. –

శ్లో॥ ఆశా బలవతీ రాజన్ ప్రపుత్రాణాస్తే!భవత్తుదా।
హతేద్రోణేచ భీష్మచసూత పుత్రేచపాతితె।
శల్యం పార్థాన్ రణెసర్వాన్నిహ విష్యాతి మారిష॥ శల్య 8/16

భీష్ముడు, ద్రోణుడు కర్ణుడు, విహతులు కాగా, రాజా! నీ కుమారులు, శల్యుడు పాండవులను జయించి తమకు జయము కలగించునని బలమైన ఆశను పొందిరి

కృష్ణుని వచనాననుసారము శల్యుడు యోధుడని తెలియుచున్నది. ఐనా ఆతడే భీష్మద్రోణులను సముద్రముతో పోల్చి శల్యుని గోష్పాదమనినాడు. సంజయుని మాటలబట్టి కూడా దుర్యోధనుని ఆశ దురాశమత్రమే అన్న ధ్వని వినిపిస్తుంది. అట్లయిన శల్యుడు నిజముగా శ్రేష్టుడైన వీరుడుకాడా? కృష్ణుడు యుధిష్టిరునితో అన్నమాటలు బట్టి శల్యుడు నిజముగా ఒక మహారథి అన్నది నిజము.

కపటము మోసము లేకుండా ఆతనిని వధించుటకు క్షాత్రబలమేకాక తపోబలము యొక్క అవసరము కూడా కలదు. అందువలననే ధర్మరాజు శల్యుని వధింప గలిగెను. కృష్ణుడు యుధిష్టిరునితో–

శ్లో॥ యచ్చతే తపసోవీర్యం యచ్చక్షాత్రబలం తవ।
తద్దర్శయ రణె సర్వం జహిదైనం మహారథమ్ ॥ శల్య 7/38

నీ తపోబలము, క్షాత్రబలము సంపూర్ణముగా ఉపయోగించి ఈ మహారథుని వధింపుము అనిపలికెను. ధర్మరాజు ఉత్సాహము పెంపుచేయుటకై ఆతడు శల్యుని గోష్పాదముతో పోల్చి యుండవచ్చును. సంజయునకు శల్యుని నిజమైన బలవీర్యములు తెలిసియుండక పోవచ్చును. శల్యుడు స్వయముగా వీరశ్రేష్టుడైన కృష్ణునితో సరిపోల్చకోరడు అని భీష్మునకు, గాంధారికి తెలసు

సింహ విక్రమముతో శల్యుడు పాండవులతో అర్థదినముపోరాడి మహావీరుడైన యుధిష్టిరుని బాణముతో నిహతుడయ్యెను. మరికొద్దిసేపు తరువాత అతనితమ్ముడు కూడా యుధిష్టిరుని చేతులలో ప్రాణము వదిలెను.

కురుక్షేత్ర మహాస్మసానమున గాంధారీ విలోపముతో శల్యుడు సుపురుషుడని తెలుస్తుంది. అతని ముఖమండలము పూర్ణచంద్రునివలెను, కన్నులు కలువరేకుల వలెను తప్తకాంచనము వంటి దేహము ఉండెడిది.

శల్యునునికి యెందరో భార్యలు కలరు కురుక్షేత్రస్మశానమున వారు అతని గురించి విలపించుట వివరించబడినది. శల్యుని కుమారుడు రుక్మరథుడు. అతడు కౌరవుల పక్షము పోరాడి పంచత్వము పొందెను.

## 30. యజ్ఞసేనుడు (ద్రుపదుడు):

పాంచాల దేశపు రాజు పృషతుని కుమారుడు యజ్ఞసేనుడు. అతని మరియొక పేరు ద్రపదుడు మరుతీ గణముల అంశమున ఈ రాజర్షి జన్మించెను.

రాజర్షి పృషతుడు భరద్వాజుని సఖుడు. ఆహ్వాద్రోణుడు భరద్వాజుని కుమారుడు. పృషతపుత్రుడు ద్రపదుడు బాల్యకాలమున తండ్రితో మహర్షి ఆశ్రమమునకు తరుచుగా వచ్చెడివాడు. ఆసమయముననే ద్రుపదుడు, ద్రోణుల మద్య స్నేహము ప్రారంభమైనది. అనంతరము వారు సహాధ్యాయులై మహర్షి అగ్నివేశుని వద్ద ధనుర్వేదము నేర్చుకొనిరి. దీర్ఘకాలము కలిసి గురువు ఆశ్రమములో నివసించిరి.

తండ్రి చనిపోయిన పిమ్మట ద్రుపదుడు పాంచాల సింహాసనమును అధిష్టించి గర్వతుడయ్యెను. ఒకసమయమున చిన్ననాటి స్నేహితడైన దరిద్రబ్రాహ్మణుడు యైన ద్రోణునితో ఆతడు–

శ్లో॥ మమభోగశ్చ విత్తచ త్వద ధీనం సుఖానిచ॥ ఆది 131/47

నా భోగభాగ్యములు అన్నియూ నీ అధీనములు అని పలికి యుండెను.

పితృవియోగానంతరము ద్రోణుడు, ధనాభవామున సపరివారముగా బాల్యసఖుడైన ద్రుపదుని చేరగా ఆతడు చికాకు పడుచూ, వేళాకోళముగా ద్రోణునితో
శ్లో॥ ఆసీత్ సఖ్యాం ద్విజశ్రేష్ట త్వయా మోహార్థనిబంధనమ్॥

శ్లో॥ శప్యా నాద్య: సఖా దృశ్య నానిద్వాన్ విదుష:సభా॥ ఇత్యాది ఆది 131/63

ఓ ద్విజశ్రేష్టా! ఆనాడు ప్రయోజన వశమున నీతో సఖ్యతనెరపితిని. దరిద్రుడు యెన్నడూ ధనవంతుని స్నేహితుడుకాజాలడు. మూర్ఖుడు విద్వాంసుని సఖుడు కాలేడు. నీకు సహాయము చేయుదనని నేనెన్నడూ వాగ్దానము చేయలేదు. బ్రాహ్మణా నీకు ఒక దినమునకు సరిపడ స్వయం పాకము ఇయ్యగలను. అని కఠినముగా పలికెను.

ధనగర్వితుడైన ద్రుపదుని ఈ మాటలు విని ద్రోణుడు అవమానముతోను సిగ్గుతోను కుంచించుక పోతాడు. మనస్సులోనే ప్రతిజ్ఞ కావించుకొని వెంటనే హస్తినానగరాభిముఖుడై చనెను. అచ్చట భీష్మునిచే పరమాదరముతో సత్కరింపబడి కురుపాండవరాజకుమారులకు శస్త్రగురువయ్యెను. అతని విద్యాకుశలతకు యెందరో రాజకుమారులు విద్యార్థులై ఆతనిని చేరిరి.

శిష్యుల విద్యపూర్తికాగానే ఆచార్యుడు గురుదక్షిణ అడిగెను. పాంచాల దేశపు రాజైన ద్రుపదుని యుద్ధమున ఓడించి బందీగా తేవలయును. ఇదే శ్రేష్టగురుదక్షిణ అర్జునాది వీరులైన శిష్యులతో ద్రోణాచార్యుడు పాంచాల దేశమును జయింప ప్రయత్నించి ద్రుపదుడు విఫలుడయ్యెను. ఆచార్యుని శిష్యులచే బంధింపబడి ఆతని ముందుంచబడెను. ఆచార్యుడు చిరునవ్వుతో ఆతనిని స్నేహితుడా అని సంభోధించి రాజ్యము లేకుండా నీ వంటి రాజులతో స్నేహము చేయజాలను కనుక నీ రాజ్యమును జయింపవలసి వచ్చినది. స్నేహితుడా ఇకనీకు అర్థరాజ్యము తిరిగి ఇచ్చుచున్నాను. భగీరథీ ఉత్తర భాగాము నా ఆధీనమున ఉండును. దక్షిణభాగమును నీవు పాలించుకొనుము అని ఆచార్యుని రాజధానియైనది. (ఆచార్యుడు యెన్నడూ రాజ్యముపాలింపలేదు పూర్తి రాజ్యాన్ని ద్రుపదుడె యేలెవాడు. ద్రుపదుని ధనగర్వమును అణచుటకే ఆచార్యుడు ఈ దండయాత్ర చేసేను)

సిగ్గుతో ద్రుపదుడు వెనుకకు మరలెను. ద్రోణుడు క్షాత్రబలమునకాక బ్రాహ్మణ్యబలముననే తనను జయించచెనని, బ్రాహ్మణ్యబలముతోనే బలవంతుడైన కుమారుని పొందుటకు తగిన ఋత్వికుని వెదకసాగేను. అదే అతని ఒకే ఒక కోరిక

శ్లో॥ ద్రోణాంతక మహం పుత్రాం లభేయం యధి దుర్జుయమ్ ।　　ఆది 167/35

ద్రోణుని చంపగలుగువాడు. యుద్ధమున దుర్జయుడు అయిన కుమారుని పొందుటయే.

చాలా కాలము అన్వేషించిన తరువాత గంగానదీ తీరవాసులు కాశ్యపగోత్రీయులైన యాజుడు, ఉపయాజకుడు అను బ్రాహ్మణులను ఋత్వికులుగా యెన్నుకొనెను. వారు చేయించిన యజ్ఞవేదికనుండి దేవసదృశమైన ఒక కుమారుడు, కుమార్తె ఆవిర్భవించిరి. ఆ కుమారుని పేరు ద్రుష్టద్యుమ్నుడు, కుమార్తె కృష్ణ. కృష్ణ యెవ్వన వంతురాలైనది. అర్జునుని శౌర్యవీర్యములను చూచిన ద్రుపదునకు తనకుమార్తెను ఆతనికి ఇచ్చి వివాహము చేయకోరిక కలదు. తనకోరికను ఆతడు యవ్వరికీ తెలియజేయలేదు. అతడు యెత్తుగా ఆకాశములో ఒక లక్ష్యమును ఉంచి,ఒక పెద్ద ధనుస్సును తయారుచేయించెను. అర్జునుడుతప్ప మరియవ్వరూ ఆ లక్ష్యను కొట్టుటయేకాదు ధనస్సు కూడా యెత్తలేకుండా ఉండేటట్లు అతడు యేర్పాట్లు కావించి, కుమార్తె స్వయంవరము చాటింపించెను అతని కోరిక తీరనిది. బ్రాహ్మణవేషమున ఉన్న అర్జునుడే లక్ష్యఛేధము చేయసమర్ధుడయ్యెను.

రహస్యముగా ద్రుష్టద్యుమ్నుని పంపి రాజు ప్రచ్ఛన్నవేషమున అర్జునుడే లక్ష్యఛేధము చేసేనని తెలుసుకొనెను. అనంతరము పాండవులను ఆదనముగా రప్పించి యుధిష్టిరుని వలన సంగతి అంతయు తెలుసుకొని ఓదార్చెను ధర్మరాజు వలన ద్రుపదుడు ఐదగురు అన్నదమ్ములు ద్రౌపదిని వివాహమాడదలంచిన వార్తవిని ధర్మలోపము జరుగునని భయపడి కింకర్తవ్యతా నిమూఢుడు కాగా వ్యాసమహర్షి అతనితో క్రిందటి జన్మలో ద్రౌపది శివునివలన ఐదుగురు భర్తలు కలుగునట్లు వరమడుగుట మొదలైన విషయములు తెలియజేసి స్వస్థుని కావించెను. యుధిష్టిరుడు కూడా తన తల్లి ఆదేశము, బహుభర్తలను వరించినస్త్రీల ఉపాఖ్యానములను తెల్పెను. అనంతరము ద్రుపదుడు మహాసమారోహముతో క్రమముగా పాండవులైదుగురికి కుమార్తెను దానము చేసేను.

ధర్మరాజు రాజుసూయ యజ్ఞము చేయుసమయమున ద్రుపదుడు కూడా ఆహ్వానితుడై కుమారులతో యజ్ఞమును వీక్షించెను. కుమార్తె, అల్లుళ్ళు వనవాసము చేయు సమయమున ఆతని విషయము మనకు తెలియదు. మరల అతడు అభిమన్యుని వివాహసమయమున కుమారులతో విరాటనగరమునకు వచ్చెను.

వివాహానంతరము పాండవుల భవిష్యత్తుకార్యములు నిర్ణయించుటకు ఆత్మాయులందరూ సభ చేరిరి. శ్రీ కృష్ణుని తేజోదీప్తమైన భూషణానంతరము బలరాముడు దానికి విరుద్ధముగా కొన్ని వాక్యములు పలికెను. అవి సాత్యకికి రుచింపలేదు. అనంతరము ద్రుపదుడు తన వాదనలో బలరాముని మాటలను ఆమోదించలేదు. యేలనగా దుర్యోధనుడు మెత్తటిమాటలతో లొంగకపోవుటయేకాక, పాండవులు అసమర్థులని భావించును. అందువలన రాజుల సహాయము పొందుటకు శీఘ్రగాములైన దాతలను పంపుటకు కర్తవ్యమని తెల్పి యెచ్చటెచ్చటకు పంపవలెనన్నది కూడా నిర్ణయించెను ఆఖరిగా శాంతి ప్రస్థావనకు తనపురోహితుడైన బ్రాహ్మణుని రాయభారిగా పంపుటకు సలహాఇచ్చెను. ద్రుపదుని సలహాను సమర్థిస్తూ కృష్ణుడు–

శ్లో॥ ఉపపన్న మిదం వాక్యం సోమకానాం ధురంధరే।
అర్థసిద్ధికరం రాజ్ఞః పాండవస్యామితౌజసః ॥ ఉ 5/1

సోమకపతి మాటలు సముచితములు. దీనవలన పాండవులకు మేలు జరుగును అని పలికెను

పురోహితునికి ద్రుపదుడు తగిన విధముగా బోధించి పంపెను. ఈ వాక్యములు వలన అతని విచక్షణ జ్ఞానము విదితమగుచున్నది.

కురుక్షేత్ర సంగ్రామము అనివార్యమైనది. యుధిష్ఠిరుడు ద్రుపదుని అక్షౌహిణీ సైన్యమునకు అధిపతిని చేసెను.

అధికులనిర్ణయమువేళ భీష్ముడు దుర్యోధనునితో, మహావీరుడైన ద్రుపదుడు మహారథుడని, వృద్ధుడైనను, క్షాత్ర ధర్మపరాయణుడుకావున జామాతల విజయమునకు తప్పక ప్రయత్నించునని తెలియజేసెను.

పదునాల్గు దినములు మహావిక్రమముతో యుద్ధముచేసి పదిహేనవ దినపు ఉదయముననే ఆచార్యద్రోణుని వాడిబల్లెపు పోటుతో ఈ మహావీరుడు స్వర్గస్తుడయ్యెను.

ద్రుపదునకు యేకాధికభార్యలు, పదనెనమండగురు కుమారులు కలరు. వీరిలో సు:ధుడు,శత్రుంజయుడు, బలానీకుడు, జయానీకుడు జయాశుకడు అనె ఐదుగురు పదునాల్గవ దినపు రాత్రియుద్ధములో అశ్వత్థామతో యుద్ధము చేసి మరణించిరి. దృష్యద్యుమ్నుడు, శిఖండి, దౌర్ముఖి, జనమేజయుడు, చంద్రసేనుడు రుద్రసేనుడు,

కీర్తిధర్ముడు, ధృవుడు, అధరుడు, వసుచంద్రుడు, రామచంద్రుడు సికనాచంద్రుడు, సుతెజనుడు అష్టాదశదినము రాత్రి అశ్వత్థామ చేతనే సంహరింపబడిరి. ద్రుపదుని ముగ్గరు మనుమలు అతనిచావుకుముందె ద్రోణుని బాణములకు యెరయైరి.

రాజర్షి ద్రుపదుడు ద్రోణాచార్యుని సమవయస్కుడు. కావున మృత్యుకాలమున ఆతని వయస్సు యెనభై, తొంభై సంవత్సరముల మధ్య నుండనోపును.

## 31. శిఖండి:

శిఖండి పాంచాలరాజు ద్రుపదుని కుమారుడు అతని జీవిత చరిత్ర ఆశ్చర్యము కలిగించేటటువంటిది. మహారాజైన శాంతనుని పరలోకగమనానంతరము అతని కుమారుడు చిత్రాంగదుడు రాజ్యాభిషిక్తుడై కొద్ది కాలములోని లోకాంతరప్రాప్తిచెందెను. అంత శంతనుని జ్యేష్టపుత్రుడు దేవవ్రతుడు, తమ్ముడైన విచిత్రవీర్యుని సింహాసనాధీసుని గావించెను. కాశీరాజు ముగ్గరు కన్యల స్యయంవర వార్త విని భీష్ముడు, వారిని తన తమ్మునికి భార్యలుగా చేయ దలంచి, వారిని బలపూర్వకముగా రథమున ఇడి యెదిరించిన రాజులను ఓడించి హస్తినానగరమునకు తెచ్చెను. ఆకన్యల పేర్లు అంబ, అంబిక, అంబాలిక, హస్తినానగరమున భీష్ముడు తల్లియైన సత్యవతి ఆజ్ఞను గైకొని వారిని తమ్మునితో వారి వివాహము తలపెట్టు సమయమున అంబ, సిగ్గుపడుచూ తాను ఇంతకు క్రితమే సాక్యనృపతిని పతిగా భావించి యున్నసంగతి తెలియజేసేను. భీష్ముడు మంత్రులు, ఋత్వికులు, బ్రహ్మణులతో చర్చించి, వృద్ధబ్రాహ్మణులను, దాసిని తోడు ఇచ్చి అంబను సాళ్యుని వద్దకు పంపెను. అంబ భీష్ముని వీర్యశుల్కమని భావించి శాళ్యుడు ఆమెను స్వీకరించుటకు తిరస్కరించెను. అమె కన్నీరు అతని మనసు కరిగించలేదు. ఆమె అదందు తిరుగుచూ తాపసాశ్రమమునుచేరి మునులతో తన కరుణకృత్తాతము తెలియచేసేను. వారు యెన్నో విధముల ఉపదేశము చేసిరి. ఆ సమయమున అంబ మాతామహుడు రాజర్షియైన హోత్రవాహునుడు ఈ వార్తను మునులవలన తెలుసుకొని ఆమెను ఓదార్చి, జమదగ్ని కుమారుడైన పరశురాముని శరణువేడిన ఆమెకష్టములు తప్పకతీరునని తెలియజేసేను. అదృష్టవశమున హోత్రవాహనుని స్నేహితడైన పరశురాముడు, అతని ఆశ్రమమునకు వచ్చి అంబ కథవిని భీష్మునిపై క్రుద్ధుడయ్యెను. అంబ కూడా భీష్ముని ఆచరణే తన దుర్గతికి మూల కారణమని భావించి యుండెను. పరుశురాముడు ఆమెతో ధైర్యమవలంబింపుమని పలికి, మరునాడు మునులను అంబను వెంటనిడికొని హస్తినానగరము ప్రయాణమయ్యెను. ఆచ్చట భీష్మునితో నీవే ఈ బాలికకు దు:ఖము కలిగించితివి కాన నీవే ఈమెను వివాహము చేసికొమ్మని ఆజ్ఞాపించెను.

తాను నైష్ఠిక బ్రహ్మచారినని ఆమెను పెండ్లాటకు అసమర్థుడనని భీష్ముడు వేడికొన్నను పరశురాముడు అంగీకరింపక యుద్ధమునకు సిద్ధము కమ్ము అనెను.

పుణ్యభూమైన కురుక్షేత్రములో గురుశిష్యుల భీకర సంగ్రామము ప్రారంభమయ్యెను. ఉభయులు సమాన ధనుర్బాణములు యెవ్వరూ పారస్తులను కావించలేకపోయిరి. తుదకు యుద్ధము ఆపవలసివచ్చినది.

పరశురాముడు అంబతో భద్రే! యధాశక్తిగా యుద్ధముచేసినా భీష్ముని ఓడించలేకపోయితిని నేనింకేమిచేయగలను? నీవు ఉచితరీతిని ప్రవర్తింపుము అనిన అంబ, మహానుభావా! మీరు శక్త్యానుసారము ప్రయత్నముచేసితిరి. మహావీరుడైన భీష్ముని జయించుట దేవతలకు కూడా సాధ్యము కాదు అందువలన నేనే ఆతనిని జయించు ఉపాయము అన్వేషింతును అని పలికి అంబ, విచారముతోను, క్షోభతోను ఆస్థలమును వీడి యమునానదీ తీరమున దట్టమైన అరణ్యములో ప్రవేశించి ఉగ్రమైన తపస్సు చేయసాగెను. పన్నెండుసంవత్సరములు కఠోరమైన తపస్సు చేసి, ఆ అరణ్యమును వీడి ఆమె బహు తీర్థములు దర్శించి మరల తపస్సు చేయసాగెను.

ఆమె తపస్సుకు సంతసించి మహాదేవుడు ప్రత్యక్షమై వరము కోరుకొనుమనిన, ఆమె భీష్ముని చంపగలుగు శక్తినిమ్మని కోరెను.

అంత శివుడు కన్యతో పరజన్మలో నీ కోరికతీరును. పాంచాలరాజు ద్రుపదునకు కన్యగా జన్మించి కొంతకాలము తరువాత పుంసత్వము పొందెదవు. అని వరమిచ్చి మహాదేవుడు అంతర్హితుడయ్యెను.

వరములభించిన వెంటనే అంబ యమునా నదీతీరమునచితి యేర్పరచి, భీష్ముని చంపమనస్సులో కోరుకొనుచు, చితిలో ప్రవేశించి భౌతిక కాయమును ఆహుతికావించెను.

ద్రుపదుడు అపుత్రకుడై యుండెను. అతడు భార్యతో సంతానము కొరకై తపస్సు చేయగా మహాదేవుడు ప్రత్యక్షమై, వారికి ఒక కమార్తె కలుగుననియు అనంతరము పురుషత్వము పొందుననియు పల్కెను.

యధాకాలమున ద్రుపద మహిషికి అందమైన కుమార్తె జన్మించెను. కాని వారు కుమారుడు కలిగెనని ప్రకటించిరి. కుమారునివలననే సంస్కారములు గావించి శిఖండి అని పేరిడిరి.

భీష్ముడు నారదునివలనను, గూఢచారులవలనను ఈ వృత్తాంత మంతయూ

తెలుసుకొనెను. కమార్తె పెద్దదియై యెవ్వన ప్రాప్తి చెందినను పురుషుడు కాకుండుటచే రాజు చింతింపసాగెను. ఆమెను ద్రోణాచార్యునివద్దకు పంపి అస్త్రవిద్యను నేర్పించిరి. యెవ్వరూ ఆమెను స్త్రీయని పోల్చులేక పోయిరి. మహాదేవుని వరము శీఘ్రముగా ఫలించుటకు శిఖండి వివాహము కావించుటయే తగిన పనియని రాణి ద్రుపదునకు తెలియజేయగా ఆతడు అంగీకరించి దశార్ణాది పతియైన హిరణ్యకర్మ కుమార్తెతో శిఖండి వివాహము గావించెను.

వివాహానంతరము సామూహికమైన ఆపత సంభవించినది. హిరణ్యవర్మ కుమార్తె తన భర్త స్త్రీత్వము తెలుసుకొని పరిచారికకు తెలియజేయగా కొద్దికాలములోనే సంగతి ఆమె తండ్రికి తెలిపెను. కోపించిన హిరణ్యవర్మ తనను మోసగించినందులకు తగిని ఫలితము పొందెదవని, పాంచాలరాజ్యముపై దండెత్తనున్నానని చారుల వలన కబరుపంపెను. ద్రుపదుడు, రాణి భయముతో వరమిచ్చిన మహాదేవుడె రక్షించునని ఆతనినే ఆరాధింపసాగిరి. తల్లితండ్రుల అవస్థనుచూచి శిఖండి సిగ్గు, అవమానము శోకములతో యెవ్వరికీ కనిపింపకుండాం ఆత్మహత్యకావించుకొనదలచి, గృహము వీడి,ఒక నిర్జనమైన అరణ్యము ప్రవేశించెను. ఆ అరణ్యమునకు అధిపతి విత్తశాలియైన స్థూణాకర్ణుడను యక్షుడు జాలిపడి కారణమడిగి సంగతి అంతయూ తెలుసుకొనెను.

హిరణ్యవర్మ చూచి వెడలిపోయిన పిమ్మట మరల తన స్త్రీత్వము గ్రహించుటకు అంగీకరించిన పిమ్మట యక్షుడు శిఖండి స్త్రీతత్వము గ్రహించి తన పురుషత్వము ఆమెకిచ్చెను.

ఆనందముతో శిఖండి గృహమునకు మరలి సంగతి తండ్రి తెలియజేసెను. ద్రుపదుడు సంతసించి, వియ్యంకునకు తాను యెటువంటి మోసము చేయలేదనియు, హిరణ్యవర్మ విన్నది అబద్ధమనియు కబురు పంపెను. స్వయముగా యదార్థమును పరీక్షించిన హిరణ్యవర్మ, కుమార్తెను మందలించి, అల్లునకు అధికమైన ధనరత్నములిచ్చి తనరాజ్యమునకు మరలెను.

ఇక్కడ కుబేరుడు స్థూణాకర్ణుని చూడవచ్చి, తనను చూచుటకు రానందులకు కోపగించి, అనుచరుల వలన ఆతడు స్త్రీగా యున్నందున తన వద్దకు వచ్చుటకు సిగ్గుపడుచున్నాడని తెలుసుకొని, చిరకాలము స్త్రీగా ఉండుమని శపించెను.

యక్షుకలు దీనముగా వేడికొనగా, కుబేరుడు, శిఖండిమరణానంతరమూ స్థూణాకర్ణుడు మరల తన పురషత్వము పొందునని పలికెను.

మాట ఇచ్చిన ప్రకారము శిఖండి యక్షుని చేరగా ఆతడు, కుబేరునిరాక, తనకు ఇచ్చిన శాపము మొదలైన విషయములు తెలియజేసి, ఇది అంతయూ దైవనిర్ణయమని, వెనుకకు పంపెను.

సుదీర్ఘమైన 23 అధ్యాయములలో భీష్ముడు ఈ వృత్తాంతము దుర్యోధనునకు తెలియజేసెను.

శ్లో॥ జ్యేష్టా కాశీపతె: కన్యా అంబానాయెతి నిశ్చతా।
ద్రుపదస్యకులేజాత శిఖండీ భరతర్ష భ॥ ఇత్యాది ఉ 194/64-69

ఓ భరత శ్రేష్టా! కాశీరాజుయొక్క పెద్దకుమార్తె అంబ ద్రుపదునకు కుమార్తెగా జన్మించెను. ఆమె పేరు శిఖండి. శిఖండిని నేను ఒక్క నిమిషమైనను చూడను. బాణము వేయను. స్త్రీలతోను,పూర్వము స్త్రీగా నున్న పురుషులతోను, స్త్రీ నామముంచుకొన్న పురుషులతోను, స్త్రీవేషమున ఉన్న పురుషులతోను యుద్ధము చేయనన్నది నా సంకల్పము. అందవలననే శిఖండి నన్ను చంపవచ్చినను నేను అతనిపై అస్త్రము ప్రయోగింపను. అతనిపై యెదిరించిన లోకులు నన్ను నిందింతురు. అనిపలికెను.

కురుక్షేత్రమున పాండవులు శిఖండిని కూడా అక్షౌహిణీ సైన్యమునకు అధిపతిని గావించిరి. శిఖండి శక్తిసామర్థ్యముల విషయమై భీష్ముడు దుర్యోధనునితో

శ్లో॥ పాంచాల రాజస్య సూతో రాజన్ పరపురంజయ:।
శిఖండీ రథముఖ్యో మేమత: పార్థస్య భారత॥ ఇత్యాది అ 171/1-3

భారతా! పాంచాల రాజు కుమారుడు, శత్రుజయియైన శిఖండిని రథముఖ్యునిగా నేను భావించుచున్నాను. ఈతడు పార్థుని పక్షము వహించి సర్వశక్తిని ఉపయోగించిన సైనికులు కలరు. కావున ఈతడు గురుతరమైన కార్యమును చేయును అని పలికెను.

శిఖండిని ముందుంచుకొని అర్జునుడు భీష్ముని కూల్చెను. (భీష్మ చరిత్రలో వర్ణించబడినది.)

రణ క్షేత్రమున శిఖండి వీరత్వము యొక్కపరిచయము యెచ్చటా కన్పింపదు. యుద్ధము యొక్క ఆఖరి దినపు అర్ధరాత్రి సమయమున పాండవ శిబిరము ప్రవేశించి అశ్వత్థామ శిఖండిని కత్తితో రెండుగా నరికెను.

## 32. ధ్రుష్టద్యుమ్నుడు:

పుత్రార్థియై ద్రుపదుడు కావించిన యజ్ఞాన్ని నుండి ద్రుష్టద్యుమ్నుడు ఉత్పత్తి చెందెను. అతని శరీరము తామ్రవర్ణము. కిరీటము, కవచము, ఖడ్గము, ధనుర్బాణములు రథము అతని సహజాతములు. రథము నధిరోహించియే యాతడు అగ్నినుండి జన్మించెను.

శ్లో।। ఉత్తస్తే పావకాంతస్మాత్ కుమారో దేవసన్నిః ఇత్యాది ఆది 167/21-23

ద్రుష్టద్యుమ్నుని ఆవిర్భావానంతరము ద్రుపదుని భార్య ఋత్విక్కులతో ఈ కుమారుడు తననే తల్లిగా భావించువలయునని వేడికొనగా వారు "తదస్తూ" అని ఆశీర్వదించిరి ద్రుష్టద్యుమ్ననకు ఆపేరు కలుగుటకు కారణముకలదు. ఆతని జన్మానంతరరరము బ్రాహ్మణులు–

శ్లో।। దృష్టత్వా దత్య మర్షిత్వా ద్యుమ్నాత్ సంభవాదపి।
ద్రుష్టద్యుమ్నః కుమారోయం ద్రుపదస్య భవత్వితి।। ఆది 167/53

దృష్ట (ప్రగల్భుఢు, వీరుడు) అమర్షి (శత్రువుల అభివృద్ధి ఓర్చుకొనలేనివాడు) ద్యుమ్న (సహజాతవిత్తుడు, కిలీటము, కవచము మొదలైనవి) – అతడు వీరుడు సహజాతమైన కిరీటాదులు కలవాడు కావున ద్రుష్టద్యుమ్నుడు అని పిలువబడెను.

ఆచార్య ద్రోణుడు ద్రుష్టద్యుముని తనగృహమున నిడికొని అస్త్ర విద్యను నేర్పెను. (ద్రుపదునకు సహాయపడుటకే ద్రోణుడు ద్రుష్టద్యుమ్ననకు విద్య నేర్పెను)

శ్లో।। దృష్టద్యుమ్నంతు పాంచాల్య మానీయ స్వం నివేశనమ్।।
ఉపాకరో దస్త్రహేతోర్భా రజ్యాజః ప్రతాపవాన్ ।। ఆది 167/55

ద్రౌపదీ స్వయంవరమున ద్రుష్టద్యుమ్నుడే వచ్చిన రాజులందరికీ లక్ష్యఛేధ విషయము తెలియజేసి, ప్రతి ఒక్కరినీ ఆమెకు పరిచయము గావించెను. అర్జునుడు యంత్రమును ఛెదించిన పిమ్మట, రహస్యముగా కుమ్మరివాని ఇంటికిచని పాండవుల యదార్థ పరిచయమును అతడే తెలుసుకొనెను.

యుధిష్టరుడు కావించిన రాజసూయ యాగమునకు ద్రుష్టద్యుమ్నుడు కూడా వచ్చెను. అనంతరరము మరల అతడు అభిమన్యుని వివాహమనోహరరమున కన్పించును. పాండవులు రాజ్యము తిరిగి పొందుటకు యేమిచేయవలెనని బంధువులందరు సమావేశమైనపుడు ద్రుష్టద్యుమ్నుడు కూడా కలదు.

ధృతరాష్ట్రుని దూతగా సంజయుడు ఉపప్లావ్యమునకు వెడలి తిరిగి వచ్చిన పిమ్మట అతడు పాండవుల పక్షమున యున్న వీరులను వర్ణించుచూ ద్రుష్టద్యుమ్నుని విషయమై–

శ్లో॥ ద్రుష్టద్యుమ్న: సదైవైతాన్ సందీపయతి భారత।
యుద్ధ్యమితి మా చైష యుద్ధాన్ భరత సత్తమా: ఇత్యాది ఉ 67/47-4

ద్రుష్టద్యుమ్నుడు యెల్లవేళలా యుద్ధముచేయుడని పాండవులను ప్రోత్సహించుచున్నాడు. యుద్ధము చేయుట దుర్యోధనుని పక్షము వహించు వీరులను నేను వధింతును. చెలియనికట్ట సముద్రమును ఆపినట్లు నేను భీష్మ,ద్రోణాది ప్రముఖులను ఆపుదును. అని పలుకగా అతని మాటలకు యుధిష్టిరుడు ఓ మహారాజా! మహాబాహో! నీవు యేకాకి గానే కౌరవులను నాశనము చేయగల ప్రధాన సహాయకుడువు. నీవంటి అసహాయ శూరుడు మా పక్షము వహింప మాకు భయమున్నది లేదు. అనిపలికెను.

ద్రుష్టద్యుమ్నుడు నాతో సూతుడా!నీవు హస్తినానగరమున చని అందరితోను నా మాటగా, యుధిష్టిరునితో వైరము వలన మీకు శుభము కలుగదు. పుడమిపై అర్జునునితో సమానుడైన వీరుడు మరియొకడు లేడు. అతనిని జయించుట మానవుల సాధ్యాతీతము, యుద్ద చింత మానుడు. అని తెలియజేయుము అని పలికెను.

యుధిష్టరుడు అతనిని ప్రధాన సహాయకుడనిననూ, ద్రుష్టద్యుమ్నుని మాటల వలన అతని అహంకారమే ప్రకటిత మగుచున్నది గాని క్షాత్రిచితమైన తేజస్సు కాన్పింపదు.

పాండవుల పక్షమున యెవరిని ప్రధాన సేనాధిపతిని చేయవలెనను ప్రశ్నవచ్చినపడు అభిప్రాయబెధములు వచ్చినవి, కాని అర్జునుడు ద్రుష్టద్యుమ్నుని అసామాన్యమైన శక్తి సామర్థ్యములను వర్ణించి–

శ్లో॥ క్షిప్రహస్త శ్చిప్రయోధీ మత: సేనాపతిర్మమ।
అభెద్య కవచ: శ్రీమాన్ మాతంగ ఇవయూధప: । ఉ 151/28

క్షిప్రహస్తుడు, నానా విధ యుద్ధాని విద్యాభిజ్ఞుడు, అభేద్య కవచుడు, అయిన ద్రుష్టద్యుమ్నుడు మదించిన యేనుగుల సమూహముల నాయుకునవలె మన సేనాధిపతి యగుటకు యోగ్యుడని నేను భావించుచున్నాను. అని వచించెను.

కృష్ణుడు కూడా అర్జునుని మాటలను సమర్థించుచూ ధర్మరాజుంతో–

శ్లో॥ దృష్టద్యుమ్న  మహా॥ మన్యేసేనాపతి మరిందను॥ ఉ 151/49

ఓ శత్రునాశనా! నేను కూడా ద్రుష్టద్యుమ్నుడని సేనాధిపతిగా ఉండయోగ్యుడని భావించుచున్నాను. అని పలికెను.

అక్షౌణీ సైన్యమునకు అదిపతిగా ఉన్న ద్రుష్టద్యుమ్నుడు సర్వసేనాధిపతి పదవి గ్రహించెను.

శ్లో॥ సర్వసేనా పతించత్ర ద్రుష్టద్యుమ్నుంచ కౌరహా ॥ ఉ 156/13

ద్రుష్టద్యుమ్నుని రథాశ్వములు పావురముల రంగుని, అవి వేగముగా పరుగెత్తగలిగినవి. స్వర్ణాలంకారరములతో అలంకరింపబడినవి.

అశ్వత్థామహత: అన్న అప్రియవార్త వినగానే ద్రోణాచార్యుడు ధనుర్బాణములు పరిత్యజించి యోగాసనమున దేహము త్యజించెను. ఇది తెలియని ద్రుష్టద్యుమ్నుడు ఆచార్యుని జుత్తు పట్టుకొని శిరచ్ఛేదము గావించి సింహమవలె గర్జింపగా అందరూ ధిక్కరించిరి. అతడు దేనినీ లక్ష్యపెట్టలేదు.

పాండవుల మోసపుప్రవర్తన, ద్రుష్టద్యుమ్నుడు తండ్రికేశములుగ్రహించి శిరచ్ఛేదము గావించుట తెలుసుకొనిన అశ్వత్థామ ఇట్లు ప్రతిజ్ఞ చేసేను. –

శ్లో॥ ద్రష్టద్యుమ్నంచ సమరే హుతాహం పాపకారిణమ్॥
కర్మణాయేవ తెనెహ మృదునా దారుణెనచ ॥ ద్రో 194/6

నీతిగతమైన పద్ధతినో, నీతి విరుద్ధమైన పద్ధతినో, యేదోఒక ఉపాయమున పాపాత్ముడైన ద్రుష్టద్యుమ్నుని యుద్ధమున హత్యకావింతును అని  గర్జించెను.

అశ్వత్థామ ప్రతిజ్ఞనిని హర్షధ్వానములు చేయుచున్న, కౌరవసైన్యమును గాంచి యుదిష్టిరుడు చింతితుడయ్యెను. అర్జునుడుకూడా ద్రుష్టద్యుమ్నుని నీచకార్యమునకు తిరస్కారవాక్యములు పలికి, ఈ విషయమున మూగ సాక్షిగా ఉన్నందులకు తననుతాను నిందించుకొనెను. అర్జునుని మాటలు విని భీముడు కోపముతో తానొక్కడే అశ్వత్థామను నాశనము చేతునని ఆ స్థాలనము కావించెను. అర్జునుని మాటలకు ద్రుష్టద్యుమ్నుడు కూడా బ్రద్దుడై, ద్రోణుడు నీచ బ్రాహ్మణుడని తన కార్యమును పొగుడుకొనుచూ అర్జుననితో ఆచార్యుని తలనరికి కూడా నాకు తృప్తి కలుగలేదు. అతడు బ్రాహ్మణుడూ కాడు! క్షత్రియుడూకాడు! నృశంసముగా ఆవ్యక్తి నాజ్ఞాతులను నాశనము చేయుచుండెను.

జయద్రధుని శిరస్సువలె ఆతని శిరస్సును నిషాదపల్లెలో పడవేయలేకపోయితినని విచారించుచున్నాను. అతనితో నా శతృత్వము కులక్రమాగతమైనది. నేనేమియూ అన్యాయము చేయలేదు. పితృసఖుడైన భగవత్తుని, పితామహుడైన భీష్మని వధించిన నీవు ధర్మయుక్తముగా ప్రవర్తించున్నానని యెట్లు భావించుచుంటివి. అర్జునా! ద్రౌపది,ఆమె కుమారుల ముఖములచూచి నా వాక్యములకు ఓర్చుకొని ఊరుకొనుచున్నాను.జ్యేష్ట పాండవుడు అసత్యవాదికాదు. నేను కూడా అధార్మికుడను కాదు. శిష్యద్రోహియైన పాపాత్ముని వధించితిని. యుద్ధముచేయుము తప్పక విజయము కలుగును అని పలికెను.

ద్రుష్టద్యుమ్నుని ఈ వాక్యములు విని కృష్ణుడు, యుదిష్టిరుడు, భీముడు, నకులుడు, సహదేవుడు సిగ్గుతో అధోవదనులై మిన్నకుండిరి. అర్జునుడు సబాష్పనయనములతో, కుటిల కటాక్షములతో ద్రుష్టద్యుమ్నుని వీక్షించుచూ దీర్ఘవిశ్వాసము విడిచి, “ధిక్, ధిక్”, అని తొలగిపోయెను. ఉత్తేజితుడైన సాత్యకి–

శ్లో॥ నేహస్తి పురుష: కశ్చిత్ య ఇమం పాపపురుషం।
భాషమాణమకళ్యాణు శీఘ్రుం హన్యాన్న రాధమమ్॥ ఇత్యాది రో 192/8–23

బుద్ధిహీనుడైవై అన్యాయ వచనములు పల్కు ఈ నరాధముని ఇపుడే వధింపగల వీరువెవ్వరు లేరా? ద్రుష్కద్యుమ్నా చండాలుని బ్రాహ్మణులు అసహ్యించు కొనునట్లు పాండవులు నిన్ను చూచి అసహ్యపడుచున్నారు. ఇటువంటి పాపకార్యమునాచరించి నీవు యెట్లు తలయెత్తికొని మాటలాడుగలుగుచున్నావు! పాపాకృత్యమును ఆచరించుటయే కాక గురువును దూషించుచున్నావు. నీవు వధర్హుడవు. నీ జీవితము నిష్ప్రయోజనము. గురువు జుత్తు పట్టుకొని వధించిన నీకన్నా అధముడు మరియొకడు కలడా? నీవంటి వారు జన్మించిన కులము ఇటుయేడు తరములవారు నరకము పాలగుదురు. నీవు భీష్మనిధనము ఉల్లేఖించు చున్నావు. ఆ మహాత్మడు తన మృత్యువు యెట్లగునో ముందె తెలియజేసేను. అదేకాక ఆ విషయమున కూడా పాపిష్టుడైన నీ అన్నయే కారణము పుడమిపై పాంచల పుత్రులకన్నా అధములు వేరొకరు లేరు. నీవు నీ అన్న మంచివారల ధిక్కరము పొందదగిన వారు. మరల నీవు ఇటువంటి తెలివి తక్కువ మాటలు పలికిన నా గదతో నీ శిరస్సు ముక్కలు చేయుదును. నాగురువేకాక పరమగురువైన మహాత్ముని నీవు నిందించు చున్నావా?రమ్ము నాగదాఘాతమును పొంద సిద్ధముకమ్ము. నీ గదాప్రహారములను కూడా చని చూచుటకు నేను సిద్ధముగా నున్నాను.

సాత్యకి వచనములకు ద్రుష్టద్యుమ్నుడు రోషముతో వెనుకంజవేయక ద్రోణుని దుష్కర్మలను ఉల్లేఖించుచూ, అర్జునుడు సౌమదత్త, భూరిశ్రవుల బాహుచ్ఛేదనము తెల్పి

సాత్యకిని కఠోరమైన వాక్యములతో నిందించెను. మరల ఇరుపక్షముల జరిగిన అన్యాయ కార్యములను వర్ణించి సాత్యకిని వధింతుననెను.

క్రోధముతో సాత్యకి గదాహస్తుడై ధ్రుష్టద్యుమ్నుని దెసరాగా కృష్ణుని నిర్ధేశానుసారము భీముడాతనిని బలవంతముగా ఆపెను. సహదేవుడు అనునయ వాక్యములతో సాత్యకిని శాంతింప ప్రయత్నము చేసెను. ధ్రుష్టద్యుమ్నుడు సాత్యకిని హేళన చేయుచూ యుద్ధమునకు రమ్మని కవ్వింపసాగెను. తుదకు ధర్మరాజు, కృష్ణుడు మృదువచనములతో వారిని శాంతింప జేసిరి.

ధ్రుష్టద్యుమ్నుడు మహావీరుడైనను అతని కోపము పట్టరానిది. అర్జునుని బలవీర్యములను తెలిసియున్ననూ, ఆత్మీయుల సంగతి తలచుకొని అర్జునుని క్షమించితి నన్న మాటలు, అనునప్పుడు నిజముగా పార్థుడు కోపించిన తనగతియేమగునో ఊహించక అన్నవే.

యుద్ధపు ఆఖరిదినపు అర్థరాత్రమున పాండవుల శిబిరము ప్రవేశించి అశ్వత్థామ ముందుగా ధ్రుష్టద్యుమ్నుని శయ్యప్రక్కకే వచ్చెను. అశ్వత్థామ కాలితో తన్ని అతనిని లేపగా, వెంటనే లేవబూనిని ధ్రుష్టద్యుమ్నుని, అశ్వత్థామ నేలపడవైచి జుత్తుపట్టుకొని మోదసాగెను.

శ్లో॥ సబలా త్తోన నిష్పిష్టిం సాధ్యసేనచ భారత।
నిద్రయాచైన వసాంచాల్యో నాశకచ్ఛేష్టితుం తదా॥ సౌ 8/17

అకశ్మాత్తుగా నిద్రాభంగముతోను, భయముతోను అశ్వత్థామచే నిష్పిష్టమగుచున్న ధ్రుష్టద్యుమ్నుడు తన శక్తిని ఉపయోగించలేకపోయెను.

అశ్వత్థామ పీక, గుండెలమీద కూర్చుని నొక్కుచుండగా ధ్రుష్టద్యుమ్నుడు ఆచార్య పుత్రా! వెంటనే వీరగతి పొందునట్లు అస్త్రము గ్రహించినన్ను వధింపుము అని వేడికొనగా అశ్వత్థామ–

శ్లో॥ ఆచార్య ఘాతినాంలోకేవ సంతి కులపాంశన।
తస్మాచ్ఛత్రేణ నిధనం నత్యమర్హసి దుర్మతె॥ సౌ 8/21

దురాత్ముడా! కులాధమా! గురుహంతకుడవైన నీకు ఉత్తమగతులు కలుగవు. అస్త్రముతో చంపతగిన వాడవుకాదు. అని అశ్వత్థామను కాలితో గుండెలలపై తన్ని ధ్రుష్టద్యుమ్నుని వధించెను. ధ్రుష్టద్యుమ్నుని స్త్రీపుత్రుల విషయము తెలియదు. ఒక్క స్థానములో మాత్రము –

శ్లో॥ ద్రుష్టద్యుమ్నస్య చాత్మజ: । ఉ 57/31

### 33. విరాటడు:

అంశావతరణాధ్యాయమున-

శ్లో॥ మరుతాంతు గణాత్ విద్ధి సంజాతమరి మర్ధనమ్।
విరాటం నామ రాజానం పరరాష్ట్ర ప్రకాసనమ్॥ ఆది 67/82

అరిమర్దనుడు, పరరాష్ట్రసంతాపకుడు అయిన విరాటరాజు మరుత్ గణముల అంశమున జన్మించెనుఅని తెలియజేయబడినది.

విరాటుడు మత్యదేశమునకు అధిపతి. పాండవుల పన్నెండు సంవత్సరముల అరణ్యవాసకాలము పూర్తికానున్నది. అజ్ఞాతవాసకాలము యెచ్చట గడపవలెనను చర్చజరిగినపుడు అర్జునుడు అనేక రాజ్యముల పేర్లు ఉదహరింపగా యుధిష్టిరుడు మత్స్య రాజ్యమునే యెన్నచూ-

శ్లో॥ మత్స్యో విరాటో బలవానభిరక్తోహధ పాండవాన్।
ధర్మశీలో వదాశ్యశ్చ వృద్ధశ్చ సతతం ప్రియ: ॥ 1/16

మత్స్య దేశమునకు రాజైన విరాటుడు బలముకల వాడు, పాండవుల యెడ మైత్రిభావము కలవాడు. అతడు ధర్మశీలుడు, వదాన్యుడు, వృద్ధుడు, ముఖ్యముగా మనకు ప్రియమైన వాడు అని పలికెను.

పాండవులు, ద్రౌపది ఒక్కరొక్కరే విరాటనగరము ప్రవేశించిరి. ప్రతిఒక్కరిని చూడగానే మత్స్య రాజు వీరు సామాన్యులుకారని, అసామాన్యవ్యక్తులని పోల్చుకొనెను.

విరాటడు వృద్ధుడైనను ధృడచిత్తుడు, సువాచారకుడుకాదు. బ్రహ్మోత్సవ సమయమున జీమూతమల్లునితో భీముని మల్లయుద్ధము యేర్పాటుచేసి, జీమూతమల్లుడు మరణింపగా ఆనందించెను. భీముడు సింహ, శార్ధూలాది క్రూర జంతువులతో పోరాడుటకు కూడా మిక్కిలి సంతసించెను. తన ఆశ్రితులకు కీడుజరగవచ్చునన్నది కూడా ఆతడు ఆలోచింపలేదు.

విరాటుని శ్యాలకుడు కీచుకుడు సభలో ద్రౌపదిని జుత్తుపట్టుకొని ఈడ్చి తన్ని ఆమె తనలాంచనమునకు సిగ్గు, ధు:ఖములతో సాంకేతిక భాషలో పాండవులను తిరస్కరించుటయేకాక విరాటుని కూడా తిట్టెను. ఆ తిరస్కార వాక్యములను విని విరాటడు-
శ్లో॥ పరోక్షం నాభిజానామి విగ్రహం యవయో రహం।

అర్థతత్త్వమ భిజ్ఞాయ కిన్నుస్యోత్ కౌశలం మమ ॥ ని 16/35

మీ వివాదమునకు కారణము నాకు తెలియదు. ముందుగా యేమి జరిగినదో తెలియ కుండా నేను యెట్లు వివాదమును తీర్చగలను? అన్న అతని మాటలు కేదకునకు భయపడియే అతడు విచారించుటకు సిద్ధపడుట లేదనియు, అసలు విషయము అర్థము కాక కాదనియూ మనకు స్పష్టముగా అర్థమగును.

కీచుకుని వధానంతరము ఉపకీచకులు (కీచకుని జ్ఞాతులు) ద్రౌపదిని కీచుకుని మృతదేహముతో దగ్ధము చేయు విరాటుని వద్ద అనుమతి కోరిరి.

శ్లో॥ పరాక్రమంతు సూతా నాం మత్స్యారాజన్య మోదత।
సైరంధ్ర్యః సూతపుత్రేణ సహదాహం విశాస్పతె ॥ ని 23/8

సూతగణములపరాక్రమవిషయము ఆలోచించి విరాటుడు, సైరంధ్రిని, కీచుకుని శరీరముతో దహనము చేయుటకు అనుమతించెను.

ఈ విషయమున కూడా వృద్ధమత్స్యరాజుయొక్క హృదయ దౌర్భల్యము స్పష్టమగుచున్నది.

త్రిగర్తాధిపతియైన సుశర్మతో జరిగిన యుద్ధములో విరాటుడు పరాజితుడై బంధితుడు కాగా భీముని బాహుబలమున ముక్తి పొందెను. త్రిగర్తాధిపతి భీమునిచే తీవ్రలాంఛితుడై వదలి వేయబడెను. విరాటడు కృతజ్ఞత చూపుచూ పాండవులతో, మీ శౌర్యవీర్యముల వలననే నేడు నేను ముక్తి పొందితిని. ఇక మీరే మత్స్య రాజ్యమునకు అధిపతులు. అని నుడివెను. విరాటుని రథధ్వజమున సింహము అంకితమై ఉండేది అతడు పెద్దగా రణకౌశల్యము చూపలేదు. వార్ధక్యము కారణమై ఉండవచ్చును. అతడు కూడా అక్షక్రీడయనిన మిక్కిలి ఇష్టపడెడివాడు. కుమారుడైన ఉత్తరుడు కౌరవులను జయించి గోవులను రక్షించి, విజయుడై తిరిగి వచ్చుచున్న వార్తవిని వృద్ధనృపతి పుత్రుని పదేపదే పొగడసాగెను. అతనితో జూదమాడుచున్న కంకుడు (యుధిష్టిరుడు) బృహన్నల సారధికాగా యెవ్వరు జయమును పొందరు? అనగా విరాటడుకోపించి, తన కుమారునితో ఒక పేడివాడిని పోల్చవద్దనియూ, భీష్మ,ద్రోణాదులను తన కుమారుడు గెలువలేడా? అని ప్రశ్నింపగా, ధర్మరాజు మరల బృహన్నల ప్రస్థావన తేగా రాజు కినకపూని చేతనున్న పాచికలను కంకుభట్టు ముఖమున కొట్టగా అతని ముక్కునుంచి రక్తము శ్రవింపసాగెను.

వృద్ధుని ఈ ప్రవర్తన అతని వయస్సు, పదవికి తగినటువంటిది కాదు. అనంతరరము అతడు కుమారుని వలన నిజము తెలుసుకొని అర్జుననకు తన కుమార్తెను

ఇవ్వసిద్ధపడగా ఆతడు కోడలిగా చేసుకొందునని పలికెను. భార్యగా గ్రహింప కుందుటకు షర్జునుడు సరయైన ప్రస్థావన అంగీకరించెను. ఉత్తర, అభిమన్యుల వివాహము మహావైభవముగా జరిగెను.

కురుక్షేత్ర మహా సంగ్రామమున విరాటడు పాండవుల పక్షమున అక్షౌహిణీ సైన్యమునకు అధిపతిగా ఉండెను. అతనివిషయమై భీష్మడు, దుర్యోధనునితో విరాటడు వృద్ధుడైనను మహారథుడు , మహావీరుడు, క్షాత్రధర్మపరాయణుడు అతడు యథా శక్తిగా యుద్ధము చేయును. ఇందు సందేహములేదు అని ప్రకటించెను.

యుద్ధక్షేత్రమున అతని వీరత్యపు చిహ్నములు కన్పించవు. అతని కుమారుడు శంఖుడు ద్రోణుని హస్తముల మృతి చెందగా, భయముతో రణరంగము వీడి పారిపోయెను.

ఐదవదినపు యుద్ధమున ఉదయముననే విరాటడు ద్రోణాచార్యుని వాడి బాణములకు గురియై మృతి చెందెను.

విరాటుని పదిమంది తమ్ములు (శతానికుడు, సూర్యదత్తుడు, శృతానీకుడు, శ్రుతద్వజుడు, బలానీకుడు, జయానీకుడు, జయాశ్వుడు రథవాహనుఅడు, చంద్రోదయుడు, సోమరథుడు) ముగ్గురు కుమారులు శంఖుడు, ఉత్తరుడు (భూమింజయుడు) శ్వేతుడు, పాండవుల పక్షమున యుద్ధముచేసి కురక్షేత్ర సంగ్రామమున నిహతులైరి.

## 34. విరాటుని కుమారులు:

విరాటుని పెద్దకుమారుడు –శంఖుడు ఇతడు పాండవులపక్షమున కురక్షేత్ర సంగ్రామమున యుద్ధము చేసి ద్రోణాచార్యుని చే చంపబడెను.

మత్స్యరాజు రెండవ కుమారుడు ఉత్తరుడు. అతని మరియొక పేరు భూమింజయుడు. ఇతడు గొప్ప అహంకారి. డాంబికుడు. కౌరవులను పశువులను అపహరించిరను వార్తవిని ఉత్తరుడు తన వీరత్వము తానే పొగడుకొని తనకు తగిన సారధి లేడనియు, లభించిన కౌరవుల పీచమడెంచెడి వాడుననియు అంత:పుర కాంతల వద్ద ఆస్ఫాలనము కావించెను. బృహన్నల అతని సారధిగా ఉండుటకు అంగీకరించిన పిమ్మట కౌరవులను చూడగానే అతని గొంతుక యెండిపోయింది. భయముతో అతడు రథము దిగి పారిపోవు చుండగా బృహన్నల అతని వెన్నంటి పట్టుకొని, ఉత్తరుడు యుద్ధముచేయనక్కరలేదనియూ తానె యుద్ధముచేతుననియు, ఉత్తరుని రథసారధిగా యుండుమనియు పలుకగా, అతి కష్టముగా అతడు అర్జునుడని తెలుసుకొని ఒప్పుకొనెను.

కౌరవులను ఓడించి, బృహన్నల, గోవులను విడిపించి, ఉత్తరునితో నగరమునకు

తిరిగి వచ్చెను. మరిరెండు దినములో పాండవుల అజ్ఞాతవాసకాలము తీరిన తరువాత ఉత్తరుడు సభలో, పాండవుల పరిచయము చేయుచూ, తండ్రితో–

పూజార్హులైన ఈ మహానుభావులను తగిన విధముగా గౌరవింపుడని వేడికొనెను. కృతజ్ఞతతో తండ్రికొడుకులు ఇద్దరూ విహ్వలులైరి. అర్జునుని గుణములను వర్ణించుచూ ఉత్తరుడు దేహము పులకరింప ఆనందము పొందెను. అతని కృతజ్ఞత లెక్కింపవలసినది.

ఉత్తరుడు కూడా పాండవుల పక్షమున కురక్షేత్ర సంగ్రామమున యుద్ధము చేసెను. యుద్ధపు మొదటిదినముననే శల్యునిచే ప్రయోగింపబడిన శక్తికి యెదురై పంచత్వము పొందెను.

విరాటుని మూడవ కుమారుడు శ్వేతుడు. అతడు పాండవుల పక్షమున యెన్న తగిన వీరుడు. అతనికి లోబడి బహుసైన్యముండటచే సేనాపతియని పిలిచెడివారు. ఉత్తరుని మరణానంతరము అతడు శల్యుడు, జయద్రధుడు మొదలైన వారితో ఘోరమైన యుద్ధము చేసెను. అతని వీరత్వము గాంచి కౌరవ సేనాధిపతియైన భీష్ముడు కూడా ఆశ్చర్యపడెను. భీష్మునితో అతని యుద్ధవర్ణన అతి భయానకమైనది. శ్వేతుని గదాఘాతమున భీష్మని రథము ముక్కముక్కలైనది. తుదకు బ్రహ్మాస్త్రము ప్రయోగించి భీష్ముడు శ్వేతుని వధించెను. యుద్ధపు మొదటి దినముననే ఈ వీరుడు వీరగతిని పొందెను.

## 35. బలరాముడు:

మహాభారతమున బలరాముని జన్మవృత్తాంతము విశదముగా వర్ణింపబడలేదు. బలరాముడు యదువంశీయుడైన వసుదేవుని కుమారుడు. తల్లి రోహిణి. (భగవానుని ఆదేశానుసారము దేవకి యేడవగర్భ సంతానమును దేవి యోగనిద్ర రోహిణి గర్భమందు ఉదయంచెను. – శీమద్భాగవతము 10/2 వ.అ.)

అతని రాముడు, సుకర్షణుడు, బలదేవుడు అని కూడా పిలచెడివారు. అతనిని అనంతనాగుని అవతారముగా గుర్తింతురు. అతని గాత్ర వర్ణము తెలుపు. స్వయముగా నారాయణుడు తన తలనుంచి పలితకేశమునురోహిణి గర్భమందు, కృష్ణకేశమును దేవికి గర్భమందు నుంచగా బలరాముడు, కృష్ణుడు ఆవిర్భవించిరని వర్ణించబడినది.–

శ్లో॥ స్వచాపి కేశా హరిరుద్ర వర్ణా
శుక్లమేకమ పరంచాపి కృష్ణుకు ! ఇత్యాదిఆది 197/32,33

విష్ణుపురాణమందు, భాగవతమందు కూడా ఈ విషయము వర్ణింపబడినది.

మహాభారతమున బలరాముని విషయము అతి అల్పముగా వర్ణించబడినది. అతడు భోగవిలాసములందు అధికముగా ఆశక్తికలవాడు. దైవతక పర్వతమున యాదవులు ఉత్సవము చేసుకొన సమయమున మధుపనమత్తుడై భార్యయైన రేవతితో బలరాముడు సంచరించుచుండగా యెందరో గంధర్వులు అతని సహచరులైరి.

అతని రూపము మనోహరము. కైలాస శిఖరమవలె పొడుగుగా, తెల్లగా, చక్కని దేహసౌష్టవముతో విరాజిల్లెడివాడు. అతని ఆయుధము నాగలి. రథధ్వజమున తాటిచెట్లుకుంపు ఉండెడిది. అతనిని హలాయుధుడని కూడా పిల్చెడివారు. అతడు నీలిరంగు వస్త్రములను ధరించెడివాడు.

బలదేవుడు ఆశవమును అధికముగా సేవించెడివాడు. అందవలన అతని కన్నులు యెల్లవేళాలా యెర్రగా నుండెడివి. సింహ విక్రమముతో అతడు చరించెడివాడు.–

శ్లో॥ సింహఖెలగత: శ్రీమాన్ మదరక్తాంతలోచన: । ఉ150/19

భీముడు, దుర్యోధనుడు ఇరువురు ఈతనిని గురువుగా వరించి, గదాయుద్ధమును నేర్చుకొనిరి.

బలరాముని చరిత్ర అద్భుతమైనది. సరళహృదయుడు, వీరుడు అయిన ఇతడు త్వరితముగా కోపముచెందెడివాడు. తమ్ముడైన కృష్ణుడు ఉచితమైన కొద్ది మాటలలో ఇతనిని శాంతింప జేసేడివాడు. కృష్ణుని ఉపదేశానుసారమే అర్జునుడు దైవతకమహోత్సవ సమయమున సుభద్రను అపహరింపగా బలరాముడు మిక్కిలి కోపించెను. అర్జునుని ఈ పని, మొండితనము, పెంకితనముగా భావించి, యాదవులుక అవమానము జరిగినదని, అర్జునునిపై ఆక్రమణ చేయుటకు సిద్ధపడగా, కృష్ణుడు, తగిన యుక్తి తర్కములతో అన్నను శాంతింపజేసేను.

అభిమన్యుని వివాహమహోత్సవమునకు పాండవుల ఆత్మీయులందరూ విరాటపురికి వచ్చిరి. బలరాముడు కూడా ఆ ఉత్సవమున పాల్గొనెను. వివాహానంతరము పాండవుల రాజ్యప్రాప్తికొరకు జరిగిన సభలో ముందుగా కృష్ణుడు జలదగంభీర స్వరమున కౌరవుల కపటాచరణ వర్ణించి, పాండవులకు జరిగిన అపకారము తెలిపి ధృతరాష్ట్రుని వద్దకు తగిన వ్యక్తైన దూతగా పంప ప్రస్తావన చేసేను.

అంతబలదేవుడు, కృష్ణుని యుక్తిపూర్వవచనములను వింటిని. మనము పంపిన దూత హస్తినానగరమున పెద్దలకు నమస్కరించి యుదిష్టిరుని కార్యసిద్ధికి ప్రయత్నించుట మంచిదే! జూదమాడుచూ ఒడలు తెలియక అతడు స్వదోషమున రాజ్యము పోగొట్లుకొనెను.

ఈ విషయమున దుర్యోధనుని, శకునిని నిందించుట ఉచితముకాదు. అందు పలు అనునయ, వినయ వచనములతో ధృతరాష్ట్రుని ప్రసన్నుని కావించి రాజ్యమును తిరిగి పొందవలెను అనిపలికెను.

అతని మాటలకు సాత్యకి కోపముతో కఠినమైన వాక్యములు పలికినను, బలరాముడు ధైర్యము వహించి, ఓర్మిని కోల్పోక మౌనమవహించెను.

బలరాముడు, కృష్ణుడు, మొదలైన వారందరూ ఉపప్లావ్యమునుండి ద్వారకానగరమునకు మరలిరి. దుర్యోధనుడు నారాయణి సైన్యము, అర్జునుడు అస్త్రవిహీనుడైన కృష్ణుని తమతమ పక్షముల పొంది, లాభము పొందితిమని ఆనందించిరి. ఇక గురువైన బలరాముని స్వపక్షమున పొందదలచి దుర్యోధనడు అతనిని చేరి, తనకు సహాయపడమని ప్రార్థింపగా, బలరాముడు రాజా!విరాటనగరమున నేను పల్కిన వచనములు నీవు కూడా వినియుందువు. కృష్ణుడు నా మాటలను లెక్కింపలేదు. నేను కృష్ణుని విపక్షునిగా నిముషమైనను ఉండలేను. అందువలన పాండవులకుగాని నీకుగాని సహాయకుడును కానని నిశ్చయించితిని.

శ్లో॥ నాహం సహాయ: పార్థానాం నా పి దుర్యోధనస్యవై
ఇతిమే నిశ్చితా బుద్ధిర్వాసు దేవమేక్ష్య హ అ 7/29

నీవు శ్రేష్టమైన రాజవంశమున జన్మించితివి. ధర్మపధము నవలంభించి యుద్ధము చేయుము. అని శిష్యుని పంపివైచెను.

కురక్షేత్ర మహాసంగ్రామము అసన్నమైనది. ఇరుపక్షములవారు సంపూర్ణముగా సిద్ధమైయున్నారు. అటువంటి సమయమమున ఒకనాడు అక్రూరుడు, సాంబుడు, గదుడు మొదలైన వృష్టికుల ప్రముఖులతో బలరాముడు యుధిష్టిరుని సమీపించెను. కుశలప్రశ్నానంతరము బలరాముడు ధర్మరాజుతో

"రాజా! రానున్న ఈ యుద్ధమున అసంఖ్యాకులైన వీరులు మరణింతురు. ఇది విధినిర్ణయమని భావించవలెను. నేను కృష్ణునితో యేకాంతమున పదే పదే మనకు పాండవులు కౌరవులు సమానమైన ఆత్మీయులని, (కృష్ణుడు, బలరాములు పాంపవులు, మేనత్తమేనమామలపిల్లలు, ముఖ్యముగా అర్జునుడు వారి బావ. దుర్యోధనుని కుమార్తె కృష్ణుని కోడలు కావున దుర్యోధనుడు వారి వియ్యంకుడు) కావున ఇరువురితో సమానముగా ప్రవర్తింపుమని చెప్పితిని. మీయందు పక్షపాతము వహించి యున్న కృష్ణుడు నామాటలను వినలేదు. ముఖ్యముగా అర్జునుడు అతని ప్రియమైన సఖుడు. కృష్ణుని సహాయము పొందిన

పాండవులు జయము నిశ్చయము. ఇదేనేను భావించు భవిష్యత్తు కృష్ణశూన్యమైన జగత్తు నేను చూడలేను కావున అతని కోరికకు విరుద్ధమైన కార్యము నేను చేయలేను.

భీముడు, దుర్యోధనుడు, ఇద్దరూ నా శిష్యులు వారిని నేను సమాన స్నేహముతో చూచుచుందును. యుద్ధమందు ఉపస్థితుడనై కురువంశ నాశనము చూడలేను అందువలన పుణ్యనదియైన సరస్వతీ నదితీరమున ఉన్న పుణ్యక్షేత్రములను దర్శించుటకు బయలుదేరుచున్నాను. సుహృద్వర్గముతో యుద్ధమునకు సంసిద్ధుడవై యున్నావు. తిరిగి వచ్చి మిమ్మ అటులనే అక్షత శరీరముతో చూతునని ఆశించుచున్నాను. అని బలరాముడు అందరివద్ద శలవు తీసుకొని తీర్థయాత్రలకు బయలుదేరెను.

కురుక్షేత్రయుద్ధపు ఆఖరిదినమున సరస్వతీనదీ తీర్థమున బలరాముడు దేవర్షియైన నారదుని కలసుకొనెను. యుద్ధవార్తలన్నియూ విని, కాబోవు భీమ, దుర్యోధనుల గదాయుధమువిని శిష్యుల గదాయుద్ధము చూచుటకు బయలుదేరెను. అతనిని చూడగానె దుర్యోధనుడు ఆనందముతో యధావిధిగా ఆదిరించెను. అందరి సత్కారములను పొందిన తరువాత బలరాముడు, ధర్మరాజుతో, పుణ్యక్షేత్రమైన శమంతకపంచకమున దేహత్యాగము చేసిన తప్పక స్వర్గప్రాప్తి కలుగునిని పలుకగా, అతని ఉపదేశానుసారము అందరూ శమంతకపంచకము (కురుక్షేత్రము ) చేరిరి.

భీముడు గదాయుద్ధ నియమమును ఉల్లంఘించి దుర్యోధనుని తొడలు బ్రద్దలుచేయగా, హలాయుధుడు–

శ్లో॥కుర్యన్నా ర్తస్వరం ఘోరం ధిక్ ధిక& భీమేత్యువాచహా శల్య 60/4

భీషణ ఆర్త స్వరముతో,భీముని దిక్కరింపసాగెను.

శ్లో॥ తస్య తత్త బృవాణస్య రోష: సమభవన్ మహాన్।
తతో లాంగల ముద్యక్యు భీమమచ్యద్రవద్ బలీ ॥ శల్య 60/7

గదా యుద్ధపునియమములను చెప్పుచూ, భీముని ఆచరణకు మిక్కిలి కోపించి, క్రుద్ధుడై అతడు నాగలి చేతిలో ధరించి భీముని దెస వడిగా చనెను.

కృష్ణుడు అనునయవాక్యములు పలుకుచూ అతనిని ఆపెను. కృష్ణుని వచనములకు అతడు శాంతించినను, సంతోషింప లేదు. భీముని ఈ కళంకము చిరకాలము ఉండుననియు, దుర్యోధనుడు తప్పక స్వర్గము చేరుననియు పలికి మహావీరుడైన రోహిణీ నందనుడు రథమునధిరోహించి ద్వారకానగరమునకు చనెను.

మరియెన్నడూ అతడు హస్తినా నగరమున కాలిడలేదు. మహాయుద్ధము అయిన 35 సంవత్సరముల తరువాత ముషలకమువలన యాదవ కులము నశించుట చూచి బలరాముడు నిర్జన ప్రదేశమున ఒక వృక్షమును అధిరోహించి, ధ్యాన నిమగ్నుడయ్యెను. వేయితలలు గల ఒక తెల్లని నాగుపాము అతని ముఖము నుండి వెడలి సాగరమున అదృశ్యమయ్యెను. ఆదిశేషుని బలరామావతారము పూర్తియైనది.

హిందువులు ఇతనిని దశావతారములో ఒకనిగా పూజింతురు.

## 36. సాత్యకి (యయుధానుడు):

యదువంశమున శినిరుని కుమారుడు సత్యకుడు, సత్యకుని కుమారుడు సాత్యకి. అతని మరియొక పేరు యయుధానుడు అతడు శ్రీకృష్ణుని అనుసరించి కొలచెడి వాడు. మహానీయుడు శస్త్రవిద్యా విశారదుడు. అంశావతరణ అధ్యాయమున అతడు మరుత్ గణమఅంశమున జన్మించినట్లు వర్ణించబడినది.

శ్లో॥ సాత్యకి: సత్యసంధశ్చ యోహసౌ వృష్టికులోద్భవ।
పక్షాత్ స యజ్ఞెమరుతాం దెవానా మరిమర్దన:॥ ఆది 67/79

అభిమన్యుని వివాహమహోత్సవమున మొదటిసారిగా సాత్యకి కన్పించును. వసుదేవుడు, బలరాముడు మొదలైన ప్రముఖవ్యక్తులతో అతడు కూడా ఉత్సవమున పాల్గొనెను.

శ్లో॥ యయుధానశ్చ సాత్యకి: ని 72/21

ఉత్సవము పూర్తియైన తరువాత యుధిష్టిరుని కర్తవ్యము నిర్ణయింప ఆలోచన సభ యేర్పడినది. ఆ సభలో పాంచాలరాజు సమీపమున ఉన్న ఆసనముపై సాత్యకి కూర్చొని యుండెను. బలరాముడు, దుర్యోధనుడు నిర్దోషియని తెలుపగా, అతని మాటలను ఖండించుచూ, సాత్యకి తీవ్రభాషణమున–

శ్లో నా భ్యసూయామి తె వాక్యం బ్రునతో లాంగలధ్యజ।
జేతూ శృణ్వంతి తె వాక్యం తాన సూయామి మాధవ॥ ఉ 3/4

ఓ! లాంగలధ్వజా! నీ వాక్యములను నేను అసహ్యాకరమైనవి అనుటలేదు. కాని నీమాటలకు అడ్డుచెప్పక ఊరకున్న వారిని చూచియే నా క్రోధము అధికముగానున్నది. అని పలికెను. తీక్షణ చరిత్రుడైన ఈ వీరపురుషుడు కూడా తనని తాను పొగుడుకొను సంఘటనలు కలవు.–

శ్లో॥ మాంచాపి విషహేత్ కృద్ధం కర్ణభీమం దురాసదమ్।

మహావీరుడైన భీముడు, నేను కోపగించిన మమ్ము యెవ్వరు సహింపగలరు? అని పొగడుకుంటాడు.

కృష్ణరాయభారమునకు హస్తినానగరమునకు చనునపుడు, వెంట సాత్యకిని గొంపోయెను.

శ్లో॥ తత: సాత్యకి మారోప్య ప్రయమ్ పురుషోత్తమ:। ఉ 83/22

దుర్యోధనుడు, కర్ణుడు శకుని మొదలైన వారితో కలసి కృష్ణుని బంధించు కుతంత్రము పన్నునపుడు –

శ్లో॥ తేషాం పాపదుభిప్రాయం పాపానాం దృష్ట చేతసామ్।
ఇంగితజ్ఞ కని క్షిప్ర మన్యభూత్యతే సాత్యకి : ॥ ఇత్యాది ఉ 130/9-16

ఇంగితజ్ఞుడైన సాత్యకి ఆ దుష్టచిత్తులు, పాపాత్ములు అయిన వారి దురభిప్రాయమును అర్థము చేసుకొనెను. సభాద్వారము కృతవర్మను ససైన్యము సిద్ధముగా ఉండమని హెచ్చరించి, దుర్యోధనాదుల పాపపు తలంపు కృష్ణుడు, ధృతరాష్ట్రుడు, విదురలకు తెలియజేసెను.

మహాయుద్ధమందు ధర్మరాజుయెన్నుకొన్న యేడుగురు సేనాపతులలో సాత్యకి ఒకడు. సాత్యకి మంచి యోధుడు. కౌరవ పక్షపుయెందరో వీరులు అతనిచే వధింపబడిరి. రథాతిరథుల గణన చేయుసమయమున భీష్ముడు, దుర్యోధనునితో–

శ్లో॥ సాత్యకి ర్మాధన: శూరో రథయాధప యూధస:।
యేషవృష్ఠి ప్రవీరాణా మమర్షీ జితసాధ్య స: ॥ ఉ 169 /4

యదువంశపు వీరుడైన సాత్యకి,ఒక మహారథి ఇతడు కోపస్వాభావము కలవాడు భయమన్నది తెలియనివాడు అని సాత్యకి విషయము తెలియజేసెను.

సాత్యకి రథాశ్వములు శుభ్రవర్ణములు జయద్రధుని వధించుదినమున సాత్యకి చూపిన పరాక్రమము విని ధృతరాష్ట్రుడు మిక్కిలిభయము చెందుతాడు. అతడు సంజయునితో, పాండవశ్రేష్టుడైన అర్జునుడు, మహారథియైన సాత్యకి మహావిక్రమముతో ఆచార్యద్రోణుని వ్యూహము ఛేదించి ప్రవేసించిన సమయముననే మనము గెలుపొందుదమన్న ఆశ నశించినది. అని నిరాశతో అంటాడు. ఆనాడు సాత్యకి, ద్రోణాచార్యుడు, దు:శ్శాసనులతో కావించిన భీషణ సంగ్రామమును వీక్షించి కౌరవులు ప్రమాదము శంకిస్తారు.

శస్త్రవిద్యలో సాత్యకి అర్జునుని శిష్యుడు సోమదత్తుని కుమారుడైన భూరిశ్రవతుడు, సాత్యకి మధ్య జరిగిన ద్వైరథ యుద్ధములో సాత్యకి ఓడి పట్టుబడగా, భూరిశ్రవుడు సాత్యకి కేశములను పిడికిలితో పట్టుకొని శిరచ్ఛేదము చేయ కత్తినెత్తెను. సాత్యకి దీనస్థితిని గమనించిన కృష్ణుడు అర్జునుని ప్రోత్సహింపగా అతడు వాడియైన బాణములతో భూరిశ్రవుని బాహువులను ఖండించెను.

ఈ దుష్కర్మకు యజ్ఞశీలుడైన భూరిశ్రవుడు తీవ్రమైన వాక్యములతో అర్జునుని దూషించి దేహము వదలుటకు యోగము అవలంబించెను. ఆ సమయమున కృష్ణుడు, అర్జునుడు అశ్వత్థామ,కృపాచార్యుడు మొదలైన ప్రముఖులు వారించున్ననూ, వారి మాటలను లెక్కింపక, ప్రతిహింసా పరాయణుడై సాత్యకి యోగావలంబుడై ఉన్న మహాపురుషుడు భూరిశ్రవుని శిరచ్ఛేదము కావించెను.

అతినృశంసముగా గురుదేవుడైన ద్రోణుని వధించినందులకు అర్జునుడు, ద్రష్టద్యుమ్నునితో తిరస్కార వచనములు పలుకగా అతడు కూడా కఠోరమైన మాటలతో అర్జునుని అవమానించెను. అర్జునుడు మౌనమవలంబించెను. యుధిష్టిరుడు, భీముడు, కృష్ణుడు, మొదలైన వారు సిగ్గుతో అధోవదనులై ఉండిరి. ఆ సమయమున అసహిష్టుడైన సాత్యకి, కఠోరమైన మాటలతో దుష్టద్యుమ్నునితో-

శ్లో॥ నేహస్తి పురుష: కశ్చిన్ య ఇమం పాపపూరుషమ్।
భాషమాణ మకల్యాణం శీఘ్రుం హన్నాన్న రాధమమ్॥ ఇత్యాది ద్రో 197/8-23

పాపాత్ముడు నరాధముడు, అధర్మపరాయణుడు అయిన వీనిని వధించు వారు యెవ్వరూ లేరా? ఓరీ మహాపాతాకీ! నీకు లజ్జయనునది లేదా? నీ నాలుక ఇంకనూ వేయి ముక్కలు యేలకాలేదు? నీవంటిపాపాత్ముడు తప్పఇంకెవ్వరు గురువునిట్లు కేశములు గ్రహించి, శిరచ్ఛేదము చేయగలరు? నీవంశమే పాపాత్ముల వంశము మాగురువునిట్లు దూషించుటకు నీ నోరెట్లు వచ్చుచున్నది? రమ్ము! గదతో నీతలను ఇపుడే వ్రయ్యలు చేయుదును అని పలికెను.

వెనుకాదని ద్రుష్టద్యుమ్నుడు, భూరిశ్రవుని వధను తెల్పి సాత్యకిని దూషించెను. వారిద్దరి వాగ్యుద్ధము తుదకు గదాయుద్ధమునకు పరిణతి చెందుచుండగా భీముడు వారిని ఆపెను. సహదేవుడు తియ్యటిమాటలతో వారిని శాంతింపజేసెను.

ఈ సంఘటన వలన సాత్యకి ఉగ్రప్రకృతియని, అసహిష్టుడని ప్రకటితమగు చున్నది.

మ్లేచ్ఛ గణాధిపతియైన శాఖ్యుడు సాత్యకిచే చంపబడెను. కృతవర్మ సాత్యకితో యుద్ధమచేసి పారిపోయినదృశ్యములుకూడాకలవు. కురక్షేత్రయుద్ధానంతరము జీవితలై ఉన్నవారిలో సాత్యకి ఒకడు.

ధర్మరాజు రాజ్యాభిషిక్తుడైన కొద్ది దినముల తరువాత శరశయ్యాగతుడైన భీష్ముడు దేహము వదిలెను. మరికొన్ని దినముల తరువాత కృష్ణుడు, సాత్యకితో ద్వారకానగరమునకు మరలెను. ధర్మరాజు ఆశ్వమేధయజ్ఞముచేయు సమయమున ఆశ్వానితుడై సాత్యకి హస్తినానగరమునకు వచ్చి యజ్ఞానంతరము ద్వారకకు మరలెను.

యుధిష్టిరుడు సింహాసనము అదిష్టించి 35 సంవత్సరముల గడచినవి. విశ్వామిత్రుడు, కణ్వుడు, నారదుల శాప వశమున యదువంశము నాశనముకానున్నది. యాదవులు ప్రభాసమీ తీర్థమున ఉత్సవము కావించి మధుపానమత్తులైరి. కురుక్షేత్రయుద్ధమున నిద్రించుచున్న వారిని చంపుటకు అశ్వత్థామకు సహాయపడితినని సాత్యకి కృతవర్మను ధూషించెను. కృతవర్మ కూడా భజములు తెగియున్న భూరిశ్రవుని వధించి నందులకు సాత్యకిని దుర్భాషలాడెను. పానమత్తుడైన వారి వాగాద్వము యుద్ధముగా పరిణమించగా సాత్యకి ఖడ్గాఘాతమున కృతవర్మ శిరస్సు తెగి నేలపడెను.

ఈ దృశ్యమును గాంచి కోధోన్మత్తులైన భోజ, అందక వంశీయులు త్రాగుచున్న యెంగిలి పాత్రలతో సాత్యకిని మోదసాగిరి. రుక్మిణి కుమారుడైన ప్రద్యుమ్నుడు సాత్యకికి సహాయపడుటకు పరుగున వచ్చెను. అతి సంఖ్యాకులైన వారందరిని వారిరువురు ఆపలేకపోయిరి. తుదకు సాత్యకి, ప్రద్యుమ్నుడు ఇరువురు పంచత్వము పొందిరి.

## 37. కృతవర్మ :

యదు వంశీయుడైన హార్దికుని కుమారుడు కృతవర్మ. ఆతడు కూడా మరుత్‌గణముల అంశమననె జన్మించెను. అతడు కూడా సాత్యకి తో సమానుడు కాకాపోయినను మంచి యోధుడు. శాస్త్రవిద్యలో అతని గురువు యెవ్వరో తెలియదు. బహుశా ద్రోణుడు అతని గురవై ఉండును. ఏమన యెందరో యదువంశీయులు ద్రోణుని కడ విద్యనేర్చుకొనిరి.

అభిమన్యుని వివాహమునకు కృష్ణాదులతో కృతవర్మకూడా వచ్చెను.

శ్లో॥ తత్ర గచ్ఛత్ వాసుదేనో వనమాలీ హలాయుధ:।
కృత వర్మాచ హా ర్ధిక్యో యయుధా నశ్చసాత్యకి:। వి 72/21

మహాయుద్ధము తప్పదని తలంచి యుధిష్టిరుడు కృష్ణాదుల సహాయము వేడుటకు

అర్జునుని ద్వారకానగరమునకు పంపెను. దుర్యోధనుడు కూడా అదే ఉద్దేశ్యముతో స్వయముగా ద్వారకకు ముందుగానే వచ్చెను అర్జునుడు కృతవర్మను కలియలేదు. నారాయణి సైన్యమును పొందిన దుర్యోదనుడు కృతవర్మను చేరి సహాయమపేక్షింప అతడు అక్షౌహిణీ సైన్యమును ఇచ్చుటయేకాక స్వయముగా కౌరవుల పక్షమున యుద్ధము చేయుదునని మాట ఇచ్చెను. అర్జునుని మీద కినుకపూని కృతవర్మ పాండవులకు సహాయపడనట్లు అనిపిస్తుంది. అసాధారణ పురుషుడు కాకపోయిన అతడు అక్షౌహిణీ సైన్యమునకు అధిపతి కాజాలడు.

శ్లో॥ సోహ భ్యాయాత్ కృతవర్మాణం ధృతరాష్ట్ర సుతోన్నృప:।
కృత వర్మా దదౌతస్య సేనా మక్షౌహిణీం తదా॥ ఉ 7/32

కురుపాండవుల సంధికి కృష్ణుడు హస్తినానగరమునకు వెడలుసమయమున అతనితో సాత్యకి, కృతవర్మ కూడా వెడలిరి. కృష్ణుని కౌరవులు బంధించప్రయత్నము చేయుచున్నట్లు గ్రహించిన సాత్యకి-

శ్లో॥ అబ్రవీత్ కృతవర్మాణం క్షిప్రయోజయవాహినీం।
వ్యూఢా నీ కం సభాద్వార మూపతష్టస్య వాహినీమ్॥ ఉ 130/11

కృతవర్మతో సేనలను సిద్ధపరచి సభాద్వారము వద్దకు తెమ్మని పలికెను.

రథాధిరధుల నిర్ణయకాలమున భీష్ముడు దుర్యోధనునితో, శ్రేష్టశస్త్రవిదులైన కృతవర్మ అతిరధుడని తెలిసికొనుము. రణక్షేత్రము నీకు అతడు అధికముగా సహాయపడును. దానవకులము నాశనము చేయు ఇంద్రునివలె, దృఢాయుధుడైన ఈ వీరపురుషుడు నీ శత్రుసైన్యమును నాశనము చేయును అని కృతవర్మ విషయము తెలియజేసెను

భీష్ముని మాటల వలన కృతవర్మ శ్రేష్టయోధుడని తెలియును. అందువలననే దుర్యోధనుడు అతనిని అక్షౌహిణీసైన్యమునకు అధిపతిని చేసి గౌరవించెను.

ద్రోణపర్వమున భీమ, సాత్యకి, పాంచాలురతో కృతవర్మ కావించిన యుద్ధము అతని వీరత్వమునకు ప్రమాణము.

పేరుపొందిన వీరులనెవ్వరినీ ఆతడు వధింపలేదు కురుక్షేత్రయుద్ధము పూర్తియగుసరికి, కృతవర్మ, అశ్వత్థామ, కృపాచార్యుడు మాత్రమే కౌరవుల పక్షమున మిగిలిరి.

పితృహత్యకు ప్రతీకారముగా అన్యాయముగా నిద్రించుచున్నవారిని చంపుటకు

అశ్వత్థామ బయలుదేరగా కృతవర్మ, కృపాచార్యుడు ఆతనిని అనుసరించిరి. వారు శిబిరద్వారదేశమున నిలచి ప్రాణభయమున పారిపోవుచున్నవారిని నిర్దయగా హత్యకావించిరి.

శ్లో॥ తాంశ్చ నిష్పత తంత్రస్తాంచి విరాజ్జీవితై షి:।
కృతవర్మాకృపశ్చైవ ద్వారదేశే నిజ ఘ్నతు: సౌ 8/102

మరల అశ్వత్థామకు ఆనందము కలుగునట్లు శిబిరము మూడువైపుల నిప్పు అంటించగా ఆ వెలుతురులో అవిరామముగా అశ్వత్థామ తన హత్యాకాండ కొనసాగించెను.

అశ్వత్థామ, కృతవర్మ, కృపాచార్యుడు అవసానదశలో ఉన్న దుర్యోధనుని చేరి ఈ సంతోషకరమైన వార్త తెలియజేయగా, అతని ముఖము అజ్జలముకాగా ఆనందముతో చివరి ఊపిరి విడచెను.

అనంతరము కృతవర్మ స్వగృహమునకు మరలెను. మరల ధర్మరాజు చేయు అశ్వమేధయాగమునకు ఆహ్వానితుడై యజ్ఞానంతరము ద్వారకకు మరలెను.

యుధిష్టిరుడు సింహాసము అదిష్టించి 35 సంవత్సరములు గడచిన పిమ్మట, బ్రాహ్మణ శాపమున యదువంశధ్వంశము అసన్నమయ్యెను. సాత్యకి కృతవర్మల వాగ్వాదము తీవ్రతరము కాగా సాత్యకి కరవాలముతో కృతవర్మ శిరస్సు ఖండించెను. ఇట్లు ఈ వీరుని చరిత్ర ముగిసెను.

## 38. గంగాదేవి:

కురువంశపురాజు ప్రతీపుడు చాలాకాలము గంగాద్వారమున (హరిద్వారమున) తపస్సు చేయుచూ నుండెను. ఒకనాడు గంగాదేవి స్త్రీ రూపమున నీటి నుండి బయలు వెడలి మహారాజు ప్రతీపుని కుడితొడపై కూర్చొనెను. అంత ఆ మహరాజు, కళ్యాణీ నేను నీకేమి ప్రియము చేకూర్చ గలను? అని పలుకగా ఆమె తన కోరికను తెలియజేసెను. అంత ప్రతీపుడు వివాహితడనని, పరస్త్రీని కోరనని, ఆమె ప్రలోభనములకు లొంగక తుదకు కుమారీ! నీవు నా కుడితొడపై కూర్చొనితివి. సంతానము, కోడలు మాత్రమే ఈ స్థానమును ఆక్రమించగలుగుదురు. యెడమ తొడ భార్య అధికారయుక్తమై యుండును. కావున భవిష్యత్తులో నిన్ను పుత్రవధువుగా గ్రహింతును అనెను.

ప్రతీపుని మాటలను గంగాదేవి అంగీకరించి, ఏకషరతు పై అతని కుమారుని వివాహామాడుదునని పలికి అంతర్హితురాలయ్యెను.

ఆ సమయమునకు మహారాజు ప్రతీపుడు పుత్రహీనుడు. అతడు పట్టమహిషితో

బహుకాలము తపస్సు ఆచరించి ముసలికాలమున ఒక పుత్రుని పొందెను. నష్టముకానున్న వంశమును రక్షించుచూ జన్మించెను. కావున ఆ కుమారునకు శాంతనుడు అని పెరిడిరి.

కాలక్రమమున శాంతనుడు యుక్తవయస్కుడుకాగా ప్రతీపుడు గంగాదేవితో జరిగిన ఘటన తెలిపి, వత్సా! దివ్యవారి యెవరైనను పుత్రార్థియై నిన్నుకోరిన ఆమె పరిచయమడిగి నీవు గ్రహింపుము. ఆమె చేయు పనులను ప్రశ్నింపకుము. ఇది నా ఆదేశముగా తలంచుము అని పలికెను.

శంతునుని రాజ్యాభిషిక్తుని గావించి, ప్రతీపుడు వానప్రస్థము అవలంభించి వనములకు చనెను. శంతనుడు ఒకనాడు వేటకు బయలుదేరి గంగానదీ తీరమున ఒక పరమసుందరినిగాంచెను. ఆమెయూ అతనిని వీక్షించెను. పరస్పరము ఆకర్షింపబడిన వారిరువురూ అనిమిషనేత్రులై ఒకరినొకరు చూడసాగిరి. తేరుకొనిన శంతనుడే ముందుగా ఆమెతో ఆమెను తన పత్నిగా గ్రహింతునని కోరగా, వసువుల మాటలు జ్ఞాపకము రాగా శరీరణియైన గంగస్మిత వదనముతో, శాంతనుతో ఇట్లు అనెను.

శ్లో॥ భవిష్యామి మహీపాల మహిషీ తె వశానుగా।
యక్తు కుర్యామహం రాజన్ గుభం వా యది వా శుభమ్ ।
నతద్వార యిత వ్యాస్మి నవ్యక్ష తథాప్రియమ్॥ 98/2-24

“ మహారాజ నేను చేయు కార్యములు మీకు ఇష్టమువైనను అయిష్టమవైనను అడ్డు చెప్పరాదు. నాతో అప్రియవాక్యములు పలుకరాదు. అట్లుగావించిన నేను వెంటనే వదలిపోవుదును. నీవు మా మాటలను అంగీకరించిన నీ మహిషినగుటకు నాకు అభ్యంతరము లేదు.

శాంతనుడు ఆనందముగా ఆమె షరతులను అంగీకరించెను. ఆమెను గాంధర్వ విధిని వివాహమాడెను. అపురూప సుందరియైన గంగ అన్ని విధముల శాంతనునకు ఆనందము చేకూర్చుచుండెను. ఆమె పుత్రవతికాగానె, నేను నీయెడ ప్రసన్నురాలునైతిని. అని, యేడుగురు కుమారులను నదీజలమున విసర్జించెను. యెనమిదవ కుమారుని కూడా అటులనే పారవేయసిద్ధపడుచున్న గంగదేవిని చూచి దు:ఖార్తుడై యున్న శాంతనుడు ఓర్చుకొనలేక పోయెను. భార్యవియోగమునకు వెరచి ఇంతకాలము ఆగిన ధైర్యమనెడి ఆనకట్టతెగిపోయినది. అతడు పత్నితో నీవెవరు? యెందులకు కిట్లు కుమారులను హత్యకావించుచున్నావు.? ఈ కుమారుని చంపనివ్వను. పుత్రవతివైన నీవు యెంతోపాపము కూడ బెట్టితివి. అని ఆమెను ఆపగా గంగ, ఓ పుత్రకామీ! ఈ నీ కుమారుని

హత్యకావింపను మన మనుకున్న మాట ప్రకారము ఇక నాకు శలవు ఇమ్ము"

శ్లో॥ అహం గంగా జుహ్నుసతా మహర్షి గణసేవితా।
దేవకార్యార్థ సిద్ధార్థ ముషితా హం త్వయా సహ ॥ ఇత్యాది ఆది 98/18-24

నేను మహర్షులచే సేవలనందుగొనెడి జాహ్నవీ సుతను, గంగను. దేవకార్యార్థము నీతో నివసింప వచ్చితిని. వశిష్ట మహర్షి శాపమున అష్టవసువులు మనుష్య జన్మమెత్తిరి వారు నిన్ను తండ్రిగాను, నన్ను తల్లిగాను ఉండ ప్రార్థించిరి. వారు కోరినప్రకారమే జన్మించగానే గంగా జలము వదలి శాపముక్తులను గావించితిని. మహావ్రతుడైన ఈ అష్టముడు మాత్రము దీర్ఘజీవిగా నుండును. వశిష్ఠుని హోమధేనువును అపసరించుటలో 'దు' అనెడి అష్టముడి అపరాధమే అధిక మైనది. ఈ కుమారుడు ఆ వసువు ఈతడు తన కర్మఫలము అనుభవించుటకు చాలాకాలము జీవించును. ఈతడు గంగాదేవి దానముగా గ్రహింపుము. అని పలికెను.

అనంతరరము గంగాదేవి, వశిష్ఠుడు వసువులను శపించిన వృత్తాంతమును పూర్తిగా శంతనునకు తెలియజేసి, కుమారునితో అంతర్హితురాలయ్యెను. శోకార్త చిత్తముతో శంతునుడు నగరము ప్రవేశించెను.

కొంతకాలము తరువాత శాంతనుడు కోరగా గంగదేవి యెనమిదవ కుమారుడైన దేవవ్రతునితో రాజును సమీపించి మహారాజా! నీ ఈ కుమారుడు అన్ని శాస్త్రములను, శస్త్రములను అభ్యసించెను. ఈతని నీవు గ్రహింపుము. ఈ వీరకుమారుడు, వశిష్ఠుని వద్ద వేదాది శాస్త్రములను పరశురాముని వద్ద శస్త్రవిద్యలను నేర్చుకొనెను.

శ్లో॥మహేష్వా మిమం రాజన్ రాజ ధర్మార్థ కోవిదమ్।
మయాదత్తం నిజం పుత్రం వీరం వీర గృహంశయ॥ ఇత్యాది ఆది 100/39-40

ఓ రాజా! మహాధనుర్ధరుడు, రాజధర్మార్థ విదుడు అయిన ఈ కుమారుని నీహస్తముల విడుచుచున్నాను. వీరశ్రేష్టా! ఈ యొక్క వీరుడైన కుమారుని గృహమునకు తీసుకొని పొమ్ము అని శంతనునకు అప్పగించెను.

జనని పర్యవేక్షణలో మహామతివంతుడు, వీరుడు అయిన దేవవ్రతుడు అసాధారణమైన జ్ఞానము నార్జించెను.

అనంతరము, భీష్ముని దేహత్యాగము వరకు అతడు తల్లిని చూడలేదు. భీష్ముని పరలోకగమనానంతరము, దృతరాష్ట్రాది పురవాసులు అతనికి తర్పణములిచ్చుటకు గంగలోనికి దిగిరి. ఆ సమయమున దు:ఖమును ఆపుకొనలేక భీష్మజనిని, నదినుండి

లేచి, విలపించుచూ, పితృభక్తుడు, జ్ఞానమతుడు, జితేంద్రియుడు అయిన నా కుమారుడు శిఖండిచే చంపబడెనా? గురువైన పరశురాముడే ఓడితినని అతని వద్ద అంగీకరించెనే! ఆ మహావీరుడు శిఖండిచే నిహతుడయ్యెనా? ఈ దారుణమైన ధు:ఖమును నేనెట్లు ఓర్చుకొందును? అని ప్రశ్నింపగా, కృష్ణుడు జన్నించిన వసుధఅనియు, స్వేచ్ఛామృతుడైన మహా పురుషుడు సామాన్య మానవులచే చంపబడడనియూ, క్షాత్రధర్మ నిర్ణీతుడైన దేవవ్రతుడు అర్జునుని బాణములతో శరశయ్య గ్రహించెననియు శిఖండి బాణములకు కాదనియు, స్వేచ్ఛగా అతడు వసువులలో కలిసెననియు పలికిరి. ఇట్లు ఓదార్చబడిన గంగాదేవి, ప్రకృతిస్థమై అంతర్ధానమయ్యేను.

## 39. సత్యవతి:

(మత్స్య గంధి. కాళి, గంధకాళి గంధవతి, యోజనగంధి)

ఛేది దేశాధిపతి ఉపరిచరవసువు భార్య 'గిరిక' మధుమాసమున వేటకు వెడలిన రాజు భార్య తలంపుకు రాగా చలించెను. అతని శుక్రము తీసుకొని పోవు పావురము నోటినుండి జారి యమునా జలమున పడిపోయెను. బ్రహ్మశాపమున మత్స్యరూపమున ఉన్న అప్సరకన్య అద్రిక పానముగావించి గర్భవతియ్యెను.

పదవనెలలో ఆ మత్స్యరూపిణి జాలరుల వలలో పడెను. చేపకడుపు చీల్చిన జాలరులు ఇద్దరు మనుష్య శిశువులను గాంచిరి. ఒకడు బాలుడు, మరియొకతె బాలిక. వారు ఈ వింతను చూప రాజైన ఉపరిచరవసువును చేరిరి. ఆ అధ్భుత విషయమును విని రాజు బాలకుని తనవద్దనే యుంచుకొని మత్స్యుడు అని పెరిడి పెంచుకొనెను. కుమార్తెను బెస్తరాజునకు ఇవ్వగా ఆమె సత్యవతి యను పేర పెరిగెను. ఆమె శరీరము నుండి చేపలవాసన వచ్చుచుంటుటచే మత్స్య గంధి యను నామాంతరమేర్మడెను.

శిశువుల తల్లి శారముక్తిని పిమ్మట దాశరాజు కుమార్తెనుకాగలను. యమునా నదిని పడవకై దాటించుమని నియమించెను. ఒకనాడు అచ్చటకు వచ్చిన పరాశరమహర్షి ఆమెను చూచి మోహితుడయ్యెను. అతడు వెంటనే ఆమెను పొంద తన కోరిక తెలుపగా సత్యవతి యెందరో ఋషులు అచ్చట ఉండిరనిన, మహర్షి యోగబలమున ఆ స్థలము తిమిరాచ్ఛన్నము గావించెను. సత్యవతి సిగ్గుతో తన కన్యాత్వము, తండ్రి అనుజ్ఞ మొదలైన విషయములతో ఆతనిని ఆపలేక పోయెను. కాని తన శరీరమునుండి దివ్యసౌరభము వెడలునట్లు, కన్యాత్వము భంగము కాకుండునట్లు వరములను పొంది మహర్షికి ఆనందము చేకూర్చెను. ఆసమయము నుండి ఆమె పేరు గంధవతి అయ్యెను. యోజనగంధి అయ్యెను. సత్యవతి గర్భవతియై యమునా ద్వీపమున ఒక కుమారుని ప్రసవించెను. అతడె

కృష్ణద్వైపాయనుడు.

జన్నించిన పిమ్మట కుమారుడు తల్లితో స్మరించినంత మాత్రమున వత్తునని తెలిపి, తల్లి అనుజ్ఞ గైకొని తపస్సు చేసికొనుటకు వెడలిపోయెను.

ఒకనాడు హస్తినానగరపురాజు శంతనుడు దివ్యసౌరభము ఆఘ్రాణించి, వెదకుచూ ఒక సౌందర్య వతియైన స్త్రీని గాంచెను. ఆమెను పరిచయమడిగి, దాశరాజుకుమార్తె సత్యవతిగా యెరింగి, బెస్తరాజును సమీపించి, ఆమెను వివాహామాడ తనకోరిక తెలియజేసేను. బెస్తరాజు కుమార్తె, సత్యవతిగా యెరింగి, బెస్తరాజు శాంతనుని పరిచయమడిగిన తరువాత, తనకుమార్తెకు జన్మించిన బాలకుడే సింహాసనము అధిలోహింప జేయుదునని మాట ఇచ్చిన తనకు అభ్యంతరము లేదని అనెను. శాంతనుడు కుమారుడైన దేవవ్రతుని వంచించి, సత్యవతిని భార్యగా పొంద అంగీకరింపలేదు రాజధానికి తిరిగి వచ్చి, శంతనుడు, సత్యవతీ ధ్యాన నిమగ్నుడై రాజకార్యమలను ఉ పేక్షవహించెను. ఉపయుక్తుడైన అతని కుమారుడు దేవవ్రతుడు అమాత్యులవలన సంగతి తెలుసుకొని, దాసరాజును సమీపించి, సింహాసనాధికారము వదలుదనని జీవితమంతయు బ్రహ్మచర్య మవలంభింతునని ప్రతిజ్ఞచేసి, దాసరాజుకోరిక తీర్చి సత్యవతిని తల్లిగా గ్రహించి, హస్తినా నగరమునకు కొని వచ్చెను.

సత్యవతి హస్తినానగరమునకు రాజమహిషి అయ్యెను. యధాకాలమున ఇద్దరు కుమారులను పొందెను. పెద్దకుమారుడు చిత్రాంగదుడు, చిన్నకుమారుడ విచిత్రవీర్యుడు, విచిత్రవీర్యుని చిన్న తనముననే శాంతనుడు పరలోకగతుడయ్యెను.

సత్యవతి ఆదేశానుసారము భీష్ముడు, చిత్రాంగదుని సింహాసనాధీశుని కావించి రాజ్యము చేయదొడగెను. బలదర్పితుడైన చిత్రాంగదుడు కురక్షేత్రమున చిత్రాంగదడను గంధర్వునితో యుద్ధము గావించి నిహతుడయ్యెను.

పిన్నవాడైన విచిత్రవీర్యుని రాజుని కావించి భీష్ముడు మరల రాజ్యము చేయసాగెను. కాశీరాజు కుమార్తెలు అంబిక, అంబాలికలతో ఆతని వివాహము కావించెను. అసంయుతడైన విచిత్రవీర్యుడు వివాహమైన యేడుసంవత్సరముల తరువాత శక్తిరోగమున దివంగతుడయ్యెను.

రాజువంశము నశింపకుండా పుత్రవధువల గర్భమున క్షేత్రపుత్రలకై ప్రయత్నింపుమని సత్యవతి భీష్ముని కోరెను. ప్రతిజ్ఞా భంగమునకు వెరచి, భీష్ముడు ఒప్పుకొనలేదు.

బ్రాహ్మణుని నియోగింపుమని భీష్ముడు పలుకగా సత్యవతి సిగ్గుపడుచూ, తన యొక్క పుత్రుని విషయ భీష్మునకు తెల్పెను. భీష్ముడు అంగీకరించిన పిమ్మట సత్యవతి కుమారుని స్మరింప ద్వైపాయనుడు తల్లికి ప్రత్యక్ష మాయెను.

సత్యవతి విషయము కోడండ్రకు తెలియజేసేను. వ్యాసుని వలన ధృతరాష్ట్రుడు, పాండురాజు, విదురుడు జన్మించిరి.

చాలకాలము గడచిన పిమ్మట సత్యవతి మనముడైన పాండురాజు అకాల మృత్యువు పొందెను.''రాజా! నిప్పును దాచినను బయటపడకమానదు. అని ప్రత్యుత్తరమిచ్చెను.

పై సంఘటన కృష్ణుని ఆత్మీయుల యెడ, ప్రీతి, సమాజిక కర్తవ్యత పాలనమరియొక్క నిదర్శనము. ద్రౌపది వివాహమున కృష్ణబలరాములు ఇద్దరూ పాల్గొని బహుధనరత్న, వస్తు, వాహనములను కానుకులగా ఇచ్చిరి. అనంతరము విదురుడు పాండవులను హస్తినగరమునకు తీసుకొని వెడలుటకు రాగా, కృష్ణుడు కూడా పాండవులతో హస్తినానగరమునుకు చనెను.

## 40. కృష్ణుడు:

మహాభారతమున కృష్ణుని చరిత్ర బృహత్తరమైనది జటిలమైనది. మహాభారత కారుకుడైన మహర్షి కృష్ణుని పరిపూర్ణుడైన ఆజన్మమానవునిగా చిత్రించుటయే కాకుండ ఆతని ఈశ్వరత్వాన్ని కూడ కీర్తించేడు. అందువలననే ఈ చరిత్ర వైచిత్రమైనదిగా గాను, జటాతరముగాను యేర్పడినది. మహాభారతము వేరువేరు రచియితలతో కూర్చబడినదియని అందువలననే భాషావైచిత్రముల, పురక్తులు స్తరబేధములు యేర్పడినవి అని కొందరు భావించుచున్నారు. నేను అట్టి ఆలోచనలు చేయజాలను. ముఖ్యముగా పూనా నుంచి వెలువడిన మహాభారతమును పరిశీలించిన, సమగ్రభారతదేశములో భారతము యొక్క పాఠ్యాంతరములు అధికముగా లేవని ఋజువగుచున్నది.

యదువంశస్థుడైన వసుదేవుడు కృష్ణుని తండ్రి దేవకీదేవితల్లి అతని జనన విషయము, బాల్యక్రీడలు మొదలైనవి మహాభారతములో వివరించబడలేదు. కేశవ అవతారము మాత్రమే ఉల్లేఖించబడినది. స్వయముగా నారాయణుడు ఒక కృష్ణకేశమును దేవకీ గర్భమున స్థాపింపగా కృష్ణుడు ఆవిర్భవించెను. విష్ణుపురాణములో భాగవతములోను ఈవర్ణనకలదు. శ్రీజీవగోస్వామి శ్రీకృష్ణఅవతార సంధర్భమున కేశావతారత్వమున ఖండించిరి. అతడు కృష్ణుని పూర్ణబ్రహ్మగా యెన్నుచున్నారు.

మహర్షి వ్యాసదేవుడు గ్రంధారంభమున అనుక్రమణికలోనే

శ్లో॥ భగవాన్ వాసదేవశ్చ కీర్తితేత్ర సనాతన: ।                                    ఆది 1/286

నిత్యుడు భగవానుడు అయినవాడు వాసుదేవుడు ఈ గ్రంథమున కీర్తింపబడును అని తెలియచేసేను.

ఈ స్థలమున గ్రంథకారుడు అంకురితమైన భాషలో కృష్ణుని భగవత్యము ప్రకటించినాడు-

శ్లో॥ అనుగ్రహార్థం లోకానాం విష్ణులోక నమస్కృతమ్।
వాసుదేవాత్తు దేవకార్యం ప్రాదుర్భూతో మహాయశా:॥
పురుష: సవిభూ: కర్తా సర్వ భూత పితామహా:॥                                    ఆది 63/ 99-103

మహాభారతమున, కృష్ణుడు పరబ్రహ్మయొక్క అవతారమని సృష్టముగా తెలియజేయబడినది. ఇక అవునా? కాదా? అన్న తర్కమునకు అవకాశము లేదు.

మహాభారతమున మొట్టమొదట ద్రౌపదీ స్వయంవరమున కృష్ణుడు కనిపిస్తాడు. బలరాముడు, కృష్ణుడు ఈ ఉత్సవమును చూచుటకు మాత్రమే వచ్చిరి. వరమాలను పొందుట, వారి ఉద్దేశ్యము కాదు. పినతల్లి కుమారుడైన అర్జునుని సమవయస్కుడైన కృష్ణుడు ఆనాటికి యువకుడే నివురుగప్పిన నిప్పువలె బ్రహ్మణుల గుంపులో మారువేషములతో నున్న  పాండవులను చూడగానే కృష్ణుడు వారిని గుర్తించెను. మరియెవ్వరూ పోల్చుకొనలేదు. ఇది కృష్ణుని తీక్షశక్తికి ఒక తార్కాణము.

అర్జునుడు లక్ష్యమును ఛేధించి ద్రౌపదిని పొందెను. కృష్ణుడు పాండవుల రహస్య నివాసస్థానము కనుగొని, బలరామునితో, కుంతి కారుని ఇంట తల్లితోనున్న పాండవులను కలుసుకొనెను. తమ రహస్యా వాసమును గుర్తించగలిగి నందులకు ఆశ్చర్యపడి  ధర్మరాజు ప్రశ్నించగా, అతడు-

శ్లో॥ గూఢోప్యగ్ని జ్ఞాయత యేవరాజన్ ।                                    ఆది 191/23

"రాజా! నిప్పును దాచినను బయటపడకమానదు." అని ప్రత్యుత్తరమిచ్చెను.

పై సంఘటన కృష్ణుని ఆత్మీయుల యెడ ప్రీతి, సమాజిక కర్తవ్యపాలనము యొక్క నిదర్శనము. ద్రౌపది వివాహమున కృష్ణబలరాములు ఇద్దరూ పాల్గొని బహుధనరత్న, వస్తువాహనములను కానుకలగా ఇచ్చిరి. అనంతరము విదురుడు పాండవులును హస్తినానగరమునకు తీసుకొని వెడలిరాగా, కృష్ణుడు కూడా పాండవులతో హస్తినానగరమునకు చనెను.

పై సంఘటన కృష్ణుని ఆత్మీయుల యెడ, ప్రీతి, సమాజిక కర్తవ్యతాపాలన యొక్క నిదర్శనము. ద్రౌపది వివాహమున కృష్ణబలరాములు ఇద్దరూ పాల్గొని బహుధనరత్న, వస్తు, వాహనములను కానుకులగా ఇచ్చిరి. అనంతరము విదురుడు పాండవులను హస్తినగరమునకు తీసుకొని వెడలుటకు రాగా, కృష్ణుడు కూడా పాండవులతో

హస్తినానగరమునుకు చనెను.

కృష్ణార్జునుల స్నేహము లెక్కింపదగినది. అర్జునుడు సుభద్రను తీసుకొనిపోవు సమయమున కృష్ణుడెంతగానో సహాయపడెను. బలరాముడు అర్జునునకు తగిన శిక్ష విధింతు మనగా, కృష్ణుడు తగిన మాటలతో వారిని ఆపెను. అన్ని విషయమలందును అతని తీక్షమైన బుద్ధి ప్రకటితమగుచుండును. ఇంద్రప్రస్థమున యుధిష్ఠిరుడు సింహాసనారూఢుడు అయిన పిమ్మట, ఒకనాడు కృష్ణార్జునులు, అంత:పుర కాంతులతో క్రీడార్థము యమునా నదీ తీరమునకు చనిరి. ఆ సమయమున అగ్నిదేవుడు బ్రాహ్మణవేషమున వారిని సమీపించి ఖాండవదహనమునకు సహాయము వేడెను. ఖాండవ దహనమున సహాయపడుటకు అగ్ని 'వజ్రనాభము' (సుదర్శనము ) అను చక్రము, వరుణుడు 'కౌమోదకి' అను గదను కృష్ణునకు బహుకరించిరి.

రాజసూయ యజ్ఞముచేయ సంకల్పించి, ధర్మరాజు సలహా అడుగుటకు కృష్ణుని ఇంద్రప్రస్థమునకు ఆహ్వానించెను. కృష్ణుని వంటి వివేకసంపన్నుడు మరియొకడు లేడని ధర్మరాజునకు తెలుసు. ఇంద్రప్రస్థమునకు వచ్చిన కృష్ణునితో ధర్మరాజు విషయము తెలియజేయగా అతడు, మగధాదిపతి యైన జరాసంధుని శౌర్యవీర్య ములను, దుర్మార్గమును వర్ణించి," రాజా! జరాసంధుని అత్యాచారముల నుంచి తప్పించుకొనుటకే మేము మధురానగరమును వదలి ద్వారకా నగరమున నివాస మేర్పరచుకొంటిమి. నరబలి చేయుటకు అతడు యెందరో రాజులను ఓడించి, కారాగారమున ఉంచెను. దురాచారుడైన జరాసంధుడు జీవించియుండగా నీరాజసూయయాగము నిర్విఘ్నముగా జరుగునని నేను భావింపను. జరాసంధుని వధించి బంధితులై ఉన్న రాజులను విడిపించిన వారు నీ యందు కృతజ్ఞులై ఉందురు. యజ్ఞము కూడా విఘ్నరహితముగా సుసంపన్నమగును." అని తెలిపెను.

కృష్ణుని ఈ ఉపదేశము సమయోచితమైనది. జగత్కళ్యాణమునకు ఉద్దేశింపబడినది. యుధిష్ఠిరునకే కాక జగత్తునకు మేలు చేకూర్చు ఉపదేశమిది.

జరాసంధుని కారాగారము నుండి విడుదల పొందిన రాజులు కృతజ్ఞత చూపటయేకాక, యజ్ఞకార్యముల సహాయపడుదురన్నది, అతని అభిమతము.

ధర్మరాజు అతని వచనానుసారము భీముని, అర్జునుని, కృష్ణుని మగధదేశమునకు పంపెను. వారు బ్రాహ్మణులవలె మారువేషములతో రాగా, జరాసంధుడు అనుమానించి,ప్రశ్నింపగా, కృష్ణుడు తమ యదార్థపరిచయము తెలియజేసి, దుర్మార్గులను శిక్షించుటకు వచ్చితిమని కూడా తెల్పెను. హితవచనముతో బందీలైఉన్న రాజులను వదలుమని, లేనిచో తమతో యుద్ధము చేయమని స్పష్టముగా తెలియజేసేను.-

శ్లో॥ త్వమహ్యయా మహే రాజన్ స్థిరో యుధ్యస్య మా గధ।
ముంచనా నృపతీన్ సర్వాన్ గచ్ఛనా త్యం యమక్షయం॥ సభా 42/26

అహంకారముతో జరాసంధుడు, కృష్ణుని హితవచనములు లెక్కింపక యుద్ధమునకు సిద్ధపడెను. మా ముగ్గురిలో యెవ్వరినో ఒకరిని యెంచుకొనమని కృష్ణుడు, తెలియజేయగా, జరాసంధుడు, భీముని మల్లయుద్ధమునకు ఆహ్వానించి నిహతుడయ్యెను.

రాజులను, నిశ్చితమృత్యువు నుంచి రక్షించి, జరాసంధుని కుమారుడైన సహదేవుని రాజ్యాభిషిక్తుని కావించి, కృష్ణుడు, భీమార్జునులతో ఇంద్రప్రస్థమునకు మరలెను. ముక్తిపొందిన నృపతులు కూడా ఇంత్రపస్థమునకు వారితో వచ్చిరి.

రాజా సూయయాగమునకు వచ్చిన బ్రాహ్మణుల పాదప్రక్షాళనము చేయుపనిని కృష్ణుడే స్యయముగా గ్రహించెను.

శ్లో॥ చరణక్షాళనే కృష్ణో బ్రాహ్మణానాం స్యయం హ్యభూత్। సభా 35/10

నాలుగువర్ణములను స్థాపించుటకు, లోకశిక్షకుడైన కృష్ణుని ఈ ఆచరణ అసంభవముకాదు. సామాజిక కర్తవ్యములందు అతడు అధికముగా దృష్టినుంచెడి వాడు. సభలో యెవరికి శ్రేష్ఠఆర్ఘ్యమును ఇవ్వవలెనని యుధిష్టిరుడు ప్రశ్నింపగా, భీష్ముడు-

శ్లో॥ వార్ష్ణేయ మన్యతే కృష్ణ మర్హనీయ తనుం భుని! సభా 36/27

వృష్టికులసంభూతుడైన కృష్ణుడు పూజ్యతురునియు నేను భావించుచున్నాను. అని మరల " ఈసభామంటపములో తేజస్సులోను, బలములోను, పరాక్రమములోను కృష్ణుడే శ్రేష్టుడు. ఇతడు నక్షత్రముల మధ్య చంద్రునివంటి వాడు. ఆతని వలననే ఈ సభ ఉజ్జ్వలత పొందుచున్నది" అని పలికెను.

భీష్ముని ఆదేశానుసారము సహదేవుడు కృష్ణునకు అర్ఘ్యప్రదానము కావించెను. ఛేది దేశాధిపతియైన శివుపాలుడు, ఈసన్మానమునకు ఓర్చుకొనలేక భీష్ముని, యుధిష్టిరుని అశ్రావ్యభాషలో దూషించి, అనంతరము అర్ఘ్యము గ్రహించి నందులకు కృష్ణుని తిట్టసాగెను. శిశుపాలుని ఈ అసహిష్ణుతకు కారణము కలదు. ఆచార్యులకు, ఋత్విక్కులకు, మామాగారు మొదలైన పూజనీయ వ్యక్తులు, స్నాతకులకు, మిత్రులకు, రాజుకు ఆర్ఘ్యప్రదానము చేయుట శాస్త్ర విధానము. కృష్ణుడు, యుధిష్టిరుని మేనత్తకొడుకు మాత్రమే. ఇంకా చెప్పితే స్నేహితునిగా చెప్పవచ్చు. అందువలననే శిశుపాలుడు యుధిష్టిరునితో -

శ్లో॥ నైవ ఋత్విక్ నచాచార్యో నరాజా మధుసూధన:।
అర్చితశ్చ కురుశ్రేష్టో కినున్యత్ ప్రియ కామ్యయా ॥ సభా 37/17

"కృష్ణుడు ఋత్వికుడు, ఆచార్యుడు, రాజుకాదు. ఓ కురుశ్రేష్టా! ఆతని

తృప్తిపరచుట తప్ప ఈ ఆర్ఘ్యప్రదానమందు మరియొక కారణము యేముండగలదు?" అని ప్రశ్నించెను.

శిశుపాలుని ప్రశ్నకు భీష్ముడు ప్రత్యుత్తర మిచ్చెను. "క్షత్రియుడు మరియొక క్షత్రియుని యుద్ధమున ఓడించిన, గెలిచినవాడు పారాజితుని గురువుగా లెక్కింప బడతాడు."

శ్లో॥ అస్యాంహి సమితా రాజ్ఞామేకమప్యజితం యుధి।
నపస్యామి మహీపాలం సాత్వతీ పుత్ర తేజసా॥ సభా 38/8

"ఈ సభలో కృష్ణునిచే ఓడింపబడని నృపతి ఒక్కడని కూడా కనిపించుట లేదు". అని మరల కృష్ణుని లోకాతీతమైన మహిమను వర్ణించి, "ఋత్వికుడు, ఆచార్యుడు మొదలైనవన్నియు స్యయముగా కృషీకేశుడే. అతనిని పూజించుట అందరినీ పూజించుటతో సమానము అందువలననే అతని(శ్రేష్ట ఆర్ఘ్యము" అని వక్కాణించెను

ఇందు భీష్ముడు, కృష్ణుని ఈశ్వరుని గాను, సనాతునుడైన పరమాత్మగాను తన అభిమతనమును వ్యక్తము చేసేను. కృష్ణుని దైహికశక్తిని కూడా అనన్య సాధారణమైనదిగా వర్ణించెను. యజ్ఞసభయందలి యెందరో రాజులు శిశుపాలుని సమర్థించిరి. ఇరుపక్షముల వివాదము క్రమముగా వృద్ధి పొందసాగెను. భీష్ముడు, సింహము వంటి కృష్ణుని ముందు ఈ రాజులందరూ నక్కలవంటి వారు, అని అనగా శివుపాలుడు ఉత్తేజితుడై కోపముతో, భీష్ముని నానా విధములుగా దూషింపసాగెను. ఈ సంఘటనలో శిశుపాలుడు, కృష్ణుని పూతన వధ, కేశ, గోధనము, గోవర్ధనధారణ మొదలైనవి ఉదహరిస్తూ అవి తుచ్ఛమైనవిగా ప్రకటించెను.

తుదకు భీష్ముడు, శిశుపాలుని బాల్య వృత్తాంతము తెలియజేసి కృష్ణుడే శిశు పాలుని వధించునని, కృష్ణుని ఈ సన్మానమును వ్యతిరేకించు వారు అతనినే యుద్ధమునకు ఆహ్వానింప వచ్చునని పలుకగా, శిశుపాలుని దుష్టప్రవర్తనలన్నియూ అందరికీ తెలియజెప్పి, ఇతని తల్లి (కృష్ణుని అత్త) నన్ను వేడికొనుట వలన, నూరుతప్పులు కాతునని మాట ఇచ్చితిని. చాలకాలము ఓర్చితిని ఓ నృపతులారా! మీ సమక్షముననే ఈ అధముని సంహరింతును. అని సుదర్శన చక్రము ప్రయోగించి శిశుపాలుని శిరస్సు ఛేదించెను దీనికి యెందరో కినుక పూనినను నోరెత్తుటకు సాహసింపలేదు. యుధిష్టిరుని రాజసూయ యజ్ఞము పూర్తి అయినది. ఈ విషయము వలన కూడా కృష్ణుని బలవీర్యములకు అందరూ భయపడెడి వారని తెలియుచున్నది.

జరాసంధవధలోను, శిశుపాలవధలోను కృష్ణుడు కంసుని వధించుట ఉదహరింపబడినది. యజ్ఞము పూర్తియైన పిమ్మట కృష్ణుడు రథము నధిరోహించి ద్వారకకు

చనెను. అతని రథము మేఘము వలె నుండెడిది. రథ ధ్వజమున గరుత్మంతుడుండెడివాడు. రథమునకు నాల్గు తెల్లని గుఱ్ఱములు పూడ్చబడి యుండెడివి. వాటి పేర్లు వలాహకుడు, మేఘపుష్పము, శైబ్యుడు, శుగ్రీవుడు, దారకుడు రథసారధి. యెన్నో సమయములలో ఈ రథవర్ణన కలదు. 'పాంచజన్యము' కృష్ణుని శంఖము 'కౌమోదకి' గద కృష్ణుడు వేదవేదాంగ విదుడు, తనస్వి, బలవంతుడు అన్న భీష్ముని వచనములను శిశుపాలుడు కూడా వ్యతిరేకించలేదు.

ద్యూత క్రీడలో ఓడి పాండవులు కామ్యకవనమున నివసింపసాగిరి. ఈవార్తను తెలుసకొని కృష్ణుడు కామ్యక వనమునకు చనెను. అతనితో ఇతరులు కూడా వచ్చిరి. పాండవుల దుర్గతిని చూచి కృష్ణుడు కూడా చలించి పోయేడు. అర్జునుడు వారి పూర్వజన్మవృత్తాంతము, కఠోరమైన తపస్సు తెలియజేసి అతడు నారాయణ ఋషియని పలుకగా కృష్ణుడు-

శ్లో॥ మమైన త్యం తవైవాహం యె మదీ యాస్తు వైవతే।
యస్త్వా ద్వేష్టి సమాంద్వేష్టి యస్త్వాయను సమానును॥
నరస్త్య మసి దుర్ధర్ష హరి నారాయణో హ్యయమ్।
కాలోలోక మినుం ప్రాప్తౌ నరనారాయణా ఋషీ ॥ వన 12/45,46

"నేను నీ వాడను నీవు నావాడవు యెవరు నావారో, వారునీ వారు నిన్ను ద్వేషించువారు. నన్నుకూడా ద్వేషించువారే, నీ మిత్రుల, నా మిత్రులు ఓ దుర్ధషా! పూర్వదేహమున నీవు నరుడవు ఋషివి. నేను హరిని " నారాయణుడు ఋషిని మన మిరువురము కాలక్రమమున పుడమిపై జన్మించితిమి.

ఈ వచనముల వలన అర్జునునిపై కృష్ణుని ఆధరాభిమానములు దానికి కారణము తెలియుటయే కాక వారిద్దరికీ పూర్వజన్మస్మృతి కలదని స్పష్టమగుచున్నది.

అనంతరము ద్రౌపది తనకు జరిగిన అవమానమును తెలియజేయుచూ

శ్లో॥ చతుర్భి: కారణౌ కృష్ణ త్వయా రక్ష్యాస్మి నిత్యశ:।
సంబంధాత్, గౌరవాత్, సఖ్యాత్ ప్రభుత్వేనచ కేశవ ॥ వన 12/129

''కృష్ణా! నాలుగుకారణములవలన నీవలన రక్షింపబడుచుందనని ఆశించుచున్నాను. యేలనన భాతృవధువును, యజ్ఞకుండమునుండి ఉత్పత్తి చెందితిని, నీ అనుగత సఖని మరియు నీవు శక్తిమంతుడైన పురుషుడవు. అని పలుకగా కృష్ణుడు ఆమె కిట్లు ప్రత్యుత్తరమిచ్చెను.

శ్లో॥ యత్ సమర్థం పాండవానాం తత్ కరిష్యామి మా శుభ:।
సత్యంతే ప్రతిజానామి రాజ్ఞాం రాజ్ఞీ భవిష్యసి ॥ వన 12/129, 130

"పాండవులకు మేలు కలుగు కార్యములనే చేయుదును. నీవు శోకించవలదు. నేను నిక్కముగా, ప్రతిజ్ఞ చేసి పలుకు చున్నాను. నీవు తప్పక రాణివయ్యెదవు. అని ద్రౌపదిని ఓదార్చి, యుధిష్టిరునితో" ఇట్లనెను. –

"నేను ద్వారకానగరమున ఉన్న తప్పక హస్తినానగరమునకు వచ్చి ద్యూతక్రీడలోని దోషములను చూపి ఆపియుండెడి వాడను. ఆ సమయమున దుర్మార్గుడైన సౌబలుని వధించుటకై శాళ్వ నగరమునకు వెడలితిని."

అచ్చటనుంచి ద్వారకానగరమునకు తరిగిరాగానే సాత్యకి వలన మీకు కలిగిన ఆపదను విని వెంటనే ఉద్వేగముతో మీ వద్దకు వచ్చితిని.

పాండవులతో యెన్నో విధముల ప్రభోదవాక్యములు పలికి కృష్ణుడు ద్వారకానగరమునకు మరలెను.

పాండవుల పదకొండు సంవత్సరముల అరణ్యవాసము పూర్తిఅయినది. వేయిమంది శిష్యులతో దూర్వాసుడు పాండవుల కడకు అసమయమున అతిథిగా వచ్చెను. ఆపదలోనున్న ద్రౌపది, కృష్ణుని స్మరింపగా, మనోవేగమున అచ్చటకు వచ్చి యోగబలమున అతిథులకు సత్కారము కావించెను. ద్యూత సభలో దు:శ్శాసనుడు ద్రౌపది వలువలు విప్పబూనగా, కృష్ణుడె ఆమె మానమును రక్షించెను. ఈ విషయములు పూర్తిగా అప్రాకృతఘటనలు, ఇవి కృష్ణుని ఈశ్వరత్వమును నిరూపించేవి. మహాభారతములో అతని ఈశ్వరత్వము ప్రకటించే వర్ణనలు కోకొల్లలు.

పాండవుల అజ్ఞాతవాసము పూర్తిఅయిన పిమ్మట, ఉత్తరాభిమన్యుల వివాహము నిశ్చయమైన పిమ్మట కృష్ణుడు అభిమన్యుని తోడ్కొని విరాటనగరమునకు వచ్చెను. బలరాముడు, కృతవర్మ, సాత్యకి మొదలైన ప్రముఖులు కూడా ఆ ఉత్సవమున పాల్గొనిరి.

వివాహోత్సవము పూర్తిఅయినది. మరునాడు ఉదయము అందరూ విరాటరాజు సభలో కలిసికొనిరి. యే విధముగా పాండవుల యొక్క పోయిన రాజ్యము తిరిగి పొందునట్లు చేయవలెనన్నదే ఆలోచనవిషయము. ముందుగా కృష్ణుడు జలదగంభీరస్వరమున, సభాసదలతోను ఉద్దేశించి కపట ద్యూతక్రీడ, పాండవులు పొందిన అవమానము ఉల్లేఖించి –

శ్లో॥ యేవం గతె ధర్మసుతస్య రాజ్ఞో దుర్యోధన స్యాపి చ యద్ధితం స్యాత్।
తచ్చింత యధ్యం కురపాండవా నామ్ ధర్మంచ యుక్తంచ యశప్కరంచ ॥ ఉ 1/13,14

ప్రస్థుత పరిస్థితిలో ధర్మరాజునకు, దుర్యోధనునకు, ఇరువురకు మేలు జరుగునట్లు, ఇరుపక్షముల వారు ధర్మావలంబులగునట్లు ఉపాయమాలోచింపుడు. అని యుధిష్టిరుని ధర్మజ్ఞతను విశదపరచి, కులీనుడు, బుద్దిసంపన్నుడు యైన వ్యక్తిని శాంతిస్థాపనకు హస్తినానగరమునకు పంపి, ధర్మరాజుయొక్క అర్థరాజ్యము తిరిగి ఇమ్మని

ప్రస్థావన చేయవలెనని తెలిపెను.

బలరాముడు తప్ప మిగిలిన వారందరూ కృష్ణుని ప్రస్థావన సర్వత: కరణముగా అంగీకరించిరి. బలరాముడు, ధర్మరాజు నిర్ధోషియన్నది, ఒప్పుకొనలేదు యుదిష్టిరుడు స్వదోషమున రాజ్యమును పోగొట్టు కొనెను. ఇక రాజ్యము తిరిగి ఇచ్చుట దుర్యోధనుని వదాన్యత్వముపై ఆధారపడియుండును. అన్నదే అతని వాదన.

తుదకు కృష్ణుని సలహానే అందరూ అంగీకరించేరు.ద్రుపదుడు తన పురోహితుడైన బ్రాహ్మణుని దూతగా హస్తినానగరమునకు పంపెను. కృష్ణుడు, బలరాముడు మొదలైన యాదవులు ద్వారకకు మరలిరి.కురుపాండవులు ఉభయులు, రహస్యముగా సైన్యములను కూర్చుకొనసాగిరి. కృష్ణుని తమ తమ పక్షముల పొందుటకు, దుర్యోధనుడు, అర్జునుడు ఒకే సమయమున ద్వారకకు వచ్చిరి. ముందుగా కృష్ణుని మందిరము ప్రవేశించిన దర్యోధనుడు, అతడు నిద్రించుట చూచి, తలవద్ద కల ఆసనమున కూర్చొనెను. తరువాత ప్రవేశించిన అర్జునుడు పాదముల కడ చేతులు కట్టుకొని కూర్చొనెను. నిద్రలేచిన కృష్ణుడు ముందుగా అర్జునుని, అనంతరము దుర్యోధనుని చూచి కుశల ప్రశ్నలు వేసేను. అతిధి సత్కారానంతరము కృష్ణుడు వారి రాకకు కారణమడుగగా దుర్యోధనుడిట్లనెను.–

“అర్జునుడు, నేను ఇరువురము నీ ఘనిష్ట బంధువులము. నేను ముందుగా నీ వద్దకు వచ్చితిని. కావున నా కోరిక ముందుగా తీర్చవలెను. మాకు జరుగుబోవు యుద్ధములో నిన్ను సహాయముగా పొందుటకు వచ్చితిమి.”

అంత కృష్ణుడు “రాజా! నీవు ముందుగా వచ్చితివి. కాని నేను అర్జునుని ముందుగా చూచితిని. కావున నేను ఇద్దరకూ సహాయము చేయుదును. వయస్సులో చిన్నవాడి కోరిక తీర్చుట శాస్త్రవిధి. నా అద్భుద సంఖ్యకల నారాయణి సైన్యముతో ఒకరికి, యుద్ధములో నిర్లప్తుడనై శస్త్రహీనుడనై స్వయముగా మరియెుకరికి సహాయపడుదును.” అని అర్జునునితో, పార్థా! నీవేది కోరుచుంటివో తెలుపుము? అని ప్రశ్నించెను.

“అర్జునుడు ఆయధరహితుడైన కృష్ణునినే కోరకొనెను. అధికమైన సైన్యము దొరికి నందులకు దుర్యోధనుడు పరమ సంతుష్టుడై చనెను. దుర్యోధనుడు వెడలిపోయిన పిమ్మట, కృష్ణుడు, పార్థా! నేను యుద్ధము చేయనని తెలసినా యేల నన్నెకోరితివి? అని అర్జునుని ప్రశ్నింపగా, అతడు ఓ పురుషశ్రేష్టా! నా విపక్షసైన్యము నంతనూ నీవు నాశనము చేయ సమర్థుడవు. నేను కూడా నాశనము చేయగలను. పుడమిపై నీవు కీర్తిమంతుడవు. ఈ యుద్ధములో పొందిన జయము యెుక్క యశము నీవలన నేను కూడా యశస్కాముడనగుదును. అందువలనే నిన్నుకోరితిని. నిన్నుకూడా రథసారధిగా పొందవలెనన్నది నా చిరకాలవాంఛ. నా కోరికతీర్చుము. అని ప్రార్థింపగా, కృష్ణుడు

అంగీకరించెను.

ధృతరాష్ట్రుడు పంపిన దూత, సంజయునితో, అర్జునుడు, కృష్ణుని విషయమై, తెలిపిన మాలలవలన, అతడు గాంధార, భోజ, షౌంఢ్ర, కళింగ, వారణాసి, ప్రాగ్జ్యోతిషి మొదలైన దేశపు రాజులను యుద్ధమున ఓడించేట్లు, జంభ, కంశాది క్రూరులను వధించనట్లు తెలియును. మండుతున్న మంటలను చేతులతో ఆర్పుట యెట్లు కష్టమో, సూర్యచంద్రుల నెట్లు దాచలేమో దేవతల వద్దనుంచి అమృతమును బలాత్కరముగా లాగుకొనలేమో, కృష్ణుని బాహుబలమున జయింపతలచుట కూడా అట్టిపనియే. అట్టి మహానుభావుని, ధృతరాష్ట్ర తనయులు జయింపతలంచుచున్నారు. అని అర్జునుడంటాడు.

సంజయుడు, మధుపానమత్తుడై ఉన్న అర్జునుని, కృష్ణుని అంత:పురమున చూచి, వారి పాదప్రాంతము కూర్చొనెను. ఆ సమయమున కృష్ణుడు, సంజయునితో, సంజయా! నీవు భీష్మ,ద్రోణాది గురుజనులకు మా నమస్కారములు తెలియజేయుము. పిన్నలకు ఆశీస్సులను అందజేసిన పిమ్మట ధృతరాష్ట్రునితో, దానధర్మములతో యజ్ఞములు కావింపుమనుము. పుత్రకళత్రాదులతో సుఖములన్నియు అనుభవింపుమనము. యేలనగా వారికి పెద్ద విపత్తురానున్నది. నేను అర్జుననకు బాసటయైయున్నాను. ఇట్టి స్థితిలో కూడా అర్జునుని గెలవదలంచువారు కాలగ్రాసులగుట తథ్యమని తెలుపుము అనిపలికెను.

ఈ మాటలలో కించిత్తు అహంకారము కన్పించుచున్నది. ఇది ఆసనపానము చేయుట వలనా? అన్నది చెప్పుట కఠినము.

సంజయుడు హస్తినా నగరమునకు మరలెను. స్వార్థపరుడైన ధృతరాష్ట్రుని ఉద్దేశ్యము తెలుసుకొనిన ధర్మరాజు, యుద్ధము తప్ప గత్యంతరము లేదని గ్రహించెను. తమ ఐదుగురు అన్నదమ్ములకు ఐదు గ్రామములిచ్చిన చాలునని కూడా దుర్యోధనుని ఒప్పించలేకపోయెను. ఆఖరి ప్రయత్నముగా ధర్మరాజు దౌత్యమువహింపుమని కృష్ణునే కోరుచూ, "ఓ మిత్రవత్సలా! ఈ విపత్తు సమయమున నీవే మాకు సహాయకుడవు. ఈ విపత్తునుండి మమ్ములను రక్షింపుము.'' అని వేడగా కృష్ణుడు, ''రాజా! మీ ఉభయపక్షములవారికి శుభము కలుగచేయ హస్తినానగరమునకు వెడలెదను. శాంతిని స్థాపించుటయందు కృతకృత్యుడనైన నాకు మహత్తరమైన పుణ్యము లభించును. మహా మృత్యువునుంచి పుడమి రక్షించుబడును" అని అభయమిచ్చెను.

మొండి పట్టుదల కలవాడైన దుర్యోధనుడు రాజ్యార్థమును తిరిగి ఇవ్వకపోవుటయేకాక, కృష్ణుని అవమానించవచ్చునని తన అనుమానము తెలియజేయగా, అతడు, ధర్మరాజునకు అభయమిచ్చి, దుర్యోధనుడు అట్టి సాహసమ చేసిన కౌరవకులము ధ్వంసము చేయుదననియు, కురుసభకు తాను చనకపోయిన లోకులు నిందింతురనియు

తెలుపగా, యుధిష్ఠిరుడు మరి అడ్డగింపలేదు. అతడు కృష్ణునిపైననే భారమంతయూ నుంచి, "కేశవా! నీవు దర్మోచితముగా ప్రవర్తింపుము. శాంతిని చేకూర్చుటయో లేక, ఇతర ఉచిత మార్గమో అవలంభింపుము. అని పలికిన కృష్ణుడు, ధర్మరాజునకు క్షాత్రధర్మములు తెలియజేసి, దుర్యోధనుని చరిత్రను ఇంకనూ పోల్చుకొనని వారికి అతని నీచ ప్రవర్తన తెలియజేయుటకై తాను హస్తినానగరమునకు యేగుచుంటినని పలకెను. యుధిష్ఠిరుడు, భీష్ముడు, అర్జునుడు, నకులుడు శాంతి చేకూరునట్లు చేయమని వేడికొనిరి. సహదేవుడు, ద్రౌపది, మాత్రము ధర్మరాజు మాటలకు క్రుద్ధులైరి. అవమానమునకు ప్రతీకారము తీర్చుకొనవలెననిన యుద్ధము ఆవశ్యకమని వారి భావన. సాత్యకి కూడా సహదేవుని సమర్ధించెను.

హేమంత ఋతు ప్రారంభమున, కార్తీకమాసమున, రేవతీ నక్షత్రసమయమున యెన్నో శుభకార్యములు ఆచరించి, కృష్ణుడు, అందరివద్ద శలువుతీసుకొని, రథారూఢుడై ఉపప్లావ్యమునుండి హస్తినానగరమునకు బయలు దేరెను. సాత్యకి, కృతవర్మమొదలైన పదిమంది యోధులు, వేలాదిసైన్యము కృష్ణుని అనుసరించిరి. వారు బయలుదేరు సమయమున, ఉరుములు, మెరుపులు, పిడుగులు మొదలైన దుశ్శకునములు అగుపడినవి. దారిలో మనోహరదృశ్యములను వీక్షించుచూ, సంధ్యాసమయమున, కృష్ణుడు "వృకస్థలమను" గ్రామమున ఆతిధ్యము గ్రహించెను. కూటనీతి పరాయణుడైన ధృతరాష్ట్రుడు, కృష్ణుని రాకను తెలిసికొని, వృకస్థలమందు అతని ఆతిధ్యమునకు చక్కని యేర్పాట్లు గావించెను. అచ్చటి మహామూల్యమైన ఉపకరణములను కృష్ణుడు కన్నెత్తి కూడా చూడలేదు. మరునాడు ఉదయమున కృష్ణుడు హస్తినానగరమును సమీపింప, దుర్యోధనుడు తప్ప మిగిలిన ముఖ్యులందరూ ఆహ్వానించుటకు వచ్చిరి. భీష్మ,ద్రోణ,కృప, దు:శ్శాసనాదులచే ఆదరముగా ఆహ్వానింపబడి కృష్ణుడు నగరమును ప్రవేశించెను. ముందుగా అతడు రాజప్రాసాదమును ప్రవేశించి, ధృతరాష్ట్రాది పెద్దలందరకు యధోచితముగా అభివాదన మాచరించి, కుశలప్రశ్నవేసెను. ధృతరాష్ట్రుడు ఆతనిని బహుమూల్యమైన స్వర్ణసింహాసనమందు కూర్చుండబెట్టి, మధుపర్కాదులతో సత్కరించిన పిమ్మట, అనుచరులతో విదురుని గృహమునకు చనెను. అచ్చట విదురునితో, పాండవుల అభిప్రాయమము విశదముగా తెలియజేసెను. సాయంకాలము అతడు మేనత్తఅయిన కుంతిని కలుసుకొనెను. కుమారులను విడచి విచారముతో యున్నకుంతి కృష్ణుని కౌగలించుకొని దీనముగా రోదించెను. అనంతరము ఆమె కుమారులయొక్కయు కోడలియొక్కయూ కష్టములను ఉల్లేఖించి పుత్రులను క్షాత్రధర్మము అవలంబింపుమనచూ ఉద్రేకపూరితమైన భాషలో కృష్ణుని ఉత్తేజితుని కావించెను.

కృష్ణుడు సమయోచితమైన వాక్యములతో ఆమెను ఊరడించి, దుర్యోదనుని

భవనమునకు వెడలెను. దు:శ్శాసనుడు, కర్ణుడు, శకుని మొదలైన వారితో దుర్యోధనుడు అతనికి యెదురువచ్చి, ఆహ్వానించి, ఆ రాత్రి తన గృహములో ఆతిధ్యము గ్రహింపుమని కోరగా, కృష్ణుడు తిరస్కరించెను. అభియోగము చేయుచున్నవానివలె దుర్యోధనుడు, నిరాకరణకు కారణమడుగగా, కృష్ణుడు

శ్లో॥ కృతార్థ భూజలీ దూతా: పూజాం గృహంతి చైవహ।
కృతార్థం మాం సహామాత్య స్త్వమర్చిష్యసి భారత॥ ఉ 91/18

"భారతా ! దూతగావచ్చిన వారు, కార్యము సానుకూలపడిన, సత్కరింపబడుదురు. నా దౌత్యము సాఫల్యతత చెందిన నీవు, నీ మంత్రులు నన్ను సత్కరింపుడు అని పలుకగా దుర్యోధనుడు నిరుత్తరుడయ్యెను.

మరల అతడు కృష్ణునితో, నేను నీ మాటలలోని భావము గ్రహించలేక పోవుచున్నాను. నీతో నాకు యెట్టి శత్రుత్వమూ లేదు. నీవు నా ఆహ్వానమును ప్రత్యాఖ్యానము చేయుదువా? ఈ నీ ఆచరణ నాకు ఉచితమనుపించుటలేదు. అని వచించిన, కృష్ణుడు చిరునవ్వు నవ్వుచూ

"రాజా! లోభము, ద్వేషము,భయము మొదలైన కారణముల వలన నేను ధర్మమమును త్యజింపను. యెవరితో స్నేహపూర్వకమైన సంబంధము కలదో వారితోనే భుజింతును. ఆపదలో ఉన్న ఇతరుల ఆహారము గ్రహింపవచ్చు. రాజా! నీవు నన్ను ప్రేమపూర్వకముగా వీక్షింపవు. నేను ఆపదలో కూడా నేను సర్వశుభగుణసంపన్నులైన పాండవులయెడ శైశవకాలమునుండి కారణము లేకుండా శత్రుత్వము పూని యున్నావు".

శ్లో॥యస్తాన్ ద్వేష్టి సమాం ద్వేష్టి యస్తానను సమామను।
ఐక్యాత్మం మాం గతం పాంవై ధర్మచారభి: ॥ ఇత్యాది ఉ91/28-32

"పాండవులను ద్వేషించువారు నన్ను కూడా ద్వేషింతురు. వారికి యెవరు అనుకూలరో, నాకుకూడా అనుకూలురే. ధార్మికులైన పాండవులు, నేను ఒకే ఆత్మవంటి వారమని తెలుసుకొనుము. కామ క్రోధములకు వశవర్తువై ఇతరులతో శత్రుత్వము పెంపొదించుకొన్నవారు, గుణవంతుల యెడ ద్వేషము పూనువారు పరిత్యజింప తగినివారు. దుష్టులైన వారిడిన భోజనము చేయరాదు. అందువలననే నీ ఆతిధ్యము గ్రహింపను. నేను ఒక్క విదురుని ఆతిధ్యమే గ్రహింతును. అని స్పష్టముగా తెలియజేసెను.

పరిషత్తులో కూడాయున్న వియ్యంకుడైన దుర్యోధనుని భవనములో కూర్చొని, అతని ముఖముపైననే కృష్ణుడాడిన స్పష్టభాషణ యెన్నతగినది. భీష్మ ద్రోణాదులెవ్వరూ, యెన్నడూ ఇట్లు మాటాడ లేదు. ఇది కూడా కృష్ణుని చరత్రలో ఒక విశిష్టత. దుర్యోధనుడు క్రుద్ధుడయ్యెడనుటలో యెటువంటి సందేహములేదు. కాని నోరువిప్పి ఒక్క మాట అనుటకు

కూడా సాహసము చేయలేదు. అనంతరము కృష్ణుడు, విదురుని భవనమునకు చనెను. విదురుడు పరమాదరముచే ఆహ్వానించెను. ద్రోణుడు, కృపుడు, భీష్ముడు, బాహ్లికుడు తగిన ఆదరణఆప్యాయతలతో కృష్ణుని తమ ఆతిద్యము గ్రహింపుమని ఆహ్వానించిరి కాని కృష్ణుడు నవ్వు ముఖముతోనే వారిని పంపెను.

విదురుని భవనములో రాత్రి భోజనము చేసిన తరువాత కృష్ణుడు, విశ్రమించియుండెను. ఆ సమయమున విదురుడు అతనితో, కేశవా! ఈ అప్రీతికరవిషయమున నీరాక ఉచితమైనది కాదని నేను భావించుచున్నాను. సంయములేని వాడు, అహంకార పూరితుడుయైన దుర్యోధనుడు నీ మాటలు వినునా? భీష్ముడు, ద్రోణుడు, కర్ణుడు, మొదలైన వీరుల బాహుబలముపై ఆధారపడి మూఢుడైన దుర్యోధనుడు యుద్ధమునకు సన్నాహములు చేయుచున్నాడు. ఇటువంటి పరిస్థితులులో నీవంటి ప్రాజ్ఞుని మాటలు, చెవిటి వానియందు శంఖము వాయించునట్లేయగును. ఇటువంటి దురాచారులున్న సభకు నీ ఉపస్థితిని నేను సమర్థింపజాలను. నీయెడ శ్రద్ధాభక్తులు కలవాడు కనుకనే ఈ మాటలనుచున్నాను. నీవు పాదపద్మములిడిన నా గృహము, నేను ధన్యులమైతిమి. నీ రాకకు నా సంతోషము నెట్లు తెలుపగలను? దేహిగణముల అంతరాత్మలైన నీకు తెలియని దేమున్నది? అని భక్తిపూర్వకముగా అనెను.

అంత కృష్ణుడు, "విదురా! మహామతి వంతుడైన నీవు తప్ప నాతో ఇంకెవ్వరు ఇట్టి వాక్యములను పలుక గలరు? దుర్యోధనుని చరిత్రనాకు బాగుగా తెలుసు కాని బంధువుల ఆపద సమయమున నేను పూనుకొని ప్రయత్నము చేయకపోయిన లోక సమాజమున నిందనీయడ నందునని సంధికి ప్రయత్నించుచున్నాను. ముఖ్యముగా-

శ్లో॥ జ్ఞాతీ నాం హి విధోభేధె యన్మిత్రం నాబి ప ద్యతె।
సర్వ యత్నిన మధ్యస్థం న తన్మిత్రం విదురు ధా: ॥ ఇత్యాది ఉ 93/15-21

జ్ఞాతుల విరోధ సమయమున ఇరువురకు మిత్రుడైన యే వ్యక్తి వారి శత్రుత్వము తొలగించుటకు ప్రయత్నింపడో, ఆతనిని విజ్ఞులు మిత్రునిగా పరిగణింపరు. అధార్మికులు, మూఢులు అయి వారు, కృష్ణుడు సమర్థుడైనను ప్రయత్నింప లేదని, కులక్షయము నివారింపలేదని నిందంపకుండా మధ్యవర్తినైతిని. ఈ వివాదము తీర్చ ప్రయత్నము చేసెదను. నా ప్రయత్నము సఫలమైన కౌరవులు నిశ్చిత మృత్యువు నుంచి తప్పింపబడిన వరౌదురు. ఇది నా పుణ్యకార్యమగును. నా ప్రయత్నము వ్యర్థమైన కౌరవులు కాలగ్రాసులగుట తథ్యము నా మాటలకు మూఢులు క్రుద్ధులైనను యేమియు చేయజాలరు. నేను కోపించిన వీరికి రక్షణ ఇచ్చేవారుండరు. కోపించిన సింహము యెదుట సామాన్యమైన పశువులు నిలువగలవా? అని పలికెను.

ఈ మాటలవలన కృష్ణుడు కురపాండవుల యుద్ధము జరుపదలచిన

వాడుకాదని, శాంతి స్థాపనకు వచ్చెనని ప్రకటితమగును. దుర్యోధనుడు అతని వైవాహికుడు కావున పరమ ఆత్మీయుడు. నిజమైన మిత్రుని కార్యమాచరించుటచే ఆతడు వచ్చెను. అతని తరువాత భాషణవలన అనన్యసాధారణమైనవిగా తెలుస్తాయి. తనదేహ శక్తి, రణకౌశలమందు కూడా ధృఢమైన నమ్మకము కలవాడు.

యెన్నో విషయములను చర్చించుచూ, కృష్ణుడు, విదురుడు ఆరాత్రి గడిపిరి మరునాడు ఉదయమున కాలకృత్యములు తీర్చుకొనిన పిదప, దుర్యోధనుడు, శకుని, విదురుని గృహమునకు కృష్ణుని కొరకై రథమును తీసుకొని వచ్చిరి. భీష్మధృతరాష్ట్రాది ప్రముఖల అతని కొరకై సభలో వేచియున్నారని దుర్యోధనుడు తెలుపగా, కృష్ణుడు, కౌరవులు, వృష్టివంశజులు పరివేష్టించి యుండ రథము నధిరోహించెను. విదురుని అతడు తనప్రక్కన కూర్చుండ బెట్టుకొనెను. దుర్యోధనాదులు ఆతనిని అనుసరించిరి. కృష్ణుని చూచుటకు స్త్రీపురుషులందరూ మార్గమునకు ఇరువైపులా బారులు తీర్చి ఉండిరి. కురుసభకు ద్వారదేశమున రథమును దిగి విదురుడు, సాత్యకి ఇరు వైపులా అవలంబనము కాగా కృష్ణుడు సభను ప్రవేశించెను. సభలో నున్నువారందరూ ఆసనములుదిగి అతనికి స్వాగతము పలికిరి. ఆతనికొరకు ముందుగానే సర్వతోభద్ర యను ఆసనమును సిద్ధపరచిరి. సహాస్యవదనముతో కృష్ణుడు, భీష్మ,ద్రోణ, ధృతరాష్ట్రాదులకు అభివాదనములు తెల్పి, సమాగతులైన మునులకు యధోచిత సన్మానము కావించి తన ఆసనముపై కూర్చొనెను. అతనికి సమీపముననే విదురుడు మరియొక ఆసనమున కూర్చొనెను. సభామంటపమంతయూ ఒక్కమారు నిశబ్ధమయ్యెను. అందరిచూపుల కృష్ణునిపైననే నిలచెను.

శ్లో॥ అతసీ పుష్ప సంకాశ: పీత వాసా జనార్ధనా:।
వ్యభ్రాజత సభామధ్యే హేమ్నీలోప హి తో మణి:॥ ఉ 94/54

నీలిరంగు కల 'అతసి' (శంఖము పువ్వు) పుష్పమువలె కాంతితో ప్రకాశించుచున్న కృష్ణుడు, పసుపురంగు బట్టలతో ఆ సభలో సువర్ణము మధ్య నీలకాంతి మణివలె కన్పించుచుండెను.

అనంతరము కృష్ణుడు, ధృతరాష్ట్రునితో గంభీరస్వరముతో, రాజా! లోక క్షయముకలుగకుండా, కురుపాండవులు శాంతితో నివసించునట్లు చేయుటకే నేను ఇచ్చటకు వచ్చితిని. మీకు నేను ఏమి చెప్పగలను.? నీవు అన్నియూ యెరిగిన వాడవు. విద్య, చరిత్ర, క్షమ, సరళత, మానము మొదలైన వాటిన్నిటిలోను కురువంశము రాజవంశము లన్నిటిలోను శ్రేష్టమైయున్నది. నీ నిమిత్తమై ఈ వంశమున తగనికార్యము జరుగుట ఉచితముకాదు. ఓ కురుసత్తమా! నీవు తలచిన ధర్మము తప్పిన వారు, నృశంసులు అయిన

దుర్యోధనాది కుమారులను ఆపగలవు. కురుకులమున సంభవించిన ఆపదయెడల ఉపేక్షవహించిన సమస్త పృధ్వినాశనమగును. ఈ ఆపదను శాంతియుతముగా నివారింప వచ్చునని నేను భావించుచున్నాను. నీవు, నేను యేకమైన తప్పక శాంతి లభింపగలదు. రాజా! నువు నీ కుమారులను శాంతింపజేయుము. రెండవ పక్షమును నేను ఒప్పింతును. పుత్రులను నీవు శాంతింపజేసిన, మీకు, పాండవులకు శుభముకలుగును. నిష్ఫలమైన ఈ వైరమును నివారింపకపోయిన సామూహిక విపత్తు సంభవించును. పాండవులకు రక్ష ఇచ్చిన మీ బలము కూడా వృద్ధి పొందును. భీష్మద్రోణాదులతో పాండవులు కూడా నీకు సహాయపడిన పుడమిపైనున్న వారందరూ మీకు భయపడుదురు. మీతో మిత్రత్వము నెరపుటుకు ప్రతాపశాలురైన రాజులు ఉత్సాహము చూపెదరు. రాజా! యుద్ధమువలన ఇరువైపుల వారికి హాని జరుగును. యుద్ధములో పాండవులు మృతి చెందిన మీకు ఆనందము చేకురునా? వీరులు, యుద్ధవిశారుదులు అయిన నీ కుమారులు, పాండవులు, యుద్ధమునకు సిద్ధపడుచున్నారు ఈ ఘోరమైన విపత్తు నుండి వారిని రక్షింపుము. రాజులందరూ ఇరు పక్షముల చేరి నాశనము చెందనున్నారు. వారిని మృత్యుముఖము నుండి రక్షింపుము. వారందరూ యేకత్రులై భక్ష్యభోద్యాదులతో ఆనందముగా విందులారగించి తమ తమ గృహములకు మరలునట్లు చేయుము. చిన్నతనమునుండి పితృవిహీనులైన పాండవులు నీ ప్రేమాదరములతోనే పెరిగి పెద్దవారైరి. నేడు ఈ మహావిపత్తు సమయమున వారియెడ నీ ప్రేమను మేల్కొలుపుము. పాండవులు నీ ఆజ్ఞానుసారమే పన్నెండు సంవత్సరముల అరణ్యవాసము. సంవత్సరము అజ్ఞాత వాసము చేసిరి. వారునీకు నమస్కారము లందజేయుచూ ఇట్లు తెల్పుమనిరి. మీరు మా యెడ పితృవాత్సల్యము చూపుడు. మేము యెన్నో దు:ఖ కష్టములను అనుభవించితిమి. మీరే మా పితృదేవునిగా భావించుచున్నాము. మీరుకూడా మాయెడ తండ్రివలె ఆదరాభిమానములు చూపుడు. వారు ఇచ్చట నున్న సభాసదులందరినీ కూడా ఉచితరీతిని పర్యవేక్షింపుమనిరి.యే సభలో ధర్మము, అధర్మముచే అణచివేయబడునో, అబద్ధము వద్ద సత్యము ఓడిపోవునో అసభలోనున్న సభికులందరూ అధర్మలిప్తులగుదురు. పాండవులు తమ ప్రతిజ్ఞను నెరవేర్చిరి. ఇపుడు వారు తమ తండ్రి రాజ్యార్థము పొంద అర్హులా? కాదా? అన్నది సభికులే విచారింపుడు. మహారాజా! పాండవులకు చెందిన అర్థరాజ్యము వారికిచ్చి పుత్రపౌత్రదులతో సుఖముగా నివసింపుము. అజాత శత్రుని ధర్మనిరత మీకు తెలియనిది కాదు. మీ యెడల నీ కుమారులయెడల అతడు యెన్నడైనా అశిష్టవ్యవహార మాచరించెనా? మీరు పాండవులను కాల్చి చంపుటకు ప్రయత్నము చేసితిరి. నిర్వాసితులను చేసితిరి. కాని వారు మరల మిమ్ములనే ఆశ్రయించిరి. మీ ఆదేశానుసారమే వారు ఇంద్రప్రస్థము రాజధానిగా రాజ్యము పాలించి, ప్రజల ఆధరాభిమానములను చూరగొనిరి.

తమ బాహుబలమున రాజన్యులను వశవర్తులను కావించుకొనిరి. కాని యెన్నడూ మీకు అవమానము జరుగుకార్యము చేయలేదు. యుధిష్టిరుని ఐశ్వర్యము అపహరించుటకే శకుని ద్యూతక్రీడకు సిద్ధపడెను. నీ ఆహ్వానము నందుకొనియే ధర్మరాజు కపట జూదములో సంపదనంతయూ కొల్పోయ్యెను. తుదకు ద్రౌపదిని కూడా కోల్పోయారు.

"భారతా! నేను మీ యొక్కయు, పాండవులయొక్కయు హితము కోరువాడను. అందువలననే ధర్మపథము అవలంబించి, సుఖభోగములను అనుభవింపుడని, ప్రజానాశనము చేయవలదని కోరుచున్నాను. తప్పు మార్గము నవలంబించిన కుమారులను సంయతులను కావింపుము. మహరాజా! పాండవులకు శాంతియుతముగా తమ రాజ్యభాగమును పొంది నీ సేవలు చేయ సిద్ధముగా ఉన్నారు. తప్పనిసరియైన యుద్ధముచేయుటకు కూడా సంసిద్ధులై ఉన్నారు. నీవు యేది మంగళప్రదమైన మార్గమనుకొనెదవో అదేజరుగును."

కృష్ణుని ఈ అనన్య భాషణ విని సభాసదులందరూ మౌనము వహించిరి. కొన్నిక్షణముల తరువాత, జమదగ్ని, కణ్వుడు, నారదుడు మొదలైన మునులు వివిధ ఉపాఖ్యాన వర్ణణలతో ధృతరాష్ట్రుని, దుర్యోధనుని శాంతిని చేకూర్చుడని కోరిరి. ధృతరాష్ట్రుడు అసహాయునివలె కృష్ణునితో కేశవా! ధర్మయుక్తమైనవి,యుక్తయుక్తములైన నీ మాటలను వింటిని. హీనమతుడైన నా కుమారుడు దుర్యోధనుడు భీష్మద్రోణుల యొక్కయు, తల్లి తండ్రుల యొక్కయు వచనములను చెవినిడుటలేదు. నీవు సదుపదేశములతో ఈతని మనస్సు మార్చగలగిన నిజముగా మా బంధువని భావింతును" అని పలికెను.

అంతకృష్ణుడు, దుర్యోధనునితో, "కురుసత్తమా! శాంతి ప్రతిష్టంప,నిన్ను వేడుచున్నాను. నీవు మహనీయమైన వంశమందు జన్మించితివి. నీవు విద్వాంసుడవు. బుద్ధిమంతుడవు కాని నీవు చేయదలంచిన కార్యము మాత్రము అశోభనీయమైనది. నృశంసులు, సిగ్గులేనివారే ఇట్టి పనులను చేయుదురు. నీ వంటి మహనీయులకు తగిన కార్యము కాదు. నీ తల్లి, తండ్రి మొదలైన హితులు సంధికావించుమని కోరుచున్నారు. వారి ఉపదేశము వినిన బంధుమిత్రులతో శుభములను పొందెదవు. హితుల వచనములు, గురువుల వచనములు వినని వారు పిదప పాశ్చాత్తాప పడుదురు. ఇంద్రునితో సమానులైన అతిరధులైన జ్ఞాతులతో వైరము తెచ్చుకొన్న మంచిజరుగదు. మహావీరులైన జ్ఞాతులతో మిత్రత్వము పొందిన నీకు లభింపని వస్తువన్నదియుండదు. నీవు యుద్ధసంకల్పము పరిత్యజింపుము. భీమార్జునులతో సమానులైన వీరులెవ్వరూ నీ పక్షమున లేరు. భీష్మద్రోణ, కర్ణాదుల కన్నా అర్జునుడు మేటివిలుకాడు. ఘోషయాత్ర, గోహరణము సమయమున నీవుకూడా అర్జునుని శౌర్యము ప్రత్యక్షముగా వీక్షించితివి. నీలోభమువలన స్వజనులు, బంధువులు స్నేహితులు సమగ్ర జాతి నాశనము కాకుండా చూడుము. సత్కులమున

జన్మించి,వీరుడువైనావు. 'కులనాశకుడవని' కళంకమును పొందకుము. పాండవులతో స్నేహము నెరపిన వారు నీ తండ్రినే సింహాసనమున కూర్చుండబెట్టి నిన్ను యువరాజుగా అభిషిక్తుని కావింతురు రానున్న లక్ష్మిని కాలదన్నకుము. శత్రుత్వము వీడి, శుభములను పొందుము."అని వచించెను.

అనంతరము భుష్ముడు, ద్రోణుడు, విదురుడు ధృతరాష్ట్రుడు మొదలైన వారు దుర్యోధనుని సందికి ఒప్పుకొనమనిరి. ఈ మాటలన్నియూ దుర్యోధనుని కికర్ణశూలమయ్యెను. అతడు కృష్ణునితో యెన్నో కటువైన మాటలను తుదకు, తాను బ్రతికి యుండగా, పాండవులకు సూదిమోనమోపు స్థలము కూడా తిరిగి ఇవ్వననెను.

కృష్ణుడు కృద్ధుడై దుర్యోధనునితో, నీవు యుద్ధములో వీరమరణము పొందదలచి యున్నావు. తప్పక నీ కోరిక తీరును భయానకమైన యుద్ధము జరుగునున్నది. మంత్రులతో సిద్ధపడుము. మూఢడైన నీవు యెట్టి అన్యాయం కావించుట లేదని భావించుచున్నావు. నా మాటలను సావధానముగా వినుము సభికులారా! మీరుకూడా నా వచనములున గ్రహింపుడు. పాండవుల ఐశ్వర్యమునకు ఈర్షచెంది, మేనమామతో మాయా జూదమాడించితివి. పాండవుల మహిషిణి రాజసభలోనే చేసిన అవమానం సభికులకు తెలియనిది కాదు. యెవ్వరైనా ఇట్లు అన్నదమ్ముల భార్యలను అవమానించిరా? పరిణిత వయస్కులు కాని పాండవులను తల్లితో అగ్ని దుగ్ధులను కావింప ప్రయత్నించి విఫలుడవైతివి. మారువేషములతో వారు కష్టముల కోర్చుకొని ఆత్మరక్షణ కావించుకొనిరి. విషమిచ్చి, నదిలో పారవైచి భీముని చంపదలంచితివి. కాని నీ కోరిక ఫలింపలేదు. ఇటువంటి చెడ్డ పనులు చేసికూడా సిగ్గువదలి పాండవులయెడ వైరము పూనలేదని పల్కుదువు, ఈనాడు పోయిననాడు సమగ్ర రాజ్యమునే ఇవ్వవలసి ఉంటుంది. రాజా! సమయము ఇంకమించిపోలేదు. పెద్దల ఉపదేశము వినుము పాండువులతో సంధికావించుకొని సుఖముగా ఉండుము అనెను.

కృష్ణుడు మాటలు విని దుర్యోధనుడు ఉత్తేజితుడై అమాత్యులతో సభ వీడి చనుటకు సన్నద్ధుడు కాగా భీష్ముడు " ఈ దురాత్ముడు అందరినీ తిరస్కరించి సభను వదలుచున్నాడు. రాజులు కూడా ఈ పాపాత్మునే అనుసరించుచున్నారు. క్షత్రియ కులంపు వినాశకాలము అసన్నమైనట్లున్నది" అని పలికెను.

భీష్ముని వచనానంతరమూ కృష్ణుడు, "కరువంశపు విజ్ఞులు ఈ మందబుద్దిని కావించలేక పోయిరి. ఇది వారి తప్పు అనినేను భావించుచున్నాను. ఒక దుర్మాతుని తొలగించిన సమస్తకులము రక్షింపబడుచున్న తప్పక అతనిని శిక్షంపవలెను. ఉగ్రసేనుని కుమారుడు కంసుడు దురాచారుడుకాగా నేను అతనిని వధించి రాజ్యము మరల వుగ్రసేనుని సింహాసనాధీసుని కావించితిని. దీనవలన ఒకడు నాశనము చెందినను

సమగ్ర యాదవకులము సుఖముగా నున్నది. దేవతలలో కూడా ఇట్టిదృష్టాంతములు కలవు. ఒకవ్యక్తిని పరిత్యజించుటవలన కులము రక్షింపబడిన, అవశ్యము. ఆ వ్యక్తి పరిత్యజింపవలెను. నా వచనానుసారము దుర్యోధనుడు కర్ణ, శకుని , ధు:శ్శాసనులను బంధించి పాండవులకు సమర్పింపుడు. అని పలికిన కృష్ణుని మాటకు భయపడి ధృతరాష్ట్రుడు భీతి చెంది, గాంధారిని రాజసభకు పిలిపించెను. గాంధారి ఉపదేశము కూడా వ్యర్థమైనది. దుర్యోధనుని ఔద్ధత్యము తగ్గలేదు. అతడు కృష్ణుని బంధించుటకు కుతంత్రము పన్నసాగెను. ఈ విషయము పోల్చుకున్న భీష్ముడు ద్రోణుడు, విదురుడు ప్రమాదము సంభవింపనున్నదని శంకించిరి. గాభరాపడుతూ ధృతరాష్ట్రుడు, దుర్యోధనుని పిలిపించి, మతిమాలినవాడా! నీవు మృత్యువును కౌగలించుకొన తలచినట్లున్నావు. ఇంద్రాది దేవతనే కన్నెత్తి చూచుటకు భయపడు మహానుభావుని బంధింపదలచి వాచాలత చూపుచున్నావు.

శ్లో॥ దుర్గ్రాహ్యం పాణినా వాయు దు: స్పర్స: పాణినా శశీ

దుర్ధరా పృధివీ మూర్ధ్నా దుర్గ్రాహ్య: కేశవో బలాత్ ॥ ఉ 130/39

వాయువును చేతులతో పట్టుకొనలేవు. చంద్రుని తాకలేవు. తలపై భూమిని ధరింపలేవు కేశవుని బలపూర్వకముగా పట్టుకొనలేవు. అని చీవాట్లు పెట్టెను.

తరువాత విదురుడు కూడా పూతనవధ, గోర్ధనగిరి యెత్తుట, అరిష్టుడు ధేనుకుడు, చాణరుడు, నరకాసురుడు, కంశుడు, శిశుపాలుడు మొదలైన వారిని చంపుట, ఇంద్రుని ఓడించి పారిజాతవృక్షమును తెచ్చుట, మొదలైన కృష్ణుని అసాధారణ వీరగాధలు తెల్పి చివరకు–

శ్లో॥ ప్రదర్షన్మహా బాహు కృష్ణ మ క్లిష్ట కారిణమ్ ।

పతంగో గ్నిమి వాసాద్య సామ్యతో న భవిష్యసి ॥ ఉ 130/53

“అధ్భుత కార్యములను చేసినవాడు, మహాబాహుడు అయిన కృష్ణుని బంధించపూన కొనిన నీవు నీ అమాత్యులు అగ్నిలో పడిన శలభములవలె నశింతురు” అని హెచ్చరించెను.

అనంతరము కృష్ణుడు, దుర్యోధనునితో, నేను ఒంటరి వాడనని బలముచూపప్రయత్నంచుచున్నట్లున్నది. ఓరీ! నీచాత్ముడా! పాండవుల, అంధకులు వృష్టికులుజులు, ఋషులు, ఆదిత్యులు, రుద్రులు, వసువులు, నాయందే అనస్థితులై ఉన్నారు! చూడుము అని అట్టహాసము చేయసరికి అతని ముఖగహ్యరము నుండి అగ్నివలె తేజస్సుకలవారు, అంగుష్ట ప్రమాణులు అయి దేవతలు ఆవిర్భంచి అతనిని పరివేష్టించిరి. కృష్ణుని భయంకరమైన విశ్వరూపము సందర్శించి భీష్ముడు, ద్రోణుడు, విదురుడు తప్పమిగిలిన వారందరూ భయముతో కన్నులు మూసుకొనిరి. ధృతరాష్ట్రుడు ప్రార్థింపగా

కృష్ణుడు తత్కాలమునకు దృష్టి దానము చేసెను. ధృతరాష్ట్రుడు కూడా ఆ రూపము చూచి కృతార్థుడయ్యెను.

విశ్వరూపము ఉపసంహరించి కృష్ణుడు, ఋషుల అనుమతి తీసుకొని ఆసనమమునుండి లేచెను. సభలోని వారందరూ అతని అనుసరించిరి. ధృతరాష్ట్రుడు మరల, జనార్ధనా! కుమారులపైనా ప్రభావమెంతో నీవె చూచితివి. నేను కూడా శాంతినే కోరుచున్నాను. కాని కుమారులు నా వశములో లేరు. యేమి చేయుదును? పాండవుల యెడ నాకు యెట్టి దురభిప్రాయము లేదు. నీవు నన్ను తప్పు అర్థము చేసుకొనవలదు. అనిపలికెను.

ధృతరాష్ట్రుడు, భీష్ముడు, ద్రోణుడు, విదురుడు, బార్హికుడు, కృపుడు మొదలైన వారితో కృష్ణుడు, "కురు సభలో జరిగిన దంతయూ మీరు ప్రత్యక్షముగా చూచిరి. కృద్ధుడై దుర్యోధనుడు మర్యాద తెలియని వానివలె పలుమార్లు సభను వదలి చనెను. మహారాజైన ధృతరాష్ట్రుడు కూడా తాను యేమియుచేయలేనని తెల్పుచున్నాడు.

శ్లో॥ ఆపృచ్ఛే భరత: సర్వాన్ గమిష్యామి యుధిష్ఠిరమ్ ॥ ఉ131/ 38

" మీ అందరి వద్ద శలువుతీసుకొని యుధిష్ఠిరుని వద్దకు మరలుచున్నాను. అని అందరివద్ద శలవు తీసుకొనెను.

అనంతరము మేనత్త వద్ద శలవు తీసుకొనుటకై కృష్ణుడు విదురుని మందిరమునకు చనెను. కుంతికి నమస్కరించి, కురుసభలో జరిగిన దంతయూ సుక్షేపముగా వివరించి, పాండవులకు ఆమె సందేశము తెలియజేయుమనెను. అసామాన్యమైనది. తేజోవర్ధకమైనది అయిన ఆమె సందేశమువిని అతడు ఉపప్లావయ్యమునకు బయలు దేరేను. నగరము వదలిన పిమ్మట కర్ణుని తన రథముపై కూర్చుండ బెట్టుకొని, ఓ! పురుషశ్రేష్టా! నీవు శాస్త్రజ్ఞుడవు. బుద్ధిమంతుడవు. మహా వీరుడవు. నీవు కుంతీదేవి కనిన పుత్రుడవు. కావుననీవు కూడా పాండవులలోని వాడవే. నీవు నీ తమ్ముడితో కలసియుండుట నేను చూడ దలంచుచున్నాను. నీవు నాతో రమ్ము. యుధిష్ఠిరాది పాండవులు,వారి పుత్రులు, నీ మేనమామల వంశజులైన వృష్యాంధకులు నీ పాదధూళిని గ్రహింతురు. నేవేపాండురాజు సింహాసనమును అధిష్టింతువు. నీ ఆదేశానుసారము యుధిష్టిరుడు యేవ్యరాజ్యాభిషిక్తి జరుగును ద్రౌపది నిన్నుకూడా పతిగా గ్రహించును. నక్షత్రముల మధ్యప్రకాశించు చంద్రునివలె నీవు. తమ్ములు, బంధువులు పరివేష్టించి యుండ మేము చూచి ఆనందింప దలచినాము. నిన్ను పొంది కుంతి కూడా ఆనందపరశురాలగును. అని అనునయముగా తెలిపెను.

సవినయముగా కర్ణుడు ఆ ప్రస్థావన తిరస్కరించి, యుధిష్టరాదులతో తన

జన్మ వృత్తాంతము తెలుపవలదని కృష్ణుని వేడికొనెను.

స్మిత వదనముతో కృష్ణుడు యుద్ధమువలన జరుగు తీవ్ర పరిణామము కర్ణునకు తెలిపి, "వీరుడా! నీవు నగరము ప్రవేశించి, భీష్మ, ద్రోణ, కృపాది ముఖ్యులతో ఈ మాసము యుద్ధమునకు ప్రశస్తమైనదని, యేడు రోజులు తరువాత వచ్చు అమావాస్యనాడు యుద్ధము ఆరంభింపుడని తెలియజేయుము. అనిన కృష్ణుడు తెల్పిన యుద్ధపరిణామమునకు కర్ణుడు కూడా అంగీకరించెను. ప్రీతిపూర్వకముగా అతడు కృష్ణుని ఆలింగనము కావించుకొని విషాదచిత్తముతో శలవుతీసుకొనెను.

కర్ణుని దుర్యోధనుని నుంచి విడదీయుట సంభవము కాదని కృష్ణునివంటి విచక్షణా పరాయణునకు తెలియని సంగతి కాదు. కాని సంధికి చివరి ప్రయత్నముగా కర్ణుని మనస్సు మార్చుట కాతడు ఆశ భయము, రెండూ ప్రకటించేడు. కర్ణుడు ఈ పనిలో కృతకృత్యుడైన, తాను అసహాయమంతుడు అనుకొని దుర్యోదనుడు తప్పక సంధికి సిద్ధపడెడివాడు.

ఉపప్లావ్యమునకు తిరిగి వచ్చి, విచారమనస్కుడై, కృష్ణుడు, కురుసభలో జరిగినదంతయూ తెలియజేయుచూ, ముందుగా నేను సామముగానే పలికితిని. అనంతరము ఛేధనీతి ప్రయోగించి, యెన్నో ఉపాఖ్యానములు తెల్పి రాజులందరూ నీ యెడ అనుకులురగునట్లు దుర్యోధనుని చెడ్డపనులను విశదైకపరచి భయపరచితిని. మరల సామన్యవాక్యములతో సవినయముగా మీకు రావలసిన రాజ్యభాగము ఇమ్మంటిని. కాని దుర్యోధనుడు సూచాగ్రమేదిని కూడా ఇచ్చుటకు ఇష్టపడలేదు. అదే అతని సంకల్పము.

శాంతిప్రియుడైన యుధిష్టిరుడు అన్ని నష్టములకు ఓర్చుకొని కూడా యుద్ధము జరుగుకుండా ఉండకోరు వాడు కావున, భీష్ముడు, ద్రోణుడు, విదురుడు, కర్ణుడు మొదలైన వారు సభలో యెమన్నదీ, పదే పదే ప్రశ్నించుచుండగా కృష్ణుడు, "దుర్మతియైన దుర్యోధనుడు మరియు భీష్ముడు, విదురుడు, గాంధారి కూడా నా మాటలకు తగిన గురుత్వము ఇవ్వలేదు. దుర్యోధనుడు నన్నుబంధించుటకూ కూడా ప్రయత్నము చేసి విఫులుడయ్యెను. దురలోచనకు శకుని, కర్ణుడు, దు:శ్శాసనుడు అతని సహాయకులు కర్ణుని బహాబలముపైననే ముఖ్యముగా అతడూ ఆధారపడియున్నాడు.

శ్లో॥ సచభీష్మో నచ ద్రోణో యుక్తం తత్రా తుర్యచ:
సర్వేతమనువర్తంతే ఋతే విదురమచ్యుత॥ ఉ 153/11

"భీష్మ ద్రోణుల వచనములు కూడా సమయోచితములు కాలేదు. ధర్మరాజా! విదురుడు తప్ప మిగిలిన వారందరూ దుర్యోధనుని అనుగతులగుదురు. యుద్ధము సంభవించిన నేను నీ పక్షమున యుద్ధముచేయను. అని భీష్ముడు, ద్రోణుడు అనిన

దుర్యోధనుడు భయపడి తప్పక సంధికి ఒప్పుకొనెడివాడు.”

భీష్ముడు, ద్రోణుడు స్పష్టముగా తేజస్సు చూసనందువలన వారి మాటలు, నిష్ఫలములు అయ్యెనని, కాలోచితములు కావని, కృష్ణుడు వారిని గౌరవించలేక పోయెను. సర్వాంత: కరణముగా విదురుడొక్కడే సంధికోరుచున్నాడని తీక్ష బుద్ధి సంపన్నుడైన కృష్ణుడు గ్రహించెను.

అనంతరము కృష్ణుడు, ధర్మరాజుతో–

శ్లో॥ నచాపి వయత్యర్ధం పరిత్యాగెన కర్హిచిత్।
కౌరవై: శమ మిచ్ఛామస్త్ర యుద్ధమనంతరమ్॥ ఉ 153/15

“న్యాయముగా మీకు రావలసిన రాజ్యభాగము పూర్తిగా పరిత్యజించి, కౌరవులతో సంధిచేసుకొనుటయే మేలని నేను భావించుచున్నాను.” అని తెలియజేసెను.

ఆదర్శపూరితమైన ఈ సిద్ధాంతము ప్రతి గృహస్థు మనస్సులో ఉంచుకొనవలసిన విషయము కృష్ణుడు శాంతి పక్షపాతి కాని పిరికితనమున సమర్థించేవాడుకాదు. కృష్ణుని సిద్ధాంతము విన్న తరువాత అందరూ నిశ్శబ్దముగా యుదిష్టిరిని దెస వీక్షించిరి. వెంటనే అతడు యుద్ధమునకు ఆజ్ఞవిడెను.

ధర్మరాజు యేడుగురు సైన్యాధక్ష్యులను ఎన్నుకొని వారికి అధిపతిగా అర్జునుని యెన్నుకొనెను.

శ్లో॥ అర్జున స్యాపి నెతాచ సంయంతా చైవ నాజినామ్।
సంకర్షణా నుజ: శ్రీమాన్ మహాబుద్ధిర్జ నార్ధ న: ॥ ఉ 156.15

నేతృత్వమునకు అర్జునుని అతని సారధిగా బలరాముని అనుజ్ఞుడు మహాబుద్ధి సంపన్నుడైన జనార్ధనుని వరించిరి.

బలరాముడు కూడా కృష్ణుడు పాండవుల హితైషియని, ముఖ్యముగా అర్జునునితో బేధములేని స్నేహము కలవాడని తెలుసు.

యుద్ధము ఆరంభమగుటకు ముందురోజు దుర్యోధనుడు, దూతగా ఉలూకుని పాండవులు వద్దకు పంపెను. అగౌరవనీయములైన మాటలతో గాత్రదాహమున తీర్చుకొనుటయే దీని ముఖ్య ఉద్ధేశ్యము. ఉలూకుడు ఆ పని బాగుగానే చేసెను. దుర్యోధనుడు కృష్ణుని కూడా వదల లేదు. కంసుని సేవకుడు వని యెన్నో దుర్భాషతో ఉత్తేజితుని కావించెను. ఉలూకునితోనే దుర్యోధనునకు తన మాటలను కృష్ణుడు తెలిపెను. రేపే దుర్యోధనుని శక్తి పరీక్షింపబడునున్నది ఆతడు స్వయముగా యుద్ధము చేయక రథసారథ్యము వహించినా తన క్రోధ వీక్షణములతో రాజన్యులను భగ్నముకావింతుననెను. ఇందుకూడా కృష్ణుడు తన గాంభీర్యమును వదలలేదు. ఉత్తేజతుడైనను ఆత్మసంయమనము కోల్పోలేదు. స్వయముగా వాసుదేవుడే అర్జునుని రథసారధియైన వార్త విని భీష్ముడు

దుర్యోధనునితో-

శ్లో॥ వాసదేవశ్చ సం యంతా యోద్ధా చైవ ధనుజయ:।
మేష హన్యాద్ధి సంరంధీ బలవాన్ సత్యవిక్రమ: ఇత్యాది ఉ 108/ 19-23

"యోధుడైన అర్జునకు వాసుదేవుడు సారధియైనాడు. ఇక అర్జునుని యెవ్వరు ఆపగలరు? బలవంతుడు, సత్యవిక్రమములు కలవాడు, తేజోసంపన్నుడుయైన అర్జునుడు, నీ అసంఖ్యాక సైన్యములను నాశనము చేయును" అని తెల్పెను.

ఈ దినము మహాయుద్ధము ఆరంభముకానున్నది. ఇరుపక్షముల వారు కురుక్షేత్రమున సంసిద్ధులైరి. పార్ధసారధి 'పాంచజన్యమును' పార్ధుడు దేవదత్తమును పూరింపగా యోధుల గుండెలదరినని. కౌరవపక్షమునకు యెదురగా రథమునాపి కృష్ణుడు, భగవతి, దుర్గాదేవిని ప్రసన్నురాలను కావించుకొనటకు దుర్గాస్తనము కావించుకుని అర్జునుని ఆదేశించెను. అర్జునుడు భక్తిభావముతో భగవతిని స్తుతించి ఆమె ఆశీర్వదము పొంది ధన్యుడయ్యెను.

యుద్ధము చేయుటకు కౌరవుల పక్షమున నిలిచియున్న భీష్మద్రోణాది గురువులు బంధువులను, భాంధవులను, స్నేహితులను చూచి అర్జునుని మనస్సు విచారక్రాంత మయ్యెను. కులమును నాశనము చేసి జయముపొందుట కన్న బిచ్చమెత్తుకొని జీవించుటయే మేలని అతడు ధనుర్బాణములను వదలి విషన్నహృదయముతో రథముపైననే కూర్చుండిపోయెను.

అతని ఈ విషాదమును కృష్ణుడు క్లీబత్వముగా పరిగణించెను. అతడు కర్మయోగము, జ్ఞానయోగము, భక్తియోగముల తత్వము అర్జునునకు ఉపదేశించి కర్తవ్యము పాలింపుమని పలికెను. ఈ ప్రసంగముననే ఆతడు అర్జునునికి విశ్వరూపముచూపి, భగవంతుని ఇచ్ఛానుసారమే అన్నియూ జరుగుచ్నువని అతడు నిమిత్తమాత్రుడని తెలిపి అమృతసమానమైన ఉపదేశములతో మోహమును పొగొట్టెను. విషాదము దూరమయ్యెను. ఈ కృష్ణార్జునసంవాదము భీష్మపర్వములో (25-42) పద్దెనిమిదవ అధ్యాయములలో వర్ణించబడినది. అదే శ్రీమద్భగవద్గీత

శ్రీమద్భగవద్గీతలో' ఆఖరిశ్లోకములో ధృతరాష్ట్రునితోసంజయుడు

శ్లో॥ యత్ర యోగెశ్వర: కృష్ణో యత్ర పార్థో ధనుర్ధ:।
తత్రశ్రీ ద్విరాజయో భూతి ధ్రువా నీతి ర్మతిర్మమ॥ భీ 42/ 78

యే పక్షమున మహాయోగియైన కృష్ణుడు, ధనుర్ధరుడైన అర్జునుడు ఉందురో ఆ పక్షమున శ్రీ, విజయము, ఐశ్యర్యము, నీతి తప్పక యుండును. ఇదే నా విశ్వాసము (అందువలన పాండవులతో సంధి చేసుకొనుట మేలు.)

యుద్ధప్రారంభము కానున్న సమయములో ధర్మరాజు రథము దిగి పాదచారియై శత్రుసైన్యముల దిశకు చనగా, అతని తమ్ములు మిక్కిలి భయపడిరి. కృష్ణుడొక్కడే అతని మనస్సులోని భావము గ్రహించికొనగలిగెను. అతడు నవ్వుచూ ధర్మరాజు,భీష్మద్రోణాదుల ఆశీర్వదములు పొందటకై చనుచున్నాడని తెలిపి ఊరట కలిగించెను. ప్రతివిషయమునను కృష్ణుని అనన్యసాధారణమైన తీక్షమైన బుద్ధి ప్రకటిత మగుచుండును.

కృష్ణుడు మరల కర్ణుని పాండవుల పక్షము చేరుమని కోరుచూ, భీష్ముడు బ్రతికి ఉన్నంత వరకూ పాండవుల పక్షమున యుద్ధము చేయుమని, అనంతరమూ ఇష్టములేక పోయిన కౌరవుల దెసచనవచ్చునని తెలిపెను. కాని ధృడచిత్తుడు, కృతజ్ఞత కలవాడు యైన కర్ణుడు అంగీకరింపలేదు. దుర్యోధనునకు అప్రీతికరమైన వాక్యము చేయుటకు అతడు తిరస్కరించెను.

యుద్ధము మూడవ రోజున భీష్ముని ప్రతాపమునకు ఓర్వలేక అసంఖ్యాకులైన పాండవసైన్యము నశింపుచుండ, కృష్ణుడు ఓర్పుకోల్పోయెను. యెవ్వరు భీష్ముని ఆపలేక పోవుచుండగా, కృష్ణుడు తాను కావించిన ప్రతిజ్ఞమరచి, కోపముతో రథము నుండి క్రిందకిదుముకి, చక్రముపూని ఆతని దెసచనెను. కృష్ణుని ప్రతిజ్ఞాభంగము కాగా ఆనందముతో భీష్ముడు అతనిని యుద్ధమునకు ఆహ్వానించెను. ఆ దృశ్యము చూచి అర్జునుడు నిశ్చేష్టుడై కొంతవడికి తెప్పరిల్లి అనునయ వినయవాక్యములతో కృష్ణుని మరల్చెను. లేకపోయిన ఆనాడే భీష్మపతనమయ్యెడిది. యుద్ధపు తొమ్మిదవ దినమున కూడా సరిగ్గా ఇటువంటి సంఘటనయే మరల సంభవించెను.కృష్ణుని ఈ ధైర్యచ్యుతి విస్మయము కలిగించును.

సారిధిగా అతని అశ్వచాలనము దర్శనీయమైనది. ప్రతిప్రక్షుల అక్రమణలను వ్యర్థపరచుటలో అతనివంటి కౌశల్యముకల సారధులు అరుదు. అందవలననే అర్జునుడు యెన్నో ఆపదలను తప్పించుకొనగలిగెను.

పాండవులతో, ముఖ్యముగా అర్జునునితో కృష్ణుని బాంధవ్యము, అతని మాటలలోనే చక్కగా తెలియును.

శ్లో॥ య: శత్రు: పాండుపుత్రాగాం మర్జుత్రు: సన సంశయ:।
తన బ్రాతా, మమసభా సంబంధీ శిష్య యెనచా।
మాసాన్యుత్ కృత్య దాస్యామి ఫాల్గునార్థే మహీసతె॥ భీ 107/32, 33

(కృష్ణుడు యుధిష్టిరునితో అనుచున్నాడు) "మహారాజా! యెవరు పాండవులకు శత్రువులో నాకు కూడా శత్రువులని తెలుసుకొనుము. నీ తమ్ముడు (అర్జునుడు) నా స్నేహితుడు, బావ, శిష్యుడు, అర్జునుని కొరకు నేను శరీరమాంసమునైనను కోసి ఇత్తును."

పలుమార్లు కృష్ణుని ఇట్టి మాటలు మనకు వినిపిస్తాయి. తనను

శంపజొచ్చియుడుటవలననే వారిపై ఇట్టి అభిమానము కలిగియుండవచ్చును. నిజమాలోచించిన ఆతడే పాండవుల కర్ణధారుడు

భీష్ముని ముఖత: అతనిని వధించు ఉపాయము తెలుసుకొనుటకు పాండవులు తొమ్మిదవ దినము రాత్రి కృష్ణునితో భీష్ముని శిబరమున కేగిరి. ఉపాయము తెలిసికొనిన పిమ్మట అర్జునుడు మరల శోకింపుచుండగా కృష్ణుడతనికి క్షేత్ర ధర్మముపదేశించి స్వస్థునిగావించెను.

శ్లో॥ జ్యాయాం సమపి చెత్ వృద్ధం గుణైరపి సమన్వితమ్।
ఆతతాయిన మాయాంతం హన్యాత్ ఘాతక మాత్మన: ॥ భీ 107/101

పూజనీయుడు, గుణవంతుడు, వృద్ధుడైన వ్యక్తియైనను పరమశత్రువుగా ఆక్రమణ గావించిన సమయమున, ఘాతకునిగా ఉపస్థితుడైన వానిని తప్పక వధింపవలెను. ఇదే శాశ్వత క్షాత్రధర్మము. వివేకసంపన్నుడైన (బృహస్పతి) ఇంద్రునకు ఇదే తెల్పెను. కృష్ణుని ముఖత: ఇట్టి నీతి శాస్త్రపరమైన ఉపదేశములు కూడా వెలువడుచుండును. అర్జునుని క్షాత్రతేజము హెచ్చు కావించకపోయిన, కేవలము శిఖండి వలననే భీష్ముని కూల్చుట సంభవముకాదు.

భీష్ముని పతనము, ద్రోణుని శిరచ్ఛేదము విన్న పిమ్మట దృతరాష్ట్రుడు కూడా కృష్ణుని బుద్ధిబలము వలననే ఇది జరిగినవని తెలుసుకొనెను. అతడు పదే పదే రోదించుచూ కృష్ణుని బుద్ధిబలము సంజయుని తెలియజేసెను. బాల్యకాలములోనే కృష్ణుడు కన్పరచిన అసాధారణ కృత్యములు వర్ణించుచూ నిరాశ, నిస్పృహలతో ధృతరాష్ట్రుడు విలపించుచూ–

శ్లో॥ యస్యయంతా సృషీకేశో యోద్ధాయస్య ధనుజయ:।
రథస్య తస్య క: సంఖ్యో ప్రత్యనీకో భ వే ద్రధ: ॥ ద్రో 10/16

అర్జున: కేశవస్మాత్మా కృష్ణోస్యాత్మా కిరీటి న: ॥ ద్రో 10/18

“హృషీ కేశుడు యే రథమునకు సారథియగునో, అర్జునుడు యోధుడగునో, యుద్ధక్షేత్రమున యే రథము వారిని యెదిరింపగలదు? అర్జునుడు కేశవుని ఆత్మ, మరియు కృష్ణుడు అర్జునుని ఆత్మ” అనిపలికెను.

స్వార్థపరుడైన వృద్ధుడు సత్యమును ఆలశ్యముగా గుర్తించెను. శోచనీయమైన మృత్యువును అభిమన్యుడు పొందగా, అర్జునుడు, కృష్ణునే తల్లియైన సుభద్రను, ద్రౌపది, భార్యయైన ఉత్తరను ఓదార్చుటకు పంపెను. సమయోచితమైన మాటలతో కృష్ణుడు వారికి కొంత మనస్సాంతిని కలుగచేసెను.

అభిమన్యుని వధ వార్తవిని శోకముతోను, క్రోధముతోను అర్జునుడు మరునాడు సుర్యాస్తమయమునకు జయద్రధుని వధించునని, అట్లు కావించకపోయిన అగ్నిలో పడి

ఆత్మహత్య చేసుకొందునని ప్రతిజ్ఞకావించెను. తొందరపాటులో ఆతడు కృష్ణుని సలహాఅడగకుండానే ఈ ప్రతిజ్ఞ చేసేను. ఈ భీషణప్రతిజ్ఞవిని కృష్ణుడు అర్జునునితో

శ్లో॥ అ స న్మంత్రా మయా సార్ధమతి భారోయముత్యత: ।
కథం ను సర్వలోకస్య నా వహాస్యా భనే మహి॥ ద్రో॥ 73/3

"నాతో మంత్రణాలోచన కావించకుండా ఇట్టి భీషణ ప్రతిజ్ఞ కావించితివి. యేవిధముగా అందరి అపహాస్యములకు పాలుగాకుండా ఉందువన్నదే ఇప్పుడు ఆలోచించ వలసిన విషయము" అనెను.

ఆ రాత్రి కృష్ణార్జునులిరువురకు నిద్రలేదు. శోకముతోను, క్రోధముతోను, ప్రతిజ్ఞావిషయమైన చింతతోను పచార్లు, చేయసాగిరి. తుదకు కృష్ణుని ఉపదేశాను సారము అర్జునుడు ఆ రాత్రి సమయముననే మహాదేవుని ఆరాధించి పాశుపతాస్త్రమును పొందెను.

మరునాడు ఇరువంకలవారు ఘోరమైన యుద్ధము చేయసాగిరి. కౌరవులు జయద్రధుని రక్షించుచున్న పద్ధతి అర్జునుని నిరాశకావించునదిగా అయ్యెను. ఇక సూర్యుడు అస్తమించుటకు కూడా యెక్కువ సమయము లేదు. ఆ సమయమున కృష్ణుడు అర్జునునితో తాను మాయతో సూర్యుని కప్పివేయుదుననియు ఆనందముతో జయద్రధుడు అర్జునుని అగ్నిప్రవేశము చూతునని బయల్పడు సమయయము కాచుకొని తీక్షమైన బాణముతో ఆతని శిరస్సు ఖండింపుమని తెలిపెను. యోగీశ్వరుడైన కృష్ణుడు తన యోగబలముతో సూర్యుని కప్పి వేయగ నిజముగానే భయముకోల్పోయిన జయద్రధుడు బయలుపడగా ఆర్జునుడు త్వరితముగా అతని మస్తకచ్ఛేదము కావించెను. వెంటనే కృష్ణుడు తన మాయను తొలిగించి సూర్యుడు ఇంకనూ అస్తమించలేదని బయల్పరచెను.

కృష్ణుని బుద్ధిబలము, యోగబలమువలననే, అర్జునుడు రక్షింపబడుటయేకాక ప్రతిజ్ఞను పూర్తిచేసుకొనెను.

అర్జునుని వధించుటకై కర్ణుడు వాసవదత్తమైన 'వైజయంతి' అస్త్రమున భద్రపరచియుంచెను. కృష్ణుడు కూడా అర్జునునితో కర్ణుని కెదురుపడుచుండెను. యే విధముగా కర్ణునిచే ఈ దివ్యాస్త్రమును ఇతరులపై ప్రయోగింపజేతునన్నదే అతని ఆలోచన. అవకాశము దొరుకుటలో ఆలశ్యము కాలేదు. భీముని కుమారుడు ఘటోత్కచుడు అతివిక్రమముతో పోరాడి కౌరవులను చీకాకుపరుచసాగెను. ఘటోత్కచుడు కర్ణునిపై తీవ్రముగా ఆక్రమణ చేయగా ఆత్మరక్షణార్థము కర్ణుడు ఆ దివ్యాస్త్రమును ఘటోత్కచుని పై ప్రయోగింప వలసి వచ్చింది. ఘటోత్కచుడు నిహతుడైనది నిజమైనను అర్జునుని చంపు ఆశ కర్ణునకు నశించింది.

ఘటోత్కచుని మృతికి పాండవులు శోకతప్తులుకాగా కృష్ణుడు అర్జునుని ఆనందమతో కౌగలించుకొనెను. ఈ అప్రియ దృశ్యమును చూచి పాండవులు స్థంభితులైరి. అర్జునుడు ప్రశ్నించగా కృష్ణుడు తన హర్షమునకు కారణము తెలిపెను. నేడు, కర్ణుడు, ఆర్పిన మంటలాగ తేజోహీనుడౌటచే అతని దుశ్చింత దూరమైనది. ఇక అర్జునుడు యెట్టి కష్టములేకుండా కర్ణుని వధింపగలడు.

కృష్ణుడు మరల, రాక్షసిగర్భమును జన్మించిన ఘటోత్కచుడు పాపాత్ముడని తెల్పెను. జరాసంధుడు, శిశుపాలుడు, నిషాధపుత్రుడైన యేకలవ్యుడు ఇంతకు క్రితమే నిరోధింపబడక పోయిన యెంతో ఆపద కలిగెడిది అని , వారుకూడా పాపాత్ములని వారు తప్పక దుర్యోధనుని పక్షమున యుద్ధము చేసెడివారని తెలిపెను. తుదకు అర్జునునితో–

శ్లో॥ యేసి ధర్మస్య లోప్తారో వధ్యాంతే మమ పాండవా।
ధర్మ సంస్థాప నార్థంహి ప్రతిజ్ఞైషా మమాన్యయా ॥ ఇత్యాది ద్రో 179/28/29

ధర్మద్వేషులందరూ నా వధార్హులు, ధర్మ సంస్థాపనాంమే నేనీ ప్రతిజ్ఞకావించితిని, వేదములు, సత్యము, దమము, శేచము, ధర్మము, లజ్జ, శ్రీ , ధృతి యెచ్చటనుండునో నేనచ్చట అదిష్టితుడనగుదును. ఇది నిశ్చయమని తెలుసుకొనుడు.

దుర్యోధనుడు, శకుని, ధు:శ్శాసనుడు ప్రతిదినము రాత్రి కర్ణునితో అతని వద్ద నున్న దివ్యాస్త్రమును అర్జునుని పై ప్రయోగింపుమని ప్రేరేపించుచుండిరి. అర్జునుని కన్నా, కృష్ణుని వధించుటవలన జయము త్వరితముగా పొందుదుమనుచుండిరి. వారు కృష్ణుని పూర్తిగా అర్ధము చేసుకున్నారు.

శ్లో॥ కృష్ణశ్రేయా: కృష్ణబలా: కృష్ణ నాధాంచ పాండవా॥ ఇత్యాది ద్రో 180/24,25

కృషుడే పాండవుల ఆశ్రయము, బలము, రక్ష, కృష్ణుడే పాండవుల మూలము మొదలునరికి వేసిన, కొమ్మలు,ఆకులు వాటంతట అవే నశించును.

ప్రతిదినము రాత్రి కర్ణుడు మరునాటి యుద్ధమున అర్జునునో, అతని రథసారధినో వధింప సంకల్పించెడి వాడు కాని సమర క్షేత్రమునకు రాగానే మరచి కర్ణుని అమోఘమైన అస్త్రము 'వైజయంతి.' ఘటోత్కచుని వధింప మాయమ్యెను. అందువలననే కృష్ణుడు ఆనందముతో తన మనోభావము అర్జునకు తెలియజేసెను. ధర్మముస్థాపించుటమే అతని ఉద్దేశ్యము.

కౌరవుసేనాధిపతియైన ద్రోణుని, తరుణసులభ విక్రమము కాంచి కృష్ణుడు పాండవుల చింతితులైరి. యుధిష్టిరునితో కృష్ణుడు అర్జునుడు కూడా ఆచార్యుని జయింప జాలడనిపించుచున్నది. ఇటులనే అతడు నీ సైన్యములను నాశనము చేయసాగిన

సూమూహికమైన ఆపద సంభవించును. అన్యాయమైనను ఈతనిచే శత్రుత్యాగము చేయింపించవలెను. అశ్వత్థామ మరణించెనను వార్త వినిన తప్పక ఈతడు అస్త్రములు విడుచునని నేను భావించుచున్నాను. ఈతనికి ఆవార్త వినిపించవలెను. అనితెలిపెను.

ఈ ఉపాయమును అర్జునుడు యెంతమాత్రము ఆమోదించులేక పోయెను. ఆనందముతో భీముడు ఈ వార్త ఆచార్యునకు తెలియజేయగా నమ్మకము చాలక అతడు నిజము తెలుసుకొనుటకు యుధిష్టిరుని ప్రశ్నించెను. ధర్మభీరుడైన యుధిష్టిరుడు ముందు వెనుక లాడుచుండగా కృష్ణుడు, మరియొక అర్ధదినము ఆచార్యుడిట్లు పాండవుల సైన్యమును నాశనము చేసిన మరియెవ్వరు మిగలరనియూ, వెంటనే ద్రోణుని నుంచి అందరినీ రక్షింపుమనియూ హెచ్చరించెను.

శ్లో॥ అనృతం జీవితస్యార్థే వదన్న స్పృశ్యతెనృతై: ।                ద్రో 189/47

ప్రాణములను రక్షించుకొనుటకు అబద్ధమాడుట తప్పుకాదని తెలిపెను. కృష్ణుని వచనానుసారము ధర్మరాజు, అశ్వత్థామ వధింపబడెనిని, హత: అనే మాట జోడించి అబద్ధము మీద నిజమనే లేపనము రాసేడు జీవితార్థము అబద్ధమాడుట వలన పాపమంటదను కృష్ణుని వచనములు శాస్త్రవిరుద్ధముకావు. కృష్ణుని చరిత్రలో యెచ్చుటా, లోపము కనిపింపవు.

ద్రోణ వధానంతరము పాండవ పక్షమున తీవ్రమైన అంత:కలహము చెలరేగినది. అర్జునుని తిరస్కార వాక్యములకు అందరూ చికాకు పడ్డారు. ద్రుష్టద్యుమ్నుడు, సాత్యకుల మధ్య బయలు దేరిన వాగ్యుద్ధము గదాయుద్ధముగా పరిణతిచెందగా, కృష్ణుడే అతి కష్టముతో వారిని ఆపుతాడు.

తండ్రి శోచనీయమైన మృతికి అశ్వత్థామ అత్యంత కుసితుడయ్యెను. శత్రుపక్షమును నాశనము చేయటకాతడు భీషణమైన నారాయణాస్త్రము ప్రయోగింపగా రణక్షేత్రము 'త్రాహి' 'త్రాహి' అను రసములతో నిండిపోయెను. కృష్ణుడు సైన్యముచే అస్త్రములను నేల పడవైచి, రథములు దిగునట్లు, చేయకుండిన యెవ్వరూ బ్రతికి యుండెడి వారుకాదు. బలదర్పితుడైన భీముడు అస్త్రములను పరిత్యజింప కుండుట వలన పెద్ద ఆపద తలపింపుచుండగా కృష్ణుడు బలవంతముగా అతనిని రథమునుంచి నేలకు లాగి, అస్త్రములను పారవేయించి రక్షించెను. నారాయణాస్త్రమును యెట్లు వ్యర్థపరచుటయో కృష్ణునకు తెలుసు కనుకనే అందరూ రక్షింపబడ్డారు.

కౌరవ పక్షమున కర్ణుడు సేనాధిపతిగా అభిషిక్తుడై అతివిక్రమముతో పాండవ సైన్యము నాశనము చేయసాగెను. కర్ణునిచే ఘోరక్తులుగా అవమానించబడి యుధిష్టిరుడు. తిరిగి వచ్చి, అతడు, విచారముతోను, క్షోభతోను అర్జునుని, దూషింపంగా, అర్జునుడు

అన్నను వధింతునని సిద్ధపడెను. తనగాండీవమును తిరస్కరించుచూ వానిని వధింతునని అర్జునుడు ప్రతిన పూని యుండట వలననే ఆతడు అన్నపై కత్తి దూసేను. కృష్ణుడు ఆతనిని ఆపి, గురుజనులను నిందించుట, వధించుటతో సమానముగా అర్జునుడు కఠోరమైన భాషతో అన్నను నిందించి ప్రతిజ్ఞపాలించెను. అనంతరము అతడు భతృసాదకు అనుగొచనముతో ఆత్మహత్యకావించుకొనుటకు ప్రయత్నింపగా కృష్ణుడే మరల ఆతనిని ఆపి, ఆత్మస్తుతి, ఆత్మహత్యతో సమానముగా ఆతడట్లు చేసెను.. విచారము,సిగ్గు, క్షోభలతో వారిని ప్రకృతిస్థులను కావించెను. కృష్ణుడే ఇతురలెవ్వరూ పాండవులను ఇట్టి సంకట పరిస్థితుల నుంచి రక్షింపలేక పోయెడి వారు.

యుద్ధపు పదిహేడవదినమున కర్ణుని వధించుసంకల్పముతో కృష్ణార్జునులు రథము నధిరోహించిరి. కృష్ణుడు పదేపదే కర్ణుని దుష్కృత్యములను వర్ణించి అర్జునుని ఉత్తేజితుని కావించెను. కర్ణార్జునుల ద్వైరథయుద్ధము ఆరంభమయ్యెను. చాలా సేపుఘోరమైన సంగ్రామము జరిగిన పిదప హటాత్తగా కర్ణుని రథచక్రము భూమిలో కూరుకు పోయెను. క్షోభతోను, ధు:ఖముతోను కర్ణుని కన్నులు కన్నీటితో నిండిపోయేయి. అతడు అర్జునుని ముహూర్తకాలము సమయమడిగి, ధర్మయుద్ధపు పద్ధతిని తెలుపగా అతని వేడికోలుకు అర్జునుని, మనస్సు ద్రవింపకుండా కృష్ణుడు, "రాధేయ! మా సౌభాగ్యవశమున నీవు ఈనాడు ధర్మము స్మరింపుచున్నావు. నీచమైన బుద్ధులు కలవారు ఆపదలలో దైవమును దూషింతురే కాని తాముచేసిన దుష్కర్మలను స్మరింపరరు. భీమునికి విషము తినిపించిననాడు, ద్రౌపదిని నిండు సభలో అవమానించిన నాడు, వారణాశిలో తల్లితో పాండవులను కాల్చి చంపదలించిన నాడు, పాండవుల రాజ్యభాగము ఇవ్వక తిరస్కరించిననాడు, బాలకుడైన అభిమన్యుని యోధాన యోధులు చుట్టిముట్టి వధించిననాడు, నీ ధర్మము యెచ్చట దాగున్నది?"

శ్లో॥ యచ్చేష ధర్మస్తత్ర న విద్య తేహి।
కిం సర్వధా తాలు నిశోషతేన॥ క 91/12

"ఆపనులు చేయునాడు ధర్మము యొక్క అవుసరములేక నేడు 'ధర్మము' 'ధర్మమని' గొంతుక ఆరిపోవునట్లు అరచి లాభమేమి? అని తీవ్రమైన భాషతో మందలించెను."

సమస్త విషయములను వినుచున్న అర్జునుడు ద్విగుణికృత ఉత్సాహమతోను, కోపముతోను, మహాస్త్రమును ప్రయోగించి కర్ణుని మస్తకచ్ఛేదము కావించెను.

మహాయుద్ధపు ఆఖరి దినమున శల్య వధానంతరము, దుర్యోధనుడు రణక్షేత్రమునుండి పారిపోయి ద్వైపాయన హ్రదమున తలదాజుకొనెను. ఈ వార్త

తెలుసుకొని పాండవులచ్చటుకు వచ్చిరి. పాండవుల యెత్తి పొడుపులకు ఓర్చుకొనలేక దుర్యోధనుడు బయటకు రాగా ,ధర్మరాజు తమలో యే ఒక్కరితోనైనా పోరాడిగెలిచిన రాజ్యము పొందుదువనెను. ధర్మరాజు యొక్క ఈ తెలివి తక్కువ మాటలకు కృష్ణుడు, కోపముతో, "యుదిష్టిర మహారాజా! భీముడు కాకా మరియెవ్వరి నైన దుర్యోధనుడు ఆహ్వానించిన మీ గతియేమగును? విధినీ నుదుట చిరకాలము అరణ్యవాసమే వ్రాసినటులున్నది" అని మందలించెను.

అభిమానధనుడైన దుర్యోధనుడు యెవ్వరినీ పేరు పెట్టి పిలవక పోవటచే భీముడు గదాహస్తుడై ముందుకు వచ్చెను. అదృష్టవశమున భావావేశ పరుడైన యుధిష్టిరుడు ప్రమాదము తప్పించుకున్నాడు. కృష్ణుని సలహా తీసుకొనకుండా యుధిష్టిరుడు స్వబుద్ధితో చేసిన పనుల వల్ల మంచి ఫలితములు కలుగలేదు.

గదాయుద్ధపు నియమము ఉల్లఘించి భీముడు దుర్యోధనుని నేలకూల్చగా బలరాముడు కోపముతో హలాయుధముగ్రహించి భీముని దశచనగా, కృష్ణుడే యెన్నో సాతంతన వాక్యములతో ఆతనిని ఆపెను. కృష్ణుడు అచ్చట లేక పోయిన భీముడు రక్షింపబడేవాడుకాదు.

భూమిపై కూలిన దుర్యోధనుడు నడుము విరిగిన సర్పమువలె వొద్దిరా శరీరమును యెత్తి కృష్ణునితో, "ఓ కంసుని బానిస కుమారుడా! నీ దురాలోచన వలననే నా ఊరుభంగమైనది. నీవె అర్జునిచే భీమునకు సైగచేసితివి. నేను చూడలేదనుకొనుచున్నావా? శిఖండిని ముందుంచుకొని అర్జునునిచే భీష్మపితామహుని నేలకూల్చితివి. ధర్మరాజుచే అభధ్ధమాడించి ద్రోణాచార్యుని నిరస్త్రుని కావించితివి. కర్ణుని వైజయంతి అస్త్రమును ఘటోత్కచునిపై ప్రయోగింప చేసితివి. భుజములు తెగిన భూరిశ్రవుని సాత్యకిచే చంపంచితివి. రథచక్రము భూమిలో కూరుకొని పోగా అర్జునుని సమయమడుగు చున్న కర్ణుని, నీవే ఉత్తేజకరమైన మాటలని వధించితివి".

శ్లో॥ త్వయా పునర నార్యేణ జింఘు మర్గేణ పార్థివా:।
స్వధర్మ మను తిష్ఠం తో వయంచన్యో ఘా తితా:॥ శల్య 61/38

"స్వధర్మ నిరతుడైన రాజులను, నన్ను నీవే అన్యాయముగా వధింపచేసితివి "అని పలికెను.

దుర్యోధనుని వచనములు అసహనము, క్షోభపూరితమునైన తిరస్కార పూరితములయ్యును, కృష్ణుడు మాత్రమ, స్థిరచిత్తుడై దుర్యోధనుని దుష్కర్మలను తెలిపి, తుదకు –

శ్లో॥యాన్య కార్యాణి చాస్మాకం కృతానీతి ప్రభాషసే!

నైగుణ్యేన తనా త్య ర్థం సర్వంహి తదనష్టితమ్ ॥ శల్య 61/47

"మేము చేసినవిగా నీవు ఉదహరించిన దుష్కర్మలన్నియూ మీరాచరించిన దుష్కృత్యములు ప్రతీకారములని తెలుసుకొనుము" అని వచించెను.

కృష్ణుని ఈ మాటలు, అతడు, "శఠెశాఠ్యం సమాచరెత్" అన్న నీతినే అనుసరించే వాడని తెలుస్తుంది. ప్రయోజనము కలిగిన దేవతలు, గంధర్వులు, సిద్ధులు, దర్యోధనుని యశస్సు కీర్తింపుచుండగా పాండవులు తమ అన్యాయ కార్యమునకు విషణ్ణహృదయులైరి. వారి విచారము పోగొట్టుటకు కృష్ణుడు, "న్యాయముగా యుద్ధము చేసిన మనము విజయముపొందలేము. అందువలననే అట్టి సలహానిచ్చితిని. ఈ విధముగా శత్రువును నాశనము చేయుట పాపము కాదు." అని అంటాడు.

శ్లో॥ సద్భిశ్చానుమత: పింధా: స సర్వై రనుగమ్యతే॥

"సాధుపురుషులు కూడా అనుసరించు మార్గము ఇది. అందరూ ఈ మార్గమునే ఆమోదింతురు." అని ఉత్సాహపరిచెను.

పార్ధసారధి కృత్యము ఇంచుమించు పూర్తిఅయినట్లే. యుద్ధపు ఆఖరి దినపు సాయంకాలము పాండవులు దుర్యోధనుని శిబిరము ప్రశేశించుచుండిరి. శిబిరద్వారమున ఉపస్థితులైన తరువాత కృష్ణుడు అర్జునునితో గాండీవతూణీరములతో ముందుగా రథము దిగుమునెను. తాను అతని తరువాత దిగుదునని పలికెను. కృష్ణుడు దిగినవెంటనే కపిధ్వజము అంతర్హితము కాగా, వాహనములతో రథము భస్మమయ్యెను. అందరూ ఆశ్చర్యముతో ఈ దృశ్యము చూడసాగిరి. విస్మితుడై అర్జునుడు కారణమడగుగా, కృష్ణుడు ద్రోణ, కర్ణుల ఆగ్నేయాస్త్రములతో నీ రథము పూర్వమే దగ్ధమైనది. నేను రథముపై వుంటిని కనుక బూడిదయై నేల కూలిపోలేదు. అని పలికి, అనంతరము అందరినీ ఆనందముతో కౌగలించుకొని జయము పొందినందులకు తగిన విధముగా పొగడిన, ధర్మరాజు

శ్లో॥ ఉపప్లావ్యే మహర్షిర్మే కృ ష్ణో ద్వైపాయనో బ్రవీత్॥
యతోధర్మస్తతో కృష్ణో యత: కృష్ణ స్త తేజయ: శల్య 62/32

"ఉపప్లావ్య నగరమున మహర్షి కృష్ణ ద్వైపాయనుడు నాతో, "ధర్మయెచ్చటనుండనో కృష్ణుడచ్చట నుండును. కృష్ణుడెచ్చటనుండనో జయము కూడా నచ్చటనే ఉండును. అని తెలియజేసెను. (నీ ప్రసాదముననే నేడు మేము యుద్ధమనెడి సాగరమును దాటితిమి అని తమ కృతజ్ఞత తెలియజేసెను."

యుద్ధమైతే పూర్తి అయ్యింది కాని, పుత్రశోకాతురుడైన గాంధారీ ధృతరాష్ట్రుల ముందు యే విధముగా నిలువగలనని యుధిష్టిరుడు భయపడసాగెను. ముఖ్యముగా

అన్యాయయుద్ధమున దుర్యోధనుని వధించి నందులకు తపస్విని యైన గాంధారి వారిని శపింప వచ్చు నన్న భయంతో అతని ముఖము వాడిపోయెను. ఈ ఆపదను దాటుటకు కూడా యుధిష్ఠిరుడు కృష్ణుని శరణాపన్నుడయ్యెడు, "కృష్ణా! నీవే మాకు చుక్కాని వంటివాడవు. కాకపోయిన ఈ యుద్ధమందు జయమును పొందుదుమని కల్పనలో కూడా భావించెడివారముకాదు. మమ్ములను రక్షించుటకు కౌరవుల యెన్నో కఠినమైన వాక్యములను సహించితివి. గాంధారి కోపముతో జయమును పొందితిమన్న మా ఆశ అడియాస కాకుండ నీవే ఉపాయమాలోచింపుము. మహాప్రాజ్ఞా! నీవు తప్ప మరెవ్వరూ ఆ తపస్విని కోపము చల్లార్చజాలరు."

యుధిష్ఠిరుని కోరిక మన్నించి కృష్ణుడు రథము నధిరోహించి హస్తినానగరమునకు బయలుదేరెను. మహర్షి కృష్ణద్వైపాయునుడు కూడా ముందే గాంధారీ ధృతరాష్ట్రులను చేరెను. కృష్ణుడు ధృతరాష్ట్రుని గృహము ప్రవేశించి, మహర్షికి, ధృతరాష్ఘునకు, గాంధారికి నమస్కరించి, ధృతరాష్ట్రుని చేతులలో చేతులుంచి కన్నీటితో భారతా! మీకు తెలియన దేమున్నది. ధర్మపరాయణులై పాండవులు యెన్నో క్లేశములనుభవించియూ, సంధికై యెన్మో ప్రయత్నములు చేసిరి. వారిదూతగా కురుసభకు వచ్చి కులక్షయమును ఆపుదని నేను పలికిన వచనములు కూడా వింటిరి. భీష్ముడు, ద్రోణుడు, విదురుడు మొదలైన విజ్ఞుల హితవచనములన్నియూ వ్యర్థములైనవి విధివైపరీత్యము వలన శాంతి స్థాపింపబడలేదు. కర్మఫలము ననుసరించి మనుష్యులు మోహగ్రస్థులగుదురు. నీవు కూడా అటులనే మోహగ్రస్థుడవైతివి. ఇందు పాండవుల దోషమేమియూ లేదు. ఆత్మాపరాధమునకు ఫలితమును అనుభవించవలెను. పాండవుల యెడ అసూయపడ వలదు. మీ వంశపరంపర, పిండప్రాప్తి పాండవుల యొక్క శుభములపైననే ఆధారపడియున్నది. వారియెడప్రసన్నులు కందు ఈ మర్మాంతికమైన కులక్షయమున మీ యొక్కయూ, గాంధారి యొక్కయూ శోకము విషయము ఆలోచింపుచూ ధర్మరాజు హృదయము దివారాత్రములు దగ్ధమగుచున్నది. ఆతని శ్రద్ధా భక్తులు మీకు తెలియనివి కావు. సిగ్గుతోను, ధు:ఖముతోను ఆతుడు మీకు ముఖము చూపలేకపోవుచున్నాడు." అని పలికి మరల గాంధారితో-

ఓ సాధ్వీమణీ! నీ వంటి ధర్మపరాణులెవ్వరున్నారు? నాడు కురుసభలో కుమారునకు నీవు తెల్పిన ఉపదేశవాక్యములను అతడు గ్రహింపలేదు. విజయార్థియై వచ్చిన కుమారునకు నీవే ధర్మస్తతోజయ: అని తెలిపితివి. నీ ఆశీర్వాదమే నిజమైనది. శోకమును పరిత్యజింపుము. నీవు క్రోధముతో వీక్షించిన లోకమే భస్మమగును. పాండవులకు కీడుతలపెట్టకుము. ఇదే నా ప్రార్థన అని ప్రార్థించెను.

కృష్ణుని వచనముల వలన గాంధారీ ధృతరాష్ట్రుల కోపము కించిత్తు ఉపశమించినది. ధృతరాష్ట్రుని చేతులు పట్టుకొని కృష్ణుడు ధు:ఖించుట ఆతడు కఠినాత్ముడు

కాదనియూ, కర్తవ్యము యెడల యెంత పట్టుదలయున్న నూ, శోకమార్తుడైయున్న గాంధారీ ధృతరాష్ట్రులను చూచి ఆతని మనస్సు కూడా చలించినదనియూ స్పష్టమగుచున్నది.

గాంధారీ ధృతరాష్ట్రులను ఓదార్చినతరువాత, యోగబలమున అశ్వత్థామ ఉద్ధేశ్యమును తెలుసుకున్న కృష్ణుడు వెంటనే వ్యాసుని వద్దను, ధృతరాష్ట్రుడు, గాంధారివద్దను అనుమతి గ్రహించి బయలు దేరెను.

ఇటు అశ్వత్థామ ఆరాత్రి పాండవ శిబరము ప్రవేశించి, కృష్ణుడు, పాండవుల అనుపస్థితి అవకాశముగా గ్రహించి, ద్రుష్టధ్యుమ్నుడు , శిఖండి మొదలైన, పాంచాల వీరులను, ద్రౌపది ఐదుగురు కుమారులను, నిద్రలోనున్న వారిని వధించి, పాండవుల భయముతో భగీరథీ తీరమున తలదాచుకొనెను. శోకముతో నున్న ద్రౌపది ప్రేరణతో భీముడు ఆతనిని బంధించి తెచ్చుటకు వాయువేగముతో బయలు దేరెను. ఈ వార్తనువిన్న కృష్ణుడు, అశ్వత్థామ వద్ద నున్న బ్రహ్మశిరో అస్త్రవిషయము ధర్మరజునకు తెల్పి అర్జునునితో, తానే రథమునడుపుచూ భీముని అనుసరించెను. కృష్ణుని అనుమానము నిజమైనది. కృష్ణుని ఆదేశానుసారము అర్జునుడు అస్త్రతేజమున ఉపసంహరింపక పోయిన ప్రళయమే సంభవించెడిది. వ్యాసాది మునుల ఆదేశానుసారము అశ్వత్థామ అస్త్రమును ఉ పసంహరింపలేక తుదకు ఉత్తరాగర్భస్థ శిశువుపైకి మరల్చెను. కృష్ణుడు వెంటనే ఆ అస్త్ర దగ్ధశిశువును బ్రతికింతునని,ఆతడే పాండవుల వంశోద్ధారకుడగునని ప్రతిజ్ఞచేసేను. కా పురుషుని వలె ఈ నీచ ప్రవర్తనకు కృష్ణుడు అశ్వత్థామను, కుష్టరోగముతో, తోడెవ్వరూ లేకుండా మూడువేల సంవత్సరములు అడవులలో తిరుగుమని శపించెను.

శతపుత్ర హంతకుడైన భీముని అవకాశము లభించిన ధృతరాష్ట్రుడు దయదలిచి వదలడని కృష్ణుడు ముందుగానే గుర్తించెను. పాండవుల వనవాస కాలమున దుర్యోధనుడు లోహముతో భీముని బొమ్మ ఒకటి చేయిపించి, అదేప్రతిపక్షముగా గుర్తించి గదాయుద్ధము అభ్యసము చేయుచుండెడివాడు. క్రోధముతోను, ధు:ఖముతోను దాశాజ్ఞానము కోల్పోయిన ధృతరాష్ట్రుడు యుధిష్టిరుడు కురుక్షేత్ర మహాశ్మసానమున నమస్కరింపగా అతడు భీముని స్నేహాలింగనము చేసికొనుటకు, తన కోరిక తెలిపెను. ధృతరాష్ట్రుని అభిమతము గ్రహించిన కృష్ణుడు లోహప్రతిమను ఆతని ముందుంచెను. మహాబలవంతుడైన ధృతరాష్ట్రుడు దానిని కౌగలించుకొనగా అతిని బాహువులు, గుండెల పీడనముతో ఆ విగ్రహము చూర్ణ విచూర్ణమయ్యెను. ఆ వేగమునకు ధృతరాష్ట్రుని నోటి నుండి రక్తము స్రవింపసాగెను. అతడు నేలపై కూలి పోయెను. కొంతసేపటికి తెప్పరిల్లి భీముని కొరకై విలపించసాగెను. అంత కృష్ణుడు అతనికి తిరస్కార పూర్వకముగా యధార్థము తెలియజేసేను. ఈ సంఘటనతో, ధృతరాష్ట్రుడు మిక్కిలి సిగ్గుపడెను. కృష్ణుడాతనిని మృదువుగా మందలించుచూ, రాజా! శాస్త్రజ్ఞుడవు, వివేకవంతుడవు అయినను స్వాపరాధములను

స్మరింపక యేల కుపితుడవగుచున్నావు.? పుత్రుల యెడల పక్షపాతము పూని హితుల సదుపదేశములను లెక్కపెట్టవైతివి. నీపాపపు తలంపులను, కుమారుల దుష్కర్మలను తలచుకొనుము. నిన్నే నమ్ముకున్న పాండవులయెడ యెట్ల వ్యవహింరితివో స్మరింపుము. అని పలుకగా, ధృతరాష్ట్రుడు నిజదోషములను అంగీకరించి, భీముని, అర్జునుని, నకులుని, సహదేవుని, సస్నేహముగా ఒడలు నిమిరి యేడ్చుచూ, ఆశీర్వదించెను.

కృష్ణుడుతోడు రాగా పాండవులు గాంధారిని సమీపించిరి. గాంధారి పాండవుల అపకారము తలపెట్టకపోయినా ఆమె దృష్టిపడగానే యుధిష్టిరుని చేతిగోళ్ళుమాడి కుత్సితములయ్యెను. వ్యాసుడు పదే పదే స్వాంతన వాక్యములుతో ఓదార్చుచున్ననూ స్వస్తురాలను కావించలేకపోయెను. ధు:ఖముతో ఆమె హృదయము నిధీర్ణమగుచుండెను. పలుమార్లు మూర్ఛిల్లుచుండెను. హతబాంధువులు, వైధవ్యము పొందినవారు అయిన కోడండ్ర ఆర్తనాదములతో ఆమె శోకము భరింపరానిదయ్యెను. మహాస్మశానమున పుత్రుల యొక్కయు చిన్న దేహములను గాంచి ఆమె మతి చలించినట్లు ప్రవర్తింప సాగెను. ఈ మహాయుద్ధమునకు కృష్ణుడే కారణమని ఆమె అతనిని శపించెను. :- కేశవా!నీవు ఊహాతీతమైన శక్తివాడు వైనను యేల ఈ లోక క్షయకరమైన యుద్ధమును ఆపలేదు.? నీవు ఉపేక్ష వహించితివి. ఆపగల వాడవయ్యును ఇచ్చా పూర్వకముగా సర్వనాశనము చేయించితివి. దీనికి నీవు తప్పక ఫలితమును పొందెదవు. చక్రధరా! పాతివ్రత్యమున సంచితమైన నా పుణ్యఫలముతో నిన్ను శపించుచున్నాను. నేటికి 35 సంవత్సరముల తరువాతా నీ జ్ఞాతులుకూడా తమలో తాము పోరాడుకొందురు. నిర్మూలమగుదురు. నీవుకూడా బంధువలను, పుత్రులను పోగొట్టుకొని అడవులతిరిగుచూ శోచనీయమైన మృతిని పొందెదవు. కురవంశపు విధవలవలనెనే నీ వంశము యొక్క స్త్రీలు కూడా వైధవ్యము పొంది ఆర్తనాదములు చేయుదురు.

కృష్ణుడు ఈ శాపమును విని చిరునవ్వుతో, "నేను తప్పమరి యెవ్వరూ సృష్టికులమును నాశనము చేయజాలరు. ఇట్టి అవస్థ కలుగునని నేను ముందే ఊహించితిని," అనిపలికెను.

గాంధారి శాపమును విని పాండవులు మిక్కిలి వ్యధను చెందిరి. కృష్ణుడు కూడా క్షోభతోను కోపముతోను, గాంధారితో, "గాంధారీ" ! లెమ్ము! విచారింపుకుము నీ అపరాధము వలననే కురువంశము నశించినది. దురాత్ములైన నీ కుమారుని దుష్కర్మల అంతరాళమున నీ దుష్కర్మలుకూడా కలవు. నేడు నీవు స్వాపరాధములను మంచిపనులుగానే భావించుచున్నావు. నీ పాప కృత్యములను నా పై మోపి శపించుచున్నావు. నీ వంటి రాజపుత్రికలె ఇట్టి దురాత్ములైన కుమారుల గర్భమున ధరింతురు" అని కృష్ణుడు పలికిన తీవ్రవచనములకు శోకవ్యాకులమైన గాంధారి మౌనము వహించెను.

కోపించిన కృష్ణుని వచనములతో యవ్వనములో గాంధారి దుష్కృత్యము (గర్భపాతచేష్ట) చూపుచున్నవా?

యుద్ధమున చనిపోయిన వీరుల పారలౌకిక క్రియలు ఆచారింపబడినవి. విచారసముద్రమున నిమగ్నుడైన యుధిష్టిరుని, వ్యాసుడు, కృష్ణుడు, భీముడు, ద్రౌపది యెన్నో యుక్తి తర్కములతోను, స్వాంతనవాక్యములతోను ప్రకృతిస్తునికావించిరి. అందరూ వెంటరాగా ధర్మరాజు హస్తినానగరము ప్రవేశించెను. రథారోహుడై కృష్ణుడు కూడా అతనిని అనుసరించెను. సింహాసనము నధిరోహించి ధర్మరాజు చేతులుజోడించి కృష్ణుని స్తుతించెను. కృష్ణుని అనుగ్రహముతో తన రాజ్యమును పొందెనని పదే పదే కృతజ్ఞత తెలిపికొని కృష్ణుని చిరప్రసన్నుని కావించెను.

కొద్ది రోజులలోనే రాజ్యశాసనమునకు తగిన యేర్పాట్లు కావించి, ఒకనాడు, ఉదయము ధర్మరాజు వినీత భావముతో

శ్లో॥ దదర్శ కృష్ణ మాసీనాం నీల మేఘ సమద్యుతిమ్! ఇత్యాది శా 45/ 13–46

మణి కాంచన భూషితమైన ఊయలపై కూర్చున్న నీల మేఘశ్యాముడైన కృష్ణుని చూచెను. అతడు వివిధ అలంకారములతోను, పీతాంబరముతోను, కౌస్తుభమణితోను అప్పుడే ఉదయించిన సూర్యునివలె ప్రకాశించుచుండెను.

యుదిష్టిరుని కుశలప్రశ్నలకు కూడా యెట్టి ప్రత్యుత్తరము ఇవ్వక మహాయోగ ధ్యాన నిమగ్నుడై యుండెను. స్తుతి వాక్యములతో కొంతసేపటికి ధ్యాన భంగము అయిన పిదప ధర్మరాజు కారణమడుగగా కృష్ణుడు–

శ్లో॥ శరతల్ప గతో భీష్మ: శ్యమ్య న్ని హుతా స న:!
మాంధ్యాతి పురుష వ్యాఘ్రస్త తోమే తత్‌గతం మన: శా 46/11

“అరిపోవుటకు సిద్ధముగా ఉన్న అగ్నివలె శరశయ్యాగతుడు, పురుషవ్యాఘ్రము అయిన భీష్ముడు నన్ను ధ్యానించుచున్నాడు. అందులన నా మనస్సు ఆతనిని సమీపించినిది” అని తెలిపెను.

కృష్ణుడు మరల ధర్మజునితో భీష్ముడు కొద్దికాలములోనే దేహత్యాగము చేయుననియు, ఆతడు మరణించిన పృధిని ఒక మహాజ్ఞానిని కోల్పోయి తామసాచ్ఛన్న మగుననియు తెలిపి, ఆతని వద్ద ధర్మజ్ఞాన విషయములను అడగి తెలుసుకొనుమని ఆదేశించెను. అశ్రులోచనుడైన యుధిష్టిరుడు ఆతనిని కూడా తమతో రమ్మని ప్రార్థించెను. అనంతరము కృష్ణుడు, సాత్యకి, కృపుడు, పాండవులు రథారూఢలై భీష్ముని వద్దకు బయలుదేరిరి. ఇచ్చట నారదుడు, వ్యాసుడు, సుమంతుడు, జైమిని మొదలైన ఋషులు పరివేష్టించి యుండ చుక్కల మధ్య చంద్రునివలె ప్రకాశించుచూ భీష్ముడు యేకాగ్రచిత్తముతో

కృష్ణుని ధ్యానించుచుండెను. ఆ సమయమున స్వయముగా కృష్ణునే తన యెదుట చూచి భీష్ముడు అపారమైన ఆనందమునుభవించెను. భక్తశ్రేష్టుడైన భీష్ముడు కృష్ణుని అనుగ్రహముతో ఆతని దివ్య రూపము సందర్శించి కృతార్థుడయ్యెను.

కుశల ప్రశ్నానంతరము కృష్ణుడు భీష్మునితో, "పురుషశ్రేష్టా! నీ అనంతరము పుడమి జ్ఞానశూన్యము కానున్నది. జ్ఞాతుల మృతికి యుధిష్టిరుడు శోక మోహావిష్టుడై వున్నాడు. నీవు ధర్మార్థయుక్తములైన ఉపదేశము చేసి ధర్మరాజు శోకము ఉపశమింపజేయము" అని పలుకగా భీష్ముడు ఈ పనికి కృష్ణుడే తగిన వాడని, తాను శ్రోతగా ఉందునని పలుకగా కృష్ణుడు,''మహానుభావా! నిన్ను యశస్విగా చూడదలంచుచున్నాను. నా జ్ఞానము నీలో ప్రతిఫలించుగాక. నీ కీర్తిచిరస్థాయి యై నిలుచుగాక! జిజ్ఞాసువైన ధర్మరాజునకు:–

శ్లో॥ వేద ప్రవాద ఇవతే స్థాప్యతే వసుధాతవే॥ శా 54/29

నీవు తెల్పుఉపదేశములు పుడమిపై వేదవాక్యముల వలె పూజింపబడుగాక.

అనంతరము యుధిష్టిరుని అసంఖ్యాకములైన ప్రశ్నలకు భీష్ముడు తెలిపిన ఉపదేశములు, ప్రాచీన గాధలతో శాంతి పర్వము, అనుశాసనిక పర్వము ఉజ్వలతను పొందినవి.

ఆఖరి ఘడియలలో పరమబ్రహ్మాజ్ఞానముతో భీష్ముడు కృష్ణుని దర్శించుచూ పంచభౌతిక దేహమును త్యజించెను.

ఇటువంటి తనవీరకుమారుడు యెట్లు శిఖండి బాణముకుశరశయ్యను అలంకరించెనని గంగ విలపింపగా కృష్ణుడు, దేవీ !నీకుమారుడు అష్టవసువులలో ఒకడు శాపవశమున మనుష్యదేహము తాల్చెను. ధనుంజయుని బాణములతో ఇచ్ఛామృతి పొందగలగు ఆ మహాపురుషుడు శరశయ్యగ్రహించెను. పరమగతిని పొందెను. అని ఆమెను ఓదార్చెను.

భీష్ముని మరణానంతరము యుధిష్టిరుడు మరల శోక నిహ్వాలుడుకాగా కృష్ణుడాతనితో, "మహారాజా! పరలోక ప్రాప్తిచెందిన వారి గురించి శోకించిన లోకాంతర వాసులైన ఆ బంధువులు కూడా శోకసంతప్తులగుదురు. యజ్ఞములు, పూజలు, దాన దక్షిణాది సత్కర్యము లాచరించి శోకముక్తుడవు కమ్ము. అని ఉపదేశించెను. వ్యాసమహర్షి కూడా అటులనే భోధించి అతనిని అశ్వమేధ యాగము చేయమని తెలిపెను."

మహామునియైన ఉపమన్యుని వద్ద దీక్షనుపొంది కృష్ణుడు కఠోరమైన తపస్సును కావించెను. అతని తపస్సునకు సంతసించి మహాదేవి ఉమ, శంకరుడు వరము లిచ్చిరి. ఆపరప్రభావమువలననే కృష్ణుడు యోగీశ్వరుడయ్యెను. కృష్ణునకు పదహారు వేలమంది

భార్యలు. అసంఖ్యాకులైన పుత్రులు, పౌత్రులు కలరు.

బ్రహ్మణుల ఆచరణకు కుపితుడైన కృష్ణుని కుమారుడు ప్రద్యుమ్నుడు, ఒకనాడు తండ్రిని, బ్రహ్మణులను యేల గౌరవించువలెనని ప్రశ్నించెను. కృష్ణుడు బ్రాహ్మణుల మహత్యము తెలుపుచూ, తన జీవితములోని సంఘటనలే ఒకటి తెలిపెను. కోపస్వభావము కల దుర్వాసుని, అతని ప్రవర్తనకు ఓర్చుకొని, నవ్వుముఖముతో ఆదరించి, కడకు ఆతనిని ప్రసన్నుని చేసి యెట్లు వరములు పొందెనో కుమారునకు తెల్పి, యెన్నడూ బ్రాహ్మణులను అవమానింపవలదని ఉపదేశించెను. మహర్షి దూర్వాసుడు తాను తిన్నగా మిగిలిన యెంగిలి పాయశము శరీరమున పూయమనగా కృష్ణుడు అరిపాదములు తప్ప శరీరమంతయూ లేపనము కావించెను. ఇది చూచిన దూర్వాసుడు అరికాలిలో గాయముకాగా కృష్ణుడు మృతి నొందునని తెలిపెను.

కుమారునితో ఇట్లు బ్రాహ్మణభక్తి కలగియుండుట, రాజసూయ యజ్ఞమున స్వయముగా బ్రాహ్మణల కాళ్ళు కడుగు కార్యమును గ్రహించుట బట్టి ఆతడు నాటి సమాజస్థితి మర్యాదలను ఉల్లఘించ లేదని తెలుస్తుంది.

భీష్మమృతి అనంతరము అర్జునుడు ఒకనాడు కృష్ణునితో మహాయుద్ధ సమయమున ఆతడు తెలిపిన కర్మ, జ్ఞాన, భక్తియోగములు మరచిపోయితిననియు, మరల ఉపదేశింపుమని వేడుకొనెను. యోగయుక్తుడనై అపుడు ఉపదేశించినట్లు తెలుపజాలనని కృష్ణుడు సంక్షేపముగా గీతాతత్వమును ఉపదేశించెను. మరుపుకు చికాకు పడినా, ప్రియబాంధవుడు సఖుడు, అయిన అర్జునుని కోరిక తీర్చెను. ఈ భాగమును అనుగీతాపర్వమున పిలువబడును.

అర్జునునకు ఈ ఉపదేశము చేసిన మరునాడే కృష్ణుడు ద్వారకకు బయలుదేరెను. దారిలో భృగుమహర్షి కుమారుడైన ఉదంకుడాతనిని కలసెను. యుద్ధముజరుగకుండా కృష్ణుడు కురుపాండవులసంధి కావించి యుండనని భావించిన ఉతంకుడు యుద్ధములో జరిగిన లోక క్షయమును విని, కృష్ణుడే దోషియని శపింప బోయెను. మృదువచనములతో కృష్ణుడాతనిని శాంతింప చేసి, ఇందు నా దోషమేమియూ లేదు. ధర్మసంస్తాపనార్థమే నేను మనుష్యదేహమును దాల్చితిని.

శ్లో॥ ధర్మస్య సేతుం వద్నామి చలితే చలితే॥ అశ్వ 54/16

"యుగయుగములుగా నేను అవతీర్ణుడనై ధర్మమనెడి వంతెనకట్టుచున్నాను. అని పలుకగా ఉదంకుడు విశ్వరూపము చూపుమని వేడగా, నాడు విషణ్ణ హృదయుడైన అర్జునునకు చూపిన విశ్వరూపమును ఉదంకునకు చూపి కృతార్థుని కావించెను. మరుభూమివాసియైన ఉదంకునకు కోరగానే మేఘములు వర్షించునట్లు వరమును కూడా ఇచ్చెను. ఆ మేఘములు ఉదంకమేఘములని ప్రసిద్ధిచెందెను.

ఉదంకునకు వరములిచ్చి కృష్ణుడు, ద్వారకప్రవేశించెను. అసంఖ్యాకులైన జ్ఞాతులు, బంధువుల ఆదర అప్యాయనము పొంది గురుజనులకు నమస్కరించిన పిమ్మట, వసుదేవుడు యుద్ధవార్తలను తెల్పుమని కృష్ణుని కోరెను. కృష్ణుడు అభిమన్యుని వధ వృత్తాంతము తండ్రికి చెప్పకపోయినా శోకముతో మూర్ఛపోయిన సుభద్రను చూడగానే వసుదేవుడు విషయమును అర్థము చేసుకొనెను. కృష్ణుడు తండ్రితో అభిమన్యుని గాథను తెలిపి, మనుమని మృతికి వ్యాకులపడుచ్ను తండ్రిని స్వాంత వచనములలతో ఓదార్చెను.

యుధిష్ఠిరుడు అశ్వమేధయజ్ఞము చేయసమయమున కృష్ణుడు మరల బంధుమిత్రులతో హస్తినానగరమునకువచ్చెను. ఆ సయమముననే ఉత్తరకు మృతశిశువు జన్మించెను శుభసూచకమైన శంఖధ్వని వెంటనే ఆగిపోగానే అమంగళము శంకించిన కృష్ణుడు వ్యథితహృదయముతో సాత్యకి తోడురాగా అంత:పురము ప్రవేశించెను. కుంతి, ద్రౌపది, సుభద్ర మొదలైన స్త్రీలు అతనిని చేరి విలపింప సాగిరి. అందరినోటా మధుసూధనా! రక్షింపుము. అన్న మాటలే వినపింపసాగేయి. కృష్ణుని చూడగానే వారికి ధైర్యము కలిగినది. వారిని ఓదార్చుచూ కృష్ణుడు భయపడవలదు. నా ప్రతిజ్ఞ వమ్ముకాదు. శస్త్రదగ్ధుడైన ఈకుమారుని నేను తప్పక రక్షింతును" అని బాలకుని చూచుచూ.

శ్లో॥ యధా సత్యంచ ధర్మంచ మయి నిత్యం ప్రతిష్టివౌ।
తధా మృత: శిశురయం జీవితాదభి మన్యు జ:॥ అశ్వ 69/22

"సత్యము ధర్మము నా యందు యెల్లవేళలా ప్రతిష్టితమై యుండును. ఆసత్య ధర్మముల ప్రభావమువలన మృతుడైన అభిమన్యతనయుడు పునర్జీవితుడుగుగాక" అని పలికెను.

కృష్ణుని తప: శక్తి ప్రభావము వలన మృతశిశువులో ప్రాణసంచారము కలిగెను. అందరూ ధన్యులమైతిమని కృష్ణుని నుతించిన. హస్తినాపురము ఆనందముతో అలరాలెను. యన్నో ధనరత్నములను బాలకునకు కానుకగా ఇచ్చి కృష్ణుడు ఆశీర్వదించెను. నాశనము చెందనున్న వంశమును రక్షించుచూ జన్మించెను. కావున బాలకునకు కృష్ణుడే పరీక్షిత్తుడని నామకరణము చేసేను. విష్ణుమూర్తి (కృష్ణుడు) చే రక్షింపబడెను కావున పరీక్షిత్తునకు "విష్ణురాతు" డని కూడ పేరు కలిగెను.

అశ్వమేధ యజ్ఞమునకు అన్ని యేర్పాట్లు పూర్తికాగా ధర్మరాజు కృష్ణుని పాదప్రాంతమున కూర్చుండి, "మహానుభావా! నీ పరాక్రమము బుద్ధి బలములననే మీమీ ఐశ్వర్యమును పొందితిమి. నీవే మా పరమ గురుడవు నీవు యజ్ఞదీక్ష వహించి, యజ్ఞము సంపన్నము కావించి మమ్ముపాప విముక్తులను కావింపుము. అని ప్రార్థించెను.

అంత కృష్ణుడాతనితో "మహారాజా! నీ మంచి తనమునకు మచ్చుతునకలవంటి

మాటలంటివి. నేవే యజ్ఞదీక్ష వహింప తగిన వాడవు. సర్వకార్యములందును నేను తప్పక సహాయపడుదును. " అని ధైర్యము చేకూర్చెను.

కృష్ణుని అధ్యక్షతతో యుధిష్టిరుడు అశ్వమేధయజ్ఞము పూర్తి కావించెను. కృష్ణుడు ద్వారకకు మరలెను. కురుక్షేత్ర యుద్ధమై 35 సంవత్సరములు పూర్తిఅయ్యెయి. కృష్ణుడు ద్వారకలోనే నివసించుచున్నాడు. ధర్మరాజుయెన్నో అశుభసూచనలు కావించెను. యాదవులు పరస్పరము తగవులాడు కొని యాదవకులము నశించెనను అశుభవార్తను వినెను. అతడు విచారముతో ఉద్విగ్నుడయ్యెను.

దారకుడు హస్తినా నగరమునకు వచ్చి జరిగిన ఘోర వార్తను తెలియజేసెను. బ్రాహ్మణశాపమున యాదవులు కలహములు చూచి కృష్ణుడు, గాంధారి శాపము కూడా జ్ఞాపకమురాగా దానిని సత్యముగా పరిణితి చెందునట్లు వారిని సముద్ర తీరమున తీర్థయాత్రకు పంపెను. ప్రభాసతీర్థమున యాదవులందరూ మద్యపానమత్తులై కొట్లాడుకొని పంచత్వము పొందిరి. బలరాముడు యోగమార్గమున శరీరము త్యజించుటకు ద్వారకానగరమును వదిలెను. కృష్ణుని పుత్రులు, పౌత్రులు, కూడా నాశనము చెందిరి. కృష్ణుడు వభ్రుడు, దారకుడు, బలరాముని వెదుకుచూ, జనశూన్యప్రదేవమున వృక్షమధిరోహించి యోగమవలంభించి యుండుటను చూచిరి. కృష్ణుడు వెంటనే పాండవులకీ సంగతి తెల్పి అర్జునుని పిలుచుకొని రమ్మని దారకుని పంపెను.

దారకుని హస్తినానగరరమునకు పంపి కృష్ణుడు, వభ్రుని ద్వారకా నగర స్త్రీల రక్షణ వహింపుమని పంపెను. కాని ఆతడు ముషలము యొక్క ఆఘాతము తో మరణించుట గాంచి తానే ద్వారకకు చని తండ్రియైన వసుదేవునిపై రక్షణ భారముంచి తాను మరల బలరాముని చేరెను. ఆత్యవసరమున బలరాముడు దేహము త్యజించెను.

బలరాముని దేహత్యాగానంతరము కృష్ణుడు గాంధారి శాపము, దూర్వసుని భవిష్యవాణి తలంచుకొనుచూ అరణ్యమున ఒక చెట్టుక్రింద కూర్చొని యోగ నిమగ్నుడయ్యెను. ఆ సమయమున 'జర' యను శ్యాధుడు మృగమని భావించి బాణము వేయగా కృష్ణుని అరికాలులో గుచ్చుకొనెను. తాను చేసిన తప్పుతెలుసుకొని ఆతడు క్షమింపుమని ప్రార్థించుచూ పాదములపై పడెను.

శ్లో॥ ఆశ్వాసయు స్తం మహాత్మా తనానీం।
గచ్ఛతయర్థ్యం రోదసీ ధాస్య లక్ష్యా। మౌ 4/24

అంత ఆ మహాత్ముడు వ్యాధుని ఓదార్చి పృధివి ఆకాశము తేజస్సు నిండగా ఊర్ధ్వలోకముల కేగెను.

కృష్ణుని వంటి మంచి గృహస్థుడు, రాజనీతజ్ఞుడు, దండప్రణీత, యోధుడు, ధర్మప్రచారకుడు, ధర్మసంస్థాపకుడు, తపస్వి, మహాయోగి పృధివిపై మరియెన్నడో

జన్మింపలేదు. అతడొక ఆదర్శపురుడు. ఆతని సలహా పొందకుండా యుధిష్ఠిరుడు, వుగ్రసేనుడు యే పని తలపెట్టెడి వారుకాదు.

కృష్ణుడు ముఖ్యముగా ధర్మరాజ్యము స్థాపించుటకు, దుష్కృతులను శిక్షించుటకు జన్మించెను.

యాదవులలో వృష్టి, అంధక, భోజ, కుక్కుటాది వంశములన్ననూ కృష్ణుడే యాదవేశ్వరునిగా ప్రసిద్ధి చెందెను.

జగదీశ్వరుని ఒక అవతారమే కృష్ణుడు. దేహధారణ, దేహత్యాగము రెండూ అతని లీలలే. కృష్ణుడు పరబ్రహ్మ. నరునిగా అవతీర్ణుడయ్యేడు.

కృష్ణుడు సనాతనుడైన పరబ్రహ్మయని యెన్నో స్థానములలో వర్ణించబడినది. మహాభారతమున శిశుపాలుడు తప్ప మరియెవ్వరూ దీనిని కాదనలేదు.

మహాభారతకారుడైన మహర్షి కృష్ణుడు ఆద్యంతములు లేని పరబ్రహ్మయని పదే పదే హెచ్చరించేడు. –

శ్లో॥ యెనయేష మహాబాహు కేశవ: సత్యవిక్రమ: ।
అచిత్య: పుండరీ కా క్షో నైష కేవల యానష: ॥ శా 207/ 49
సమేనహి మహాబాహు సర్వలోక నమస్కృత:।
శ్లో॥ అచ్యుత: పుండరీకాక్షో సర్వభూతాదిదేశ్వర:। శా 207/36

ఈ పుండరీ కాక్షుడు, సత్యవిక్రముడు యైన కేశవుడు ఊహకు, చింతలకు ఊర్ధ్వుడు. ఈతడు సామాన్యమానవుడు కాదు. నరదేవాధారియైన ఈశ్వరుడు. ఈ మహాబాహుడు సర్వలోక నమస్కృతుడు. సర్వభూతములకు ఆదియైన వాడు సనాతనుడు.

## 41. అంబిక -అంబాలిక:

కాశీరాజుకుమార్తెలు ముగ్గురు. అంబ, అంబిక, అంబాలిక కుమార్తెల స్వయంవర సభకు కాశీరాజు, రాజులనందరినీ ఆహ్వానించెను. యెందరో రాజులు, యువరాజులు, స్వయంవరమునకు విచ్చేసిరి. మహా వీరుడైన భీష్ముడు తన పినితల్లికుమారుడైన విచిత్రవీర్యుని వివాహము చేయసంకల్పించెను. ఆతడు స్వయంవర సభను ప్రవేశింపగా ప్రౌఢుడైన భీష్ముని చూచి రాజులు కూడా ఉద్విగ్నులైరి. ఆతడు కన్యాపాణిప్రార్థియై వచ్చెనని భావించి రాజులు కూడా పరిహాసముగా నవ్వసాగిరి. భీష్ముడు కోపించి గంభీరస్వరముతో, బలపూర్వక కన్యాహరణమును ధర్మవిదులు కూడా సముచితమైనదని అంగీకరింతురు. నేనే నీ కన్యలను నిజభుజబలముతో కొనిపోదలచుచున్నాను. కాదన్న వారితో యుద్ధము చేయుటకు సిద్ధముగా యున్నాను. బలమున్న నన్ను యెదిరింపుడు" అని పలికెను.

ఇట్లని భీష్ముడు రాజకుమార్తెలను తన రథమున ఇడికొని వెడల సిద్ధపడుచుండగా

అచ్చటి రాజులందరూ యేకమై భీష్ముని పై పడి తుదకు ఓడిపోయిరి. విజయుడైన భీష్ముడు హస్తినానగరమునకు తిరిగి వచ్చెను. ఆతడా రాజుకుమార్తెలను ముగ్గురిని తన తమ్మునితో వివాహము చేయతలపెట్టెను. వారిలో పెద్దదైన అంబ సిగ్గుపడుచూ, తాను ఇంతకు ముందే సౌభపతియైన శాల్యుని మనస్సులోనే పతిగా వరించినట్లు తెలిపి, ధర్మభ్రష్టురాలను కాకుండా చూడుడని కోరెను. ధర్మజ్ఞుడైన భీష్ముడు ఆమెను శాల్యరాజు వద్దకు పంపెను. కాని వీరశుల్కను గ్రహింపనని శాల్యుడు ఆమెను తిరస్కరించెను. ధు:ఖముతో అంబ కఠోరమైన తపస్సు చేసి దేహము త్యజించెను. ఆమెయే శిఖండిగా జన్మించి భీష్ముని వధించెను. విచిత్రవీర్యునితో అంబిక, అంబాలికల వివాహము జరిగెను. వారిరువురు పరమసౌందర్యవతులు:-

శ్లో।। తె చాపి బృహతే శ్యామె నీల కుంచిత మూర్థ్వ జే।
రక్త తుంగనఖోపేతె పీన శ్రోణీ పయోదరే।। ఆది 102/67

వారు బృహతీ పుష్పమువలె బంగారు వన్నె శరీరవర్ణము కలవారు. తుమ్మెదరెక్కల వలె నల్లటి కేశములు కలవారు. గోళ్లు రక్తి వస్త్రముతో ప్రసస్థములై యుండెడివి.

విచిత్రవీర్యుడు కూడా చాలా అందమైనవాడు. వివాహమైన యేడు సంవత్సరములకు అతడు క్షయరోగముతో మరణించెను.

సంతానము లేకుండా, శోకమగ్నులైన కోడండ్రను చూచి సత్యవతి మిక్కిలి ధు:ఖము పొందెను. ఆమె విచిత్రవీర్యుని క్షేత్రజ పుత్రుల తో వంశమును రక్షింపదలచి భీష్ముని సంతానోత్పత్తి కావింపుమని వేడికొనెను. బ్రహ్మచారియైన భీష్ముడు ప్రతిజ్ఞాభంగమునకు వెరచి సమ్మతింపలేదు. అనంతరము సత్యవతి భీష్ముని సలహాననుసరించి కృష్ణద్వైపాయనుని ఆహ్వానించెను. తల్లికోరికకు మహర్షి అంగీకరించెను. అతడు కోడద్రను సంవత్సరకాలము శుచిగా యుండునట్లు తెలుపుమని సత్యవతితో పలుకగా, ఆమె దేశములో అరాజకము వ్యాపించునని వెంటనే తన కోరిక తీర్చుమని పలికెను.

అంత వ్యాసమహర్షి తల్లితో, "ఇపుడే వధువులు గర్భధారులు కావలెనన్న వారు నా శరీరము యొక్క రూప గంధములు సహించునట్లు సిద్ధపరుపుము. అట్లు కావించిన వారు వ్రతపాలన కావించిన వారై మంచి కుమారులను పొందెదరు. శుచి వస్త్రములతో అలంకృతమై శయన గృహమున నా కొరకు యెదురు చూడుమనుము" అని తెల్పెను.

సత్యవతి రహస్యముగా అంబికకు సంగతి తెలియజేసి సమ్మతింప జేసెను. యధాకాలమున అంబిక శయన గృహము ప్రవేశించి భీష్ముని పరలోకగతునైన కరుశ్రేష్టులను స్మరించుచుండెను. మహర్షి వేదవ్యాసుని చూడగానే ఆమె మిక్కిలి భీతి చెందెను. అతని నల్లటి గాత్రవర్ణము, కపిలవర్ణపు జడలు, యెర్రటి కన్నులు చూచి

భయముతో ఆమె కన్నులు మూసికొనెను. వ్యాసుడు శయన గృహమును వదలి బయటకు వచ్చు సమయమున తల్లిని చూచి అంబిక ఆయుత హస్తి సమానమైన బలముకల కుమారుడు కలుగునని-

శ్లో॥ కింతు మాతు: సవైగుణ్యాదంధ యెన భవిష్యతి ॥ ఆది 106/10

కాని తల్లి దోషమువలన జన్మాంధుడగునని తెలిపెను.

ఆమాటలు విని సత్యవతి, అంధ సంతానము రాజ్యాధికారము పొందదు కావున మరియొక పుత్రుని ప్రసాధింపుమనిన మహర్షి సమ్మతించెను. యధాకాలమున అంబికకు ఒక కుమారుడు కలిగెను. ఆతడే ధృతరాష్ట్రుడు ఈ సారి తల్లి ఆదేశానుసారము కృష్ణద్వైపాయను అంబాలిక మందిరము ప్రవేశింప ఆమె అతని రూపము గాంచి భయముతో పాలిపోయెను. సత్యవతి వ్యాసుని అంబాలికకు పాండువర్ణము కల కుమారుడు జన్మించునని తెలిపెను. సత్యవతి ప్రసన్నురాలు కాలేదు. ఆమె మరల కుమారుని మరియొక క్షేత్రజ సంతానము ప్రార్థింపగా ఆతడు తల్లి కోరికతిరస్కరించలేక పోయెను. అంబాలిక కుమారుడు పాండురాజుగా ప్రసిద్ధి పొందెను.

సత్యవతి మరల అంబికను పుత్రసంతానము పొందుమనగా ఆమె మహర్షి ఉగ్రరూపమునకు వరచి తన దాసికి తన వస్త్రభూషణములతో అలంకరించి శయనమందిరమునకు పంపెను. వ్యాసుని అనుగ్రహము వలన ఆ దాసి దాసత్వము నుంచి ముక్తిపొందెను. మహత్ముడైన విదురుడు ఆమె గర్భమున జన్మించెను. తల్లి ప్రశ్నింపగా ముని, అంబాలిక కార్యము దాసి గర్భధారణ తెలిపి, మహాధర్మజ్ఞుడైన కుమారుడు కలగునని తెలిపి నిష్క్రమించెను.

అంబిక కుమారుడు ధృతరాష్ట్రుడు, అంబాలిక కుమారుడు పాండురాజు, దాసికుమారడు విదురుడు ముగ్గురూ విచిత్రవీర్యుని క్షేత్రజ పుత్రులే భీష్ముడే వీరికి విద్యాబుద్ధులు నేర్పించి పెద్దచేసేను. రాజకుమారులు యుక్తవయస్కులు కాగా భీష్ముడు పాండురాజును రాజ్యాభిషిక్తుని కావించెను. ధృతరాష్ట్రాది ముగ్గురు అన్నదమ్ముల వివాహములు జరిగినవి. వారు స్త్రీపుత్రులతో సుఖముగా నుండిరి పిన్నవయస్కులైన ఐదుగురు క్షేత్రజపుత్రులు, ఇద్దరూ భార్యలుకల పాండురాజు అకాలమృత్యువు పాలయ్యెను. చిన్నభార్య మాద్రి సహగమనము చేసేను . పుత్రశోకముతో అంబాలిక శోకమూర్తి ఆయ్యెను.

పాండురాజు, మాద్రుల పారలౌకిక క్రియనంతరము ధు:ఖముతో పరితపించుచున్న తల్లిని చూచి వ్యాసమహర్షి "తల్లీ! సుఖపడే దినములు గతించినవి. ఇక దు:ఖములనే అనుభవించవలసి ఉంటుంది. కౌరవుల దుర్నీతితో పృధివి ధ్వంసప్రాయమగును. కులక్షయము కాకుండనే ముందుగా తపోవనములకేగి తపస్సు కావించుము" అని సలహాఇచ్చెను సత్యవతి అంగీకరించి, భీష్ముని అనుమతి పొందెను.

పుత్రశోకార్తయైన అంబాలికతో ఆమె బయలు దేరగా అంబిక కూడా వారిని అనుసరించెను. అరణ్యముల కేగి సత్యవతి, అంబిక, అంబాలికలు కఠోరమైన తపస్సు కావించి పరమగతిని పొందిరి.

**42. గాంధారి:**

మహర్షి వ్యాసుడు ప్రారంభములోనే గాంధారి ధర్మశీలతను వర్ణింతునని తెలిపెను

శ్లో॥ విస్తరం కురువంశస్య గాంధార్యా ధర్మశీలతామ్। ఆది 1/99

హిందూదేశపు ఉత్తర -పశ్చిమ సీమాంతములో నున్న గాంధారదేశమునకు రాజు సుబలుడు. అతని కుమార్తె గాంధారి ఆమెను సుబలాత్మజ అని కూడా పిలచెడివారు. జన్మభూమిని బట్టి ఆమె నామకరణము కావించి ఉండవచ్చు.

నవ్తువమాతృకలోని 'మతి' సుబలుని కుమార్తెగా జన్మించెను. అంశానతరణాధ్యాయములో వ్యాసుడు ఇట్లు తెలిపెను.-

శ్లో॥ మతిస్తు సుబలా త్మజా। ఆది 67/160

ధృతరాష్ట్రుడు, పాండురాజుల వివాహవిషయము పితామహుడైన భీష్ముడు, విదురునితో సంప్రదించుచూ, బ్రాహ్మణుల వలన సుబలుని కుమార్తె గాంధారి శివుని వద్ద నూర్గురు కుమారులు కల్గునట్లు వరము పొందిన సంగతి తెలిపెను.

ధృతరాష్ట్రునితో ఆతని కుమార్తె వివాహము కావింప సుబలుని వద్దకు భీష్ముడు కబరుపంపెను. గాంధారరాజు సుబలుడు ముందుగా వరుని అంధత్వ విషయమై కొంత ముందు వెనుకలాడినా తుదకు కురువంశపు మర్యాద, ఖ్యాతి విని కన్యాదానము చేయుటకు అంగీకరించెను. తనను అంధుడైన వరునకిచ్చి తన తల్లి తండ్రులు వివాహము నిశ్చయించిన సంగతి తెలియగానే గాంధారి పట్టువస్త్రమును యెన్నో మడతలు పెట్టి తన కన్నులపై కట్టుకొనెను. భర్తకన్నా అధికురాలు కాకుండా పతివ్రతగా ఉండుటయే ఆమె ఉద్ధేశ్యము.

శ్లో॥ తత: సా పట్టమాదాయకృత్యా బహుగుణం తదా।
బబంధ నేత్రే స్వే రాజన్ పతివ్రత పరాయణా॥
నాభ్యసూయాం పతిమహ మిత్యేవం కృతనిశ్చయా ॥ ఆది 110/14,15

సాలంకృత సహోదరిని శకుని హస్తినానగరమునకు తీసుకొనివచ్చెను. ఆచ్చటనే గాంధారీ ధృతరాష్ట్రుల వివాహము జరిగెను. గాంధారి తన మంచి ప్రవర్తనతో అందరి మనస్సు రంజింపజేసెను.

మాతృత్వమందలి అధికమైన కోరిక గల గాంధారి చిన్నతనములోనే మహాదేవుని

మెప్పించి నూర్గురు కొడుకులు కలుగునట్లు వరముపొందెను. ఒకప్పుడు వ్యాసుడు హస్తినా నగరమునకు రాగా గాంధారి సేవాశ్రూషలతో ఆతనిని మెప్పింపగా, వ్యాసుడు వరము కోరుకొనుమనగా గాంధారి–

శ్లో॥ సావవ్రే సదృశం భర్తు: పుత్రాణాం శతమాత్మన: । ఆది 115/8

తన భర్త వంటి నూర్గురు కుమారులు కలుగునట్లు వరముకోరెను. యధాకాలమున ఆమె గర్ధవతి అయ్యెను కాని రెండు సంవత్సరములు దాటినను సంతాన ముఖము చూడలేకపోయెను. ఆ సమయమున కుంతికి చక్కని కుమారుడు కలిగెనను వార్త వినగానే గాంధారి విచారముతోను, క్షోభతోను తనకు తెలియకుండానే ఉదరముపై ఆఘాతు గావింపగా లోహపిండము వంటి మాంస పెతిక ప్రసవించెను. పొందినది చూచి ధు:ఖముతో పారవేయబోగా అచ్చట ఉపస్థితుడైన వ్యాసుడు ఆమెను వారించి సంగతి తెలుసుకొనెను. గాంధారి తాను చేసిన తప్పిదమును విశదముగా తెలుపుచూ “మహానుభావా! మీరు నాకు శతపుత్రులు కలుగ వరమిచ్చినారు. ఈ మాంసపిండిమా, నా నూర్గురు కుమారులు? అని ప్రశ్నింపగా వ్యాసుడు, సౌభాగ్యవతీ! నా మాటలు యెన్నడూ అసత్యములు కావు. ఒక రహస్య ప్రదేశమున నూరు నేతి కుండలను సిద్ధపరచుము. ఈ మాంసపిండమును శుభ్రపరచుము,” అని ఆజ్ఞాపించెను. అనంతరము మహర్షి ఆ మాంసపిండమును అంగుష్టప్రమాణమైన ముక్కలు కావించెను అవి 101 కాగా మరియొక ఖాండము కూడా తెప్పించి ఆ కుండలో వాటిని ఉంచి మూత వేయించెను. వాటినుండి వ్యాసుని దయవలన నూర్గురు కుమారులు, ఒక కుమార్తె జన్మించిరి.

ఈ వర్ణనలో కుంతికి సంతానము కలుగగానే గాంధారి, ఆమె కన్నాముందుగా గర్భవతియైనను రాజుమాతను కాలేక పోయెనని తన కుమారుడు కాక, కుంతీపుత్రుడే రాజవ్వవచ్చునని అసూయపడుటలో ఆశ్చర్య పడనవసరము లేదుగాని, ఆ ఈర్ష్యతో తన కడుపుపై కొట్టుకొని గర్భపాతము కావించు కోవడం మాత్రం మొండితనమే వ్యాసునితో తాను కావించిన కార్యము సిగ్గువిడుచి చెప్పకున్నా, ఈర్ష్య వలన జన్మించిన పాపము మాత్రము తొలిగిపోలేదు. కుంతిపుత్రుని కన్న సాధ్వియైన తల్లి జీవితమంతా ఈ పాపము యొక్క ప్రాయశ్చిత్తమే చేసుకున్నదా?

గంధారి జ్యేష్టపుత్రడు దుర్యోధనుడు, తండ్రి జీవిత దశలోనే రాజుయ్యెడు. ఇంద్రప్రస్థమునకు ధర్మరాజు రాజ్యాధికారి అయినాడు ఇతరుల ఫలమును ఆశించే దుర్యోధనుడు అతని ఐశ్వర్యమును చూచి ఓర్వలేక పోయెను. ముఖ్యముగా రాజసూయ యాగసమయమున యుధిష్టిరుడు పొందిన కానుకలు చూసి అతని కన్నుకుట్టింది. యెటులనైన ఆతని ఐశ్వర్యము హరింప నెంచి దుర్యోధనుడు తమ మామయైన శకునితో

ఆలోచించి ధర్మరాజును జూదమునకు పిలవ తలంచెను. ధృతరాష్ట్రుడు కుమారుని ఆపుటకు యెన్నోవిధముల ప్రయత్నించి తుదకు పుత్ర స్నేహాంధుడై తమ్ముని కుమారులను తానే ద్యూతక్రీడకు ఆహ్వానించెను. హస్తినానగరమున జరిగిన ద్యూతక్రీడలో ధర్మరాజు ఒక్కొక్కటి సమస్త ఐశ్వర్యమును కోల్పోవు చుండగా, ధృతరాష్ట్ర "కింజితమ్? కింజితమ్?" ఇమారు మేము గెలిచేము? అన్న స్వార్ధముతో పైశాచిక ఉల్లాసముతో ఉన్నసమయమున గాంధారి మొదలైన అంత:పుర స్త్రీలు శోకముతోను, ధు:ఖము తోను రోదింపసాగిరి.

శ్లో॥ భసతానాం స్త్రీయ: సర్యా గాంధార్య సహసం గాతా:।
ప్రాక్తోశన భైరవం తత్ర ధృష్యా కృష్ణాం సభాగతమ్॥ సభా 81/19

తుదకు యెన్నో అపశకునములు కన్పించగా, పాండవుల శౌర్యవీర్యములకు భయపడి వృద్ధుడు, ద్రౌపదిని వరము కోరుకొనుమనగా ఆమె భర్తలను దాసత్యమునుంచి మిముక్తులను కావింపుమనెను. భీతి చెందిన ధృతరాష్ట్రుడు ఆమె కోరిక తీర్చుటయే కాక పాండవుల రాజ్యము కూడా తిరిగి ఇచ్చెను. పాండవులు ఇంద్రపస్థమునుక మరలిరి. లోభపరవశుడైన కుమారుని మాటలు విని దృతరాష్ట్రుడు హితలసశ్యచనములను లెక్కింపక రెండవమారు జూదమునకు పిలువ పాండవుల వద్దకు దూతను పంపెను. ధర్మపరురాలైన గాంధారి ఇది సహింపలేక ధృతరాష్ట్రుని సమీపించి, కుమారులు శ్రేయస్సు కొరకై "దుర్యోధనుడు జన్మించిన క్షణముననే మతిమంతుడైన విదురుడు కులకళంకమైన ఈ కుమారుని త్యజింపుమని చెప్పెను. ఈ కులాధముడు పుట్టగానే సృగాలమువలె ఛీత్కారము చేసేను. ఈ పాపాత్ముని వలననే కులము ధ్వంసము చెందనున్నది. మహారాజా!నీవు నిజ దోషమనెడి అగాధమైన సముద్రములో నిమగ్నుడవు కావద్దు. అధాత్మికులైన కుమారులు వచనములను లెక్కింపకుము. నీవు ఘోరమైన కులక్షయమునకు కారకుడవు కావద్దు. కట్టిన చక్కని వంతెనను యెవ్వరు కూల్చదలంతురు? చల్లారిన మంటలలో నూనెపోయువలదు. శాంతించిన కంతీ కుమారులను రెచ్చగొట్టవద్దు. వృద్ధుడవైన నీవు బాలకుని వలె ప్రవర్తింపవలదు. కుమారులు తప్పక నశింతురు." అని తుదకు దూరపు చూపుగల ఆ నారీ రత్నము, పుత్రస్నేహముతో తప్పుదారిని పడక భర్తతో

శ్లో॥ తస్మాదయం మద్వచనాత్ త్యజ్యతాం కుల పాంశ న:
తథా తేన కృతం రాజన్ పుత్ర స్నేహాన్న రాధిప।
తస్య ప్రాప్తం ఫలం విద్ధి కులాంత కరణా య యత్ ॥ సభా 78/8,9

"రాజా ! పుత్ర స్నేహముతో నాడు త్యజింపనందున నేడు నీ కులమే నాశనము కానున్నది. నా మాటలు విని, ఇప్పుడైనను కులకళంకుడైన ఈ తనిని వర్జింపుము" అని

పలికి మరల శాంతి, ధర్మము న్యాయములయందు భక్తిశ్రద్ధలు కల నీ వివేకమును మేల్కొలుపుము. అసురుల యందు చిక్కుపడకుము. చెడ్డ పనులవలన వచ్చిన ధనలక్ష్మి, ధ్వంశకారిణి యగును. ముందుగా ఆమె నెమ్మదిగా ఉన్ననూ పిదప పుత్రపౌత్రాదులతో నాశనము చేయును. అని హెచ్చరించెను.

స్వార్థపరుడైన ధృతరాష్ట్రుని వివేకము, బుద్ధి, ఈ ఉపదేశము వలన కూడా మేల్కొనలేదు. అతడు, ఈ కులనాశనమును ఆపు శక్తి నాకు లేదు. కుమారులు కోరుకున్నదే జరగనీ! అని తప్పించుకొన జూచెను.

గాంధారి తన భర్త యొక్క చెడ్డతలంపులను బాగుగానే అర్థముచేసుకున్నది. అందువలన అతని పైశాచికమైన ఆనందమునకు కలిగే ఫలితమును కూడా స్పష్టముగా తెలియజేయుటకు వెనుకాడలేదు.

పాండవులు పన్నెడండు సంవత్సరముల అరణ్యవాసము సంవత్సరము అజ్ఞాతవాసము పూర్తిఅయినది. ఉపప్లావ్యము నుండి పాండవులు తమ రాజ్యమును తిరిగి ఇవ్వమని ద్రుపద పురోహితుని హస్తినానగరమునకు దూతగా పంపిరి. ప్రజ్ఞావంతుడైన ఆ బ్రాహ్మణుని స్పష్ట వచనములు యెందరికో కటువైనవిగా అనిపించినవి. ధృతరాష్ట్రుడు కూడా భయపడ్డాడు. యుద్ధమే సంభవిస్తే తన కుమారులను రక్షించేవారు యెవ్వరూ లేరని అతడు గ్రహించేడు. అందువలన మతిమంతుడైన సంజయుని ఆతడు పాండవుల వద్దకు పంపెను. తియ్యటి మాటలతో రాజ్యము ఇవ్వకపోయినను యుద్ధము చేయకుండా ఉండమన్నదే అతని ఉద్దేశ్యము. సంజయుడు పాండువులతో సంగతి తెలియజేసి వారి ఉద్ధేశ్యమును కూడా విని హస్తినానగరమునకు మరలి మరునాడు సభలో విశదముగా తెలియజేతునని ధృతరాష్ట్రునితో పలకెను. ధృతరాష్ట్రుడు నిద్రారహితుడై ఆ రాత్రి గడిపెను. విదురుని, సనత్కమారుని హితవచనములు కూడా ఆతని లోభమును కట్టలేక పోయెను. మరునాడు సంజయుడు సభలో అందరిముందు పాండవుల మనోభిప్రాయమును తెలియజేసెను. ధృతరాష్ట్రుని చెడ్డతలంపులకు మందలించుటకు కూడా వెనుకాడలేదు. పాండవులకు రాజ్యము తిరిగి ఇవ్వక పోయిన తన కుమారులు సర్వనాశనము చెందుదురని కూడా గ్రహించెను. సభముగిసిన పిమ్మట ధృతరాష్ట్రుడు సంజయుని పిలిచి ఇరుపక్షముల బలాబలములు తెలిసికొన గోరగా ఆతడు, "మహారాజా! యేకాంతమున, మీతో నేనేమియు చెప్పదలచుకొనలేదు. మీరు అసూయను ఆపుకొనలేక పోవుచున్నారు. మీ జనకుడైన వ్యాసుడు, భార్యయైన గాంధారుల సమక్షమున కృష్ణార్జునుల అభిప్రాయమును తెలియపరుతును. వారు నీ లోభమును అరికట్ట ప్రయత్నము చేసెదరు. వారు ధర్మజ్ఞులు, వివేక మతులు, అని పలుకగా ధృతరాష్ట్రుడు విదురుని పంపివారిని పిలిపించెను. అనంతరము సంజయుడు, కృష్ణుని మహాత్యము, కృష్ణార్జునుల శక్తి సామర్థ్యము చెప్పెను.

భీతి చెందిన ధృతరాష్ట్రుడు, కృష్ణుని శరణు వేడుమని కుమారునకు ఉపదేశించెను. కాని దుర్యోధనుడాతని మాటలను లెక్కింపలేదు. హతాసుడై ధృతరాష్ట్రుడు గాంధారితో, "దురాత్ముడైన నీ కుమారుడు పెద్దల మాట వినక అధః పతనుడగుచున్నాడని." అని పలుకగా ఆమె పుత్రునితో-

శ్లో॥ యైశ్వర్యకామ దుష్టాత్మాన్ వృద్ధానాం శాసనా తిగ।
యైశ్వర్య జీవితే హత్వాపితరం మాంచనాలిస॥
వర్ధయన్ దుహృదాం ప్రీతిం మాంచ శోకాననే దహన్।
నిహతో భీమసేనేన స్మర్తాసి వచనం సితూః ॥ ఉ 69/9,10

గురువుల మాటలను లెక్కింపని వాడా! ధనలోభియైన దుష్టాత్ముడా! నీవు ఐశ్వర్యమును, నీతండ్రిని, నన్ను నీ ప్రాణములను కూడా పోగొట్టుకొనెదవు. శత్రువుల ఆనందము పెంపొదించుచూ, మమ్ముశోక సముద్రమునముంచి భీమునిచే నిహతుడవగు సమయమున నీ తండ్రి మాటలను స్మరింతువు." అని మందలించెను.

వ్యాసమహార్షి వేరే దుర్యోధనునితో యేమియూ అనలేదు. ధృతరాష్ట్రునితో మాత్రము సంజయుని వచనానుసారము వాసుదేవుని ఆశ్రయింపుమనెను. తల్లి వేడికోలుకు కూడా దుర్యోధనుడు చలింపలేదు.

చివరిసారిగా ఇరుపక్షముల మధ్య సంధి చేయు ప్రయత్నముతో కృష్ణుడు, హస్తినా నగరమునకు వచ్చెను. అతని గంభీరము, అర్థపూర్ణముయైన భాషణ, భీష్మద్రోణా, విదురాది మహామహుల ఉపదేశము, భీతుడైన ధృతరాష్ట్రుని వాక్యములు, అతిలోభియైన దుర్యోధనుని వద్ద విఫలమయ్యేయి. ఇంక యే ఉపాయము తోచక ధృతరాష్ట్రుడు, గాంధారిని సభకు పిలువుమని విదురుని పలికెను. ధర్మజ్ఞురాలైన గాంధారి కుమారుని మంచి దారికి తెచ్చునని ఆతడు ఆశించెను.

శ్లో॥ అసిలోభాభి భూతస్య పంధాన మను దర్శయెత్।
దుర్బుద్ధే ర్దూః సహాయస్య శమార్తం బ్రవతీ నచః ఉ62/9, 4

గాంధారి సభకు రాగా ధృతరాష్ట్రుడామెతో, "గాంధారీ శాసన బహిర్భూతుడైన దురాత్ముడైన నీ కుమారుడు ఐశ్వర్యమును,ప్రాణములను కూడ పోగొట్టుకుంటాడు. అశిష్టాచారుడు, సహృద్వర్గముల ఉపదేశములను లెక్క పెట్టని వాడైన దుర్యోధనుడు సభను అగౌరవ పరచుచూ వీడిపోయినాడు. అని వచింపగా, గాంధారి కుమారుని పిలువ నంపుచూ భర్తతో-

త్వహ్యేవాత్ర భృగం గర్హ్యొ ధృతరాష్ట్ర సుతప్రియః।

యోజానన్ పాపతామస్య తత్ ప్రజ్ఞామనువర్త సే॥ ఇత్యాది ఉ 129/145

"మహారాజా! ఈ విషయమున పుత్రస్నేహాతురుడైన నీవే నిందనీయుడవు. కుమారుల చెడ్డతలంపులు తెలసినా నీవు వారినే అనుసరింతుచుందువు. లోభముతోను అహంకారము తోను మోహగ్రస్తుడైన కుమారుని నేడు వెనుకకు మరల్చుటకు ప్రయత్నము చేసి కూడా విఫలుడవైతివి. మూఢుడు, మూర్ఖుడు, దుర్జనపరివేష్టితుడు, దురాత్ముడు అయిన వానికి రాజ్యభారము సమర్పించి నందులకు ఫలితమును పొందుచున్నావు. రాజులు జ్ఞాతివైరములందు లిప్తులగుట మంచిదా? శాంతితో నెరవేర్చగలిగిన పనికి యెవ్వరైనను సాయుద్ధము చేయుదురా?" అని తెగనాడెను.

తల్లితండ్రుల పిలుపుకు దుర్యోధనుడు యెఱ్ఱని కన్నులతో,సర్పమువలె బుసలుకక్కుచూ, ఆ సమయమున ప్రవేశించెను. గాంధారి సభను వదలి నందులకు కుమారుని కోపపడుచూ, వత్సా! నీ తండ్రి, భీష్ముడు, ద్రోణుడు, కృపుడు, విదురుడు మొదలైన మన మేలుకోరువారి మాటలను వినుము. అట్లు కావించి మా యెడ నీ భక్తి శ్రద్ధలను కన్పరుచుము. మహాప్రాజ్ఞా! లోభవశుడవైన, రాజ్యప్రాప్తి, రక్షించుట, భోగించుట సంభవము కాదు. స్థిరుడు, ధీరుడు, వివేకసంపన్నుడైన వ్యక్తిని, లక్ష్మిత్యజింపదు. కామము,క్రోధము, లోభము, దంభము, దర్పము జయింపక పోయిన పృధ్వీశుడు కాజాలడు. వీరులు, మహాప్రాజ్ఞులు అయిన పాండవులతో మిత్రత్వము స్థాపించిన రాజ్యభోగములనుభవించుచూ సుఖముగా ఉందువు. కృష్ణార్జునులు అజేయులు, మహాబలుడైన కృష్ణుని శరణువేడుము. ఆతడు ప్రసన్నుడైన మీకు, పాండవులకు శుభము కలుగును. నాయనా! యుద్ధమువలన శుభముకలుగదు. దానివలన ధర్మార్థములు నశించును. యుద్ధముచేసిన యెట్టి లాభముకలుగదు. యెవరు జయింతురో యెవ్వరూ చెప్పజాలరు. నీవు యుద్ధమును కోరకొనవలదు. జ్ఞాతి వైరము వెరచియే భీష్ముడు, బాల్హికుడు, నీ తండ్రి, పాండవులకు రాజ్యభాగమిప్పించిరి. దాని నుంచి ఫలితమును నీవు కూడా అనుభవించుచున్నావు. మహావీరులైన పాండవులు శత్రువులను నాశనము చేసి పుడిమిపై సుఖభోగములను పొందిరి. వారి రాజ్యభాగము వారికిచ్చి ఆనందముగా కాలము గడుపుము. నీ అవివేకము వలన వసుంధర నాశనము కాకుండా చూడుము మూఢుడా! భీష్మ,ద్రోణాది వీరులు నీ పక్షమున ఉన్నరని భ్రమింపవలదు. ఈ నీ ఆశ దురాశమాత్రమే. వారి దృష్టిలో నీవు పాండవులు సమానులే. అదే కాక పాండవులు ధర్మపరాయణులు, నీ అన్నము తినుచున్నవారమని, భీష్ముడు, ద్రోణుడు మొదలైన వారు నీ పక్షము వహించిన సిగ్గుతో ధర్మరాజునకు మోహము చూపలేరు. వత్సా! లోభపరవశు డైన వ్యక్తి యెన్నడూ సంపదను నిలుపుకొనలేడు. కావున పాండవులతో వివాదము పెంచుకొనవలదు." అని హితము పలికెను.

తల్లి మాటలను దుర్యోధనుడు లక్ష్యపెట్టక సభనువదిలి, కర్ణదుశ్శాసనాదులతో కలిసి కృష్ణుని బంధించుటకు ప్రయత్నము చేయసాగెను. రాయభారము విఫలముకాగా కృష్ణుడు ఉపప్లావ్యమునకు మరలెను. అతడు ధర్మరాజుతో కురుసభలో జరిగిన దంతయూ తెలియపరెచెను. – ఆ సంభాషణానుసారము గాంధారి కఠోరమైన మాటలతో దుర్యోధనుని ఆపు ప్రయత్నించిన వివరణలో, ఆమె మాటలుగా, దుర్యోధనా! ఈరాజసభలో నీ పాపములను, నృపతులకు, బ్రాహ్మణులకు, సభాసదులకు వివరింతును. కురువంశములో జ్యేష్ఠపుత్రుడే రాజగుట కులధర్మముగా నున్నది. పాపాత్ముడవైన నీవు గర్వితమైన పనితో రాజ్యాధికారమును చేజిక్కించు కొంటివి. రాజైన ధృతరాష్ట్రుడు, విదురుడు, బ్రతికి యుండగా నీ వెట్లు రాజగుదువు? మహానుభావుడైన భీష్ముడు రాజ్యాధి కారమును వదులుకొనెను. (జన్మాంధుడై ధృతరాష్ట్రునకు రాజ్యాధికారము లేనందున) పాండురాజే రాజ్యమునకు అధిపతిగా యుండెడి వాడు. ఇప్పుడు ఆతని పుత్రులదే పూర్తి రాజ్యాధికారము. మరియెవ్వరికీ యెట్టి అధికారములేదు. ఈ విషయమును భీష్ముడు, విదురుడు ఇద్దరూ అంగీకరించినారు.

వారిఉపదేశములను అంగీకరించిన ధర్మము రక్షింపబడును. ధర్మపుత్రడైన యుధిష్ఠిరుడు, భీష్ముడు, యుధిష్ఠిరుల సహాయముతో రాజ్యము పాలించుగాక" అని ఖండితముగా తెలియజేసెను.

దుర్యోధనుని మొండి పట్టుదలవల్ల కురుపాండవుల యుద్ధము అనివార్యమయ్యెను. పెద్దల మాటలన్నియూ వ్యర్థమైనవి. ధీర్ఘదర్శిని యైన గాంధారి యుద్ధఫలితమును ముందే స్పష్టముగా తెలుసుకొనెను. దివ్యదృష్టితో కుమారుని ఆఖరి పరిణతి ముందే వీక్షించెను. తన కుమారుడు అన్యాయముగా యుద్ధము సంభవింపజేసిననియు పాండవులు ధర్మపరులనియూ ఆమెకు తెలుసు. కురక్షేత్ర యుద్ధము జరిగిన పదునెనిమిది రోజులూ ప్రతిదినము దర్యోధనుడు జయమును పొంద తల్లి ఆశీర్వాదము పొందగోరెడివాడు. ధర్మశీలురాలైన గాంధారి 'నీకు జయము కలుగుగాక' అని ఆతనిని యెన్నడూ ఆశీర్వదించలేదు. ప్రతీమారు ఆమె "యతోధర్మస్తతో జయ:" అని పలికెడిది. ధర్మమెచ్చట కలదో అచ్చటననే జయము లభించును. అవే ఆమె మాటలు,

పుత్రశోకముతో గాంధారి, ధర్మరాజును శపించతలచిన సమయమున వ్యాసుడు యోగబలముతో ఆమె ఉద్ధేశ్యమును గ్రహించి ఆమె వద్దకు చేరి, ఆమె ధర్మనిష్టాపరాయణత జ్ఞప్తికి తెచ్చెను. వ్యాసమహర్షి ఆమెతో ఇట్లనెను.:–

శ్లో॥ ఉక్తా వ్యష్టా దశాహాని పుత్రణ జయమిచ్ఛతా।
శివమాంశాంస మే మాతర్యు ధ్య మాసస్య శత్రుభి:॥

సాతథాం యాచ్య మానాత్వం కలెకాలెజయైషిణః॥
ఉక్త వత్యాసి గాంధారి యతో ధర్మ స్తతోజయః ॥ స్త్రీ 14/8,9

భయానకమైన కురుక్షేత్రయుద్ధము సమాప్తి చెందినది. గదాయుద్ధపు నియమములను ఉల్లఘించి భీముడు గథతో తొడలపైమోదుట వలన దుర్యోధనుడు నేలకూలెను. దానివలననే ఆతడు మృతి చెందెను., తపోసంపన్నురాలైన "గాంధారి కోపించిన మూడులోకములను నాశనము చేయగలదు. మేము అన్యాయ మార్గమున ఆమె కుమారుని వధించితిమి. ఈ వార్త విన్న ఆమె మానసాగ్నితో మమ్ము భస్మము చేయును. " అని భావించి, భయ,శోక నిహ్వల్లుడైన యుధిష్టిరుడు, వినీతవదనుడై కృష్ణుని చేరి, "మహాబాహో, ఉగ్రతపస్వినియైన గాంధారి, కుమారుని మరణవార్త విని మమ్మ శపించునేమో అని భయము వేయుచున్నది. పుత్రవ్యసనకర్షిత, క్రోధతామ్రాక్షియైన ఆ తపస్విని దెస నీవు తప్ప మరియెవ్వరూ చూడజాలరు. పితామహుడైన వ్యాసమహర్షి కూడా అచ్చటనే ఉన్నాడు. నీవు త్వరితముగా గాంధారి వద్దకు చని ఆమెను శాంతింప జేయుము. అని వేడికొనెను.

యుదిష్టిరుని వచనానుసారము కృష్ణుడు రథారూఢడై హస్తినానగరమునకు జని, గాంధారివద్ద వ్యాసమహర్షిని చూచి ఆతనకి, ధృతరాష్ట్రునకు, ఆతనికి ధృతరాష్ట్రునకు, గాంధారికి నమస్కరించి, ధృతరాష్ట్రుని హస్తములు గ్రహించి రోదింపసాగెను. కొంతవడికి స్వస్థుడై ధృతరాష్ట్రునితో ప్రబోధవాక్యములు పలికి అనంతరము గాంధారితో, " గాంధో!నీవంటి సాధ్వీరత్నము పుడమిపై మరియొకరు లేరు. పాండవుల పక్షమున నేను హస్తినానగరమునకు సంధికై వచ్చిన సమయమున ఉపదేశమును కూడా దుర్యోధనుడు లక్ష్యపెట్టలేదు.

శ్లో॥ దుర్యోధన స్వయాప్రాస్తో జయార్థీ పురుషు వచః।
శ్రుణు మూఢ వచో మహ్యారె యతో ధర్మస్త తో జయః ఇత్యాది 63/ 60, 61

జయార్థియైన దుర్యోధనునితో నీవే – మూఢుడా ధర్మమెచ్చటనో జయము అచ్చటనే ఆని పలికితివి. నేడు నీవచనములే సత్యమయినవి. విచారింప వలదు" అని మరల "కళ్యాణీ" తపోబలమువలన నీవు మూడు లోకములను" దగ్ధము చేయగలవు. దయచేసి పాండవులకు కీడు తలపెట్టకుము" అని వచించెను.

కృష్ణుని వచనములు విని గాంధారి "కేశవా! నీవు పలికిన వచనములు అర్థమైనవి. కాని శోకముతో నా మనస్సు దగ్ధమగుచుండుటవలన మతిస్థిమితము కోల్పోవుచున్నాను. నీ వచనములు విని కొంత ఊరట పొందుచున్నాను. హతపుత్రుడైన ఈవృద్ధ అంధనృపతికి నీవు పాండవులే అలంబనము" అని పలికి శోకసంతప్త మానసయైన

గాంధారి కొంగుతో ముఖము కప్పుకొని రోదింపసాగెను. సమయోచితమైన స్వాంతన వాక్యములతో ధృతరాష్ట్రుని గాంధారినీ ఓదార్చి కృష్ణుడు శలవు తీసుకొనెను.

కృష్ణునితో పాండవులు గాంధారిని వమీపించగానే, యుధిష్టురుని శపింపవలెనన్న గాంధారి ఇంగితమును గ్రహించిన వ్యాసుడు ఆమెను వారించెను.

ఆ సమయమున పుత్రశోకమున విహ్వాలురాలగుచున్న గాంధారి, స్పష్టమైన భాషలో, యుద్ధమునకు పాండవులు కారకులు కారని, కుంతివలెనే తానుకూడా, పాండవ హితకాంక్షినని, లోకక్షయకరమైన యుద్ధమునకు దుర్యోధనుడు, శకుని, కర్ణుడు, ధు:శ్శాసనులే కారకులని పలికెను.

శ్లో॥ దుర్యోధనాపరాధీన  శకునే: రశౌబలస్యచ।
కర్ణ-దు:శ్శాసనా భ్యాంచ వృత్తోయం కురు సంక్షయ: ॥ స్త్రీ 14/16

యుద్ధము చేయుటలో పాండవులు అపరాధతిలు కాక పోయినను వారు కృష్ణుని సమక్షముననే దుర్యోధనుని అన్యాయముగా చంపిరి. ధు:శ్శాసనుని రక్తపానము కావించిరి. అందవలనే ఆమె కోపించెను.

గాంధారి ఈ మాటలు విని భీముడు, భయముతో సవినయముగా “మాతా! ఆత్మరక్షణ కావించుకొనుటకు, ముఖ్యముగా ఆతడు మాయెడల ప్రవర్తించిన క్రూరప్రవర్తననకు చేసిన ప్రతిజ్ఞ జ్ఞాపకము రాగా ఊరుభంగము కావించితిని. నన్ను క్షమింపుము తల్లీ! నేను ధు:శ్శాసనుని రక్తము త్రాగలేదు. చేతులు, పెదిమలు మాత్రమే రక్తరంజితము కావించితిని. సభలో పాంచాలికి కావించిన అవమానము స్మరణకు రాగా ప్రతిజ్ఞాపాలనమునకు మాత్రమే ఇట్లు కావించితిని” అని పలికెను.

అంత గాంధారి, “నీవు మా నూర్గురు కుమారులను వధించితివి ఈ అంధులకు ఆధారముగా, అల్పాపరాధియైన ఒక్కనియైనను క్షమించి వదల లేక పోయితివా? నీవు ధర్మమార్గమవలంభించి దుర్యోధనుని వధించిన నా కింతటి శోకము కలిగెడిదికాదు.” ఆని గాంధారి యుధిష్టిరుని చూడదలంచగా ఆతడు ఆమెను చేరి, ‘తల్లీ! నీనే నీ పుత్రుహంతకుడను.నృశససుడను.నాకీ జీవితము యెడ నిస్పృహకలిగినది. నన్ను శపింపుము” అని పలికెను.

గాంధారి యేమియూ జవాబివ్వలేదు. మెల్లగా ఒక దీర్ఘవిశ్వాసము విడిచినది. ధర్మరాజు వంగి ఆమె పాదములంటు సమయమున గాంధారి ధృష్టి పట్టువస్త్రముల సందునుంచి ఆతని చేతిగోళ్ళపై పడగానే అవి కాలి కుత్సితము లయ్యెను. ఆ దృశ్యమును చూచి ఆర్జునుడు భయముతో కృష్ణుని వెనుక దాగెను. మిగిలిన వారు కూడా భయముతో

ఇటు అటు తొలగిపోయిరి. గాంధారిశోకము తగ్గిన ఆమె పాండువులను తల్లివలె ఆదిరించి ఊరడించిరి.

ఆ విషాధసమయమున కుంతి, పుత్రశోకాంతరయైన ద్రౌపదితో గాంధారిని సమీపించగా, ఆమె ద్రౌపదిని సస్నేహముగా ఓదార్చుచూ వత్సా! ఇంత విహ్వాల్లురాలవు కావలదు నన్ను చూడుము ఇది దైవనిర్ణయమని భావించుము. విధిని యెదుర్కోనుట యెవ్వరి తరమూకాదు. జరిగిన దానికి విచారింపకుము. యుద్ధమున మరణించిన క్షత్రదు సంతానము కొరకు విలపింపరాదు."అని తుదకు–

శ్లో॥ యథైవ త్వం తథై వాహం కోహమా శ్వాసయిష్యతి।
మమైన అపరాధేన కుల మ గ్ర్య వినాశితమ్॥ స్త్రీ 15/43

"కుమారీ! నేడు నీ అవస్థ నా అవస్థ సమానముగా ఉన్నది. యెవ్వరు మనలను ఓదారుస్తారు? మన అపరాధము వలననే నేడు శ్రేష్టవంశము నాశనమైనది."అని ఓదార్చెను.

గాంధారి, కురుక్షేత్రమున జరిగినదంతయూ శ్రీకృష్ణుని,వ్యాసుని వరముల వలన దివ్యనేత్రములతో చూడగలిగెను.

శ్లో॥ పతివ్రతా మహాభాగా సమాన వ్రత చారిణీ।
ఉగ్రేణ తపసా యుక్తా సతతం సత్యవాదినీ ॥ స్త్రీ 16/2

రణక్షేత్రమున ఒడలు గగుర్పోడిచెడి దృశ్యములను చూచి, దివ్యజ్ఞానము కల గాంధారి కూడా దీనముగా విలపింప దొడంగెను. రణక్షేత్రమును ప్రవేశించి, కుమారులను, భర్తలను కోల్పోయి వైధవ్యము పొందిన స్త్రీల కరుణాలాపములను విని ధర్మజ్ఞురాలైన సుబల తనయ ధైర్యము కోల్పోయెను. ఆమె కృష్ణునితో, "మాధవా! ఈ హృదయ విదారకమైన దృశ్యము చూడుము. అన్నదమ్ములను, కుమారులను, భర్తలను పోగొట్టుకొన్న ఈ వీరాంగనల కరుణ ఆర్త నాదములతో హృదయము విదీర్ధమగుచున్నది. ఈ మాంసశోణిత కరమైన కురక్షేత్రమును చూచి జన్మజన్మాంతరముల పాపఫలితమును అనుభవించుచున్నామనిపించుచున్నది."

రక్తముతో తడసి భగ్నమై యున్న దుర్యోధనుని కళేబరము చూచి గాంధారి ధు:ఖముతో నరకిన అరటి చెట్టువలె కూలి పోయినది. తెలివి వచ్చిన పిమ్మట ఆమె కృష్ణునితో–

శ్లో॥ ఉపస్థితే స్మిన్ సంగ్రామే జ్ఞాతీనాం సంక్షయేనిభో।
మామయం ప్రాహ వార్ష్ణేయ పాంజలిర్ను ప సత్తమ:॥

అస్మిన్ జ్ఞాతి నముర్దర్షె జయమం చా బ్రనీతుమే।
ఇత్యుక్తేజానతీ సర్యమహం స్వవ్యసనాగమమ్॥
అబ్రవం పురుష వ్యాఘ్ర యతో ధర్మ స్తతోజయ: ॥ ఇత్యాది 17/5-9

"ఓ వార్షెయ, పురుషశ్రేష్ట, జ్ఞాతిక్షయకరమైన ఈ యుద్ధముసంభవించినపుడు దుర్యోధనుడు నా వద్దకు వచ్చి, అమ్మా! జ్ఞాతులతో నేను చేయు యుద్ధములో జయము పొందుదునా!" అని ప్రశ్నింపగా ఈ యుద్ధమువలన మాకు తీవ్రమైన దు:ఖము కలుగునని తెలసినను అతనితో " ధర్మమెచ్చటనుండునో, జయమచ్చట నుండును. నాయనా క్షాత్రియులు కోరుకొనరీతిని నీవు పొందుదువు " అని పలికిన నాడు నేను కుమారుని కొరకు ధు:ఖించలేదు.

అనంతరము గాంధారి కోడండ్ర దీనాలాపములు, వారి దీనదశచూచి మిక్కిలి వ్యాకుల పడెను. ధు:శ్శాసనుడు, వికర్ణుడు మొదలైన తన కుమారుల యొక్కయు అభిమన్యుడు, కర్ణుడు, జయద్రధుడు, శకుని లక్ష్మణుడు మొదలైన వీరుల రక్తాక్త దేహములను చూచి విలపించుచుతూ గాంధారి నేలపైపడి రోధనము చేయసాగెను. శోకముతోను, ధు:ఖముతోను క్రోధముతోను మనస్వినియైన ఆనారీరత్నము వివేకము కోల్పోయెను. 'యతోధర్మస్తతోజయ:! అన్న మహాయంత్రమును విస్మరించెను. రక్తపద్ద నేత్రములతో ఆమె కృష్ణుని చూచుచూ, "జనార్ధనా! నీవు అత్యంత శక్తిసంపన్నుడవు. కురుపాండవుల ఈ నాశనము యెడ నీవు ఉపేక్ష వహించితివి. నీవు కోరిన తప్పక ఆపగలగెడి వాడవు. దీని ఫలితమును నీవు అనుభవింపక తప్పదు.

శ్లో॥ పతి శశ్రూషయా న్మేతస: కించి దుపార్జితమ్।
తేనత్యాం దురవాసేన శష్యే చక్ర గదా ధరా॥ ఇత్యాది స్త్రీ 25/42/45

"పతిశుశ్రూషతో పొందిన దుష్ప్రప్యమైన తపోబలముతో నిన్ను శపించుచున్నాను. నీ వంశము కూడా ఈ విధముగా జ్ఞాతి యుద్ధముతో నశించును నేటికి 35 సంవత్సరముల తరువాత నీవుకూడా బంధువులను కోల్పోయి నీచమైన చావు పొందెదవు. నీ వంశపు స్త్రీలు కూడా భరతవంశపు స్త్రీలవలె విలపింతురు." అని శపించెను.

ఆ శాపమును విని కృష్ణుడు చిరునవ్వుతో, ఇట్టిది జరుగునని నేను ముందే భావించుచున్నాను. గాంధారీ! నేను భవిష్యత్యులో చేయుబోయేది నీవే అన్నావు యాదవుల తమలో జగడమాడి నశింతురు. "అని పలికెను. కృష్ణుని మాటలువిని పాండవులు ఉద్విగ్నులైరి. తమ భాగ్యమునే ఇట్టివని విలపించిరి. అనంతరము కృష్ణుడు, గాంధారితో కొన్ని కటువైన మాటలను కూడా అన్నాడు.-

శ్లో॥ ఉత్తిష్ఠోత్తిష్ఠ గాంధారీ మా చశోకె మన: కృధా:।
తవైన అపరాధేన కురవో నిధన: గతా: ॥ ఇత్యాది స్త్రీ 26/1-5

"గాంధారీ ! లెమ్ము విచారింపకుము. నీ అపరాధము వలననే కురువంశము నశించినది. దురాత్ముడైన నీ కుమారుని దుష్కృత్యముల అంతరాళమున నీ దుష్కృత్యములు కూడా కలవు. అట్టి కుమారుని కన్న నీవు స్వకర్మను మంచిదిగా భావించుచున్నావు. నీ వంటి రాజకన్యలు ఇట్టి కుమారులనే కందురు"అని పలికెను

శ్లో॥తచ్ఛ్రుత్వా వాసుదేవస్య పునరుక్తం వచోక ప్రియమ్।
తూష్ణీం వభూవ గాంధారీ శోక వ్యాకుల చేతనా॥ స్త్రీ 26/6

(వాసుదేవుని ఈ వచనములు గాంధారికి బాగానే తెలుసు అతని ఈ మాటలు పునరుక్తులు మాత్రమే) ఈ అప్రియవచనములువిని గాంధారి మౌనము వహించెను.

కృష్ణుడు, గాంధారి శాపమును స్వీకరించినను కటువైన మాటలు అనుట మానలేదు. ఆమె ఇట్లు శపించుట అన్యాయమని అతడు భావించేడు కాని ధు:ఖముతో ఉన్న ఆమె వివేకము కోల్పోయినదని, సాధ్వీమణియైన గాంధారి యెడ అమర్యాదగా ప్రవర్తిపలేదు. కుమారుని పోగొట్టుకొన్న ఆమె ధు:ఖమును అతడు గ్రహించెను.కురక్షేత్రయుద్ధము జరిగి 35సంవత్సరములు గడచిన పిమ్మట ద్వారకలో యెన్నో అపశకునములు చూసి కృష్ణుడు-

శ్లో॥పుత్రశోకాభి సంతప్తా గాంధారీ హత బాంధవా।
యదనువ్యాజ హోరార్తా తదితం సముసాగమత్॥మ్ 2/21
ఇత్యుత్వా వాసుదేవస్తు చికీర్షు: సత్యమేవతత్।
అజ్ఞాపయామాస తదా తీర్థ యాత్రా మరింధమ: ॥ మౌ 2/23

పుత్రుశోకాతుర్త హతబాంధవయైన గాంధారి అన్న మాటలు చిహ్నములు కనిపించుచున్నవి. యాదవకులము నాశనము చెందనున్నది. అని భావించి ఆమె మాటలను సత్యములు కావింప దలంచి జ్ఞాతులను తీర్థయాత్రలకు పంపెను. యాదవులు ప్రభాస తీర్థమున మద్యపానమత్తులై ముషలమువలన ఒకరినొకరు మోదుకొని గతప్రాణులైరి. బలరాముడు అరణ్యమున యోగమార్గమున ప్రాణములు వదిలెను. గాంధారి మాటలు తలచుకొనచూ అరణ్యములో యోగమవలంబించియున్న కృష్ణుని అరికాలిలో జరయను వ్యాధుడు బాణము వేసెను. కృష్ణుడు దేహమును వదలి స్వధామమున కేగెను.

ఇక్కడ శోకాకులమైన గాంధారి మాటలను సత్యము కావింపదలంచి కృష్ణుడు ఆమోదించినట్లు స్పష్టమగుచున్నది. గాంధారి శాపమిచ్చుట గర్విత కార్యమైనను కృష్ణుడు ఆమె పాతివ్రత్యమహిమను క్లూనపరుచలేదు.కురు క్షేత్రమును మరణించిన వీరుల

చితాగ్నులు చల్లారినవి. వారి పారలౌకిక క్రియలు నెరవేర్చబడినవి. యుధిష్ఠిరుని ఆశ్రయములో ధృతరాష్ట్రుడు, గాంధారి, గౌరవమర్యాదలు పొందుచూ హస్తినానాగరమున నివసించుచుండిరి. వారిసేవాసశ్రూషలలో ధర్మరాజు యెట్టి లోటు రానిచ్చుట లేదు అతడు ధృతరాష్ట్రుని అధీనునిగానే రాజ్యము చేయుచుండెను. కుంతి, ద్రౌపది, సుభద్రమొదలైన పాండవ స్త్రీలు, గాంధారికి సేవలు చేయుచుండిరి. విదురుడు, సంజయుడు, యుయుత్సుడు, ధృతరాష్ట్రుని మంచి చెడ్డలు చూచుచుండిరి. ధృతరాష్ట్రుడు, గాంధారి కుమారులు లోటు అనుభవించకుండా ఉండునట్లు ధర్మరాజు యేర్పాట్లు గావించెను. భీముని మనస్సులో మాత్రము ద్యూతక్రీడాసమయమున ధృతరాష్ట్రుని నీచప్రవర్తన మెదలు చూండెది. అతడు తరచుగా తనభుజబలమును ప్రశంసించుకొనచూ కౌలవులను యెట్లు చంపినది, ధృతరాష్ట్రుడు గాంధారి వినునట్లు వర్ణించెడి వాడు. భీముని వాక్యములకు అంధనృపతి నిర్వేదము చెందెడివాడు.

శ్లో॥ సాచ బుద్ధిమతీ దేవీ కాలసర్యాయ వేదినీ।
గాంధారీ సర్వ ధర్మజ్ఞా తాన్య లీకాని శుశ్రునే॥ ఆశ్ర 3/11

కాలతత్వజ్ఞురాలు, సర్వ ధర్మజ్ఞురాలు, బుద్ధిమతి, దేవియైన గాంధారి కూడా భీముని కఠోరమైన వాక్యములను వినెడి వారు యుధిష్ఠిరుని అండలో నుండి పదిహేను సంవత్సరములు గడచినవి. భీముని ఆచరణకు ధృతరాష్ట్రుడు వనగమనమునకు నిశ్చయము చేసుకొనెను. ఈ సంగతి ధర్మరాజు మొదలైన వారికెవ్వరికి తెలియదు. ఒకనాడు ధృతరాష్ట్రుడు తనకోరిక అందరికీ తెలియజేసెను. తన పాపములను ప్రక్షాళనము గావించుకొనుటకు ఆతడు. అంతకు క్రితమే కఠోరమైన వ్రతమవలంబించెను. అది గాంధారికి తప్పఇతరులకు తెలియదు. ఇప్పుడాతడు భార్యతో ప్రవజ్యము గ్రహించుటకు సంకల్పించెను. ధర్మరాజు వేడికోలు అతని మనస్సు మార్చలేక పోయెను.

బయలు దేరుటకు ముందు ధృతరాష్ట్రుడు, యుధిష్ఠిరునకు రాజధర్మము చక్కగా ఉపదేశించెను. అనంతరము అతడు ప్రజల వద్ద శలవు తీసుకొనెను. ఆ ప్రజా సంభాషణసమయమున గాంధారి కూడా అచ్చట కలదు. ధృత రాష్ట్రుడు అపరాధములను క్షమింపుడని వేడికొనెను.

శ్లో॥ ఇయంచ కృపణా వృధ్ధా హత పుత్రా తపస్యినీ।
గాంధారీ పుత్ర శోకార్తా యష్మార్ యాచతి నైవయా॥ ఆశ్ర 9/8

వృధ్ధురాలు, హతపుత్ర, తపస్విని పుత్రశోకార్త అయిన ఈ గాంధారి దయచూపింప తగినది. తనను క్షమింపుడని నా వలన వేడుకొనుచున్నది

జాలికలిగించు ధృతరాష్ట్రుని మాటలు విని అందరి కన్నులూ చెమ్మగిల్లేయి.

వనములకు బయలు దేరుటకు ముందు ధృతరాష్ట్రుడు పితృపురుషులకు, పుత్రపౌత్రులకు శ్రాద్ధక్రియలు కావించెను. తన యొక్కయు, గాంధారి యొక్కయు కూడా శ్రాద్ధక్రియలు నెరవేర్చెను. దానాదులు పదిరోజుల జరిగెను. కార్తీకపూర్ణిమనాడు ఉదయం కృత్యములు నెరవేర్చిన తరువాత ధృతరాష్ట్రుడు గాంధారితో వనయాత్రకు బయలు దేరెను. కుంతి కూడా బంధువుల వేడికోలు తిరస్కరించి వారితో బయలు దేరెను.సంజయుడు, విదురుడు కూడా సన్యాసులై వారిని అనుసరించిరి. ఆ సమయమున రాజప్రసాదము నందలి కరుణ, దృశ్య, వర్ణింపకానిది. హస్తినానగరపు 'వర్ధమాన' మను ద్వారము గుండా వారు నగరము వదిలిరి. ఈ అరణ్యయాత్రలో ముందుగా కుంతి చనుచుండ అమె భజములపై చేతులాన్చి కన్నులు కట్టుకొన్న గాంధారి నడుచుచుండ, గాంధారి భజముపై చేతినుంచి ధృతరాష్ట్రుడు నడుచుచుండెను.

భాగీరథీ తీరమున కుశశయ్యపైరాత్రి గడిపి మరునాడు వారు కురక్షేత్రమున శతయువుడను రాజర్షి ఆశ్రమును చేరిరి. ఆచ్చట వారు కొంత కాలము గడుపుసరికి వారిని చూచుటకు ధర్మరాజు సపరివారముగా వచ్చెను. ధృతరాష్ట్రుని కఠోరమైన వ్రతమునకు అందరూ ఆశ్యర్యపడిరి. విదురుడు యోగమార్గమున శరీరమను వదిలెను.

ఒకనాడు వ్యాసమహర్షి ధృతరాష్ట్రుని వద్దకు వచ్చి వారు తపస్సు యందుమనస్సు నిల్పగలుగుచున్నారా? పుత్రశోకమును మరచి పోగలిగెరా?అని ప్రశ్నించి ధృతరాష్ట్రుని జవాబుతో అతడు తన పాపక్రియలను తలచుకొని దర్ధుడగుచున్నాడని, చిత్తములో శాంతిలేదని తెలుసుకొనెను. దీనమైన ధృతరాష్ట్రుని జవాబువిని గాంధారి శోకము మరల తీవ్రతరమయ్యెను. ఆమె రెండు చేతులను జోడించి మామగారితో, "ప్రభూ! పదహారు సంవత్సరములు గడచినవి. కుమారులను పోగొట్టకొన్న ఈ అంధనృపతి పుత్రోశోకముతో అలమటించుచున్నాడు. నిద్రహారములు కోల్పోయినారు. " అనిపలికెను.

శ్లో॥ పుత్రశోక సమావిష్టా గాంధారీ త్యిధమబ్రవీత్।
శ్వశురరి బద్ధనయనా దేవీ ప్రాంజలి రుద్ధితా॥
షోడశేమాని వర్షాణి గతాని ముని పుంగవా।
అస్యరాజ్ఞో హతాన్ పుత్రాన్ శోచతో నశమో నిభో॥ ఇత్యాది ఆశ్ర 29/37-48

ధృతరాష్ట్రుని విషయము మాత్రమే తెలియచేసి, విరతురాలు కాకుండా ఆమె కుంతి, ద్రౌపది, సుభద్ర మొదలైన వారి తీవ్రశోకమును ఆతనికి తెలియపరిచెను. తన సంగతి మాత్రము ఆమె యేమియూ చెప్పలేదు. పతివ్రతయైన ఆనారీరత్నము భర్త శోకముననే మిక్కిలి వ్యాకుల పడుచున్నది. ఇందు గాంధారి మనోదైర్యము విస్మయము కలిగించును.

వ్యాసుడు తన దివ్యాస్త్ర ప్రభావమువలన ఆ రాత్రి వారి కందరికి యుద్ధమున చనిపోయిన వీరులనందరినీ దృష్టి గోచరులను కావించెను. ధృతరాష్ట్రుడు, గాంధారి, కుంతి మొదలైన వారందరూ తృప్తి చెంది శోకముక్తులైరి.

యుధిష్ఠిరుడు సపరివారమగా వారితో నెలదినములు గడపిన పిమ్మట ధృతరాష్ట్రుడు వారిని ఆశీర్వదించి హస్తినా నగరమునకు పంపెను. గాంధారి, కుంతి యొక్క స్నేహపూరిత ఆదేశములను గ్రహించి వారు మరలిరి.

యుధిష్టిరడు హస్తినకు మరలి రెండు సంవత్సరములైనది. ఒకనాడు దేవముని నారదుడు హస్తినానగరమనకు వచ్చెను. ఆతడు యెన్నో తీర్థములను దర్శించివచ్చెను. ధర్మరాజాతనితో ధృతరాష్ట్రాదుల విషయమడుగగా, ముని, "మహారాజా! మీరు హస్తినానగరమునకు మరలిన పిమ్మట ధృతరాష్ట్రుడు, గాంధారి, కుంతి, సంజయుడు, శతయావుని ఆశ్రమము వదిలి గంగా ద్వారమునకు చనిరి. అచ్చట ఒక అరణ్యమందు నివసించుచూ వారు కఠోరమైన తపస్సు చేయుచుండిరి. ఒకనాడు ఆరణ్యములో కార్చిసిచ్చు రగులు కొనెను. ధృతరాష్ట్రుడు సంజయునితో, " నీవు దూరముగా తొలగిపొమ్ము. మేమిచ్చట అగ్ని దగ్ధులమై పరమగతిని పొందెదము. గృహమును వదిలినవారికి ఇట్టి మృత్యువు ఆపమృత్యువు కాదు. ప్రశస్థమైనదే" అని పలికి ధృతరాష్ట్రుడు పూర్వముఖుడై గాంధారి, కుంతి కూడా తనతో యోగ మవలంబింపగా సంజయుడువారికి ప్రదిక్షిణము కావించి తొలగి పోయెను. దావాగ్ని ఆ ఋషిపుత్రుడైన తపస్విని, తసస్వినులను ఆహుతికావించెను. సంజయడు ఈ దావాగ్ని నుండి తప్పించుకొని గంగాతీరమున మునులతో ఈ విషయము చెప్పుచుండగా వింటిని. అనంతరము సంజయుడు హిమాలయములకు చనెను. నేను ధృతరాష్ట్రుడు, కుంతి, గాంధారి యొక్క దగ్ధ కళేబరములను చూచితిని " అని తెలియజేసేను.

బద్ధనేత్రయైన గాంధారి భర్తతో యోగాసమున కూర్చొని అగ్నిలోతన పార్థివ దేహమును త్యజించెను. ఒక్కమాటకూడ ఆమె పలుక లేదు. భార్యగా సహమరణము ఆమె చరిత్రను ఉజ్జ్వలతరము కావించినది. మహాభారతములో ఆమె యెడ మహర్షి పలికిన విశేషణములన్నియూ సత్యములని ధృవీకరించెను. దీర్ఘమైన జీవితములో, అమె కొద్దిసమయములలోనే ధర్మము, ధైర్యము తప్పినది వ్యాసుడు, భీష్ముడు, ధృతరాష్ట్రుడు, విదురుడు కృష్ణుడు, ధర్మరాజు మొదలైన వ్యక్తులందరూ ఆమె వాక్యములను అర్థపూర్ణములని ఆమోదించెడివారు. విరుద్ధ ప్రకృతి కలవారి మధ్యనున్ననూ ఆమె చిత్తము భ్రమపడలేదు. తేజోరూపిణియైన ఈ మనస్విని ముఖమున పదేపదే- యతోధర్మస్తతోజయ: అన్న ధ్వని వెలువడినది.

## 43. పృధ (కుంతి):

యదువంశీయుడైన శూరసేనుని కుమారుడు వసుదేవుడు కుమార్తె పృధ సిద్ధిదేవి అంశమున పృధ జన్మించినట్లు అంశావతరణాధ్యాయములో వర్ణించబడినది. ఆమె యెంతో సౌందర్యవతి శూరుని పినతండ్రి కుమారుడు కుంతిభోజుడు అనపత్యుడగుట వలన అన్నను కోరగా పృధను పెంచుకొనుటకు ఇచ్చెను. కుంతి భోజుని పాలిత కన్య అగుటవలన ఆమెపేరు 'కుంతి' అయినది. (ఆ రోజులలో కుమార్తెను కూడా దత్తత తీసుకొనుట ఆచారముగా ఉండెడిది.)

కుంతి భోజుడు కుమార్తెను బ్రాహ్మణసేవకు నియోగించెను. కుంతి కూడా తన కర్తవ్యమును భక్తితో నెరవేర్చెడిది. ఒకపుడు కోపస్వభావుడైన దూర్వాసమహర్షి కుంతి భోజుని ఆతిధ్యము స్వీకరించెను. కుంతి, భక్తి, శ్రద్ధలతో ఆతని సేవలు చేయగా, ముని సంతసించి ఆమెకొక మంత్రము నేర్పి-

శ్లో॥ యం యం దేవం త్వమే తేన మంత్రేణా వాహఇష్యసి:।
తస్య తస్య ప్రసాదాస్యం దేవి పుత్రాణ్ జనిష్యసి॥ ఆది 67/15

"దేవీ! ఈ మంత్రము స్మరించి, నీవు యే దేవతలను ఆహ్వానింతువో ఆదేవతల అనుగ్రహము వలన పుత్రులను పొందెదవు" అని పలికెను.

దూర్వాసమహర్షి 'దేవి' అనెడి సంభోదనవల్ల తరువాత ఆమె ప్రవర్తన వల్లా, కుంతి ఆసమయమున బాలక కాదని, యౌవ్వనవంతురాలైనదిని తెలియచున్నది.

దూర్వాసుని వద్ద మంత్రము పొందిన తరువాత కుతూహలము వలన మంత్రము ఫలించి సూర్యదేవుని ఆహ్వానించెను. ఆతడామెను సమీపించగా, యెన్నో విధముల ఆతనిని వేడికొన్ననూ, ఆపలేకపోయెను. తనకన్యత్వము, పెద్దల అనుమతి అన్న అడ్డంకులు చెప్పికూడా ఆమె తప్పించుకోలేక పోయింది. ఆమె సూర్యదేవుని వలన గర్భవతియై సర్వాంగ సుందరుడైన కుమారుని గాంచెను. దినకరుడు ఆమె కన్యాత్వము యొక్కవోదని తెలిపినా, లోకభీతితో కుంతి దాసి సహాయముతో కుమారుని ఒక పేటిక యందుంచి, అర్ధరాత్రి సమయమున దాసితో "అశ్వనదీతీరమును" చేరి, కన్నీటితో కుమారుని నదిలో వదులుచూ-

శ్లో॥ స్వస్తితేచంత రిక్షేభ్య: పార్థివే భ్యశ్చ పుత్రక।
దిన్యేభ్యశ్చైవ భూతే భ్యస్తథా తోయ చరాశ్చ యే ॥ ఇత్యాది వన

"వత్సా! అంతరిక్షమున, పృధ్వినిపైన దేవలోకమున, ఉన్న ప్రాణుల వలన నీకు శుభము కలుగుగాక జలమున చరించు ప్రాణులు కూడా నీకు కళ్యాణమొనగూర్చుగాక. యెవ్వరూ నిన్ను హింసింపకుందరుగాక. వరుణదేముడు, వాయుదేముడు నిన్ను రక్షింతురు

గాక. నీ తండ్రియైన దివాకరుడు నిన్ను యెల్లవేళలా కాపాడు గాక. ఆదిత్యులు, వసువులు, రుద్రులు, సిద్ధులు, సాధ్యులు, దిక్పాలకులు, నీకు శుభము చేకూర్చుగాక. నీ సహజకవచకుండలముల వల్ల నిన్ను నేను యెట్టి సమయముననైను గుర్తింపగలుగుదును. ఓ దేవకుమారా! నిన్ను పాలిచ్చి పెంచుతల్లి యెంతో భాగ్యవంతురాలు. పద్మముల వంటి కన్నులు గల నిన్ను ఒడిలో తీసుకొని పెంచి , పెద్దచేసి సింహసమానుడైన నిన్ను నా కొడుకని గర్వముగా చెప్పకొన గలిగిన యువతి యెన్నో నోములు నోచి యున్నది. దురదృష్టవంతురాలనైన నన్ను వీడినీవు చనుచున్నావు"అని రోదించుచూ పేటికను నదీప్రవాహమున వదిలి, తండ్రికి తెలియకుండా త్వరితముగా అంత:పురము చేరెను.

ఈ సంఘటన వలన కలిగిన ఆవాంతము వలన, కుంతిజీవితములో యెన్నడూ ఆనందమును అనుభవింపలేదు. శూన్యమైన ఆమె హృదయము దగ్ధమగుచుండెడిది.

యౌవ్వనమున కుంతి యెంతో అందముగా ఉండెడిది. నాడు ఆమె రూపలావణ్యము ఇట్లు వర్ణింపబడినవి-

శ్లో॥సత్యరూపగుణాపేతా ధర్మారామా మహావ్రతా।
దుహితాకుంతి భోజస్య పృధా పృధులలో చనా॥
తాంతు తేజస్వినీం కన్యాం రూపయవ్వన శాలినీం।
వ్యాఖ్యణ్వన్ పార్థివా: కెచితీవ స్త్రీ గుణైర్యుతామ్ ॥ ఆది 112/1,2

కుంతిభోజుని కుమార్తె పృధ పెద్ద కన్నులతో చక్కని రూపయవ్వనము కలిగి యుండెడిది. స్త్రీలకు తగిన మంచి గుణములు కల ధర్మవ్రత, మహా వ్రత అయిన పృదను పత్నిగా పొందుటకు యెందరో రాజులు ఉత్సాహపడుచుండిరి.

కుంతి భోజ మహారాజు స్వయవరము చాటిపించెను. పాండురాజు రూపలావణ్యములకు ముగ్ధురాలైన కుంతి స్వయంవర సభలో వరమాలతో ఆతని కంఠమలంకరించి వరించెను. కుంతిభోజుడు కుమార్తెను పాండురాజునకర్పించి, బహుమూల్యమైన ధన, కనక, వస్తు, వాహనాదులను కానుకలగా ఇచ్చి హస్తినానగరమునకు పంపెను.

కొంతకాలము తరువాత పాండురాజు మద్రదేశాధీవ్వరుడైన శల్యుని సహోదరి మాద్రిని కూడా వివాహమాడెను. ఇద్దరు భార్యలతోను కొంతకాలము సుఖముగా గడిపి పాండురాజు దిగ్విజయయాత్రకు బయలు దేరెను. యెన్నోదేశములు జయించి ఆపార ధనరాశులతో హస్తినానగరరమునకు మరలిన కొద్దిదినముల తరువాత ఆతడు భార్యలతో అరణ్యయాత్ర చేసెను. పాండురాజు అరణ్యయాత్రకు కారణము మాత్రము తెలియదు. హిమాలయములకు దక్షిణమున అరణ్య ప్రదేశములలో ఆతడు మృగయా వినోధముతో

చాలా కాలము గడిపెను. మృగరూపమున ఉన్న కిందమ మునికి బాణము తగులగా పాండురాజును శపించెను. దీనితో పాండురాజు పశ్చాత్తాపముతో కృంగిపోవసాగెను. అతడు సన్యాసము స్వీకరింప దలంచ కుంతి, మాద్రి ఆతనితో-

శ్లో॥ అన్వేపి ఆశ్రమా: సంతి యే శక్యా భరతర్ష భ।
అనాభ్యాం ధర్మ పత్ని బ్యాం సహతప్తూం త పో నుహ ల్ ॥ ఇత్యాది ఆది 116/22,30

"భరతర్షభా! సన్యాసమే కాకుండా గ్రహింపతగిన ఆశ్రమములు ఇంకనూ గలవు (వానప్రస్థము) ఆ ఆశ్రమము స్వీకరించిన ధర్మపత్నులమైననూ వదలి ఇంద్రియ సంయమనము గావించి నీతో తపస్సు గావించి ముక్తిని పొందుదుము. నీవు మమ్ములను వదలి చనిన నేడే మేము ప్రాణత్యాగము గావించుదుము ఇది నిశ్చయము" అని తమ అభిమతమును యెరుకపరిచిరి.

ఈ మాటలవలన కుంతి, మాద్రుల పతిభక్తి చక్కగా విశదమగుచున్నది.

భార్యలు కోరిన విధముగా పాండురాజు వానప్రస్థము స్వీకరించెను. కాని పుత్రులు లేనందున అతని మనస్సులో శాంతిలేదు. కుమారుని ముఖముచూడ ఆతడు వ్యాకులపడసాగెను. హిమాలయములలో యెన్నో స్థలములు దర్శించినా ఆతడు శాంతిని పొందలేకపోయెను. మునిశాపము వలన తాను స్వయముగా తండ్రి కాలేడు. క్షేత్రజ పుత్రులైనను మేలని ఆతడు ఒకనాడు కుంతితో తన కోరికను తెలియజేసెను. కుంతి పురాణములలోని వ్యుషితాశ్వుని ఉపాఖ్యానము తెలిపి ఆతను ఆపబోగా, పాండురాజు పౌరాణిక వృత్తాంతములను (ఉద్దాలకుని భార్య, సౌదాసుని భార్యలు క్షేత్రజ పుత్రులను పొందుట) తెలిపి, మరల తనజన్మవృత్తాంతము కూడా యెరిగించి పదే పదే ఆమెను వేడికొనెను.

భర్తమాట కాదనలేక, కుంతి తనకు దూర్వాసమహర్షి ఇచ్చిన మంత్ర విషయము తెలియజేసెను. కాని తానింతకు ముందే ఆ మంత్రమును పరీక్షించిన విషయము మాత్రము తెలుపలేదు. దేవతను ఆహ్వానింప పాండురాజు అనుమతి కోరగా ఆతడు ధర్మదేవతను ఆహ్వానింపుమనెను. పతి ఆజ్ఞానుసారము కుంతి ధర్ముని ఆహ్వానించి యుధిష్ఠిరుని కుమారునిగా పొందెను.

యుధిష్ఠిరుడు జన్మించగానే బాలకుడు ధార్మికుడు, సత్యనిష్ఠకలవాడు అగునని ఆకాశవాణి పలికినది. తదుపరి బలశాలియైన కుమారునిపొంద పవనుని ప్రార్థింపుమనగా, కుంతి, ఆతని ఆహ్వానించి, బలశాలియైన కుమారుడు భీముని పొందెను. మరల పాండురాజు, బలశాలి, బుద్ధిమంతుడు, తపస్వి అమిత విక్రమసంపన్నుడు ఆయిన కుమారుడు ఇంద్రుని వలన పొందతలంపగా, కుంతి కూడా అంగీకరించెను వారు

సంవత్సరకాలము ఇంద్రుని కొరకు తపోవ్రతము ఆచరించిన పిమ్మట కుంతి మంత్రము జపించి ఇంద్రుని వలన సర్వసద్గుణసంపన్నుడైన అర్జునుని కుమారునిగా పొందెను.

ముగ్గురు క్షేత్రజపుత్రులను పొందినా పాండురాజునకు పుత్రస్పృహ తగ్గలేదు. మరల అతడు కుంతిని కోరగా ఆమె "ఆపత్కాలమున కూడా ముగ్గురు కన్నా యెక్కువ క్షేత్రజ పుత్రులను కోరుట ఉచితము కాదు. అట్లు కావించిన స్త్రీని లోకులు 'స్వైరిణి' అని పిలుతురు. ధర్మజ్ఞులైన నీవు నన్నిట్టి కోరిక యేల కోరుచున్నావు.? " అని ప్రశ్నించెను. కుమారులను పొందిన కుంతి, పాండురాజు ఆనందముగానే వున్నా కాని ఒడినింపడని మాద్రిమాత్రము విచారింపుచుండెడిది. ఆమె ఒకనాడు పాండురాజుతో తన విచారమునకు కారణము తెలిపి, ఆతడు కుంతితో చెప్పి తనకు ఆఋషి ప్రవరుని మంత్రము నేర్పించవలెనని తాను కూడా సంతానవతి నగుదునని పలికెను.

పాండురాజుకోరగా కుంతి, మాద్రికి కూడా ఆ మంత్రము నేర్పెను. మాద్రి అశ్వనీ కుమారులు ఆహ్వానించ ఇద్దరూ కుమారులను పొందెను. పాండురాజు మరల కుంతిని మాద్రి సంతానము కొరకు సమీపింపగా కుంతి అంగీకరింపలేదు. మాద్రి యుగళ దేవతలను పిలచిన ఇద్దరు కుమారులను ఒకేసారి పొందుట ఆమెకు అసూయకలిగించినది. తన కుమారుల కన్నా సవతి కుమారులు సంఖ్య అధికమగుట తనమనసునకు బాధ కలిగించునని కుంతి స్పష్టముగా పాండురాజునకు తెలియజేసినది.

శ్లో॥ విధేమస్యా: పరిభవాత్ కుంతీణాం గతిరీదృశీ।
నాజ్ఞా సిషమహం మూఢా ద్యందాహ్యనే ఫలద్వయం ॥ ఆది 124/27

"నేను మాద్రిచే అవమానింప బడుదునను అనుమానము కలుగుచున్నది. దుష్టలైన స్త్రీల కార్యాచరణము ఇటులనే ఉండును. ఇద్దరి దేవతలను ఒకేసారి పిలిచి ఇద్దరు కుమారులను ఒకేసారి పొందగలదని నేను ఊహింపనైనా లేదు. " అని పలికెను.

కుంతియొక్క ఈ మాటలు విన్నతరువాత పాండురాజు తృప్తిపడి ఉండక తప్పలేదు. కొంత కాలము తరువాత, వసంతఋతు సమయమున ఒకనాడు పాండురాజు మునిశాపమును మరచి మాద్రినిచేరబోయెను. మాద్రి వారించుచున్నను పాండురాజు వినలేదు ముని శాపము నిజమైనది. భర్త మృతదేహముపై పడి మాద్రి బిగ్గరగా రోదించుచు ఆ రోదన విని కుంతి ఐదుగురు కుమారులతో ఆ స్థలమును చేరెను. ఆ దృశ్యమును చూచి ధు:ఖముతో కుంతి, మాద్రితో," బాహ్లీకీ! నీవుభాగ్యవతివి. నీవు మహారాజు యొక్క ప్రసన్న వదనమును చూడ గలగితివి"అని తాను కూడా యేడ్వసాగెను.

భరింపరాని శోకముతో మాద్రి సిగ్గుతో తన తప్పు యేమియు లేదని చెప్పబోయినది కాని కుంతి ఆమెను నమ్మినట్లు లేదు. కుంతి సహమరణము కావింతుననగా

మాద్రి ఆమెను ఆపి కుమారులను ఆమె చేతులలో ఇడి భర్తతో సహగమనము కావించెను.

శతశృంగ వాసులైన మునులు కుంతిని, పంచపాండవులను తోడ్కొని హస్తినాపురమునకు వచ్చిరి. భీష్మునితోను, ధృతరాష్ట్రునితోను జరిగినది చెప్పి వారిని అప్పగించిరి.

పాండురాజు యొక్క ఊర్ధ్వక్రియలు నెరవేర్చబడినవి. కుంతి కుమారులతో ధృతరాష్ట్రుని ఆశ్రితురాలై జీవింపసాగెను. భీష్ముడు, ధృతరాష్ట్రుల పెద్దరికములో పాండవులు, శస్త్ర, శాస్త్ర విద్యా పారంగతులైరి. కుంతి పాండవుల యెడ దుర్యోధనుని అసూయ త్వరితముగానే గ్రహించింది. కుమారులకు అమంగళము జరుగునని అనుమానము కలుగగానే ఆమె విదురుని సలహా అడిగెడిది. హస్తినా నగరమున విదురుడొక్కడే ఆమెకు నిజమైన హితకాంక్షి. సుఖదు:ఖములతో ఆమె జీవితము గతాను గతముగా గడుప సాగెను. కుమారుల విద్య పూర్తి అయినది. ఇకవారు ఆచార్య ద్రోణుని వచనానుసారము ప్రకాశ్యముగా తమ విద్యను చూపెదరు. హస్తినానగరమున ఉన్న స్త్రీ పురుషులందరూ అస్త్రవిద్యా ప్రదర్శనమును చూడ వచ్చిరి. కుంతిచే పరిత్యజింపబడిన కుమారుడు కూడా శస్త్ర జ్ఞానమును యెరుక పరచుటకు రంగస్థలము ప్రవేశించెను. కుంతి ఆతని సహజ కవచకుండలములు చూడగానే పోల్చుకొనెను. కర్ణుడు అర్జునునితో ద్వంద యుద్ధము చేసి తన శక్తిని చూపదలంచెను. కర్ణార్జునుల యుద్ధము జరుగునని భయముతో కుంతి వణికిపోయెను. ఆ యుద్ధఫలితమును దుశ్చింతతో ఆమె తలచుకొనలేక పోయినది.–

శ్లో॥ కుంతిభోజసుతా మోహం విజ్ఞాతార్థా జగా మహ॥ ఆది 136/27

కుంతిభోజుని కుమార్తె, కుమారులిద్దరి ద్వందయుద్ధపు వార్త వినగానే మూర్ఛపోయెను.

పరిచారికలు శైత్యోపచారములు చేయగా ఆమెకు తెలివి వచ్చెను. దుర్యోధనుడు కర్ణుని అంగరాజ్యమునకు రాజును చేయగా కుంతి మిక్కిలి సంతోషించెను. కాని యెవ్వరితోను ఈ విషయమై మాటలాడ లేదు.

పాండవుల శౌర్య వీర్యములు చూచి ఈర్షతో ధృతరాష్ట్రుడు సమాతృక ముగా పాండవులను తుదముట్టించదలంచి వారిని వారణావతమునకు చనుడని ఆజ్ఞాపించెను. తమ అసహాయతకు మారు పలుకలేక వారు అంగీకరించిరి. విదురుని సహాయముతో వారు ప్రాణములను రక్షించుకొనిరి. మధ్యమ పాండవుడు తల్లిని యెత్తుకొని దుర్గమమైన అరణ్యమును దాటెను. దప్పిక కలిగినప్పుడు నీరుతెచ్చెను. నిద్రించుసమయమున కాపలా యుండెను.

అరణ్యమధ్యమున భీముని వలన పరిత్యజింప బడిన హిడింబ, కుంతి

యుధిష్టిరులను చేరి దీనముగా ప్రార్థింపగా, వారి ఆదేశానుసారము భీముడు హిడింబకోరిక తీర్చెను రాక్షసి హిడింబకు, భీముని వలన జన్మించిన కుమారుడు ఘటోత్కచుడు నాయనమ్మ కుంతికి నమస్కరించి శలవు కోరగా, కుంతి ఆదరముతో-

శ్లో॥ త్వం కురూణాం కులేజాత: సాక్షాత్ భీమ సమో అసి।
జ్యేష్ఠ: పుత్రో సి పంచానాం సహాయ్యం కురపుత్రక  ఆది 155/43

"వత్సా నీవు కురవంశమున జన్మించితివి. నీవు సాక్షాత్తు భీముని వంటివాడవు. నీవు పంచపాడవుల జ్యేష్టపుత్రుడవు. నీవు వారికి సహాయ పడుము" అని ఆశీర్వదించెను.

అరణ్యములలో పాండవులు ధు:ఖకష్టములు పడుచున్న సమయమున వ్యాసుడు వారిని చేరి వీరమాతయైన కుంతికి స్వాంత వచనములతో ఓదార్చి ఊరట చేకూర్చెను. అనంతరము వారు వ్యాసుని ఆదేశాను సారము బ్రహ్మణవేషమున యేకచక్రనగరమున బ్రాహ్మణుని ఇంటనివసింపుచూ భిక్షాటనము కావించి దినములు గడుపు చుండిరి.

ఒకనాడు ధర్మరాజు మొదలైన అన్నదమ్ములు నల్గురు భీముని తల్లి వద్దనుంచి, తాము బిక్షతెచ్చుటకు చనిరి. హటత్తుగా యజమాని గృహభాగమునుండి రోదన ధ్వని వినిపించసాగెను. వ్యాకుల హృదయమై కుంతి వారి భాగమునకు చని భార్య, కుమార్తె, కుమారునితో రోదించుచున్న గృహయజమానుని చూచి కారణమడిగెను.

ఆనగరమునకు సమీపమున ఉన్న అరణ్యములో బకుడను రాక్షసుడు కలడు. ఆ నగరవాసులు రోజు రెండు యెనుపోతులు పూన్చిన బండితో అతనికి ఆహారము పంపవలెను. ఆ రాక్షసుడు ఆహారము, యెనుపోతులనే కాక తోలుకుపోయిన వ్యక్తిని కూడా బక్షించును. నేడు ఈ బ్రాహ్మణుని వంతు వచ్చినది. బ్రాహ్మణుడు స్వయముగా రాక్షసునకు ఆహారమగుదుననెను. ఆతనిని వారించుచూ, పతి, పుత్ర, కార్యాదుల తాము బలి అగుదుమనుచుండిరి. బ్రాహ్మణుడు ధు:ఖిచుచూ ఈ విషయము తెలియజేసెను.

ఆ బ్రాహ్మణ పరివారము యొక్క దీనదశగాంచి కుంతి మనస్సు ద్రవించెను. ఆమె వారిని ఓదార్చి తన ఐదుగురు కుమారులలో ఒకడు రాక్షసుని వద్దకు చనునని పలికెను తన ఆత్మరక్షనకు అతిధిని బలికావించుటకు బ్రాహ్మణుడు అంగీకరించలేదు. అంత కుంతి ఆతనితో తన కుమారుడొకడు అతి బలవంతుడు కలడనియు, ఆతడెంతకూ ముందె రాక్షసులను సంహరించెననియు, ఈ విషయము మాత్రము రహస్యముగా వుంచుదనియు, లేనిచో తనకుమారుని వద్దకు వచ్చి చీకాకు కలిగింతురనియు పలికెను. కుంతి మాటలను నమ్మిన బ్రాహ్మణుడు పునర్జన్మ కలిగినదని గట్టిగా ఊపిరితీసుకొనెను. ఆతడు కుంతి కారుణ్యమునకు విస్మితుడయ్యెను. తల్లి ఆదేశానుసారము భీముడు బకుని వద్దకు బయలు దేరుసమయమున యుధిష్టిరాది పాండవులు గృహమునకు మరిలిరి. సంగతి తెలుసుక్ను ధర్మరాజు భీముని పంపుచున్నందుకు తల్లితో తిరస్కార వచనములు

పలుకగా ఆమె, లాక్షగృహము నుండి తమందిరిని రక్షించినాడు. హిడింబాసురుని వధించినాడు. భీముని శారీరక శక్తి తెలుసుకొంటి ననియూ, ముఖ్యముగా తమకు అతిథ్యము ఇచ్చినవారికి తప్పక సాయపడవలెననియు తెలిపెను. తల్లి ఆశీర్వదముతో భీముడు రాక్షసుని వధించి ప్రజలు నాతని బారినుండి రక్షించెను. ఈ ఘటన ఆమె మనోధైర్యము, ఇతరులకు సహాయపడు గుణము చక్కగా తెలియచేయబడ్డాయి.

కొంతకాలము గడిచినపిదప ద్రౌపదీ స్వయంవర వార్త విని పాండవులతో పాంచాలనగరమునకు వచ్చిరి. వారు అచ్చట ఒక కుంభకారుని ఇంట రహస్యముగా నివసించుయుండిరి. అర్జునుడు స్వయంవర సభలో లక్ష్యమును ఛేధించి ద్రౌపది వరమాలను పొందెను.

కుమారులు బిక్షకు వెళ్లి యున్నారని భావించిన కుంతి, వ్యాకులపడుచూ ఉన్నసమయమున బయటనుంచె భీమార్జునులు భిక్షము తెచ్చితిమనగా కుంతి పలికెను.

శ్లో॥ భుక్తేతి సమేత్య సర్వే! ఆది 191/2

అనంతరము ఆమె కుమారులతో నున్న నవవధువును చూచి మిక్కిలి చింతించెను. ఆమె కోడలిచేతులు పట్టుకొని ఇంటిలోనికి తీసుకొని పోయి, పెద్దకుమారునితో, "నాయనా! ఈమెను చూడకుండ, నేను ఇంటిలోనుంచి, మీరందరూ సమానముగా అనుభవించుడని పలికితిని నీవు ధర్మజ్ఞుడవు. నా మాట వమ్ముకాకుండా ఈ రాజకుమారి ధర్మభ్రష్టకాకుండా తగిన విధమును నిర్ణయింపుము ధర్మరాజు, తల్లి అజ్ఞాత వశమున ఆ మాటలు అనెను కావున అర్జునుడే, పాంచాలిని వివాహమాడవలెననియు, అందుయెట్టి తప్పులేదని పలికెను. కాని అర్జునుడు జనని ఆదేశమును ఉల్లఘించుటకు నిరాకరించెను.

జ్యేష్టనుక్రమముగా ఐదుగురు ద్రౌపదిని వివాహమాడిరి. ఈ వివాహనంతరము పాండవులు, కుంతి, ద్రౌపది పిత్రాలయముననే కొంతకాలము గడిపిరి. అనంతరము ధృతరాష్ట్రుడు విదురుని పంపగా పాండవులు తల్లి, భార్యతో హస్తినానగరమునకు చనిరి. ధృతరాష్ట్రుడు రాజ్యము పంచి ఇవ్వగా వారు ఇంద్రప్రస్థమును రాజధానిగా చేసుకొని రాజ్యము చేయసాగిరి.

యుధిష్టిరుడు రాజసూయ యాగము కావించెను. ఈర్ష్యా పరవశుడై ధృతరాష్ట్రుడు ద్యూతక్రీడకు పిలువగా ధర్మరాజు రెండుసార్లు ఓడిపోయెను. మొదటి మారుఓడిన తరువాత పాండవులు యెంతో అవమానముల పాలైన తరువాత ధృతరాష్ట్రుడు, భయముతో ద్రౌపదికి వరములిచ్చి రాజ్యము ఇచ్చెను కాని రెండవమారు మాత్రము అట్టి కార్యమేమియు చేయలేదు. ద్యూతక్రీడకు వెడలు సమయమున ధర్మరాజు తనతో ద్రౌపదిని, కుంతిని,

తమ్ములను కూడా హస్తినానగరమునకు తీసుకొని వచ్చెను. పరాజితులైన పాండవులు ద్రౌపదితో నియమానుసారము పన్నెండు సంవత్సరముల అరణ్యవాసము, ఒక సంవత్సరము అజ్ఞాతవాసము గడుపుటకు బయలు దేరిరి. వృద్ధురాలైన కుంతి అరణ్యములలో వసింప లేదనియూ, తన గృహముననే ఆమెను వుండనిండని విదురుడు, పాండవులను కోరగా, చిన్నాన్న మాటలను పాండవులు ఆనందముగా అంగీకరించిరి.

అరణ్య యాత్రసమయమున ద్రౌపది అశ్రునయనములతో అందిరి వద్ద శలవు తీసుకొను సమయమున ఆమె అత్తగారి పాదములకు నమస్కరించి అనుమతి కోరగా, కుంతి ఆమెను కౌగిలించుకొని బాష్పరుద్ధ భారముతో–

శ్లో॥ వత్సె శోకో నతే కార్య: ప్రాస్యేదం వ్యసనం మహత్।
స్త్రీ ధర్మణామభిజ్ఞాసి శీల్కారవతీ తథా॥ ఇత్యాది। ఆది 79/3-8

వత్సా! ఈ మహాధు:ఖ సమయమున నీవు శోకింపరాదు. నీవు స్త్రీ ధర్మములు తెలిసినదానవు. గుణములోను శీలములోను, ఆచారములోను నుతికెక్కినదానవు. భర్తలతో యెట్లు చరింపవలెనో నీకు వేరే చెప్పనవసరము లేదు. నీవు సాధ్వివి. నీ గుణములవలన పుట్టినిల్లు, మెట్టినిల్లు కూడ ధన్యమైనవి. నీవు కురకులమును దహింప లేదు. వారు తప్పుకొని అదృష్ట మంతులైనారు. యెట్టి కష్టములు పొందకుండా కాలము గడుప, దేముని యెల్లవేళలా ప్రార్థించుచుందును. నీ ధర్మమే, నిన్ను రక్షించును. నాకుమారుడు, సుకుమారుడైన సహదేవునకు యెట్టి కష్టము కలుగకుండా చూచుచుండుము. మీకు శుభము కలుగుగాక అని ఆశీర్వదించెను.

అనంతరము హరిణ ధర్మధారులు, అధోవదనములు అయిన కుమారులను కౌగలించుకొని కుంతి దీనముగా విలపింపసాగెను. పరలోకమున ఉన్న పాండురాజును సంభోదించి కుమారులను ఆశీర్వదింపుమని ప్రార్థించెను. సహదేవునితో స్నేహమయి అయి జనని –

శ్లో॥ సహదేవ నివరస్య త్వమసి మేప్రియ:।
శరీరాదపి మా ద్రోయ మా మాం త్యాక్షీ: కుపుత్రవత్॥ ఇత్యాది ఆది 80/4,19

"వత్సా! సహదేవా! నీవు ఆగిపొమ్ము. నీవు నాశరీరముకన్న ప్రియసమాన వాడవు. మా ద్రేయా! కుపుత్రుని వలెనన్ను వదలి చనవలదు. నీ అన్నలు వాక్యపరిపాలనము కావింతుమన్న వారిని వెళ్లనిమ్ము. నీవు,ఆగినన్ను కాపాడుము. అదే దర్మమనుకొనుము" అని పలికెను

తల్లి విలాపములకు వ్యథితులు, భారహృదయులు అయిన పాండవులు, ఆమె పాద దూళిని శిరస్సున తాల్చి బయలు దేరిరి. నితాంత శోకార్తుడైన విదురుడు, ధు:ఖిని

అయిన కుంతితో నిజభవనమును ప్రవేశించెను.

విదురుడు అన్నభార్యను యెంతో ఆదరముతో తన గృహమున ఉంచి, చూచుకొనసాగెను. కాని కుంతి ఆ పదమూడు సంవత్సరములు, కుమారులు, కోడలి విషయములు తలంచు కొనుచు విచారముతో గడిపెను.

పాండవుల అరణ్య, అజ్ఞాతవాసకాలము పూర్తిఅయినది. శాంతియుతముగా వారి రాజ్యాంశము పునరుద్ధరించుటకు, దూతగా కృష్ణుడు హస్తినానగరమునకు వచ్చెను. అతడు విదురుని ఆతిధ్యము గ్రహించి అతని గృహమునకు వచ్చెను. విదురునితో యెన్నో విషయములు చర్చించిన తరువాత కృష్ణుడు మేనత్తయైన కుంతిని కలుసుకొనెను. ఆతనిని చూడగానే కుంతి ధు:ఖము ఆపుకొనలేక ఆతనిని రెండుచేతులా కౌగలించుకొని రోదింపసాగెను. కొంతసేపటికి ఊరడిల్లి, ఒక్కక్క కుమారుని యొక్కయూ కుశలమడిగి, తమ ధు:ఖము, అవమానము జ్ఞప్తికి రాగా విహ్వాల్లురాలయ్యెను. ఆమె మాటలలో మహామతియైన విదురుని గుణములు వర్ణన కలదు. కురుసభలో కౌరవులు పెద్దలముందు ద్రౌపదికి కావించిన అవమానమునకే ఆమె మిక్కిలి ధు:ఖించినది. ఆ విషయము తెలుపుచూ కుంతి–

శ్లో॥ తస్యాం సంపది సర్వేషాం క్షత్తారం పూజయా మహం।
వత్తేన హి భవత్యార్యే నధనేన న విద్యయా ॥ ఇత్యాది ఆది 90/53,54

“సభలో ఆ సయమున ఉన్న వ్యక్తులందరిలో ఒక్క విదురుని మాత్రమే పూజింప తగిన వ్యక్తిగా భావించుచున్నాను. ధనము, విద్య ఉన్నంత మాత్రమున ఆర్యుడనలేము. చరిత్రగుణముల వలననే మనష్యుడు ఆర్యత్యమును పొందును. బుద్ధిసంపన్నుడు, ధీరుడు, అయిన విదురునకు ఆతని చరిత్రయె అలంకారము. అట్టి వారు త్రిలోకములందు లభించుట ధుర్లభము”అని మరల “ధృతరాష్ట్రుని కుమారులను పరులుగా నేనెన్నడూ చూడలేదు. వారిని నా పుత్రులతో సమానులనియే భావించెడి దానను. కృష్ణా! నేడు ఆసుకీర్తితోనే నీతో పలుకుచున్నాను. పాండవులతో రణమందు విజయము పొందిన నీ ముఖము చూడ దలంచుచున్నాను.” అనివచించెను.

తండ్రి శూరసేనుడు ఆమెను కుంతి భోజునకు కుమార్తెగా దానము చేసినందులకు ఆమె ధు:ఖము అనుభవించినది. ఆమె కృష్ణునితో–

శ్లో॥ పితరం త్త్వేన గర్హేయం నాత్మానాం నసుయోధనమ్।
యేనాహ కుంతిభోజాయ ధనంవృత్తారివర్సితా।
బాలాం మామార్య కస్తు భ్యం క్రీడం తీం కందు హస్తికామ్।
అదాక్తు కుంతి భోజాయ సఖా సఖ్యే మహాత్మనే॥

సాహం పిత్రాచ నికృతా శరురైశ్చ పరంతప్వ।
అత్యంత ధు:ఖతా కృష్ణా కిం జీవితఫలం మమ॥ ఉ 90/62-64

" నేను దుర్యోధనుని కాని, నన్ను నేనేగాని దోషులుగా తలంచుటలేదు. నా తండ్రి దీనికి కారణముగా భావించుచున్నాను. వదాన్యుడైన వ్యక్తి అక్లేశముగా ధనము చేసినట్లు నా తండ్రిని కుంతి భోజునకు దానము చేసినాడు. పరంతపా! ఇట్లు నా తండ్రి వల్లనే నేను పితృస్నేహమునుంచి వచింపబడితిని. అత్తవారి ఇంటిలో కూడా భీష్ముడు, ధృతరాష్ట్రుని వలన లాంఛితురాలనైతిని. కృష్ణా! దీనమైన ఇట్టి జీవితము గడిపి ప్రయోజనమేమి?" అని విచారమును ప్రకటించెను.

కుంతి తన భర్త విషయము మాత్రము చెప్పలేదు. మేనల్లుని వద్ద తన దాంపత్య జీవితవిషయములు తెలియజేయుటకు సిగ్గుపడి యుండవచ్చును కుంతి భోజుని ఇంట మునిసేన, ఆతని వరప్రభావమున కుమారుడు పుట్టట కూడ చెప్పుటకు కూడా లజ్జాకర విషయమని తలంచినది. ఈ విషయములెవియూ తెలియచేయక పోయినను ఆమె విలాపములో అవి సూచనప్రాయముగా ప్రస్పుటించినవి. కిందమముని శాపవశముననో, మరేకారణముననో కాని పాండురాజు కుంతి కోరికలు తీర్చ అసమర్థుడైయుండెను. కుంతి యేనాడు భర్త ఆనందపూరితమైన ముఖము చూడలేదు. భర్త బ్రతికి యుండగా క్షేత్రజపుత్రులను పొంది కూడా లాంఛుతురాలనైతిని. అన్న కుంతి మాటకూడా గుర్తించవలసిన విషయము. (పాండురాజు సంతానము పొందుటకు తగిన వాడు కాడని తెలిసినా భీష్ముడు, ధృతరాష్ట్రుడు, స్వయంవరమునకు వెడలుచున్న పాండురాజుని ఆపలేదని ఆమె ఉద్దేశ్యమా? పిదప వారు తమంతతామే పాండురాజుతో మాద్రి వివాహము చేయించిరి.)

మేనల్లుని వద్ద కుంతి విలాపములో తనజీవితములోని ధు:ఖము క్షోభ వాటి కారణములు యెన్యో సూచావాచగా తెలిపి సుఖమనుభవింపలేదని స్పష్టమగుచున్నది. ఈ ప్రసంగము తరువాత కుంతిమరల "గోవింధా! వైధవ్యము, ధనలోపము, దుర్యోధనుని శత్రుత్వము నన్నంతగా చలింపచేయలేదుకాని దీర్ఘకాలము పుత్రులను చూడకుండా ఉండుటవలన అసహాయురాలనుగా వేదన అనుభవించుచున్నాను. మాతృ శోకములో నైనా కొంత శాంతి ఉన్నదేమోకాని, శోకములో మాత్రము ఊరట చేకూరుచున్నది. నీవు ధర్మనిష్టాపరాయణడైన యుధిష్టిరునితో ఆతని ధర్మగుణము క్లేపించుచున్నదని తెలుపుము. కుమారులు ఉండి కూడా యే స్త్రీ ఇతరుల ఆశ్రయములో నివసించుచున్నదో ఆమె జన్మము. ఆతిహీనము. భీమునితోను, అర్జునునితోను కూడా ప్రతి క్షత్రియ స్త్రీ దేనికొరకై కుమారులను పొందునో ఆ కోరిక నెరవేర్చుమనుము. వారు క్షత్రయో గాని తల్లి కార్యము చేయ సమయము ఆసన్నమైనది. ఈ సమయమున వారు వృధాగా నష్టము గావించిన

యెన్నడూ వారి ముఖము చూడనని తెలుపుము. ఇట్టి సమయమున ప్రాణములకు భయపడి యుండుట కన్న ప్రాణములు త్యజించుటయే మేలనుము. నకుల సహదేవులకు కూడా నాయి మాటలనే తెలియజేయుము. ద్రౌపది అవమానమునకు ప్రతీకారము తీర్చుకొననిచో నాకు శాంతి లభింపదనము." అని పలికెను.

కృష్ణుడు కూడ పాండవులు త్వరలోనే తమ మనోవాంఛను కావించి ఆమె ఆశీర్వదము పొందువత్తురని, మేనత్తను అంత కుంతి, వాసుదేవునితో, "మహానుభావా! యేవిధముగా చేసిన కుమారులకు మేలుకలుగునో అటులనే కానిమ్ము. నీ బుద్ధి, విక్రమము భావము నాకు తెలియనివికావు. నీవే మాకు ఆశ్రయము" అని పలుకగా కృష్ణుడు మేనత్తకు నమస్కరించి దుర్యోధనుని భవనమునకు బయలుదేరేను. యెన్ని విధముల ప్రయత్నించినా కృష్ణుడు దుర్యోధనుని మనస్సు మార్చలేక పోయేడు. విఫలకాముడైన కృష్ణుడు ఉపప్లావ్యమునకు వెనుదిరుగిపోవుటకు ముందు విదురుని గృహమును మేనత్త వద్దకు చని, కురుసభలో జరిగినదంతయూ సంక్షేపముగా తెలియజేసేను. పుత్రులతో తల్లి సందేశము తెలియజేయుమనగా కుంతి పౌరుషము ఉట్టిపడునట్లు ఉద్రేకపూరితమైన భాషలో కృష్ణా! నీవు ధర్మరాజుతో ఆతని బుద్ధి క్షత్రియోచితమైనది కాదని, తెల్పుము. క్షత్రియ సంతానము బాహుబలమున పృధ్విని జయించి ధర్మపధముననుసరించి రాజ్యము పాలింతురు. ఆదే వారి ధర్మము నేను జ్ఞానులు, వృద్ధులు అయిన వారి ముఖమున ఇట్లు వింటిని పూర్వము ధనాధిపతియైన కుబేరుడు, రాజర్షియైన ముచికుందునకు ప్రపంచము నంతనూ దానముచేయ తలంచెను. కాని ముచికుందుడు దానము గ్రహింప తాను బాహుబలమున పుడమిని జయించి అనుభవింతుననెను. ఆ మాటలు విని కుబేరుడు ఆశ్చర్యపడెను. ముచికుందుని ఉద్దేశ్యము కూడా తరువాత నెరవేరినది. క్షత్రియ సంతానము ఇట్టి తేజస్సు కలిగియుందురు. యుధిష్టిరుడు న్యాయమార్గమున తప్పక పితృ సంపదను యుద్ధముగావించి తిరిగి పొందుటయే నాకోరిక.

"ఓ శత్రునాశనా! నీకు ఒక పురాతనమైన చరిత్ర తెలిపెదను. వినుము. విదుల అనెడి ఒక తేజస్సుకల క్షత్రయాంగన ఉండెడిది. ఆమె విదూషిణి, బుద్ధిమతి. ఆమె కుమారుడు సంజయుడు, సింధు దేశపు రాజుతో యుద్ధముచేసి, ఓడి, పారివచ్చి ఆ పురుషుని వలె ఉద్యమహీనుడై ఉండగా తేజస్విని అయిన విదుల అతనితో "శత్రుహర్ష వర్ధనా!నీవు నా కడుపున పుట్టలేదా? నీ తండ్రి క్షత్రయుడుకాడా? పిరికిపందా! లే !ఓడి, ఇంట నిద్రించుచున్నవా? మూర్ఖులు అల్పముతోనే తృప్తిపడెదరు. సర్పము యొక్కదంతములు, పెరక ప్రయత్తించి చచ్చిపోవుటయేనా మేలుకాని, కుక్కవలె ఇంటి కాపాలా ఉండుట నిరర్ధకము. స్వల్పకాలమైనను లెందుక కాష్టము వలె స్ఫులింగములు వెదజల్లి నశింపుము. గాడిదవలె తలవంచుకొని ఉండెడి వారిని క్షత్రయులు యెన్నడూ

సహింపజాలరు. వీరత్వము ప్రదర్శింపుము. లేదా మృత్యువును వరింపుము. అని తిరస్కారపూర్వకముగా పలికెను."

"ఆమె మాటలకు క్షత్రియ తేజము ప్రజ్వరిల్లగా సంజయుడు సింధురాజుపై దండెత్తి, వీరలక్ష్మిని వరించి, తల్లి ఆశీస్సులను పొందెను.

"కేశవా! నీవు నా కుమారులతో ఈ వృత్తాంతము తెలియజేసి, క్షత్రియ సంతానము యెన్నడూ యుద్ధమునకు వెరువరని తెల్పుము నా కుమారులను ద్రౌపది పొందిన అవమానము మరచి పోవద్దని చెప్పుము. అనిపలికెను.

కృష్ణుని ముఖమున తల్లి తేజోదీప్తమైన మాటలను విని, పాండవులు కూడా విస్మితులైరి. చారులవలన కుంతి ఉత్తేజపూరిత మైన మాటలను తెలుసుకొని భీష్మద్రోణులు, దుర్యోధనునితో తల్లి ఈ ఉపదేశమును విన్నపాండవులు, యెంతమాత్రము ఊరకుండరని, తప్పక యుద్ధము చేతురని తెలిపిరి.

కృష్ణుడు ఉపప్లావ్యమునకు మరలెను. భవిష్యత్తులో జరగబోయే యుద్ధమును ఊహించుకొని విదురుడు ఉద్విగ్నుడయ్యెను. ఆతడు కుంతిని సమీపించి, "జీవపుత్రీ! కురు పాండవుల మధ్య యుద్ధము జరుగకుండుటకు యెంతో ప్రయత్నించితిని. కాని దుర్యోధనుడు నా మాటలను లెక్కింప లేదు. ధర్మపరుడైన యుధిష్ఠిరుడు బలముకలవాడై నను తేజోహీనునివలె మరీమరీ సంధికి ప్రయత్నించెను దాని వలన కూడా యెట్టి సత్ఫలితములభింప లేదు. వృద్ధుడైన ధృతరాష్ట్రుని తలంపులు కూడా మంచివి కావు. అతడు కూడా కుమారుని పక్షమే వహించి ధర్మశ్యుతుడైనాడు. జయద్రధుడు, కర్ణుడు, ధు:శ్శాసనుడు, శకుని మొదలైన దుర్మార్గులవల్లనే ఈ మహావంశము నశింపనున్నది. దుశ్చింతతో నాకు నిద్రపట్టుటలేదు. అనిపలికెను. విదురుని మాటలువిని కుంతి వికలమనస్కురాలై దీర్ఘవిశ్వాసము వదలెను. భయంకరమైన జ్ఞాతి విరోధము జన్మింప నున్నదని ఆమె, గండె బరువెక్కెను. ఒకవైపు జ్ఞాతివధ మరియొక వైపు చిరదారిద్ర్యము. ఇవిరెండూ శోచనీయములని ఆమెకూడా అశాంతితో కృంగు చుండెను. స్నేహవశమున భీష్ముడు, ద్రోణుడు పాండవులకు చెడుపు చేయరని ఆమె భావించెను కాని–

శ్లో॥ అయంత్వేకో వృధా దృష్టి ధార్త రాష్ట్ర స్య దుర్మతో:।
మోహానువర్తీ సతతం పాపోద్వేష్టి చ పాండవాన్॥
మహత్యనర్థే నిర్బంధీ బలవాంశ్చ విశేషత:।
కర్ణ: సదా పాండవానాం తన్మోదహతి సంప్రతి॥ ఇత్యాది ఉ 144/16,25

"పాపాత్ముడైన కర్ణుడు, దుర్యోధనుని చెడ్డ ప్రవర్తనను సమర్ధించుచుండను కర్ణుడు యెల్లవేళలా పాండవులయెడల ద్వేషము వహించి వారికి కీడు చేయ తలంచుచుండును.

అదేకాక ఆతడు బలము  కలవాడు. నేను ఈ చింతతోనే కృంగిపోవుచున్నాను. నేడు ఆతనికి తల్లిగా కలసుకొని సంగతి అంతయూ తెలిపిన, కర్ణుడు తప్పక పాండవులయెడ ద్వేషమును మానును.” అని భావించి కుంతి భాగీరథీ తీరమునకు చనగా, అచ్చట సత్యసంధుడు, దానవీరుడు అయిన కర్ణుని  వేదధ్వని వినెను. ఆ సమయమున కర్ణుడు సూర్యుని ధ్యానించుచుండెను. తీవ్రమైన యెండవేడిని ఓర్చుకొనలేక కుంతి కర్ణుని  వెనుక ఆతని నీడకే నిలచి, ప్రార్థనపూర్తికి ఆగెను. ఉపాసానానంతరము కర్ణుడు కుంతిని చూచి నమస్కరించి, యుక్తకరములతో, “రాధా, అతిరధసూతుల కుమారుడను, కర్ణుడను, మీకు నమస్కరించుచున్నాను. మీరేల నావద్దకు వచ్చితిరి? నేను మీకెట్టి ఉపకారము చేయుగలను. ఆజ్ఞాపింపుడు” అని పలికెను.

“వత్సా! నీవు రాధేయుడవుకాదు. అతిరధుడు నీ తండ్రికాదు. నీవు కౌంతెయుడవు. సూర్యదేవుడు నీ తండ్రి. నీవు నేను కనిన పుత్రుడవు. నీ తమ్ములతో కలియుమని నిన్ను ఆహ్వానించుచున్నాను.. వీరశ్రేష్టా! నిన్ను పార్థుడు, సూతపుత్రుడని మరియెన్నడూ పిలువడు” అని కుంతిఅనగా, ఆకాశమునుండి సూర్యదేవుడు కూడా కుంతిమాటలనే ప్రతిధ్వనిగా పలికెను.

సత్యనిష్ఠా పరాయణుడైన కర్ణుడు మాత్రము చలింపలేదు. కరుణ పుట్టించుచున్ననూ. ధృడస్వరముతో, –

మాతా !జన్మముహూర్తముననే నీవు నా జీవవితమును శాప గ్రస్తము కావించితివి. మాతృస్నేహము నుండి నిర్దయగా నన్నువచించి, శత్రువులు కూడా చేయని దుష్కర్మ నాచరించితిని. నేడు ప్రేమ పాత్రులైన కుమారులకు మేలు చేకూర్చుటకు నావద్దకు వచ్చితివి. నేను దుర్యోధనునితో విశ్వాసఘాతకునివలె ప్రవర్తింప లేను. అకృతజ్ఞుడనుగాను నేను దుర్యోధను పక్షము వహించి నీ కుమారులతో ప్రాణములొడ్డి పోరాడుచున్న నీవువచ్చి కోరినందులుకు గౌరవముగా అర్జునుని తప్ప మరియెవ్వరినీ అవకాశము చిక్కిననూ వధింపనని మాట ఇచ్చుచున్నాను. అర్జునుని చంపుటయో లేక ఆతనివలన వధింపబడుటయో నిశ్చయము. అని పలికెను.

కర్ణుని మాటలనువిని కుంతి దు:ఖముతో రోదించుచూ ఆతనిని కౌగలించుకొని వెడలిపోయెను.

యుద్ధసమయమున ఆమె విషయము తెలియదు. ఆమె దుశ్చింతతో సమయమగడిపినదనుటలో సందేహములేదు.

మహా యుద్ధము పూర్తిఅయినది. కురక్షేత్రమున మరణించిన, బంధువులు, బాంధవులు, స్నేహితులు, గురువుల మృతదేహములను చూచుటకు హస్తినానగర వాసులందరూ వచ్చిరి. కుమారులను, భర్తలను కోల్పోయిన స్త్రీల రోదనముతో ఆస్థలము

నిండిపోయెను. పాండవులు అచ్చట ముందుగా ధృతరాష్ట్రుని, గాంధారిని కలసుకొని వారిని, ఊరడించి, అనంతరము తల్లి పాదప్రాంతములవద్దకు వచ్చిరి.

శ్లో॥ చిరస్య దృష్ట్వా సా పుత్రాన్ పుత్రాభిరభిప్లుతా।
భాష్ప మాహార ద్దేవీ వస్త్రేణా వృత్య వైముఖమ్ ॥ ఇత్యాది స్త్రీ 15/33,35

దీర్ఘకాలము తరువాత కుమారులను చూచిన కుంతి కుమారులకొరకై వ్యధను చెందుచున్న కుంతి కొంగుతో ముఖము కప్పుకొని రోదింపసాగెను. ఆమె కుమారులు ఒక్కొక్కొరి శరీరమున కలిగిన గాయములను ఆదరముగా నిమురుచూ, కుమారులను పోగొట్టుకొని గర్భశోకమునుభించుచున్న ద్రౌపతిస్మరణకు రాగా మరల బిగ్గరగా యెడ్వ దొడంగెను. ద్రౌపది వారి సమీపముననే నేలపై పడి ధు:ఖించుచుండెను. అత్తగారిని, భర్తలను చూచి ఆమె శోకము వృద్ధిచెందెను. కుంతి కోడలిని లేవనెత్తి కౌగలించుకొనెను. వారందరూ గాంధారిని సమీపింపగా ఆమె అసాధారణమైన ధైర్యము వహించి అందరనీ ఓదార్చి ఊరడించెను.

హతబాంధవులైన స్త్రీల విలాపముల మధ్యనే చిన్నాభిన్నమైన శరీరములను ఒకచోట చేర్చిరి. యుధిష్టిరుని నిర్దేశానసారము విదురుడు వాటి దహనక్రియ నెరవేర్చెను. ధృతరాష్ట్రుడు ముందు నడువగా స్త్రీ, పురుష బేధము లేకుండా అందరూ గంగానదిని సమీపించిరి. ప్రతియొక్కరు యుద్ధములో చనిపోయిన తమ పెద్దలకు, పుత్రపౌత్రాదులకు తర్పణములు కావించిరి. పుత్రశోకార్తురాలైన కుంతి, మరి ఓర్చుకొనలేక పోయినది. ఇంతకాలము తన హృదయములో రహస్యముగా ఉండి హృయమును దగ్ధము కావించుచున్న విషయమును, యేడ్చుచూ, అందరి యెదుట కుమారులకు తెలియజేయుచూ, "కుమారులారా! యే మహావీరుని మీరు రాధా తనయుడైన కర్ణుడని భావించుచున్నారో యేసత్యసంధుడు వీరకర్ణుడు, దుర్యోధన హితుడు, అర్జునునిచే నిహతుడైనడో–

శ్లో॥ కుర ద్యమదకం తస్య బ్రాతుర క్లిష్ట కర్మణ:।
సహిన: పూర్వజో భ్రాతా భాస్కరాన్మయజాయతా॥ స్త్రీ 27/11

పుణ్యకర్ముడైన ఆతడు మీ జ్యేష్టబ్రాత సూర్యదేవుని వలన నాగర్భమున జన్మించినాడు. ఆతనికి మీరుతర్పణములను వదలుడు" అని వేడికొనెను.

తల్లి ఈ మాటలు పాండవులపై పిడుగు పడినట్లయ్యెను. ముఖ్యముగా యుధిష్టిరుని శోకము శతగుణములు అధిక మయ్యెను. ఇంతకాలము రహస్యముగా ఉంచినందులకు తల్లిని చూచుచూ ఆతడు విలపింప సాగెను. కర్ణునకు శ్రద్ధాంజలి కావించి ఆతడు స్త్రీలు యెట్టిరహస్యము దాచలేకుండునట్లు శపించెను.

అందరి స్వాంత వచనములతోను ఊరడిల్లి, ధర్మరాజు హస్తినానగర సింహాసనము అధిష్టించెను. కుంతికి మాత్రము మనసా యెట్టి సుఖము కలుగలేదు. కుమారులు ఐశ్వర్యవంతులైననూ ఆమె విషాదము అంతరింపలేదు. ఆమె గాంధారి సేవలలో మనస్సు నిలిపి దినములు గడుపసాగెను. ఇట్లు పదిహేను సంవత్సరములు గడచినవి.

వానప్రస్థాశ్రమము సంకల్పించి ధృతరాష్ట్రుడు, గాంధారి సిద్ధమైరి. ధర్మరాజు వినతికి వారు లొంగలేదు. కార్తీక పూర్ణమినాడు ధృతరాష్ట్రుడు, గాంధారి హస్తినానగరమునుండి బయలుదేరిరి. కుంతి గాంధారి హస్తమును తన భుజముననిడి ముందు నడుచుచుండగా గాంధారి భుజముపై చేయిడి ధృతరాష్ట్రుడు అనుసరించెను. వారు వర్ధమాన ద్వారముగుండా నగరము నుండి బయలు వెడలిరి. లెక్కలేనంతమంది పురవాసులు కన్నీటితో వారికి వీడ్కోలు తెల్పిరి. విదురుడు, సంజయుడు కూడా సన్యాసము పుచ్చుకొని ధృతరాష్ట్రుని అనుసరించిరి. హస్తినానగరము విలాపములతో నిండిపోయెను. కొంతదూరము యేగిన పిమ్మట ధృతరాష్ట్రుడు అందరినీ వెనుకకు మరలుడని వేడికొనెను. ఆతని ఆదేశాను సారము పౌరులు, ఆగిపోయిరి. ధర్మరాజు తల్లితో,"అమ్మా! నీవు కోడండ్రతో వెనుకకు మరలుము. నేను కొంత దూరము అనుసరింతును" అని పలికెను.

అశ్రులోచయై కుంతి మునుపటి వలెనేనడుచుచూ, "వత్సా!సహదేవుని యెడ స్నేహపూర్వకముగా ప్రవర్తింపుము. ఆతడు నీకు, నాకు ప్రియపాత్రుడు. బుద్ధిదోషమువలన నేను యే కుమారుని పరిత్యజించినానో ఆతనిని యెల్లవేళలా స్మరింపుచుండుడు. సూర్యతనయుని విషయము రహస్యముగా ఉంచిన నా అపరాధము తలంపు వచ్చినప్పుడల్లా కఠినమనుకొనుచున్న నా హృదయము కూడా విదీర్ణమగు చున్నది. ఆతనిని ఉద్దేశించి మీరు దానములు మొదలైనవి చేయుడు. నీవే ఈవంశ పాలకుడవు. తమ్ములకు, ద్రౌపదికి ఆనందముచేకూర్చునట్లు పాలింపుము. నేను బావగారికి, అక్కకి సేవలు చేయుచూ, తపస్వినై వనవాసము చేసి కాలము గడిపెదను. " అని పలికెను.

ఆకస్మికముగా తల్లి నిర్ణయము విన్న పాండవులు విమూఢులైరి. యుధిష్టిరుని, భీముని విలాపములకు కుంతి చలింప లేదు. ద్రౌపది, సుభద్ర, మొదలైన కోడండ్ర రోదన అరణ్యరోదనయే యైనది.

శ్లో॥ సాపుత్రాన్ రుదత: సర్వా మహుర్మహు ర నెక్షతీ।
జగామైన మహాప్రాజ్ఞా వనాయ కృత నిశ్చయా॥ ఆశ్ర 16/3

కృతనిశ్చయురాలు, మహాప్రాజ్ఞురాలు అయిన కుంతి రోదించుచున్న కుమారులపై పదే పదే దృష్టి నిలుపుచూ అరణ్యాభిముఖముగా చనసాగెను. పాండవులు, వారి భార్యలు, పరిజనులు వారి వెంట నడుచుచుండిరి.

ధర్మరాజు తల్లి కోరిక విని విలపించుచూ, ఆమెతో విదుల చరిత్ర కృష్ణుని

వలన తెలియజేసి, యుద్ధము చేసి పితృరాజ్యము పునరుద్ధరింప యేల ప్రేరెంపించితివి అని ప్రశ్నించెను.

కుంతి కన్నీరు తుడుచుకొనుచూ, ధర్మరాజును సంభోధించి, "మహాబాహో! మీలోక్షాత్ర తేజము పెంపొందించుటకే నేను విధుల చరిత్ర కృష్ణుని వలన మీకు తెల్పితిని. మీ రందరూ పరాక్రమశాలలు. ధర్మనిష్టాపరాయణులు. మీరు శత్రువులచే అవమానింప బడి యెల్లవేళలా అడవులలో దేశద్రిమ్మరులవలె తిరుగుట నేను సహింపలేక పోయితిని. ధు:ఖముతో బాధపడుచుండెడి దానను. అందువలననే రాజ్యోద్ధరణకు మిమ్ము ప్రేరెంపించితిని. మీకు, ద్రౌపదికి జరిగిన అవమానమునకు తగిన ప్రతీకారము కావించుటకే ఉత్తేజకరమైన మాటలంటిని. మీ పితృ వంశమునకు హీనత్వము ప్రాప్తించుకుండా, తేజోవృద్ధి కలిగించుటకు ప్రయత్నించితిని. కుమారులారా! నేను పతి ఐశ్వర్యమును అనుభవించితిని, పతి ధనమును దానము చేసితిని. సోమరసము త్రాగితిని. మీవలన సుఖములను అనుభవించుటకు వాసుదేవుని వలన విదుల ఉపాఖ్యాసమును వినిపింప లేదు. మీకు మంచి జరుగుటకే ఉత్తేజితులను కావించితిని.

శ్లో॥ నాహం రాజ్యఫలం పుత్రా: కామయె పుత్ర నిర్జితమ్।
పతలోకామహిరి పుణ్యాన్ కామయే తపసా విభో॥ ఇత్యాది ఆ(శ 17/ 19, 20

"కుమారులు జయించిన రాజ్యము యొక్క ఐశర్వము అనుభవించు కోరిక నాకులేదు. మహా బాహూ! తపస్సు కావించి పుణ్యాత్ముడైన భర్తను చేర తలంచుచున్నాను. అరణ్యవాసులగుచున్న బావగారు ఆతని భార్యకు సేవలు చేయుచూ, తపస్సు చేయుచూ దేహమును త్యజింప కోరుచున్నాను. " అని తుదకుఆమె కుమారులను ఆశీర్వదించుచూ–

శ్లో॥ నివర్తస్య కరుశ్రేష్ట భీమసేనాధి భి: సహ।
ధర్మతె ధీయతాం బుద్ధిర్మనస్తు మహదస్తు చ॥ ఆశ్ర 12/21

"ఓ కురుశ్రేష్టా! నీవు భీమాదులతో వెనుకకు మరులుము. ధర్మమందు నీ మనస్సు నిలచుగాక నీవు మనస్సు ఉదారము, మహానము అగుగాక. " అని పలికెను.

అనంతరము ధృతరాష్ట్రుడు, గాంధారి కూడా కుంతిని వనగమనము నుండి మరల్చ ప్రయత్నించిరి. ఇంటినుండి యే దానాదులు కావించుచూ తపస్సు చేసుకొన వచ్చుననిరి. కాని కుంతి వెనుతిరగలేదు. కుమారులు, కోడండ్రు విచారవదనులై వెనుకకు మరలిరి.

మొదటి రాత్రిన వారు గంగాతీరమున గడిపిరి. కుంతి, గాంధారీ దృతరాష్ట్రుల సేవాభారము గ్రహించెను. గాంధారి, కుంతి ఇరువురు వల్కలాజినములు ధరించి కఠోరమైన తపస్సు కావింపసాగిరి. కొంతకాలము వారు యమునాతీరమున రాజర్షి శతయూపుని ఆశ్రమమున గడిపిరి. ఇక్కడ హస్తినానగరమున పాండవులు కర్తవ్యమును మరచి,

అరణ్యవాసము చేయుచున్న వారినే తలచుకొని ధు:ఖించుచుండిరి. కుంతిని యెడబాసిన సహదేవుని దు:ఖము వర్ణనాతీతము.

వనవాసము చేయుచున్న ధృతరాష్ట్రాదులను చూచుటకు ధర్మరాజు యేర్పాటుకావించెను. హస్తినా నగరవాసులెందరో వారితో బయలు దేరిరి. ఆశ్రమమును చేరిన పిదప వారు, ధృతరాష్ట్రుడు, అందరితో నదీస్నానమునకు వెడలెనని తెలుసుకొనిరి. వెంటనే వారు నదివైపుచని దూరముగా ధృతరాష్ట్రుదులను చూచిరి. సహదేవుడు పరుగుపరుగున తల్లిని చేరి, ఆమె పాదములపై పడి యెడ్చుచుండగా, ఆమె ఆతనిని లేవనెత్తి కౌగలించుకొనెను. ఒక్కొక్కరూ పెద్దలకు నమస్కరించి కన్నుల నీరునింపిరి.

విదురుడు మహాప్రయాణము కావించెను. ధర్మరాజు సపరివారముగా నెలదినములు ఆశ్రమమున గడిపెను. ఆ సమయమున వ్యాసమహర్షి, దేవర్షి నారదుడు, శతయూవుని ఆశ్రమమునకు వచ్చిరి.

పరలోకమున ఉన్న కుమారులు, జ్ఞాతులను గాంధారి ప్రత్యక్షముగా చూడ దలంచిన వ్యాసమహర్షి పాదములపై పడి వేడికొనెను. గాంధారి ప్రార్థనను విని కుంతి కూడా ప్రచ్ఛన్నజాతు డైన తన వీరకుమారుని స్మరించెను. దివ్యదృష్టి సంపన్నుడైన మహర్షి కుంతి మనోభిప్రాయమును తెలుసుకొని ఆమెకు యేమైన విషయము తెలుపుచూ ఆమె–

శ్లో॥ ............................తమహం పర్యతోషయమ్।
శౌచేన త్యాగ సత్యాగై: శుద్ధేన మనసా కథా।
కోపస్థానే ష్యపి మహత్ స్వకుస్యన్న కదా చన॥ ఆశ్ర 38/2,3

"అపరాధినై, శుచినై, శుద్ధచిత్తముతో దుర్వాస మహర్షిని సంతుష్టుని కావించితిని. కోపగించ వలసిన విషయములందు కూడా నేను కోపము తెచ్చుకొనలేదు."అని తెలిపెను.

మహర్షి ఒక రాజుకుమార్తెతోయెట్లు ప్రవర్తించి యుండునో అది వర్ణించబడులేదు. కుంతి దుర్వాసుని మంత్రప్రభావమున సూర్యుని ఆహ్వానించుట, ఆతనివలన కుమారుడు జన్మించుట మునికి తెలిపెను.

తన నివేదనకు ఆఖరున కుంతి మునితో "మహానుభావా! మందబుద్ధినైన నేను దేవతాప్రసాదమైన ఆ కుమారుని నదిలో విసర్జించితిని. ఆ విషయము తలంచు కొనచూ, జీవితమంతయూ దగ్ధహృదయనైతిని. పాపమైనను, పుణ్యమైనను, నిజము మీకు తెల్పితిని. ఆ కుమారుని చూడ నాకు కోరికకలదు. దయదలచి నావిచారమును తీర్చుడు" అని పలికెను.

దయార్ద్ర హృదయుడైన వ్యాసుడు ఆమెతో ఈ విషయమై యెట్టి పాపకార్యము చేయలేదనెను. దేవతలు తలంచిన అన్నికార్యములను చేయగలరని గ్లానితో బాధ

పడవలదని తెలిపెను.

ఆ రాత్రి భాగీరథీ తీరమున ఇసుకతిన్నెలపై మహర్షి తన తప: ప్రభావమున యుద్ధమున మృతి చెందినవారి నందరినీ ఆహ్వానించెను.. పరలోక గతులైన వారందరూ అచ్చట ఆవిర్భవించిరి. ఈ అద్భుత సంఘటన తరువాత అందరి శోకము తీరగా ఆనందించిరి.

కొద్ది దినములు తరువాత ధృతరాష్ట్రుని ఆదేశానుసారము పాండవులు హస్తినానగరమునకు మరల వలసి వచ్చినది కాని ఆశ్రమమున వీడి చనుటకు వారి మనస్సు అంగీకరించుటలేదు. ధర్మరాజు తల్లిని సమీపించి కన్నీరు తుడుచుకొనచూ, ధృతరాష్ట్రుని ఆజ్ఞ తెలుపగా, ఆమె కూడా సమర్థించెను.

సహదేవుడు కన్నీటితో తాను హస్తినానగరమునకు రానని తల్లిపాదసేవచేయుచూ ఆశ్రమములోనే గడుపుదుననియు తెలుపగా కుంతి ప్రాణాదికుడైన కుమారుని కౌగలించుకొని, యెన్నోవిధముల ఓదార్చి-

శ్లో॥ ఉపరోధో భనె దేవ మస్మాకం తపస: కృతే।
త్యత్ స్నేహ పాశ బద్ధా చ హీ యేయం తపస: పరాత్॥
తస్మాత్ పుత్రక గచ్ఛ త్యం శిష్ట మలంచన ప్రభో॥ ఆశ్ర 36/41,42

"నీవు ఇచ్చటనున్న పుత్రస్నేహవశులమైన మా తపస్సునకు ఆటంకములు కలుగును మా చివరి రోజులు వచ్చినవి. కావున వత్సా! నీవు వెనుకకు మరలుము."అని ఆమె అందరినీ ఆశీర్వదించి పంపెను. పెద్దల ఆశీర్వదములు, పొంది పాండవులు అశ్రు లోచనులై హస్థినానగరాభిముఖులైరి.

యుధిష్టిరాదులు హస్తినకు మరలి రెండుసంవత్సరములైనవి. ఒకనాడు యెన్నోతీర్థములు పర్యటించుచూ నారదమహర్షి హస్తినానగరమునకు వచ్చెను. ఆతడు పాండవులతో హరిద్వారమనకు సమీపమున అరణ్యములో రాజర్షి ధృతరాష్ట్రుడు, మహాతస్విుయైన గాంధారి, కుంతి యోగాసనమున కూర్చొని దావానలమున దేహత్యాగము చేసిన విషయము మహర్షి సంజయునివలన తెలుసుకొంటినినియు, వారి దగ్ధ దేహములను తాను స్వయముగా చూచితిననియు తెలిపెను.

ఈ వార్తవిని హస్తినానగరమున శోకాచ్ఛన్నమయ్యెను. నారదమహర్షి సాంత్వన వాక్యములతో తెప్పరిల్లిన ధర్మరాజు అనుచరులను పంపి మృతుల దేహావశేషములను తెప్పించి పారలౌకిక క్రియలు కావించెను.

మనస్విని పృథ జీవితములో యెన్నడూ శాంతిని పొందలేదు. చిన్నతనముననే తండ్రి ఆమెను కుంతిభోజునకు కుమార్తెగా దానము చేసెను. పెద్దదైనా ఆమె

ఈవిషయమును మరచి పోలేక పోయినది. ఆమె మాతృస్నేహము విధివశమున అంకురముగా ఉన్నపుడే యెండిపోయినని జీవితమంతయూ నిర్లప్తముగానే గడిపినది. భర్త వలన సుఖము ఆమె యెన్నడూ పొందలేదని చెప్పవచ్చును. యౌవ్వనమందే భర్తను కోల్పోయిన ఈ నారీమణి తేజోలాపనము కర్ణనీయము. ఆమె పురాణాది కావ్యములందు చక్కని ప్రవేశముకలది. ఆమె సవతికుమారుడైనను సహదేవుని యెంతో ఆదరించెడిది. వ్యాసుడు, విదురుడు, కృష్ణుడు మొదలైన నుతికెక్కిన వ్యక్తులు ఆమెను 'ప్రజ్ఞావతి' మహాప్రాజ్ఞ, మనస్విని అని సంభోదించెడివారు. ఆమె మహావీరుల జననియే కాక వీరాంగనకూడా జీవితమున తుదిరెండు సంవత్సరములు కఠోరమైన తపస్సు కావించి ఆనందలోకములకు యేగెను. ఈ తపస్విని పుణ్యానామమును జపించిన శుభములు కలుగునని హిందువుల విశ్వాసము.

## 44. మాద్రి:

బాల్హీకము లేక మద్ర దేశమనెడి రాజ్యమునుకు అధిపతియైన ఆర్తాయనునికుమార్తె మాద్రి. మహావీరులైన శల్యుడు మాద్రి పెద్దఅన్న. అంశావతరణాధ్యాయమున ధృతిదేవి అంశమున మాద్రి జన్మించినట్లు వర్ణించబడినది. చిన్నతనముననే మాద్రి తండ్రిని కోల్పోయెను.

కురువంశరాజైన పాండురాజును స్వయంవరమున కుంతి వరించెను. అనంతరము పాండురాజునకు మరియొక వివాహము చేయదలించిన భీష్ముడు వార్తలు సేకరించుచూ శల్యునకు రూపవతియైన చెల్లెలు కలదని విని, ఆతనిని చేరి, పాండురాజుతో ఆతని చెల్లెలు, మాద్రిని ఇచ్చి వివాహము కావింపుమనగా ఆతడు, "వీరపుంగవా! మీరు తెలిపినటువంటి వరుడు దొరుకుట దుర్లభము. కాని నా విన్నపమొకటి వినుడు. మాపూర్వ పురుషులు ఒక నియమును యేర్పరచియున్నారు. అది మంచిదన్ననూ, కాదనన్నూ మేము దాటజాలము. మీతో కన్యకై శుల్కమిమ్మని చెప్పలేక పోవుచున్నాను. కులధర్మమును కూడా కాదనజాలకున్నాను."అని తన సంధిగ్ధ పరిస్థితి తెలిపెను.

భీష్ముడు మద్రదేశుని పరిస్థితిని అర్ధము చేసికొని, ఆతని కోరికను మన్నించి, కన్యాశుల్కముగా అసంఖ్యాకములైన ధనరత్నములను ఇచ్చెను. సంతుష్టి చెందిన మద్రరాజు చెల్లెయైన మాద్రిని సర్వాభరణ భూషితను కావించి భీష్మునకు సమర్పించెను.మాద్రితో భీష్ముడు హస్తినానగరమునకు మరలెను. శుభలగ్నమున మాద్రితో, పాండురాజు వివాహము జరిగెను.

కుంతీ, మాద్రులతో పాండురాజు నెలదినములు పరమ సుఖముగా గడిపి దిగ్విజయ యాత్రకు బయలుదేరెను. యెన్నో దేశములజయించి బహుధనరత్నములతో

హస్తినానగరమునుకు మరలెను. కొద్దికాలము గడిచిన పిమ్మట ఆతడు భార్యలతో అరణ్యవాసమునకు బయలు దేరెను. అతని అరణ్యవాసమునకు తగిన కారణము కాన్పింపదు. అచ్చట ఆతడు వేటాడుచూ కాలము గడుపసాగెను. కావున తపస్సుకై బయలుదేరలేదనటలో అనుమానము లేదు.

ఒకనాడు పాండురాజు లేడిరూపమున ఉన్న "కిందమ" మునిపై బాణమువైచి శాపగ్రస్తుడయ్యెను. అభిశప్తుడైన పాండురాజు సన్యాసము స్వీకరింపదలంపగా భార్యలు అనునయ వినయములతో ఆతనిని ఆపిరి. భార్యల మాటలకు అంగీకరించి పాండురాజు వానప్రస్థమవలంభించి దినములు గడుపసాగెను. అతడు శాంతిని కోల్పోయెను. కుమారులను పొందతలంచినను మునిశాపమున ఆతని కోరిక తీరలేదు. క్షేత్రజపుత్రులకొరకు ఆతడు కుంతిని చేరి ఒప్పించెను. ఆతని ఆదేశానుసారము కుంతి మునిమంత్రము జపించి ముగ్గురు దేవతల వలన యుధిష్టిరుడు, భీముడు, అర్జునుడు ముగ్గురు కుమారులను పొందెను.

హస్తినానగరమున గాంధారి కూడా శతపుత్రుల జనని అయినది. మాతృత్వమును పొందుకోరికతో మాద్రి వ్యాకులత పొందసాగెను. ఒకనాడు ఆమె భర్తతో యేకాంతమున, "మహారాజా! నీవు సంతానము కలిగింప అసమర్థుడవని నేను విచారింపుట లేదు. కుంతి నీ జ్యేష్టభార్య అనడానికి కూడా ధు:ఖించుటలేదు. గాంధారి నూర్గురు కుమారులను పొందెనన్న విషయము విని కూడా నేను అసూయపొందలేదు. కాని మహారాజా–

శ్లో॥ ఇదంతు మే మహాధు:ఖం తుల్య తాయామ పుత్రకా॥ ఇత్యాది ఆది 124/4.

కుంతి,నేను, ఇరువురుమూ, నీ భార్యలమే కుంతి పుత్రవతియైనది. నేను పుత్రులముఖము చూడనోచక పడియుంటిని. ఇదే నా విచారరమునకు కారణము. కుంతి నా యందు కరుణ వహించి ఆ మంత్రము నేర్పిన నేను కూడా సంతానవతిని కాగలను దానివలన నీ ఆనందము కూడా ఇనుమడించును. నా మాట విని కుంతి యేమననో అని ఆమెతో చెప్పలేపోవుచున్నాను. నీవు నాయందు దయలచి ఆమెతో ఈ విషయము తెలియజేయము" అని దీనముగా వేడికొనెను.

పాండురాజు కూడా తనకు ఇట్టి ఉద్దేశ్యము కలదనియూ, ఆమె యేమనకునునో అని తెలుప లేదదనియూ పలికెను.

పాండురాజు కోరగా కుంతి సవతికి మంత్రము నేర్పెను. మాద్రి ఆ మంత్రము జపించి అశ్వనీకుమారులను ఇద్దరుదేవతలను ఆహ్వానించి, నకుల,సహదేవులను కుమారులను పొందెను. పుత్రవాంఛతీరని పాండురాజు కుంతిని మరల మాద్రికి మంత్రము తెలుపుమనగా ఒకేసారి ఇద్దరు కుమారులను పొందినదని ఈర్ష్యతో ఒప్పుకొనలేదు.

ఒకనాడు నిర్జన ప్రదేశమున అలంకరించుకొని యున్న మాద్రిని చూచి

చలించెను. శాపగ్రస్థుడైన ఆరాజు, మునిశాపమును మరచి పోయెను. మాద్రి అతనిని యెన్నోవిధముల ఆపబోయి విఫలు1రాలయ్యెను. పాండురాజు పంచత్యము పొందెను. ముని శాపము వమ్ముకాలేదు.

శ్లో॥ త తో మాద్రీ సమా లింగ్యా రాజనాం గతచేత మ్।
ముమోచ ధు:ఖజం శబ్ధం పున: పునరతీవహి ॥ ఆది 125/13

మాద్రి మృతి చెందిన భర్తను కౌగలించుకొని బిగ్గరగా యేడ్వసాగెను.

కొలది దూరముననే కుమారునితో నున్న కుంతి, మాద్రి యేడ్పువిని త్వరితముగా ఆచ్చటకుచని, మర్మాంతికమైన దృశ్యము చూచెను. శోకముతో కుంతి భర్త మృతికి మాద్రే కారణమన్నట్లు తిరస్కార వాక్యములు పలికెను.మాద్రి భర్తను ప్రలోభపరచెనని ఆమె భావించెను. అంతమాద్రి–

శ్లో॥ విలపంత్య మయా దేవి నార్యమాణేన చాసకృత్।
ఆత్మానవారితో నేన సత్యం దిష్టం చివీర్షుణా॥ ఆది 125/23

“దేవి! ఆతనిని మరీ మరీ దీనముగా నిరాకరించితిని, కాని మునిశాపము వలన దురదృష్టమును సత్యము కావించుట కన్నట్లు ఆతడు నా మాటను లక్ష్యపెట్టలేదు.”అని తన నిస్సహాయత తెలిపెను. కుమారలను మాద్రికి అప్పగించి తాను సహమరణము చేతునని కుంతి అనగా, మాద్రి తన యందు కలిగిన ఆశక్తితో పాండురాజు మరణించెను. కావున తానే ఆతనిని అనుసరింతునని, తనకు అనుమతి నివ్వమని కోరి మరల–

శ్లో॥ నచాస్యహం వర్తయంతీ నిర్విశేషం సుతేషుతే।
వృత్తిమార్యే చరిష్యామి స్పృశోదేనస్తధా చమామ్ ॥ ఇత్యాది ఆది 125/27

“ఆర్యే! నేను జీవితురాలనై నీ పుత్రులను నా వారిగా చూడలేను.అందువలన పాపమునకు ఒడికట్టవలసి వచ్చును.నీవు నా కుమారులను నీ వారితో సమానముగా చూడగలవు. మహారాజు శరీరముతో నా శరీరము కూడా దగ్ధమగుటకు అనుమతించి నా కోరిక తీర్చుము.కుమారులను జాగ్రత్తగా పెంచుము. ఇక నేను తెలుపనది యేమియూ లేదు”.

శ్లో॥ ఇత్యుక్త్వాతుం. చితాగ్నిస్తం ధర్మపత్నీ నరర్షభమ్।
మద్రరాజ సుతా తూర్ణమన్వా రోత్ యశస్వినీ॥ ఆ 125/31

ఇట్లు పలకి యశస్విని ధర్మపత్ని అయిన మాద్రి పతితో చితాగ్నిలో పడెను.

మాద్రి స్వల్ప ఆయుర్థాయములో చెప్పకోదగ్గ విషయములు పెద్దగాలేవు. ఆమె మాటతీరు బట్టి సరళస్వభావురాలని తెలియును మృత్యవును కోరి ఆమె పతిపైనున్న భక్తి శ్రద్దలను ప్రకటించెను.

## 45. దేవిక:

భార్యలిద్దరితో పాండురాజు అడవుల కేగెను. ఇక విదురునకు వివాహము కావింపవలెనని భీష్ముడు తలంచెను. మహారాజు దేవకునకు ఒక పారశిర (బ్రాహ్మణుని వలన శూద్ర జాతికి పుట్టిన వారు) యైన కన్య కలదని, ఆమెపేరు దేవిక యని, రూపవతియై వివాహ యోగ్యురాలాని విని, దేవకుని సమీపించి ఆతని పాలిత కన్యను విదురుని తో వివాహము కావింప తన కోరిక తెలిపెను. విదురుడు కూడా పారశరుడు కావున రాజు ఆనందముగా అంగీకరించెను. భీష్ముడు దేవికను హస్తినానగరమునకు తీసుకొని వచ్చి విదురనితో వివాహము కావించెను.

కాలక్రమమున దేవికకు సత్పుత్రులు కలిగిరి. వారు తండ్రివలెనే గుణవంతులు. విదురుని భార్య, పుత్రులు విషయము మరియేమియూ మహాభారతమున వర్ణింపలేదు. విదురుని వంటి మనీషి భార్యబిడ్డల విషయము తెలుసుకొను ఉత్సాహము కలుగుట సహజము కాని ఆ కుతూహలము చరితార్థము చేసుకొను అవకాశము లేదు.

## 46. కృష్ణ (ద్రౌపది):

పాంచాలదేశపురాజైన ద్రపదడు తన చిన్ననాటి స్నేహితుడైన ద్రోణుని ఒకప్పుడు అవమానించెను ఆచార్యుడు తీవ్రమగా తన అవమానమునకు ప్రతీకారము తీర్చుకొనెను. అసమానితుడైన యజ్ఞసేనుడు ద్రోణుని చంపగలుగు కుమారుని కొరకు యజ్ఞము చేయగా యజ్ఞాగ్ని నుండి ముందుగా ధ్రుష్టద్యుమ్నుడు. ఉద్భవించెను. అనంతరరము ఒక కుమార్తె కూడా ఆవిర్భవించెను. ఆమె బయలు వెడలగానే ఆకాశవాణి ఇట్ల పలికెను.

శ్లో॥ సర్వ యోషి ద్వరా కృష్ణా నినీష: క్షత్రి యాన్ క్షయమ్।
సురకార్యమియం కాలే కరిష్యతి సుమధ్య మా।
అస్యా: హేతో: కౌరవానాం మహదుత్ పత్స్యతె భయమ్॥ ఆది 167/48,49

"స్త్రీలలో శ్రేష్టురాలైన ఈ సుందరి, కృష్ణ, క్షత్రియలను నాశనము చేయుటకు జనించెను. సమయమురాగానే ఈమె దేవతలకు ఆనందము చేకూర్చుటకు కార్యము చేయచున్నది. ఈమే కారణముగా కౌరవులకు పెద్ద ఆపదకలుగును."

శ్లో॥ కృష్ణే త్యే వాబృవన్ కృష్ణాం కృష్ణాభూత్ సాహివర్ణ త: ఆది 167/59

ఆమె గాత్ర వర్ణము కృష్ణవర్ణమగుటచే ద్విజులు ఆమెకు 'కృష్ణ' అని పేరిడిరి. ఋత్వికులు ఆశీర్వదించుచూ ఆమె తండ్రి యజ్ఞసేనునాగాను. తల్లిని పర్షతి గను వర్ణించిరి.

కృష్ణ, యజ్ఞసేనుని కుమార్తెగావున యజ్ఞసేని యని, ద్రుపద పుత్రికగా ద్రౌపదియని పిలువబడియెడిది. పాంచాలరాజు కన్యగావున పాంచాలి యని కూడా

పిలచెడివారు. అంశావతరణా ధ్యాయములో–

శ్లో॥ ద్రౌపదీ త్వథ సంజజ్ఞేనచీభాగాద నిందితా॥ ఆది 67/157

సౌందర్యవతి యైన ద్రౌపది శచీదేవి అంశమున ఆవిర్భవించినది.యెన్నో సమయములందు ఆమె అసామాన్యరూపలావణ్యములు వర్ణించబడినివి.

శ్లో॥ విభ్రాజమానా వపుషా విభ్రతీ రూపముత్తమమ్॥ ఆది 67/110
నాతిహ్రస్వా నమహతీ నీలో త్సల సుగంధినీ॥
పద్మాయతాక్షీ సుశ్రోణీ స్య సితాంచిత మూర్ధజా॥
సర్వలక్షణ సంపూర్ణా వైఢూర్య మణి సన్నిభా॥ ఆది67/158,
నీలోత్పలసమో గంధో యశ్యా: క్రోశాత్ ప్రధానతి॥ ఆది 167/44,
కామ్యం హి రూపం పాంచాల్య విధాత్రా విహితుంస్వయం । ఆది 191
నైదహ్రస్యా నమహతి ................. సభా 65/33-39
సుకెశి,సంతని శ్యామా సీనశ్రోణి పయోధరా ఇత్యది వి 9/11
నీలోత్పలాభా పురదేవతేవ............. వి 71/17

అసామాన్య రూపలావణ్యములు గల ద్రౌపది పొట్టి, పొడుగు కాక నీలోత్పలమల వంటి దేహసౌరభముతోను. కలువరేకుల వంటి ఆకర్ణవిశాలములైన కన్నులతోను, మనోహరమైన నుదటితోను నల్లటి తుమ్మెదల వంటి శిరోజములతోను, వైఢూర్యమణివలె నీలికాంతి శరీరమునుండి వెదజల్లుచూ, అన్ని శుభలక్షణముతోను దేవతల సౌందర్యమును తలదన్ను రూపముతో నుండెడిది.

అవిర్భానంతరము చాల కాలము వరకు ఆమె విషయములు ఏవియూ వల్లేఖించబడలేదు. ఆమె వివాహము అర్జునుని విక్రమమును చూసి యున్నాము.

శ్లో॥ యజ్ఞసేనస్య కామస్తు పాండనాయ కిరీటినే॥
కృష్ణాం దద్యమితి సదాన చైతద్ నివృగోతిస: ఇత్యాది ఆది 184/8-12

పాండురాజు పుత్రుడు కిరీటి హస్తములందు తన కుమార్తెను సమర్పించ ద్రుపదుడు మనస్సులోనే సంకల్పించుకొని యుండెను. ఆతడు స్వయంవర సభను రాజులను పిలిపించి సామాన్యులకు దుర్భేద్యమైన యంత్రమును నిర్మింపించెను. తాను నిర్మించిన లక్ష్యచేధ యంత్రమును అర్జునుడు మాత్రమే ఛేధించగలడని ఆశించెను.

స్వయంవర సభకు వచ్చిన రాజులకు ఆ లక్ష్యను ఛేధించిన వీరుని కృష్ణ పాణిగ్రహణము చేయునని ద్రుపదుడు ప్రకటించెను.

ద్రౌపది అన్న దుష్టద్యుమ్నుడు, ఆవిషయమునే మరల తెలియచేసి, వచ్చిన రాజులను ద్రౌపదికి యెరకపరచసాగెను. దుర్యోధనుడు, శాత్వుడు, శల్యుడు, మొదలైన

వీరులు ప్రయతించి విఫలకాములైరి. అనంతరము కర్ణుడు ముందుకుచని ధనస్సుపై బాణము యెక్కుపెట్టగా-

శ్లో॥ ధృష్ట్యా తం ద్రౌపదీ వాక్యముచ్చై

ర్జగాద నాహం స రయామి సూతమ్॥ ఆది 187/23

అట్టి పరిస్థితిలో నున్న కర్ణుని చూచి ద్రౌపది గట్టిగా "నేను సూతుని వరింపను." అని పలికెను.

తండ్రి,అన్న చేసిన ప్రకటన తరువాత ద్రౌపది ఈ వచనములు యుక్తి సంగతములా?కాదా? అన్న ప్రశ్నవస్తుంది. ఆమె మాటలలో తేజస్సు ప్రకటితమైనను తండ్రి ,అన్నల మాటదాటినదనుటలో యెట్టి సందేహము లేదు.

సూర్యుని దెసచూచి వేదన, సిగ్గుపడి, మలినమైన చిరునవ్వుతో కర్ణుడు ధనుర్బాణములను పరిత్యజించెను. బ్రాహ్మణ వేషమున పాండవులు మారువేషములతో ఆ సభలో నుండిరి. క్షత్రయులందరూ ఒక్కొక్కరూ మరలిపోయిన పిమ్మట బ్రాహ్మణ సమూహము నుంచి అర్జునుడు బయలదేరెను. బ్రాహ్మణుల ఆశా, నిరాశా వాక్యములను వినుచూ ఆతడు ధనస్సును సమీపించెను. నిమేష మాత్రములో ఆతడు వదిలిన బాణము లక్ష్యమును పడగొట్టెను. దేవతల పుష్పవృష్టితోను, బ్రాహ్మణులు ఉత్తరీవములు యెగుర వేయుచూ చేసిన జయజయ నాదములతో సభ మారుమ్రోగెను.

శతాంగ తూర్య నినాదములు, వంధిమాగధులస్తుతి వాక్యముల మధ్య కృష్ణబ్రాహ్మణ వేషధారియైన వీరుని మెడలో స్వయంవర మాల వైచెను.

ద్రుపదుడు తనకుమార్తెను ఒక బ్రాహ్మణునికి సమర్పించుటను క్షత్రియులు సహించలేక పోయిరి. వారు ద్రపదునిపై ఆక్రమణ చేయుటను చూచి భీముడు, అర్జునుడు ద్రుపదునకు సహాయపడుటకు ముందుకు వచ్చిరి. కొద్దిసమయములోనే పైబడపోయిన రాజులందరూ ఓడితమ తమ గృహములకు మరలిపోయిరి.

ఇటు, భార్గవుడను కుంభకారుని ఇంట కుంతి కుమారుల కొరకై యెదురుచూచు చుండెను. బిక్షకై వెడలిన కుమారులు రాత్రి యైనను ఇంటికి తిరిగిరాలేదని వారు దుర్యోధనుని కుతంత్రముల లో పడి మృతి చెందినారేమోనని ఆమె చింతుంచుచుండెను. స్నేహ వాత్యల్య వశమున కీడుశంకించుచూ ఆమె గృహమధ్యమున దీనుయై యుండెను. అట్టి సమయమున " అమ్మా బిక్ష తెచ్చితిమి." అన్న భీమార్జుల కంఠస్వరము ఆమె విని వెంటనే ఇంటిలోనుండె "నాయనలారా! అందరూ సమానముగా అనుభవింపుడని" అని పలికెను.

అనంతరము కుంతి తలుపు తీసి యెదురుగా నిలచియున్న ద్రౌపదిని చూచి

సంగతి తెలసికొనెను. ఆదరపూర్వకముగా ఆమె వేలు(గహించి ఇంటిలోనికి తీసుకొని పోయెను. కాని కుంతి అనాలోచితముగా తాను అన్న మాటలకు చింతింపసాగెను. ఆమె జరిగనది యుధిష్టిరునకు తెలియజేయగా ఆతడు అర్జునునితో ఆతనినొక్కనినే (ద్రౌపది వివాహము చేసుకొనుమనగా, అర్జునుడు తల్లిమాటను దాటుటకు నిరాకరించెను. పాంచాలి రూపమును గాంచిన విదురుని అన్నదమ్ముల మనస్సు ఆమెయెడ లగ్నమైనది. (ద్రౌపదికి ఐదుగురు భర్తలగుదురన్న వ్యాసుని మాటలను తెలుపుచూ ధర్మరాజు–

శ్లో॥ సర్వేషా: (ద్రౌపది భార్య భవిష్యతి హి నపి శుభా । ఆది 191/16

"శుభలక్షణములు గల (ద్రౌపది మన ఐదుగురి భార్య అగును" అని తమ్ములతో అనెను.

(ద్రుపదుడు కూడా రహస్యముగా కుమారుని పంపి ఆతని వలన తన అల్లుడు అర్జునుడే అని తెలుసుకొని మిక్కిలి ఆనంధించెను. అతడు పురోహితుని పంపి (ద్రౌపదిని పాండవులను, కుంతిని ఆదరముగా రాజ (ప్రసాదమునకు రప్పించెను. తాను విన్న విషయము నిజమో కాదో పరీక్షించుటకు ఫలములు, మాల్యములు, చర్మాసనములు, రజ్జువులు, గోవులు, బీజములు, కవచములు ఖడ్గములు, ధనుర్భాణములు మొదలైనవి అమర్చియుంచెను.

కృష్ణ , కుంతి అంత:పురమునకు (ప్రవేశించిరి. పాండవులు తమకై యేర్పరచిన విడిదిని చేరి, నిస్సంకోచముగా మహామూల్యమైన ఆసనముల సేదతీరి, అనంతరము కవచ, ఖడ్గ, ధనుర్భాణాదులను పరీక్షించుచూ వాటి గుణములను చర్చింపసాగిరి. రహస్యముగా అది అంతయూ గమనించుచున్న (ద్రుపదుడు వారు తప్పక పాండు పు(త్రులేనని నిశ్చయించుకొనెను.

అనంతరము యుధిష్టిరుడు కూడా తమ పరిచయము తెల్పి రాజును స్వస్థుని కావించెను. వారైదుగురు (ద్రౌపదిన వివాహమాడెదరన్న మాటవిని (ద్రుపదుడు ఆశ్చర్యపడెను.. యదృచ్ఛా(క్రమమున అక్కడకు వచ్చిన వ్యాసమహర్షితో ఆతడు తన సందేశము తెలియజేయగా ముని పూర్వజన్మమున (ద్రౌపది తపస్సుకావించి,ఐదుగురు భర్తలను వరము పొందిన వైనమెరిగించి (ద్రుపదుని శంశయ విముక్తుని కావించెను. ధర్మరాజు (ద్రపదునితో వార్షియను మునికన్య పదిమంది భర్తలను వరించుట, జటిల అను (స్త్రీ యెదుగురు భర్తలను పెండ్లియాడుట తెల్పి తామందరూ (ద్రౌపదిని వివాహమాడుట ధర్మవిరుద్ధము కాదని తెలిపెను. ముఖ్యముగా తల్లిమాట జవదాటుట మహాపాపమని పలికెను.

యుధిష్టిరుడు, వ్యాసుడు పలకిన మాటలు విని (ద్రుపదుడు నిశ్చంతతో ఊపిరి

తీసుకొన గలిగెను. శుభలగ్నమున పాండవులు జ్యేష్టాను క్రమమగా ద్రౌపదిని పెండ్లియాడిరి. రాజు బహు ధనరత్న, వస్తు వాహనాదులకు జామాతలకిచ్చి తృప్తులను కావించెను.

నవవధువు కృష్ణ భక్తి పూర్వకముగా అత్తకు నమస్కారము చేయగా ఆమె ఇట్లు ఆశీర్వదించెను.

శ్లో॥ యధోం ద్రెరీ హరిహమే స్వాహా చైవ విభావసౌ।
రోహిణీచ యధా సోమే దమయంతీ యధా నలే ॥ ఇత్యాది 199/5,12

"కళ్యాణీ! మహేంద్రునకు శచీదేవి వలెను. అగ్నికి స్వాహాదేవు వలెను, చంద్రునికి రోహిణి వలెను. నలునకు దమయంతి వలెను నీవుకూడా భర్తలకు అనురాగవర్తినివై యుండుము. నీవు కుబేరునకు భద్రవలెను. వశిష్టునకు ఆరుంధతి వలెను. నారాయణునకు లక్ష్మివలెను, పతిచిత్తాను వర్తినివి కమ్ము. ఆరోగ్యవంతులు, ఆయుష్మంతులు అయిన కుమారులకు జననివై సుఖసౌఖర్యములను పొందుము. మహావీరులైన భర్తలు భుజబలమున ఆర్జించిన ఐశ్వర్యమతో కావించిన యజ్ఞములందు పుణ్యవతివై పాల్గొని బ్రాహ్మణులకు దానములొనర్చి శతవర్షములు సుఖముగా జీవింపుము."

ద్వారక నుంచి కృష్ణుడు కూడా పాండవులకు అశేషధనరత్నాదులు కానుకలుగా పంపెను. పాండవులు తల్లి, భార్యలతో మామాగారి ఇంటనే వసించుచూ ఆనందముగా కాలము గడుపసాగిరి.

మారువేషమున అర్జునుడే ద్రౌపది స్వయంవరములో గెలిచెనన్న విషయమిక రహస్యము కాదు. ఇష్టము లేకపోయినా క్రూరమతియైన ధృతరాష్ట్రుడు భీష్మ,ద్రోణ, విదురాదులు వచనానుసారము విదురుని పంపి పాండవులను, కుంతిని,ద్రౌపదిని హస్తినానగరమునకు రప్పించెను. అతని స్నేహాభినయనమునలో యెట్టి లోటు కనిపింపదు.

ధృతరాష్ట్రుడు పంచి ఇచ్చిన రాజ్యములో ఇంద్రప్రస్థమును నగరము నిర్మించుకొని పాండవులు సుఖముగా కాలము గడుపసాగిరి. ఒకనాడు దేవముని నారదుడు యుధష్టిరుని సభకువచ్చెను. పాండవులు, ద్రౌపది, మునిని ఉచితరీతిని సత్కరించిరి. యేకాంతమున మహర్షి పాండవులతో–

శ్లో॥ పాంచాలీ భవాతామేకా ధర్మపత్నీ యశస్వినీ।
యధానో నాత్ర భేద: స్వత్తధా నీతిర్విధీయతామ్॥

"యశస్వినియైన పాంచాలి మీ ఐదుగురుకీ ధర్మపత్ని, ఒకేభార్యతో ఉన్న మీ ఐదుగురిలో విబేధములు కలుగకుండా తగిన యేర్పాటు కావించుకొనుట మంచిది." అని నారదుడు, తిలోత్తమ కొర్కకై సుందోపసందులు నాశనము చెందిన ఉపాఖ్యానము వినిపించి పాండువులను హెచ్చరించెను.

పాండవులు  ముని యెదుటనే ఒక నియమమును నిర్ణయించుకొనిరి.

శ్లో॥ ద్రౌపద్యాన: సహాసీనాన న్యోన్యాం యోభి దర్మయేత్।
సనోద్వాదశ వర్షాణి  బ్రహ్మచారీ ననే వసేత్॥ ఆది 212/29

ద్రౌపదితో యెవరు వసింతురో వారు తప్ప ఇతరులు ద్రౌపది శయన గృహమును ప్రవేశించిన పన్నెండు సంవత్సరములు బ్రహ్మచర్యమవలంభించి వనములందు నివసించవలెను.

ఇట్టినియమము యేర్పరచుకొని పాండవులు భార్యతో ఆనందముగా నివసింపసాగిరి. ఒకనాడు బ్రాహ్మణుడు డొకడు, తన గోవులను దొంగలు తోలికొని పోగా రోదించుచూ రాజప్రాసాదమును చేరగా అర్జునుడు ఆతనికి అభయమిచ్చెను. ఆ సమయమున ద్రౌపది, యుదిష్టిరుడు అస్త్రాగారమున నిద్రించుచుండిరి. గత్యంతరరము కానక అర్జునుడు అస్త్రాగారము ప్రవేశించి అన్న అనుజ్ఞతో ధునర్బానాదులను గ్రహించి చోరులు పారద్రోలి,బ్రాహ్మణుని గోవులాతనికి అర్పించి సంతుష్టుని కావించెను. ఇక వారి నియమానుసారము అర్జునుడు అరణ్యములకు బయలుదేరగా ధర్మరాజు ఆతనిని యెన్నో విధముల ఆపప్రయత్నించెను. మాటదాటుటకు ఒప్పుకోని అర్జునుడు అరణ్యములకు బయలు దేరి పన్నెండు సంవత్సరములు తరువాత సుభద్రతో ఇంద్రప్రస్థమునకు  తరిగి వచ్చిన పిమ్మట ద్రౌపదిని కలుసుకొనబోగా ఆమె–

శ్లో॥ త త్రైన గచ్చ కౌంతేయ యత్రసా సాత్యతాత్మజా।
సుబద్ధస్యాపి భారస్య పూర్వ బంధ:  శ్లధాయతే॥ ఇత్యాది ఆది 221/15

“కాంతేయా! నీవు సుభద్రవద్దకు చనుము. క్రొత్త బంధనము యేర్పడిన పిమ్మట పాతవి శిధిలమగుట సహజమే కదా” అని ఇంకను అభిమానపూర్వకమైన మాటలనగా అర్జునుడు యెన్నో స్తుతావాక్యములతో ఆమె అలుక తీర్చెను.

సుభద్ర ద్రౌపది వద్దకు రాగా, ఆమెను ఆప్యాయముగా కౌగిలించుకొని ద్రౌపది– “ని: సపత్నేస్తు తే సతి: ” అని పలికెను.

అర్జునునిపై పాంచాలి అలుగుట సహజము. ఐదుగురు అన్నదమ్ములను పెండ్లాడినా ఆమె అర్జునుడినే యెక్కువగా ప్రేమించెడిది. కొంతకాలమునకు ద్రౌపదికి పాండవులైదుగురి వలన ఐదుగురు కుమారులు కలిగిరి.

శ్లో॥ యుధిష్టిరాత్ ప్రతి మిధ్యాం  సుత సోమ। వృకోదరాత్।
అర్జునాత్ శృత కర్మాణాం శతానీకంచ నాకు లీమ్॥
సహాదేవాచ్ఛృత సేన మేతాన్ పంచ మహారథాన్।
పాంచాలీ సుషనే  నీ రానానా దిత్య నది తిర్య దా॥ఆది 221/79

యుదిష్టిరుని వలన ప్రతి వింధ్యుడు భీముని వలన సంతసోముకు, అర్జునునివలన శృతకర్ముడు, నకులని వలన శతానీకుడు సహదేవుని వలన శృతసేనుడు అనుకుమారులు ద్రౌపదికి జన్మించిరి. అదిపతికి ఆదిత్య గణములవలె పాంచాలి ఐదుగురు మహావీరులను జననియై శోభిల్లినది.

కొంతకాలము తరువాత గ్రీష్మకాల సమయమున ద్రౌపది,సుభద్ర మొదలైన అంత:పురకాంతులు కృష్ణార్జునులతో జలవిహారార్థము యమునా నది వద్దకు చనిరి. అచ్చటనే బ్రాహ్మణవేషధారియైన అగ్ని ఖాండవదహనమునకు సహాపడుడని కృష్ణార్జునుల సహాయము మపేక్షించెను.

అగ్నిఖాండవ వనమును దహించుట యముడు కృతజ్ఞతతో చక్కని సభాగృహము నిర్మించి ఇచ్చుట ధర్మరాజు రాజసూయయాగముకావించుట కృష్ణుడు శిశుపాలుని వధించుట మొదలైన సంఘటనల తరువాత యుధిష్టిరుని ఐశ్వర్యము చూచి కన్ను కుట్టిన దుర్యోధనుడు ఆతని ఐశ్వర్యము నపహరింప దలంచి ద్యూతక్రీడకు ఆహ్వానించెను ధర్మరాజు, తమ్ములతోను, భార్యతోను హస్తినానగరమునకు చనెను. శకునితో ఆడిన మాయాజూదములో అతడు సమస్తమూ క్రమముగా ఓడిపోయి తుదకు తమ్ములను, తనను కూడా ఒడ్డి ఓడినా అతని ద్యూతాసక్తి తగ్గలేదు. శకుని యెత్తిపొడపు వాక్యములకు లొంగి అతడు ఇంగితజ్ఞానము కోల్పోయి ద్రౌపదిని పణముగా ఒడ్డి ఓడిపోయెను. జూదమున గెల్వబడిన ద్రౌపదిని దాసివలె సభకు తెమ్మని దుర్యోధనుడు, విదురుని ఆజ్ఞాపింపగా, అతని తిరస్కార వచనములు విని, భయపడుచున్నాడని భావించి సూతజాతి వాడైన ప్రతీకామిని ఈ పైశాచిక కార్యమునకు వినియోగించెను. ప్రతీకామి అంత:పురమును ప్రవేశించి, రాజాజ్ఞను వినిపింపగా, ద్రౌపది, ''ప్రతీకామీ! నీవిట్టిమాట లెలపలుకుచున్నావు.? యే క్షత్రియుడైనా తన భార్యను పందెముగా ఒడ్డునా? ద్యూతమత్తుడు, మూఢుడుయైన యుధిష్టిరునకు పందెము కాయుటకు మరేవస్తు సంపదాలేదా?" అని ప్రశ్నించెను.

అంత ప్రతకామీ, ధర్మరాజు ధనసంపదలను, తమ్ములను, తనను పందెము కాసి ఓడిన సంగతి తెలియజేయగా ద్రౌపది,

శ్లో గచ్ఛత్యం కితనం గత్వా సభాయాం పృచ్ఛ సూతజ:।
కింనూపూర్వం పరాజైషీ రాత్మన మధనాను మామ్॥ ఇత్యాది సభ 67/

"ఓయీ! సూతాత్మజా! నీవు సభకు మరలి ద్యూతాసక్తి పరుడైన ఆతనిని ముందుగా అతడు ఓడిన పిమ్మట నన్ను ఒడ్డెనా? లేక తనుఓడిన పిమ్మట తనని ఒడ్డెనా? అన్న విషయము తెలుసుకొని రమ్ము. అపుడు అవుసరమున్న తప్పక నేను సభకువత్తును.

అనిపలికెను.

ప్రతీకామి వలన ద్రౌపది పలుకులను విని ధర్మరాజు బెల్లంకొట్టిన రాయిలాగ నోరు విప్పక యుండిన దుర్యోధనుడు ఆమెను సభకు వచ్చి జవాబు తెలుసుకొమ్మని ప్రతీకామితో చెప్పిపంపగా, ఇష్టము లేకపోయినా అతడు, ద్రౌపదిని చేరగా ఆమె సభాసదులను ఈ విషయము ప్రశ్నింపుమనియూ, వారి మతాను సారము తాను నడచుకుందుననియూ ఆతనిని తిరిగి పంపెను.

దుర్యోధనుని చెడ్డతలంపు గ్రహించిన యుధిష్టిరుడు ఒక దూతను ద్రౌపదిని యేకవస్త్రము,అధోనీన, రోదమాన, రజస్వలైన ధృతరాష్ట్రుని సమీపింపుమని ద్రౌపది వద్దకు కబురు పంపెను.

ద్రౌపది అధోవదనమై సభకు ఒకమూల నిల్చొని రోదించుచుండగా, ఆనందముతో దుర్యోధనుడు సభమధ్యకు ద్రౌపదిని తెమ్మని ప్రతీకామిని ఆజ్ఞాపించెను. ప్రభువు ఆజ్ఞను నెరవేర్చ ప్రతీకామి ముందు వెనుకలాడుతుండగా దుర్యోధనుడు దుశ్శాసనునితో బలపూర్వకముగా ద్రౌపదిని సమీపించి, “కృష్ణ, నీవు విజితవు సిగ్గు వదులుము. దుర్యోధనున దెస చూడుము. ఇకనీవు కౌరవులకు ఊడిగము చేయవలసియున్నది. అని తిరస్కారపూర్వకముగా పలికెను.

ద్రౌపది రెండు చేతులతో ముఖము కప్పుకొని, యేడ్చుచూ గాంధారి మొదలైన అంత:పుర కాంతలున్న దెసచనుచుండ దు:శ్శాసనుడు గర్జించుచూ ఆమె వెంట జని కుంచితకేశపాశమును గ్రహించి లాగుచుండాగా, “ఓరి అనార్యుడా!మందబుద్ధీ! నేను యేకవస్త్రను, రజస్వలను. నన్ను సభాస్థలికి తీసుకొనిపోవుట ఉచితము కాదు.” అని ద్రౌపది పలుకుచున్నానూ, ఆమె మాటలను లెక్కింపక దు:శ్శాసనుడు ఆమెను సభలోనికి ఈడ్చుకొని పోసాగెను. ద్రౌపది దీనముగా విలపించుచూ, “నీచుడా నన్నిట్లు తీసుకొని పోవుచున్న నిన్ను పాండవులెంత మాత్రము క్షమింపరు. నీ చెడ్డపనిని చూచుచూ పెద్దలందరూ యేల మిన్నకున్నారు.”-

శ్లో॥ ధిగస్తు నష్టం భారతానాం॥
ధర్మస్తథాక్షా త్ర విదాంచ వృత్తమ్॥
యత్రఅతీతాం కురు ధర్మవేళాం॥
ప్రేక్షంతి స ర్వే కురన: సభాయామ్॥ ఇత్యాది సభా 67/40,41

“కురువంశమునకు యెన్న తగినదన్న పేరు నేటితో నాశనమైనది వారి యెదుటనే ధర్మము నశింపుచున్నది. ద్రోణ, భీష్మ, విదురాదుల వివేకము కూడా నశించినట్లున్నది. మహారాజైన ధృతరాష్ట్రుడు, కురువృద్ధులు, అధర్మమును సహించియేల ఊరుకున్నారు.

"అని పలుకుచూ, ద్రౌపది కోపపు చూపులను భర్తలపై చూపెనను,వారు మనస్సు దావానలమువలె మండుచున్ననూ బయటకు మాత్రము యెట్టి మాటలను పలుకలైరి. దీనితో దు:శ్శాసనుని సాహసము మరింత వృద్ధిచెందెను. అతడు దాసీ దాసీ అని పిలుచుచూ మూర్ఛిత ప్రాయురాలై యున్న ద్రౌపదిని ఈడ్చుకొని రాసాగెను.

ఈ దృశ్యమును చూచి ఆనందముతో శకుని, కర్ణుడు, ధు:శ్శాసనుని అభినందింపసాగిరి. ఇతర సభ్యులు సిగ్గుతో తల వంచుకొని యుండిరి.

భీష్ముడు పూర్వము ద్రౌపది వేసిన ప్రశ్నకు జవాబు నివ్వక తప్పించుకొనెను. ఆతడు స్పష్టమైన జవాబు యేదియూ ఇవ్వలేదు. ద్రౌపది మరల సభాసదులను అదేప్రశ్న వేయగా అందరూ మౌనము వహించిరి. ఇటు ధు:శ్శాసనుడు అసభ్యప్రవర్తనలో పరాకాష్టను అందుకొనెను.

భీముడు మరి సహింపలేక, ద్రౌపది ఈ అవమానమునకు కారణమైన అన్న చేతులను కాల్చి వేతునని సిద్ధపడగా అర్జునుడు యెంతో కష్టముతో ఆతనిని ఆపెను.

మృతకల్పువై యున్న పాండవుల యొక్కయూ,వారి కులవధువు ద్రౌపది యొక్కయు అవమానము, దారుణమైన దుర్దశచూచిన ధృతరాష్ట్రతనయుడు వికర్ణుడు సభాసదులను ఉద్దేశించి ద్రౌపది ప్రశ్నకు జవాబు ఇవ్వకపోయిన సభాసదులందురూ నరకము పాలగుదురనుటయే కాక తగిన జవాబు ఇవ్వనందులకు భీష్ముడు, విదురుడు ధృతరాష్ట్రుడు,ద్రోణుడు మొదలైన వారందరూ కూడా దోషులేనని స్పష్టముగా నొక్కివక్కాణించెను.

సభలోని వారెవ్వరు మారు పలుకక ఊరుకుండుట చూచిన వికర్ణుడు మిక్కిలి కోపించి, యెవ్వరూ జవాబిచ్చుటకు సిద్ధపడక పోయిననూ, తనకు తోచినది తప్పక తెలియచేయుదనని, " ద్యూతాసక్తి పరాయణుడైన యుధిష్టిరుడు ధూర్తులవలన పందెములో విజితుడయ్యేడు. ద్రౌపదికి ఆతడొక్కడే భర్తకాదు. అదికాక శకుని ఉత్తేజము కలిగించు మాటలను విని అతడు అశోభనముగా ద్రౌపదిని పణముగా ఒడ్డిఓడిపోయెను. అందువలన ద్రౌపది విజిత అని నేను అంగీకరింపను".

వికర్ణుని స్పష్టవచనములు విని సభాసుదులందరూ, 'భళీ' యని పొగిడిరి. కర్ణుడు, వికర్ణుని కోపముతో దూషించుచూ ఊరకుండుమనియు పాండవుల యొక్కయూ, ద్రౌపది యొక్కయూ వలువలు విప్పుమని దు:శ్శాసనునితో పలికెను. పాండవులు తమ ఉత్తరీయములను తీసి వేసిరి కాని యేకవస్త్రయైన ద్రౌపది యేమిచేయగలదు. ధు:శ్శాసనుడు వెనుతీయక ద్రౌపది వలువను గ్రహించి లాగసాగెను.

శ్లో॥ ఆ కృష్యమాణె వసనె ద్రౌపద్యా చింతి తో హరి:।

శ్లో॥ గోవింద ద్వారకా వాసిన్ కృష్ణ గోపీజనప్రియ।
కౌరవైః పరి భూతాం మాం కిం న జానాసి కేశవ।
..............................................................
ప్రపన్నాం పాహి గోవింద కురమద్యే వసీద తేమీ॥ సభా 51/

దు:శ్శాసనుడు తన వలువను లాగుచుండగా ద్రౌపది, "గోవిందా! నేను కౌరవుల వలన అవమానింప బడుచున్నాను. నీవే శరణని వేడుకొనుచున్నాను. ద్వారకవాసా! అపదనుండి నన్ను రక్షింపుము" అని దీనముగా పరాత్పరుడు, ఆర్తత్రాణపరాయుణుడుయైన కృష్ణుని వేడికొనెను.

ఆమె రోదనకు దయకలుగగా జగదీశ్వరుడు ఆమె వస్త్రమందు ఆవహించి, ఆమె మానము కాపడెను. దు:శ్శాసనుడు యెంతలాగుచున్నను చిత్ర విచిత్ర వర్ణములు కల చీరలు ద్రౌపదిని కప్పుచుండెను. సభాస్థలి వస్త్రములు రాశితో నిండిపోయెను. అలసి పోయిన ధు:శ్శాసనుడు సిగ్గుపడుచూ వెనుకకు మరలెను. ద్రౌపది పాతివ్రత్యమునకు, భక్తికి, సభాసదులందరూ ధన్యురాలవని కీర్తించిరి.

ఆ సమయముననే కృద్ధుడైన భీమసేనుడు ధుశ్శాసనుని రక్తము త్రాగుదునని ప్రతిజ్ఞకావించెను. ద్రౌపది ప్రశ్నకు ప్రత్యుత్తరమిడని విదురుడు కూడా ప్రార్థించెను. కాని యెవ్వరూ నోరు మెదపక ఊరకుండిరి.

దాసియైన ద్రౌపదిని గృహమునకు తీసుకొని పొమ్మని కర్ణుడు అనగా దు:శ్శాసనుడు ఆమెను సమీపింపగా, ద్రౌపది దీనముగా సభాసదులకు నమస్కారము చేసి, ధు:ఖముతోను,క్షోభతోను–

శ్లో॥ మృష్యంతి కురువశ్చేమే మన్యే కాలస్య పర్యయమ్।
స్నూషాం దుహితరంచైవ క్లిస్యా మా నా మనర్హతమ్॥ సభా69/7

"పుత్రవధువునైన నాపై ఇట్లా అత్యాచారము జరుగుచున్ననూ కురువృద్ధులు మిన్నకున్నారు. కురువంశము నశించుకాలము ఆసన్నమైనట్మున్నది." అని పలికెను.

భీష్ముడు మరల, "కళ్యాణీ! నీ ప్రశ్నకు నేను సరియైన జవాబు ఇవ్వలేక పోవుచున్నాను. యుధిష్టిరుడే నీ ప్రశ్మకు తగిన సమాధాన మియ్యగలడు." అని పలికెను.

విలపించుచున్న ద్రౌపదిని చూసినా, దుర్యోధనునకు భయపడి సభ్యులందరూ మౌనము వహించియుండిరి. దుర్యోధనుడు చిరునవ్వుతో ధర్మరాజు చెప్పినది తాను కూడా అంగీకరింతుననెను. యుధిష్టిరుడు మాత్రము నోరు మెదపలేదు. భీముడు కోపముతో తన భుజములను చరచుకొని ధర్మరాజే తమయొక్క గురువు. ప్రభువుకానిచో, ద్రౌపదిని అవమానపరచిన వారిని ఆ సమయముననే నాశనము చేసిడి వాడనని గర్జించుచూ పలుకగా భీష్మద్రోణాదులు నీవు అంతటి శక్తి కలవాడవు. నీచులను క్షమించివదలుమనియు

పలికిరి.

మందమతియైన కర్ణుడు ద్రౌపదితో, పాండవులు ఇక కౌరవుల దాసులైరారనియు, వేరొక పతులను చూచుకొనయే శుభమనియు పలికెను. ఈ దురవస్థకు నీవే కారణమని భీముడు అన్నను మందలింపుచుండగా కర్ణుని వచనములకు మిక్కిలి ఆనందము పొందిన దుర్యోధనుడు యెడమ తొడమీద వస్త్రము తొలగించి చూపుచూ ద్రౌపదికి సైగ చేసేను. ఆ దృశ్యమును చూచిన భీముడు కోపముతో పండ్లు పట పట కొరుకుచూ, "యుద్ధరంగమున గదతో ఆ యూరువులను భగ్నము కావించకపోయిన పితృపురుషల గతికి తప్పినవాడనౌదను."అని భీషణ ప్రతిజ్ఞ చేసేను.

కులము నశించునని విదురుడు ధృతరాష్ట్రుని హెచ్చరించెను. సభలోయెన్నో ఆశుభ శకునములు కన్పించెను. భీష్ముడు, ద్రోణుడు కృపుడు, సోమదత్తుడు, బాల్హీకుడు మొదలైన వారు సభను త్యజించిరి. జరుగుతున్న దంతయూ విదురుడు, గాంధారి, ధృతరాష్ట్రునకు తెలియచేసిరి. విదురుని సలహానుసారము భీతి చెందిన ధృతరాష్ట్రుడు, దుర్యోధనుని మందలించి ద్రౌపదితో, "నీవు నాకోడండ్రలో పెద్దదానవు.. శ్రేష్ఠురాలవు నీవు ధర్మశీలవు. పతివ్రతవు కుమారీ నీవు వరము కోరుకొమ్ము తప్పక ఇత్తును "అనిన పాంచాలి, ముందుగా, యుధిష్టిరుని యొక్కయూ పిదప కడపటి నలుగురి పాండవుల యొక్కయూ దాసత్యమోచనము కోరగా ధృతరాష్ట్రుడు–

శ్లో॥ తథాస్తు తే మహాభాగే యధాత్యం నందినీచ్ఛసి।
తృతీయాం వరయాస్మత్తో నాసి ద్యాభ్యం సుసంస్కృతా॥ సభా 71/33

"ఓ మహాభాగా! నందనీ నీవు కోరినది జరుగుగాక! నీవు మూడవ వరము కోరుకొనుము. రెండు వరము లిచ్చి నా తృప్తి కలుగనట్లు లేదు" అని పలుకగా పాంచాలి ఇట్లనెను.

మహానుభావా! లోభము ధర్మమును నాశనము చేయును క్షత్రయస్త్రీ ధర్మానుసారము రెండువరమలు తప్ప మూడవది అడుగకూడదు. నా భర్తలు దాసత్వము నుంచి ముక్తిపొందిరి. పుణ్యకర్మల వలన వారు తమంతతామే
ఉన్నతిని పొందుదురు"

ద్రౌపది వరములు పొందుటను చూచి కర్ణుడు పాండవులను పరిహాసింప సాగెను. భీముడు కోపముతో ఇప్పుడే కౌరవులను నాశనము చేతునని సిద్ధపడుచుండగా అర్జునుడు యెంతో కష్టముతో ఆతనిని ఆపెను.

భీతి చెందిన ధృతరాష్ట్రుడు పాండవులను తియ్యటి మాటలతో ఓదార్చి, వారిరాజ్యము వారికి తిరిగి ఇచ్చి, ఇంద్రప్రస్థమునుకు పంపెను. తాము ఆశించినది జరుగపోగా కర్ణుడు, దుర్యోధనుడు, శకుని, ధు:శ్శాసనుడు రహస్య సమావేశము చేసి

మరల పాండవులను జూదమునకు పిలిపించి,అందులో ఓడినవారు పన్నెండు సంవత్సరములు అరణ్యవాసము, సంవత్సరకాలము అజ్ఞాతవాసము చేయువలెననియు, అజ్ఞాతవాసకాలమున పట్టుబడిన మరల పన్నెండు సంవత్సరములు అరణ్యవాసము సంవత్సరకాలము ఆజ్ఞాతవాసము చేయువలెనినియు ఆడుటకు నిర్ణయించిరి. స్వార్థపరుడైన అంధనృపతి త్వరితముగానే అంగీకరించెను. ధృతరాష్ట్రుడు, భీష్మద్రోణ, విదురాదుల యొక్కయు గాంధారి యొక్కయో సదుపదేశములను లెక్కింపక యుధిష్టిరుని పిలుచుటకు ప్రతీకామిని ఇంద్రప్రస్థమునకు పంపెను. ధర్మరాజు కూడా కౌరవులు మాయలోపడి మరల జూదమాడుటకు వచ్చి శకునిచే మరల ఓడింపబడెను.

ఇక అరణ్య యాత్రకు యేర్పాట్లు జరుగుచున్నవి. పాండవులు తమ అమూల్యమైన వస్త్రములు, భూషణములు వదిలి మృగచర్మములు ధరించిరి. ఆనందముతో ధు:శ్శాసనుడు గెంతులవేయుచూ పాండవులను పరిహాసము చేయచూ, ద్రౌపదితో, యజ్ఞసేనీ! నిర్ధనులు, అరణ్యవాసులుయైన భర్తలను వదలి కౌరవసభలో నీకు నచ్చిన వారిని యెన్నుకొనుము. అని వేళాలకోళము చేసేను.

ఈ మాటలువిన్న భీమసేనుడు కుపితుడై మరల ధు:శ్శాసుని రక్తపానము, దుర్యోధనుని ఊరుభంగము చేతునని ప్రతిజ్ఞ చేసేను. అర్జునుడు కూడా కర్ణుని వధింతునని ప్రతిజ్ఞసేసేను.

ద్రౌపది కూడా భర్తలతో అరణ్యవాసము చేయుటకు సిద్ధమయ్యెను. వారందరూ పెద్దలకు నమస్కరించి శలవు తీసుకొనసాగిరి. విదురుడు వారిని ఓదార్చుచూ, మీరు అధర్మమార్గమవలంభించిన వారి వలన ఓడింపంబడిరి. అందువలన వ్యధను చెందకుండు మీరు ధర్మజ్ఞులు, వీరులు, అదేకాక–

శ్లో॥ ధర్మార్థ కుశలా చైన ద్రౌపదీ ధర్మ చారిణీ॥ ఇత్యాది సభా 78/11,12

ధర్మచారిణియైన ద్రౌపది ధర్మర్థకుశలురాలు. మీరు ఒకరియెడ ఒకరు ప్రేమానురాగములు కలిగి యుందురు. మీరు ఉన్నదానితో తృప్తిని పొందియుందురు. అందువలన అందరూ మీ యెడ ఆదరాభిమానములతో ప్రవర్తించుటయే కాక శత్రువులెవ్వరూ మిమ్ములను కన్నెత్తియైనా చూడజాలరు.

కుంతి మొదలైన పూజనీయులైన అంత:పుర కాంతలకు నమస్కరము చేయు సమయమున ద్రౌపదితో కుంతి గద్గర కంఠముతో–

శ్లో॥ వత్సె, శోకోనతే కార్యా: ప్రాస్యేదం వ్యసనం మహత్।
స్త్రీ ధర్మాణా మభిజ్ఞాసి శీలాచారవతీ తథా॥ ఇత్యాది సభ 79/4-7

"కుమారీ! నీవు స్త్రీల ధర్మవిషయములందు అభిజ్ఞురాలవు. ఆచారము, మర్యాద

తెలిసినదానవు. ఈ విపత్సమయమున నీవు శోకింపక ధైర్యమవలంబించుము. నీవలన పుట్టిన వంశము మెట్టిన వంశము ఔన్నత్యమును పొందేనని భర్తలతో యెట్లు చరింపవలెనో నీకు చెప్పనవసరము లేదు. ధర్మముచే రక్షింపబడి త్వరలోనే మీరు ఉన్నతిని పొందెదరు. మీ ప్రయాణము యెట్టి చికాకులు లేకుండా శుభప్రదముగా జరుగ దేముని ప్రార్థించుచున్నాను.

శ్లో॥ తథే త్యుక్తో తుసా దేవీ స్రవన్నే త్రజలామూ।
శోణి తాకైకవసనా ముక్తకేశీ నిగర్యిమ్॥ సభా 74/9

అశ్రుపూర్ణ లోచనములతో అత్తగారి ఆశీర్వదము గ్రహించి ద్రౌపది యెర్రని వస్త్రము ధరించి, ముక్తకేశియై అరణ్యయాత్రకు బయలు దేరెను.

శ్లో॥ కృష్ణాతు కేశైరి ప్రచ్ఛాద్య ముఖమాయతలోచనా।
దర్శనీయా ప్రరుదతీ రాజానమను గచ్ఛతి॥ సభా 80/7

విశాలమైన కన్నులు, గలది, అతి సౌందర్యవతియైన ద్రౌపది విరయబోసిన జుత్తు ముఖమును కప్పుచుండగా రోదించుచూ యుధిష్టిరాదులను అనుసరించెను.

కుతూహలముతో ధృతరాష్ట్రుడు వేసిన ప్రశ్నకు బదులు పలుకుచూ, విదురుడు,ద్రౌపది యొక్క ప్రయాణమునకు అర్థము తెలియచెప్పెను. "యేకవస్త్ర, శోణితాక్తవసన, రజస్వల, రోరుద్యమాన, ముక్తకేశియైన ద్రుపదహిత యొక్క గమనము తనకు ఇట్టి దశకల్పించిన వారి యొక్క భార్యలు, కూడా పదమూడుసంశత్సరముల తరువాత భర్తలను, కుమారులను, బంధువులను పోగొట్టుకొని, రక్తము లీనదేహులై, జడలు విరయబోసికొని, పతిపుత్రుల పారలౌకిక క్రియలు కావించి ఈ విధముగానే హస్తినానగరమునకు ప్రవేశింతురని తెలియజేయుచున్నది" అనెను.

ద్రౌపది, పాండవులు, అరణ్యవాసము చేయవేదలి పోయిన పిమ్మట ప్రజల ప్రవర్తన గుర్తించిన ధృతరాష్ట్రుడు మిక్కిలి భయపడెను. ఆ సమయమున సంజయదాతనిని సమీపించి, ద్రౌపదికి జరిగిన అవమానము ఉల్లేఖించి, దానివలన కలిగే ఘోరపరిణామము తెలియజేయుసమయమున స్వార్థపరుడైన ధృతరాష్ట్రుడు కూడా–

శ్లో॥ తస్యా: కృపణ చక్షుర్భ్యా ప్రదహ్యే తాసి వేదినీ।
అసిశేషం భవేదద్యం పుత్రణాం మమ సంజయ॥ సభా ।81/18

"యెంతో వేదన అనుభవించిన ద్రౌపది కన్నులు పృధివినే దగ్ధము చేయు సమర్థతకలిగినవి. సంజయా! నా కుమారులలో ఒక్కడైనను రక్షింపబడునా?" అని భయపడుచూ పలికెను.

ప్రజలు పాండవులకు జరిగిన అన్యాయమునకు, ద్రౌపదికి జరిగిన అవమానమునకు విచారించుచూ కౌరవులను నిందింపసాగిరి. ఆ సాయంకాలమున బ్రహ్మణుల గృహములలో అగ్నిహోత్రములు వెలిగింపబడలేదు.వారు ద్రౌపదికి జరిగిన అగౌరవమునకు మిక్కిలి కోపించిరి.

పాండవులు కామ్యకవనమున నివసింపసాగిరి. వారికి జరిగిన అన్యాయమును తెలుసుకొన్న కృష్ణుడు వెంటనే వారిని కలుసుకొనుటకు అచ్చటకు వచ్చెను. ఆతడు యెన్నో విషయములు యుధిష్టిరునితో చర్చించిన పిమ్మట ద్రౌపది కృష్ణుని సమీపించి, "కృష్ణా! నీవు స్వయముగా పరమేశ్వరుడవని మునుల వల్ల, ఋషులవల్ల విని యుంటిని మధుసూధనా! నీ యెడ ఆదరము, భక్తి కలవారు కావుననే మా దుస్థితిని నీకు తెలపుచున్నాము."

శ్లో॥ కథం ను భార్యా పార్థానాం తన కృష్ణ సఖి విభో।
దృష్టద్యుమ్నస్య భగినీ సభాం వృష్యేత మాదృశే॥ ఇత్యాది వన 12/61

"పార్థుడు మొదలైన పాండవులభార్యను, ద్రుష్టద్యుమ్నుని చెల్లెలను, నీ నెచ్చెలిని అయిన నేను. ఇంతమంది ఉండియూ యేల అవమానము పాలైతిని? నేను వీర దుహితను, వీరభార్యను, వీరసోదరిని, వీర సఖిని, వీర జననిని, ఇట్టి సహాయసంపద గలనేను యేల లాంఛితురాలనైతిని? మీ చేతకాని తనమే దీనకి కారణమని నేను భావించుచున్నాను." అని కోపముతో ద్రౌపది, దుర్యోధనుని దుష్కర్మలు వర్ణించుచూ, "భర్తలు, పుత్రులు, తండ్రి, అన్న, నీవు యెవ్వరూ నాకేమియూ కారని నేడు తెలుసుకున్నాను. నీచులు నాయెడ చెడ్డగా ప్రవర్తించినను, మీరెవ్వరూ ప్రతీకారము తీర్చుకొనుటకు ముందుకు వచ్చుటలేదు. నా ఈ ధు:ఖము శమించునదికాదు."

శ్లో॥ చతుర్థి: కారశై: కృష్ణ త్యయా రక్షా స్మినిత్యస:।
సంహభాత్ గౌరవాత్ సఖ్యాత్ ప్రభుత్వేనచ కేశవ ॥ వన 12/127

"కృష్ణా! నీవు నన్ను యెల్లవేళలా రక్షించుచుందువు. యేలనన నీవు నీ బావమరిది భార్యను, నా ఉత్పత్తి నీకు తెలియును. మరియు నేను నిన్ను భక్తితో పూజించుచుందును. నీవు కూడా నన్ను సఖిగా ఆదరింతువు. అదేకాక నీవు మహాశక్తి సంపన్నుడవైన మహాపురుషుడవు" అని పలికెను.

ద్రౌపది యొక్క దీనముగాను, తిరస్కార పూరితముగాను పలికిన మాటలను విని కృష్ణుడు సిగ్గుపడుచూ, "మానినీ! నిన్ను అవమానించినవారి భార్యలుకూడా నీ కన్నా అధికముగా విలపింతురు. నీ క్రోధమే వారిని నాశనము చేయును. నీవు మరల రాజమహిషి వగుదువు. నా వాక్యములు యెన్నడూ అబద్ధము కావు." అని పలువాక్యాములతో ఆమెను ఓదార్చెను.

అర్జునుడు కూడా అటులనే ఆమెకు ధైర్యము చేకూర్చెను. కృష్ణుడు, ద్రౌపది యొక్క సంపర్కములు మధురమైనవి. ద్రౌపది కృష్ణుని సఖి, ఆమె అతని యెడ శ్రద్ధాభక్తులు, కలిగియుండెడిది. అందువలననే తేజస్విని, అభిమానవతియైన ద్రౌపది ఇట్టి మాటలను అనగలిగినది.

ద్వైవతవనమున పాండవులు ఒకనాడు సాయంకాలము సమావేశమై తమ ధుస్థితిని తలంచుకొని ధు:ఖముతో ఉన్న సమయమున

శ్లో॥ ప్రియాచ దర్మనీయాచ పండితా చ పతివ్రతా,
అధ కృష్ణా ధర్మరాజమిదం వచన సుబ్రవీత్॥ ఇత్యాది వన 27/2-28

చక్కని ఆకృతి కలిగినది, పాండవులప్రియురాలు, పండితురాలు, పతివ్రత అయిన కృష్ణ, ధర్మరాజుతో ఇట్లనెను. "దురాత్ముడైన దుర్యోధనుడు మీతోపాటు నన్ను అజినాదులు ధరింపు అడవులకు పంపి పాశ్చాత్తాప పడలేదు. ఆనందమునే పొందేడు. మనము హస్తినానగరమును వదలు నపుడు అందరూ కంట తడిపెట్టిరి కాని దుర్మార్గులైన దుర్యోధనుడు, దు:శ్శాసనుడు, కర్ణుడు, శకుని మాత్రము ఆనందిచుచూ మనలను పరిహసించిరి. దేవతుల్యులు, మహావీరులు ఐన మీరు ఇట్టి కష్టములను పడుచుండుట నేను సహింపలేకున్నాను. యుధిష్టిర మహారజా! నాకు, నీ తమ్ములకు కలిగిన అవమానమును చూసికూడా నీకు కోపము, ఉద్వేగము కలుగట లేదా? క్షత్రియుడవైన నీలో ఈ నెమ్మది రాణింపదు. అవమానము మృత్యువు కన్నా శోచనీయమైనది. యెల్ల వేళలా క్షమను చూపువానిని యెవ్వరూ లక్ష్యపెట్టరు. ఆతనిని దుర్బలునిగా లెక్కింతురు. సమయాసమయములను లెక్కింపక అపరాధము చేసిన వారిని క్షమింపరాదు. తగిన విధముగా ఆలోచించి మృదుత్వము, తీక్షత ప్రదర్శించవాడే నిజమైన రాజు." అని పలికెను.

చరుకుపాలు యొక్క మహిమను వర్ణింపుచుండగా ద్రౌపది-

శ్లో॥ నమో ధాత్రే విధాత్రేచ యే మోహించ క్రతుస్తవ।
పతృపైతామహేవృత్తై వోఢర్యో తె కన్యధా మతి: వన: 30/

"నీవు పితృ పితామహులను అనుసరించవలసినది. కాని నీ బుద్ధి ఇంకొక దిశగా నున్నది. నిన్ను పుట్టించిన విధాత, నీకర్మ, నీకు మతి భ్రమణము కలిగించినారు. వారిని తలచుకొని నమస్కరించుట తప్ప మేము చేయుగలది యేమియూ లేదు." అని విచారముగా పలికెను.

తదుపరి ద్రౌపది యెన్నో తక్షమైన మాటలన్ననూ ధీరమతియైన ధర్మజుడు చలింపలేదు. ద్రౌపదిమరల మనువు, బృహస్పతి మొదలైన వారి అస్త్రశాస్త్రవిషయములు కూడా తెలియజేసెను.

ఈ ప్రకరణములో ద్రౌపది వచనములు, ఆమె యొక్క రాజధర్మము, అర్ధశాస్త్రము మొదలైన వాని యొక్క అపూర్వ జ్ఞానము మనలను ఆశ్చర్యపరుస్తుంది. ఈ విషయములను యెట్లు తెలుసుకున్నది కూడా ఆమె తెలియజేసినది.-

శ్లో॥ బ్రాహ్మణాం మే పితాపూర్వం వాసయామూస పండితమ్।
సోహసి సర్వమిమాం ప్రోహ పిత్రేమే భరతర్షభా॥

శ్లో॥ నీతిం బృహస్పతి ప్రోక్తాం భాతృన్మోహగ్రహాయర్ పురా।
సోమాం రాజన్ కర్మవతీ మాగతామాహ సాత్వయన్॥ వన 32/60-62

" మా తండ్రి గృహమున ఒక పండిత బ్రహ్మణుని పోషించుచూ ఆతని వలన బృహస్పతిచే వ్రాయబడిన సమగ్రనీతి శాస్త్రమును యెల్ల వేళలా వినుచుందురు.ఆ పండితుడు నా అన్నలకు కూడా ఈ శాస్త్రమును నేర్పెడివాడు. నేను నా అన్నల ముఖమున అవి వినుటయే కాక, నేను నా తండ్రి వద్ద ఉన్న సమయమున ఆ బ్రహ్మణపండితుడు నాకు కూడా నీతి శాస్త్రవిషయమును నేర్పించెడివాడు. నేను కూడా యెంతో శ్రద్ధాభక్తులతో నేర్చుకొనెడి దానను." అని పలికెను.

ఆమె గణిత శాస్త్రమందు కూడా చక్కని ప్రవేశము కలిగినదిని మరియొక సంధర్భమున అంత:పుర పరిచారికలు, భృత్యులకు, మొదలైన వారి పనిపాట్లను పర్యవేక్షణ చేసేడిదానని చెప్పుచూ-

శ్లో॥ సర్వాం రాజ్ఞం సముదయమాయంచ వ్యయమేవచ।
యెకాహం వెద్మి కళ్యాణీ పాండవానాం యశస్వినీ॥ వన 232/53

"ఓ యశస్వినీ, కళ్యాణీ! పాండవుల రాజ్యము యొక్క ఆదాయవ్యయాదులు సమస్తమూ నా కొక్కతే తెలిసియుండెడిది." అని తెలియజేసినది.

ఈ విషయము వలన ఆమె ధర్మజుని అర్థమంత్రిగా పని చేసియుండెనని. తెలియుచున్నది. సత్యభామ ద్రౌపదుల సంవాదము వలన ఇంకనూ యెన్నో విషయములు విశదమగును. ద్రౌపది అరణ్యవాసము చేయుచున్న సమయమున సత్యభామ కృష్ణునితో వారలను చూచుటకు వచ్చెను. వివిధ విషయమును ప్రశ్నించుచూ సత్యభామ, "పాంచాలీ! లోకపాలకుడు వంటి ఐదుగురు భర్తలను నీ వెట్లు వశపరచుకొని యుంటివి. వ్రతములు, నోములవలననా? లేక యేదైనా మంత్రబలము వలననా నేడిట్టి అసాధ్య సాధనము చేయగలిగితివి. నీవు నాకు తెలియజేసిన నేను కూడా కృష్ణుని నా వశునిగా చేయప్రయత్నింతును." అని పలుకగా ద్రౌపది ఇట్లనెను.

అంత ద్రౌపది, ఆమెతో, "సఖీ! నీవు తెలిపినవి అనుతులే అనుసరింతురు. మహాత్ములైన పాండవులకు ఆనందము చేకూర్చి నా యందు అనురాగక్తులై ఉండుటకు

నేను వారు క్రోధ అహంకారములను పడక పాండవులతోను, నా పత్నులతోను వ్యవహరింతును. వారికి కావలసినవి ఇంగితమాత్రమున తెలుసుకొని సమకూడునట్లు చేయుదును. వారి స్నానాహారాదులు పూర్తికాకుండా నాయందు దృష్టిమరల్చను. పాండవులు ఇష్టపడని పనులు నేన్నెదూ చేయును. అత్తగారి వచనానుసారము ప్రవిర్తించుచూ అతిథులకు అభాగ్యతులకు సేవలు చేయచుందును. పెద్దల యెడ వినయవిధేతలతో ప్రవర్తించుచూ వారికి యెదురాడను. ఇట్టి కార్యములు చేయుచుందును. కావుననే నా భర్తలు నా యెడ ఆదరము చూపుదురు.” అని పలికెను.

ఐదుగురు అన్నదమ్ములలో అర్జునుడనిన ఆమెకు ప్రేమానురాగములు మెండు. తపస్సు చేయుటకై అర్జునుడు హిమాలయములకు చనగా యుధిష్టిరాదులు, ద్రౌపది విషన్నులైరి. కల్లాకపటము లేకుండా ద్రౌపది–

శ్లో॥ తమృతే పాండవ శ్రేష్టం వనం న ప్రతిభాతియే। వన 80/12
శూన్యామిన ప్రవశ్యమి తత్ర తత్ర మహీమియమామ్। వన 80/129
న లభే శర్మవై రాజన్ స్మరంతీ సవ్య సాచినమ్। వన ఐ /15

“ ఆ పాండవశ్రేష్టుని కానక ఈ వనభూమి యెడని చరింప కోరికనశించినది. పువ్వులతో నిండియున్న ఈసౌందర్యమంతయూ శూన్యమని పించుచున్నది. రాజా! నీలి మేఘము వలె కాంతిగల సవ్యసాచిని తలచు కొనగానే ఆతని కొరకై నా మనస్సు వ్యాకుల పడుచున్నది.” అని యుధిష్టిరునితో పలికెను.

ద్రౌపది తేజస్సునకు అందరూ భయపడెడివారు. దుర్యోధనుడు ఘోషయాత్రకు వెడలుసమయమున, కుమారులకు యేమైనా ఆపద జరుగుతుందేమోనిని భయపడుచూ ధృతరాష్ట్రుడు–

శ్లో॥ ధర్మరాజున సంకృధ్యేత్ భీమసేన స్త్వమర్షణః।
యజ్ఞ సేనస్య దుహితా తేజ యేవతు కేవలమ్ ॥ వన 238/9

“ధర్మరాజుకోపము చెందదు కాని భీముడు ఓర్పులేనివాడు. ఇక యజ్ఞసేనుని కుమార్తె ద్రౌపది తేజోరూపము చెప్పనలవికానిది.” అని తన భయమును వెల్లడిచేసేను.

ద్రౌపది కోపము మాటలతో భీముడు ఉత్తేజితుడైన తన కుమారులకు హాని జరుగునని అతడు శంకించెను.

ద్రౌపది యొక్క భక్తి పూరితమైన శరణాగతి వలన కృష్ణుడు కూడా త్వరితగతిని రావలసివచ్చినది. కోపస్వభావము కల దూర్వాసు మహర్షి అరణ్యమున ఉన్న పాండవుల వద్దకు అతిథిగా వచ్చెను. సూర్య దేవుడు ఇచ్చిన భాండములో ద్రౌపది భోజనము చేయువరకు శాకపాకములు నిశ్శేషము కావు. అదే సూర్యని వరము ఇక మహర్షి ద్రౌపది ఆహారాంతము శిష్యసమేతముగా వచ్చెను. శూన్యమై యున్న పాత్రను చూచి ద్రౌపది

కృష్ణుని భక్తిపూర్వకముగా,

శ్లో।। ధు:శ్శాసనాదహం పూర్వం సభాయాం మోచితాయథా।
తదైవ సంకటా దస్మాన్మా మూర్ధుర్తా మిహార్హసి।। వన 262/16

"ప్రభో! ద్యుతక్రీడాసమయమున దు:శ్శాసనుని అత్యాచారము వలన నాకు కలుగబోవు అవమానము నుండి నీవే రక్షించితివి. మహానుభావా! ఈ ఆపదనుండి కూడా నీవే నన్ను రక్షింపుము." అని ప్రార్ధించెను.

చరాచరజగత్తు నంతను అవలోకించుచున్న ఆ పరంధాముడు ఆమె వేడికోలుకు కరుణించి, వచ్చి, పాత్రకు అంటుకొని యున్నశోకాన్నమును భక్షించి శిష్యసమేతముగా దూర్వాసుని ఆకలిని తీర్చెను.

యుధిష్టిరాదులు లేని సమయమున దురాత్ముడైన జయద్రధుడు వారి ఆశ్రమమునకు వచ్చెను. ద్రౌపది అతిది మర్యాదలకు యెట్టిలోటూ రానీయలేదు. పాండవులు రాజ్యమును సంపదనుకోల్పోయి అడవులచరించుచున్నరనియూ, తనను వరించి సుఖములను పొందమనియూ ఆతడు పలుకగా ద్రౌపది మిక్కిలి కోపము చెందెను. కాని అది బయటకు పొక్కనీయక పతుల రాకకు యెదురు చూచుచూ

శ్లో।। విలోభయా మాస పరం నా క్యైర్యార్యాని యంజతీ। వన 266/23

యెన్నో విధముల అతనిని ఆప ప్రయత్నించెను. ప్రసంగములో ఆమె పతుల బలవిక్రమములను వర్ణించి అతనిని భీతుని చేయదలంచెను. ద్రౌపది ఉద్దేశ్యము గుర్తించిన జయద్రధుడు ఆమెను బలాత్కారముగా కొనిపోవకేలు గ్రహింపబోగా ఆమె గద్దించి పాపకర్మనుంచి విముక్తికావింప ప్రయత్నించి, తుదకు గట్టిగా పురోహితుడైన ధౌమ్యుని పిలచెను. పాపాత్ముడైన జయద్రధుడు ఆమె తాలీని పట్టుకొని లాగబోగా ఆమె దానిని పారవైచెను.

శ్లో।। తయా సమాక్షిప్త తనూ: పపా: పాత శాఖీవ నికృత్తమాల్పో। వన 267/24

అనంతరము ద్రౌపది తనను సమీపించిన జయద్రధుని త్రోసివేయగా ఆతడు మొదలు నరికిన చెట్టువలె నేల కూలిపోయెను. కాని పశుప్రవృత్తి గల మగవానిని ఆమె యెంతసేపు ఆపగలదు? తుదకు జయద్రధుడు ఆమెను బలాత్కారముముగా రథముపై యెక్కించుకొని బయలు దేరెను. వృద్ధపురోహితుడు ధౌమ్యుడు రథమునుసరించెను. తుదకు జయద్రధునకు కలిగిన గతి భీముడు, జయద్రధుల జీవితములో వర్ణింపబడినది. నియమానుసారము పాండవుల పన్నెండుసంవత్సరకాలము అజ్ఞాత వాసము చేయవలసియున్నది. పాండవులు ద్రౌపదితో విరాటనగరమున ఆ సమయమున గడుప

నిశ్చయించిరి. యెవ్వరు యే విధముగా నివసింతురని ప్రసంగించుచున్న సమయమున యుధిష్టిరుడు-

శ్లో॥ ఇయం హిన: ప్రియాభార్య ప్రాణే భ్యోవాసి గరీయసి।
మా తెవ పరిపాల్యాచా పూజ్య జ్యేష్ఠేవ చ స్వసా॥ ఇత్యాది 3/14-16

"తల్లి కన్ననూ ఆదరింపదగినది, జ్యేష్ఠభగిని కన్నా పూజ్యరాలు, మన ప్రాణములకన్నా ప్రేమింపదగినిది, మన ప్రియురాలు అయినద్రౌపది విరాటనగరమును యెట్టుల కాలము గడపును సుకుమారి, రాజ పుత్రిక, పతివ్రత, యశస్వినియైన ఈమె సామాన్యరాలివంటి పనిచేయలేదుకదా?" అని పలికెను.

యుధిష్టిరుని మాటలను విని ద్రౌపది, " మహారాజా! నేను సైరంధ్రి వేషమున విరాటనగరము ప్రవేశింతును నేను స్త్రీల కేశవిన్యాసములందు నేర్పుకలదానను. రాజ మహిషి సుదేష్ణవద్ద పరిచారికగా ప్రవేశింతును. యెవ్వరైనను ప్రశ్నించిన ద్రౌపది వద్ద పరిచారికగా నుండెడిదిదానని తెలిపెదను. మహారాజా! నీవు నే నెట్లుందునో అని విచారింపవలదు. నన్ను నేను రక్షించుకొనగలను. మీరు ధైర్యమవలంబింపుడు."అని ఆతనితో ధైర్యవచనములు పలికెను.

ధర్మరాజు, భీముడు నగరము ప్రవేశించిన పిదప ద్రౌపది విరాటనగరము ప్రవేశించెను. తన కుంచితకేశములను ఆమె యెడమ ప్రక్కగా ముడివేసుకొని, అది కనిపింపకుండా పై యెద కప్పుకొనెను. మలిన వస్త్రము ధరించి రాజప్రాసాదము వద్ద చరించుచున్న ఆమెను రాణి సుదేష్ట చూచి పరిచయమడగి, పరిచారికగా ఉండగోరుచున్న ఆమె మాటలను నమ్మలేక పోయెను. అపురూపమైన ఆమె సౌందర్యమును చూచి యే దేవతాస్త్రీయో అని భ్రమించెను. రాజ మహిషి మరల ప్రశ్నించగా సైరంధ్రి-

శ్లో॥ సైరంధ్రీతు భుజి ష్యాస్మి సత్యమేతత్ బ్రవీమితె ఇత్యాది వి 9/-18-22

"నిజముగా నేను పరిచారికను నేను చక్కటి ముడులు వేయుటయే కాక చందనాది లేపనములను సిద్ధము చేయగలను. పూలతో చక్కటి దండలను అల్లగలను. కృష్ణుని భార్య సత్యభామ వద్దను పాండవుల భార్య ద్రౌపది వద్దను నేను కొంతకాలము పరిచారికగా పనిచేసితిని. వారివలన చక్కటి భోజనము, వస్త్రాదులను పొందెడిదానను. దేవిసత్యభామ స్వయముగా నాకు మాలిని అని పేరిడినది. దేవి! నేడు పనికొరకు నిన్ను సమీపించితిని." అని పలికెను.

అంత సుదేష్ట, "నిన్ను చూచి మహారాజు ఆశక్తుడుకాకపోయిన నిన్ను ఉంచుకొనుటకు నా అభ్యంతరము యేమియూలేదు. నీ రూపము చూచి ఇచ్చటి స్త్రీలే ముగ్ధులగుచున్నారు. ఇక పురుషవిషయము యెత్తునేల? నీకు ఇచ్చట స్థానమిచ్చి నా

దురదృష్టమునే నేనే పిలవదలచుకొనలేదు. నిన్ను చూచి రాజు స్థిరముగా ఉండునా?" అని తన సందేహమును తెలియ జేయగా సైరంధ్రి-

శ్లో॥ నా స్మి లభ్యా విరాటేన న చాన్యైన కదాచన।
గంధర్వా: పతయో మహ్యాం యువాన: పంచభావిని॥ ఇత్యాది వి 9/30/34

"విరాట మహారాజే కాదు, మరేపురుషుడు కూడా నన్ను స్వాధీన పరచుకొనలేరు. ప్రజ్వల పరాక్రమవంతులైన ఐదుగురు గంధర్వులు నా పతులు. వారు మెల్లవేళలా నన్ను కాపాడుచుందురు. యెవరు నాకు యెంగిలి పెట్టకుండాను, కాళ్ళు కడుగుమని చెప్పకుండా ఉంటారో వారియెడ నా పతులు ప్రసన్నులై యుందురు. యే పురుషుడైనను నా యెడ చెడ్డగా ప్రవర్తించిన ఆతడు తప్పక నా పతుల చేతులలో ప్రాణములు పోగొట్టు కొనును. కొన్ని కారణములవలన నా భర్తలు కష్టములనుభవించుచున్నారు. వారి యెడల నేనెల్లవేళలా ప్రేమానురాగములు కలిగియుందును. యెవ్వరు నా మనస్సును ప్రక్కదారులకు మరలింపలేరు" అని పలికెను.

సుదేష్ట ఆమెను ఆదరముగా చేరదేసి, యెన్నడూ ఉచ్ఛిష్టమును తిననక్కర లేదనియూ పాదములు కూడా కడుగనవసరము లేదనియో పలికెను.

క్రమముగా అర్జునాదులు కూడా విరాటనగరమును ప్రవేశించి మారు వేషములతో తమ తమ స్థానములందు నివసింపసాగిరి.

శ్లో॥ కృష్ణా తు సర్వాన్ భర్తృం స్తాన్ నిరీక్షంతి తపస్విని।
యధా పునరవిజ్ఞాతా తధా చరతి భావినీ॥ వి 13/11

ధు:ఖితమైన కృష్ణ భర్తలను చూచుకొనుచూ అజ్ఞాతముగా దినములు గడుప సాగెను.

రాజమహిషికి సేవలు చేయచూ, తన దీనస్థితికి విచారింపుచూ ద్రౌపది పదినెలలు గడిపెను. తుదకు ఆమె సౌందర్యమే ఆమెను ఆపదల పాలుచేసేను. సుదేష్టగృహమున అపురాప సౌందర్యవతిని చూచిన రాజశ్యాలకుడు, సూతపుత్రుడు, సేనాధిపతియైన కీచకుడు మోహగ్రస్తుడయ్యెను. దురాత్ముడైన కీచకుడు సైరంధ్రితో చెడ్డప్రస్తావన సిగ్గువిడిచి చేసేను. ఇతురుల భార్యలను కోరుట తగదని నెమ్మదిగానే సైరంధ్రి తిరస్కరించెను. కాని అంతసులభముగా అపజయమునంగీరింపని కీచకుడు వస్తువాహనాదుల నిత్తునని స్మపరచుకొన బోగా సైరంధ్రి తన గంధర్వపతుల సంగతి తెలిపి భయపించెను. తిరస్కరింప బడిన కీచకుడు చెల్లెలైన సుధేష్ణను చేరి యెట్లైనను సైరంధ్రిని తన మందిరమునకు పంపమని లేనిచో తన ప్రాణములు నిలవవని దీనముగా పలుకగా సుదేష్ణ ఆతనికి ధైర్యము చేకూర్చుచూ,

"ఒక పర్వదినమున నీవు రుచికరమైన భోజ్యభక్ష్యాదులు, సుర సిద్ధపరచుము. సురను తీసుకొని వచ్చుటకై నేను సైరంధ్రిని నీ వద్దకు పంపెదను. యే కాంతముగా ఆమె మనస్సును మరల్చి నీ కోర్కె తీర్చుకొనుము. అని పలికెను.

యేర్పాట్లు చేసిన దినమున సుదేష్ణ తనకు పెపాస కలిగెనదిని, తన తమ్ముడైన కీచకునిమందిరమున ఉత్కృష్టమైన సురకలదనియు, దానిని తెమ్మని సైరంధ్రితో పలుకగా ఆమె–

శ్లో॥ న గచ్ఛేయ మహం తస్య కీచకస్య నివేశనమ్।
త్వమేన రాజ్ఞ జానాసి యధా స నిరపత్రప: ॥ ఇత్యాది వి 15/125

" మహారాణీ! నీవు నన్ను కీచకుని వద్ద పంపవలదు. ఆతడు నీచమైన కోరికలు కలవాడని నీకు తెలియదా! నీ ఇంటనుండి నేను వ్యభిరాచరము చేయలేను. నీ ఆశ్రయమున కీచకుడు నన్ను తప్పక అవమానించును. నీ వద్ద యెందరో పరిచారికలున్నరో రాజపుత్రీ! దయచేసి వారిలో నొకరిని పంపుము. " అని వేడికొనెను.

తాను పంపుచున్నాను కావున కీచుకుడు అవమానింపడని పలికి సుదేష్ట ఒక సువర్ణపాత్రను సైరంధ్రి చేతిలో నుంచి సైరంధ్రి భయపడుచూ, కాపాడుమని దైవమును ప్రార్థించుచూ, ముహూర్తకాలము సూర్యదేవుని ప్రార్థింపగా దయదలచి ఆతడు రహస్యముగా ఆమెను రక్షింపుమని ఒక రాక్షసుని పంపెను.

సైరంధ్రిని చూడగానే ఆనందముతో కీచకుడు ఆమెను ఆహ్వానించెను. ఆమె తన కోరికను తీర్చుటకే వచ్చినదిని భావించి, సురనిమ్మని అడగిన సైరంధ్రితో, మరియొక పరిచారికతో పంపెదనని ఆమె చేతులను పట్టుకొనగా ఆమె ధు:ఖముతో రోదించుచునే ఆతనిని త్రోసివేయగా ఆతడు నేల పడిపోయెను. సైరంధ్రి త్వరితగతిని రాజసభ వైపు చనుచుండగా, కీచకుడు లేచి కోపముతో ఆమెననుసరించి సభాద్వారము వద్ద ఆమెను సమీపించి, కేశములను గ్రహించి నేలపడవైచి సభాసదులందరూ చూచుచుండగా కాలితో ఆమెను తన్నెను. సూర్యప్రేరితుడైన రాక్షసుడు త్రోయగా ఆతడు కూడా మృతునివలె నేలపడెను.

తమ మారువేషములు బయలు పడునేమో అనుభయముతో ధర్మరాజు భీముని రహస్యముగా హెచ్చరించక పోయిన ఆ సమయముననే కీచకుడు ప్రాణములు కోల్పోయి ఉండెడివాడు.

సైరంధ్రి కోపముతో భర్తలయెడ, విరాటుని యెడ తిరస్కార వాక్యములు పలికెను. ఆమె కూడా తమ మారువేషములు బయల్పడుకుండా సంకేతిక భాషలోనే పతులను దూసించెను. దుర్బలచిత్తుడైన విరాటుడు న్యాయము విచారింపసాహసింపలేదు. నివురుగప్పిన నిప్పువలె యున్న పాండవుల శరీరములు ఘర్మాక్తములైనవి. తన వచనములు

అరణ్యరోదనమే అని గ్రహించిన సైరంధ్రి లేచి సుదేష్ణ అంత: పురమునకు చనెను.

ఆనాటిరాత్రి సైరంధ్రి రహస్యముగా పాకశాలలో నిద్రించుచున్న భీముని సమీపించి, నింద్రించుచున్న ఆతనిని కౌగలించుకొని లేపుచూ-

శ్లో॥ ఉత్తిష్టా కింశేషె భీమసేన యధా మృత:।
నా మృత స్యహి పాపీయాన్ భార్యమాలభ్యజీవితి॥ ని 7/16

"భీమసేనా! లెమ్ము లెమ్ము మృతుని వలె నిద్రించుచుంటివేల పాపాత్ములు నీ భార్యను అవమానించి బ్రతికియుండుట నీవెట్లు ఓర్చుకొనియున్నావు. " అని ఆతడు లేచిన తరువాత ద్యూతసభలో జరిగిన అవమానము మొదలైనవి వర్ణింపుచూ ఆమె క్షోభతోను దు:ఖముతోను యుధిష్టిరుని, అవివేకుడు, జూదగాడు అని నిందిస్తుంది. ద్రౌపది రోదనము విని సహింపజాలని భీముడు కూడా ధు:ఖించి సీత, దమయంతి, సుకన్య మొదలైన పతివ్రతల గాథలు తెలిపి ఆమెను ఓదార్చి, మరునాటి రాత్రి కీచకుని తప్పక వధింతునని ప్రతిజ్ఞచేసేను. వారు చేయవలసిన కార్యక్రమమును నిర్ణయించుకొని తమ తమ స్థానములు కేగిరి.

మరునాడు,బలదర్పితుడైన కీచకుడు నిర్జన ప్రదేశమున సైరంధ్రి ని కలసుకొని, " మననీ! విరాటడు నామ మాత్రమునకే రాజు. మత్స్యదేశమునకు నేనే రాజునని తెలుసుకొనుము. నా కోర్కెతీర్చి నన్ను దాసునిగా చేసుకొనుము" అని పలికెను.

అంత సైరంధ్రి "నా గందర్వపతులు, నీ స్నేహితులు, అన్న దమ్ములు మొదలైన వారు యెవ్వరూ తెలుసుకొనలేని రహస్యప్రదేశమున నన్ను కలసుకొనిన నీ కోర్కెతీర్చుటకు నాకు అభ్యంతరము లేదు. నర్తనశాల రాత్రి సమయమున నిర్జనముగా యుండును చీకటిగా ఉన్న ఆ స్థలమునకు నీవు రమ్ము" అని ఆతనికి ఆశ చూపెను.

కీచుకుని సమ్మతిగ్రహించి సైరంధ్రి ఈ వార్త భీమునకు తెలియజేయగా ఆతడు చీకటిగానున్న నర్తనశాలను చేరి శయ్యనలంకరించెను. ఆతనిని సైరంధ్రిగా భావించి సమీపించిన కీచకుడు తన హస్తములతో పశువువలె ఘోరమైన చావు చచ్చెను.

గంధర్వుల వలన కీచకుడు మరణించినట్లు సైరంధ్రి వలన అందరూ. తెలుసుకొనిరి. కీచుకుని జ్ఞాతులు ఉపకీచకాదులు, రూపవతియైన సైరంధ్రియే కీచుకుని మృతికి కారణమని, ఆమెను కీచకుని దేహముతో కాల్చి వేయుదుమని బంధించి స్మసానమునకు తీసుకొని పోసాగిరి.

తన దీనదశను తెలియజేయుచూ జయ, జయంత, విజయ, జయత్సేన, జయద్వల అనుసాంకేతిక నామములతో పాండవులను రక్షింపుడని కోరగా భీముడు వల్లభుని వేషమును మార్చుకొని వచ్చి ఒక మహావృక్షమును పెకలించి 105ఉపకీచకులను

సంహరించి ద్రౌపదిని రక్షించెను.

సైరంధ్రి నగరమును ప్రవేశించుచుండగా పురుషులు గంధర్వులకు భయపడి కన్నులు మూసుకొనిరి. ఆమె దెసచూచుటకు కూడా వారు సాహసింపకుండిరి. రాజుకూడా సుదేష్ణతో సైరంధ్రిని వెంటనే పంపివేయుమని ఆజ్ఞ ఇడెను. ఆమె రూపమునకు ఆశపడి రాజ్యములోని ఇతరులుకూడా ప్రాణములుకోల్పోదురని అతడు భయపడెను.

సైరంధ్రి తనను మరియొక పదమూడు దినములు ఉందునని ఆసమయము తరువాత కష్టములు తీరిన తన గంధర్వపతులు వారికి మేలుచేకూర్చి తనను తీసుకొని పోయెదరనియు సుదేష్ణను వేడికొనెను.

అజ్ఞాత వాసకాలము పూర్తిఅయినది. అందరూ ద్రౌపది నిజనామమును తెలుసుకొనిరి. మహావైభవముగాను, మహోత్సావముతోడను ఉత్తరాఅభిమన్యుల వివాహము జరిగినది.

దుర్యోధనుడు నెమ్మది మాటలు విని రాజ్యము తిరిగి ఇచ్చుటకు నిరాకరించెను. సంధిచేకూర్చుటకై ధర్మరాజు తుదకు కృష్ణుని దూతగా చన ప్రార్థించెను. సాత్యకి, సహదేవుడు తప్పమిగిలిన వారందరూ సంధి చేకూర్చుమనియే కోరిరి. తుదకు భీముడు కూడా సంధికి ప్రయత్నింపుమని కృష్ణుని కోరుట వినిన ద్రౌపది మరి సహింపలేక "జనార్ధనా! దుర్యోధనుడు చేసిన దుష్కర్మలు నీకు తెలియనివి కావు. ఆతడు రాజ్యార్థమును తిరిగి ఇత్తుననువరకు సంధిప్రస్తావన చేయవలదు. ద్యూతసభలో నాకు జరిగిన అవమానము మీరందరూ మరచిపోయారా?"

శ్లో॥ ధిక్ పార్థస్య ధనష్మత్తాం భీమసేనస్య ధిక్ బలమ్।
యత్ర దుర్యోధన: కృష్ణ ముహూర్తమపి జీవతి ॥ ఇత్యాది ఉ 82/31-43

''కృష్ణా! దుర్యోధనుడు ఇంకనూ జీవితుడై యున్నాడే। అర్జునుని విలువిద్యానైపుణ్యము, భీముని భుజబలము వ్యర్థములు." అని దు:ఖముతో ద్రౌపది తన విరబోసిన కేశరాశిని చూపుచూ, పుండరీ కాక్షా! పాపాత్ముడైన దు:శ్శాసనుడు ఈ వెంట్రుకలను సృశించెనన్నది మరచిపోవలదు. భీమార్జునులు అంత శాంతికాములైన నా అన్నదమ్ములు, వృద్ధులైన తండ్రి ప్రతీకారము తీర్చుకొనటకు యుద్ధము చేయుదురు. నా ఐదుగురు కుమారులు, అభిమన్యుడు తప్పక వారికి సహాయకులగుదురు. ఆ నీచుడైన ధు:శ్శాసుని చేయి తెగి నేల పడునంతవరకు నా మానసాగ్ని చల్లారదు.

మండుచున్న ఈ అగ్నిని పదమూడు సంవత్సరములు సహించినాను. నేడు భీమసేనుని సందిచేయమన్న వాక్యములు నా హృదయమును నిదీర్ణము కావించుచున్నవి. అని విచారముతో కన్నీరు నింపగా కృష్ణుడు ఆమె కన్నీరు తుడిచి ఓదార్చుచూ త్వరలోనే

కౌరవులు ఆమె ధు:ఖక్రోధముల ఫలితమును అనుభవింతురనెను.

మహాయుద్ధమునకు సన్నాహములు, జరుగసాగెను. మత్స్యదేశమందలి ఉపప్లావ్యనగరమునే ద్రౌపది, ద్రుపదుని భార్యలైనవారుండిరి.

దుర్యోధనుని ముఖత: దు:శ్శాసనుడు పట్టుకొన్న తరువాత ద్రౌపది చేసిన ప్రతిజ్ఞ తెలియచున్నది. పాండవుల జయము కలుగుటకు, కౌరవులు నాశనము చెందుటకు ఆమె

శ్లో॥ స్థం డివే నిత్యదా సేలే యావత్ వైరస్య య తనమ్ ॥

తన అవమానమునకు ప్రతీకారము జరుగువరకు నిజముగా అగ్ని సమీపమున నేలపై శయనింతునని ఆమెనియమేర్పరచుకుని కఠోరమైన వ్రతానుల్వినము కావించెను.

క్రుద్ధుడైన అశ్వత్థామ మహాయుద్ధపు పదునెనివదినము రాత్రి పాండవుల శిబిరము ప్రవేశించి యెందరినో హత్యకావించెను. ద్రౌపది అన్నదమ్ములైన శిఖండి, ధ్రుష్టద్యుమ్ముడు, అశ్వత్థామ చేతులలో ప్రాణములు వదలిరి. ఆమె ఐదుగురు కుమారులకు కూడా అదే గతి పట్టినది. మరునాటి ఉదయం శోకార్తుడైన యుధిష్టిరుడు నకులుని ఉపప్లావ్యమునకు పంపి ద్రౌపదిని కురుక్షేత్రమునకు రప్పించెను.

శ్లో॥ ఉపప్లావ్యం గతాసాతు శృత్యా సుమహదప్రియమ్।
తదా వినాశం పుత్రాణం సర్వేషాం వ్యధితాభవన్ ॥ ఇత్యాది సే 11/5-6

ఉపప్లావ్యములో నున్న ద్రౌపది కుమారుల శోచనీయమైన మృతి వార్త విని కుమిలిపోయినది. యుధిష్టిరుని వద్దకు వచ్చిన ద్రౌపది గాలివానకు కూలిపోయిన అరెటిచెట్టువలె కూలిపోయినది. భీముడు ఆమెను లేవనెత్తి ఓదార్చుచుండగా ధుశ్సాహమైన శోకమును భరింపలేక ద్రౌపది, యుధిష్టిరుని దెసచూచి, "మహారాజా! భాగ్యవశమున నీవు క్షేమముగానే ఉన్నావు. రాజ్యముకూడా లభించినది. నేడు పుత్రులవిషయము స్మరించు అవసరమేమున్నది.? పాపాత్ముడైన అశ్వత్థామ నింద్రించుచున్న నా సంతానము వధించెనన్నది నా హృదయమును ముక్కలు చేయుచున్నది. నేడు అధముడు నశింపకపోయిన నేను నిరాహారనై ప్రాణములు విడుతును." అని పలికెను.

అశ్వత్థామ ముని ఆశ్రమములో తలదాచుకున్న అశ్వత్థామను యెట్లు వధింపగలమనియు? క్షత్రియులకు ఉచితమైన వీరగతిని పొందిన కుమారులకొరకై విచారించుట ఉచితము కాదనియు ధర్మరాజు పలుకగా, ద్రౌపది యెటులనైనను ఆతనిని వధించి, అతని మస్తకమున ఉన్న మణిని ధర్మరాజు ధరించిన తాను శాంతింతునని పలికి ఉద్రేకవచనములతో, భీముని ఉత్తేజితుని కావించెను. కఠినమైన కార్య మాసన్నమైన ద్రౌపది యెల్లవేళలా భీమునిపైననే ఆధారపడెడిది. ఆమె కోరికతీరినది అశ్వత్థామ మణిని ఇచ్చి ప్రాణములు రక్షించుకొనెను.

కురుక్షేత్రమహాస్మశానమువలన అందరూ యేకత్రితులయ్యేరు. ఛిన్న దేహులు,

గతప్రాణులు అయిన స్వజనులను చూచి స్త్రీలందరూ దీనముగా రోదింపసాగిరి. నేడు యెవ్వరూ ధైర్యము వహించి ఉండలేక పోయిరి. ద్రౌపది భూమిపై పడి దీనముగా రోదింపసాగెను. ఆ సమయమున కుంతిని చూచి ఆమె దు:ఖము తీవ్రతరముయ్యెను. కుంతితో ఆమె-

శ్లో॥ ఆర్యే!ప్రౌత్రాం క్క తె సర్వే సౌభద్ర స హితా: గతా:।
న త్వాం తేహద్యాభి గచ్ఛంతి చిరం దృష్ట్యా తపస్వినీమ్।
కిన్ను రాజ్యేద వై కార్యం విహీ నాయా: సుతైర్మమ॥ స్త్రీ 5/3

"అరె! అభిమన్యాది నీమనుషులందరూ యెచ్చటికి వెళ్లిపోయేరు. దీర్ఘకాలము తరువాత, చూడవచ్చిన ధు:ఖితులైన నిన్ను పలకరించరేమి? కుమారులను పోగొట్టు కొన్న నాకు ఈ రాజ్యముతో పనియేమి?" అని కరుణ పుట్టించేటట్లు యేడుస్తుంది.

శోకముతో యేడ్చుచున్న ద్రౌపదిని లేవనెత్తి కుంతి కౌగలించుకుంటింది. వారిరువురు గాంధారిని సమీపింపగా ద్రౌపదితో " కుమారీ! శోకింపకుము గుండెరాయిచేసుకొన్న నన్ను చూడుము. ఇది విధినియమించిన లీల ఈ విధముగా జరుగుతుందని దీర్ఘదర్శియైన విదురుడు ముందే చెప్పెడు. యుద్ధక్షేత్రమున ప్రాణములు కోల్పోయిన క్షత్రియుల కొరకై విచారింపరాదు. నేడు మన ఇద్దరి దశ ఒక్కటే. మనలను యెవ్వరు ఓదార్చెదరు? మన తప్పులవలెననె శ్రేష్టమైన వంశము నశించినది" అని ఓదార్చినది.

గాంధారి మాటలతో ద్రౌపది కొంత ఊరటచెందెను. మరణించిన వీరుల దహన, శ్రాద్ధ, శాంతులు నెరవేర్చబడినవి. విషన్నహృదయుడైన ధర్మరాజు రాజ్య సింహాసనము వదిలి అడవులకు చన నిశ్చయించెను. ఆతడు తమ్ముల మాటలను లెక్కింపలేదు. అంత అభిమానధనురాలైన ద్రౌపది ఆతనితో, "మహారాజా! నీ తమ్ములు చాతక పక్షులవలె నీ దెస నిరీక్షింపుచున్నారు. వారి దీనాలాపములు వినుచున్ననూ కఠినాత్మడవు వలె వారిని ఊరడించుట లేదు. వారికి ఉత్సాహము చేకూర్చుము. చిరదు:ఖితులైన వారితో నీవు ధుర్యోధనుని వధించి రాజ్యసుఖములను పొందుజేతునంటివి. ఇవేనా నీవు ఇచ్చిన వాగ్దానము ఫలితము? రాజా! నీ కోరికనపుడూ కలకేకాని వీరపురుషులకు తగినదికాదు. చెడ్డవారిని శిక్షించుట, మంచి వారిని ఆదరించుట కూడ క్షత్రియధర్మము. ధర్మవిదులైన క్షత్రియులైన పుత్రుల మృతికి శోకింపరు. మహారాజా! మోహావిష్టుడవై నీవు తమ్ములకు ధు:ఖము చేకూర్చుచున్నావు. దేవతలతో సమానులైన ఐదుగురు భర్తలను పొంది కూడా తానెన్నడూ సుఖపడలేక పోయితిని. నీ వంటి దుర్బల చిత్తుని అనసరించి నీ తమ్ములు కూడా ఉన్మత్తప్రాయులైరి. లేనిచో నిన్ను బంధించి

నాస్తికుల మధ్యనుంచి వారే రాజ్యము చేసేడివారు. పుత్రులను కోల్పోయిన నేను జీవింపదలచుచున్నాను.! నీకేమతిభ్రమయేల కలిగినది? నీవు మాంధాత, అంబరీషాది రాజర్షుల వలె ధర్మమార్గమవలంభించి ఈ పృధిని శాసింపుము మహారాజా! దానములు యజ్ఞయాగాదులు కావించి శాంతిని పొందుము" అని ధైర్యము చేకూర్చెను.

ఈ ప్రసంగము ద్రౌపది యొక్క మేము,ప్రజ్ఞలకు ఉదాహారణము తుదకు ఇతరుల ధైర్యవచనములు కూడా విన్న తరువాత ధర్మరాజు ప్రకృతిస్థుడయ్యెను. అనంతరము ఆతడు రాజ్యాభిషిక్తుడయ్యెను.

శ్లో॥ ఉపవేస్యే మహాత్మానం కృష్ణాంచ ద్రుపదాత్మజామ్।
జుహాన పానకం ధీమాన్ విమంత్రపురస్కృతమ్॥ శా॥ 4

సర్వతో భద్రాసనమున వ్యాఘ్రచర్మముపై యుధిష్టిరుడు, ద్రౌపది కూర్చొని యుండగా పురోహితుడైన ధౌమ్యుడు అగ్నిలో నియమానుసారము అహుతి కావించి అభిషేకము సంపన్నము కావించెను. ద్రౌపది ప్రధానమహిషి సన్మానమును పొందినది.

ధర్మరాజు అశ్వమేధయాగము చేసిన సమయమున కూడా ద్రౌపదియే దీక్షను పుచ్చుకొని సహధర్మిణి చేయవలసిన కృత్యములను చేసేను.

గాంధారీ, కుంతి యొక్క సేవలు చేయుచూ రాజ మహిషి ద్రౌపది సుఖముగా కాలము గడుపుచుండెను. రాజ్యములభించి పదిహేనుసంవత్సరములు గడచినవి. ధృతరాష్ట్రుడు, గాంధారి,విదురుడు సంజయుడు వానప్రస్థమునకు బయలుదేరిరి. యెట్టి విషయమును తెలియజేయక కుంతి కూడా ప్రయాణమైనది. కుమారుల వాక్యములను ఆమె తన సంకల్పము మార్చుకొనలేదు. కుంతి యెన్నో స్వాంతన వాక్యములు పలికి ధర్మరాజును ఓదార్చుచూ-

శ్లో॥ శ్రాసద్యాశ్చ ప్రియే నిత్యాంఅ స్థాతవ్య మరికర్షణ। అశ్ర 16/15

"అరికర్షణా! నీవు యెల్లవేళలా ద్రౌపదికి ఆనందము చేకూర్చు కార్యములను చేయచుండుము" అని పలికెను.

ద్రౌపది కూడా కన్నీటితో అత్తగారి వెంట కొంతదూరము వెళ్లి అనంతరము భర్తలతో వెనుకకు మరలెను. ద్రౌపదియెడల కుంతి యెంతో అభిమానము కకిగియుండెడిది. పౌరుషమంతురాలైన కుంతి తన వలనే పౌరుషము కల కోడలనిన ఆదరమైన దృష్టితో చూచెడిది.

కుంతి మొదలైనవారు అడవులకు చనిన కొంతకాలము తరువాత యుధిష్టిరాదులు వారిని చూచుటకు బయలు దేరగా,ద్రౌపదికూడా ఆతనితో చనుటకు తనకోరిక తెలుపగా ఆతడు అంగీకరించెను. ద్రౌపది, అంత:పుర స్త్రీలతో పాండవులననుసరించెను.

వ్యాసమహర్షి యోగబలమున పరలోకమున ఉన్న ఆత్మీయులను చూపగా ద్రౌపది వారిని చూచి కృతార్థురాలయ్యెను. సుమారు నెలదినములు అచ్చుట గడిపి పాండవులు ధృతరాష్ట్రుడు, గాంధారి, కుంతి మొదలైన వారి వద్ద శలవు తీసుకొని వెనుకకు బయలు దేరిరి. రెండుసంవత్సరములు  గడచిన పిమ్మట నారద మహర్షి వలన పాండవులు, ధృతరాష్ట్రుడు, కుంతి, గాంధారి యొక్క దేహత్యాగ విషయమును  తెలిసి కొనిరి.

యుధిష్టిరుడు సింహాసనమునధిరోహించి 35 సంవత్సరాములు గడచినని అంత:కలహముతో యదునగరము ధ్వంసము చెందెను. బలరాముడు, కృష్ణుడు అవతారము చాలించిరి విషన్నహృదయుడైన యుధిష్టిరుడు మహాప్రస్థానము చేయు తమ్ములతో తన కోరిక తెలుపగా వారుకూడా ఆనందముగా అంగీకరించిరి. ద్రౌపది కూడా వారిననుసరించెను. తగిన  యేర్పాట్లు కావించిన తరువాత, వల్కావాజసములు ధరించి–

శ్లో॥ భ్రాతర: పంచ కృష్ణాచ షష్టీ స్యా చైవ సప్త మ:।
ఆత్మనా సప్తమో రాజా నిర్ణమ్ గజసాహ్యయాత్॥ మహా 1/24

నలుగురు తమ్ములు, ద్రౌపదితో యుధిష్టిరుడు హస్తినాగరరమునుండి బయలు దేరెను. ఒక కుక్క కూడా వారిని అనుసరించెను.

యోగమవలంబించిన భర్తలను యోగినియైన ద్రౌపది అనుసరింపగా, ఆ కుక్కటము ఆమె ననుసరించెను. కాలినడకన వారు తీర్థస్థానములను చేరిరి. క్రమముగావారు  మరుభూమిని దాటి మేరు పర్వతమును చేరిరి. అందరూ  త్వరితగతిని పయనించుచుండిరి. నడచుచూ–

శ్లో॥ యజ్ఞసేన భ్రష్టయోగా నిపపాత మహీతలే 2/3

యోగమునుండి దృష్టి తప్పిపోగా ద్రౌపది నేల వాలెను.

యెన్నడూ అధర్మాచరణము కావింపని పాంచాలి కూలుటకు కారణం యేమని భీముడు యుధిష్టిరుని ప్రశ్నింపగా అతడు–

శ్లో॥ పక్షపాతో మహాసస్యా విశేషాది ధనంజయే ।
తస్తైతత్ ఫలమ ద్యై షా భుక్తో పురుషసత్తమ ॥ మహాప్ర 2/6

“ద్రౌపది అర్జునుని యెడల యెక్కువ అభిమానము చూపెడిది. ఓ పురుషశ్రేష్టా! నేడు ఆ పక్షపాతమునకు  ఫలితము ననుభవించిచున్నది.” అని పలికెను.

నేలకూలిన ద్రౌపది యెడ దృష్టి నిలుపక పాండవులు ముందుకు పయనించిరి. ఆ పతనమే  ద్రౌపది మహాప్రస్థానము.

ఆమె జీవితము పర్యవేక్షించిన యోగాగ్నినుండి జన్నించిన కృష్ణ క్షాత్రతేజమునకు ప్రతిమూర్తిగా యుండెడిదని, ఆమె ప్రజ్ఞ  బుద్ధి దైహికశక్తి  అసామాన్యములని తెలియుచున్నది. ఆమె పెద్దల యెడ భక్తిశ్రద్ధలు కలిగి ప్రవర్తించెడిది. యెంతో సహనముకల

ఈ నారీరత్నము యెన్నడూ తన కర్తవ్యము ఉపేక్ష చూపలేదు. దైవ క్రియమున ఆమె ఐదుగురు భర్తలను వివాహమాడినను పతివ్రతలలో యెన్న తగినది.

అర్జునుని యెడ ఆమె పక్షపాతము తప్పుగా యెన్నజాలము యేలనన ఆమె అర్జునుని వీర్యశుల్క స్వయంవర సభలో పరీక్షలో జయము పొందిన అర్జునుని మెడలోనే ఆమె స్వయంవరమాలను వైచి వరించినది. యుధిష్ఠిరాదుల యెడ ఆమెకు అట్టి అభిమానము ఉండక పోవుట సహజము. ఆమె వారి యెడ చూపిన కర్తవ్యపాలనమే మనకు ఆశ్చర్యము కలిగించును.

పుణ్యశీలయైన ఈనారీ రత్నమును స్మరించిన పాపము నశించునని హిందువుల నమ్మకము.

## 47. సుభద్ర:

వసుదేవుని కుమార్తె సుభద్ర. కృష్ణుని పినతల్లి కూతురు సుభద్ర తల్లి రోహిణి. బలరాముడు ఆమె పెద్ద అన్నగారు.

సుభద్ర అతి సౌందర్యవతి. యుధిష్ఠిరుడు ద్రౌపదితో కలసియున్న సమయమున అచ్చటకు రాకతప్పని అర్జునుడు పన్నెండుసంవత్సరములు బ్రహ్మచర్యమవలంబించి అరణ్యవాసము చేయబయలుదేరెను. కాని ఆతడు ఆ నియమమును తగిన విధముగా పరిపాలించలేదు. ఆతడు యెన్నో స్థలముల గ్రమ్మరిన తరువాత ప్రభాసతీర్థమును చేరగా ఆతనిని చూచుటకై కృష్ణడచ్చుటకు వచ్చెను. అచ్చట నుండి వారిరువురు రైవతక పర్వతమును చేరిరి. కొలది దినములలోనే అచ్చట వృష్టి అంధక వంశజుల ఉత్సవము జరిగెను.

చెలి కత్తెలతో ఆ ఉత్సవములో పాల్గోన్న సుభద్రను చూచి, ఆమె సౌందర్యమునకు అర్జునుడు ముగ్ధుడయ్యెను. కృష్ణుడు అర్జునుని అభిప్రాయము గ్రహించెను. కృష్ణుని పరిహాసములతో అర్జునుడు కూడా తన ఇంగిత మాతనికి తెలిపెను. కర్తవ్యమును అడుగగా కృష్ణుడాతనితో స్వయంవరము జరిగిన యేమగునో తెలియదుకావున, వీరులకు తగినవిధముగా రాక్షసవివాహము చేసుకొనుటయే మేలని తెలిపెను. అర్జునుడు ఒకవార్తావాహుకుని ఇంద్రపస్థమునకు పంపి యుధిష్ఠిరుని అనుమతి కూడా తీసుకొనెను

కృష్ణుని రథముపై వేటనెపమున చరించుచున్న అర్జునుడు రైవతకమున పూజ కావించి ద్వారకకు మరలుచున్న సుభద్రను బలపూర్వకముగా రథముపై నెక్కించుకొని ఇంద్రప్రస్థము బయలుదేరెను. ఈ వార్త ద్వారాకానగరము చేరగానే రణభేరి మ్రోగెను. యేమియూ తెలియని వానివలె కృష్ణుడు మౌనము వహించెను. ఇది తమకు అవమానమని బలరాముడు, భోజ, కృష్ణి, అందక వంశములు భావించి అర్జునునిపై ఆక్రమణ చేయుటయే

ఉచితమని తలంచిరి.

కృష్ణుడు ఉచితమైన పలుకులతో బలరాముని శాంతపరచెను. అందరూ సుభద్రార్జునులను ఆదరముగా ద్వారకకు తీసుకొని వచ్చి వివాహము వైభవముగా జరిపిరి. సంవత్సర కాలము అర్జునుడు సుభద్రతో ద్వారకానగరమున గడిపి ఇంద్రప్రస్థమునకు బయలుదేరెను.

శ్లో॥ సుభద్రాం త్వరమాలుశ్చ రిక్త కౌసేయ వాసినీమ్।
పార్థాం ప్రస్థాపయామాస కృత్యా గోపాలికావపుః॥ ఆది 221/19

యెఱ్ఱటి చీరకట్టించి గోపబాలిక వేషమున సుభద్రను అర్జునుడు అంతఃపురమునకు ముందుగా పంపెను.

ద్రౌపదికి భయపడియే అర్జునుడు సుభద్రను బహుమూల్య వస్త్ర ఆభరణాదులు ధరింపనీయలేదు. సుభద్రముందుగా కుంతికి నమస్కరించి, ఆమె ఆశీస్సులు పొంది అనంతరము -

శ్లో॥ వ వందే ద్రౌపదీం భద్రా ప్రోష్యామితి చాబ్రవీత్॥ ఆది 221/ 23

ద్రౌపదికి నమస్కరించి, "నేను నీ పరిచారికను " అని వినయముగా పలికెను. ద్రౌపది, సుభద్రను కౌగలించుకొని " నీ పతి శత్రుహీనుడౌగాక" అని పలికెను. ద్రౌపదితో మొదటి మాట కలియునపుడే సుభద్ర తెలివితేటలు, అర్థమవుతాయి.

బలరాముడు, కృష్ణుడు, మొదలైన వారు ఇంద్రప్రస్థమునకు వచ్చియెన్నో కానుకలను ఇచ్చి అర్జునుని గౌరవించిరి.

కొంతకాలమునకు సుభద్రకు చక్కటి కుమారుడు జన్మించెను. ఆతడే మహావీరుడైన అభిమన్యుడు.

పాండవులు వనవాసము చేయు సమయమున సుభద్ర పుట్టింటిలోనే ఉన్నది. అభిమన్యుని వివాహ ఉత్సవమునకు ఆమెకూడా ఉపప్లావ్యమునకు వచ్చినది.

మహాయుద్ధసమయమున సుభద్ర, ఉత్తర, కురుక్షేత్ర శిబిరముననే వున్నట్లు తెలియుచున్నది. అభిమన్యుని మరణానంతరము అర్జునుడు కృష్ణునితో-

శ్లో॥ ఆశ్వాసయ సుభద్రాం త్వం భగినీం స్నూషయా సహ । ద్రో 75/9

"నీవు మేనగోడలు, చెల్లెలు అయిన ఉత్తరను, సుభద్రను ఓదార్చుము." అనికోరెను.

కృష్ణుడు అర్జునుని గృహము (శిబిరము) ప్రవేశించి సమయోచిత వాక్యములతో చెల్లెలను ఓదార్చెను. ద్రౌపది ఉత్తరకూడా అచ్చటనే ఉన్నారు.

సుభద్ర మనుమడు పరీక్షిత్తుడు అశ్వత్థామ అస్త్రప్రభావమున ప్రాణములు లేని స్థితిలో జన్మింపగా కుంతి, సుభద్ర, ద్రౌపది మొదలైన అంత:పుర స్త్రీలు రోదించుచూ కృష్ణుని శరణు వేడిరి. దీనివలన సుభద్ర కూడా అన్న సర్వశక్తి సంపన్నుడైన దేవ దేవునిగా గుర్తించినట్లు తెలియుచున్నది. వయస్సు మళ్లినా సుభద్ర చక్కటి దేహముకలిగియుండెడిది. బంగారు వన్నె శరీరముతో చంద్రుని వెక్కిరించే కాంతితో ప్రకాశించెడిది.

ఆశ్రమములో యున్న అత్తగారిని చూచుటకు సుభద్ర కూడా ద్రౌపదితో చని అచ్చట వ్యాసమహర్షి ప్రసాదమున పరలోకమున ఉన్నకుమారుని చూచెను.

హస్తినానగర సింహాసనము లభించిన ముప్పది యైదు సంవత్సరముల తరువాత పాండవులు, ద్రౌపది మహాప్రస్థానమునకు బయలుదేరిరి. పరీక్షితుని హస్తినకు యదువంశీయుడైన వజ్రుని ఇంద్రపస్థమునకు రాజులుగా చేసి యుధిష్ఠిరుడు సుభద్రతో, " నీవు వీరిని మంచి చెడ్డలు చూచుచుండుమని నీ మనస్సు యెల్లవేళలో ధర్మమార్గముననే యుండుగాక" అని పలికెను.

తదుపరి సుభద్ర విషయము ఇక వర్ణింపబడలేదు.

## 48. ఇతర పాండవ, కౌరవుల భార్యలు

దేవిక:

ఈమె యుధిష్ఠిరుని భార్య సైబ్యుని కుమార్తెయైన ఈ రాజపుత్రిక స్వయంవర సభలో ధర్మజుని వరించెను. వీరికి జన్మించిన కుమారడు యౌధేయుడు, కురక్షేత్రములో అశ్వత్థామచే చంపబడ్డాడు.

హిడింబ : భీముని రూప లావణ్యములకు మోహించి, రాక్షసవంశసంజాయతయైన హిడింబ, వనమధ్యమున భీముని వివాహము చేసుకొనుమని కోరెను. ఈమే హిండింబాసురుని చెల్లెలు. తల్లి, అన్నల అనుమతి తీసుకొని భీముడు ఆమె కోరిక తీర్చెను. వారికి కలిగిన కుమారుడు ఘటోత్కచుడు మహాయుద్ధమున ఘటోత్కచుడు కర్ణునిచే చంపబడెను. ముందుగా యేర్పరచుకున్న నియమానుసారము హిడింబా భీముల మధ్య మరియెట్టి సంపర్కము తరువాత కాన్పింపదు.

బాలంధర:

ఈమె కాశీరాజు కుమార్తె భీముని భార్య వీరత్వము ప్రదర్శించి భీముడీమెను పొందినట్లు అగుపించుచున్నది. యేలనన "బాలంధర" భీముని వీరశుల్క అని వర్ణించబడినది. బాలంధర కుమారుడు "సర్వగుడు." ఆతడు కురుక్షేత్రమున పంచత్వము పొందెను.

కాళి:

ఈమె మద్రరాజైన శల్యుని చెల్లెలు. భీముని భార్య.ఆమె అమిత సౌందర్యవతి. ఆశ్రమమున నివసించు కుంతిని చూడ అంతపుర స్త్రీలు చను సమయమున ఆమె రూపలావణ్యములు వర్ణించబడినది.

శ్లో॥ ప్రబుధ్య నీలో త్పతదామవర్ణా॥ ఆశ్ర 25/12

ఆమె శరీరపు ఛాయ వికసించిన నీలోత్పలమాలవలెయుండెడిది.

ఈమె కుమారుడు సర్వగతడు కూడా కరుక్షేత్రయుద్ధమున ప్రాణములు కోల్పోయెను.

ఉలూపి:

ఐరావత కులజుడైన కౌరవ్యుని కుమార్తె ఉలూపి. తమకులపువానితోనే కౌరవ్యుడు ఈమె వివాహము కావించెను. కాని ఆతనిని సుపర్ణుడు అపహరింపగా, అనసత్యురాలైన ఉలూపి పితృగృహమున నివసింపుచుండెడిది.

ధర్మజుడున్న సమయమున ద్రౌపది శయన మందిరము ప్రవేశించెను. అర్జునుడు నియమానుసారము పన్నెండుసంవత్సరములు బ్రహ్మచర్యమవలంబించి అరణ్యవాసము చేయబయలు దేరెను. యెన్నో తీర్థస్థానములను దర్శించిన పిమ్మట ఆతడు గంగాద్వారమును చేరెను. ఒకనాడు అర్జునుడు గంగలోస్నానము చేసి తర్పణము గావించి బయటకువచ్చుచుండగా ఆతనిని చూచి కామించిన ఉలూపి నాగలోకమునకు తీసుకొని పోయెను. కౌరవ్యుని గృహమున అగ్నిశాలను చూచి అర్జునుడు ఆహుతి కావించెను. అనంతరము ఆతడు చిరునవ్వుతో తనను నాగలోకమునకు తీసుకొని వచ్చుటకు కారణమేమని ఆమెను ప్రశ్నింపగా, ఉలూపి తనను పరిచయము చేసుకొని " మహానుభావా! స్నానము చేయుచున్న సమయమున నిన్ను చూసిన నేను మోహితురాలనైతిని. నిన్నుపతిగా పొందుగోరుచున్నాను. " అని తన కోరిక తెలెపెను.

అర్జునుడు తన ప్రతిజ్ఞ, బ్రహ్మచర్యము తెలియచేయుచూ " నాగకన్యా! నీ కోరిక తీర్పి నేనుసిద్ధుడనే కాని నేను మాట తప్పకుండా ఉండుట యెట్లో నీవె తెల్పుము" అనిపలికిన ఉలూపి " పాండవోత్తమా! నీ వ్రతము నాకు తెలుసు ఇది ద్రౌపది యెడలనే వర్తించును. నా కోరిక తీర్చిన నీ నియమమునకు భంగము వాటిల్లదు. నేను నీ శరణుజొచ్చితిని. శరణుగోరిన స్త్రీలను రక్షించుటయే ధర్మము." అని ఆతని సందేహము తీర్చెను.

అర్జునుడు ఆమె కోర్కెకు అంగీకరించి ఆ రాత్రి ఆమెతో గడిపి మరునాడామెతో గంగాద్వారమును చేరెను. విడిపోవుసమయమున ఉలూపి ప్రియునకు, జలచరములు హానిచేయక వశులై ఉండునని వరమిచ్చెను. అనంతరము ఆమె పితృగృహమునకు మరలెను. యధాకాలమున ఆమెకు శుభలక్షణలు కల సర్వాంగసుందరుడైన కుమారడు జన్మించెను. ఆ క్షేత్రజ కుమారుని పేరు "ఇరావానుడు." ఇరావానుడు ఉలూపి తొలిభర్త క్షేత్రజ

కుమారుడైనను అర్జునునితో సపంర్కము తెంపుకొన లేదు. మరి సంతాన వతి కాక పోయినను ఆమె చిరకాలము అర్జునునే పతిగా భావించెడిది. అర్జునుడు కూడా–

శ్లో॥ భార్యర్థా తాంచ జగ్రాహ పార్థం కామవశానుగామ్। భీ 90/9

కామించి తనను చేరిన ఉలూపిని భార్యగా గ్రహించెను. ఆనాటి సమాజములో ఈ విషయసామ్యమెచ్చటా కనిపించదు. ఇరావానుని పితృగృహమున ఇరావానునికి స్థానమియ్యలేదు. రూపవంతుడు, శక్తిసంపన్నుడు అయిన ఇరావానుడు, అర్జునుడు ఇంద్రలోకమున ఉన్న సమయమున కలసుకొని–

శ్లో॥ పుత్రశ్చాహం తన ప్రభో । భీ 90/30

"ప్రభో! నేను నీ కుమారుడను " అని పరిచయము తెలిపెను. అర్జునుడు, "కుమారా! కౌరవులతో మేము యుద్ధము చేయవలసివచ్చిన మాకు సహాయపడుటకు రమ్ము" అని ఆదరపూర్వకముగా కౌగలించుకొని ఆదరించెను.

మహా యుద్ధపు యెనిమిదవ దినమున ఆర్యశృంగి యను రాక్షసుని బాణమున ఇరావానుని తల తెగిపడెను.

యుధిష్టిరుని అశ్వమేధ యజ్ఞపు అశ్వము వెంట రక్షకునిగా అర్జునుడు బయలుదేరెను. వివిధదేశములు చరించుచూ ఆతడు మణిపురరాజ్యము చేరేను. ఆతని కుమారుడైన బభ్రువాహనుడు భక్తి పూర్వకముగా తండ్రికి యెదురురాగా యుద్ధార్థినై వచ్చిన పురుషునివలె వచ్చితివని, కోపగించి పలుకగా–

శ్లో॥ తమేవ ముక్తం భ ర్త్రా తు విదిత్వా పన్నగాత్మజా। అదృుష్య మాణా భక్తోర్వీములూసీ సముపాగమమ్ ॥ ఇత్యాది అశ్వ 79/8–12

భర్తయైన అర్జునుడు బభ్రువాహనునితో తిరస్కార వాక్యములు పలుకుట విని, ఉలూపి ఓర్చుకొనలేక పాతాళలోకమునుండి అచ్చటకు వచ్చి, భభ్రువాహనునితో తల్లిగా తన పరిచయము తెల్పి, "వత్సా! యుద్ధము కోరివచ్చిన నీ తండ్రికి యుద్ధము చేసి ఆనందము చేకూర్చుము. అదే నీ కర్తవ్యపాలనము"అని ఉత్సాహ పరచెను.

పినతల్లి ఆదేశానుసారము బభ్రువాహనుడు యుద్ధమునకు సిద్ధపడెను. పితాపుత్రుల ద్వందయుద్ధములో బభ్రువాహనుని బాణమునకు అర్జునుడు మూర్ఛిల్లి నేల కూలెను. తండ్రిమరణించెనని భావించి బభ్రువాహనుడు పితృహంతగా తననుతాను నిందించుకొనుచూ సంజ్ఞాహీడయ్యెను. ఈ విషయము తెలుసుకున్న చిత్రాంగద అచ్చటకు వచ్చి, కుమారుని ప్రేరేపించినందులకు ఉలూపిని నిందించెను. తెలివి వచ్చిన బభ్రువాహనుడు కూడా మాతను ఈ దశకు నీవే కారణమని విలపింప సాగెను. అంత ఉలూపి నాగలోకములో ఉన్న సంజీవమణిని స్మరించగానే అది ఆమె వద్దకు వచ్చెను. ఉలూపి బభ్రువాహనుని ఓదార్చుచూ, మణిని అర్జునుని వక్షస్థలము పై ఉంచుమనగా

ఆతడట్లు కావించగానే అర్జునుడు నిద్రలేచిన వానివలె లేచి అందరకూ ఆనందముచేకూర్చెను. అనంతరము ఉలూపి వారితో, శిఖండిని ముందుంచుకొని అర్జునుడు భీష్మునివంధించుటకు వసువులు కోపించి, గంగాదేవి ఆజ్ఞగైకొని, అర్జునుడు నరకవాసుడగునట్లు శపింపగా, తాను తండ్రితో ఈ సంగతి తెలిపితి ననియూ, కౌరవ్యుడు, పదే పదే వసువులను ప్రార్థింపగా వారు బభ్రువాహనుచే బాణహతుడై అర్జునుడు కూలిన శాపవిమోచన కలుగునని తెలిపిరనియు, అందువలననే తాను బభ్రువాహనుని ఉత్తేజితుని కావించితిననియు తెలిపెను.

అశ్వమేధయజ్ఞమునకు ఉలూపిని, చిత్రాంగదన బభ్రువాహనుని ఆహ్వానించి అర్జునుడు ముందుకు బయలు దేరెను. యధాసమయమునకు బభ్రువాహనుడు, ఉలూపి, చిత్రాంగదలతో హస్తినానగరమునకు బభ్రువాహనుడు, ఉలూపి, చిత్రాంగదలతో హస్తినానగరమునకు వచ్చెను. కుంతి, ద్రౌపది, సుభద్రలు వారిని యెంతో ఆదరముతో ఆహ్వానించిరి.

యజ్ఞము పూర్తియైన పిమ్మట బభ్రువాహనుడు మణిపురమునకు మరలెను. కాని ఉలూపీ, చిత్రాగందలు, హస్తినానగరముననే నివసింపసాగిరి. ద్రౌపదీ, సుభద్రలతో వారుకూడా గాంధారికి సేవలు చేయుచుండిరి.

తాపసియైన కుంతిని చూచుటకు వారుకూడా ఆశ్రమమునకు చనిరి అచ్చట ఉలూపి వ్యాసుని దయతో మృతుడైన కుమారునిచూచెను. వయసులో కూడా ఉలూపి చక్కటి రూపము కలిగియుండెడిది.

అనంతరము వారు పాండవులు, ద్రౌపది మహాప్రస్థానమునకు బయలు దేరువరకూ హస్తినానగరముననే నివసించిరి. పాండవులు హస్తినానగరమును వదలిన తరువాత–

శ్లో॥ వివేశ గంగాం కౌరవ్య ఉలూపీ భుజంగాత్మజా॥ మ 1/27

"ఓ కౌరవ్య (జనమేజయా) భుజంగాత్మజ ఉలూపి గంగాగర్భమును ప్రవేశించెను.

చిత్రాంగద : ఉలూపి కోరిక తీర్చిన అర్జునుడు నానా దేశములు పర్యటించుచూ మణిపురము చేరేను. ఆ దేశమునకు రాజైన చిత్రవాహనుని కలుసుకొనుటకు వెడలగా అచ్చట రాజాత్మజ చిత్రంగదను చూచి ముగ్ధుడయ్యెను. అర్జునుడు నృపతితో తనను యెరుకపరచుకొని ఆతని కుమార్తెను వివాహమాడుదునని తన కోరిక తెలుపగా, చిత్రవాహనుడు, చిత్రంగద తన యేకైక సంతానమనియూ, ఆమెకు జన్మించిన కుమారుడే తనకు పారలౌకిక కృత్యములు కావించుటయే కాక సింహాసమునకు అధికారియగునని తెలిపెను. అర్జునుడు అందులకు సమ్మతింపగా చిత్రవాహనుడు ఆనందముగా కన్యాదానము కావించెను.

అర్జునుడు భార్యతో ఆనందముగా అచ్చటనే మూడు సంవత్సరములు గడిపెను. ఆమెకు చక్కని కుమారుడు కలిగెను. ఆతడే బభ్రువాహనుడు. చిత్రాంగద, కుమారునితో పితృగృహమననే నివసింప సాగినది.

అర్జునుడు వివిధ తీర్థములు దర్శించి మూడు సంవత్సరముల తరువాత మరల, భార్యబిడ్డలను చూడ మణిపురమునకు వచ్చెను. యుధిష్టిరుడు రాజసూయయాగము చేయుసమయమున మరల కలసుకొందుమని అతడు భార్యబిడ్డల వద్ద శలవుతీసుకొని బయలుదేరెను.

చిత్రాంగద అతిమనోహరమైన ఆకృతి గలజవ్వని. ఆమెను చూడగానే అర్జునుడు ముగ్ధుడయ్యెను.

శ్లో॥ చిత్రాంగదా చైవ నరేంద్ర కన్యా॥
యైషా సవర్ణా ద్రను ధూక పుష్పై: ।    ఆశ్ర 25/11

రాజ కన్య చిత్రాంగద ఆద్రమధూక పుష్పము వంటి శరీరవర్ణము కలిగియుండెడిది. తదుపరి ఆమెచరిత్ర విశేషములు ఉలూపి చరిత్రలో వర్ణించబడినవి. పాండవులు మహాప్రస్థానమునకు చనిన పిమ్మట

శ్లో॥ చిత్రాంగదా య యో చాపి మణిపురపురం ప్రతి॥    మహాప్ర 1/28
చిత్రాంగద మణిపురమునకు బయలుదేరెను.

## కరేణుమతి:

ఈమె చేదిరాజు శిశుపాలుని కన్య. దృష్టకేతుని చెల్లెలు. ఈమెను నకులుడు వివాహమాడెను. ఆమె కుమారుడు నిరమిత్రుడు కురక్షేత్రయుద్ధమున వీరస్వర్గము పొందెను.

కరులాయత నేత్ర, ఇందీవసస్యామతను యైన కరేణుమతి అపురూప సౌందర్యవతి. పాండవులు మహా ప్రస్థానమునకు చనిన పిమ్మట ఆమె పరీక్షిత్తుని రాజ్యములో సుభద్రతో నివసించెను.

**విజయ:** మద్రరాజు శల్యుని కుమార్తె విజయ స్వయంవరసభలో సహదేవుని వరించెను. ఆమె కుమారుడు 'సుహోత్రుడు' కూడా మహాయుద్ధమున వికతుడయ్యెను.

**జరాసంధసుత:** జరాసంధుని కుమార్తె ఒకతె సహదేవుని వరించెను ఈమె నామము మాత్రము తెలుపలేదు. ఆమె సంపంగెపూల వలె గౌరవర్ణము కలిగియుండెడిది. పాండవుల మహాప్రస్థానంతరము ఈమెకూడా సుభద్రతోనే ఉండెడిది.

పైన పేర్కోనిన పాండవుల భార్యలజీవిత విశేషములు అధికముగా వర్ణింపబడలేదు. ద్రౌపది ఒక్కతేయే పాండవుల సహధర్మిణి మిగిలినవారు భార్యలు మాత్రమే.

దుర్యోధనాది నూర్గురు అన్న దమ్ములు వివాహితులు సంతానవంతులు.

కళింగరాజు చిత్రాంగదుని కుమార్తె స్వయంవరసభలో ధాత్రి రాజులను పరిచయము తెలుపుచుండగా ముందుకు చనుచూ దుర్యోధనుని కూడా దాటగా, అభిమానధనుడైన రారాజు ఆమెను బలపూర్వకముగా రథముపైనిడి తనను యెదిరించు రాజులను ఓడించి హస్తినానగరమునకు తిరిగివచ్చెను. ఈ రాజ కన్యయే దుర్యోధనుని పత్ని దుర్యోధనుని యొక్కయూ, గాంధారియొక్కయూ, విలాపములతో ఆమె సౌందర్యవతియని తెలియుచున్నది. మహాభారతమున ఆమెపేరు ఉల్లేఖించబడలేదు. (వెణీసంహారములో ఆమె పేరు భానుమతి యని వర్ణించబడినది.) ఆమె కుమారుడు లక్ష్మణుడు, కుమార్తె లక్ష్మణ.

**49. ఉత్తర :**

మత్స్యరాజు విరాటుని కుమార్తె ఉత్తర. అజ్ఞాతవాసకలమున అర్జునుడు బృహన్నలగా విరాటుని సభలోనికి వచ్చి, తాను నృత్య,గీతములందు కుశలురాలనని తెలుపగా, రాజు ఆతని క్లీబత్వమును పరీక్షించి రాజకుమార్తెయైన ఉత్తర, ఆమె చెలికత్తెలకు నాట్యము నేర్పనియమించెను.

శ్లో॥ స శిక్షయామాస చ గీత వాదితం। సంతాం విరాటస్య ధనుంజయ: ప్రభ: ॥ ఇత్యాది
వి 11/12,13

నేర్పరియైన ధనుంజయుడు విరాటుని పుత్రికకు, ఆమె చెలికత్తెలకు గీతవాద్యాదులు నేర్పసాగెను.

కలువరేకులవంటి కన్నులతోను, మెరుపుతీగ వంటి గాత్రవర్ణముతోను ఉత్తర అతిమనోహరమైన రూపము కలది.

కౌరవుల ఉత్తగోగ్రహణము చేసినపుడు ఉత్తరునితో బృహన్నలకు రథసారధ్యము చేయుబయలు దేరుసమయమున, ఉత్తర, ఆమె చెలికత్తెలు, బృహన్నలా? భీష్మ, ద్రోణాది వీరులను జయించిన పిమ్మట వారి మనోజ్ఞ వస్త్రములను మా బొమ్మలు పొత్తిళ్ళకు తీసుకొని రమ్ము” అని కోరిరి.

ఉత్తర యెవ్వనమున అడుగిడినను ఆమె బాల్యచాపల్యము ఇంకనూ పోలేదు. బృహన్నల ఆమె మాటలను జ్ఞాపకముంచుకొని కౌరవుల ఉత్తరీయములను తెచ్చి ఆమెకిచ్చెను.

అజ్ఞాతవాసము పూర్తిఅయినది. పాండవులు తమ నిజరూపములను ప్రకటించిరి. కుమారునివలన అర్జునుని వీరత్వమును తెలుసుకున్న విరాటుడాతనితో తన కుమార్తె వుత్తరను వివాహము చేసుకొనుమనగా, అర్జునుడు అది అనుచితమని, ఆమెను

తనకోడలిగా చేసుకొందుననగా విరాటడు సానందముగా అంగీకరించెను. ఉత్తరా అభిమన్యుల వివాహము మహా వైభవముగా జరిగెను.

మరి ఆరునెలలలోనే కురుక్షేత్రమహాయుద్ధమున అభిమన్యుడు వీరస్వర్గమలంకరించెను. ఆ సమయమున ఉత్తర గర్భవతి. అశ్వత్థామ బ్రహ్మశిరోస్త్రము ఆమె గర్భమందున్న కుమారిపై దాడిచేసెను. ఉత్తర దుర్భాగ్యమునకు అంతము కనిపించుట లేదు. కురుక్షేత్ర మహాస్మశానమున ఆమె విలాపము వినువారి గండెలను కరిగించినది.

యుధిష్టిరుని అశ్వమేధయజ్ఞమునకు కృష్ణుడు హస్తనానగరమునకు వచ్చెను. ఆ సమయమున ఉత్తరకు మృతశిశువు జన్మించెను. మంగళసూచకమైన శంఖనాదము వినిపించి వెంటనే అంతయూ నిశ్శబ్ధమైనది. కృష్ణుడు గాభరాపడుచూ సాత్యకితో అత:పురము ప్రవేశించెను. కుంతి, సుభధ్ర, ద్రౌపది మొదలైన స్త్రీలు రోదించుచూ ఆతనినిచేరి శరణాపన్నులైరి. కృష్ణుడు సూతికా గృహమును ప్రవేశింపగానే ఉత్తర విలపించుచూ :-

శ్లో॥ సార్ష్ణెయ మధూన్ వీర శిరసాణ్వాం ప్రసాదయే।
ద్రోం ఫత్రా స్త్ర నిర్దగ్ధం జీవమైనం ను మాత్మజమ్॥ ఇత్యాది అశ్వ 68-13-24

"ఓ వార్ష్ణెయు, మధుసూధనా! వీరా! నీ పాదములపై తల వ్రాల్సి నమస్కరించుచున్నాను. ద్రోణపుత్రుని అస్త్రముచే దగ్ధుడైన నా కుమారునకు ప్రాణదానము చేయుము ప్రభో! కుమారుని ఒడిలోనికి తీసుకొని నీకు నమస్కరింతుమనుకొంటిని. నీ మేనల్లుడు నీకెంతో ప్రియపాత్రుడని వింటిని. ఆతని కుమారి దశ చూడుము" అని దీనముగా ప్రార్ధించి మూర్ఛపోయెను. స్త్రీల రోదనముతో సూతికాగృహము నిండిపోయెను.

కృష్ణుడు యోగబలమున బాలకుని పునర్జీవితుని చేయుగా అందరూ ధన్యులమైతిమని ఆనందించిరి.

శ్లో॥ ఉద్ధాదుచ యధాకాల ముత్తరా యదునంనమ్।
అభ్యవాదయత ప్రీత్యా సహపుత్రెణ భారత॥ అశ్వ 90/9

" హే భారతా! (జనమేజయ) యధాకాలమున లేచి, ఉత్తర కుమారుని ఒడిలోనికి తీసుకొని కృష్ణునకు నమస్కరించెను.

పరీక్షీణమైన వంశమున జన్మించెను కావున ఆ బాలకునకు కృష్ణుడు పరీక్షితుడని నామకరణము చేసెను. విష్ణు (కృష్ణునిచే రక్షితుడు అయ్యెను కావున విష్ణురాతుడను పేరు కూడా ప్రసిద్ధి చెందెను.

ఆశ్రమ వాసియైన కుంతిని చూచుటకు ద్రౌపదాదులతో ఉత్తర కూడా అరణ్యమున ఆశ్రమమునకు చనెను. వ్యాసమహర్షి దయతో తండ్రిని, అన్నదమ్ములను, భర్తను చూచి,

మహర్షి కరుణతోనే గంగలో ప్రవేశించి పతిచేరినలోకమును చేరెను.

## 50. సుదేష్ణ

ఉత్తర తల్లి విరాటమహిషియైన సుదేష్ణ చరిత్ర కూడా చర్చింపతగినది. ఆమె కేకయ రాజకుమార్తె అందువలన ఆమెను కైకేయి అని కూడా పిలచెడివారు.

సైరంధ్రి వేషమున ద్రౌపది ఆమెను సమీపించి తనకు పరిచారికగా ఉంచుకొమ్మని ప్రార్థింపగా, ఆమె రూపలావణ్యములను చూచి, సుదేష్ణ నమ్మజాలకపోయెను.

సుదేష్ణ తన భర్త ప్రవర్తనను నమ్మెడిది కాదు. అందువలననే సుందరియైన ఈ స్త్రీకి తన అంత:పురములో స్థానమిచ్చుటకు ముందు వెనుకలాడెను. ఆమె తన అనుమానమును దాచక ప్రత్యక్షముగానే-

శ్లో॥ మూర్ధిత్యాం వాసయెయం వై సంశమో నాత్ర విద్యతే।
న చేదిచ్ఛతి రాజా త్వాం గచ్ఛేత్ సర్వేణ చేతసా॥ ఇత్యాది వి9/22-25

రాజు నీ యెడల ముగ్ధుడవ్వడని తెలసుకొనిన నిన్ను తప్పక ఇచ్చట వుండనిచ్చెడిదానను. కాని రాజు తప్పక నీ యందు ఆశక్తి కనపరచును. ఇచ్చట అంత:పుర స్త్రీలే నీ రూపము చూచి ముగ్ధులగుచున్నారు. పురుషుడెవ్వడైనా నీ అందము చూచి స్థిరముగా ఉండగలడా? రాజు నీ రూప యవ్వనములు చూచిన నన్ను పరిత్యజించి నీ యందే ఆసక్తుడై యుండును." అని స్పష్టమగా సైరంధ్రితో అనెను. తుదకు తనను గంధర్వులు రక్షించుచుందురని సైరంధ్రి తెలిపిన పిమ్మట ఆమె అంగీకరించెను. ఇంచుమించు సంవత్సరకాలము పూర్తియైనది. సూతపుత్రుడు రాజస్వాలకుడైన కీచకుడు సైరంధ్రిని చూచి కామించెను. సైరంధ్రిని పొందుటకై ఆతడు సుదేష్ణను ఆశ్రయించెను. తన కోరికను తిరస్కరించిన సైరంధ్రిని పొందుటకు నీవు తప్ప మరియెవ్వరూ లేరని ఆతడు అంగలార్చెను. భర్తపై అనుమానమున్న సుదేష్ణ, సైరంధ్రిని కీచకుని దెసత్రోసి నిశ్చింతగా ఉండతలంచెను.

శ్లో॥ స్యమర్థమభి సంధాయ తస్యార్థ మను చింత్యచ।
ఉద్వేగషైంచైవ కృష్ణయా: సుదేష్ణా సుతమబ్రవీత్॥ వి 15/4

ద్రౌపది ఆమె ఉద్వేగమునకు కారకురాలై ఉన్నది. అందువలన తన యొక్కయూ, కీచకునియొక్కయూ మనోవాంఛ పూర్తియగుటకు సుదేష్ణ ఆతనికి ఉపాయము తెలిపెను.

సుదేష్ణ చెప్పిన విధముగా కీచకుని ప్రవర్తన ద్రౌపది చరిత్రలో వర్ణించబడినది.

రాజసభ నుండి కీచకునిచే అవమానింపబడి సైరంధ్రి యేడ్చుచూ, సుదేష్ణ

భవనమును ప్రవేశింపగా ఆమె యేమియూ తెలియనట్లు నటించి, భద్రే! నీవేల రోదించుచుంటివి? యెవ్వరు నీకు ధు:ఖము కలిగించిరి?" అని సైరంధ్రి కీచకుని దుష్కృత్యము, విరాటుని మౌనము విని మరల, "శుకేశినీ! నీవు కోరిన ఈ నాడే దుష్కృతయమును కావించిన కీచకునకు మరణ దండన విధింతును" అని ఓదార్చెను.

ఆమె కుటిల ప్రవర్తన నవ్వుపుట్టిస్తుంది. ద్రౌపది భీమునితో విచారమును ప్రకటించుచున్న సమయమున, నీవు సింహములతోను, పులలతోను పోట్లాడు సమయమున అత:పురకాంతలు యెంతో ఉత్సాహముతో చూచుచుండిరి. ఉద్వేగముతో కన్నుల నీరు నిలచిన నన్ను చూచి సుదేష్ణ అంత:పుర కాంతలతో–

శ్లో॥ కళ్యాణ రూపా సైరంధ్రీ వల్లభశ్చాసి సుందర:
స్త్రీణాం చిత్తాంచ దుర్గేయం యుక్తరూపౌ చమేమత్॥ వి 19/9,1

"సైరంధ్రి చక్కనిచుక్క వల్లభడు కూడా సుదర్శనపురుషుడు స్త్రీల మనోభిప్రాయములను తెలుసుకోలేము కదా! మీరు తగిన జోడైన వారు" అని నర్మగర్భముగా పలికెను. తరువాత కూడా ఆమె నన్ను యెల్లవేళలా హెచ్చరించుచూ నీ యెడ నేను అనురక్త రాలనని సందేహదృష్టితో చూచుచుండెడిది" అని పలికెను.

ఈ మాటలు సుదేష్ణ అనుమానాం మనిషి అని స్పష్టముగా నిరూపించుచున్నవి. చిన్నదైనను ఆమె చరిత్ర కవి చక్కగా చిత్రించెను.